# telugu kathā sāhityaṁ-vivāha vyavasthalō vastunna pariṇāmāla pariśīlana (1910-2010)

A Thesis submitted to the University of Hyderabad in partial fulfilment of the requirement for the award of

Doctor of Philosophy
In
Telugu

**Researcher**
**KUMMARI ADILAKSHMI**
**(Reg No: 18HTPH01)**

**Supervisor**
**Prof. M GONA NAIK**

**Department of Telugu**
**School of Humanities**
**University of Hyderabad**
**Hyderabad- 500 046**
**Telangana, India**
**May - 2024**

# తెలుగు కథా సాహిత్యం-వివాహ వ్యవస్థలో వస్తున్న పరిణామాల పరిశీలన

(1910-2010)

పిహెచ్.డి., పట్టా కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పరిశోధన గ్రంథం


పరిశోధకురాలు

**కుమ్మరి ఆదిలక్ష్మి**

**18HTPH01**

పర్యవేక్షకులు

**ఆచార్య ఎమ్ గోనా నాయక్**

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు- 500 046


మే-2024

# DECLARATION

I, **KUMMARI ADILAKSHMI** hereby declare that this Theses entitled **'telugu kathā sāhityaṁ-vivāha vyavasthalō vastunna pariṇāmāla pariśīlana (1910-2010)'** submitted by me under the guidance and supervision of **Prof. M Gona Naik** is my bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I hereby agree that this dissertation can be deposited in Shodhganga/ INFLIBNET.

**Date:** KUMMARI ADILAKSHMI

**Place: Hyderabad** **Reg. No. 18HTPH01**

# CERTIFICATE

This is to certify the Thesis entitled **'telugu kathā sāhityaṁ-vivāha vyavasthalō vastunna pariṇāmāla pariśīlana (1910-2010)' submitted** by **Mrs. Kummari adilakshmi** bearing **Regd. No. 18HTPH01** in partial fulfilment of the requirements for the award of Doctor of Philosophy in the School of Humanities, Department of Telugu is a bonafide work carried out by him under my supervision and guidance.

The thesis is free from plagiarism and has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

**A. Published in the following publications:** Parts of this thesis have been: (NOT EXACT PARTS) Issues discussed in the following papers have been presented elaborately in the chapter 2 of the thesis.)

1. **"**strīvāda kavitvanlō vivāha vyavastha **(ISSN-2456-4702)** "Bhavaveena-Telugu Monthly Magazine" Pg. No. 70-72, May- 2024. Chief Editor "Dr. Payarda nagaiah, Gutur, AP.
2. **"**telugu kathā sāhityaṁ-vivāha vyavasthalō strī" **(ISSN- 2456-4702**). "Bhavaveena-Telugu Monthly Magazine" Pg. No. 873-876, February-2020. Chief Editor "Dr. Payarda nagaiah, Gutur, AP.

**B. Presented in the following National and International seminars:** (Issues presented in the following papers have been discussed elaborately)

1. **"**vivāha vyavasthalō strī hakkulu**"** conducted by KVR Govt. College for Women, (A). Kurnool, AP. Vajayavada, A.P,on February, 26&27th, 2020.

Further, the Student has passed the following courses towards fulfilment of coursework requirement for Ph.D.-NOV-2018.

| **Course Code** | **Name** | **Credits** | **pass/fail** |
|---|---|---|---|
| 1. HT700 | Research Methodology | 4 | PASS |
| 2. HT701 | History of Telugu Research | 4 | PASS |
| 3. HT702 | Studies in Literature and Language | 4 | PASS |
| 4. HT703 | Specialized Area and Broad Field | 4 | PASS |

| | | |
|---|---|---|
| Prof. M. Gona Naik | Prof. Darla Venkateswara Rao | Prof. J. Prabhakar Rao |
| **Research Supervisor** | **Head, Department of Telugu** | **Dean, School of Humanities** |

Sl No. 4385

Notification No. 1

हैदराबाद विश्वविद्यालय

# UNIVERSITY OF HYDERABAD

(A Central University Established by an Act of Parliament)

P.O. CENTRAL UNIVERSITY, GACHIBOWLI, HYDERABAD - 500 046 (INDIA)

**REGULAR EXAMINATION**

## SEMESTER GRADE TRANSCRIPT

**REG. NO.** **18HTPH01**

**NAME OF THE STUDENT** **KUMMARI ADILAKSHMI**

**MONTH AND YEAR OF** **NOV 2018** **SEMESTER 1**

**COURSE** **Ph.D. TELUGU**

**PARENT'S NAME** **K PAKKIRAIAH / K KALAVATHI**

| COURSE NO | TITLE OF THE COURSE | CREDITS | RESULTS |
|---|---|---|---|
| HT700 | RESEARCH METHODOLOGY | 4 | PASS |
| HT701 | HISTORY OF TELUGU RESEARCH | 4 | PASS |
| HT702 | STUDIES IN LITERATURE AND LANGUAGE | 4 | PASS |
| HT703 | SPECIALIZED AREA AND BROAD FIELD | 4 | PASS |

SEMESTER GRADE POINT AVERAGE (SGPA) :**10.0**

**(In words) :TEN POINT ZERO**

**DEPUTY REGISTRAR**
**(ACAD & EXAMS)**

Date Of Result Notification : **Jan 8, 2019**

Date Of Download : **May 20, 2024**

This is system generated certificate issued by O/o The Controller of Examinations, University of Hyderabad

# కృతజ్ఞతలు

ముందుగా నా అభిరుచికి తగిన పరిశోధనాంశాన్ని సూచించి, పిజి నుంచి పిహెచ్.డి వరకు ప్రోత్సహించిన గురువు, తెలుగు శాఖాధ్యక్షులు దార్ల వేంకటేశ్వరరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

నా పరిశోధనలో పూర్తి స్వేచ్ఛనిచ్చి, ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇచ్చి, పరిశోధన పూర్తి అవ్వటానికి సహకరించిన, పర్యవేక్షకులైన ఆచార్య గోనా నాయక్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

రీసెర్చ్ అడ్వైసరీ కమిటీలో సభ్యులుగా ఉంటూ నా పరిశోధనకు తగిన సూచనలు, సలహాలు ఇస్తూ సకాలంలో పూర్తి కావటానికి సహకరించిన గురువులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు గారికి, డాక్టర్ విజయ కుమారి గారికి కృతజ్ఞతలు.

పిజిలో పాఠాలు బోధించి, నన్ను పరిశోధన రంగంవైపు మళ్ళించిన గురువులు ఆచార్య పిల్లలమర్రి రాములు గారికి, ఆచార్య పమ్మి పవన్ కుమార్ గారికి, ఆచార్య విజయలక్ష్మి గారికి, డా. భుజంగ రెడ్డిగారికి... నూతనంగా వచ్చిన అధ్యాప బృందమైన డా. తిరుపతి గారికి, డా. విజయ్ కుమార్ గారికి, డా. వారిజ రాణి గారికి, డా. త్రివేణి గారికి, డా. లత గారికి ధన్యవాదాలు.

ఆచార్య జి. అరుణ కుమారి గారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి, ఆచార్య శరత్ జ్యోత్స్నరాణి గారికి, ఆచార్య  రేమిళ్ళ వెంకట రామకృష్ణ శాస్త్రి గారికి, కీ.శే. ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారికి కృతజ్ఞతలు.

ఖాళీగా ఉన్న నా జీవితానికి ఎంతో బతుకు నేర్పి పంపుతున్న తల్లిలాంటి యూనివర్శిటి ఆఫ్ హైదరాబాదుకి ఎంతో ఋణపడి ఉంటాను.

యూనివర్శిటీలోని లైబ్రరీ సిబ్బంది, అడిగిన వెంటనే పుస్తకాలు వెతికి ఇచ్చిన వారికి, అలానే మెస్ లో అప్పుడప్పుడు మంచి భోజనం అందించిన మెస్ సిబ్బందికి కృతజ్ఞతలు.

ఇంకా ప్రత్యక్షంగా, పరోక్షంగా నా పరిశోధనకు సహకరించి, ప్రోత్సహిస్తూ నన్ను ముందుకు నడిపించిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతాంజలి.

నమస్సులతో...

**కుమ్మరి ఆదిలక్ష్మి**

*****

# విషయ సూచిక

**కృతజ్ఞతలు**

**పరిచయం** **(i-iii)**

## అధ్యాయం-1

**1. వివాహం – వివాహ నిర్వచనాలు – వివాహ రకాలు (1-37)**

1.1 వివాహం పరిచయం 1

1.2 వివాహం–నిర్వచనాలు 2

1.3 వివాహాలు – రకాలు 8

1.4 హిందూ వివాహం 20

1.5 ముస్లిం వివాహం 28

1.6 క్రైస్తవ వివాహం 32

1.7. వివాహం నాటి నేటి స్థితి 35

## అధ్యాయం-2

**2. తెలుగు కథా సాహిత్యం - వివాహ వ్యవస్థ (38-77)**

2.1. కట్నం 40

2.2. సంతానం 46

2.3. మూఢ నమ్మకం 65

2.4. వ్యాపారం 72

## అధ్యాయం-3

**3. వివాహం స్త్రీ పాత్ర (78-129)**

3.1 కన్య 85

3.2 అందం 89

3.3 శిక్షణ 94

3.4 చదువు (విద్య) 99
3.5 ఉద్యోగం 104
3.6 ఒకే పెళ్ళి 108
3.7 గృహ హింస / కట్నం వేధింపులు 110
3.8 లైంగిక స్వేచ్ఛ 112
3.9 బానిస 118
3.10 విధవరాలు 125
3.11. ఒంటరితనం 128

## అధ్యాయం-4

**4. చట్టాలు-వివాహ పరిణామం (130-175)**

4.1 శారద వివాహ చట్టం–1930 131
4.2 బాల్య వివాహ నిరోధక చట్టం– 1954 134
4.3 బాలికలపై లైంగిక దాడుల నియంత్రణ చట్టం – 2012 135
4.4 హిందు వివాహ చట్టం – 1955 138
4.5 హిందు వారసత్వ చట్టం – 1956 140
4.6 ముస్లిం వివాహ చట్టం – 1939 142
4.7 భారతీయ క్రైస్తవ వివాహ చట్టం – 1872 148
4.8 సతీసహగమన నిరోధక చట్టం – 1987 155
4.9 వితంతు పునర్ వివాహ చట్టం– 1856 158
4.10 వరకట్న నిషేధ చట్టం – 1961 161
4.11. గృహ హింస చట్టం – 2005 165
4.12 తల్లి తండ్రుల , వృద్ధుల సంరక్షణ చట్టం – 2007 170

## అధ్యాయం-5

**5. వివాహాలు రకాలు- పరిణామం (176-209)**

5.1 ప్రాచీన వివాహాలు 176

5.2 వివాహ రూపాలు 179

5.3 దేవుడితో చేసే పెళ్ళిళ్లు 184

5.4 ఆధునిక వివాహాలు 189

5.5 స్వలింగ వివాహాలు 203

**ముగింపు (210-213)**

**ఉపయుక్త గ్రంథసూచి (214-219)**

**అనుబంధం: 1: ఇంటర్వ్యూలు (220-232)**

**1. ట్రాన్స్ వుమెన్ (220-223)**

**2. కల్పనా రెంటాల గారి ఇంటర్వ్యూ (224-227)**

**అనుబంధం: 2- పరిశోధనకు తీసుకున్న కథలు (228-232)**

**పుస్తకాల్లో ముద్రితమైన పరిశోధన పత్రాల నకలు (233-245)**

**జాతీయ/అంతర్జాతీయ సదస్సుల్లో సమర్పించిన పరిశోధన పత్ర ధ్రువపత్ర నకలు (246-246)**

*****

# పరిచయం

# పరిచయం

## 1. పరిశోధనాంశ పరిచయం (introduction)

చిన్నతనం నుంచి కథలను వింటునే పెరుగుతాం. కథలు కూడా మనతో పాటే ప్రయాణం చేస్తుంటాయి. "రచయిత సృష్టించిన "కల్పిత" ప్రపంచానికీ మధ్య ఉన్న సంబంధంలో ఉంటుంది. కథ అర్థం కావటమంటే ఈ సంబంధం అర్థం కావటమే" (కథా శిల్పం. 1995:53). వాస్తవ ప్రపంచంలోనిది కథల్లోను, కథల్లో జరిగేవి వాస్తవ ప్రపంచంలో ఉంటాయి. రచయితలు సృజించిన కథల మీద ఆసక్తితో కథా సాహిత్యం ఎంచుకున్నాను. సమాజం ఎప్పుడు మార్పులు చేసుకుంటూనే ఉంటుంది. మారిన ప్రతి అంశాన్ని సాహిత్యం రికార్డ్ చేస్తుంది. ఆ విధంగా మార్పులు సంభవిస్తున్న వాటిలో వివాహ వ్యవస్థ ఒకటి. ఈ రెండు అంశాలను ఆధారం చేసుకుని **తెలుగు కథా సాహిత్యం– వివాహ వ్యవస్థలో వస్తున్న పరిణామాల పరిశీలన (1910–2010)**. ఈ అంశంలో నేను స్త్రీల కథలకు పరిమితమై పరిశోధన పూర్తి చేశాను.

## 2. పరిశోధన ఆవశ్యకత (Necessity of Research)

తెలుగు కథా సాహిత్యంపై ఎన్నో పరిశోధనలు జరిగాయి. అందులో కథలలోని వివాహాలపై పరిశోధన జరగలేదు. సమాజానికి అద్దం పట్టేవి కుటుంబ సంబంధాలు అంటే వివాహ వ్యవస్థ. వివాహ వ్యవస్థపై పరిశోధన జరిగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తత్ఫలితంగా కుటుంబ వ్యవస్థలో ప్రధాన భాగమైన వివాహ వ్యవస్థలోని పరిణామ క్రమం తెలుస్తోంది. అదేవిధంగా స్త్రీ, పురుషుల మధ్య ఉన్న తారతమ్య భేదాలు, ఆధిపత్యాలు, వివక్ష మొదలైనవన్నీ తెలుస్తాయి.

## 3. పూర్వ పరిశోధనలు (Review of Literature)

నాకు తెలిసినంత వరకు తెలుగు కథా సాహిత్యంలో వివాహ వ్యవస్థపై పరిశోధన జరగలేదు. కాని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఓల్గా గారి రచనలలోని వివాహ వ్యవస్థపై జరిగింది. ఆ పరిశోధన జరిగినట్టు రికార్డ్‌లో ఉంది. కాని సిద్ధాంత గ్రంథం అందుబాటులో లేదు. వివాహానికి, వివాహ వ్యవస్థకు సంబంధించి కొన్ని పుస్తకాలు, కొన్ని వ్యాసాలూ ఉన్నాయి.

పుస్తకాలు :

1. వివాహం నేడు: రేపు?– మల్లాది సుబ్బమ్మ.
2. వివాహం సంతానము కోసమేనా?– మల్లాది సుబ్బమ్మ.
3. పెళ్లి దాని పుట్టుపూర్వోత్తరాలు – తాపీ ధర్మారావు.

వ్యాసాలు :

1. దశాబ్ది కథానికలు –వైవాహిక వ్యవస్థ –డా. కిన్నెరా శ్రీదేవి.
2. భారతంలో భార్యాభర్తల సంబంధాలు – కాత్యాయని విద్మహే.
3. కుటుంబ వ్యవస్థ : నూతన పరిశీలనలు –డా. కె. శ్రీదేవి.
4. వివాహ వ్యవస్థ మూలల్ని ప్రశ్నించిన ఓల్గా –రాజకీయ కథలు–డా. కె. శ్రీదేవి.
5. బహు భార్యత్వ వ్యవస్థలో సత్యభామ అస్తిత్వ అన్వేషణ –కిన్నెరా శ్రీదేవి.
6. స్త్రీవాద భావధార –గుడిపాటి.

## 4. పరిశోధన పరిధి (Scope of Research)

ఈ పరిశోధనాంశంలో ముఖ్యంగా 1910–2010 వరకు ఉన్న కథా రచయిత్రుల కథలను, వివాహ వ్యవస్థకు సంబంధించిన కథలను మాత్రమే అధ్యయనం చేశాను. కథలలో 1910 నుంచి స్త్రీల సాహిత్యం ఉన్నప్పటికి అంతంగా ఆదరణ పొందలేదు. అలాగే 2010 వరకు ఉన్న కథలలో నూతన పరిణామాలు వివాహ వ్యవస్థలో చోటు చేసుకున్నాయి. సమాజంలోని కుల, మతాల వల్ల వివాహ వ్యవస్థ ఎలాంటి ప్రభావానికి లోనైందనే విషయాన్ని వివరించాను. స్వాతంత్ర్యానంతరం చట్టాలు వచ్చాక వివాహ వ్యవస్థకు సంబంధించిన కథలను నిశితంగా పరిశీలించి విశ్లేషించాను.

## 5. పరిశోధన గ్రంథ రచన పద్ధతి (Method of Research)

'తెలుగు కథా సాహిత్యం వివాహ వ్యవస్థలో వస్తున్న పరిణామాల పరిశీలన' అనే పరిశోధనాంశాన్ని విశ్లేషణ పద్దతిలో పరిణామాలను పరిశీలించి కథల ద్వారా వివరించాను. పరిశోధన సౌలభ్యం కోసం పరిశోధనాంశాన్ని ఐదు అధ్యాయాలుగా విభజించాను.

మొదటి అధ్యాయం: **వివాహం – వివాహ నిర్వచనాలు – వివాహ రకాలు**

రెండవ అధ్యాయం: **తెలుగు కథా సాహిత్యం – వివాహ వ్యవస్థ**

మూడవ అధ్యాయం: **వివాహం స్త్రీ పాత్ర**

నాలుగవ అధ్యాయం: **చట్టాలు – పరిణామం**

ఐదవ అధ్యాయం: **వివాహాలు రకాలు– పరిణామం**

1 **మొదటి అధ్యాయం**: **వివాహం – వివాహ నిర్వచనాలు – వివాహ రకాలు**. వివాహం ఎప్పుడు మొదలయ్యింది? వివాహం గురించి పెద్దలు చెప్పిన అభిప్రాయాలను చెప్పాను. వివాహాలలో రకాలు చెపూ్త మతాల మధ్య ఉన్న వివాహ భేదాలను వివరించాను. అలాగే పెళ్లి చేసే పద్ధతులలో జరిగే మార్పును కూడా చెప్పాను.

2 **రెండవ అధ్యాయం**: **తెలుగు కథా సాహిత్యం – వివాహ వ్యవస్థ**. కథా సాహిత్యంలోని వివాహ వ్యవస్థ గురించి వివరించాను. కన్యాశుల్కం వరకట్నం మారిన విధానం కథల ద్వారా పరిశీలించాను. వివాహ వ్యవస్థలో ఏర్పడిన మూఢ నమ్మకాలను ఇందులోని కథల ద్వారా చెప్పాను. కట్నం పూర్తిగా వ్యాపారంగా మార్చుకున్న సమాజాన్ని వివరించాను.

3 **మూడవ అధ్యాయం**: **వివాహం స్త్రీ పాత్ర**. వివాహంలో స్త్రీ పురుష సంబంధాలు చాల ముఖ్యమైనవి. అందులో స్త్రీల కథలకు సంబంధించిన పరిశోధన కాబట్టి స్త్రీల పాత్ర గురించి చూశాను. మాతృస్వామ్య వ్యవస్థ నుంచి పితృస్వామ్య వ్యవస్థ వరకు కథల ద్వారా చర్చించాను. వ్యవస్థలో ఇమడలేని స్త్రీలు ఒంటరిగా మిగిలిపోవడాన్ని కథల ద్వారా చెప్పాను.

4 **నాలుగవ అధ్యాయం**: **చట్టాలు – పరిణామం**. వివాహంలోని చట్టాలను, అవి ఏర్పడిన దగ్గర నుంచి కథల్లోను, కథల్లోని పాత్రల్లోని చైతన్యాన్ని చెప్పాను. హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలలోని చట్టాలను, అవి కథలపై పడిన ప్రభావాన్ని వివరించాను.

5 **ఐదవ అధ్యాయం**: **వివాహాలు రకాలు– పరిణామం.** మొదటి అధ్యాయంలో వివాహ రకాలను పరిచయం చేశాను. వాటిని గురించి పూర్తి వివరణ మరియు పరిణామం చెప్పాను.

*****

# అధ్యాయం-1

# వివాహం-వివాహ నిర్వచనాలు-వివాహ రకాలు

# అధ్యాయం-1

# వివాహం-వివాహ నిర్వచనాలు-వివాహ రకాలు

## 1.1 వివాహం పరిచయం:

వివాహం అనేది ఎక్కడైనా నిర్ణీత వయసు వారి మధ్య అంటే స్త్రీ అయితే పురుషుడు, పురుషుడు అయితే స్త్రీని చేసుకుంటారు. ఈ వివాహాలు ఎక్కువగా తెలిసిన వ్యక్తులు లేదా బంధువుల సమక్షంలో జరుగుతాయి. ఏ ఇద్దరి మధ్య ప్రేమ, ఒకర్ని ఒకరు జాగ్రత్తగా చూసుకోవటం, ఒకరి పట్ల ఒకరు నమ్మకాన్ని కల్గి వుంటారో వారు వివాహం చేసుకుంటారు. వీరిద్దరి మధ్య ఆరోగ్యకరమైన లైంగిక సంబంధాలు ఉంటాయి.

వివాహం అనేది సంస్కృత పదం. 'వహి' అనే ధాతువు నుండి వచ్చింది. 'వి' అనేది ఉపసర్గ. వహి అనగా ప్రాపణం (పొందించడం). వివాహం అనే పదానికి సంస్కృతంలో చాలా పర్యాయ పదాలు వున్నా . "1. పరిణయం, 2. ఉద్వాహం, 3. కళ్యాణం, 4. పాణిగ్రహణం, 5. పాణిపీడణం, 6. పాణిబంధం, 7. ధారోపసంగ్రహణం, 8. ధారిపరి గ్రహణం, 9. దారాకర్మ, 10. దారాక్రియ" (సప్తపది. 1985: 8). తెలుగులో పెళ్లి, మనువు అనే పదాలు ఉన్నాయి. ఇప్పటివరకు వివాహ పదానికి సంబంధించిన విషయాలు తెలుసుకున్నాం. అయితే సాంఘికమైన మార్పు గమనిద్దాం.

మానవుని దశ మొదలయినప్పటి నుంచి ఇప్పటి దాకా చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. సమాజంలో భాగం అయిన వివాహంలో కూడా మార్పులు వచ్చాయి. వ్యక్తి జీవిత ప్రారంభదశలో పెళ్లి చేసుకోవడం లేదు. ఒక స్త్రీ ఏ పురుషుని వల్ల అయినా గర్భవతి కావొచ్చు. దీనివల్ల సంతానానికి తల్లి ఎవ్వరో తెలుసు, కాని తండ్రి తెలియదు. ఈలాంటి వాటిని ఎంగిల్స్ 'గుంపు పెళ్ళిళ్ళు' అన్నాడు. ఆహారాన్ని సేకరించే క్రమంలో ఏలాంటి శ్రమ విభజన లేదు. ఇరువురు వేటాడి ఆహారాన్ని సంపాదించేవారు. కాలక్రమేణా మానవుడు పనిముట్లను కనుగొన్నాడు. వీటి ఆధారంగా వ్యవసాయం ప్రారంభించాడు. వ్యవసాయం శారీరక శ్రమతో కూడినది. కాబట్టి పురుషుడు ఆ పనులు చేసేవాడు. స్త్రీకి ఇంటి పనులు అప్పజెప్పారు. పంటలు పండించడం నేర్చుకున్న మానవుడు స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. ఇలా ఏర్పడిందే కుటుంబ వ్యవస్థ. ఈ

కుటుంబంలో స్త్రీకి అధికారం ఎక్కువ. ఎందువలన అంటే కుటుంబంలోని సభ్యులందరికి ఆహారాన్ని వండి వడ్డించేది, సమానంగా పంచేది స్త్రీ. అనాది నుంచి ఇది జరుగుతూ వస్తున్నదే. ముఖ్యంగా వేటాడి తెచ్చిన మాంసాన్ని పంచిపెట్టి గుంపులోని వారందరి బాగోగులు చూసేది. ఈ విధంగా మాతృస్వామ్య వ్యవస్థ ఏర్పడి ఉండవచ్చు. గుంపు పెళ్ళిళ్లలో తండ్రి తెలియకపోవడం వల్ల తండ్రి ప్రాధాన్యత పెరిగింది. ఆ తర్వాత "పెయిరింగ్" అనగా జంట వివాహాలు వచ్చాయి. ఇది ఒక విధంగా ఏకపత్ని వివాహం అని చెప్పవచ్చు. ఈ వ్యవస్థ ఉన్నట్టు మనకు మహాభారతంలో స్వేతకేతుని కథ వల్ల తెలుస్తుంది. "స్వేతకేతుని తల్లిని తన వద్దకు పంపమని ఒక ఋషి అడిగినపుడు స్వేతకేతుడు అందుకు అంగీకరించలేదు. స్వేతకేతుని తండ్రి ఇది నేటి ఆచారమే అన్నాడు. అప్పుడు స్వేతకేతుడు ఈ ఆచారాన్ని తొలగించటానికి ప్రతిజ్ఞ చేసి తాను ఋషిగా మారి శాశ్వత వివాహ పద్ధతిని ఏర్పాటు చేశాడు."(మానవ సమాజం. 2012: 23). జంట వివాహాలు ప్రారంభం అయిన తరువాత పర పురుషునితో సంభోగించరాదు అనే నియమం లేదు. కాలం మారుతున్నా కొద్ది సమాజంలో పరిణామాల వల్ల పురుషుని ప్రాధాన్యత పెరిగింది. పురుషుని చేతిలోకి వచ్చిన అధిపత్యంలో స్త్రీకి ఎలాంటి స్వేచ్ఛ ఇవ్వటానికి ఇష్టపడలేదు. ఈ ఆధిపత్యాన్ని స్త్రీ కూడా అంగీకరించింది. దీని ద్వారానే ఒక స్త్రీ ఒక పురుషున్ని మాత్రమే వివాహం చేసుకోవాలి అనే నియమం పెట్టారు. కాని ఇది పురుషునికి మినహాయింపు. ఒకే వివాహం అనే నియమం స్త్రీల పట్ల కఠినంగా అమలుపరచబడింది. పితృస్వామ్య సమాజం మొదలు అయ్యాక పురుషుడు ఇంటికి యజమాని కావటంతో, అతని అధికారం పెరగడంతో స్త్రీని ఒక వస్తువుగా, భోగ వస్తువుగా చూసారు. ఆమె ఒక మనిషి, ఆలోచించగలదు అన్న విషయం పురుషుడు మరిచిపోయాడు. పురుష ప్రాధాన్యత వల్ల కుటుంబంలో మగ పిల్లవానికి వున్న గౌరవం ఆడపిల్లకు లేదు. ఆడపిల్ల పుట్టడం అవమానకరంగా, అగౌరవంగా భావిస్తున్నారు. చివరికి తల్లి కూడా పితృస్వామ్య భావజాలం వల్ల ఆడపిల్ల పుడితే బాధపడుతుంది. ప్రస్తుతం ఇదే కొనసాగుతుంది.

## 1.2 వివాహం-నిర్వచనాలు:

ఇంగ్లీష్‌లో 'marriage' అనే పదానికి సమానార్థకంగా వివాహం అనే పదం వాడుతున్నాం. తెలుగు రచయితలు/రచయిత్రులు వివాహానికి సంబంధించి చెప్పిన అభిప్రాయాలను ఇక్కడ పొందుపరిచాను. అదే విధంగా పాశ్చాత్యులు ఇచ్చిన నిర్వచనాలను యథాతథంగా ఇచ్చాను.

1. ఒక స్త్రీ ఒక పురుషుడు వైవాహిక జీవితంలోకి ప్రవేశించటానికి అంగీకరించి ఆ విధంగా ప్రకటించటమే వివాహం–పెరియార్ (వ్యక్తిత్వాన్ని గౌరవించే పెళ్ళిళ్ళు).

2. పెళ్ళి అంటే ఒక స్త్రీ ఒక పురుషుడు యావజ్జీవము కలిసి కాపురం చేసే ఏర్పాటు– చలం (స్త్రీ. 1991: 13).

3. వివాహం అనేది దంపతుల జీవిత సమరంలో చివరి అంశం కాదు. జీవన యాత్రకు నాంది. ఈ పెళ్ళితోనే ప్రారంభం అవుతుంది.(మల్లాది సుబ్బమ్మ–వైవాహిక జీవితము: సఖ్యత, సామరస్యం. పేజి: 42)

4. హిందు సమాజంలో స్త్రీ పురుషులు 'దంపతులు' అని జీవితాన్ని అనిపించుకోవటానికి జరుపుకునే సంస్కారాన్నే వివాహం అంటారు.–చింతల రాజేశ్వరరావు (ఆంధ్రప్రదేశ్‌లోని పెరిక కులం వారి సాంఘిక – సాంస్కృతిక జీవన సమీక్ష. 1988: 79).

5. వివాహమన్నది కేవలం శరీరాల కలయిక మాత్రమే కాదు. అది భావాల కలయిక అంటారు గాండెకర్ – ( మేడిగ దుర్గ రాజేంద్రన్– నవ్య దీపిక ఉదాహృతం).

6. స్త్రీ పురుషుల సాహచర్యం, పరస్పర అవగాహన ప్రేమగా వికసించిన దశలో వారిరువురి సంతోషప్రదమైన కలయికే వివాహం – కార్లిస్ లా మాంట్ (మల్లాది సుబ్బమ్మ–వివాహం: నేడు, రేపు. 1983. ఉదాహృతం).

7. ఒకరికొకరు సహాయం చేసుకుని ఇల్లు నడుపుకోడానికి పెళ్ళి ఒక ఏర్పాటు–తాపి ధర్మారావు (పెళ్ళి దాని పుట్టుపూర్వోత్తరాలు. 1977: 55).

8. స్త్రీ పురుషుల సంబంధాన్ని కల్పించినది కాదు; వీరిద్దరికి ప్రకృతిలో ఉన్న సంబంధాన్ని కొంత నిరోధించేదే పెళ్ళి – తాపి ధర్మరావు(పెళ్ళి దాని పుట్టుపూర్వోత్తరాలు. 1977: 14).

9. స్త్రీకి సంపాదించుకునే స్వేచ్ఛనీ, ప్రేమించే స్వేచ్ఛనీ సంఘం నిరాకరించడం వల్ల ఆమెకి 'పెళ్ళి' ఒక అవసరమయ్యింది అంటాడు చలం (స్త్రీ వాద దృక్పథంతో ఇచ్చిన నిర్వచనం)– బి. భారతి (నూరేళ్ళ చలం. 1994: 11).

10. వివాహం అనే పదంలో “వి” అనగా విశిష్టము, వాహం అనగా పొందుట అని అర్థం – కత్తి పద్మరావు (భారతీయ సంస్కృతిలో స్త్రీ. 2018: 113).

11. ఎక్కడో ఒక ఆడపిల్ల పుడుతుంది. ఇంకేక్కడో ఒక మగ పిల్లవాడు పుడతాడు. వారి వారి కుటుంబ స్థితిగతులకు తగినట్లు పెరుగుతారు. విద్య బుద్ధులు సంపాదిస్తారు. వారిద్దరినీ ఒకచోట కలుపుతుంది ఈ వివాహం(సామాన్య నిర్వచనం)–ఎస్.బి రఘునాథచార్య (సప్తపది. 1985: 7).

12. పెండ్లి అనేది మాకు మానవ, లౌకిక వ్యవహారం. ఉత్పత్తి సంతానోత్పత్తి వంటి మానవ విధులు నిర్వహించడానికి మా ఇండ్లల్లో పెళ్ళిళ్లు జరుగుతాయి (బహుజనుల నిర్వచనం) – కంచె ఐలయ్య (నేను హిందువునెట్లయిత? 2000: 13).

13. పెళ్ళి అనేది లోకాచారం ప్రకారం ఇరుపక్షాల కుటుంబాల ద్వారా కాని, పెళ్ళిళ్ళ పేరయ్యల ద్వారాగాని, లేక అటువంటి మధ్యవర్తులు లేకుండగాని జరిగేది. అది సామాజిక ధర్మలమీద ఆధారపడి జరిగేది– (ప్రేమ ఒక కళా? 1998: 19).

14. పెళ్ళి అనేది కేవలం ఒక సామాజిక ఏర్పాటు. అదొక వ్యవస్థ. ఒక వ్యవస్థలో జీవించడం ఏ మాత్రం బాగుండదు. ఎందుకంటే, అది ప్రేమ కాదు. అది ప్రేమకు అత్యల్ప ప్రత్యామ్నాయం. ప్రేమ నుంచి పెళ్ళి తలెత్తితే అది బాగుంటుంది—(ఓషో ప్రేమ పెళ్ళి ఏది కావాలి? 2015: 3).

### 1.2.1 పాశ్చాత్యుల నిర్వచనాలు:

1. Marriage is a naturel bond-Clemens. (వివాహమనేది సహజమైన బంధం–క్లెమెన్స్).

2. Marriage is an institute linking men and women to family life-Bogard. (పెళ్ళి అనేది స్త్రీ పురుషులను కుటుంబ జీవితానికి అనుసంధానంగా ఉండే సంస్థ లాంటిది–బో గార్డ్)

3. Marriage is made in heaven-Shakespeare (వివాహం స్వర్గంలో నిర్ణయించబడతాయి—షేక్స్ స్పియర్

4. Marriage is a lasting natural factor and it is a link between man and women to have mutual pleasure-Hirning and Hirning (1956) (వివాహం అనేది శాశ్వతమైన సహజమైన అంశం మరియు ఇది పరస్పర ఆనందాన్ని కలిగి ఉండటానికి స్త్రీ పురుషుల మధ్య ఉండే లింక్ లాంటిది. – హిర్నింగ్ మరియు హిర్నింగ్)

5. Marriage is a legally recognized. personal relationship between two individuals-Landis and Landis (1974). (వివాహం చట్టబద్ధంగా గుర్తించబడింది. అలాగే ఇది ఇద్దరి వ్యక్తుల వ్యక్తిగత సంబంధం – లాండిస్ మరియు లాండిస్)

6. Marriage is a relationship between a man and women recognized by custom, law or religion-Wester mark (1974). (వివాహం స్త్రీ పురుషుల మధ్య సంబంధం. ఇది చట్టం, మతాచారాల ద్వారా గుర్తించబడినది– వెష్టర్ మార్క్)

7. Marriage a socially accepted ritual to ensure reproduction for the continuation of family-Gillin and Gillin. (పునరుత్పత్తిని నిర్ధారించడానికి వివాహం సామాజికంగా ఆమోదించబడిన ఆచారం. కుటుంబానికి కొనసాగింపు.– గెలిన్ మరియు గెలిన్)

8. Marriage is not coming together of a man and women but the birth of a child makes their love complete-Will Durant. (వివాహం అనేది కేవలం స్త్రీ పురుషుల కలయిక మాత్రమే కాదు, వారికి గుర్తుగా బిడ్డ పుట్టినప్పుడు ఆ ప్రేమ సంపూర్ణం అవుతుంది– విల్ డ్యూరాంట్)

9. Marriage is not only existence or a social cultural event; it is more a meaningful partnership from the personal sexual viewpoint-Mabel Francesco. (వివాహం అనేది సామాజిక సాంస్కృతిక కార్యక్రమం మాత్రమే కాదు. అంతకంటే ఎక్కువైన, అర్థవంతమైన వ్యక్తిగత లైంగిక దృక్కోణం– మాబెల్ ఫానెస్కో)

10. In marriage, a man and women are tied by a nuptial bond and as a result two come together, one is obliged to bear the social, economical, and

and family responsibilities in marriage-Lamevere (1976). (వివాహంలో ఒక స్త్రీ పురుషుడు వివాహ బంధం వలన ముడిపడి ఉంటారు. ఆ బంధం వలన ఇద్దరూ కలిసి ఉంటారు. వివాహం వలన సామాజిక ఆర్థిక మరియు కుటుంబ బాధ్యతలను భరించేందుకు కట్టుబడి ఉంటారు.– లామెవెరే)

11. Marriage is a social institute-Guenter anthropologist. (వివాహం అనేది ఒక సామాజిక సంస్థ – గుంటర్త్)

12. Marriage is a beginning and the heart of all cultures. marriage is a means to realize the culmination of love in which two souls merge with each other and become one -Gathe. (వివాహం అనేది ఒక ప్రారంభం మరియు అన్ని సంస్కృతులకు హృదయం లాంటిది. వివాహం రెండు ఆత్మలతో కలిసే ప్రేమ పరాకాష్టతో ఇద్దరు ఒకరిగా మారడం– గాథే)

13. Marriage helps the two persons in establishing a close loving relationship-Jhon Hense home. (ఇద్దరు వ్యక్తులు ప్రేమను నెలకొల్పడంలో వివాహం సహాయపడే సంబంధం– జాన్ హెన్స్ హోమ్)

14. Marriage is a combination of love, trust and friendship and it is a systematic and regulatory institute of fulfill one's sexual desire -Havlock Eilis. (వివాహం అనేది నమ్మకం, ప్రేమ మరియు స్నేహాల యొక్క కలయిక అలాగే ఇది ఒకరి లైంగిక కోరికలు నెరవేర్చడానికి ఉన్న ఒక క్రమబద్ధమైన నియంత్రణ సంస్థ– హోవ్లాక్ ఏలిస్)

15. Marriage is a permanent bond created by two people representing two cultures. A couple forming a bond as husbands and wife and living together with friendship, cooperation, and contentment, and inspiring promoting each other is called marriage-A psychologist.

(వివాహం రెండు సంస్కృతులను గుర్తింపజేసే శాశ్వత బంధం. భార్య భర్తలుగా బంధాన్ని ఏర్పరచుకొని, స్నేహం మరియు సహకారం, సంతృప్తిగా కలిసి జీవించడం. ఒకరినొకరు ప్రోత్సహించుకోవడమే వివాహం. – సైకాలజిస్టులు)

16. Marriage is not a means to satisfy one's sexual desire but a process to continue one's lineage, an institute which orients people to take responsibilities of their progeny-Biologists.

(వివాహం కేవలం లైంగిక కోరికలు తీర్చుకోవడానికి కాదు. వంశాన్ని కొనసాగించే ప్రక్రియ. ప్రజలు వారి సంతానం అయినప్పుడు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తారు-జీవ శాస్త్రవేత్తలు)

17. Family has immense importance in marriage. A family instills in children's values for tradition and culture which develops through socialization-Sociologists.

(వివాహంలో కుటుంబానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. సాంఘీకరణ ద్వారా అభివృద్ధి చెందే సంప్రదాయం మరియు సంస్కృతికి సంబంధించిన విలువలను కుటుంబం పిల్లలలో పెంపొందిస్తుంది- సామాజిక శాస్త్రజ్ఞులు)

18. The marriage has definite objects of fufilliment, hense many conceptual definitions of marriage (Dr Henna M, stone; and Abraham stone have mentiones the objectives of marriage as under) (వివాహం ఖచ్చితమైన విషయాలను తెలియజేస్తుంది. వివాహం యొక్క సంభావితమైన నిర్వచనాలు ఉన్నాయి. డా హెన్నా, యమ్ స్టోన్ )

19. Men and women may marry for any number of individual reasons. Basically, however, they seek in marriage three main objectives a stable, permanent association based on mutual affection, on love and companionship: sexual intimacy and procreation are then, at least the main motives of the marriage-Judson T. Landis and mary G. landis.

(పురుషులు మరియు మహిళలు వ్యక్తిగత కారణాల వల్ల వివాహం చేసుకోవచ్చు. ప్రాథమికంగా వారు మూడు ప్రధాన లక్ష్యాలతో చేసుకుంటారు. అవి స్థిరమైన ప్రేమ మరియు సాంగత్యం. శాశ్వత అనుబంధాన్ని కోరుకుంటారు, లైంగిక సాన్నిహిత్యం, సంతానం. ఇవి వివాహం యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు- జడ్సన్ టి. లాండిస్, మేరి జి. లాండిస్)

20. A successful marriage becomes union of personalities. Each one brings to the partnership qualities that enrich the life of the other as well his or

her own. Both experience some enhancement of personality, for they benefit from each other attribute and capacities-Landis and Landis. (విజయవంతమైన వివాహం ఇద్దరి వ్యక్తిత్వాల మంచి కలయిక అవుతుంది. ప్రతి ఒక్కరి భాగస్వామ్య లక్షణాలు, మరొకరి జీవితాన్ని సుసంపన్నం చేస్తాయి. వీరిద్దరి యొక్క అనుభవాలు, వ్యక్తిత్వాలు మెరుగుపొందుతాయి. ఇద్దరి లక్షణాలపై, సామర్థ్యాలపై ప్రభావం ఉంటుంది – లాండిస్ లాండిస్)

21. When people marry, they enter into new relationship, yet they bring to it the same behavior patterns, needs and attitudes that characterized their former relationship-Lehner and Cube.

(వ్యక్తులు వివాహం చేసుకున్నప్పుడు, నూతన బంధంలోకి ప్రవేశిస్తారు. వారు ఉన్న పూర్వపు సంబంధిత ప్రవర్తన విధానాలు మరియు వైఖరులను తీసుకువస్తారు.– లెహ్నర్ మరియు క్యూబ్)

22. Marriage is an institute for admitting men and women to family life-Hogard. (a comparative study of couples from the point of view of adjustment problems of love marriage and arranged marriage-2002:5 to 6) (వివాహం అనేది స్త్రీ పురుషులను కుటుంబంలోకి అనుమతించే ఒక సంస్థ – హోగార్డ్)

## 1.3. వివాహ రకాలు

భారతీయ వివాహ వ్యవస్థలో ఏ సమాజంలోని వివాహాన్నైనా ఈ రెండు రకాల ద్వారా చూడవచ్చు. ఒకటి మోనోగమీ (ఏక వివాహం) రెండోది పాలొగామి (బహుభార్యత్వం).

- **ఏక వివాహం**: ఒక స్త్రీ ఒక పురుషున్ని లేదా ఒక పురుషుడు ఒక స్త్రీని వివాహమాడటం.
- **బహు వివాహం**: 1955 హిందు వివాహ చట్టం ప్రకారం బహు భార్యత్వం, బహు భర్తృత్వం నిషిద్ధం. ఒక పురుషుడు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది స్త్రీలను వివాహం చేసుకోవటం బహు భార్యత్వం. కొన్ని గిరిజన తెగల్లో (నాగాలు, గుండులు, బైగల్లో) కనిపిస్తుంది. (గణేశ్ ఈనాడు ప్రతిభ వ్యాసం) ఒక స్త్రీ ఒకరికంటే ఎక్కువ మంది భర్తలుగా కలిగి వుండటం బహు భర్తృత్వం, ఇందులో మళ్ళీ సొదర బహు భర్తృత్వం, సొదరేతర బహు భర్తృత్వం రెండు రకాలు ఉన్నాయి. ఒక స్త్రీ భర్తలంతా ఒకే కుటుంబానికి

చెంది, సొదరులైతే అది సొదర బహు భర్తృత్వం అవుతుంది. అలా కాకుండా స్త్రీ భర్తలంతా వివిధ కుటుంబాలకి చెందిన వారయితే దాన్ని సొదరేతర బహు భర్తృత్వం అంటారు. (నీలగిరి కొండల్లో నివసించే తొడ తెగల్లో ఈ బహు భర్తృత్వం కనిపస్తుంది). స్త్రీల జనాభా తక్కువగా ఉండటం. బాలిక శిశు మరణాల రేటు ఎక్కువగా వుండటం వల్ల బహు భర్తృత్వం వచ్చింది. అలాగే ఓలి అనే గిరిజన సంప్రదాయం కూడా ఒక కారణం. ఓలి అనగా పురుషుడు స్త్రీని వివాహం చేసుకోవాలి. అంటే వధువు తల్లి తండ్రులకు ధనం చెల్లించాలి. ఒకరు చెల్లించడం కష్టం, అంత స్తోమత ఉండేది కాదు. అందుకే ఇద్దరు లేదా ముగ్గురు చెల్లించి వివాహం చేసుకుంటారు. ఈ వ్యవస్థలు సామాజిక, ఆర్థిక, మతపరమైన కారణాల వల్ల ఏర్పడతాయి. వీటితోపాటు గిరిజన సమాజల్లో రెండు వివాహ పద్ధతులు కనిపిస్తున్నాయి.

- దేవర న్యాయం: భర్త చనిపోతే ఆ స్త్రీ మరిది(భర్త సొదరుడి)ని వివాహం చేసుకునే పద్ధతి.
- భార్య భాగిని న్యాయం: ఒక వ్యక్తి భార్య చనిపోతే ఆ భార్య యొక్క సోదరిని వివాహం చేసుకోవటం.

అయితే హిందు వివాహ పద్ధతిలో ఎనిమిది రకాల వివాహాలు వున్నాయి.

1. బ్రహ్మ వివాహం:

"ఆచ్ఛాద్య చార్చయిత్వా చ శ్రుతి శీలవతే స్వయమ్,

ఆహుయ దానం కన్యాయా బ్రాహ్మహు ధర్మః ప్రకీర్తితః."(మను-27)

విద్యాచారాలు గల వరునికి స్వయంగా ఆహ్వానించి, నూతన వస్త్రాల చేత అలంకారం చేసి, పూజించి, కన్యాదానం చేస్తే అది బ్రహ్మ వివాహం.

2. దైవ వివాహం:

"యజ్ఞేతు వితతే సమ్యగృత్విజే కర్మ కుర్వతే,

అలంకృత్య సుతాదానం దైవం ధర్మ్యం ప్రచక్షతే"(మను-28)

కన్యదాత యజ్ఞం చేయిస్తున్నప్పుడు ఆ రుత్విక్కుడికి (దక్షిణ పుచ్చుకొని యజ్ఞం చేయించేవాడికి) కన్యను అలంకరించి దానం చేస్తే అది దైవ వివాహం.

3. ఆర్ష వివాహం:

"ఏకం గోమిథునం ద్వే వా వరాదాదాయ ధర్మతః

కన్యా ప్రధానం విధివదార్షో దర్మస్స ఉచ్యతే"(మను-29)

వరుడి దగ్గర నుండి ఒకటి, రెండు జతల ఆవులనిగాని, వృషభాలనిగాని తీసుకుని కన్యను ఇవ్వటం ఆర్ష వివాహం.

4. ప్రాజపత్య వివాహం:

"సహోభౌ చరతాం ధర్మ మితి వాచానుభాష్య చ,

కన్యా ప్రదానమభ్యర్చ్య ప్రాజపత్యో విధిః స్మృతః'(మను-30)

కన్యను వరుడు అడగడానికి వచ్చిన తరువాత నీవు ధర్మపత్నిగా చేసుకోవాలని చెప్పి కన్యను ఇవ్వటం. వరుడిని ప్రార్థనపూర్వకంగా తన కుమార్తెను గ్రహించమని చెప్పడం ఇందులోని విశేషం.

5. అసుర వివాహం:

"జ్ఞాతిభ్యో ద్రవిణం దత్వా కన్యాయై చైవ శక్తితః,
కన్యా ప్రదానం స్వాచ్ఛంద్యాదాసురో ధర్మ ఉచ్యతే".(మను-31)

కన్య యొక్క తల్లితండ్రులుకు డబ్బులు ఇచ్చి కన్యకను కొనుక్కోవడం అసుర వివాహం.

6. గాంధర్వ వివాహం:

"ఇచ్ఛయా న్యోన్యసంయోగ: కన్యాయశ్చ వరస్య చ,
గాంధర్వస్సతు విజ్ఞేయో మైథున్యః కామసఃభవ:"(మను-32)

వధూ వరులిద్దరు ఒకరినోకరు ప్రేమించి పెద్దల అనుమితి లేకపోయినా జతకూడితే అది గాంధర్వ వివాహం.

7. రాక్షస వివాహం:

"హత్వా ఛిత్వా చ భిత్వా చ క్రోశంతీం రుదతీం గృహాత్,

ప్రసహ్య కన్యాహరణం రాక్షసో విధిరుచ్యతే."(మను-33)

కన్యకు ఇష్టం లేకపోయినా, అపహరించి, అడ్డు వచ్చిన బంధువులతో పోట్లాడి బలత్కారంగా తీసుకుపోవటం రాక్షస వివాహం.

8. పైశాచిక వివాహం:

సుప్తాం మత్తాం ప్రమత్తాం వార హూ యత్రోపగచ్ఛతి.

స పాపిష్టో వివాహానాం పైశాచశ్చాష్టమో ధమః(మను-34)

నిద్రలో వున్నప్పుడు, నిషామిదున్నప్పుడు ఎవరికి తెలియకుండా పైన పడి జతగూడటం పైశాచిక వివాహం.

## 1.3.1. గిరిజన వివాహాలు రకాలు:

గిరిజనులు తరతరాలుగా జనవాసాలకు దూరంగా కొండ కోనల్లో నివసిస్తున్నారు. వారి యొక్క ప్రదేశాలలో, వారి యొక్క ప్రత్యేకమైన ఆచారాలను సంప్రదాయాలను పాటిస్తున్నారు.

సవరులు:

సవరులలో భిన్నమైన ఆచారాలు కనిపిస్తాయి. స్త్రీ, పురుషుడు ప్రేమించుకుంటే ఆ స్త్రీని పురుషుడు తన ఇంటికి తీసుకెళ్తాడు. ఈ విధంగా రెండు మూడుసార్లు జరిగిన తరువాత వారికి వివాహం చేస్తారు. ప్రేమ పెళ్ళిళ్ళు అనేవి వీరి ఆచారంలో భాగం. రాక్షస వివాహం కూడా వీరి ఆచారంలో ఉంది. పురుషుడికి ఒక స్త్రీ నచ్చినట్లయితే ఆ పురుషుని యొక్క ఊరివారంతా ఆ నచ్చిన అమ్మాయి ఊరికి వెళ్ళి బలవంతంగా తీసుకొస్తారు. ఆ అమ్మాయి కూడా ఇష్టపడితే వివాహం చేస్తారు, ఇష్టం లేకపోతే వదిలేస్తారు.

ఒకే గ్రామానికి చెందిన వారిలో వారు వివాహం చేసుకోరాదు. వేరు వేరు గ్రామాలకి చెందిన వారని వివాహం చేసుకోవచ్చు. వివాహ సందర్భంలో సారను తప్పనిసరిగా సేవిస్తారు. స్త్రీని పెళ్ళి చేసుకోవాలి అంటే పురుషుడు ఆమె తల్లితండ్రులకు కొంత సొమ్ము చెల్లించాలి. ఒకవేళ

అన్న చనిపోయినప్పుడు అతని భార్యను తమ్ముడు చేసుకోవటం కూడా వీరి ఆచారం. భర్త అన్నను వివాహం చేసుకోకూడదు. సవరులలో ప్రేమ వివాహాలు జరగడానికి గల కారణం. వేరు వేరు గ్రామలకు చెందిన స్త్రీ పురుషులు కొండ ఉసిరికాయలు, పుట్ట తేనె, మొదలైనా నిత్యావసర వస్తువులను సేకరించడానికి రోజు అడవులలోకి వెళ్తారు. ఇలా రోజు వెళ్ళడం వలన వారి మద్య పరిచయం ప్రేమగా మారుతుంది. ఈ ప్రేమ ద్వారా లైంగిక సంబంధాలు ఏర్పడతాయి. పెళ్ళికి ముందే లైంగిక సంబంధం కలిగి వుండడం తప్పుగా భావించరు. ఒకవేళ గర్భవతి అయిన ప్రియుడు ప్రియురాలిని మోసగించరు. వీరిని సంఘములో నీచంగా చూడరు. యువతి యువకులకు వివాహం నిశ్చయమైనప్పుడు రెండు కుటుంబాల వారు సారాను తయారు చేస్తారు. అమ్మాయి వాళ్ళు అబ్బాయి ఇంటికి వస్తారు. ఇలా వచ్చిన తరువాత ఉభయుల మధ్య సంభాషణలు జరుగుతాయి. సంభాషణ అనంతరం ఉంగరాన్ని పెళ్ళి కుమారుడు పెళ్ళి కుమార్తెకు బహుమతిగా ఇస్తాడు. ఇరుపక్షాల వారు సమ్మతించినట్లయితే పెళ్ళి కుమార్తె, పెళ్ళి కుమారునికి ఇంట్లో పడక సిద్ధం చేస్తుంది. మరుసటి రోజు పెళ్ళి కుమార్తె ఆమె తల్లిదండ్రులతో పెళ్ళి కుమారుని ఇంటికి వెళ్తుంది. అక్కడ కూడ ఇరుపక్షాల అంగీకారంతో వధు వరులను దంపతులుగా నిర్ధారిస్తారు.

**కోయ జాతి:**

కోయల వివాహ పద్ధతులు మిగిలిన ఆదిమ గిరిజనుల కంటే విచిత్రంగా ఉంటాయి. వీరి వివాహాలలో రకరకాల పద్ధతులను అవలంబిస్తారు.

1 వధువుని బంధించి తెచ్చి వివాహమాడటం.
2 సేవ చేసి వివాహం చేసుకోవటం.
3 సంప్రదింపుల ద్వారా వివాహం చేసుకోవటం.
4 ప్రేమించి పెళ్ళి చేసుకోవడం
5 లేచిపోయి వివాహం చేసుకోవడం

i. అబ్బాయికి ఇష్టమైన అమ్మాయిని, ఆ అబ్బాయి ఊరి జనం అమ్మాయి ఊరికి వెళ్ళి బలవంతంగా తీసుకొని వస్తారు. పెద్దల ముందు అ అమ్మాయిని వరుడు నచ్చాడా? లేదా? అని అడుగుతారు. ఇష్టం లేదంటే అ అమ్మాయిని వదిలిపెడతారు. పెళ్ళి చేసుకొమ్మని బలవంతం పెట్టరు. వివాహ విషయంలో స్త్రీ పురు  లకు స్వేచ్ఛ వుంది.

ii. సేవ చేసి వివాహం చేసుకోవడం అనేది కోయల వివాహ పద్ధతిలో ప్రధానమైనది. ఒక అమ్మాయికి అబ్బాయి బాగా నచ్చితే, అతన్ని ఒప్పించడానికి అ అమ్మాయి అతని ఇంటికి వెళ్ళి పనులు చేస్తూ ఉంటుంది. అత్త మామలకి సేవలు చేస్తూ వారికి ఇష్టమైన విధంగా ప్రవర్తిస్తుంది. అ అమ్మాయి ఎన్ని రోజులైనా ఉండవచ్చు. ఆ అమ్మాయి పనితీరు, మంచితనం నచ్చితే అబ్బాయినిచి వివాహం చేస్తారు. శాశ్వతంగా తమ ఇంట్లోనే ఉంచుకుంటారు. ఈ పద్ధతి స్త్రీ పురుషులు ఇద్దరికి వర్తిస్తుంది.

iii. సంప్రదింపుల ద్వారా కూడా వీరు వివాహం చేసుకుంటారు. ఒక అమ్మాయి బాగా నచ్చితే అబ్బాయి ముందుగా తన స్నేహితుల ద్వారా అమ్మాయి తల్లిదండ్రులకి విషయం తెలియజేస్తాడు. అన్ని విషయాలు నచ్చినట్లయతే అబ్బాయిని తల్లిదండ్రులతో వచ్చి పిల్లను చూసుకొమ్మంటారు. ఆ అబ్బాయి తన తల్లిదండ్రులని, కుల పెద్దలని తీసుకొని అమ్మాయి ఇంటికి వెళ్తారు. ఇరువురు సంభాషించుకున్న తర్వాత ఇష్టమైతే అబ్బాయి అమ్మాయి తండ్రికి మూడు సీసాల సారాను ఇస్తారు. అది అందరూ తాగి పెళ్ళి జరిపిస్తారు.

iv. కోయలు ఎక్కువగా ప్రేమ పెళ్ళిళ్లను చేసుకుంటూ ఉంటారు. దట్టమైన అడవులలో కొండల మధ్య తిరుగుతూ ఉంటారు. ఈ విధంగా తిరుగుతున్న కోయ స్త్రీ, పురుషుల మధ్య ప్రేమ చిగురిస్తుంది. పెద్దల సమ్మతంతో వివాహం చేసుకుంటారు.

v. లేచిపోయి వివాహం చేసుకోవటం కోయలు తప్పుగా భావించరు. ఎందుకంటే కోయల స్త్రీలు అందంగా ఉంటారు. అందువలన ఒక స్త్రీని ఇద్దరు ముగ్గురు పురుషులు ఇష్టపడవచ్చు. కాబట్టి కోయ స్త్రీ తనకు ఇష్టమైన పురుషుడిని తీసుకొని దూరంగా పారిపోతుంది. పారిపోయి అక్కడ వివాహం చేసుకొని కొన్ని సంవత్సరాల తర్వాత తిరిగి తన గూడానికి వస్తారు. ఇలా వచ్చిన వారిని గూడెం కోయలు ఆదరిస్తారు.

కోయ జాతివారు అన్న కూతుర్ని వివాహం చేసుకోవచ్చు. దీనికే మొదటి ప్రాధాన్యతనిస్తారు. వివాహం సంప్రదింపులలోను, సందర్భాలలోను వారిపైన వారే పూర్తి బాధ్యత వహిస్తారు. గ్రామంలోని పెద్దకాపు, చిన్నకాపు ఆధ్వర్యంలో వివాహాలు చేస్తారు. గ్రామంలో కోయజాతి వారందరికీ పెళ్ళి కుమారుడు, విందు వినోదాలు ఇవ్వడం ఆచారంలో భాగం. పెళ్ళి సమయంలో సారాయి త్రాగటం, పంది మాంసం తినటం, వీరి ఆచారంలో ప్రధానమైనది. ఏ పరిస్థితిలోనైనా

పెళ్ళి కుమారుడు విందును ఏర్పాటు చేయకపోతే పెళ్ళి కూతురు మెడలో తాళి కట్టడానికి వీలులేదు. విందు చేసేవరకు భార్యభర్తలుగా గుర్తించరు. గ్రామస్తులు వివాహ విషయంలో కట్టుదిట్టమైన సంప్రదాయల్ని పాటిస్తారు. ఏ కారణం చేతనైనా విందు చేయకుండా పెళ్ళికుమారుడు చనిపోతే అతని శవాన్ని కాశి బండిలో స్మశానానికి తీసుకొని వెళ్ళి దహనం చేస్తారు.

## కొండ రెడ్లు

కొండరెడ్ల వివాహ పద్ధతులు కోయలను పోలి ఉంటాయి.

a) ఊడిగం చేసి పెళ్ళి చేసుకోవటం
b) సంప్రదింపుల ద్వారా పెళ్ళి చేసుకోవటం
c) లేచిపోయి పెళ్ళి చేసుకోవటం

కోయజాతి వివాహ పద్ధతిలోని వధువుని బంధించి పెళ్ళి చేసుకోవటం వీరు తప్పుగా భావిస్తారు. కోయవారి పద్ధతిలో లేపుకురావడాన్ని కొండరెడ్లు దురాచారంగా భావిస్తారు. అదే విధంగా ప్రేమించి పెళ్ళి చేసుకోవటం కూడా వీళ్ల దృష్టిలో తప్పు. ఈ పద్ధతులు కాకుండా, మూడు పద్ధతులను మాత్రమే చేసుకుంటారు. వీళ్ళు సోదరుని భార్యని వివాహం చేసుకోవచ్చు. ఓలి అనే పద్ధతి కొండ రెడ్లలో ప్రధానమైనది. అమ్మాయి తనకి నచ్చిన అబ్బాయికి కొంత సొమ్ము చెల్లించి వివాహం చేసుకోవాలి. కన్యాశుల్కం వీరి ఆచారంలో వుంది. 'ఊడిగము' చేసి పెళ్ళి చేసుకోవడం అనేది కొండరెడ్ల వివాహాలలో ప్రధానమైనది. అబ్బాయి తాను ఇష్టపడిన అమ్మాయి ఇంటికి వెళ్ళి, ఆ అమ్మాయి తండ్రి నిర్దేశించిన గడువు వరకు సేవచేసి అతని అనుమతి పొంది పెళ్ళి చేసుకోవటం. ఆ అమ్మాయి తండ్రికి పురుష సంతానం లేకపోతే ఈ అల్లుడు ఇల్లరికం ఉంటాడు.

## గోండులు

గోండుల వివాహ ఆచారాలు, కోయల వివాహ ఆచారాలు దాదాపుగా ఒకే విధంగా ఉంటాయి. వీరు కూడా నాలుగు రకాల పద్ధతులను పాటిస్తున్నారు.

a) సంప్రదింపుల ద్వారా వివాహం చేసుకోవటం

b) ఊడిగం చేసి పెళ్ళి చేసుకోవటం

c) ఎత్తుకొని పోయి వివాహం చేసుకొవటం

d) ఒకరినొకరు ప్రేమించుకొని లేచిపోయి వివాహం చేసుకోవటం

a) గ్రామ పెద్దల ద్వారా రెండు కుటుంబాల సంప్రదింపుల ద్వారా, వారి అభిప్రాయాలు తెలుసుకొని, నచ్చినట్లయితే అమ్మాయి ఇంటికి అబ్బాయి వాళ్ళను విందుకు ఆహ్వానిస్తారు. సంబంధం నిశ్చయించినందుకు గ్రామ పెద్దకు కొంత నగదును ఇరుపక్షాల వారు చెల్లిస్తారు. అనివార్య కారణాల వల్ల పెళ్ళి నిశ్చయం కాకపోయినా అమ్మాయి తరపు వారు సంప్రదింపుల్లో పాల్గోన్నందుకు గ్రామ పెద్దలకు నగదు ఇస్తారు. ఆ సొమ్ముతో గ్రామ పెద్దలు సారను తాగుతారు. గ్రామ పూజారి (కటోరా) పెళ్ళి రోజును నిర్ణయిస్తారు. పెళ్ళికి ముందు రోజు అబ్బాయి తరపు బంధువులు, అమ్మాయి ఇంటికి చీర, సారే, నగలు మొదలైన సంప్రదాయానికి సంబంధించిన వస్తువులను తీసుకొని వెళ్లారు. అమ్మాయి తల్లితండ్రులు, అబ్బాయి తరపు బంధువులు తెచ్చిన సామానులతో తమ బంధువులకు విందు ఏర్పాటు చేస్తారు. అమ్మాయిని అబ్బాయి ఇంటికి తీసుకొని వచ్చి వివాహం చేస్తారు. వీరిలో వరకట్న నిషేధం వల్ల వరుడు వధువు తల్లిదండ్రులకు కొంత కన్యాశుల్కాన్ని ఇవ్వాలి.

b) అబ్బాయికి అమ్మాయి బాగా నచ్చినట్లయితే, కాబోయే మామగారు నిర్దేశించిన గడువు వరకు సేవచేసి, అతను ఒప్పుకుంటే పెళ్ళి చేయవచ్చు.

c) అబ్బాయి తరపువారు అమ్మాయి వున్న గ్రామంలోని గ్రామ పెద్దకు, మేము మీ గ్రామం నుండి పెళ్ళి కూతురుని అపహరిస్తున్నామని కబురు చేస్తారు. అబ్బాయి తరపు బంధువులు అనుకున్న ప్రకారం అడవిలో ఒంటరిగా వున్నప్పుడు ఆ అమ్మాయిని గ్రామానికి తీసుకెళ్తారు. అమ్మాయిని అపహరించడానికి అమ్మాయి తరపు వాళ్ళు సహకరిస్తారు. అమ్మాయికి కూడా నచ్చినట్లయితే దేవరి(పూజారి), పెళ్ళికొడుకు, తల్లిదండ్రుల సమక్షంలో వరుని ఇంట్లోనే వివాహం చేస్తారు. పెళ్ళి అయిన వెంటనే అబ్బాయి తల్లితండ్రులను బంధువులను ఆహ్వానిస్తారు. అబ్బాయి కన్యాశుల్కంగా అమ్మాయి తండ్రికి ఆవును కొంత రొక్కమును, తల్లికి ఏడు చీరలను ఇస్తాడు.

ఎరుకల పెళ్ళి:

యుక్త వయసు వచ్చిన అమ్మాయికి అబ్బాయికి సంబంధాలు చూస్తారు. వీరి యొక్క వివాహాల్ని పెద్దల సమక్షంలో జరుగుతాయి. ఒకే గోత్రం వారిని పెళ్ళి చేసుకోరు. వేరువేరు గోత్రాల వారినే వివాహం చేసుకుంటారు. పెద్దవాళ్లు సంబంధాలు చూస్తారు. అబ్బాయి అమ్మాయి వాళ్లకు ముందుగా వాళ్ల ఇష్టాన్ని బట్టి కబురు చేస్తారు. అమ్మాయి వాళ్లకి అబ్బాయి నచ్చితే, అబ్బాయి తరపున ముగ్గురు ఆడవాళ్ళు పెళ్ళి చూపులకి వెళతారు. అమ్మాయిని దగ్గరనుంచి చూసి లోపాలు ఏమి లేకపోతే పెళ్ళికి ఒప్పుకుంటారు. అమ్మాయి తరపున కూడా పెళ్ళిచూపులు అబ్బాయిని చూస్తారు. ఈ వివాహం ఇద్దరికి నచ్చినట్లయితే మంచి రోజున పావుసేరు పెట్టుకుంటారు. పావుసేరు అంటే అమ్మాయి తండ్రికి, అబ్బాయి తండ్రికి ఒకరినొకరు సారాయి తాగుతూ ఒట్టు పెట్టుకుంటారు. మీ ఇంట్లోగాని, మా ఇంట్లోగాని ఎటువంటి అశుభం జరిగినా పెళ్ళి జరిపించకూడదు. పావుసేరు ఇచ్చిన వారం పది రోజులకు ఎటువంటి అశుభం జరిగినా ఆపేస్తారు. ఒకవేళ జరగకపోతే ముంతకల్లు పెట్టుకుంటారు. ఇది పెట్టినా వారం రోజులలో కోడిగాని, పందిగాని, మనిషిగాని చనిపోతే వివాహం పెట్టుకోరు. ఎలాంటి అశుభాలు జరగకపోతే పెద్దల ద్వారా ముహూర్తాన్ని నిర్ణయిస్తారు. పెళ్ళికి ముందు రోజున వధూ వరులకు బ్రహ్మముడులు వేసి నలుగు పెడ్తారు. ఆ తరువాత వధువుకు వరుడు తరపు వారు కొత్తచీర, జాకెట్టు, గాజులు ఇస్తారు. వరుడికి కూడా వధువు తరపువాళ్ళు బట్టలు పెడ్తారు. ఆ బట్టలతో వధువు వరులను అలంకరిస్తారు. వధువుకు ఎడమవైపు బుగ్గపై, వరుడికి కుడివైపు కాటుక పెడ్తారు. కాళ్లకు సున్నం పసుపు కలిపి పారాణిగా పూస్తారు. వధు వరులను పెళ్ళి పీటలపై కూర్చొబెడతారు. పసుపుకొమ్ముతో తాళి కట్టిస్తారు. అందరి సమక్షంలో కులపెద్ద వినిపించేలా ప్రకటిస్తాడు. పలానా వాళ్ల కూతురు ఈనాటి నుండి పలానా వారి భార్యగా మారుతుంది. వీరిద్దరు ఈ రోజు నుంచి భార్య భర్తలు అని ప్రకటిస్తాడు. పెళ్ళి అయిన తరువాత వధు వరుల నుంచి కొంత డబ్బును తీసుకుంటారు. వాటిని తాగడానికి ఉపయోగించుకుంటారు. విధవరాలని గాని రెండవ పెళ్ళి చేసుకున్న వాళ్లని, దేవునికి, దేవతలకి సమర్పించిన పెళ్ళికి అనుమతించరు.

చెంచులు:

చెంచులలో వివాహ పద్ధతులు కట్టుదిట్టంగా ఉంటాయి. అబ్బాయి తరపున వారు అమ్మాయి కోసం ఐదుమంది బంధువులను వెంటబెట్టుకొని గూడల వెంట తిరుగుతారు. అమ్మాయి వారికి దొరికి నచ్చితే, అబ్బాయి వాళ్ళు వచ్చిన విషయం అమ్మాయి వాళ్ళకు తెలియజేస్తే అలంకరించి చూడటానికి సిద్ధం చేస్తారు. నచ్చినట్లయితే వెంటనే నిశ్చితార్థం పెట్టుకుంటారు. ఒకే గోత్రానికి చెందిన వారిని వీరు చేసుకోరు. చెంచులలో ఎక్కువగా పేదవారు ఉండటం వల్ల వరకట్నానికి అవకాశం ఉండదు. అబ్బాయి తరుపువారే వారి శక్తిమేరకు పెడతారు. సంప్రదాయం ప్రకారం పెళ్లి ముందు నలుగులు పెట్టి ఇద్దరికి ప్రక్కపక్కన పెట్టి స్నానం చేయిస్తారు. కొత్త బట్టలతో పీటలపై కూర్చుంటారు. వరుడు కూడా మెట్టెలు ధరించడం ఆచారం. ఒకరికి ఒకరు తొడుగుకుంటారు. తాళి కట్టే ముందు పురోహితుడు అందరికి సమ్మతమేనా అడిగి కట్టిస్తాడు.

లంబాడీలు:

లంబాడీలలో వివాహంలో ఎక్కువగా హిందూ సంప్రదాయంలోనే చేస్తారు. వీరికి ఉన్న ఆచారాలను పాటిస్తూ, అదేవిధంగా ఈ ఆచారాలలో ప్రాంతాలను బట్టి మార్పులు ఉండవచ్చు. పెళ్ళిపనులు నెల రోజుల ముందు నుంచే ప్రారంభిస్తారు. అబ్బాయికి మంగళ స్నానాలు చేయించి, ఇంట్లో ఉన్న అక్క చెల్లెళ్లు మరియు వదినలతో హారతి ఇస్తారు. పెళ్ళి చేసే వారింటికి ఒకరోజు ముందుగానే వెళ్ళి విడిది చేస్తారు. రాయలసీమలో అయితే ఆడపిల్లల ఇంటి దగ్గరే వివాహం చేస్తారు. ఎవ్వరి ఇంటి దగ్గర వివాహం అయినా పెళ్ళికి ముందురోజు రాత్రి, ఆ గ్రామం పాఠశాలలోగాని, గుడిలోగాని విడిది చేస్తారు. పెళ్ళి కొడుకును చేసిన తరువాత వారి పూర్వీకులకు, సాంబ్రాణి వెయ్యడం. వారి వంశానికి సంబంధించిన వాళ్ళకు గుర్తుగా ఉన్న ఆభరణాలను ధరిస్తారు. పంతులు దగ్గర నిర్ణయించిన తేదీల పరంగా వివాహాలను జరిపిస్తారు. వధువుకు ఎడమ బుగ్గన, వరునికి కుడి బుగ్గన కాటుక చుక్క పెట్టి కాళ్లకు పాతకాలం అయితే పసుపు సున్నంతో పారాణి పూసి పెళ్ళికి సిద్దం చెస్తారు. పెళ్ళి అయిన తరువాత వధూవరులు తూర్పునకు తిరిగి నీళ్ళు ధారగా పోసి, సూర్య నమస్కారం లేదా అరుంధతి నక్షత్రం చూపిస్తారు.

పెళ్లి అయిన సాయంత్రం వధువు కట్నం కింద సామానులు, వంటలకు సంబంధించిన వాటిని వారి తాహత్తుకు తగ్గట్టుగా సమర్పిస్తారు. ఇదొక కార్యక్రమంగా జరుగుతుంది. ఇందులో ఆడవాళ్ళు మాత్రమే పాల్గొంటారు. ఆ ఆడ గుంపులో అమ్మాయి తరపువారు ఒక ఆమె వాటిని గురించి, తెచ్చిన సామాను గురించి, అందరికి వినిపించేలా ప్రకటిస్తుంది. అలా ప్రకటించి ఇచ్చిన సామాగ్రిని, పెళ్ళికొడుకు అమ్మగారు స్వీకరిస్తారు. ఆ తంతు ముగిసాక అబ్బాయి అమ్మ వెండి వస్తువులు, పెళ్ళికూతురు ద్వారా సమర్పించేలా చేసి, ఆమెచేత కాబోయే అత్తగారి కాళ్లు నొక్కించి, నమస్కారం చేయిస్తారు. అదే పద్ధతిలోనే వరుసకు అత్త అయ్యే వాళ్లకు, ఆకు వక్కలు, జాకెటు ముక్కలతో సమర్పించి, కాళ్లు వధువు నొక్కాలి. ఈ కార్యక్రమం పూర్తి కాగానే వధువు అప్పగింతలు అయిపోయాక వధువు తరపు బంధువులు ఆమెను వదిలి వెళ్ళి . వివాహం పూర్తయ్యాక పందిట్లో గొర్రెను సమర్పించి, వధూ వరులకు ఆ మాంసం ద్వారా తయారు చేసిన నల్ల కూరను వారికి తినిపిస్తారు.

### 1.3.1. ఆధునిక వివాహాలు–రకాలు:

మానవుడు దశల పరిణామం చెందినట్లుగానే వివాహంలో చాలా మార్పులు వచ్చాయి. వారి వారి స్థాయిలను బట్టి, వివాహాలు జరుగుతున్నాయి. వారి ఆలోచనా విధానాన్ని బట్టి వివాహాలు చేసుకుంటున్నారు. అందులోని రకాలను వివరిస్తాను.

1. ప్రేమ వివాహం:

   ఒకర్ని ఒకరు ఇష్టపడి, ఇద్దరి అంగీకారం మేరకు పెద్దల సమక్షంలో గాని లేదా వారికి ఇష్టమైన పద్ధతిలో చేసుకుంటారు. ప్రేమ వివాహం ఒకే కులంలో కూడా జరగొచ్చు. ఈ వివాహం ఎక్కువగా రెండు రకాలుగా కనిపిస్తుంది. కులాంతర వివాహం మరియు మతాంతర వివాహం. ఒక కులానికి చెంది వెరొక కులానికి చెందిన వారిని వివాహం చేసుకుంటే అది కులాంతర వివాహం అవుతుంది. ఒక మతానికి చెందినవారు వెరొక మతానికి సంబంధించిన వారిని చేసుకుంటే అది మతాంతర వివాహం అవుతుంది.

2. సంస్కరణ వివాహం:

సంస్కరణ వివాహం అంటే పెళ్ళి పద్ధతిలోగాని, పెళ్ళి షరతులోగాని, ప్రమాణాలతో గాని మార్పు ఉంటుంది. అంటే సంస్కృతానికి బదులు తెలుగులో మంత్రాలు చదివినా సంస్కరణ కింద లెక్క. ఇలా ఏదో ఒక మార్పు వుంటుంది.

3. ఆదర్శ వివాహం:

కన్యాదానం ఉండదు. ఒకర్ని ఒకరు ఎన్నుకొనుట ఉండదు. పెళ్ళి ప్రమాణాలు అర్థమయ్యే భాషలో ఉంటాయి. కలిమిలేములలో కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ నీకు స్నేహితురాలిగా, సహచారిగా, ప్రేయసిగా ఉంటానని ప్రమాణం, వరుడు కుడా ప్రమాణం చేస్తాడు.

4. విప్లవ వివాహం:

పెండ్లి తంతు వుండదు. వేదిక వుండదు. ప్రమాణలు వుండవు. విప్లవాత్మకమైన వివాహం అంటే మూడొవ్యక్తి ప్రమేయం లేకుండా కలిసి కాపురం చేయడం.

5. బౌద్ధ వివాహం:

ఈ వివాహంలో అంబేద్కర్, బుద్దుడి ఫొటోల ముందు, బౌద్ధ మతం గురువు సమక్షంలో జరుగుతుంది.

6. ఆన్ లైన్ పెళ్ళిళ్ళు

కోవి 19 ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో మార్పులను తీసుకువచ్చింది. ఒక్కసారిగా అందరిని భయభ్రాంతులకి గురి చేసింది. అలాగే వివాహంలో కూడా మార్పులు సంభవించాయి. రాష్ట్రాల వారిగా వారికి వారు నిబంధనలను విధించుకున్నారు. ఆ స్థితిలో జరిగినా వివాహాలు అన్ని వర్చువల్‌గా జరిగాయి. తక్కువ మందితో జరిగాయి. కొన్ని గూగుల్ మీట్, జూమ్ మీట్, యూట్యుబ్ ద్వారా వివాహాలు జరిగాయి. ఈ విధమైన వివాహాలు కోవిడ్‌కు ముందు కూడా జరిగాయి. కాని అతి తక్కువ సంఖ్యలో జరిగాయి. కోవిడ్ తరువాత ఎక్కువ అయ్యాయి. యన్ ఆర్ ఐ సంబంధాలు వచ్చినప్పుడు వరుడు విదేశాలలో ఉండి, వధువు భారతదేశంలో ఉన్నప్పుడు ఇలాంటి వివాహాలు చేసారు. వీటికి సంబంధించిన కథలను ఐదవ అధ్యాయంలో వివరించే ప్రయత్నం చేస్తాను. మ్యాట్రిమోని, యాప్స్ ద్వారా కూడా సంబంధాలు కుదరడం. ఆన్ లైన్‌తో జరిగే పెళ్ళిళ్ళు ఎక్కువ శాతం మోసపూరితమైనవి.

## 1.4. హిందూ వివాహం

మానవుని జీవితంలో ముఖ్యమైన వేడుక వివాహం. వివాహం అనేది వారి వారి స్వంత నిర్ణయం. ఎక్కువ శాతం ఒంటరిగా జీవించలేక తోడు కోసం, ప్రేమ కోసం పెళ్ళి చేసుకుంటారు. వివాహం అనేది సంస్కృతిలో భాగం. ఇప్పుడు పెళ్ళి మాట వినగానే మన కళ్ల ముందు పచ్చని గడపలు, మామిడి తోరణాలు, భాజా భజంత్రీలు, పట్టు చీరలు ధరించిన మగువలు, తళుకు బెళకుల నగలు విందులు వినోదా ... ఇలా కళ్లముందు దృశ్యం కనిపిస్తుంది. హిందువులకు వివాహం అనేది ప్రవిత్ర కార్యం. ప్రతి సంస్కృతిపై వేరే సంస్కృతి ప్రభావం ఎంతో కొంత ఉంటుంది. పూర్వం జరిగే వివాహాలకు ఇప్పటికి జరిగే వివాహాలకు చాల భేదం ఉంది. వధువు వరుడు విషయంలో పెద్దల జోక్యం, మధ్యవర్తుల జోక్యం ఎక్కువగా ఉండేది. వివాహం జరిగే సమయంలోనే ఒకర్ని ఒకరు చూసుకునేవారు. చూసుకోకుండా చేసుకున్న ఇబ్బందుల వల్ల, ఆ తరువాత పెళ్ళిచూపులు అనేది ప్రారంభం అయ్యింది. వివాహం అనేది స్త్రీ పురుషులకు ఒకే విధంగా ఉండదు. పెళ్లి ఆడపిల్ల తల్లి తండ్రులకి శాపంగా మారింది. కట్నం పేరుతో వారిని తరతరాలుగా వెంటడుతూనే ఉంది. అందుకే ఆడపిల్ల పుట్టగానే భయపడడానికి ఇదే మొదటి కారణం. చిన్నతనం నుంచి కూడా పెళ్ళి చేయడానికే అన్నట్టుగా పెంచుతారు. కట్నాలను నిషేధిస్తూ చట్టాలు వచ్చిన ఏ ప్రయోజనం లేదు. 1956లో హిందూ వివాహ చట్టం రూపొందించబడింది. హిందూ మతంలో వున్న విభిన్న సామాజిక వర్గాలు వేరు వేరు వివాహ పద్ధతులలో జరుగుతుంది. హిందు వివాహంలో ఎక్కువగా వాళ్ళ మతాచారాలను పాటిస్తారు. పూర్వకాలంలో ఉన్న పద్ధతులు గమనిస్తే 35 పైన పద్ధతులు కనిపిస్తాయి. నాలుగు నుంచి ఐదు రోజులు చేసేవారు. (వివాహ ప్రయోగ దర్పణము – లక్ష్మి నృసింహ శాస్త్రి)

1. పెళ్ళి చూపులు, 2. నిశ్చితార్థం, 3. స్నాతకం, 4. కాశి ప్రయాణం, 5. వర పూజ, 6. గౌరి పూజ, 7. మంగళ స్నానాలు, 8. కన్యా వరణం, 9. మదుపర్కాలు, 10. యజ్ఞో పవిత్రధారణ, 11. మహాసంకల్పం, 12. కాళ్లు కడుగుట, 13. సుముహూర్తం, 14. కాళ్లు తొక్కించడం, 15. కన్యాదానం, 16. స్వర్ణజలాబిమంత్రం, 17. యాత్రే బందనం ,18. మంగళ సూత్రదారణ. 19. తలంబ్రాలు. 20. బ్రహ్మ ముడి, 21. అంగులియకాలు తియ్యడం, 22. సప్తపది. 23. హోమం, 24. సన్నికల్లు తొక్కడం, 25. రాజహోమం, 26. స్థాలిపాకం, 27. నాగవల్లి, 28. సదస్యం, 29.

నల్లపూసలు కుట్టడం, 30. అరుంధతి దర్శనం, 31, ఉయ్యాలలోని బొమ్మని అప్పజెప్పడం. 32. అంపకాలు, 33. సత్యనారాయణ వ్రతం, 34. కంకణ విమోచనం, 35. గర్భాదానం. కాలక్రమంలో, పరిస్థితుల ప్రభావం వల్ల ఈ పద్ధతులు అన్ని పోయి కొన్ని మాత్రమే కనిపిస్తాయి. వివాహాలు మొత్తంగా చూసినప్పుడు మనకు రెండు రకలుగా కనిపిస్తాయి. ఒకటి మంత్రాలతో జరిగే పెళ్ళిళ్ళు, రెండు మంత్రాలు లేకుండా జరిగే పెళ్ళిళ్ళు. చాలా వరకు హిందు వివాహాలు సాంప్రదాయకంగా మంత్ర మంగళ వాయిద్య, విందు వినోధాలతో జరుగుతున్నాయి. ఈ వివాహ ఆచారాలను గమనిస్తే కొన్ని ఆలోచించి పెట్టినవి అయితే, ఇంకొన్ని అవసరార్థం పెట్టుకున్నవి. అయితే వాటిలో కొన్ని పద్ధతులు వివరంగా తెలుసుకుందాం.

**1. పెళ్ళి చూపులు:**

పెళ్ళి చూపులకి కూడా కొంత మంది మంచి ముహూర్తం చూసుకొని వెళ్తారు. ఎక్కువగా ఈ పెళ్ళి చూపులు అమ్మాయి ఇంట్లో జరుగుతాయి. అమ్మాయిని చూడటానికి రమ్మని, అబ్బాయి తల్లితండ్రులకి కబురు పంపాలి. ఒకరినొకరు చూసుకొని అభిప్రాయలు తెలుపుకోవాలి. అమ్మాయి తరపువారు, అబ్బాయి తరపువారు ఒక దగ్గర చేరి కట్న కానుకలు మాట్లాడుకుంటారు.

**2. నిశ్చితార్థం:**

నిశ్చితార్థానికి కూడా మంచి ముహూర్తం చూస్తారు. వధూవరుల యొక్క దోషాలు చూసి తగిన ముహూర్తాన్ని నిర్ణయిస్తారు. కన్యాదాత ఇంటికి వెళ్ళి పెట్టుపోతలు మాట్లాడుకుని మీ అమ్మాయిని మా అబ్బాయికి చేసుకుంటాం అని తెలిపి, అమ్మాయికి కొత్తబట్టలు పూలు, పళ్ళు, లగ్న పత్రికలు రాయించి పరస్పరం పుచ్చుకుంటారు. ముందుగా లగ్న పత్రికను పసుపు కుంకుమ రాసి దేవుని దగ్గర పెడతారు. వెనుకటి కాలాల్లో అయితే రాగి రేకుపై లగ్న పత్రిక రాసేవారు.

**3. అంకరారోపణం:**

ఇంటిని అలంకరించి, ఐదు మూకుళ్ళలో పుట్ట మట్టిని నింపుతారు. నవ ధాన్యాలు తెచ్చి గో క్షీరంతో క్షాళన చేసి, మూకుళ్ళలో వాటిని నింపి నీళ్ళు పోయాలి. పెళ్ళి రోజున వీటిని కల్యాణ

మండపంలో ఉంచుతారు. 16 రోజుల పండుగనాడు పూజలు నిర్వర్తించి మట్టిని చెట్ల పాదుల్లో పోస్తారు.

### 4. స్నాతకం

బ్రహ్మచర్యం శ్రమ నుండి గృహస్థశ్రమంలో చేరడానికి చెసే వ్రతమే స్నాతక వ్రతం. అన్ని దీక్షలను వదిలేయాలి. క్షురకర్మ చేయించుకుని వేన్నీళ్లతో స్నానం చేసిన తరువాత స్నాతకుడవుతాడు. "అది ఏ వ్రతంలో ముఖ్య క్రియ కాబట్టి దీనికి స్నాతకమని పేరు. దీన్నే ఈనాడు విశ్వవిద్యలయాల్లో స్నాతకోత్సవమని (convocation) పిలుస్తున్నారు". (సప్తపది. రఘునాథాచార్య. 1985: 26)

### 5. కాశీయాత్ర

పెళ్ళికొడుకు కాశీయాత్రకు మెడలో పసుపుగుడ్డ వేసుకుని, గొడుగు పట్టుకుంటాడు. చేతితో కర్ర పట్టుకుని, కాళ్లకు పాదుకలు వేసుకొని నేను బ్రహ్మచారిగానే ఉంటాను. కాశికి వేడతను అని బయలుదేరినప్పుడు కన్య సోదరుడు కాని కన్యదాతగాని బ్రతిమిలాడి నచ్చచెప్పుతారు. మీకు మా అమ్మాయిని ఇస్తాము. బ్రహ్మచారిగా కాకుండా సంతోషంగా ఉండండి. ఈ పద్ధతి గ్రామీణ ప్రాంతాలలో అక్కడక్కడ కనిపిస్తుంది. నేడు ఇది హాస్యాస్పదంగా, సరదాగా బంధుమిత్రులతో నవ్వుకునేలా ఉంది.

### 6. వర పూజ

వరుడు కళ్యాణ మండపానికి వచ్చిన తరువాత, వధువు తరపు బంధువులంతా మంగళ వాయిద్యాలతో వారికి ఎదురెళ్ళుతారు. వరుణ్ణి శ్రీ లక్ష్మీనారాయణ స్వరూపుడిగా భావిస్తారు. కన్య దాత భార్యతోగాని, కన్య సోదరుడితోగాని కాళ్లు కడిగించి, ఆ నీళ్లను నెత్తిన చల్లుకుంటారు. వర పూజ పూర్తయ్యాక వారికి అతిథి మర్యాదలు చేస్తారు.

**7. గౌరి పూజ**

పసుపుని చిన్న ముద్దగా చేసి ఆ ముద్దనే గౌరమ్మగా భావిస్తారు. ఆ పసుపు ముద్దను తమలపాకులో ఉంచి పూజ చేస్తారు. వధువు వరులు ఇలా చెయ్యడం వలన వధువు కలకాలం దీర్ఘసుమంగళిగా ఉంటుందన్న నమ్మకం.

**8. మంగళ స్నానాలు**

పెళ్లికి కొన్ని గంటల ముందు, వధువు వరునికని పసుపు నీటితో ఒకే దగ్గర బట్టలపై స్నానం చేయిస్తారు. వీటిని మంగళ స్నానాలు అంటారు. వారికి పసుపు పూసి, నలుగు పెట్టిన తరువాత చేయిస్తారు. దరిమిలా తలంబ్రాలకు తయారయ్యి వస్తారు.

**9. కన్యా వరణం**

కన్య మంచి లక్షణాలు కలిగి ఉందా లేదా స్నేహితులతో విచారించి నిర్ణయించడాన్ని కన్యా వరణం అంటారు. కన్యను నిశ్చయించిన తరువాత వరుడు బంధుమిత్రులతో, మంగళ వాయిద్యాలతో మండపానికి రావడాన్ని వరాగమనం అంటారు.

**10. మధుపర్కాలు**

తేనె లేదా పెరుగుతో సమానంగా కలిపి పానీయం తయారు చేస్తారు. దీనిపై మూతపెట్టి కంచు పాత్రలో ధారలతో గట్టిగా బంధిస్తారు. దీన్నే మధుపర్కం అంటారు. ఇది కన్యదాన సమయంలో వరుడికి తరపు బంధువులకు ఇస్తారు.

**11. యజ్ఞో పవిత్రధారణ**

"ఉపనయన కాలంలో ధరించిన యజ్ఞోపవీతం కాక స్నాతవ్రతానికి అంగమైన రెండో యజ్ఞోపవీత్రాని వరుడు ఈ సందర్భంలో ధరిస్తాడు. బ్రహ్మచారి ఒక యజ్ఞోపవీత్రాన్ని గృహస్థు రెండు యజ్ఞోపవీతాలను(పూసలను)ధరించడం సంప్రదాయం. ఆ పైన గృహస్థాశ్రమ నియమాలను ఉల్లంఘించనని వరుడు ప్రమాణం చేస్తాడు." (సప్తపది. రఘునాథచార్య. 1987: 30)

## 12. మహా సంకల్పం

వివాహమనేది మానవ జీవితంలో ఎంతో ముఖ్యమైన సంస్కారం కాబట్టి, కన్యాదాన ఫలాన్ని ఎన్నో తరాలు అనుభవించటానికి చేసే సంకల్పం కావున మహా సంకల్పం అన్నారు.

## 13. కాళ్లు కడగటం

వయసులో చిన్నవాళ్లు పెద్దవాళ్ల కాళ్లు కడగటం సహజంగానే చూస్తుంటాం. కాని ఇక్కడ పెద్దవాళ్లైనా కన్యా దాతలు అనగా వధువు తల్లితండ్రులు వరుని కాళ్లు కడుగుతారు. ఆ సమయంలో దంపతులిద్దరూ దైవ స్వరూపునిగా భావించి ఈ కార్యం చేస్తారు. ఇందులో భాగంగా ముందుగా కుడి కాలును, తరువాత ఎడమ కాలును, తదుపరి రెండు పాదాలను కలిపి కడుగుతారు.

## 14. సుముహూర్తం

వివాహాన్ని నిర్ణయించిన సమయాన్ని ముహూర్తం లేదా సుముహూర్తం అంటారు. పెళ్ళిళ్లలో కూడ వింటుంటాం, ముహూర్తా టైం అవుతుందని. పురోహితులు కూడా హెచ్చరిస్తుంటారు, ముహూర్తం దాటక ముందే అన్నింటినీ సిద్ధం చెయ్యమని. పెళ్ళి పందిరిలో ముహూర్తం కంటే ముందే జీలకర్ర బెల్లం, మరియు పెళ్లి సామాగ్రిని సిద్ధం చేసుకుంటారు.

## 15. కాళ్లు తొక్కించటం:

వధువు వరున్ని ఎదురెదురు కూర్చొబెట్టిన తరువాత, ముందుగా వధువు కుడి కాలును తొక్కిస్తారు. దరిమిలా ఒకర్ని ఒకరు తొక్కు కుంటారు. పూర్వం పెళ్ళికి ముందు వారి మధ్య ఎలాంటి పరిచయాలు ఉండవు. కాబట్టి ఇలాంటివి చేయించేవారు. సన్నికల్లు చేయడం వలన వారి మధ్య ప్రేమ, స్నేహం కుదురుతుందని నమ్మకం

## 16. కన్యాదానం:

వరుడి కాళ్లు కడిగి కన్యాదానం చేస్తారు. అన్ని దానాలలో కన్యదానం గొప్పదని నమ్ముతారు. అమ్మాయికి కన్య దానం అదృష్టంగా భావిస్తారు.

### 1.4.1. హిందూ వివాహ ప్రాచీన పద్ధతులు:

మహాభారతాన్ని అనుసరించి రాయబడిన చేమకూర వెంకటకవి విజయ విలాసంలోని సుభద్ర కళ్యాణం ప్రాచీన వ్యవస్థలో ఉండే వివాహ ఆచారాలు పద్ధతులను తెలుపుతుంది. ఇందులో ఒక పద్యంలో వివాహ ప్రస్తావన కనిపిస్తుంది.

"చెలువ, నిను రాజకీరంబు చెట్టపట్టె,
గలికి, నిను రాజహంసంబు కాలుద్రొక్కె,
మంచి శకునంబు లివి; నాదు మాట జూడు
కన్నె, యీలోన బెండ్లి కాగలదు" 159 (విజయ విలాసము. 2004:479)

ఇవి అర్జునుడు సుభద్రతో చెప్పిన సందర్భం. చెలియ చిలుక చేయి పట్టుకుంది, హంస కాలు తొక్కుతుంది, ఇవన్ని మంచి శకునాలు. ఈ సూచనలను బట్టి నిన్ను రాజశ్రేష్ఠుడు పాణి గ్రహణము చేసుకుంటాడు లేదా పెళ్ళి చేసుకుంటాడు. కావలిస్తే నా మాట పరిక్షించుకోమని అర్జునుడు అంటాడు. "కొన్ని జాతులలోనూ, రాజులలోనూ కత్తికి బాసికం కట్టి కల్యాణం చేసుకోవడమూ, కాలు త్రొక్కి కల్యాణము చేసుకోవడమూ అని రెండు పద్ధతులున్నాయి" (విజయ విలాసము. 2004:480). ఇందులో ఉన్న సుభద్ర కల్యాణం చేసిన పద్ధతి చూద్దాం.

**సుభద్ర కల్యాణం**

ఆడ పెళ్లి వారి తరపున దేవకి దేవి, మగ పెళ్ళి వారి తరపున సోదరి వరుస గల రుక్మిణి పెళ్ళి పెద్దలై పెళ్ళి కూతురుని, పెండ్లి కొడుకును చేయడానికి పూనుకున్నారు. ఇన్నాళ్ళూ మన ఉద్యాన వనములో పెరిగిన మాధవీలతకు, పొన్నచెట్టుకు పెళ్ళి చేయాలి అని సత్యభామాది యాదవరాణులు ఒకరిని ఒకరు పిలుచుకున్నారు. సుభద్ర అర్జునులకు విందులు చేశారు. పెళ్ళి మొదటి నుండి చివరి వరకు జరిపించడానికి అంతర్వాణి పురోహితున్ని పిలిపించారు. "ఈ వివాహ రహస్యమును పురోహితుడుగా పాడేవాడై యుండాలి. కాబట్టే 'అంతర్ వాణి' లోపలి మాటలవాడు. అనగా బయట చెప్పనివాడు పురోహితుడు అని చెప్పడము" (విజయ విలాసము. 2004:573). ఒక సుందరి అర్జునుడికి సంపంగి నూనెతో తల అంటింది. మరొక యౌవనాంగి అతనికి తలరుద్ది, చెలికత్తెలు బంగారు చెంబులతో నీళ్ళు అందిస్తుండగా స్నానము చేయించింది. "గృహమును, భార్య పుత్రులను వదిలిపెట్టి సన్యాసులవుతారు. ఈ సన్యాసి లక్షణాలైన దండము, కాషాయమును, కమండలువు, విడిచి పెండ్లకొడుకైనాడు" (విజయ విలాసము. 2004:576).

"మాణిక్యములు తాపిన పెండ్లి చవికె, ముత్తెముల బాసికంబులు, ముక్తమణుల తలంబ్రాలు వారి సంపదను, ఐరేని, కులదేవత, తలబ్రాలు వారి ఆచారములను తెలుపుచున్నవి." (విజయ విలాసము. 2004:583). లగ్న సమయము వచ్చినది అని బృహస్పతి తెలపగ, దేవేంద్రుడు తమ దేశము నుంచి తెచ్చిన బంగారు పట్టు వస్త్రాలను మొదలైన రత్నాభరణములతో బాసికమును సింగారించి, పారిజాత పుష్పహారం మెడలో వేసి ఐరావతముపై ఎక్కించారు. వారి తలల మీద సందులేనట్లుగా పైకి ఎత్తబడిన ముత్యాల గొడుగులు మొత్తం ప్రకాశిస్తున్నాయి. ఇటువైపు నుంచి రుక్మిణి తన ఇంటిముందుకి ఆలస్యము లేకుండా, అర్జునికి చేయి ఇవ్వగ ఒకవైపు బ్రాహ్మణ ముత్తదువులు అక్షింతలు చల్లుంతుండగా ఎంతో ఠీవిగా ఏనుగుపై నుంచి దిగాడు. అర్జునుడు శుభము కలగాలని కుడిపాదము ముందుకు వేసి కల్యాణవేదిక దగ్గరికి చేరెను. ప్రకాశిస్తున్న బంగారుతో చేసిన పెండ్లి పందిరిని అర్జునుడు చేరిన తరువాత ఆ సమయంలో ఆడపెళ్ళి వారి పురోహితుడు వేద మంత్రములను చదువుతుండగా, ముత్తైదువులు ప్రజలకు సంతోషం కలుగునట్లు పెండ్లి పాటలు పాడుకుంటూ సుభద్రను తీసుకొనివచ్చారు. వధువు తండ్రి వసుదేవుడు వివాహ సమయంలో ఇచ్చే మధుపర్కము (తేనె, పెరుగు, నేయి, నీరు, పంచదార కలిసిన పదార్థం). "వరుడు ఇంటికి వచ్చినప్పుడు మధుపర్కమిచ్చుట ఆచారము" (విజయ విలాసము. 2004: 591). దేవకి అందివ్వగా వసుదేవుడు చంద్రకాంతి మణులతో చేయబడిన గిన్నెలోని పన్నీటితో, బంగారు పళ్లెములో పద్మముల వంటి కాళ్లను కడిగి మేనల్లుడైన అర్జునుడికి కన్యాదానము చేశాడు. కొందరు స్త్రీలు తలంబ్రాలతో ఉన్న ఎత్తైన బుట్టలను వధువరుల దగ్గరికి చేర్చారు. వారిద్దరి మధ్య తెల్లని తెర ఉంచారు. సుభద్ర తలను పైకెత్తి మెడ కింద రెండు చేతులు పోనిచ్చి అర్జునుడు తన రెండు చేతులతో మంగళ సూత్రమును గట్టిగా కట్టాడు. ఒకరిపై ఒకరు పోటి పడుతూ ముత్యాల తలంబ్రాలు పోసుకున్నారు. అగ్ని సాక్షిగా పెండ్లాడిన అర్జునుడు, సుభద్ర బంగారు పీటలపై కూర్చుని ఉండగా జనులు ఒకరి తరువాత ఒకరు జీవించారు.

## గిరిజా కళ్యాణం

గిరిజా కళ్యాణం ఇది కుమార సంభావమునకు అనువాదం. ఇందులో చెప్పిన పార్వతి పరమేశ్వరుల వివాహ పద్ధతి చూద్దాం. హిమవంతుని, మేనకల కుమార్తె పార్వతి. పర్వత రాజ కుమార్తె కాబట్టి పార్వతిగా పిలవబడింది.  హిమవంతుడు, పార్వతిని అలంకరించారు. ముహూర్తము చూసి పతివ్రతల చేత పెళ్ళి కూతురిని చేశారు. మంగళ స్నానాలు చేయించారు. వేదిక మీద తూర్పువైపున పెండ్లి కూతురుని కూర్చొబెట్టారు. మేనకదేవి రెండు వేళ్లతో పార్వతి

మొఖమున వివాహ తిలకమును దిద్దింది. ఆ తర్వాత మేనకతోపాటు పెళ్ళి కూతురు కుల ప్రతిష్టా హేతువగు కులదేవతలకు నమస్కారించారు. కొంతమంది పెద్దలు పాద గ్రహణము చేయిస్తే "అఖండిత భర్తృ ప్రేమను నీవు పొందువు గాక" (గిరిజా కళ్యాణం. 1946:67) అని ఆశీర్వదించారు. హిమవంతుడు కూడా పార్వతిని దీవించాడు. ఇటు వైపు పెండ్లి కుమారుడు అయినా ఈశ్వరుడు మంగళ మండలములను స్వీకరించలేదు. కాని వాటి మీద ఉన్న గౌరవంతో స్పృశించాడు. పెళ్లికి సిద్ధమైన అతని రూపము పూర్వపు వేషం పోయి భస్మమే సీతంగా రాగమయ్యే, కపాలమే సింగరాపు సిగదండ మారింది. "శూలికి ముందు నడుచు మంగళ ఘోషములు మెరయించిరి. విమాన శృంగములం జొచ్చిన యానాదము లాలాకించి దేవతలు శివుని సేవింపందరిమయ్యేనని యెర్రంగిరి" (గిరిజా కళ్యాణం. 1946:69) ముహూర్త కాలానికి అక్కడికి చేరుకున్నాడు. అలంకరించిన హిమవన్మందిరములోకి ప్రవేశించాడు. అతని మీదకి మహిళము తల్లులు పిడికళ్లు నిండిన పేలాలు చళ్ళితే, అవి నలుమూలల వ్యాపించాయి. ఆ దంపతులను పురోహితుడు అగ్ని చూట్టు ప్రదక్షిణము చేయించి ఖావాహ్నిలో లాజమోక్షము చేయించెను. "వత్సా ! నీ వివాహమున కోయాగ్నిహోత్రుడే కర్మ సాక్షి నిర్విచారవగు నీవు నీ భర్తతో ధర్మానుష్ఠానము నాచరింపుము (గిరిజా కళ్యాణం 1946:75) అని పురోహితుడు వధువుచే వాక్కు పలికించాడు. పార్వతిని భర్తను చూడమంటారు. ఆమె చూచితినని సమాధానమిచ్చెను. పాణిగ్రహణమున ఆచారమను పురోహితుడు పూర్తి చేయించిన తరువాత పితామహుడు పద్మాసనస్తునికి నమస్కరిస్తారు. వారు నీవు వీరున్ని ప్రసవించు అని దీవిస్తారు. దంపతులైన పార్వతి పరమేశ్వరులు అందరికి నమస్కరిస్తారు. కొత్త పెళ్లి కూతురి కోసం కొన్ని దినములు శంకరులు అత్తవారింట్లోనే ఉండేవారు. "కొంత కాలానికి గౌరి శంకరులకు కూమారుడు జన్మించి తారకుని వధిమ్చి విశ్వ కల్యాణ సంధాయిమయ్యేను" (గిరిజా కళ్యాణం 1946:77).

**సీతా కళ్యాణం**

జనక మహారాజు వామదేవుడు అనే పురోహితున్ని పిలిపిస్తాడు. మంత్రి, వామదేవుని ద్వారా స్వయంవరం ప్రకటిస్తారు. ఆ వార్తను విని సకలదేశాధీశ్వరులు, మగధాధీశ్వరుడు, మాళవేంద్రుడు, సింధుదేశాధిశ్వరుడు, లాటాధీశ్వరుండు వచ్చారు. రాజులందరు వచ్చిన తరువాత జనక మహారాజు కొలువునకు నాటక శాల స్త్రీలను పిలిపించారు. నాటకశాల భామామణులు విచ్చేసిన తరువాత స్వయం వార్తలిని విశ్వామిత్రుడు రామలక్ష్మణుల తోడుకొని మిథిల నగరనికి వచ్చారు. స్వయంవర మంటపానికి విశ్వమిత్రుడు వచ్చిన తరువాత జనక

మహరాజు సీతాదేవిని పిలిపించాడు. ఆమె వచ్చిన తరువాత జనక మహరాజు అరవై కింకరుల జనకుని యొక్క అభిమతం గురించి సకల రాజులను చూచి వామదేవుడు చాపంబు గురించి వివరిస్తాడు. అది విన్న అందరూ వారిలో వారు మాట్లడుకుంటారు. ఇదంతా విని ఆశ్చర్యపోయిన విశ్వామిత్రుడు జనకుడితో ఇలా అంటాడు. రామ విన్నావా చాపంబు ఎక్కుబెట్టి సీతను దక్కించుకో అనేను. గురువు మాటను శిరసావహించి యెక్కుపెడ్తాడు. విశ్వామిత్రుని మాటను విని జనక మహరాజు మంత్రిని అయోధ్యపురికి పంపుతాడు. దశరథ మహరాజును కొలువుకు తీసుకువస్తారు. అతని కుల గురువైన వశిష్ఠ మహముని కూడ వెంట వస్తాడు. జనకుడు కన్యా మణులను పిలిపిస్తాడు. తరువాత రామునికి సీతను, మాళవి భరతేషునికి, ఊర్మిళను లక్ష్మణునికి, శత్రఘ్నునికి శ్రుతకీర్తిని ఇచ్చి వివాహం చేశారు.

ప్రాచీన వివాహ వ్యవస్థకు ఉదాహరణగా ఈ మూడు రకాల పద్ధతులను వివరించాను. ఈ పద్ధతులను గమనిస్తే ప్రస్తుతమున్న వివాహ వ్యవస్థకు మూలాధారాలు.

## 1.5. ముస్లిం వివాహం

మానవుడు సంఘజీవి. సమాజంలో తన జీవనాన్ని కొనసాగడానికి ఎందరో వ్యక్తుల సహాయ సహకారాలు తప్పనిసరి. వ్యక్తిగత విషయానికి వస్తే వ్యక్తి తనకంటూ తనదైన తోడు జీవితాంతం ఉండాలని ఆశిస్తారు. ఇలా ఆశించడంలో తనకంటూ కొన్ని పద్ధతులు నియామాలను ఏర్పరచుకోవడంలో భాగం వివాహం. ముస్లింలు వివాహాన్ని షాదీ అంటారు. ముస్లిం వివాహాలలో బహు బార్యత్వం కనిపిస్తుంది. సాధారణంగా ముస్లిం వివాహాలు రెండు రకాలుగా జరుగుతాయి. ఖురానును అనుసరించి చేసే వివాహం, రెండోది ప్రాంతీయ ఆచారాలను అనుసరిస్తూ చేసే పెళ్ళి. ప్రాంతాన్ని బట్టి పద్ధతులు మారవచ్చు. వీరిలో బహు భార్యత్వం కనిపిస్తుంది. ఇందుకు కారణం తలాఖ్ అనే పద్ధతి కావచ్చు. ఖురాన్‌లో వివాహం గురించి గమనిస్తే, ఒకరికోసం ఒకరిని సృష్టించాడని మరియు ఒకరినొకరు ప్రేమగా పంచుకోవడానికి అని వుంది.

అల్లహ్ యే మిమ్మల్ని ఏకైక ప్రాణి నుండి సృష్టించాడు. ఇంకా అదే జాతి నుండి అతనికి సహచరిణిని సృజించాడు.– ఖురాన్ 7: 189 ( పేజి నెం:229)

ఆయన మీ కొరకు భార్యలను మీ జాతిలో నుండే సృజించాడు. మీరు వారి వద్ద శాంతిని పొందటానికి, మీ మధ్య ప్రేమనూ, కారుణ్యాన్ని సృజించాడు. – ఖురాన్ 30: 21 (పేజి నెం: 540)

## ఖురాన్ ప్రకారం చేసే వివాహం:

ముస్లిం కుటుంబాలలో వివాహాలు మధ్యవర్తుల ద్వారా నిర్ణయించబడతాయి. ముందుగా ఖురాన్ ప్రకారం పెళ్ళి కుమార్తెకు ఇచ్చే స్త్రీ ధనం (మహోర్) గురించి చర్చించి నిర్ణయించుకున్న తరువాత వివాహం మహోర్. వివాహానికి సంబంధించిన ముఖ్య విషయాలు అన్ని పెళ్ళి కూతురికి సంబంధం లేకుండా జరిగిపోతాయి. అబ్బాయి రూపు రేఖలను బట్టి నిర్ణయిస్తారు. ఇరుపక్షాల వారు మాట్లాడుకుని వివాహ తేదిలను నిర్ణయించి పెళ్లి చేస్తారు. మహర్ ని తండ్రి కాని, సోదరుడు కాని, దగ్గర బంధువు గాని స్వీకరిస్తాడు. పెళ్ళి కుమార్తె వివాహ ఒప్పంద పత్రంపై సాక్షుల సమక్షం లో సమ్మతిని తెలియజేస్తూ సంతకం చేయాలి. నిరక్షరాస్యుల అయితే వేలిముద్రను వేస్తారు.

### ప్రాంతీయ వివాహం:

ఒకే ప్రాంతంలో నివసించేటప్పుడు ఒక సంస్కృతి ప్రభావం మరొకరిపై ప్రభావం చూపుతుంది. అలాగే ముస్లిం ఆచారాలపై తెలుగు వారి ప్రభావం కనిపిస్తుంది. అదే విధంగా తెలుగు వారి ఆచారాలపై ముస్లిం సంప్రదాయాల ప్రభావం కనిపిస్తుంది.

### జల్వ

పెళ్లికి ముందు ఒకర్ని ఒకరు చూసుకునే అవకాశం ఉండదు. అందుకే ఒకర్ని ఒకరు చూసుకునే కార్యక్రమమే జల్వ అంటారు. కొందరిని ప్రత్యక్షంగా చూపిస్తే, మరికొందరిని అద్దంలో చూసుకునేలా ఏర్పాటు చేస్తారు.

### మహర్:

ముస్లిం స్త్రీలకు పురుషుడు చెల్లించే ధనం మహర్. వివాహ సమయంలో లేదా వివాహం తరువాత గాని మహర్ తప్పనిసరిగా చెల్లించాలి. మహర్ "పురుషుడి నుండి స్త్రీకి చెందవలసిన ఆర్థిక హక్కు" (ఖురాన్4: 4). ఇది కన్యాశుల్కంగా చెప్పవచ్చు. స్త్రీలకు చెల్లించిన దానిపై

పురుషుడికి ఎటువంటి హక్కు ఉండదు. ఆమె ఇష్టపూర్వకంగా ఇస్తే తీసుకోవాలి. కాని పరిస్థితుల ప్రభావం వల్ల స్త్రీకి చెల్లించవలసిన మహర్ ఆమెకి ఇవ్వడం లేదు. వధువుకి కట్నం ఇవ్వకపోగా వరకట్నం పేరుతో వధువు తల్లితండ్రుల నుండి లక్షల రూపాయలు తీసుకుంటున్నారు. ఈ వివాహంలో కట్నం ఒక ఎత్తు అయితే, మరొకవైపు కానుకల నెపంతో కంచం, మంచం, సాధారణ వస్తువుల నుండి ఫ్రిడ్జ్, మోటర్ వాహనాల వరకు సమర్పించుకోవాలి. ఈ కానుకలకి కూడా ముందస్తు ఒప్పందాలు జరుగుతాయి. మగపెళ్ళి వారి కోరికమేరకు కానుకలు సమర్పించాలి. మహర్ చెల్లిస్తామని దస్తావీజుల్లో రాయించుకుంటారు. కాని ఆ స్త్రీ చనిపోయే వరకు ఇవ్వరు. ఆ స్త్రీ కంటే ముందు పురుషుడు చనిపోతే, మహర్ మాఫీ చెయ్యమని బంధువులు ఒత్తిడి చేస్తారు. ఆ స్త్రీ వేరే గత్యంతరం లేక వదిలేస్తుంది.

**వలిమా**

పెళ్లి తంతు పూర్తి అయ్యాక, వధువు వరులిద్దరు వరుడి ఇంట్లో చేసే విందుని వలిమా అంటారు. వివాహం జరిగిన రోజే వధువు పెండ్లి కుమారుని ఇంటికి వెళ్తుంది. ఆ రోజే వారిద్దరినీ ఒకటి చేస్తారు. ఈ సందర్భం ముగిసిన తరువాత మరుసటి రోజు పెండ్లి కుమారుని ఇంటిలో బంధువులందరిని ఆహ్వానించి విందును ఏర్పాటు చేస్తారు. ఆ విందే వలిమా.

**ఖులా**

ముస్లిం సంప్రదాయం ప్రకారం భార్య భర్తకు విడాకులు ఇవ్వడాన్ని ఖులా అంటారు. భర్త ప్రేమగా చూసుకోనప్పుడు, పిల్లల్ని పట్టించుకోనప్పుడు, ఇతర స్త్రీలతో అక్రమ సంబంధాలు కొనసాగించినప్పుడు, భర్త బాధలను భరించలేని ఆ వివాహిత అతనికి ఖూల ఇస్తుంది.

**హత్ పామ్ కా మేజ్**

పెళ్ళి కుమార్తె గాజుల కొలతలు మరియు కాళ్ల చెప్పుల కొలతలు తీసుకురావడానికి వస్తారు. వరుని తరుపు ముత్తయిదువలు వధువు తల్లి తండ్రుల అనుమతి కోరతారు. అది వివాహానికి రెండు మూడు రోజుల ముందు జరుగుతుంది. ఇది అనుమతి కోరటానికి చేసే పేరంటం.

**హల్దికా రనమ్:**

హల్దికా రనమ్ అంటే పసుపు పేరంటం. పెళ్ళి కుమారుని, పెళ్లి కుమార్తె ఇంట్లో వేరు వేరుగా జరుగుతుంది. పూర్వం ఐదారు రోజుల పాటు వివాహం జరిగే రోజుల్లో పెళ్ళి కుమార్తె చేత పసుపు రోకట్లో వేసి దంచేవారు. ఆమెకు తెలియకుండా ఆమె ధరించిన వస్త్రాలను పసుపును రాస్తే, వాటిపైన నలుగు పెట్టి స్నానం చేయించేవారు. ఇవి ఇప్పుడు చాల అరుదుగా జరుగుతున్నాయి. పెండ్లి కుమారుని ఇంటిలో ఒక ఎఱ్రటి వస్త్రాన్ని పరుస్తారు. దానిపై ఒకటిన్నర కిలోల బియ్యంతో ఒక ఆకృతిని గీస్తారు. గీసిన ముగ్గుపై చెక్క స్టూలును వేసి పెండ్లి కుమారున్ని కూర్చోబెడతారు. అతని మెడలో దండ వేసి గంధం పూస్తారు. నలుగు పెట్టి ఐదు వరుసలు కల పూల జాలును పెండ్లి కుమారుని తలకు కడతారు. ఆపై డబ్బులతో దిష్టి తీస్తారు. వచ్చిన వారందరికీ తాంబూలాలు పంచిపెడ్తారు.

**ముత్ ఆ**

"నిర్ణీత పైకం చెల్లించి, నిర్ణిత గడువు షరతుపై వివాహమాడే పద్ధతిని ముత్ ఆ అంటారు." (ముస్లిం మహిళ: 2006: 59). ముతా అంటే తాత్కాలిక వివాహం. అజ్ఞాన కాలంలోని అరబ్బులలో ఉండేది. ఇప్పుడు ఈ పద్ధతి లేదు. ఒప్పందం ప్రకారం నిర్ణయించిన కాలంలో ఏకమయ్యే స్త్రీ పురుషుల్ని అద్దె మొగుడు, అద్దె పెళ్ళాం అని మాత్రమే చెప్పవచ్చు.

**ముస్లింలలో అనుమతించని వివాహాలు**

ముస్లీంలలో రక్త సంబంధీలను చేసుకోరాదు. అన్ని రకాల రక్త సంబంధాలు ఇందులోకి వస్తాయి. ఒక వ్యక్తికి తనకు సంబంధించిన రక్త సంబంధాలలో వివాహం అనుమతించబడదు. ఉదాహరణకు అతని మేనకోడలు, అతని కుమార్తె, అతని మనవరాలు మొదలైనవి.

**ముసారత్ (అనుబంధం):**

సన్నిహిత సంబంధాలలో వివాహం నిషేధం.

కొడుకు భార్య, భార్య తల్లి

ఫోస్టరేజ్ (రిజా)

ఒక బిడ్డను వేరే తల్లితో పాలు ఇప్పించినప్పుడు ఆమె పెంపుడు తల్లి అవుతుంది. ఆ తల్లిని కాని, ఆమె సొదరిని కాని వివాహం చేసుకోలేడు.

## 1.6. క్రైస్తవ వివాహం

అన్ని వివాహాలు జరిగినట్టిగానే క్రైస్తవ వివాహాలలో పెళ్ళి చూపులు ఉంటాయి. వీళ్లు వాళ్ళ మతంలో అనగా బైబిల్ వున్న వాక్యాలను పాటించి చేసుకుంటారు. ఎక్కువగా వీరి పెళ్ళిళ్ళు మత పెద్దల సమక్షంలో జరుగుతాయి.

దేవుడు మానవుని తన పోలికలో సృజించెను. తన పోలికలో మానవుని సృజించెను. స్త్రీ పురుషులుగా వారిని సృజించెను(ఆది. 1: 27)

నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు. అతనికి తోడుగా స్త్రీని సృష్టింతును (ఆది. 2: 18)

క్రైస్తవంలో మొదటగా వివాహం ఆదాము అవ్వ ద్వారా మొదలయ్యింది. బైబిల్ ప్రకారం "నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు: వాటికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను (ఆది 2: 18). ఇక్కడ పురుషుని సహాయం అంటే వివాహం లాంటిదే. పురుషుని కొరకు స్త్రీ తయారు చేయబడినది అని ఈ గ్రంథం చెబుతున్నది." అప్పుడు ఆదాము సమస్త పశువులుకును ఆకాశ పక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను. అయినను ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేకపోయెను(20) అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకి గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్క టెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసంతో పూడ్చి వేసెను(21). తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసుకొని వచ్చెను(ఆది 2: 19–21) ఈ వాక్యాల వల్ల స్త్రీ తనకంటే తక్కువ అన్న భావన పురుషుడిలో ఉంది. పితృస్వామ్య వ్యవస్థ ఏర్పడటానికి మత గ్రంథాలు కూడా ముఖ్య కారణం. ఈ మతంలో పెళ్ళి ఒకరిపై ఒకరు విశ్వాసంతో ఉంచి చేసుకుంటారు. స్త్రీ పురుషులు ఒకరి పట్ల ఒకరు ఏ విధంగా నడుచుకోవాలో

బైబిలులో కొన్ని వాక్యాలు ఉన్నాయి.” క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సైయున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు(23). సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలు కూడా ప్రతి విషయంలోనూ తమ పురుషులకు లోబడవలేను(24). పురుషులరా మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టకొనవలెనని, వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధ పరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకోవలెను. అటువలెనే పురుషులు కూడా తమ సొంత శరీరములనువలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు (25-27). తన శరీరమును ద్వేషించినవాడెవడును లేడుగాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును. మనము క్రీస్తు శరీరమునకు అవయవములై యున్నాము గనుక అలాగే క్రీస్తు కూడా సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు (29-30). ఈ హేతువు చేత పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరునూ ఏకశరీరమగుదురు(31). మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తనను వలె భార్యను ప్రేమింపవలెను, భార్యయైతే తన భర్త యందు భయము కలిగి యుండునట్లు చూచుకోనువలెను (33)” ఎఫెసీ5: 23-33). భార్య భర్తలు ఒకరి పట్ల ఒకరు ప్రేమగా, బాధ్యతగా ఎలా వ్యవహరించాలో ఉన్నది. అలాగే సమస్యలు వచ్చినప్పుడు భార్య భర్తలు హత్తుకొని పరిష్కారం వెతుక్కొని ఉండాలి. యెహోవా సంఘమును రక్షించకొన్నట్లుగా భర్తను భార్య, భార్యను భర్త సంరక్షించుకోవాలని ప్రతీకలుగా చెప్పబడ్డాయి. స్వేచ్ఛ, పరిమితులకు కట్టుబడి ఉంటారు. మతపరంగా చేసుకునేవారికి బాపిస్మం ఇచ్చి వివాహం చేస్తారు. అన్య మతస్తులు క్రైస్తవున్ని వివాహం చేసుకోవాలంటే తప్పనిసరిగా పెళ్ళికి ముందుగాని, వివాహం తర్వాతగాని బాపిస్మం తప్పనిసరిగా ఇస్తారు. మత ఆచారాలను పాటించి, ముందుగానే బాపిస్మం తీసుకున్నవారికి అవసరం లేదు. ఒక చర్చిలో వివాహం చేసుకోవాలి అంటే, వారు ఆ చర్చికి సంబంధించిన విశ్వాసులు అయితేనే  ఆ సంఘం వారు అనుమతిస్తారు. ఆ సంఘాలు కూడా ప్రభుత్వ గుర్తింపు కలిగి, చేసిన వివాహాలు అయితేనే చెల్లుబాటు అవుతాయి. ఆ సంఘానికి చెందిన ఫాస్టర్ చేతుల

మీద జరుగుతుంది. వధువు, వరుడిని ఫాస్టర్ పక్కన నిలబెడుతారు. అక్కడికి వచ్చిన వారికి, పెళ్ళిని ఉద్దేశించి సందేశం ఉంటుంది. సందేశం ముగిసినా ఆ తరువాత పెళ్ళిపట్ల ఎవ్వరికైనా అభ్యంతరాలు ఉంటే చెప్పమని బహిరంగంగా రెండు, మూడు సార్లు అడుగుతారు. ఎవ్వరు అభ్యంతరాలు చెప్పకపోతే వారిద్దరికి పూలమాలలు ఒకరిచేత ఒకరికి వేయిస్తారు. భారత క్రైస్తవులపై హిందూ సంస్కృతి ప్రభావం కనిపిస్తుంది. పూలమాలలు వేసుకోవడం, తాళి బొట్టు, వరకట్నం, పసుపు బియ్యం ఇవ్వన్ని హిందూ ఆచారాలు. పాశ్చాత్య క్రైస్తవ సంస్కృతిలో ఇవన్ని లేవు. ఇక్కడే జీవించటం వల్ల, ఇక్కడి సంప్రదా లను పాటిస్తున్నారు. దండలు మార్చుకున్నాక వారిచేత ఫాస్టర్ కొన్ని వాక్యాలు పలికిస్తాడు. దరిమిలా వారి యొక్క సంరక్షకులను (తల్లి తండ్రులను) పిలిపించి ఒకరి చేతిలో ఒకరి చేయి పెట్టి ప్రమాణాలు చేయించి, ఉంగరాలు గాని, మంగల సూత్రం కట్టిస్తారు, భార్య భర్తలుగా మారిన వధువు వరుడిచేత ప్రమాణం చేయించి చర్చిలోనే ప్రజల మధ్యలోకి నడుస్తూ వెళితే అంక్షితలు చల్లుతారు. ఆ తరువాత ప్రత్యేకంగా ఫంక్షన్ హాల్‌లో ఒకవైపు భోజనాలు అవుతుండగా, వధువు వరులతో పోటోల కార్యక్రమం జరుగుతుంటుంది. బైబిల్‌లో స్త్రీ పురుషులకు జీవితంలో ఎదురయ్యే విషయాలన్నింటికి వాక్యాలు ఉన్నాయి. ఇక లైంగిక సంబంధాలు వారి మధ్య ఎలా కల్గి ఉండాలో వాటికి సంబంధించిన వాక్యాలు కూడా బైబిల్ గ్రంథంలో ఉన్నాయి." అయినను జారత్వములు జరుగుచున్నందన ప్రతి వానికి సొంతభార్య యుండవలెను, ప్రతి స్త్రీకి సొంత భర్త యుండవలెను(2). భర్త భార్యకును ఆలాగుననే భార్య భర్తకును వారివారి ధర్మములు నడుపవలెను(3). భర్తకేగాని భార్యకు తన దేహము పైని అధికారము లేదు; అలాగున భార్యకే గాని భర్తకు తన దేహముపైని అధికారము లేదు (1 కొరంథి 7: 2-4)" శారీరక సంబంధాలు ఎక్కువ మంది వ్యక్తులతో నియంత్రించటానికి సొంత భార్య, సొంత భర్త ఉండటం వలన ఒకరికి ఒకరు మాత్రమే ఉంటారు. ఒకరి పట్ల ఉన్న లైంగిక ధర్మమును నిర్వర్తించాలి. వారి యొక్క శరీరాలపై అధికారం కూడ, భార్య భర్తపై ఉంటుంది. "వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానువు నిష్కల్మషమైనది గాను ఉండవలెను: వేశ్యాసంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును(హెబ్రి 13:4). "భర్తగల స్త్రీ భర్త బ్రదికియున్నంత వరకే ధర్మశాస్త్రమువలన అతనికి బద్ధురాలు గాని, భర్త చనిపోయిన యెడల భర్త విషయమైన ధర్మ శాస్త్రము నుండి ఆమె విడుదల పొందును. కాబట్టి భర్త

బ్రదికి యుండగా ఆమె వేరొక పురుషుని చేరిన యెడల వ్యభిచారిణియనబడును గాని, భర్త చనిపోయినయెడల ఆమె ధర్మశాస్త్రమునుండి విడుదల పొందెను. గనుక వేరొక పురుషుని చేసుకొనినను వ్యభిచారిణి కాకపోవును (రోమా 7:2,3). అక్రమ సంబందాలు అనేవి పెళ్లి తరువాత వ్యభిచారం లాంటిది, భర్త మరణించిన యెడల వేరే పురుషునితో సంబంధం పెట్టుకోవడం తప్పుకాదు. ఇద్దరు వ్యక్తులు కుటుంబంగా మారాలి అంటే సంతానం పొందితినే అవుతారు. "నీ లోగిట నీ భార్య ఫలించు ద్రాక్షా వల్లివలె నుండును, నీ భోజనపు బల్లచుట్టు నీ పిల్లలు ఒలీవ మొక్కలవలె నుందురు (కీర్తన. 128: 3).

## 1.7. వివాహం నాటి నేటి స్థితి

వివాహం చేసే విధానంలో అప్పటికి ఇప్పటికి చాలా మార్పులు వస్తున్నాయి. ఇప్పుడు పెళ్ళి అనేది వ్యాపారం. పూర్తిగా ఆర్థిక సంబంధాలతో ముడిపడి వుంది. పెళ్ళి అనేది వారి యొక్క హోదాకి చిహ్నంగా మారింది. వారికి ఎంత డబ్బు ఉందో చూపించుకోవడానికి ఖరీదైన బట్టలు, మరియు సినిమాలని తలపించేలా వీడియోలు, ప్రి వెడ్డింగ్ సూట్, మెహంది ఫంక్షన్, సంగీత్ ఎన్నో ఆధునిక పద్ధతులు వచ్చాయి. ప్రాచీన పద్ధతులు రోజు రోజుకు అంతరించి పోతున్నాయి.

### వివాహ దుస్తులు

పెళ్లిలో దుస్తులు ఆకర్షనీయంగా ఉంటాయి. అవి ప్రదర్శన తలపించేలా, బంధువులు, యువతి యువకులు ధరిస్తారు. అలాగే వధూవరులు ఒకే రంగుల బట్టలు ధరించడానికి ఇష్టపడుతున్నారు. ఇవన్నీ ఆర్థికమైన పరిస్థితులని బట్టి ఉంటుంది.

### వీడియోలు/ చిత్రాలు

పెళ్ళి ముందు ప్రీ వెడ్డింగ్ షూట్ చేస్తారు. వారికి నచ్చిన స్థలాలకు వెళ్లిగాని, లేదా ఫోటో గ్రాఫర్ సలహామేరకు వెళ్లి అక్కడ చిత్రాలు, మరియు వీడియోలు చేస్తారు. ఇలా తీసిన వీడియోలను పెళ్ళిలో ప్రదర్శిస్తారు. కొద్దిమంది పెళ్లిని కూడా లైవ్ టెలికాస్ట్ చేస్తారు. టీవిగాని, స్క్రీన్ ద్వారా ప్రదర్శిస్తారు. సాంకేతిక పరిజ్ఞానం తెలిసినవారు యూట్యుబ్, ఫెస్ బుక్ లైవ్ పెడ్తారు. దీని వలన వివాహానికి రానివారు కూడా వీక్షించే అవకాశం ఉంది. పోస్ట్ వెడ్డింగ్ షూట్ కూడా చేస్తారు. ఇది

వివాహం ఐపోయిన కొన్ని రోజులకు చేస్తారు. ఈ షూట్‌లోనే ఫొటోస్ దిగి ఖరీదైన అల్బమ్స్ చేయించుకుంటారు. మొదట ఈ పద్ధతులన్నీ ధనవంతులు మాత్రమే అనుసరించేవారు. నేడు మధ్యతరగతి కుటుంబాలు కూడా పాటించే ప్రయత్నం చేస్తున్నాయి.

**వివాహ నృత్యం**

పెళ్ళిలో మేలాలతో ఊరేగింపు నిర్వహించేవారు, కాని నేడు నృత్యం కోసం ప్రత్యేకంగా ఒక రోజు ఏర్పాటు చేసుకుంటారు. వివాహంలో భాగంగానే సంగీత్ అని పెళ్లికి ఒక రోజు ముందుగాని, రెండు రోజుల ముందుగాని నిర్వహించుకుంటారు. వధువు వరుడి డాన్స్ వెయ్యడానికి కొరియోగ్రాఫర్ ద్వారా గాని, స్వయంగా గాని ముందే ప్రాక్టీస్ చేసి సంగీత్ రోజున వేదికపై ప్రదర్శిస్తారు. వధువు తరపు వారు, వరుడి తరుపు వారు కూడా డాన్స్ చేస్తారు. గ్రామాలలో అయితే డి.జె వాహనాల ద్వారా వధువు వరుడిని ఊరేగిస్తారు.

**మెహంది**

మతాలకు సంబంధం లేకుండా అందరూ చేసుకుంటారు. పెళ్లికి రెండు లేదా మూడు రోజుల ముందు చేసుకునే గోరింటాకు వేడుక. మామూలు వధువుకి గోరింటాకు పెడ్తారు. ఇప్పుడు వరుడికి కూడా పెట్టుకుంటున్నారు. నవ వధువులకు కుటుంబ సభ్యులుగాని, మెహందీ పెట్టడంలో నిష్ణాతులు అయిన వారిచేత పెట్టించడం జరుగుతుంది.

**పసుపు పేరంటం**

పెళ్లిలో భాగంగా పూర్వం వధు వరూలకు పసుపు పెట్టేవారు. నేడు అది ప్రత్యేకంగా ఒక రోజు చేసుకుంటున్నారు. వీటి కోసం ఇంటి పైనా వేదికలు నిర్వహించి గాని, ఫంక్షన్ హాల్‌లో గాని చేస్తారు. ఇందులో అందరూ పసుపు రంగులో బట్టలు ధరిస్తారు. ఒకరికి ఒకరు పసుపు రాసుకుంటారు. ఇది ఎక్కువగా వధువు, వరుడు విడివిడిగా వారి యొక్క బంధువులతో చేసుకుంటారు.

## ఈవెంట్ మేనేజర్

వివాహంలో ఆధునికంగా అభివృద్ధి చెందుతుండడం వల్ల కొత్త మార్పులు కూడా చోటుచేసుకున్నాయి. వివాహాన్ని కుటుంబ సభ్యులు, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వల్ల ఆ బాధ్యత నంత పెద్దలే చూసుకునేవారు. ఇప్పుడు ఉన్న ఏక కుటుంబ వ్యవస్థ వల్ల ఒకరే అన్ని చూసుకోవటం కష్టం కాబట్టి ఈవెంట్ మేనేజర్ ద్వారా చెసు ంటున్నారు. పెళ్లి మొదలు అయినప్పటి నుంచి, చివరి దాకా అతను/ఆమె బాధ్యత తీసుకుంటారు. వారి టీం సభ్యులతో మొత్తాన్ని సమయానికి సమకూర్చుతారు.

## ముగింపు

మానవుని పరిణామ దశలలో వివాహంలో, చేసే పద్ధతుల్లో సహజంగానే మార్పులు చోటు చేసుకున్నాయి. అడవుల్లో జీవించే గిరిజనులు, బయట జీవించే జనసంచారం కలవడం వల్ల వాళ్ళ వివాహల్లో ఎక్కువగా హిందూ వివాహ వ్యవస్థ ప్రభావం కనిపిస్తుంది. భారతదేశంపై ఇతర సంస్కృతుల నుంచి అరువు తెచ్చుకున్న సంప్రదాయాలు పెళ్ళిళ్లలో కనిపిస్తాయి. దీనికి ప్రధాన కారణం మనుషులలో విపరీతంగా చొచ్చుకుపోయిన సాంకేతిక పరిజ్ఞానం. జీవించే విధానంలో, వస్తువులో అన్ని రకాలుగా పరిణామాలు జరిగాయి.

*****

# అధ్యాయం-2

# తెలుగు కథా సాహిత్యం - వివాహ వ్యవస్థ

# అధ్యాయం-2

# తెలుగు కథా సాహిత్యం-వివాహ వ్యవస్థ

సామాజిక జీవితంలో వివాహం ముఖ్యమైన వ్యవస్థ. సమాజ ఆరోగ్యాన్ని నిలబెట్టేవి స్త్రీ పురుష సంబంధాలు అంటే వివాహ వ్యవస్థ. మొదట ఈ వివాహ పద్దతి లేదు. మానవుడు మొదటి దశలో గుంపులు గుంపులుగా ఉండేవారు, ఆ గుంపు కుటుంబంగా మారేకొద్ది జనసంఖ్య తగ్గుతూ వచ్చింది. ఇలా ఆడ మగ వివాహం చేసుకోవటం, పిల్లల్ని కనటం, వారికి వారు నియమాలు నియమించుకోవటం ఈ విధంగా ఏర్పడి ఉండవచ్చు ఈ వివాహ వ్యవస్థ. ఈ వ్యవస్థలో తరాలు మారుతున్నాకొద్ది పద్దతుల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. ఎక్కువగా వివాహాలు కుల పెళ్ళిళ్లు, మత పెళ్ళిళ్ళుగా కనిపిస్తాయి. "కుల సమాజానికి సంబంధించినంత వరకు వివాహమనేది పుట్టుక, కులం, వంశం, కుటుంబం మున్నగు వాటికి సంబంధించిన విషయం. ఒక వంశ, కుల గుర్తింపును, గర్వాన్ని, శుభ్రతను, పవిత్రతను రక్షించి, ఆ కులం వంశం వృద్ది చెందేందుకే పెళ్ళి అనే తంతు జరుగుతోంది. మరీ చెప్పాలంటే కుల వ్యవస్థలోని ఉచ్ఛ–నీచ శ్రేణులను, వాటి మధ్య ఉన్న తరతమ భేదాలను వివాహమనే బంధమే సంరక్షిస్తోంది. రెండో అంశం ఏమంటే..? స్వకుల వివాహ పద్దతి మాత్రమే మహిళల సెక్స్ స్వభావాన్ని, వారి శక్తి సామర్థ్యాలను వ్యవస్థీకృతంగా నిర్ధారిస్తుంది. కుల సామాజిక నియమాల ప్రకారం ఒక కులం పవిత్రతను, క్రమశిక్షణను మహిళలే బాధ్యత వహించి అమలు పరచాలి. ఆయా కులాల గొప్పదనం కాపాడే బాధ్యత, కర్తవ్యం కూడా మహిళలకే కేటయించినందువల్ల వారు తమకు లభించి ఉన్న సంతానోత్పత్తిని, బాలల సంరక్షణను, కుల గోత్రాల సమృద్ధిని సాధించాల్సిన వారుగా మహిళలే ఉన్నారు. ఈ విధంగా స్వకుల వివాహ పద్దతికి మహిళల కుల(సామాజిక), లైంగిక కర్తవ్యాలకు దగ్గరి సంబంధం కల్పించబడి ఉంది." (మహిళ దృక్కోణంలో కులం లింగ వివక్ష. 2010;13). ఒకే కులంలో అయినా ఒకే మతంలో అయినా పద్ధతులు వేరు వేరుగా ఉంటాయి. వారు నివసించే ప్రాంతాన్ని బట్టి, ఆర్థిక స్థితిగతులని బట్టి ఉంటాయి.

ప్రాచీన వివాహ వ్యవస్థకి ఇప్పటి వివాహ వ్యవస్థకి చాలా భేదాలు ఉన్నాయి. పెళ్ళికి ముందు లైంగిక సంబంధాలు ఉండేవి కావు. ఇప్పుడు కొంతమంది యువత ఆధునికత పేరుతో,

‘లివింగ్ రిలేషన్’ పేరుతో లైంగిక సంబంధాలు సహజం అయ్యాయి. ఇక వివాహ వ్యవస్థలో కట్నం విషయానికి వస్తే, కన్యకుగాని, కన్య తండ్రికి గాని శుల్కం చెల్లించేవారు. ఇప్పుడు వరునికి ధన రూపేనా లేదా వస్తు రూపేనా చెల్లిస్తున్నారు. నేడు ఇది వ్యాపారంగా మారింది. ఇప్పుడు మనం గమనిస్తే పెళ్ళి వయసు వచ్చిందనో, ఇంట్లో పెద్దవాళ్లు చనిపోతున్నారు అనో, చనిపోయినా సంవత్సరం లోపు గాని, మూడు, ఐదు సంవత్సరాల లోపు వివాహాలు చేస్తారు. సంతానం గురించి కుటుంబం నిర్ణయిస్తుంది.

భారతదేశంలో వివాహ వ్యవస్థ హిందువులలో ఒక విధంగా, ముస్లింలలో ఒక విధంగా, క్రైస్తవంలో ఒక విధంగా కనిపిస్తుంది. ఇందుకు కారణం వారికి వున్న మత గ్రంథాలు, పద్ధతులు. మొదట వివాహం సెక్స్ కోసం అవసరం అయితే, ఆ తరువాత పనులలో తోడుకోసం, కుటుంబం కోసం, సంతానం కోసం అవసరం అయ్యింది. సమాజంలో కూడా మానవబలం ముఖ్యం అని సమాజం గుర్తించింది. ఈ వివాహ వ్యవస్థలో స్త్రీ, పురుషుని హక్కులు గమనిస్తే, పురుషునికి వున్న హక్కులు స్త్రీకి ఉండవు. వివాహ వ్యవస్థలో భార్యను ఇంటి మనిషిగా, పనిమనిషిగా, సెక్స్‌కు మాత్రమే పనికి వచ్చేదిగా, సంతానాన్ని అందించేది మరియు బానిసగా వుంది. ఇందులో భర్త హోదా వేరు. కుటుంబ పెద్దగా, ఇంటికి సంబంధించిన నిర్ణయాలు అన్ని పురుషుడు చెప్పినట్టుగా జరుగుతాయి.

వివాహ వ్యవస్థలోని ఆచారాలు సంప్రదాయాలు గమనిస్తే వీటి వల్ల స్త్రీకి స్వేచ్ఛ ఉండదు. వరుని ఎంపిక అనేది తల్లిదండ్రుల ద్వారానే ఉంటుంది. ఇంట్లో పెద్ద కూతురు చదువుతున్నప్పుడు చిన్న కూతురికి వివాహం చెయ్యడం అనేది దురాచారం. జాతకాలు కలవాలి, పేర్లు కలవాలి, అని అనేకం వున్నాయి. ఈ అపోహల కారణంగానే స్త్రీ పురుషులు స్వతంత్రంగా తమ భాగస్వామిని ఎన్నుకోలేకపోతున్నారు. ప్రేమకు ఇక్కడ తావు ఉండదు. పిల్లలకు నిర్ణయించుకునే వయసు వచ్చినప్పటికీ, వారు భవిష్యతును నాశనం చేసుకుంటారనే భ్రమలో తల్లిదండ్రులే కుదురుస్తారు. ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాలు పెద్దల పరువుకి సంబంధించినవి అని వారు భావిస్తారు. ఏ పెళ్ళిలో అయినా, ముఖ్యంగా పెద్దలు కుదిర్చిన వివాహాలలో కట్నం ప్రధాన పాత్ర పోషిస్తుంది. దానిని గురించి వివరంగా తెలుసుకుందాం.

## 2.1. కట్నం

పూర్వం పురుషుడు మాత్రమే కష్టపడి పనిచేసేవా  . ఆర్థిక పరిస్థితుల వల్ల కుటుంబాన్ని పోషించడం భారంగా ఉండేది. అందువలన ఆడపిల్లను ఇచ్చేటప్పుడు కొంత ధనాన్ని ఇచ్చేవారు. "వివాహ సమయంలో కన్య తండ్రి ఆమోదించి వారిరువురికి వివాహం చేస్తాడు. ఆ విధంగా వచ్చిన అల్లుడు జామాత స్త్రీకి అంగ వైకల్యం కాని, రోగా వేష్ఠనం కాని ఉంటే వరుడికి 'వర దక్షిణ' ఇచ్చి వివాహం చేయగా వచ్చే అల్లుడు 'విజామాత' "ఇలాంటి అల్లుడికి సంఘంలో సరియైన ఆదరణ ఉండేది కాదు." (జె వరలక్ష్మిగారి పుస్తకం నుంచి ఉదాహృతం(తెలుగు నవలల్లో వరకట్న సమస్య చిత్రణ. 1992: 4). అంగవైకల్యం ఉన్నవారు పనిచెయ్యటం కష్టమైన పని. లోపాలను పూడ్చడానికి, ఆమెను పోషించడానికి పురుషుడికి కట్నం ఇచ్చారు. లోపం ఉన్నావారిని చేసుకోవటం వల్ల పురుషుడికి అగౌరవంగా తోచింది. 'వరశుల్కం' కూడా మొదట 'వరదక్షిణ' రూపంలో ఉంది. వధువు తల్లితండ్రులు ఉన్నంతలో ఇవ్వబడినదే కాని వరుడు అతని బంధువులు కోరినంత ఇచ్చేది కాదు. వరకట్న కాలంలో స్త్రీకి లభించే నగలు, నాణాలు, వస్తువులు, భూములు వంటి స్థిర, చరాస్తులు స్త్రీకి మాత్రమే సంబంధించిన ధనం. వాటిపై ఆమెకు తప్ప మరెవరికి అధికారం లేదు. ఎలాంటి సంపద పొందని స్త్రీ వాటికి దూరం చేయబడింది. పరిమితార్థంలో ఉన్న కట్నం విస్తృతార్థంలోకి చేరుకుంది. వధువుకు ఇవ్వవలసిన నగలు, ఆస్తులు కట్నం కింద చేర్చబడ్డాయి. అంతేగాక ధనవంతులను అనుకరించి, మధ్య తరగతి తల్లితండ్రులు కూడా కట్న కానుకలు కోరడం వలన ఆడపిల్లలు తలకు మించిన భారం అయ్యారు. కట్నాలు ఇవ్వలేని మధ్య తరగతి కుటుంబీకులు శుల్కం తీసుకొని వృద్ధులకిచ్చి వివాహం చేసేవారు. ఒక దురాచారం మరెన్నో దూరచారలకు దారి తీసింది. ఈ సాంఘిక దురాచారాలు ఆడవారి చుట్టూ పెను ప్రమాదంగా మారాయి. ఖర్చుతో కూడిన సమస్య అయ్యింది ఆడపిల్ల. కట్నాలు డబ్బులేని వాళ్లు పురిట్లోనే ఆడ శిశువును చంపేసేంత క్రూరంగా సమాజం పెరిగిపోయింది. ఆధునిక కాలం మొదలవ్వగానే ఉద్యోగాల అవకాశాలు పెరిగాయి. ఉద్యోగాల ద్వారా డబ్బు సులువుగా సంపాదించే మార్గం వెతకమన్నారు. ఉద్యోగాన్ని బట్టి పెళ్ళి ధర పల్కేది.

ఆ తరువాత కూతురికి వారసత్వంగా హక్కు ఉన్న ఆమెకు కట్నం రూపంలో ఇచ్చామని తల్లితండ్రులు భావించేవారు. కట్నం కూడా వారిద్దరికీ ఆసరాగా ఉంటుందన్న ఉద్దేశం. కాని అది

ఆచారంగా మారింది. కట్నం అన్ని వర్గాలలో భారంగా మారింది. ముఖ్యంగా స్త్రీలు అసమానతలకు, వేధింపులకు గురి అవుతున్నారు. పురుషులకి కట్నం వస్తుంది కాబట్టి స్త్రీల కంటే ఉన్నతంగా చూస్తున్నారు.

### 2.1.1 వరకట్నం

వివాహాల సమయంలో వధువు తరపున ఇచ్చే వస్తువులను, ఆస్తుల పత్రాలను వరుని కట్నం అంటారు. వరుని కట్నానికి సంబంధించిన నిర్ణయాలను వివాహం నిశ్చయించుకునే సమయంలో ఇరువురి పెద్దల సమక్షంలో జరుగుతాయి. వారు నిర్ణయించిన మాటల ఆధారంగానే కొంత బంగారు రూపంలో, కొంత డబ్బు రూపంలో పెళ్లిలో సమర్పిస్తారు. అలా నిర్ణయించిన కట్నం సమయానికి ఇవ్వలేని కారణంగా పెళ్లిళ్లు ఆగిన సందర్భాలు కూడా ఉన్నాయి. వరకట్న వ్యవస్థను నిర్మూలించలేని స్థితికి చేరుకుంది. ఈ ఆచారం దురాచారంగా మారి ఎంతో మంది జీవితాలను ప్రశ్నార్థకం చేసింది. హిందూ సమాజంలో మొదలైన వరకట్న వ్యవస్థ క్రైస్తవ, ఇస్లాం మతాలలోకి ప్రవేశించింది. వరకట్నం వలన భయంకరమైన దుష్ఫలితాలను గుర్తించిన భారతదేశ ప్రభుత్వం 1961వ సంవత్సరంలో వరకట్న వ్యవస్థ చట్ట విరుద్దమని అధికారికంగా ప్రకటించారు. 1961 చట్టం ప్రకారం పెళ్లిళ్లలో డబ్బు లావాదేవులు చేసినా, వారికి సహకరించినా కూడా అయిదేళ్లు జైలు శిక్ష మరియు 15000 జరిమానా విధించాలి. కాని ఏ ప్రయోజనము లేకుండా పోయింది. బహుమతిగా మొదలయ్యిన కట్నం, ఖచ్చితంగా ఇవ్వాల్సిందే అధికారికంగా అడిగే స్థితికి చేరుకుంది. ఈ కట్నం వలన కుటుంబంలో స్త్రీ పురుష విలువలు కూడా మారిపోయాయి. కుమారుడు కట్నం పేరుతో ధనాన్ని తెచ్చే సూచికగా, కూతురు ధనాన్ని తీసుకెళ్తుందని, కావున ఆమె ఒక లోపంగా తక్కువగా చూడబడింది. అందుకే ఆడశిశువు జన్మించగానే బరువుగా భావిస్తారు, ఆడపిల్లలు ఉన్న తల్లితండ్రులుకు చిన్నతనం నుంచే కట్న కానుకల భయం వెంటాడుతుంది. వరకట్న వ్యవస్థ కేవలం కుటుంబాలకి పరిమితం అవ్వలేదు. దీనివల్ల సమాజంలో ఎన్నో పరిణామాలకు దారి తీశాయి. వివాహితకి ఆడపిల్ల పుడితే సమాజం కూడా నిందిస్తుంది. ఆడశిశువు నేరంగా మారిపోయింది. అందుకు కారణం వరకట్నం. ఇప్పుడున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఆడపిల్లనో, మగపిల్లడో తెలుసుకొని గర్భంలోనే ఆడని తెలిస్తే చంపేస్తున్నారు. సాంకేతికత వల్ల కూడా భ్రూణ హత్యలు ఎక్కువ అయ్యాయి. వివాహితలు

ఆడపిల్లలకు మాత్రమే జన్మనిచ్చిన భర్తలు ఆమెను వదిలేసి, వారసుడి కోసం రెండవ వివాహాన్ని చేసుకుంటారు. ఈ సమస్య వల్ల వేధింపులకు గురవుతున్నారు. ఈ వరకట్న వ్యవస్థను ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ప్రోత్సహించే వారిలో ఎక్కువమంది విద్యావంతులే అవ్వటం దారుణమైన విషయం. వరకట్న వేధింపుల గురించి వార్త పత్రికలలో, సోషల్ మీడియాలో తరచుగా వింటూ ఉంటాం, చూస్తుంటాం. వివాహాలలో ఒప్పుకున్న కట్నం ఇవ్వకపోతే పెళ్ళైనా తరువాత వారిని వేధింపులకి గురిచేస్తున్నారు. వేధింపులకి గురి చేస్తున్న వారి కోసం 2018లో వరకట్న వేధింపుల(498ఎ) ద్వారా బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆమె భర్త, అత్త, మామలను అరెస్టు చేస్తారు. భారతీయ శిక్షాస్మృతిలో 498ఎ ప్రకారం నేరం ఋజువైతే మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 5000 జరిమానా విధిస్తారు. ఒక నాణానికి రెండువైపుల ఉన్నట్లుగా ఒక విషయాన్ని రెండు కోణాలలో చూడాలి. ఒక కోణంలో డబ్బులులేని తల్లితండ్రుల పిల్లలు అవివాహితులుగా మిగిలిపోతున్నారు. రెండవ కోణంలో వరకట్నాలు వద్దు అన్న పురుషులకి కూడా వివాహాలు అవ్వడం లేదు. లోపాలు ఉన్న వ్యక్తులుగా చూస్తున్నారు. ఇవన్నీ కొంతలో కొంతైనా మార్పు రావాలంటే యువతకు అవగాహన కల్పించటం ద్వారా రావచ్చు.

**మహాభినిష్క్రమణ** కథ 1960-70 నాటిది. రాసినవారు గంటె వెంకట రమణ. ఇందులో ప్రధాన పాత్రలు-శ్రీలక్ష్మి, భాస్కర్ రావు. వీరికి ముగ్గురు కుమార్తెలు-మంగళా, భారతి, శారద. మంగళాకి వివాహం అయింది. కట్నం తీసుకొస్తేనే అత్తారింటికి వెళ్ళాలి. ఒక్కొక్కరిది ఒక్కొక్క కల. ఇంట్లో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉండేవి. వర్షం కారణంగా ఇంటినిండా నీరు రావడం వలన నిద్ర పోవడానికి కూడా స్థలంలేక చెరోవై  కూర్చొని కలలు కంటున్నారు. "మంగళా ఆ చీకట్లో రూపాయి నోట్ల కట్టల్ని లెక్క పెట్టుకొని జాగ్రత్తగా సూట్‌కేసులో సర్దుకుంటుంది. తండ్రి అల్లుడి కోసం, వియ్యపురా  కోసం ఇచ్చిన బట్టల్ని మడతలు పెట్టి మరోమూల సర్దింది. ఇక ఆటో రావడం తఋవాయి తను అత్తారింటికి వెళ్ళిపోతుంది. మంచి నిద్ర  ఉన్న మంగళా కనే కలలు ఇలానే ఉంటాయి."(నూరేళ్ల పంట 2000:332). శ్రీలక్ష్మి రెండవ కూతురు భారతి. కట్నం ఇచ్చి పెళ్ళి చేయలేక భాస్కర్ రావు కంటె వయసులో పెద్దవాడైన, వృద్ధుడికి ఇచ్చి పెళ్ళి చేస్తారు. ఉన్న నెల రోజులు మాటలచేత కాపురం చేసేవాడు. కనీస అవసరాలు తీరని కుటుంబం కట్నాలని ఎక్కడనుంచి తెచ్చి కడతారు. మంగళకు పెళ్ళి చేశారు. పెళ్ళి చివరి కర్తవ్యం అని భావించిన తల్లి

తండ్రులు భారతి జీవితాన్ని బలి చేశారు. భారతి పెళ్ళి చేయడానికి మరో కారణం కూడా ఉండి ఉండవచ్చు. పుట్టినింట్లో పడుతున్న బాధలు తగ్గుతాయి. అదేవిధంగా శారద వివాహం చెయ్యడానికి సులువు అవుతుంది. కట్నం అనే పెనుభూతం ఆ ఆడపిల్లల జీవితాన్ని నాశనం చేసింది. మంగళ జీవితాన్ని చూసిన తల్లితండ్రులు, భారతికి ముసలివానికి ఇచ్చి చేసారు. సమాజం నుంచి వచ్చే నిందలకి, పరువుకు భయపడే కూతుళ్ల జీవితాన్ని నాశనం చేసారు. కనీసం వారికి ఆ స్పృహ కలిగనప్పటికీ పెళ్ళి జీవిత పరమావధి అని మిగిలిన ఆ ఒక్క కూతురుకి పెళ్ళి చేయకుండా ఉండరు.

**సంక్రాంతి కానుక** కథ 1986 నాటిది. రాసినవారు రాధిక. వరకట్నం గురించి వేధించే భర్తలు తప్ప, సుమన్ లాంటి వ్యక్తులు చాల అరుదుగా కనిపిస్తారు. గోపాలక్రిష్ణయ్యకు ఇద్దరు కుమార్తెలు కార్తీక, కళిక. కార్తీక పెళ్ళి సమయంలో అల్లుడికి కానుకగా కొంత డబ్బు ఇచ్చాడు. తరువాత కాలంలో అనుకోకుండా గోపాలక్రిష్ణ ఉద్యోగం పోయింది. కార్తీకకు ఎంత కట్నం ఇచ్చరో, అంతే కట్నం కళికకు ఇస్తేనే పెళ్ళి అవుతుందని తేల్చిచెప్పారు. డబ్బు ఎలా తీసుకురావలో గోపాలక్రిష్ణయ్యకు అర్థం కాలేదు. కళిక పెళ్ళి విషయం తెలిసి కార్తిక సుమన్ సంతోషించారు. డబ్బువల్ల ఇబ్బంది పడుతున్నారని తెలిసి సుమన్, పెళ్ళి టైంలో నాకిచ్చిన డబ్బును మీకిస్తాను కళిక పెళ్ళి చేయండి. అల్లుడు చేసిన సహాయానికి గోపాలక్రిష్ణ ఎంతో సంతోషించాడు. కళిక కూడా బావ కళ్ళమీద పడి తన జీవితాన్ని నిలబెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతుంది. కట్న కానుకలు ఆశించేవారు తప్ప కట్నాన్ని తిరిగి ఇచ్చేవారు ఎవ్వరు ఉండరు అని చెబుతుంది. పెళ్ళి సమయంలోనే నిబంధనలు పెట్టిన ఆ వ్యక్తి పెళ్ళి తరువాత కట్నం కోసం వేధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాని అలాంటి వారికే తల్లితండ్రులు కూడా అప్పులు చేసి మరి బలి చేస్తారు.

**మగాళ్లకి వుంది... వరకట్న సమస్య** 1984 నాటిది. రాసినవారు వసుంధర. చీరంజివి చనిపోతున్న సమయంలో అక్కడికి ఒక జర్నలిస్ట్ ఆత్మహత్యలు చేసుకొని చనిపోతున్నవారి గురించి సర్వే చేసి కథలు రాయడానికి వచ్చాడు. రోగిష్టి తల్లి, కోపిష్టి తండ్రి. చాలి చాలని జీతం. చీరంజివి పెళ్ళి చేసుకోవాలి అనుకుంటాడు. కాని తల్లితండ్రులు మాత్రం నలభై వేలు కట్నం ఇచ్చే అమ్మాయిని పెళ్ళి చేసుకొమని ఆపేస్తున్నారు. ఐదేళ్లు గడిచిన అతనికి పెళ్ళి కాలేదు. చీరంజివి ఇల్లు కూడా సరిగా లేదు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. తన కథనంత జర్నలిస్ట్‌తో చెప్పుకున్నాడు. వరకట్న

సమస్యను సహజంగానే ఆడవాళ్ళకి సంబంధించిన సమస్యగా చూస్తాం. చీరంజీవి లాంటి మగవాళ్ళు కూడా తల్లి తండ్రుల మాటలకి తలవంచి పెళ్ళి చేసుకోకుండా మిగిలిపోతున్నారు.

**అత్తిల్లు** కథ 2005 నాటిది. రాసినవారు ఓల్గా. చాలామంది ఆడవాళ్ళు పరిస్థితులకు భయపడి ఇంట్లో బానిసలుగా ఉంటున్నారు. వాళ్లు ఉంటున్న ఇళ్లలో వారు పనిచేయడానికి మాత్రమే పనికి వస్తారు. ఆ ఇంటిపైగాని, ఆ ఇంటి వస్తువులపై ఎలాంటి అధికారం ఉండదు. చిన్నతనం నుంచి తల్లి తండ్రి దగ్గర గారాబంగా పెరిగిన బిడ్డ. తండ్రి టీచర్ తనకు ఉన్న స్థాయికి, ప్రభుత్వ చిరుద్యోగికి ఇచ్చి పెళ్ళి చేస్తాడు. ఎటువంటి కష్టం ఎరుగని అమ్మాయి, చేయని అమ్మాయి. ఆ ఇంటి వాతావరణం ఆ అమ్మాయికి రెక్కలు విరిచినట్టుగా వుంది. ఎన్నో సంవత్సరాలుగా ఇంటికే పరిమితం అయ్యింది. పిల్లలను కనడం, వారిని చూసుకోవటం, ఇంట్లో వంట చెయ్యడం. పిల్లలు పెద్దవాళ్లు అయినా ఎటువంటి మార్పు లేదు. పిల్లల నుంచి కూడా ఆమెకు ఏ విధమైన విలువ ఇచ్చేవారు కాదు. మగవాళు కష్టపడితే ఆడవాళ్ళు ఇంటి దగ్గర తిని కూర్చొనే పశువులు అని వారి ఉద్దేశం. పెద్ద కుమారుడికి ఉమతో వివాహం అయ్యింది. ఉమని చూడగానే ఆమెకు సంతోషం వేసినా, ఆ ఊబిలోకి మరో ఆడపిల్ల బలి అవ్వటం బాధాకరంగా ఉంది. ఇలాగే సంవత్సరం గడిచింది. ఉమని తన కొడుకు నిర్ధ్యాక్షినంగా దుర్భాషలడాడం గమనించింది. కారణం కనుక్కోగా ఉమ 2 లక్షలు కట్నం బాకి ఉన్నారు. వాళ్ల నాన్న ఇచ్చే పరిస్థితుల్లో కూడా లేదు. ఉమా మిగిలిన కట్నం ఇవ్వకపోవడం వల్ల పుట్టింటిలో వదిలేశాడు. అందులో కూడా వాళ్ల అమ్మని తప్పు పడతాడు. వేరే అత్తలు అయితే వసూలు చేసేవాళ్ళు. నీకేం చేతగాదు అని కొడుకు తిట్టేవాడు. కొంతమంది బంధువుల రాయబారాల ద్వారా తిరిగి వస్తుంది. రాగానే ఉమని చూసి ఏడుస్తుంది అత్త. కాని ఆమె ఉమని కాపాడలేని పరిస్థితి, ఎదిరించను లేదు. పాతికేళ్ళుగా అలవాటుపడిన జీవితం. ఒకరోజు భయంకరమైన అరుపులు చూస్తే ఉమ నిప్పంటించుకున్నది. ఇందుకు కారణం అత్త వేధింపులు అని అభం శుభం తెలియని అత్తగారిని జైల్లో వేశారు. ఇందుకు కారణం అయినా వాళ్లు ఎన్నో కట్టల డబ్బు ఇచ్చి అత్తగారిని జైల్లో పెట్టించారు. పెద్ద కొడుకు బ్లాక్ మెయిల్ చేశాడు, నువ్వు నిజం చెబితే మా ఉద్యోగాల పోతాయి. నేను నాన్న మందు తాగి చనిపోతాం అని, బయటికి వచ్చి ఏమి సాధించలేనని తెలిసి 7 సంవత్సరాల జైలుశిక్ష తరువాత ఇకమీదనైన నేను స్వతంత్రంగా బ్రతకాలి. ఇన్నాళ్లు ఆలస్యం చేశాను. నేను, ఉమా బయటికి వచ్చి బ్రతికినా కోడలు

బ్రతికేది అనుకుంటుంది. స్వతంత్రంగా బ్రతకడానికి సిద్ధపడుతుంది. వివాహ వ్యవస్థలో స్త్రీ తనను పురుషుడికి తగినట్టుగా ఎప్పటికప్పుడు అతనికి అనుగుణంగా మార్చుకున్నప్పటికి ఏదో వెలతిగానే అతనికి తోచేది. ఉమ అత్తగారు ఆ హింసను ఎదిరించకపోవడం వల్ల తనను కోల్పోయి, తనలాంటి కోడలి జీవితం బలి అయ్యింది.

## 2.1.2 కన్యాశుల్కం

మాతృస్వామిక వ్యవస్థలో కన్యాశుల్కం ఉండేది. "పునరుత్పత్తిని కొనసాగించుకొంటూ ఉత్పత్తి దిశగా మానవ సమాజం అభివృద్ధి చెందే క్రమంలో స్త్రీ సమున్నతంగా చూడబడింది. ఆమెది పైచేయిగా వున్న సామాజిక స్థితిని మాతృస్వామ్య వ్యవస్థ అంటారు."(మహిళాభ్యుదయోద్యమ వాఙ్మయ పరిచయం. (పరిశోధన వ్యాసం). 1989: 1). వధువును చేసుకోవాలి అంటే వధువు తల్లితండ్రులకు శుల్కం ఇవ్వాలి. "వేదకాలంలో వధువులోగాని, ఏవైన లోపాలు ఉన్నట్లయితే అందుకు పూరకాలుగా, పరిహారులుగా వరకట్నం, కన్యాశుల్కం ఇవ్వబడేది" అంటారు. యలమంచలి వెంకటప్పయ్య (తెలుగు నవలల్లో వరకట్న సమస్య చిత్రణ 1992: 4) ఉదాహృతం. "కన్యాశుల్కం అంటే డబ్బిచ్చి పిల్లను కొనుక్కోటం పురుషులకు ఎన్ని పర్యాయాలైనా పెళ్ళిళ్ళు చేసుకునే అవకాశం వుండటవల్ల ఆ చేసుకునేపిల్ల బాలికే కావలసి రావటంవల్ల బాలికలను డబ్బిచ్చి కొనుక్కొని పెళ్ళిళ్ళు చేసుకునేస్థితి వుండేది. గోవులు సంపదగా వున్నకాలంలో పిల్లతండ్రికి గోవులనిచ్చి పిల్లను కొనుక్కోవటం ఆచారంగా వుండేది. ఇప్పుడది డబ్బురూపంలో మారింది." (మహిళాభ్యుదయోద్యమ వాఙ్మయ పరిచయం (పరిశోధన వ్యాసం). 1989: 6). పూర్వం అయితే అమ్మాయి పుట్టగానే నిర్ణయించుకుని వెళ్లేవాళ్ళు. డబ్బుకోసం కొంతమంది తల్లితండ్రులు ముసలి వాళ్లకి ఇచ్చి చేసేవారు. ఇప్పుడు పూర్తిగా ఆ పద్ధతి లేదు. కన్యాశుల్కం వల్ల బాల్య వివాహాలు ఎక్కువగా అయ్యాయి. దాని ఫలితంగా బాల వితంతువులు కూడా ఉండేవారు.

పితృస్వామ్య వ్యవస్థ వచ్చేసరికి కన్యాశుల్కం వరకట్నంగా మారింది. వరుని కట్నం డబ్బు రూపేనా, వస్తు రూపేనా, కట్నం సమర్పించుకుంటారు. కట్నం హిందు సమాజంలో ఉన్న, ముస్లింలలో, క్రైస్తవంలో కూడా సహజం అయ్యింది. కాని ఇందులో భేదాలు ఉన్నాయి. ధనవంతుని దగ్గర ఒకలా, మధ్య తరగతి కుటుంబాలకు భారంగా, పేదవారికి గుదిబండలా

తయారయ్యింది. కట్నంపై సమాజంలోని మనుషులకు వేరు వేరు అభిప్రాయాలు ఉన్నాయి. కొంతమందికి, కొత్తగా పెళ్ళైన వారికి ఈ కట్నం ఆసరాగా ఉంటుందని, భర్త భార్యను జీవితాంతం పోషించాలని, పురుషుడు పెళ్ళి చేసుకోవడానికి స్త్రీ ఇచ్చే లంచం అని, కూతుర్ని కన్నందుకు మామాగారికి వరుడు వేసే ఫైన్ అని కొందరి అభిప్రాయం. కూమారునిపై పెట్టిన పెట్టుబడి తిరిగి ఆశించే లాభం అని, వధువు వరులు సమానం అవ్వటానికి వధువు ఇచ్చే కట్నం ద్వారా సమానం అవుతుందని మరికొందరి అభిప్రాయం. వధువుకు ఉన్న లోపాలను కన్పించకుండా కట్నం ద్వారా వరున్ని కొంటారు. ఇక్కడ వరుని ధర అనేది అతనికి ఉన్న ఆస్తిని బట్టి ఉద్యోగాన్ని బట్టి ఎక్కువ తక్కువలు ఉంటాయి. పెళ్ళి బజారులో వరుని ధర వేలు, లక్షలు, కోట్ల దాకా ఉంటుంది. 1983లో కేంద్ర ప్రభుత్వం వరకట్నాన్ని నిషేధిస్తూ చట్టం చేసినప్పటికి వరకట్న హత్యలు జరుగుతున్నాయి.

**శాంత కథ** 1926 నాటిది. రాసినవారు లీల. కృష్ణమూర్తికి మొదటగా శాంతతో వివాహం అయ్యింది. కట్నం ఇవ్వలేదని తల్లి నరసమ్మ కొడుకుకి రెండవ వివాహం చేయాలనుకుంది. "ఇంత దిక్కుమాలిన సంబంధమనుకోలేదు; కట్నమియ్యమన్నా వెయ్యి నూట పదహార్లైనా ముట్ట జెప్పారా యనుకున్నాము. దరిద్రమంతా ఆ పిల్ల మొహన్నే ఉంది. ఆ పిల్ల మా ఇంట్లో అడుగుబెడితే మేం భరించలేమమ్మా, మాకొక్కగానొక్క మగబిడ్డ; మాముచ్చట్లు తీరకుండనా; మా వాడికి మళ్ళీ పెళ్లిచేసి తీర్తాను" (స్త్రీల కథలు-5. 2007: 15). ఇక్కడ నరసమ్మ సంభాషణ గమనించినట్లయితే స్త్రీకి వ్యక్తిత్వం ఆమె తెచ్చే కట్నంపైన ఆధారపడి ఉంటుంది. ఎక్కువ కట్నం తెస్తే డబ్బు వల్ల ఆమె మంచిదవుతుంది. శాంత కట్నం ఇవ్వలేదని, సత్యవతి అనే అమ్మాయికి కన్యాశుల్కం ఇచ్చి రెండవ వివాహం చేసారు. కృష్ణమూర్తి సత్యవతికి కన్యాశుల్కం ఇవ్వడానికి అప్పు చేసి, ఆ అప్పు తీర్చడం కోసం లంచాలు తీసుకొని ఉద్యోగాన్ని కోల్పోయాడు. మొదటిసారి పెళ్ళికి అబ్బాయికి ఉన్న విలువ, రెండవ వివాహ వ్యక్తికి అమ్మాయిని కూడ ఇవ్వరు. అందుకే సత్యవతికి డబ్బులు కట్టి పెళ్ళి చేసుకున్నాడు.

## 2.2 సంతానం

"గృహస్థాశ్రమంలో ప్రవేశించి, యజ్ఞాలను ఆచరించటం, పుత్రులని పొందటం వివాహోద్దేశ్యం-రుగ్వేదం 10 – 85 వివాహ సూక్తం" (మన వివాహ వ్యవస్థ-పుట. 16. నోరి

శ్రీనాథ వేంకట సోమయాజులు). పూర్వకాలంలోనే సంతానం యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పబడింది. స్త్రీల నుంచి అండం, పురుషుల నుంచి వీర్య కణాలు ఈ రెండింటి కలయిక మనిషి జన్మకు కారణమవుతుంది. సంతానం కనటంలో స్త్రీ పురుష పాత్రలు సమానంగా ఉండాలి. కాని ఎప్పుడు సంతానం పురుషుడి వల్ల కలిగిందని భావించి, ఆ బిడ్డ పురుషుడికి మాత్రమే సంబంధిచిందిగా చూస్తారు. స్త్రీ 9 నెలలు మోసినా ఆ బిడ్డపై బాధ్యతను తీసుకోనివ్వరు. పెంచే విషయంలో స్త్రీ ఆ భారాన్ని మోయాలి. మొదట టెక్నాలజి లేకపోవడం వల్ల స్త్రీకి జన్మించిన సంతానం వేరు పురుషుల ద్వారా పుట్టిన బిడ్డలను కనిపెట్టడం సాధ్యం కాదు కాబట్టి, స్త్రీని ఎప్పుడు బాధించేవారు. అందుకని పాతకాలంలో రజస్వల కాని అమ్మాయిలను వివాహం చేసుకునేవారు. ఆ తర్వాత తక్కువ వయసు మరియు కన్యలుగా ఉన్నవారిని, కన్నే పొరను కోల్పోని వారిని చేసుకునేవారు. కన్నే పొరకు, స్త్రీల కన్యత్వానికి ఎలాంటి సంబంధం లేదు. పురుష సంపర్కం కూడా తేలిని చాలామందికి పుట్టుక నుంచి కన్నె పొర ఉండదు. అంత మాత్రాన కన్యత్వం కోల్పోయినట్లు కాదు. వీటిపై వ్యవస్థల ప్రభావం తీవ్రంగా ఉంది. “మాతృస్వామ్య హక్కు కోల్పోవడం ప్రపంచ చరిత్రలో స్త్రీ జాతి పొందిన ఘోరమైన పరాజయం. కుటుంబంలో పురుషుడు అధికార పగ్గాలు చేజిక్కించుకొన్నా . సమాజంలో స్త్రీ కిందకి నెట్టివేయబడింది. స్త్రీ బానిసయ్యింది – భోగవస్తువయ్యింది. కేవలం పిల్లల్ని కనే సాధనం అయ్యింది” (భారతదేశంలో స్త్రీ విముక్తి. 1993: 3).

**చీకటి లోపల వెలుగు** కథ 1978 నాటిది. రాసినవారు ఆలూరి విజయలక్ష్మి. శేఖర్ యమ్. ఎ ఎన్నో కలలతో పూర్తి చేశాడు. ఉద్యోగం వస్తుంది అన్న నమ్మకంతో ఉన్నాడు. సుశీలతో వివాహం అయ్యింది. ఇద్దరికి ఎటువంటి ఉద్యోగం లేక తల్లి తండ్రులపై ఆధారపడి బ్రతుకుతున్నారు. ఒకనాడు సుశీల ఎంతగానో ఎదురు చూస్తుంది. చీకటిపడిన తరువాత వచ్చిన భర్తకు సుశీల గర్భవతి అయిన విషయం చెబుతుంది. వినగానే ఉలిక్కిపడ్డాడు. మనకు ఇప్పుడే పిల్లలు వద్దు ఉద్యోగం వచ్చాక చూద్దాం అంటాడు. ఆమె ఎంతగానో బ్రతిమాలుతుంది, ఎంతో ఏడ్చి చెప్పిన వినిపించుకోలేదు. సుశీల అత్తమామలకు చెబుదాము అంటే ఎవ్వరికి చెప్పకు ఉదయాన్నే లేడి డాక్టర్ దగ్గరికి వెళ్దాం అంటాడు. నర్సింగ్ హోమ్‌లో ఉన్న డాక్టర్ జానకి దగ్గరికి వెళ్ళారు. సుశీలను, నీకు ఈ ఆపరేషన్ ఇష్టం లేకపోతే చెయ్యం, మొదటి బిడ్డ కాబట్టి మేము ఇలాంటి ఆపరేషన్ చేస్తే

నీకే నష్టం. తనకు ఇష్టంలేదని చెబుతుంది. జానకి శేఖరుకి నచ్చచెప్పే ప్రయత్నం చేస్తుంది. ఇలాంటి ఆపరేషన్ చేయడం వలన గర్భంలోని రెండు అండ వాహికలు మూసుకపోతాయి. పిల్లలు పుట్టే అవకాశం ఉండదని చెబుతుంది జానకి. శేఖర్ మాత్రం వినలేదు. ట్రైనింగ్ లేని నర్స్‌తో చేయించాడు. ఆ ఆపరేషన్ వల్ల కడుపు నొప్పి, జ్వరంతో వస్తే జానకి బాగుచేస్తుంది. తర్వాత శేఖర్‌కు ఉద్యోగం వచ్చింది. పిల్లలకోసం ప్రయత్నిస్తే ఎటువంటి ప్రయోజనం లేదు. ఆమె అండ వాహికలు మూసుకపోవడం వల్ల పిల్లలు కలగరు. ఎన్నో రోజుల నుంచి సుశీల పిల్లల గురించి బాధపడుతూనే ఉంది. పిల్లల్ని గురించి కలలూ కంటూ భ్రమలో బ్రతికింది. చివరికి న్యూస్ పేపర్లో టెస్ ట్యూబ్‌బేబి విషయం తెలుసుకొని ఆశలు చిగురించాయి. ఇక్కడ స్త్రీకి పిల్లల్ని కనడంలో స్వతంత్రత లేదు. భర్త ఎప్పుడు కనమంటే అప్పుడు కనాలి. తన శరీరంపై తనకు అధికారం లేదు.

### 2.2.1 అబ్బాయిలే పుట్టాలి

మానవజాతి ఉత్పత్తికి కారణమైన స్త్రీలను అసమానత వల్ల, సమాజం పురుషుడికి ఇచ్చిన అత్యున్నతమైన స్థానం వల్ల ఆడపిల్లలను ఎవ్వరూ కనడం లేదు. తల్లి తండ్రులలో ఉన్న మూఢ నమ్మకాలు కూడా ఇందుకు కారణం. అబ్బాయిలు ప్లస్ అమ్మాయిలు మైనస్ అనుకునే కాలం ఉన్నంతకాలం ఆడపిల్లలను కనే సాహసం చెయ్యలేరు. అబ్బాయి ఆ కుటుంబానికి ఆధారం అవుతాడు. అమ్మాయికి కట్నం అనే దురాచారం వల్ల భారంగా భావిస్తారు. మగపిల్లలను కనలేదని వేధించే భర్తలు, అత్తమామలు ఉన్నారు. అసలు అబ్బాయి పుట్టకపోవడానికి స్త్రీలు కారణం కాదు. మానవునిలో క్రోమోజోములు 23 జతలు అనగా 46 ఉంటాయి. స్త్రీలలో xx క్రోమోజోములు ఉంటే పురుషులలో xy క్రోమోజోములు ఉంటాయి. స్త్రీలలో x పురుషులలో x కలిస్తే ఆడపిల్ల పుడుతుంది. స్త్రీలలోని x, పురుషులలోని y  కలవటం వల్ల మగ పిల్లడు జన్మిస్తాడు. అబ్బాయి పుట్టక పోవడానికి స్త్రీలు కారణం కాదని సైంటిఫిక్‌గా నిరూపితమైంది. కాని ప్రజల్లో అవగాహన లోపం వల్ల స్త్రీలనే నిందిస్తారు. మగపిల్లాడు సంపాదనలో తోడుగా ఉంటూ ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేస్తాడు. తల్లి తండ్రి చనిపోయినప్పుడు అబ్బాయి తలకొరివి పెట్టడానికి, దహన సంస్కరణలు చెయ్యడం వల్ల పుణ్యం వస్తుంది. స్వర్గానికి వెళతారు అనే మూఢ నమ్మకాలు ఎక్కువగా ఉన్నాయి. స్త్రీలు అబ్బాయి పుట్టడం కోసం కుటుంబం నిలబడటం కోసం, తన శరీరాన్ని పణంగా పెట్టి, తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పిల్లల్నికంటుంది. ఇందులో "మహిళ ప్రధాన పాత్ర

పోషించినప్పటికీ ఆమెకని ప్రత్యేకమైన ఇల్లో, వంశమో, కుటుంబమో ఉండబోవనే విషయం మనం గుర్తించాలి. అనగా రెండు వంశాల మధ్య జరిగే మార్పిడిలో మహిళ ఒక ముఖ్యమైన మార్పిడి వస్తువుగా మాత్రమే నిలిచిపోతుంది. తనను దానంగా ఇచ్చిన కుటుంబం వారసుడైన సంతానాన్ని మోసే శరీరంగా, ఒక యంత్రంగా ఆమెను భావిస్తారు. అందులోనూ పుత్ర సంతానానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే, మగబిడ్డ ద్వారానే వంశం, కులం వృద్ధి చెందుతాయని కుల సమాజ భావనలు తెలియజేస్తాయి. మగ సంతానాన్ని కనివ్వటం ద్వారానే దానంగా ఇవ్వబడిన మహిళ గర్భధారణ శక్తి గర్వించదగినదిగా సంపన్నవంతమైననిధిగా ప్రశంసిస్తారు" ( మహిళ దృక్కోణంలో కులము-లింగవివక్ష. 2010: 15)

**వేగుచుక్క కథ** 1983 నాటిది. రాసినవారు మల్లాది సుబ్బమ్మ. అబ్బాయి పుడితే పున్నామ నరకం నుంచి కాపాడతాడని హిందూ ధర్మాన్ని అనుసరించే వారికి గట్టి నమ్మకం. అలానే వేగుచుక్క కథలో కొడుకు పుట్టాలని ఐదుగురు ఆడపిల్లలను అమూల్య ద్వారా పొందుతాడు. ఆర్థిక పరిస్థితులు అతన్ని ఎంత ఇబ్బంది పెడుతున్నా, భార్య ఆరోగ్యం క్షీణిస్తూ, పరిస్థితులన్నీ విషమిస్తూ ఉన్నా అతను పుత్రుడి కోసం ప్రయత్నాలు మానలేదు. పుత్రుడు పుట్టే వరకు ప్రయత్నాలు, పిల్లల్ని కనాల్సిందే అన్న రీతిలో అతడు ప్రవర్తిస్తున్నాడు. అమూల్య ఒకనాడు భర్తకు తెలియకుండా గర్భ విచ్ఛేదన ఆపరేషన్ చేయించుకుంటుంది. అది తెలిసిన పరంధామయ్య ఆమెను దుర్భాషలాడుతాడు. అమూల్య మాత్రము పిల్లల్ని పెంచె హక్కు నాకున్నప్పుడు, వారిని వద్దనుకునే హక్కు నాకుంది. నా పిల్లలకు కూడు గుడ్డ ఇవ్వలేని పరిస్థితి. ఇలా చెయ్యడం కూడ సమాజానికి ఎంతో మేలు. ఇక్కడ భార్య శరీరాన్ని తన హక్కుగా భావించి తప్పనిసరిగా మగపిల్లాడిని కనాలి అన్నప్పుడు. అబ్బాయి కోసమే ఐదుమంది ఆడపిల్లల్ని కన్నది. అందుకు విసిగిపోయి పిల్లల పడుతున్న ఇబ్బందులను చూసి మరో బిడ్డను భూమిపైకి తెచ్చి ఇబ్బందులకు గురి చెయకూడదని. పిల్లల్ని కనాలో, వద్దో తన స్వంత నిర్ణయం అని ప్రకటిస్తుంది. పురుషుడి ప్రవర్తనకు విసుగెత్తిన అమూల్య లాంటి స్త్రీలలో కొంత చైతన్యం కలిగి ఆపరేషన్ చేయించుకుంది. ఇందుకు పిల్లల కడుపు కూడా నింపలేకపోవడం, మరొ బిడ్డ జీవితాన్ని నాశనం చేయలేక ఆ నిర్ణయానికి వచ్చింది.

**మాకొంచం నమ్మకం ఇవ్వండి కథ** 1993 నాటిది. రాసినవారు వి. ప్రతిమ. ఇందులో ప్రధాన పాత్ర భారతి. భారతికి కుటుంబంలో 60 యేళ్ల మామ నుండి 6 యేళ్ల కొడుకు వరకు అందరూ

పనులు చెప్పేవాళ్ళే. ఆడపడుచు అత్త, మామ, భర్త అందరికి సేవకురాలిలా పనిచేయాలి. భర్త అయ్యప్ప మాల వేస్తున్నాడని నాలుగు రోజుల ముందే అత్తగారు మాత్రలు వేసుకోమని చెప్పింది. కాని భారతి తాను ప్రెగ్నెంట్ అవుతుందేమోనని, ఆడపిల్ల కావాలని కలలు కంటూ ఉంది. కాని భారతికి పీరియడ్స్ వచ్చాయి. ఈ విషయం తెలిసినా అత్తగారు, మామగారు ఇంట్లో నుంచి తన్ని తరిమేశారు. ఇవన్ని చూస్తున్న మాల వేసిన భర్త ఏమి పట్టనట్టు సిగరెట్ తాగుతూ పక్కకి వెళ్ళిపోయాడు. భారతి ఎంత బతిమాలిన ఒప్పుకోలేదు. ఒంటరిగా రాత్రంతా ప్రయాణిస్తూ ఇంటికి చేరింది. తల్లిదండ్రులకి విషయం చెప్పాలనిపించలేదు బాధపడతారని. ఇంట్లో ఉన్న చెల్లి కస్తూరిని పలకరించటానికి వెళ్ళింది. కస్తూరికి ఇద్దరు పిల్లలు. రెండవ కాన్పు పుట్టింటికి వచ్చింది. అక్కను చూసిన కస్తూరి కన్నీరు మున్నీరు అయ్యింది. నాదేమయిన తప్పు ఉందా అక్క. మొదటిసారి ఆడపిల్ల పుట్టినప్పుడే నాన్న కాళ్ల వేళ్ల పడి ఒప్పించారు. ఇప్పుడు అబ్బాయి పుడితేనే రమ్మన్నారు. మళ్లీ అమ్మాయి పుట్టింది, నాకు అనిపిస్తుంది నేను తప్పు చేశామోనని అని బాధపడింది కస్తూరి. వారం రోజులు గడుస్తున్న భారతి అత్తింటికి వెళ్లలేదు. నాన్న ఆనందరావు అడిగితే జరిగిన విషయం అంతా చెప్పింది. తల్లి పార్వతమ్మ మాత్రం ఇరుగుపొరుగు ఏమానుకుంటారు అని ఎప్పుడు బిడ్డలను వేధిస్తూనే ఉంది. కస్తూరికి ధైర్యం చెప్పింది భారతి. పితృస్వామ్య వ్యవస్థలో పురుషుడి ప్రాధాన్యత వల్ల అబ్బాయి కావాలని స్త్రీలను వేధింపులకు గురి చేస్తున్నారు. అబ్బాయిలని కనని భార్యలను ఇంటినుండి బయటకు తరుముతున్నారు. వారిని నిరాశ్రయులుగా వదిలేస్తున్నారు. ఈ కథలో కూడా కస్తూరి అబ్బాయిని కనలేకపోవడం తన లోపమేనని తనని తాను నిందించుకుంటుంది. తప్పు చేసినదానిలా బాధ పడుతుంది. అక్క భారతి ఇచ్చే ధైర్యం వల్ల కుదుటపడుతుంది. ఇలాంటి వారిని తల్లితండ్రులు కూడా ఆదరించారు. అందుకనే భారతి ఇద్దరం ఏదో ఒకటి ఉద్యోగం చేసుకొని బతకగలమని చెబుతుంది.

**పురిటి నెప్పులు** కథ 1997 నాటిది రాసినవారు ఓల్గా. ఇందులోని ప్రధాన పాత్రలు వందనం, నాగేశం. వందనంకు ఇద్దరు ఆడపిల్లలు. మగపిల్లలు కావాలని దేవుళ్ళకి మొక్కుతుంది. వాళ్ళ ఊరిలో ఉన్న ప్రాథమిక కేంద్రం డాక్టరుకు ప్రతి సంవత్సరం టార్గెట్ ఉంటుంది. అక్కడ పనిచేసే కాపౌండర్ నారాయణ ఊర్లో వాళ్ళని ఆపరేషన్ చేయించుకోమని ప్రోత్సహించేవాడు. అతని డబ్బు ప్రోత్సాహం వల్ల, భర్త నాగేశం కోరిక మేరకు వందనం ఆపరేషన్ చేయించుకుంది.

చేయించుకున్న సంవత్సరానికి కొడుకు పుడితే కోటప్ప కొండలో ప్రభను కడుతా అన్నవుగా ఏమైంది నవ్వుతూనే అడిగింది వందనం. అంతే నాగేశం ఆమే వీపుపై పిడి గుద్దులు గుద్దాడు. నాకు కొడుకు లేడంటవా, ఊర్లో ఆడాళ్ళు లేరా? ఎవ్వరో ఒకరి ద్వారా కంటాను. నీకు నాకు ఏ సంబంధం లేదు. ఊర్లో పంచాయితి వేసినా ఏ ప్రయోజనం లేదు. నాగేశుకు అనుకూలంగానే తీర్పు ఇచ్చారు. పంచాయితీ పెద్దలు కూడా ఇందులో తప్పేముంది. అతనికి కొడుకు లేడు. కొడుకు కావాలని కోరుకుంటున్నాడు అన్నారు. నాగేశం మరో పెళ్ళి చేసుకోవడానికే వందనంకి ఆపరేషన్ చేయించాడు. ఆమెతో చాకిరి చేయించుకొని కొడుకు పుట్టలేదన్న నెపంతో వదిలించుకున్నాడు.

**నిర్ణయం కథ** 2007 నాటిది. రాసినవారు ఓల్గా. శైలజ అనే డాక్టర్ దగ్గర నర్సు కమల. ఆమెకు ఒక ఆడపిల్ల. కమల భర్త అయిన విశ్వనాథంకు అబ్బాయి పుట్టలేదన్న బాధ మాత్రం ఉన్న కూతురుని బాగానే చూసుకునేవాడు. శైలజకి ఇద్దరు మగపిల్లలు. ఆడపిల్లలను కనాలనే కోరికను విరమించుకుంది. స్కానింగ్ ద్వారా ఆడపిల్ల అని తెలిసి అబార్షనే చేసే వాళ్లకి వ్యతిరేకం. అబార్షన్ చేసే వారిపై కేసు పెట్టే ప్రయత్నం కూడా చేసింది. ఆడపిల్లల గురించి ఆమె ఇలా అంటుంది. “ఆడపిల్ల పుట్టకుండా చెయ్యటం అన్యాయం. దేశంలో ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది. దాంతో ఆడవాళ్ళ మీద హింస పెరిగిపోతుంది.” భర్త కోరికమేరకు మరల నెల తప్పింది కమల. నాలుగో నెలలో స్కానింగ్‌లో అమ్మాయి అని తెలిసి, తీయించమని భర్త చెప్పాడు, ఆ విషయాన్ని శైలజకి చెప్పడానికి భయపడుతుంది. ధైర్యం చేసి చెప్పింది. అబార్షన్ చేయడానికి అంగీకరించకపోగా, రేపటినుంచి పనుల్లోకి రావద్దని అన్నది. ఇది ఆమె ఊహించనిది. ఆమె మాటల గురించి ఆలోచిస్తూనే ఇంటికి చేరింది. భర్తకి తెలిస్తే పైగా చివాట్లు. అందుకే మనసులో కొంత సంఘర్షణ తరువాత ఆడపిల్లైనా కంటాను అని నిర్ణయించుకుంది. కాసేపటికి అకస్మాత్తుగా జారి కిందపడుతుంది. అందువల్ల ఆసుపత్రి చేరినా ఆమెకు శైలజ మాటలు స్వాంతన కలిగిస్తాయి. ఆపరేషన్ చేయించుకోవటానికి నిర్ణయించుకుంటుంది.

**వేగు చుక్క** కథలో అబ్బాయి కోసం ఐదుమంది ఆడపిల్లల్ని కని తన ఆరోగ్యం క్షీణిస్తున్నా భర్త అవన్నీ పట్టించుకోడు. ఆమె భర్తను ఎదిరించి, ఆపరేషన్ చేయించుకుంటుంది. ‘మాక్కొంచం నమ్మకమివ్వండి’ కథలో కస్తూరి ఆడపిల్లలు పుట్టారని ఆడపిల్లను కనటం తన తప్పెమోనని పశ్చాత్తాపం పడేలా చేస్తారు. అక్క భారతి ద్వారా నిజం తెలుసుకొని ఇంట్లోనే ఉండటానికి,

బ్రతకటానికి మార్గాలు వెతుకుతుంది. వందనకి మగబిడ్డ పుట్టలేదన్న నెపంతో, మరో పెళ్ళి చేసుకోవాలని ఆమెను ఒంటరిదాన్ని చేశాడు భర్త. నిర్ణయం కథలో కమల మొదట ఆడపిల్ల, భర్తకు అబ్బాయి కావాలని ఉంటుంది. ముందుగా స్కానింగ్ చేయించుకొని ఆడపిల్ల అని తెలిసి అబార్షను చేయించటానికి ఇష్టపడదు. కాని ప్రమాదవశాత్తు కిందపడి బిడ్డను కోల్పోతుంది. ఈ కథలలోని ఆడవాళ్ళు ధైర్యంగా భర్తలను ఎదిరించి అబ్బాయిలను కనాలనే హింస నుంచి బయటపడి, కొందరు పిల్లల్ని కనలేదు. వారి శరీరంపై ఉన్న హక్కుని పరోక్షంగా తెలియజేశారు.

## 2.2.2 రెండవ పెళ్ళి

అబ్బాయికి జన్మనివ్వలేకపోవడం ఎంత నేరమో, పిల్లల్ని కనలేకపోవడం కూడా అంతే నేరం. సంతానాన్ని ఇవ్వలేని స్త్రీ ఎందుకు పనికిరాదు. ముఖ్యంగా భర్తకు, ఆ సాకుతోనే రెండవ వివాహం చేసుకుంటారు. ఇక్కడ రెండవ వివాహాలు రెండు విధాలుగా జరుగుతున్నాయి. భార్యకు విడాకులు ఇచ్చి చేసుకోవటం. రెండవది భార్యను చిత్రహింసలు పెట్టి చంపేసి వివాహం చేసుకోవటం. చట్టబద్దంగా అయితే రెండవ వివాహం నేరం. కాని మారుమూల ప్రాంతాలలో సహజంగా రెండు పెళ్ళిళ్ళు జరిగి ఒకే ఇంట్లో కాపురం ఉంటారు. భార్య సహజంగా మరణించినప్పుడు రెండవ వివాహం చేసుకోవచ్చు. భర్త మరణిస్తే ఆ స్త్రీ రెండవ వివాహం చేసుకోవచ్చు. కాని స్త్రీ విధవరాలు అయినప్పటి నుంచి పుట్టింటిలో సేవలు చేస్తుంది. తప్ప ఆమె కోరికలను పట్టించుకోకుండా అత్తింట్లోనో, పుట్టింట్లోనో బానిసను చేస్తుంటారు. పిల్లలు కలిగిన స్త్రీ అయితే, పిల్లల కోసం జీవనం కొనసాగిస్తుంది.

**మాతృత్వానికి మరోముడి కథ** 1983 నాటిది. రాసినవారు మల్లాది సుబ్బమ్మ. దాంపత్య జీవితంలో పురుషుడిలో లోపం ఉన్నప్పటికి, అది పురుషుడు అయినా కారణంగా ఏ లోపం లేకుండా జన్మిస్తారని వారి మూర్ఖపు ఆలోచనలు. మనుషులలో లోపాలు సహజం. వాటిని వైద్యంతో సరిదిద్దుకోవాలి తప్ప ఆడవారిని తప్పు పట్టకూడదు. సౌజన్య రాజు ఒకే దగ్గర చదువుకున్నారు. ఇద్దరు మంచి ప్రతిభావంతులు. రాజు భారతీయ తత్వశాస్త్రంలో పిహెచ్ .డి పూర్తి చేశాడు. కాని మూఢ నమ్మకాలు ఎక్కువ, సౌజన్యలో హేతువాద దృష్టి ఉండేది. దేవుళ్లని అంత నమ్మదు. సంవత్సరాలు అయినా సంతానం కలగలేదని సౌజన్యకి విడాకులు ఇచ్చి మళ్లి పెళ్ళి

చేసుకోవాలని రాజు అభిప్రాయం. విడిపోవడానికి అంగీకరించిన సౌజన్య విడాకులు మాత్రం ఇవ్వను అంటుంది. అలాగే డాక్టర్ దగ్గర చెకపు చేయించుకుని, ఎవ్వరికి లోపం ఉన్నా ట్రిట్ మెంట్ తీసుకుందాం అంటుంది. కాని భర్త అంగీకరించడు. నేను గొప్ప వంశంలో పుట్టాను. సోమయాజులు గారి పుత్రున్ని అని కోపంగా సౌజన్యపై అరుస్తాడు. విడాకులు తీసుకోని పురుషుడిని ఎవ్వరు చేసుకుంటారు. రెండవ పెళ్ళి కోసం సౌజన్యను చంపేస్తాడు. శాంతిని పెళ్ళి చేసుకుంటాడు. శాంతకు కూడా ఎన్ని సంవత్సరాలు అయినా పిల్లలు కలగరు. భర్తను బలవంతంగా ఒప్పించి డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తుంది. క్రోమోజోము  జీవకణాలు లేవని తేలింది. ఆ లోపం వల్లే సౌజన్య శాంతికి పిల్లలు కలగలేదు. సౌజన్యను అనవసరంగా చంపాను. గట్టి, గట్టిగా అరుస్తూ, తన తప్పు తెలుసుకున్న రాజు కుప్పకూలిపోయాడు. చదువుకున్న వారు కూడా ఇలా మూర్ఖపు ఆలోచనలు, మూఢ నమ్మకాలతో వారి జీవితంతోపాటు పక్కవారి జీవితాలను నాశనం చేస్తుంటారు.

'మనీ'షి కథ 1991 నాటిది. రాసినవారు కృష్ణప్రియ. ఇందులోని ప్రధాన పాత్రలు సూరమ్మ, పెంటమ్మ, కామేశ్వరమ్మ, శ్వేత. పెంటమ్మ హాస్పిటల్‌లో నర్స్. ఈమె ఉన్న హాస్పిటల్‌లోనే కామేశ్వరమ్మ కూతురు శ్వేత నిండు మనిషి అవ్వడం వల్ల అడ్మిట్ చేసింది. తల్లి శ్వేతను బెదిరిస్తున్న మాటలు పెంటమ్మ వింటుంది. తన డ్యూటీ అయిపోవడంతో ఇంటికి వెళ్ళిపోయింది. శ్వేతకి పెళ్లి అవ్వలేదు. పెళ్ళి కాకముందే ఇలా అయినందుకు కామేశ్వరమ్మ అబార్షన్ చేయించడానికి చాలా ప్రయత్నించింది. కాని అప్పటికి 5 నెలలు అవ్వడం వల్ల పెద్ద ప్రాణానికి ప్రమాదం వల్ల ఇంత దాకా వచ్చింది. కామేశ్వరమ్మ కూడా ఇలాగే పెళ్ళికి ముందు బిడ్డను కన్నది. ఆ బిడ్డను పెంట కుప్పపై పడేసింది, ఆ బిడ్డనే పెంటమ్మ. ఇలా చేయడానికి కారణం పెళ్లికి ముందే బిడ్డను కనటం సమాజం తప్పుపడుతుంది. వివాహం అవ్వదు అన్న కారణం కూడా. ఆ బిడ్డను ఎక్కడైనా పడేస్తే ఆమె వివాహం చేసుకోవచ్చు. సమాజంలో గౌరవంగా ఉంటుంది. ఇలానే శ్వేతను చెయ్యమంటే, నా బిడ్డ నాకు ముఖ్యం, ఎవ్వరు ఏమనుకున్నా బిడ్డను పెంచుతాను అని తల్లితో చెబుతుంది. గర్భం రావడానికి స్త్రీ పురుషులు ఇద్దరు కారకులు. స్త్రీది తప్పయితే పురుషునిది తప్పవుతుంది. కాని సమాజం స్త్రీనే నిందిస్తుంది.

మాతృత్వానికి మరోముడి కథలో పిల్లలకోసం భర్త భార్యను చంపేసి మరో పెళ్లి చేసుకుంటాడు. తనలో లోపం గురించి ఎప్పుడు ఆలోచించకుండా తప్పు చేస్తాడు. ఆఖరికి రెండవ భార్య ద్వారా తన తప్పు తెలుసుకున్న మొదటి భార్యను బ్రతికించలేదు కదా. మని'షి కథలో అవివాహిత బిడ్డను కంటుంది. ఆ బిడ్డను చెత్త కుప్పలపై పడేసి ఇంకో వివాహం చేసుకుంటుంది. సమాజంలో ఒంటరి మహిళ జీవించటం కష్టం. అందుకే అలా చేసింది.

## 2.2.3 పిల్లల బాధ్యత తల్లిదే

ఒక కుటుంబంలో పిల్లలు పుట్టాకా, ఆ పిల్లల బాధ్యత తండ్రిపై కంటే తల్లిపై ఎక్కువ బరువు ఉంటుంది. ఎక్కువ శాతం ఆమె బిడ్డను మోస్తుంది కాబట్టి కేవలం ఆమెకు మాత్రమే సంభంధించిందిగా భావిస్తారు. వారు అనారోగ్యం పాలైనా ఆమెదే బాధ్యత. అబ్బాయిలు దురలవాట్లకు పాల్పడితే ముందుగా తల్లినే తప్పుపడతారు. భర్త కూడా నీకు పెంచడం రాదు అని చిన్నచూపు చూస్తాడు. ప్రకృతి, సహజసిద్దంగా వచ్చింది. ఆమె మోసింది కాబట్టి ఆమెచేత జీవితాంతం మోయించడం అన్యాయం.

ఈ కథ 1965 నాటిది. రాసినవారు రంగనాయకమ్మ. ఇందులోని ప్రధాన పాత్రలు. అమ్మ, యమున, సుశీలరావు. కామవాంఛ అనేది కేవలం పురుషులకి మాత్రమే స్త్రీలకి కాదు. వయసు మళ్లిన స్త్రీకి కామవాంచ నేరం అని సమాజం నిర్ణయించింది. పిల్లల్ని ఎప్పుడు కనాలో కూడా వారి చేతుల్లో ఉండదు. రావు అమ్మగారు గర్భవతి అయ్యింది, ఆ విషయాన్ని భార్య ద్వారా తెలుసుకున్న అతనికి విస్మయంగా చిరాకుగా అనిపించింది. ఈ వయసులో ఆమెకు పిల్లలు అవసరమా? మనవడు మనవరాలి ఆడుకునే వయసులో, అని వాళ్ళ అమ్మను చూడటానికి కూడ ఇష్టపడడు. అమ్మ గురించి ఎవ్వరు ఏ ప్రశ్నలు వేస్తారో అని తప్పించుకొని తిరిగేవాడు. అందుకు కారణం అయిన తండ్రిని మాత్రం ఏమి అనేవారు కాదు. హాస్పిటల్ తీసుకెళ్ళటం గాని, మందుల విషయంలోగాని, భర్త, కొడుకు ఏ సహాయం చెయ్యరు. ఆరోగ్యంగా వున్న వారికి ఆకలి నిద్ర ఎంత సహజమో, కామ కోరికలు అలాంటివే. రావు ఊహలోకి అది రాదు. మొదట వ్యతిరేకించినా చివరికి తల్లిమీద వున్న ప్రేమవల్ల అంగీకరిస్తాడు. సంతాన బాధ్యత అనేది కేవలం స్త్రీదే కాదు. ఇద్దరూ బాధ్యత వహించాలి. స్త్రీ మోస్తుంది కాబట్టి ఆమెదే అన్నట్టు వదిలేస్తారు.

**వేరొక బిడ్డకు కాదా తరుణం?** కథ 1971 నాటిది. రాసినవారు పవని నిర్మల ప్రభావతి. సమాజంలోని మనుషులు లేదా ప్రభుత్వం పెరుగుతున్న జనాభా దృష్ట్యా కాలాన్ని బట్టి నిబంధనలు విధించింది. ఈ కథ కాలంలో ఇద్దరు పిల్లలు చాలు. ముగ్గురు వద్దు అనే నియమం ఉంది. కాని పార్వతి కుటుంబంలో అత్తగారి ప్రోత్సాహం వల్ల, వారికి ఉన్న ఆస్తుల వల్ల ఆమెకు ఇష్టం లేకపోయినా ఆరుగురు పిల్లల్ని కన్నది. ఆ పిల్లల వల్ల ఎప్పుడు అవమానాలు, నవ్వులు ఎదుర్కొనేది. ఒకరోజు ముగ్గురు పిల్లలు అనారోగ్యం వల్ల మంచాన పడితే ఓ నిమిషం వారిని చనిపోవాలని కోరుకుంటుంది. మళ్ళీ ఆ కోరిక నెరవేరకూడదు అని దేవున్ని వేడుకుంటుంది. పెళ్ళికి వెళ్ళిన పార్వతమ్మకు అక్కడో చంటి బిడ్డ ప్రాణపాయ స్థితిలో ఉంటే ఎవ్వరు ఆ బిడ్డను పట్టించుకోరు. కాని తాను ఇంటికి తీసుకొచ్చి ఆ బిడ్డను తన బిడ్డగా పెంచుకుంటుంది. ఆ తరువాత నుంచి ఎప్పుడు ఎవ్వరు బిడ్డలు ఎంతమందని అడిగితే ఏడుగురు అని చెప్పడం మొదలుపెట్టింది.

**ఏరుదాటిన అమ్మ** కథ 1986 నాటిది. రాసినవారు రామలక్ష్మి. పిల్లల బాధ్యత ఎప్పటికి తల్లిదే. తల్లి చనిపోయిన పిల్లలను జాలిగా, చిన్నచూపుగా, ఆ చావుకి వీళ్లే కారణం అయినట్టు చూస్తారు. ఈ కథలో కూడా చిన్నపిల్ల వాడి అమ్మ చనిపోతే, అ అబ్బాయి నాన్న 13 రోజులకే మరో పెళ్లి చేసుకుంటాడు. ఆ చిన్న పిల్లవాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. ఎప్పటికైనా వాళ్ల అమ్మ తిరిగి వస్తుందని ఎదురుచూస్తుంటాడు. వాళ్ల నాన్నకి పెళ్ళి జరిగే రోజున అ అబ్బాయి అమ్మమ్మ వస్తుంది. ఎంతో ఏడుస్తుంది. ఆ చిన్నపిల్లవాన్ని హత్తుకొని ఏడుస్తుంది. శుభమా అని పెళ్ళి జరుగుతుంటే నీ ఏడుపులు ఏంటి, అని వాళ్ల నానమ్మ విసుక్కుంటుంది. ఆ పిల్లవాని పరిస్థితి చూడలేక వాళ్ళ అమ్మమ్మ తీసుకెళుతుంది. అమ్మ చనిపోతే వాళ్ల అమ్మకు బాధ్యత అంటే ఆ స్త్రీ యొక్క తల్లి తండ్రులు బాధ్యత వహిస్తారు. అ అబ్బాయి తండ్రికి, అతని నానమ్మ తాతయ్యకి బాధ్యత వహించాల్సి వుంది. కానీ పట్టించుకోరు.

**మానవ సంబందాలు** 1994 నాటిది రాసినవారు. రాసినవారు మొక్కపాటి సుమతి. ఇందులో ప్రధాన పాత్ర సుగుణ. సుగుణ భర్త బాధ్యతారాహిత్యంగా ఉంటూ ఇంకో పెళ్లి చేసుకుంటాడు. వీరికి కలిగిన బిడ్డ చింటూ. పిల్లల బాధ్యత అనేది భార్యాభర్తలు ఇద్దరికి సంబంధించిన విషయం. కానీ భార్య సుగుణ చింటూను నువ్వు చూసుకోవాలని భర్తకు చెబుతుంది. చింటును తీసుకెళ్లిన భర్త వారి కొత్త సంసారానికి అడ్డుగా ఉన్నాడని రోజు కొడుతుండేవాడు. అవి చూడలేక కోర్ట్‌లో

మనోవర్తికోసం కేసు వేసింది సుగుణ. కాని ఎటువంటి ప్రయోజనం లేదు. మూడు సంవత్సరాలుగా కోర్ట్ చుట్టూ తిరుగుతూనే ఉంది. అయినా ఏ ప్రయోజనం లేదు. కోర్ట్‌ల చుట్టూ నిందితుల కంటె కూడా బాధితులు ఎక్కువగా తిరుగుతారు. ఇదేవిధంగా సుగుణ భర్తతో ఉంటూ మరొక పెళ్ళి చేసుకుంటే సమాజం తిరుగుబోతు అని ఎన్నో బిరుదులు ఇచ్చేది.

**నెత్తుటి గులాబి** కథ 1995 నాటిది. రాసినవారు వి. ప్రతిమ. ఇందులోని ప్రధాన పాత్ర ప్రత్యూష. ఈమెకు ఇద్దరు ఆడపిల్లలు. ఆరోగ్యం కూడా అంతంత మాత్రమే. అత్తగారు ఇద్దరు ఆడపిల్లలే కనుక మళ్ళీ పిల్లల్ని కనమని బలవంతం చేశారు. మతిస్థిమితం సరిగాలేని అబ్బాయి పుట్టాడు. అలా పుట్టడానికి తన భర్త కారణం అయినప్పటికీ ప్రత్యూష మాత్రమే అతనిని పెంచసాగింది. తేజ్ వల్ల ప్రత్యూష అబ్బాయి రోజు బస్‌లో స్కూల్ వెళ్ళి తీసుకురావడం చాలా ఉండేది. తేజ్‌కి చెవులు వినపడేవి కావు. తల్లి బాధ ఏమాత్రం అర్థం కాదు. అప్పుడప్పుడు ప్రయాణంలా ప్రత్యూషను కొట్టడం చేసేవాడు. తేజ్ వ్యవహారం గురించి ప్రత్యూష తన భర్తకు చెప్పినా పట్టించుకునేవారు కాదు. ఆ సమయానికి ఏదో ఒక కారణం చెప్పి దాటవేసేవారు. ప్రత్యూష తన అమ్మగారి వద్ద వుండటం, వదినల ఈసడింపులకు విసిగెత్తి, తేజ్‌ను అనాథ ఆశ్రమంలో చేర్చడానికి నిర్ణయం తీసుకుంటుంది. ప్రమాదవశాత్తు బస్ టైర్ కింద పడి మరణిస్తాడు. ప్రత్యూష కూడా పిచ్చిదయి మెంటల్ హాస్పిటల్‌లోఉంటుంది.

మొదటి కథలో రావుకి తల్లి బిడ్డను కనటం, అది ముసలి వయసులో కనటం ఆ కుటుంబంలో భార్య ముందు, సమాజం కూడా వింతగా చూస్తుందని భావించి ఆమెను తప్పించుకొని తిరగడం. అందుకు కారణమైన నాన్నను రావు తప్పు పట్టడు. సమస్య ఏదైనా, అందుకు కారణాలు వేరే ఉన్నా మొదట స్త్రీనే నిందిస్తారు. ఒక వేళ ఆమె ఇష్టంగా బిడ్డను కనాలి అనుకున్నపుడు, రావు కొడుకుగా, మనిషిగా ఆమె నిర్ణయాన్ని గౌరవించి చేతనైన సహాయం చేయాలి. వేరొక బిడ్డకు కాదా తరుణం? కథలో పార్వతికి ఇష్టంలేకపోయిన ఆరుగురు పిల్లల్ని కన్నది. అత్త బలవంతం వల్ల కన్నది. ఆమెను ప్రయాణంలో, బంధువుల ముందు ఎవరోకరు, ఎదో విధంగా సూటిపోటి మాటలు అనేవాళ్ళు. ఆమెకు పిల్లలు అసలు ఇష్టంలేదు, ఆడవాళ్ళు కచ్చితంగా కనాలి. ఆడపిల్ల పుట్టింది పెళ్ళి చేసుకోవటానికి, పిల్లల్నికని పోషించడానికి. ఇదంతా వ్యవస్థ నిర్ణయించింది. పార్వతి అంత మంది పిల్లలు ఉన్నప్పటి  బయట దొరికిన బిడ్డను తన బిడ్డగా

భావించి పెంచడానికి పూనుకుంటుంది. మానవ సంబంధాలు కథలో భార్యాభర్తలు సరిపడక విడాకులు తీసుకుంటే పిల్లల బాధ్యత తప్పనిసరిగా తల్లిపై పడుతుంది. ఒకవేళ భర్త తీసుకెళ్ళిన ఈ కథలో పిల్లల్ని హింసిస్తారు. 'నెత్తుటి గులాబి' కథలో ఇద్దరి అమ్మాయిలతో ఆపేస్తాను అని ప్రత్యూష అంటే అబ్బాయి కావాలని ఇంకో కాన్పు చూశారు. అంగ వైకల్యం గల మతిస్థిమితం లేని బిడ్డ పుట్టాడు. తేజ్ బాధ్యతంతా ప్రత్యుష ఒక్కదానిపై పడ్డది. అప్పుడప్పుడూ తెలియకుండా కొట్టేవాడు. ఆ హింసని బాధ్యత బరువును మోసుకున్న కొడుకు మరణించాడని పిచ్చిదయిపోయింది.

**పిల్లలు తప్పనిసరా?** వివాహ వ్యవస్థలో పిల్లలు వంశోద్ధారణ కోసం, వారు సంపాదించిన ఆస్తి అనుభవించటానికి సంతానాన్ని కోరుకుంటున్నారు. వివాహ వ్యవస్థ కూడా ఇప్పటికిప్పుడు పుట్టినది కాదు. కాలాన్ని బట్టి మారుతూ, మార్పుకు తగ్గట్టుగా మానవులు మార్పు చెందుతూ వచ్చారు. నేటి యువతి, యువకులకు వివాహంపై మౌలికమైన మార్పులు వచ్చాయి. యువతులకు ఆర్థిక స్వాతంత్ర్యం వల్ల ఒంటరిగా బ్రతకడానికి ఇష్టపడుతున్నారు. వారి సంపాదనపై హక్కు కోల్పోయి, అత్త మామల దగ్గర మాటలు పడుతూ, భర్తద్వారా హింసకు గురికావటానికి ససేమిరా అంటున్నారు. ఇలాంటి మార్పు ప్రతి మహిళలో, స్త్రీలను వేధించే పురుషులలో రావటం సమాజంలో కూడా అభివృద్ధికరమైన మార్పును ఆశించవచ్చు. అలా ఇండిపెండెంట్‌గా బ్రతికే ఆడవారు సరోగసి ద్వారా బిడ్డను కనడానికి సాంకేతికంగా నిర్ణయించుకుంటున్నారు. కుటుంబ వ్యవస్థ నిలుపుకోవడం కోసం వివాహం చేసుకొని పిల్లల్ని కని తరతరాలుగా దానిని కొనసాగిస్తారు. కొంతమంది స్త్రీ పురుషులు వారికి వృద్ధాప్యంలో తోడుగా ఉంటారని సంతానాన్ని కోరుకుంటారు.

**చెక్ కథ** 1997 నాటిది. రాసినవారు దోనేపూడి ప్రేమ్ దులారి. ఇందులో రెండు రకాల సంఘటనల ద్వారా కథ ఉంటుంది. ఒకటి శైలజ కథ, రెండు గీత కథ. శైలజకి పిల్లలు కలగటం లేదని అత్తగారు కొడుకుని హాస్పిటల్‌కి వెళ్ళి చూపించమని చెబుతూ ఉండేది. కొడుకు నుంచి ఎలాంటి స్పందన ఉండేది కాదు. తనే ఎలాగైనా హాస్పిటల్‌కి తీసుకెళ్లాలని అని శైలజకు ఇష్టంలేకపోయినా బలవంతంగా తీసుకెళుతుంది. డాక్టర్ ఈమెకి పిల్లలు కలగరు అని చెప్పటంతో అత్త తిట్టడం ప్రారంభించింది. ఇందులోనే ఇంకో కథ ఏంటి అంటే పెళ్ళికి ముందే తల్లి అయ్యింది. శేఖర్ అనే

వ్యక్తితో మోసగించబడింది. ఇక్కడ శేఖర్ గీతది ఇష్టంతో జరిగినా నిందించింది గీతనే. చివరికి శైలజ ఎంతో ఖర్చు పెట్టి పిల్లలకోసం వైద్యం చేయిస్తారు. పిల్లలు కలగకపోవడం అనేది వారసత్వానికి అవమానం అన్న రీతిగా ప్రవర్తిస్తారు. తన శరీరంపై తనకు ఏలాంటి హక్కు ఉండదు. ఒక యంత్రం పనిచేయకపోతే దాని రీపేరి చేసి పనికి వచ్చేలా చేస్తారు. ఈ ప్రయోగంలో విఫలం అయ్యి ప్రాణాలు కోల్పోయిన వాళ్ళు ఎంతమందో. ఇక్కడ స్త్రీ ప్రాణం కంటే కూడా పిల్లల్ని ఇవ్వలేని ప్రాణం లెక్కలోకి రాదు.

## సరోగసి, దత్తత

## సరోగసి (అద్దె గర్భం)

పెళ్లి అయిన వారి మొదటి కోరిక, ఎక్కువ శాతం తల్లిదండ్రులుగా మారాలని చాలామందికి ఉంటుంది. అయితే కొంతమంది దంపతులుకు ఆరోగ్య సమస్యల వల్లనో, లేక పనుల ఒత్తిడి వల్లనో పిల్లలు కలగకపోవడం ఉంటుంది. పిల్లలు కలగకపోవడం వలన స్త్రీలు అనేక అవమానాలకు గురి అవుతారు. సమాజం నుంచి కుటుంబ సభ్యులనుంచి ఆడవారిని ఒత్తిడికి గురి చేస్తారు. వారందరి కోసమే వచ్చిన నూతన పద్దతి సరోగసి. ఆరోగ్య కారణాల వల్ల సంతానం కలగనప్పుడు ఆరోగ్యవంతమైన మహిళను తమకు బదులుగా గర్భం దాల్చటానికి ఎంచుకోవడాన్ని 'సరోగసి' అంటారు. పెళ్లి కాని యువతి లేదా యువకుడు సరోగసిని ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా పెళ్ళి ఇష్టంలేని వారి సరోగసి ద్వారా పిల్లలను కంటారు. స్వలింగ సంపర్కులు కూడా ఈ సరోగసి ఎంతో ఉపయోగకరం.

కింద సరోగసి మీద వచ్చిన 'అద్దెకొక గర్భం' అనే కవిత.

**అద్దెకొక గర్భం**

"అజ్ కా తాజా ఖబర్!
నేటి మన వ్యాపార సంస్కృతిలో కొత్త వ్యాపారం
గర్భం ధరిస్తాం – మీ కోసం గర్భం ధరిస్తాం
సబ్సిడీ రేట్లు, సతాయింపులు ఉండవు
మీ వంశాల్ని నిలబెట్టే వంశాంకురాల్ని పదిలంగా కనిపెడతాం

ఇదోరకం వ్యాపారం
టారిస్ విడుదల చేశాం, త్వరపడండి
మీమీ అదృష్టాల్ని పరీక్షించుకోండి

న్యాయబద్ధమైన సొమ్ముగా గుర్తించండి
చట్టాల్ని చేయండి — అద్దె కోసం గర్భాల్ని ధరించే
చట్టాలు చేయండి
తల్లీ బిడ్డల మమతానుబంధాల్ని చట్టవిరుద్ధం చేయండి
అనుబంధాలు బొత్తిగా మార్కెట్ లేని సరుకు – నిషేధించండి
తమ రక్తంతోనే పుట్టాలన్న కాంక్షతో
క్షేత్రాల కోసం పర్యటన.

బేరాలు కుదిరాక
ఆమె శరీరం అన్ని పరీక్షలకు గురయ్యాక
చూడికి పనికొస్తుందన్న క్లియరెన్స్ తర్వాత
ఎదికొచ్చిన ఆవుని కట్టేసి యిచ్చే యింజక్షన్ లా
ఆమెవేసే తొమ్మిదినెలల పాత్ర నాటకానికి
నాంది మొదలవుతుంది

క్షణాలను భద్రపరిచిన కడుపుకో రేటు
నవమాసాల తిండికీ,
కుటుంబ జీవితానికి దూరంగా ఉండటానికి రేటు
కనేశాక, శుభ్రమైన పాలుతాపడానికో రేటు
వెరసి, బిల్లు తయారు చేసి
ఆమె ముఖాన పచ్చనోట్ల బొట్టుపెట్టి
పొత్తిళ్ళలోని పాపాయిని కత్తిరించిన పేగుముడిలా

నడిచివెళ్ళిపోయే కాటు

మొగుడియిచ్చిన పర్మిషన్ తో మాతృత్వాన్ని అద్దెకివ్వడానికి
డబ్బులు చెట్టును ఇంట్లో పాతడానికేనా
మనం గర్భకుహారాల్ని దాచుకున్నది?
కటిక దారిద్ర్యంలో కట్టకడపటి అడుగులు
ఎటువేయాలో తెలియని స్థితి

టెస్ట్ ట్యూబ్ లు, అద్దె మాతృత్వాలు, క్లోనింగ్ లు
పేరేదైతేనేం
విజ్ఞానం రెండంచుల కత్తిలా కోసుకుపోతుంది
సంస్కృతి, సైన్సూ మధ్య విడదీయరాని సంబంధం
మళ్ళీ ఏదో దశలోకి జారుకుంటుంది
అతడూ ఆమె ప్రేమోద్విగ్న క్షణాలలో
మొలకెత్తాల్సిన అనురాగపు బీజాలు – ఇలా
వ్యాపార సరుకులైపోయాయి

తల్లీబిడ్డల వేర్పాటువాదం నాటకం మొదలైంది
నాంది ప్రస్తావనలు ముగిశాయి
వినియోగ ప్రకటనల్లోకి మాతృత్వం టారిస్ లు వచ్చేశాయి
ఇక కొత్త సూత్రాల రూపకల్పన మొదలు పెట్టండి." (పంజరాన్ని నేనే పక్షిని నేనే. 1999:526. హైదరబాద్: సుప్పర్ణ పబ్లికేషన్స్)

(చండీగడ్ నివాసి నిర్మల అద్దె గర్భంతో సంపాందించిన సొమ్మును చట్టబద్దమైన సొమ్ముగా గుర్తించాలని కోర్టులో కేసు వేసింది–వార్త)

ఈ 'సరోగసి' కంటే ముందు టెస్ట్ ట్యుబ్ అనే పద్దతి ఉండేది. "ఆల్డస్ హక్స్లి తన brave new world (1932) నవలలో "test-tube" అనే పదాన్ని పరిచయం చేసాడు. దీనిలో అతడు

పిల్లల ఫలదీకరణం మరియు కృత్రిమ గర్భంలో ఎదిగే విధానాన్ని వివరించాడు. "test-tube" అనే పదం గర్భం వెలుపల జరిగే ఫలదీకరణాన్ని సూచిస్తుంది." (OUTSOURCING THE WOMB Race, Class, and Gestational Surrogacy in a Global Market 2015:6). సరోగసి ముఖ్యంగా రెండు రకాలు

ట్రెడిషనల్ సరోగసి (Traditional surrogacy)

ఈ సరోగసిలో భర్త వీర్యాన్ని తీసుకొని, ఎంచుకోబడ్డ మహిళకు ఎక్కిస్తారు. ఈ పద్ధతిని ఇంట్ర యూటరైన్ ఇంసెమినిషన్ (intrauterine insemination – IUI) అంటారు. కొన్నిసార్లు భర్త కాకుండా డోనర్ ద్వారా వీర్యం తీసుకోవాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో తల్లిదండ్రులు జెనిటలెగా అవుతారు. బిడ్డకు తన గర్భం ద్వారా జన్మనిచ్చిన తరువాత ఆ మహిళకు చూడటానికి కూడా హక్కు ఉండదు. ఆమె సర్రొగట్ మాత్రమే.

జెస్టేషనల్ సరోగసి (Gestational surrogacy)

ఈ సరోగసిని "IVF (in vitro fertilization)" (transnational commercial surrogacy 2017:2) అనే పద్ధతి ద్వారా భర్త వీర్యం లేదా డోనర్ వీర్యం, భార్య ఎగ్స్ లేదా డోనర్ ఎగ్స్ తీసుకొని కృత్రిమంగా ఫెర్టిలైజర్ చేసి ఎంబ్రియోను తయారుచేస్తారు. ఇలా (ఎంబ్రియో) తయారైన బిడ్డను ఎన్నుకోబడ్డ మహిళ గర్భంలో పెంచుతారు.

**అనిర్వచనీయ బాంధవ్యం** కథ 1967 నాటిది. రాసినవారు కోమలదేవి. సావిత్రి భర్త ఆక్సిడెంట్ వల్ల ఉద్యోగం కోల్పోయాడు. ఆమె చదువుకోలేదు. ముగ్గురు పిల్లలు. భర్తని పోషించటానికి అసాధ్యంగా ఉంది. చదువుతో నిమిత్తంలేని ఉద్యోగ ప్రకటన చూసి అక్కడికి వెళ్ళింది. ఉద్యోగానికి సంబంధించిన వివరాలు తెలుసుకొని వెనుతిరిగారు. ఇక మిగిలింది సావిత్రినే. పద్మ ధనవంతురాలు. ఆమె అనారోగ్యం వల్ల కడుపులో బిడ్డను ఎక్కువ నెలలు మోయలేదు. ఆమె పిండాన్ని వేరే గర్భంలో పెంచాలి. పూర్తి విషయాన్ని అర్థం అయ్యేలా సావిత్రికి వివరించింది. మొదట సావిత్రి అంగీకరించలేదు. రమణి, పద్మల వల్ల, ఇంట్లో పరిస్థితుల వల్ల ఒప్పుకుంది. బిడ్డ పెరుగుతున్న కొద్ది పద్మలో, సావిత్రి పట్ల ఆంక్షలు చేస్తూ, తరచూ ఇంటికి రావడం సావిత్రికి

ఇబ్బందికరంగా మారింది. కొన్నిసార్లు రమణి చెప్పినా వినేది కాదు. సావిత్రిని తన బిడ్డను పెంచుతున్న వస్తువులను చూసేది పద్మ. సావిత్రి ఇంట్లో పిల్లలు భర్త, పద్మ, కడుపులో పెరుగుతున్న బిడ్డ వల్ల సంఘర్షణ గురి అయ్యేది. బిడ్డ లోపంతో జన్మిస్తే తననే తప్పు పడ్తారు. భయాందోళనలు ఎక్కువయ్యాయి. పండంటి బిడ్డని ప్రసవించింది. మోసిన ప్రతిఫలానికి ఆమె చూడకముందే బిడ్డను పద్మ తీసుకెళ్లింది. రమణి పద్మ చేసే పనులకు బాధపడి ఇరవై ఒక్క రోజులు బిడ్డను సావిత్రికి అప్పజెప్పింది. ఆ రోజుల వల్ల పద్మ సావిత్రి పట్ల చేసిన తప్పులను తెలుసుకుంది. సహజంగ గర్భాన్ని మోస్తున్నప్పుడు, ఆ గర్భంపై తెలియని అవినాభావ బంధ భావం ఏర్పడవచ్చు. అలాంటి అనుభవమే పార్వతికి కలిగి కొద్దిరోజులు తనతో ఉంచుకుంది. సరోగసిలో అగ్రిమెంట్, నిబంధనలని బట్టి ఉంటాయి. కొంతమంది బిడ్డను కూడా చూపించరు. వారి వివరాలు కూడా రహస్యంగా ఉంచుతారు.

**కన్నతల్లి** కథ 1981 నాటిది. రాసిన వారు హేమలత. సునీతకి పాప పుట్టడం వల్ల అందరిని పిలిచి పార్టి చేస్తున్నారు. సునీత బాలింత లాగా లేదు. అందరికి సందేహంగానే ఉంది. సంవత్సరం పాటు బాంబే వెళ్ళి పాపతోనే తిరిగి వచ్చారు. ఈమెకు ట్రిట్‌మెంట్ చేసిన డాక్టర్ గురించి తెలుసుకోవాలని అక్కడికి వచ్చిన కొంతమందికి ఉంది. సునీత ఫాలోపియన్ ట్యూబులు మూసుకుపోయాయి. డాక్టర్లందరూ నిర్ధరించారు. ఆ సమయంలోనే డాక్టర్ సంజయ్ చోప్రా సరికొత్త ప్రయోగాలతో బిడ్డను కనేలా చేశాడు. “ఔను నేనూ విన్నమాట! సునీత గర్భంలో నుండి అండాన్ని వేరుచేసి, సునీత భర్త వీర్యంలోని పురుష కణాలతో కలిపి సైంటిఫిక్‌గ ఒక టెస్ట్ ట్యూబ్‌లో గర్భధారణ గావించారట. అంతే తల్లి గర్భంలో కాక టెస్ట్ ట్యూబ్‌లోనే ప్రాణం పోసుకుంటుంది శిశువు. తర్వాత మళ్ళీ గర్భాశయంలోకి చేర్పిస్తే తొమ్మిది నెలలకు పరిపూర్ణ శిశువుగా మారి బాహ్య ప్రపంచంలోకి వస్తుందట. అలా వచ్చిన పాపాయే ఈ పాపాయి” ఊర్మిల మాటలకు అందరు ఆశ్చర్యపోయారు. ముఖ్యంగా మాణిక్యాంబ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చటం చూసి అంత నవ్వుకున్నారు. డాక్టర్ వచ్చారని ఆనందరావు సునీతను పాపను తీసుకురమ్మని పిలిచాడు. పాప ఏడుస్తుందని లక్ష్మికి పాలు పట్టమని చెప్పాను అని అంది. పాప ఏడ్చినప్పుడు కూడా సునీత కంటే ముందు లక్ష్మి పరిగెత్తుకొని వచ్చింది. వీరిద్దరి ప్రవర్తన అందరికి వింతగా తోచింది. అందులో లక్ష్మి చాలా నీరసంగా కనిపిస్తుంది. ఆనందరావు సునీత దంపతులు డాక్టర్ చోప్రాకు పదివేల చెక్‌ను గిఫ్ట్ కింద

ప్రెజెంటు చేశారు. ఆయన ఎంత వద్దన్న, కాదనకండి బ్రతిమాలడి ఇచ్చారు. ఆ డ్రాఫ్టును లక్ష్మిని పిలిచి అందజేశాడు. అందరికి అర్థంకాక అయోమయ స్థితిలో చూస్తున్నారు. లక్ష్మి ఈ డబ్బు పోందటానికి డిజర్వు పర్సన్ చెప్పి వెళ్ళిపోయాడు. లక్ష్మి గర్భాశయంలో పెరిగిన బిడ్డ అయినా ఆమెకు ఎలాంటి హక్కు లేదు. హక్కుదారులు సునీత ఆనందరావులు మాత్రమే. ఆమె బీదరికాన్ని ఆసరాగా చేసుకొని శిశువు కొరకు రక్త మాంసాలని వినియోగించుకున్నారు.

ఈ సరోగసి ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి, మాములు మధ్యతరగతి మనుషులకి పిల్లల కోసం దత్తత తీసుకోవచ్చు. అనాథాశ్రమాలలో తల్లదండ్రిలేని పిల్లలకు జీవితాన్ని ఇచ్చినట్టువుతుంది. పిల్లలు కలగని దంపతులు ఆశ్రమాలనుంచి దత్తత తీసుకొవచ్చు. వీటికి ప్రభుత్వం కొన్ని నియామలు విధించింది. దత్తత తీసుకునే వారి యొక్క ధృవ పత్రాలు, కరెంటు బిల్లు, ఆదాయానికి సంబంధించిన పేస్లిప్‌లు ఇవ్వాలి. తల్లిదండ్రులకు ఎలాంటి దీర్ఘవ్యాధులు లేకుండా, వైద్య పరిక్షల డ్యాంకుమేంటులను సమర్పించాలి. దంపతుల వివాహ ధృవీకరణ పత్రం కూడా ఖచ్చితంగా ఇవ్వాలి. ఒంటరిగా జీవించే స్త్రీలు లేదా పురుషులు కూడా దత్తత తీసుకొవచ్చు. కాని మగవారు మగ పిల్లాడినే తీసుకోవాలి. ఈ మధ్య కాలంలో దత్తతను ఇచ్చే ప్రక్రియను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సులభతరం చేశాయి. ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తులు స్వీకరించబడతాయి. ఇంతకుముందు మాన్యువల్‌గా మాత్రమే సాధ్యం అయ్యేవి. ఇలా దత్తత తీసుకున్న పిల్లల బాగోగులు సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటి దీనికి సంబంధించిన నియమ నిబంధనలు పాటించేలా చేస్తుంది.

స్వేచ్ఛ కథ 1998 నాటిది. రాసిన వారు ముదిగంటి సుజాత రెడ్డి. వివాహం అనేది సంతానం కోసమే అనే విధంగా ఉంటారు. పిల్లలు లేకపోయినా ఒక అనాథను పెంచుకొని తల్లిదండ్రులు లేని లోటు తీరుద్దాం లేదా పిల్లలే వైవాహిక జీవితంలో సంతోషం కాదు అనే విషయాన్ని దంపతులు మర్చిపోతున్నారు. వివాహం అయ్యింది అంటే ఖచ్చితంగా వారిద్దరి నుంచి బిడ్డ పుట్టాల్సిందే. సరోజ వేణుకి వివాహం అయి సంవత్సరాలు గడుస్తున్న పిల్లలు కలగలేదు. ఆమె బాధను గమనించిన భర్త అనాథ శరణాలయం నుంచి బిడ్డను దత్తత తీసుకుంటాను అంటే అందుకు అంగీకరించదు. ఆ బిడ్డ మన రక్తం పంచుకున్న బిడ్డ అవ్వదు కదా. సరోజ పిల్లల కోసం మూఢ నమ్మకాలు లేకపోయినా తాయెత్తులు కట్టించుకుంటుంది. హోమియోపతి మందులు అన్ని రకాల

మందులు వాడ్తుంది. ఒక్కోసారి మందుల ప్రభావం వల్ల ఒళ్లంతా ఎర్రగా పొంగడం కాళ్ళనొప్పులు, ఒళ్ళు నొప్పులు వచ్చేవి. కొన్ని రకాల మందులు పడకపోయినా వాడేది. చివరికి అమెరికా నుంచి వచ్చిన డాక్టర్ వైద్యం వల్ల శేఖర్ జన్మిస్తాడు.

**కాగితం పులి కథ** 2001 నాటిది, రాసినవారు రాధిక. పెళ్ళి అయిన సంవత్సరానికి పిల్లలను కనాలి. ఎక్కువ సంవత్సరాలు అయితే ఆమెకి లోపం ఉందని, గొడ్రాలు అనే పేరు పెడతారు. సంతానం కలగకపోతే భార్య భర్తలు ఇరువురిలో, ఎవరిలో లోపం ఉందో గుర్తించాలి. ట్రిట్మెంట్ అవసరం అయితే చేయించుకోవాలి. కానీ ఇక్కడ పురుషునికి లోపం ఉన్న స్త్రీకే అంటగడతారు. ఒకవేళ స్త్రీకి లోపం ఉంటే పురుషుడికి రెండవ పెళ్ళి చేస్తారు. నిర్మల నగేష్‌ల వివాహం అయిదు సంవత్సరాలైనా సంతానం కలగలేదు. నిర్మల హాస్పిటల్ వెళ్ళి చెకప్ చేయించుకుంది. తనకు ఎలాంటి లోపం లేదని తేలింది. భర్తను కూడ ఒకసారి చేయించుకోమని అడిగితే కోపంలో ఊగిపోయాడు. నాలో ఎలాంటి లోపం లేదని, నిర్మల లోపం లేకపోయిన వేధిస్తూనే ఉన్నారు అత్త మరియు భర్త. ఒకనాడు నగేష్ నిర్మలకి తెలియకుండా టేస్ట్ చేయించుకుంటే లోపం ఉందని డాక్టర్ ద్వారా తెలుసుకున్నాడు. కాని ఆ విషయాన్ని భార్యకు చెప్పలేదు. నిర్మల చులకన చేసి మాట్లాడుతుందని. లోపం తనలోనే ఉందని తెలుసుకున్న భర్త, నిర్మలను వేధించడం మానలేదు. నిర్మల స్నేహితురాలైన వీణ ద్వారా భర్త లోపం గురించి తెలుసుకుంటుంది. రెండు నెలల నుంచి పీరియడ్స్‌ని భర్తకంటా, అత్తకంటా పడకుండా ఒక నెల టాబ్లెట్స్‌తో, కాంప్‌కి వెళ్ళినప్పుడు కనబడకుండా చూసుకుంది. ఇద్దరికి అనుమానం వచ్చింది. భర్త పీరియడ్స్ గురించి అడిగితే మీరు తండ్రి కాబోతున్నారు అంటుంది. అతని మొహంలో ఎలాంటి సంతోషం లేదు. ఎవ్వడితో అక్రమ సంబంధం పెట్టుకొని పిల్లాన్ని కంటున్నావు. ఎవరో చెప్పు అని కొట్టబోయాడు. నిర్మల ఒక్కసారిగా అక్కడే ఆపండి అరిచింది. ఇన్ని సంవత్సరాలు తప్పు మీదైననూ మాటలు పడ్డాను. మీకు నేను విడాకులు ఇచ్చి మరో పెళ్ళి చేసుకుంటానని చెప్పింది. చివరికి అనాథ ఆశ్రమానికి వెళ్ళి పిల్లాన్ని దత్తత తీసుకుంటారు. తనలో లోపం ఉన్నా, భార్య దగ్గర నగేష్ అంగీకరించ లేకపోయాడు. అతను మారడానికి కారణం భార్య రెండవ వివాహం చేసుకోని ఎక్కడ సంతోషంగా ఉంటుందేమోనని.

## 2.3. మూఢనమ్మకం

నమ్మకం అవసరమే, కాని మూఢనమ్మకం ప్రమాదం. సత్యాలతో పనిలేకుండా నమ్మడం మూర్ఖత్వం. పరస్పర నమ్మకం లేకపోతే సమాజంలో సభ్యులుగా జీవితాన్ని కొనసాగించటం కష్టం. నిత్యం మనం చూసే కొన్ని విషయాలు నిర్ధారణ చేసుకోకుండా నమ్ముతుంటాం. వాటిలో ఏవి నిజాలో గుర్తించలేకపోతే అది మనస్సులోని ఆలోచనలను పూర్తిగా మూసివేస్తుంది. అప్పుడు అది మూఢనమ్మకం అవుతుంది. మూఢ నమ్మకాలతో వచ్చిన సమస్య ఏమిటంటే వాటికి నిర్ధారణ ఉండదు. అది అసత్యమని చెప్పరు. ఇదొక విచిత్రమైన స్థితి. ఈ స్థితి అజ్ఞానాన్ని పెంచిపోషిస్తుంది. మూఢనమ్మకాలను నమ్మేవాళ్లను ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పలేక దాటవేస్తారు. "మూఢనమ్మకాలు కూడా ఇటువంటి ప్రభావాన్నే కలిగించాయని పరిణామవాదాన్ని సమర్థించే కొందరు పరిశీలకుల ఉద్దేశం. తీతువుపిట్ట అరుపునో, నల్లపిల్లి కనపడటానో జరగబోయే అనర్థానికి ముడిపెట్టడంవల్ల మనుగడకొచ్చిన అపాయమేమీ ఉండదు. ఎటొచ్చీ యాదృచ్ఛికంగా ఒక్కశాతం సందర్భాల్లో ఏదైనా హాని కలిగినప్పటికీ అటువంటి గుడ్డినమ్మకం బలపడే అవకాశమే ఎక్కువ ఉంటుంది. ఏ పుట్టలో ఏ పాముందోనని అనుమానించేవారు అసలు పుట్టల జోలికే వెళ్ళక ప్రాణాలు దక్కించుకుంటారు. పుట్టలను తవ్వి తెలుసుకునేవారు చనిపోయే అవకాశం ఎక్కువ. కనుక ధైర్యవంతులతో పోలిస్తే మనని భయపెట్టే జన్యువులు దక్కి కొనసాగుతాయి. (మనుషులు చేసిన దేవుళ్ళు. 2011: 158)

సమాజంలో రకరకాల మూఢనమ్మకాలు వ్యాప్తి చెండడానికి కారణం మతాలు. మత గ్రంథాలు. భక్తి గ్రంథాలను బోధించే వారిని దేవుని ప్రతిరూపాలుగా చూస్తారు. అసలు వాస్తవాలు గ్రంథాలలో ఉన్నవాటిని చదవకుండా మతపెద్దలు చెప్పిందే వాస్తవమని గుడ్డిగా నమ్ముతుంటారు. మౌఢ్యానికి కారణం భయం, ఆశ్చర్యం. అసాధరణ విషయాల పట్ల జ్ఞానం లేకపోవడం వల్ల ఈ రెండు కలుగుతాయి. భయం వల్ల ఏలాంటి ప్రశ్నలు వేయకుండానే అంగీకరిస్తారు. ఆ విషయాల పట్ల ఉన్న కుతూహలం వల్ల ఆశ్చర్యాన్ని ప్రచారం చేస్తారు. ఎక్కువగా భయపడడం వల్ల మూఢ నమ్మకాలు ప్రజలను బానిసలుగా మారుస్తుంది. నిర్భయంగా బ్రతకలేరు. మానవుని అజ్ఞానం వల్ల తరువాతి తరానికి అందిస్తుంటారు. మూఢ నమ్మకాలను అనుసరించేవారు ఆలోచనలను ఏ విధంగానూ పదునుబెట్టరు. ఇతర సమాజాలలో ప్రాచీన సంస్కృతిని వదిలేసి, నవీన సంస్కృతిని

స్వాగతిస్తున్నారు. దీనివల్ల పాత మూఢ నమ్మకాలు తగ్గిపోతూ ఎప్పటికప్పుడు కొత్తవి ఏర్పడుతున్నాయి. ప్రజలలో కొంతమేరకు హేతువాద, శాస్త్రీయ దృక్పథం పెరుగుతూ వచ్చాయి.

మన దేశంలో జీవనదులు ప్రవహిస్తూ ఉండడం వల్ల, పరస్పర వైషమ్యాలతో ఎప్పుడు నాశనానికి దారి తీయలేదు. దేశం విశాల భూఖండం. అంతేకాకుండా ఒకరినొకరు నాశనం చేసుకోవడం లేదు. అందువల్లనే ఆర్యులకు ముందు ఉండిన కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు నమ్మకాలు మనలో ఉండగా, మరోవైపు విజ్ఞానం వల్ల ఆధునిక సమాజ రీతులలో వచ్చిన లాభాలు పొందుతున్నాం. ఒక పక్క దైవాన్ని నిరాకరిస్తూనే విగ్రహారాధన చేస్తాం. మరోపక్క వైద్యశాస్త్ర రీతుల మందులు పుచ్చుకుంటూనే, దైవాలకు మొక్కుబడులు, ముడులు చెల్లిస్తుంటాం. శాస్త్రాలలో ప్రావీణ్యత సంపాదించుకుంటూనే, మానవాతీత శక్తుల మీద ఆధారపడి, స్వామిజీలకు, బాబాలకు శిష్యరికం చేస్తుంటాం. హేతువాదులు కూడా నమ్మకాన్ని వదలరు. మన జీవితంలో వ్యక్తిత్వానికి పరస్పర విరుద్ధంగా పెరుగుతుంది. అశాస్త్రీయతను శాస్త్రీయంగా నిరూపించాలని, సమర్థించాలనే మౌఢ్యానికి హేతువాదం ఆపాదించి కొత్త అర్థం చెప్పే ప్రయత్నం జరుగుతుంది. ఇది మూఢ నమ్మకాలను ఆపకపోగా, పరాకాష్టకు చేరుకుంది.

గర్భిణి స్త్రీలు గ్రహణ సమయంలో బయట తిరిగితే పుట్టబోయే పిల్లలకు వెర్రి వస్తుందని, అలాగే అంగవైకల్యంతో పుడతారని హిందూ సమాజంలో ఇప్పటికి చాలా అపోహలు ఉన్నాయి. వేరే సమాజాలలో ఇలాంటి నమ్మకం లేదు. ఈ నమ్మకాన్ని పరిరక్షించడానికి బయట తిరిగిన గర్భని స్త్రీలకు ఎలాంటి లోపాలతో పిల్లలు కలగలేదు. సహజంగానే జన్మించారు. అప్పుడు ఇది మూఢ నమ్మకం కాదని యథార్థం అని చెప్పారు. ఈ విషయాన్ని శాస్త్రీయంగా సమర్థించటానికి మేధావులు పూనుకున్నారు. సూర్యుని నుంచి వచ్చే అల్ట్రా వైలెట్ కిరణాలు గ్రహణ సమయంలో గర్భిణి స్త్రీపై పడుట వలన చెడు ప్రభావం కలిగిస్తుందని శాస్త్రీయంగా నిరూపించే ప్రయత్నం చేశారు. కాని అల్ట్రా వైలెట్ కిరణాలు సూర్యరశ్మిలో ఎప్పుడూ ఉంటాయి. ప్రత్యేకంగా గ్రహణ సమయంలో ఎక్కువ అవ్వడం అంటూ ఉండదు. ఈ కిరణాల వల్ల లాభమే కాని, ఎలాంటి నష్టం చేకూరదు. ఇందులో ఉండే విటమిన్ డి వల్ల, ఎప్పుడూ ఇంట్లో ఉండే వాళ్లకి ఉపయోగం. అలాగే ఎముకలకు, కండరాలకు బలం వస్తుంది. కాబట్టి అల్ట్రా వైలెట్ కిరణాల వల్ల ఎటువంటి హాని జరగదు. ఇదంతా మూఢ నమ్మకమే.

మూఢ నమ్మకాలను అనుసరించే వాళ్లు, మీరు అనుసరిస్తున్నారా అంటే అంగీకరించరు. అలాగే వారు మౌఢ్యంలో ఉన్నారని ఒప్పుకోరు. వారిని ప్రశ్నించినా ఉపయోగం ఉండదు. సమాధానం చెప్పకపోగా ఆవేశంలో ఉద్రేకంతో ఉంటారు. ఇలాంటి మానవుని యొక్క మానసిక స్థితి అతని అభివృద్ధిని, సమాజపు అభివృద్ధిని ఆటంకపరుస్తుంది. మూఢ నమ్మకాలలో పడిన వ్యక్తి మొండిగా ప్రవర్తిస్తాడు. ఉచితానుచితాలను మరిచి, బాధ్యతలను కర్తవ్యాలను మరిచిపోతాడు. ఫలితంగా ప్రాణాలు బలి అయ్యే అవకాశం ఉంటుంది. కుటుంబంలోని తల్లితండ్రులు పిల్లల హృదయాలు భగ్నమైపోతాయి. వీటి ప్రభావం వల్ల హత్యలు, ఆత్మ హత్యలు జరుగుతున్నాయి. ఈ మూఢ నమ్మకాలు మానవాతీత శక్తులలో దైవం, దయ్యం, స్వర్గం, నరకం, జీవాత్మలు, పరమాత్మలు, పూనకాలపై కొన్ని మూఢ నమ్మకాలు ఆధారపడి ఉన్నాయి. వీటివలన మనుషులలో స్వార్థం, దురాశ వ్యక్తి పరంగా ఉంటాయి. కుటుంబపరంగా ఉంటాయి.

కొన్ని రోజులు మంచివని, కొన్ని సంఖ్యలు మంచివని తిథి, వార నక్షత్రాలను బట్టి జీవిస్తుంటారు. హస్తముద్రికలను బట్టి జోతిష్యం. వీటి వలన అదృష్టం కలుగుతుందని నమ్ముతుంటారు. ఇవన్నీ వ్యక్తిపరమైన మూఢ నమ్మకాలు. మంత్రలు దెయ్యాలు, అంత్రాలు, తాయెత్తులు, చేతుల్లోంచి వస్తువులను సృష్టించటం. శకునాలు, పూనకాలు, భవిష్యత్ చెప్పటం ఇవన్ని సమిష్టి మూఢ నమ్మకాలు. వ్యక్తి మూఢ నమ్మకాల నుంచి బయటపడదమన్నా, వీటిని ఆధారం చేసుకొని దోపిడి పెద్ద ఎత్తున జరుగుతుంది. మూఢ నమ్మకాలపై ఆధారపడి జీవించేవాళ్ళు జీవన భృతి కోల్పోతారు కాబట్టి. వాటిని పెంచి పోషించి ప్రజలలో మౌఢ్యం పోతే వారి బ్రతుకుదెరువు కష్టమవుతుందని వారి స్వార్థం కోసం చేస్తున్నారు. ఈ స్థితి పోవాలంటే కూడు, గుడ్డ, విద్య, వైద్యం సమకూర్చి ఏదైనా వృత్తికి హామి ఇవ్వాలి. ఇలా ఆర్థిక పరిస్థితులు మారి, ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మౌఢ్యం అంతరించే అవకాశం ఉంది.

శారీరక మానసిక రోగులు ఎక్కువగా అసాధరణ విషయాలకు లోంగిపో   ఉంటారు. వారిలో ఉన్న బలహీన పరిస్థితులు కూడా కారణం. స్వార్ధపూరిత మోసాలలో పడిపోయి, మానవాతీత శక్తులనే కొనసాగిస్తూ సమాజాన్ని నిర్జీవంగా చేస్తారు. వారిని వారు అవతారాలు గాను, దైవాంశ సంభూతులు   ప్రకటించుకొని, ప్రశ్నలకూ, పరీక్షలకు లొంగరు. తాము

వాటన్నిటికీ అతీతలంమంటారు. ఈ మోసం చేసే వ్యక్తి ప్రధానం. అతని చుట్టూ ఆ మోసాలకు ఒక వ్యవస్థే రూపొందుతుంది. రోగిస్టులను కూడా ఈ వ్యవస్థలోనే బలి చేస్తుంటారు.

కొన్ని సంవత్సరాల క్రితం బాల్య వివాహాలు ఎక్కువగా ఉండేవి. యుక్త వయస్సుకు కూడా రాని బాలిక వితంతువుగా మారితే పునర్వివాహం ఉండదు. చిన్న వయసు నుంచే బాల విధవగా అన్ని కోరికలు చంపుకొని బ్రతకాలి. తల్లిదండ్రుల వద్దనో, అన్నదమ్ముల వద్దనో మిగిలిన జీవితమంతా గడపాలి. దాదాపు పనిమనిషి స్థితికంటే దారుణంగా దిగజారుతుంది. ఎలాగు ఆమె అక్క, చెల్లి, వదిన పొందేటటువంటి సంసార జీవితాన్ని అనుభవించలేదు. తనపై అధికారం చూపటానికి భర్తగాని, పిల్లలుగాని ఉండరు. మిగిలిన వారికి ఏదైనా చెప్పబోతే నువ్వు దురదృష్టవంతురాలివని నిందిస్తారు. అలాంటి సమయంలో ఆ ఇంటి ఇష్టదైవం పూనితే అందరూ ఆమెను గౌరవిస్తారు. ఆమె ఆజ్ఞలను పాటిస్తారు.

పెళ్ళిళ్ల విషయంలో కూడా లగ్నాల మూఢ నమ్మకాలు ఉంటాయి. శుభలగ్న సమయాలని, తెల్లవారుజామున ముహూర్తాలు పెడుతుంటారు. ఈ లగ్నాలకే అంత బలం ఉంటే ఇంత మంది విధవలెందుకు అన్న ప్రశ్న వేస్తే మనం ఏమి చేస్తాం వారి కర్మ అంటాం. కర్మకు, లగ్నానికి సంబంధం లేకపోతే ప్రయోజనం ఏంటి? ఈ రెండింటి మీద నమ్మకం తప్పే. రెండు మూఢత్వమే. ప్రాచీన కాలం నుంచి పూర్వీకులు ఆచరించిన నమ్మకాలను ఇప్పటికి మనం వాటికి కారణాలు తెలియకపోయినా పాటిస్తూ ఉంటాం. మనం ఆచరించడంతో పాటు రాబోయి తరాలకు కూడా వాటిని ఆచరించమని బోధిస్తుంటారు. ఏ విషయాన్ని అయినా అజ్ఞానంతో నమ్మితే అది మూఢ నమ్మకం అవుతుంది. ఇలాంటి వాటిని విద్యావంతులు కూడా పాటించడం గమనార్హం. ఇలాంటి మూఢ నమ్మకాలు గ్రామాలలో ఎక్కువగా ఉంటాయి. అపశకునాలని, పిల్లి ఎదురైతే ప్రమాదం జరుగుతుందని ఇప్పటికి నమ్ముతుంటారు. ఇవన్నీ కూడా మూఢ నమ్మకాలే. అలాగే వివాహంలో కూడా ఇలాంటి నమ్మకాలే ఉన్నాయి. ఇంట్లో ఎవరైనా మరణించినపుడు సంవత్సరం లోపుగానా, మూడు సంవత్సరాల లోపు వివాహాలు చేస్తారు. అది అమ్మాయైనా, అబ్బాయైనా చేస్తారు. చావుకు దగ్గరగా ఉండే వారి చివరి కోరిక తీర్చాలని, ఇంట్లో శుభకార్యాలు చేస్తుంటారు. ఆడపిల్లకు ఎక్కువ వయసు వచ్చినా వివాహం చేయకపోతే ఇంటికి అరిష్టంగా భావించి, ఇష్టంలేని వివాహాలు చేస్తుంటారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ ఆధునిక కాలంలో నేటికి పాటించడం.

**నాకి జీవితం వద్దు** కథ 1965 నాటిది. రాసిన వారు ఉమబాల. సరోజ పుట్టిన రెండు మూడు రోజులకు తల్లి మరణించింది. "పుట్టగానే తల్లిని మింగేసిన రాక్షసి" (స్త్రీల కథలు–5. 2007: 115). అనే బిరుదుతో మిగిలిపొయింది. పరంధామయ్య కూడా ఎంతో ఇష్టంగా చూసుకునే భార్య సంవత్సరానికి కోల్పోవడం వల్ల. కూతురే కారణం అని భావించి ద్వేషిస్తూ ఉండేవాడు. ఆమె మొహం చూడటానికి కూడ ఇష్టపడే వాడు కాదు. తండ్రి ఆదరణ కోసం పెళ్ళి చేసుకోవటానికి వచ్చిన బావను కూడా నిరాకరించింది. తండ్రి బాధ అర్థం చేసుకోకపోగా అపార్థం చేసుకోవడం వలన లెటర్ రాసి మరణిస్తుంది. ఆ తరువాత సరోజ తండ్రి చాలా బాధపడతాడు. అదే విధంగా రచయిత్రి ఈ కథలో సరోజ చనిపోయాక ఇంట్లో దెయ్యం అయి తిరుగుతుందని చెబుతుంది. దీనివల్ల పాఠకులలో కూడా అనుమానం కలగవచ్చు. నిజంగా దెయ్యాలు ఉంటాయా? అని. అలాగే ఈ కథలో పరిష్కారం మరణం చూపించారు. దీనివల్ల సమస్యకు పరిష్కారాన్ని కనుగొనలేని వాళ్లంతా, సరోజకు మనోధైర్యాన్ని ఇచ్చి బ్రతికించి సమస్య పరిష్కారం చూపి ఉండే బాగుండు.

**పగిలిన అద్దం కథ** 1964 నాటిది, రాసినవారు రంగనాయకమ్మ. ఇందులోని ప్రధాన పాత్రలు రఘునాథ్, రాజ్యలక్ష్మి, సుధాకర్. ఈ కథలో వివాహం పరువుకు సంబంధించిన విషయంగా చిత్రీకరించబడింది. రఘునాథ్ నపుంసకత్వ లోపాన్ని దాచి రాజ్యలక్ష్మిని ఇచ్చి పెళ్లి చేశారు. 14 సంవత్సరాల వయసులో వివాహం అవ్వడం వలన అ విషయాన్ని అంతగా పట్టించుకోలేదు. 4 సంవత్సరాల తరువాత లోపం గురించి తెలుసుకున్న రాజ్యలక్ష్మి జీవితాంతం నా బతుకు ఇంతేనా అని ఏడుస్తుంది. ఈ అవకాశాన్ని అదునుగా చూసిన మరిది సుధాకర్ రాజ్యలక్ష్మితో శారీరక సంబంధం ఏర్పరచుకుంటారు. ఆమె నిరాకరించలేదు. ఈ అక్రమ సంబంధం అందరికి తెలిసిన చూసి చూడనట్టు ప్రవర్తించేవాడు. సుధాకర్ కారణంగా ఒక బిడ్డకు జన్మనిస్తుంది. స్త్రీ వారసత్వాన్ని ఇచ్చే యంత్రంగా వుండాలి. భర్తకు వున్న లోపం వల్ల పిల్లలు కలగకపోతే బయట వాళ్లతో సంబంధంతో బిడ్డ పుట్టినా పర్వాలేదు. ఇక్కడ సుధాకర్ అయ్యాడు. రాజ్యలక్ష్మి సుధాకర్ గురించి అందరికి తెలిసినా వాళ్లకి వివాహం చేయరు. అందమైన, కట్నం ఇచ్చే అమ్మాయిని చూసుకుని సుధాకర్ వివాహం చేసుకుంటాడు.

**పునిస్త్రీ** కథ 1972 నాటిది. రాసినవారు ఎం. హేమలత. రాజ్యలక్ష్మి, సీతారామయ్యకు ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె. సీతారామయ్య మరణవార్త విని ఇంటికి చేరారు. బంధువులలోగాని, కూతురు కోడళ్లలోగాని ఒకటే బాధ. ఎందుకంటే పసుపు కుంకుమలకు దూరం అవుతుందని. పెద్ద కోడలు కాంతం చిన్న కోడలు సుగుణతో "అత్తయ్య పసుపు కుంకుమలతో వెళ్ళిపోతుందేమో, ఆవిడ ఫోటోను ఫ్రేం కట్టించి పూజ మందిరంలో "సుమంగళి" పూజ చేసుకుందామనుకున్నాను. కాని మనమనుకుంటే మాత్రం మన పూజలందుకునే అదృష్టం ఆవిడకుండొద్దూ...?" (ఎమ్. హేమలత కథలు. 2000: 30) మనిషి బ్రతికుండగానే పసుపు కుంకుమల కోసం, భర్తకంటే ముందు ఆమె చావును కోరుకుంటున్నారు. ఆర్నేల్లకు ముందు రాజ్యలక్ష్మమ్మ అపస్మారక స్థితిలో, దాదాపు బ్రతగదని తీర్మానించారు. ఆమె మరణించక ముందే, ఆమెది పునీస్త్రీ చావు ఎంతో పుణ్యం. భర్తకంటే ముందే మరణించటం. ఆమె చావు తరువాత చేసే పూజల గురించి ఇద్దరు కోడళ్ళు మాట్లాడుకుంటున్నారు. రాజ్యలక్ష్మామ్మకు పునీస్త్రీగా చావాలని ఉంది. అందువల్ల ఎంతో పుణ్యం వస్తుందని. పెండ్లయిన దగ్గరనుంచి పసుపు రాసుకునే స్నానం చేసేది. కుంకుమ పెట్టుకోకుండా మంచినీళ్ళు కూడా ముట్టేది కాదు. మంచాన పడ్డ సీతారామయ్య గురించి చూసుకోవడానికి మాకు కుదరదు. ఒకరిపై ఒకరు కారణాలు చెప్పుకుంటున్నారు కొడుకులు. భర్తకు తోడుగా ఉండాలని దేవున్ని ప్రార్థిస్తుంది. పునిస్త్రీగా చావటం కంటే సీతరామయ్య ముఖ్యం అని భావిస్తుంది. భర్త మరణించిన కొన్ని గంటల వ్యవధిలో మరణించటం వలన ఆమెది ఎలాంటి చావో తెలిక కోడళ్ళు మౌనంగా ఉండిపోయారు. కూతురు మాత్రం పసుపు కుంకుమ అర్పించకముందే చనిపోయావ అంటుంది. మనిషిలో ఎంతలా మూఢ నమ్మకం పేరుకుపోయిందో ఈ కథలో స్త్రీ పాత్రల స్వభావం అందుకు నిదర్శనం.

**మహాభినిష్క్రమణ కథ** 1970– 1980 మధ్య కాలానికి చెంది ఉండవచ్చు. రాసినవారు గంటి వెంకటరమణ. ఈ కథలో ప్రధాన పాత్రలు భాస్కరరావు, శ్రీలక్ష్మి. వీరికి ముగ్గురు కుమార్తెలు. వారికి ఉన్న ఆర్థిక పరిస్థితుల వల్ల పెళ్ళిళ్ళు చేయటం భారంగా మారింది. మూడవ కుమార్తె అయిన శారద మధ్యవర్తి ద్వారా వివాహం నిశ్చయం అయ్యింది. ఎలాంటి కట్న కానుకలు లేకుండా పెళ్ళి చేసుకుంటాం అని భాస్కరరావుకు ఉత్తరం అందింది. అందుకు కారణం లేకపోలేదు. "ఈ వివాహం ఎంత వీలైతే అంత త్వరగా చేయాలని మా కోరిక. ఎందుకంటే మా అమ్మ మనవడి పెళ్ళి

చూడాలని కలవరిస్తోంది. ఆమె మంచం మీద చివరి రోజుల్ని లెక్క పెట్టుకుంటోంది" ( నూరేళ్ల పంట. 2000: 333). ఇద్దరి వధు వరులతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా వివాహం నిశ్చయం అయిపోయింది. కనీసం వరుడి ఇంటికి వెళ్లడానికి కూడా డబ్బులు లేవు. 500ల రూపాయలు అప్పు తెచ్చిన భాస్కరరావుకు అవి సరిపోతాయో లేవో అన్న భయం. చివరికి శారద భాస్కరరావులు మాత్రమే బయలుదేరుతారు. రైలుమార్గం మధ్యలో కాలవని భాస్కరరావు తప్పించుకొని వచ్చేస్తాడు. శారద కొంగుకు ముడివేసినా 200లతో ఒక్కతే వెళ్ళిపోతుంది. ఇంట్లో మనిషి చావు బ్రతుకుల్లో ఉందని కనీసం వధువు వరుడి ఒకరినొకరు చూసుకోలేదు. ఆర్థిక స్థితి కూడ అంతత మాత్రంగానే ఉంది. ఇలాంటి పర్తిస్థితిలో వారు ఇబ్బందుల పాలవుతారు.

**పడగవిప్పిన పదవరోజు** కథ 1983 నాటిది. రాసినవారు మల్లాది సుబ్బమ్మ. భర్త బ్రతికున్నంత కాలం మాత్రమే భార్యకు విలువ. కుటుంబ వ్యవస్థ అలా ఉంది. వితంతువుగా మారిన మహిళ పట్ల చిన్న చూపు ఉంటుంది. ఇంట్లో ఆమె పట్ల పనికిరాని వస్తువుగా ప్రవర్తిస్తారు. పద్మజ వివాహం అయ్యి పది వసంతలు పూర్తి అవ్వడం వలన, ఆనంద్ అన్ని వస్తువులు కొనడానికి బయటికి వెళతాడు. బయట జరిగిన ఆక్సిడెంట్ వల్ల మరణిస్తాడు. ఇంట్లో ఏ అనర్థం జరిగినా, ఆ నిందని జాతకాల పేరుతో ఆ ఇంటి ఆడవాళ్ళపై మోపుతారు. ఆనంద్ ఆక్సిడెంట్ని కూడా పద్మజ జాతకం బాగోలేనందుకే ఇలా జరిగిందని ఆమెకు అంటగట్టారు. ఆమె ఆర్థిక పరిస్థితులు బాగొలేకపోయిన మళ్ళీ బంధువులు ఏమానుకుంటారోనని బంగారం అమ్మి దినకర్మలు చేస్తుంది. భర్తకు దినాలు చేయకపోతే భర్త ఆత్మ శాంతించదు అనే మూఢ నమ్మకం కూడా కావచ్చు.

**యోగ్యత** కథ 1986 నాటిది. రాసినవారు రాధిక. ప్రియుడు పెళ్ళి చేసుకుంటానని ఆమెని గర్భవతిని చేసాడు. ప్రియుడి మోసం చేసాడని అర్థం చేసుకున్నది. అర్చన తల్లితండ్రులు ఆమెనే తప్పు పట్టడంతో స్లీపింగ్ పిల్స్ మింగింది. ప్రాణపాయ స్థితిలో హస్పిటల్కి వెళ్ళారు. అక్కడ తెలిసిన డాక్టర్ ఆమె పరిస్థితిని గమనించి పరువు పోకూడదని పెళ్ళి చేసుకున్నాడు. నిజానికి అతనిలో ఉన్న లోపం వల్ల పిల్లలు కలగరు. అందువల్లనే గర్భం దాల్చిన అర్చనను వివాహం చేసుకున్నాడు. కారణం సమాజంలో అతని గౌరవానికి భంగం కల్గుతుందని చేస్తున్నాడు.

## 2.4. వ్యాపారం

పెళ్ళికి ఇప్పుడు కావల్సింది వధు వరుల ఆస్తి వివరాలు. ఎవరికి వారు వారి స్థాయి వారిని కుటుంబాలు చూసి, కుటుంబాల మధ్య బేరసారాలు అవుతాయి. పెళ్ళి మండపంలో మాట్లాడుకున్న మొత్తం ఇస్తేనే పెళ్ళి జరుగుతుంది. "ఈనాడున్నంత బాహాటంగా, అమర్యాదకరంగా పెళ్ళిళ్ళ బజారు ప్రదర్శన గతంలో ఎన్నడూ లేదు. ఇప్పటిస్థాయిలో మునుపెన్నడూ పెళ్ళిని సట్టావ్యాపారంగానూ, ఆర్థికలావాదేవీగానూ చూడటం జరగలేదు. పెళ్ళి సంబంధాలు కలపడం ఎంత నిర్లజ్జగా సాగుతుందంటే "పవిత్ర వివాహం" అన్నమాట అపహాస్యంగా తయారయింది" (మహిళలు సోషలిజం. 2012: 138)

### డబ్బు, ఆస్తి

ఆడపిల్ల తల్లిదండ్రులు పెళ్ళికి ముందే వాళ్ళు ఏ రేటులో ఉన్నారు కనుక్కున్నాకే పెళ్ళి చూపులు ఉంటాయి. ఉద్యోగాన్ని బట్టి, ఆస్తిని బట్టి వరుడి ధర ఉంటుంది. ఈ వివాహాలు ఎక్కువగా ఎండకాలంలో జరుగుతాయి. "ప్రధానంగా పెళ్ళి సంబంధాలు కుదుర్చుకునే ఉద్దేశ్యంతో ప్రతి ప్రధాన నగరంలోనూ ఉన్నత తరగతి ప్రజలు కలుసుకునేందుకు నిర్దిష్టమయిన రోజులు ఉంటాయి. వీటిని "పెండ్లి సంతలు" అని పిలవటం సరైనదే. ఎందుకంటే స్టాక్ మార్కెట్‌లో వలెనే ఇక్కడ కూడా సట్టా వ్యాపారం, మారకాలు ఆధిక్యం వహిస్తాయి. ఈ వ్యవహరాలో మోసం వంచన అరుదేం కాదు." (మహిళలు సోషలిజం. 2012: 139)

**దీర్ఘసుమంగళి భవ** కథ 1928 నాటిది. రాసినవారు కనుపర్తి వరలక్ష్మమ్మ. పరుశురామయ్య పంతులుకు ముగ్గురు కుమారులు. మూడవ వాడు శంకరుడు. మెట్రిక్యులేషన్ తరువాత ఎఫ్.ఎ పరీక్ష రెండుసార్లు తప్పడు. మొదటిసారి అనుకోకుండా జరిగిందని భావించాడు. రెండోసారి కూడా తప్పేసరికి పరశురామయ్య పంతులుకు మండిపోయింది. "తెలివి మాలిన వెధవా, యీమాటుగూడా తప్పిపోయినావా? నీవేమో చదివి తాసిల్దారేడుస్తావని మీ అమ్మ యేడిస్తే వెయ్యి రెండు వేలు నీ బొందమీద పోశాను. చదివిందీ లేదు. యేడ్చిందీ లేదు. యేటేటా తప్పటమే. నీ చదువుకు పెట్టిన డబ్బు కట్నంగా లాగవచ్చునంటే నష్టం లేదని ఒప్పుకొన్నాను. ఇట్లా తప్పే వెధవకు కట్నమెవరిస్తారు? ఇకచాలు, యింట్లో కూర్చో. చదువూ వద్దు గిదువూ వద్దు" (గుంటూరు

కథలు. 2013: 35). తండ్రి మాటలకు కొడుకు కృంగిపోయి, ఇంట్లో నుంచి వెళ్ళిపోయి బారిష్టర్ చదివి వస్తాడు. ఇక్కడ కొడుకు వ్యాపార వస్తువు. వస్తువు మొక్క నాణ్యతను బట్టి ధర ఉంటుంది. అలాంటి నాణ్యత పురుషుడికి డబ్బు ఉద్యోగం వల్ల లభిస్తుంది. ఆ పురుషుడుని డబ్బున్న స్త్రీ కుటుంబం కొనుక్కుంటుంది.

**అపరాజిత కథ** 1971 నాటిది. రాసినవారు స్వర్ణ ప్రభాత లక్ష్మి. ఇందులోని ప్రధాన పాత్రలు. జానకీ శ్రీరామ్, సుభద్రమ్మ, జానకి పుట్టగానే బావతోనే పెళ్ళి అని నిర్ణయించారు. చిన్నతనం జానకితోపాటు తన కోరిక కూడా అంతే బలంగా పెరిగింది. సోమశేఖరం జానకి తండ్రి. జానకి పుట్టినప్పుడు సోమశేఖరం గార్గి ఆస్తి బాగానే ఉండేది. వ్యాపారంలో వచ్చిన నష్టం వల్ల రోజులు గడవటం కష్టం అయ్యింది. శ్రీరామ్ వాళ్లు జానకి వాళ్లకు ఆస్తి లేదన్న నెపంతో శ్రీరామ్‌కు మంచి కట్న కానుకలు ఇచ్చే సంబంధం నిశ్చయించి పెళ్లి చేశారు. కుటుంబ పరిస్థితుల వల్ల జానకి ఉద్యోగం చేయడం మొదలుపెట్టింది. కాని బావను మర్చిపోలేకపోతుంది. సంవత్సరాలు గడిచినా జానకిలో ఎలాంటి మార్పు లేదు, శ్రీరామ్‌ని మర్చిపోలేకపొతుంది. తండ్రి ఒకరోజు జానకిని అడుగుతాడు. ఎన్ని సంవత్సరాలు ఇలా పెళ్ళి చేసుకోకుండా ఉంటావు. నీ తర్వాత తమ్ముడి చెల్లి ఉన్నారు. ఎన్ని సంబంధాలు చూసినా నచ్చట్లేదు అంటున్నాడు. మా బాధ నీకు అర్ధం కాదమ్మా అంటాడు. ఉదయాన్నే సుభద్రమ్మ ఆజ్ఞ మేరకు చెల్లి వెళ్ళి జానకిని లేపుతుంది. అక్క లేయ్యవే ఉద్యోగానికి వెళ్లాలి అని ఎంత లేపినా లెయ్యదు. జానకి ఆత్మహత్య చేసుకొని చనిపోయింది. ఇక్కడ రెండు కుటుంబాల వాళ్ళు చిన్నతనం నుంచే ప్రచారం చేసారు. ఇద్దరికి పెళ్ళి అని, చిన్నతనంలో ఏమి తెలియని వయసు నుంచే భర్త అంటే శ్రీరామ్ అనే విధంగా పెరిగింది. ఇలా ముఖ్యంగా అబ్బాయిలకి ఎలా ఉన్న, అమ్మాయిలకి మాత్రం వివాహం అవ్వడం కూడా కష్టం , ముందుగానే పలనా వాళ్ళ భార్య అని నిర్ణయించాక ఎవ్వరు చేసుకుంటారు.

**"కట్నంకొద్దీ వరుడు"** కథ 1973 నాటిది. రాసినవరు ఎం. పీరోజమా. ఆచారి కాంతమ్మలకు ఒక్కగానొక్క కూతురు సరళ. ఆమె వివాహం కోసమని చాలాయేళ్ల నుంచి డబ్బు కూడబెడుతున్నారు. వారికి ఒక కాఫీ దుకాణం ఉంది. సరళ హైస్కూలు చదువులు కాగానే మాన్పించి సంబంధాల కోసం వెతుకుతున్నారు. ఇంట్లో ఏమి తోచక షాప్‌కు వచ్చే సంగీతం మాష్టారు దగ్గర సంగీతం నేర్చుకుంటుంది. ఎన్నో సంవత్సరాలుగా షాప్‌కు వచ్చే వెంకట్రామయ్య

కొడుకు ఉద్యోగం చేస్తున్నాడని, అతనికి ఐదు వందల జీతమని తెలుసుకున్న ఆచారి. సంబంధం మాట్లాడారు. వారు పదివేల కట్నంపైన లాంఛనాలు ఇమ్మని కోరారు. అందుకు భార్య అంగీకారంతో, డబ్బు ఆరు వేలు ఉన్నప్పటికి మాట్లాడడానికి వస్తామని చెప్పారు. కొన్ని రోజులు గడుస్తుండగా ఇంటి ముందు శంకరరావ్ అనే వ్యక్తి కుటుంబంతో సహా దిగాడు. పెళ్ళి చూపులు అయ్యాక, మా అబ్బాయికి రెండు వందల జీతం. మాకు అమ్మాయిలు ఉన్నారు, మనము మధ్య తరగతి వాళ్లం రెండు లేదా మూడు వేలు కట్నం ఇస్తే చాలు అని చెబుతాడు. అందుకు ఆచారి కూడా లోలోపల సంతోషించాడు. కాని భార్య అందుకు ఒప్పుకోలేదు. మరి ఇంత తక్కువ కట్నం అబ్బాయి వద్దండి. పదివేల సంబంధం ఒప్పుకుందాం. ఊర్లో కూడా మనకు పరువు ఉంటుంది. షాప్ అమ్మి పదివేలు పోగు చేసుకున్నారు. వెంకట్రామయ్య కొడుకు ఉద్యోగం పోయి, గుమస్తా అయ్యాడు. కట్నం కూడా తక్కువ ఇచ్చిన పర్లేదు అని చెప్పాడు. జీతం తగ్గడంతో ఆ సంబంధాన్ని వదులుకోవడానికి సిద్దపడ్డారు. శంకర్రావు కొడుకుకి సుందరానికి పెద్ద ఉద్యోగం వచ్చిందని తెలుసుకొని వెళ్లాడు. జీతం పెరిగినందున కట్నం పదిహేను వేలు ఇవ్వాలని కోరాడు. ఆచారితో పదివేలు మాత్రమే ఉన్నాయి. డబ్బు సిద్దం చేసుకున్నాక కబురు చేస్తానని వెళ్లిపోయారు. డబ్బు కోసం చిన్ననాటి స్నేహితుడు రామయ్య దగ్గరికి వెళ్లగా కట్నం కోసం అయితే డబ్బు ఇవ్వనని నిరాకరించాడు. సరళను కట్నానికి పెట్టే డబ్బులు ఆమె ఎదుగుదలకు, ఆమె జీవనోపాధికి ప్రోత్సహించమని చెప్తాడు. అతడు గొప్ప గాయకుడు కాబట్టి, సరళను నా దగ్గరికి పంపు లలిత కళలను నేర్పుతాను అని అంటాడు. సరళ నెలలోనే సినిమాలో పాడే అవకాశం పొందింది. కొన్ని నెలల్లోనే గాయని అయి, లక్షాధికారి అయ్యింది.

**జీవితపయణం కథ** 1987 నాటిది. రాసినవారు రాధిక. ఇందులోని ప్రధాన పాత్రలు సురేఖ, ఉమ, ఆనందరావు. డబ్బుకోసం కొంతమంది ప్రబుద్దులు ఎంచుకున్న నూతన మార్గం పెళ్ళి. వివాహం చేసుకోవడం వలన కట్న కానుకలు, డబ్బు వస్తాయి అని పెళ్ళి చేసుకొని వదిలేస్తున్నారు. కట్నం ద్వారా వచ్చే డబ్బుకోసం ఒకటి కాదు రెండు కాదు పది పెళ్ళిళ్ళు చేసుకున్నవాళ్లు ఉన్నారు. అలాగే ఆస్తుల కోసం ఎక్కువమంది మగవాళ్లను పెళ్లి చేసుకన్న స్త్రీలు కూడా ఉన్నారు. సురేఖ ఇండియా నుంచి ఇంగ్లాండ్ వెళుతుంది. మనసు నిండా తెలియని బాధ, ఎంత మర్చిపోదమన్నా మర్చిపోలేకపోతుంది. అక్కడే ఉన్న ఉమ దగ్గర నెల రోజులపాటు సురేఖ ఉంది. ఉమ దంపతుల

పెళ్ళి రోజు అవ్వడం వలన అక్కడ ఉన్న భారతీయులను ఆహ్వానించింది. ఆ పార్టీలో సురేఖను పాట పాడమని చెప్పింది ఉమ. పార్టీకి వచ్చిన వారందరనీ ఆహ్వానిస్తుంది సురేఖ. అలానే రావు కమలను కూడా ఆహ్వానించింది. సురేఖను చూసిన రావు మొహం వాడిపోయింది. పార్టీలో పాట పాడిన సురేఖ అందరిని ఆకట్టుకుంది. చివరిగా అసలు విషయం మాట్లాడటం మొదలుపెట్టింది. డబ్బుకోసం ఆనందరావు నన్ను పెళ్ళి చేసుకొని ఇంగ్లాండ్ వచ్చాడు. అతనికి ముందే వివాహం అయి, ఒక పాప కూడా ఉన్నారని తన స్నేహితురాలైన ఉమ ద్వారా తెలిసింది. అందరిముందు తాళిని తీసి అతనికి ఒక భాగం ఇచ్చి, రెండవ భాగం తనతో ఉంచుకుంది. సురేఖది ఏ మాత్రం తప్పు లేకపోయినా ఆమెను ఎదో రకంగా అవమానిస్తూనే ఉండి. కారణం పెళ్ళి అయ్యింది. ఇదే నేను భారతదేశంలో చేస్తే ఎవ్వరూ నమ్మేవారు కాదు. రెండవ పెళ్ళి వాడైన ఒకసారి పెళ్ళి అయ్యింది అతనితోనే జీవించాలని నిర్ణయించేది అని సురేఖ మాటల సారాంశం.

**వ్యథ** కథ 1992 నాటిది రాసినవారు మొక్కపాటి సుమతి. ఇందులో పాత్ర పేరు ఎక్కడ కనిపించదు. పాత్రలో ఉన్న వ్యథ మాత్రమే కనిపిస్తుంది. సమాజానికి ప్రశ్నలు సంధిస్తూనే, పాత్రద్వారా పలికించే ప్రయత్నం చేసారు రచయిత్రి. వ్యథ కథలోని పాత్ర తల్లి కావాలని అనుకుంటుంది. "నేను తల్లి కావాలంటే కొంత పెట్టుబడి నాకు కావాలి. వరుడు అనే పనిముట్టును కొనుక్కొని పెళ్లి అనే వ్యాపారం ప్రారంభించాలి"(స్త్రీవాద కథలు. 1993: 131) తనకు తల్లి కావడానికి పెట్టుబడి లేదు. భర్తను పనిముట్టుగా, వస్తువుగా చెప్పారు. అలా పెట్టుబడి పెట్టి నష్టపోయిన పాత్ర యొక్క మేనత్తను చూపిస్తారు. మేనత్త పెళ్లి కోసం నలభైవేలు అప్పుచేసి, తీర్చలేక తండ్రి మరణిస్తాడు. పెట్టుబడిలేని పెళ్ళి కావాలని పాత్ర ఆశిస్తుంది. కాని అది జరగదని తెలిసి, సమాజంలోని ఏ న్యాయ వ్యవస్థని ఆశ్రయించాలని అనుకోదు. సాంఘిక నియమాలను, కట్టుబాటులని ఎదిరించి ఒక బిడ్డను కనాలి అని అనుకుంటుంది. రచయిత్రి కట్నాన్ని వ్యాపారంగా కూడా చెప్పారు.

**తెరమీద బొమ్మ కథ** 2002 నాటిది. రాసినవారు ఇంద్రగంటి జానకిబాల, పార్వతి స్కూలులో టీచర్ ఆమె సంపాదిస్తున్నప్పటికీ డబ్బు విషయంలో ఎలాంటి పెత్తనం లేదు. భర్త ఆయనకు నచ్చినట్టుగా ఫ్లాట్స్ కొంటాడు. అయినా ఒకరోజు అడిగితే ప్రతిది నీకు చెప్పి చేయాలా. పార్వతి మాత్రం నాకు చెప్పటం గౌరవం అంటుంది. రేపటి నుండి పార్వతిగారు అని పిలవనా

వెటకారంగా మాట్లాడతాడు. ఇలాంటి బాధ్యతలు ఆమెకు తెలియవు అని తనకి తాను సర్ది చెప్పుకుంది. భర్తకు మాత్రమే తెలుసు అని తన్ను తాను తక్కువగా భావిస్తుంది.

కూతురు మాధవి పెళ్ళి విషయంలో ఇవి ఆడవాళ్ళ పనులు అని కట్న కానుకలు మాట్లాడే పనిని పార్వతి ముందు పెట్టాడు. పెళ్ళాం ఏం చెబితే అది అన్నట్టుగా అందరి ముందు ప్రవరించేవాడు. బంధువులంతా అది నిజమని ఆమె గురించి తప్పుగా మాట్లాడారు.

కొడుకు రమేష్ పెళ్ళి కట్న కానుకల విషయంలో, భర్త రఘునాథరావు ఆశించిన అంత కట్నాన్ని బలవంతంగా ఒప్పించింది పార్వతి. లోపల బాధించిన భర్త కనీసం ఈ విషయాలలోనైనా తనను ముందు నిలబెడుతున్నాడని సంబరపడ్డది.

ఆడపడుచు సరళ ముక్కుసూటి మనిషి వదినని ప్రశ్నించింది. కట్నంలో నీ లాభమేంత అన్నది. అదేంటి నాదేమి లేదు అంతా మీ తమ్ముడిదే. అలా అడగడం వల్ల పార్వతి బాధతో కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఇన్నాళ్ళు ఆమె లోలోపల మదనపడుతున్నది అదే. "సరేలే బాధపడకు. సమయం వచ్చినప్పుడు కాస్త తెలివిగా ప్రవర్తించు. ఈ మగాళ్ళు మన శక్తినీ, యుక్తినీ మంచితనాన్ని, శరీరాన్ని, ఆలోచననీ అన్నింటిని వ్యాపార సరళిలో ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. మనమే తెలివిగా ప్రవర్తించాలి." (జానకీ బాల కథలు. 2013: 746). సరళ పార్వతికి పూర్తిగా అవగాహనలోకి వచ్చేలా చెప్పింది. పెళ్ళి కూతురి మేనమామ రెండు లక్షలు మాత్రమే ఇచ్చుకోగలం. మిగతాది పెళ్ళి తరువాత ఇస్తాం అని చెబుతాడు. ఇదే మంచి అవకాశం అని పార్వతి నవ్వుకుంటుంది. భర్త లోపలికి పిలిచి ఒప్పుకోవద్దు అంటాడు. బయట మాత్రం మా ఆవిడది పంతం. నాకేం లేదు అని వాళ్ళతో చెబుతాడు. పార్వతి అతను చెప్పినదానికి అంగీకరిస్తుంది. భర్త కోప్పడతాడు. పెళ్ళికి ముందురోజే రెండు లక్షల కట్నం అందజేశారు. పార్వతి ఆ డబ్బును జాగ్రత్త చేస్తుంది. పెళ్ళి రోజున పందిరిలో పెళ్ళి కూతురికి ఆ రెండు లక్షలు కానుకగా ఇచ్చింది. ఆ అమ్మాయి నాన్న డబ్బైనా అది ఆమెకే చెందాలి గాని మొగుడికి అత్తకి కాదని చెప్తుంది.

**యుద్ధం** కథ 2009 నాటిది. రాసినవారు ఇంద్రగంటి జానకిబాల. తండ్రి ఆక్సిడెంట్ వల్ల మరణిస్తాడు. భర్త చనిపోవడం వల్ల రేవతి తల్లి మంచాన పడుతుంది. బాధ్యతలన్నీ రేవతి నెత్తిపై

పడతాయి. కాలనుక్రమంలో తల్లి కూడా మరణిస్తుంది. తమ్ముడిని, చెల్లిని చదివించడంలో వాళ్ళ పిల్లలకు సేవ చేయడంలో తన జీవితాన్ని పూర్తిగా మరిచిపోయింది. ఆమె చేసే చిన్న ఉద్యోగం కోల్పోయింది. తమ్ముడి చెల్లి ఇచ్చే వందలు కూడా చీత్కారాలతో ఇచ్చేవారు. పక్కింటి పిన్నిగారు పార్వతమ్మ రేవతికి ఒక సలహా ఇస్తుంది. భాస్కరం మాస్టారు ఉన్నారుగా. ఈ మధ్యనే రిటైర్ అయ్యారు. నిన్ను పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాడు. ఆయనకేలాగు నెలకి పదివేలు వస్తాయి. ఇల్లు కూడ నీ పేరిట రాసేలా చేస్తాను అని తల్లిలా చెబుతుంది. "జీవితం ఒక పెద్ద వ్యాపార సంస్థ. రకరకాల వ్యాపార సంస్థలు ఇందులో నడుస్తూ ఉంటాయి. అందులో పెళ్ళి అనేది ప్రధానమైన వ్యాపారం. ఎన్నో లావాదేవీలు ఈ వ్యవహారంలో సాగుతుంటాయి." (జానకీ బాల కథలు. 2013: 657) భాస్కరంకు తన శారీరక అవసరాలు తీరుస్తూ, వండిపెట్టే భార్య కావాలి. సమాజం పరంగా వారిద్దరికీ శారీరక సంబంధం లేదని వచ్చిన అందరికీ కూర్చొబెట్టి చెబుతుంటాడు. స్త్రీలు ఎలా ఉండాలో ఎప్పటికప్పుడు లెక్చర్ ఇస్తుంటాడు. "ఈ దేశంలో స్త్రీకి వివాహం ఒక జీవనోపాధి. ఆమె బ్రతుకు గడవడానికి పెళ్ళి చేసుకోవాలి. భర్త పోషిస్తాడు. కూడూ, గుడ్డా, ఇల్లు, వాకిలీ ఇస్తాడు. దానికి ఆమె అతనికి చాకిరీ చేస్తుంది. సుఖాన్నిస్తుంది. పిల్లల్నికంటుంది పెంచుతుంది. కొట్టినా తిట్టినా నోరెత్తదు. బానిసలా పడుంటుంది." (జానకీబాల కథలు. 2013: 657). నలభై యేళ్ళ రేవతి భాస్కరం వల్ల గర్భవతి అవుతుంది. డాక్టరు రాజేశ్వరి రేవతికి చిన్ననాటి స్నేహితురాలు. భాస్కరం అబార్షన్ చేయించుకో నాకు నువ్వు, నీకు నేను చాలు అంటాడు. అతనికి కేవలం వండి వార్చి సేవ చేసే బానిస కావాలి. అందులో ఆయనకి పిల్లలు ఉన్నారు. భార్య మరణించిన పదేళ్లకు రేవతిని చేసుకున్నాడు. రాజేశ్వరి ఇచ్చిన చైతన్యం వల్ల పిల్లల్ని కంటాను అని ఖచ్చితంగా చెబుతుంది. భాస్కరం కూడా మాటల ద్వారా భయపెట్టే వ్యక్తి. కాని ఆమె మాటలు విని తగ్గి మాట్లాడతాడు.

*****

# అధ్యాయం-3

# వివాహం స్త్రీ పాత్ర

# అధ్యాయం-3

# వివాహంలో స్త్రీ పాత్ర

ప్రపంచవ్యాప్తంగా స్త్రీల స్థితి ఒకే విధంగా లేదు. కొన్ని దేశాలలో స్త్రీలకు పురుషులతో సాంఘిక సమానత్వం వస్తే మరికొన్ని దేశాలలో ఆర్థిక సమానత్వం మరియు సాంస్కృతిక సమానత్వం వచ్చింది. కొన్ని సమాజాలలో ఎటువంటి సమానత్వం స్వేచ్ఛ ఇవ్వని దేశాలు చాలానే ఉన్నాయి. పాశ్చాత్య దేశాలతో పోలిస్తే భారతదేశంలో స్త్రీ చాల వెనుకబడి ఉన్నది. స్త్రీ పురుషులలో, పురుషుడే అధికుడు అన్న భావన ఉంది. ఇందుకు కొన్ని కారణాలు ఉన్నాయి. సృష్టిలో మొదటగా పురుషుడు సృష్టించబడ్డాడు. అతనికి సహాయంగా స్త్రీని చేశారు. "తన జీవితాన్ని సుఖమయం చేసుకోవడానికి అతడు తన దేహాన్ని రెండు ఖండాలుగా చేసుకున్నాడు. ఆ రెండవ ముక్క స్త్రీ మూర్తిగా తెలిసి అతనికి అంతులేని ఆనందాన్ని కలిగించింది. ఇలా పతనంచేత ఏర్పడ్డారు కనుక ఆ స్త్రీ పురుషులిద్దరికీ పతి, పత్ని అన్న పేర్లు వచ్చాయి. పతి అంటే భరించేవాడని పత్నీ అంటే భరింపబడేదని అర్థాలు." (భారతనారి నాడూ – నేడూ 1975: 7) బైబిల్‌లో కూడా ఇలాంటి కథ ఉంది. ముందుగా 'ఆదాము' అనే పురుషుడిని సమస్త సౌకర్యాలతో చేశాడు. అతనికి వెలితిగా, అవ్యక్తమయిన బాధపడుతుంటే, ఆదాము గాఢ నిద్రలో ఉండగా అతని ప్రక్కటేముకను తీసి స్త్రీని చేశారు. ఇలా ప్రచారంలో ఉన్న కథల వల్ల పురుషుడు స్త్రీ కంటే అధికుడు అన్న వాదం వుంది. మహాభారతం ఆదిపర్వంలో ఇలా చెప్పబడింది. "గతకాలంలో స్త్రీలు యింటికే పరిమితమై, భర్తలమీద ఆధారపడేవారు కాదు. వారు స్వేచ్ఛగా తిరుగుతూ తమ యిష్టానుసారం ఆనందించేవారు. తమ భర్తలకు విధేయులుగా వుండేవారు కాదు. అయినప్పటికీ దీన్ని తప్పుగా భావించలేదు. అది ఆనాటి ఆచారం" (బుద్ధ ధర్మ సారం. 2009: 65). ఆనాడు ఇలాంటి స్వేచ్ఛ స్త్రీలకు దక్కింది. కాని అనుశాసనపర్వంలో వున్న స్త్రీ వర్ణన మరీ దారుణం. విదేహరాజైన జనకుని మనుమడు సుక్రతి ఇలా ప్రకటించాడు. "స్త్రీలు వారి జీవితంలో ఏ దశలోనైనా స్వేచ్ఛగా వుండటానికి అర్హులు కారని వేదాలు ఘోషిస్తున్నాయి. ఉన్నత కులంలో పుట్టి తగిన రక్షణలో వున్నవారు కూడా తమకు విధించిన పరిమితుల్ని దాటిపోవాలనే కోరుకుంటారు స్త్రీకంటే పాపపంకిలమైంది మరొకటి లేదు" (బుద్ధ ధర్మ సారం 2009: 65).

స్త్రీల పట్ల ఉన్న ఈ దృక్పథం మాత్రం మారలేదు. ఈ స్థితికి కారణం ఎవ్వరు? వారి యొక్క సమాజం. ఆదిమ కాలనికి, ఇప్పటికి ఆలోచనల్లో మార్పులు వచ్చాయి. కట్టుబట్లలో సడలింపులు కూడా కనిపిస్తాయి. కాని స్త్రీల పట్ల ప్రవర్తించే వైఖరిలో మాత్రం మారలేదు. ఆదిమ సమాజంలో ఉన్న స్త్రీకి ఆధునిక సమాజ స్త్రీకి ఎటువంటి భేదం లేదు. శ్రమ స్త్రీది, పెత్తనం పురుషుడిది. స్త్రీ పురుషుని అధీనంలో ఉన్న వస్తువు మాత్రమే. వస్తువుకు ఎలాంటి ఎమోషన్స్ ఉండవు. పూర్వం వంటపని ఆమె కర్తవ్యం. ఇంటిపని, వంటపని చేయటం వల్ల ఎటువంటి స్వంత నిర్ణయాలు తీసుకోలేని ప్రత్యేకమైన, బలహీనమైన వ్యక్తిగా చిత్రింకరించారు. భర్త కోసం, భర్త కుటుంబం కోసం శ్రమించాలి. వారి యొక్క ఆజ్ఞానుసారం మాత్రమే నడచుకోవాలి. ఆమె యొక్క తెలివితేటలు, ఇంట్లో కుటుంబాన్ని చక్కదిద్దుకోవడానికి పిల్లల్ని పెంచడానికి ఉపయోగపడాలి తప్ప ఉన్నతమైన స్థానాల్ని అధిరోహించడానికి కాదు. ఉన్నతమైన స్థానాల్లో ఉంటే పురుషుడు, సమాజం అంగీకరించదు. ఆడ వారికి మరియు మగవారికి అంటూ ప్రత్యేకమైన పనులు ఉన్నాయి. ఆడవాళ్ళు చేసే పనులు మగాళ్లు చేయరాదు. అలా చేస్తే వారిని అవమానిస్తారు. ఎగతాళి చేస్తారు. ఈ వివాహ వ్యవస్థలో స్త్రీకి ఎలాంటి వ్యక్తిత్వం ఉండదు. ఇష్టాయిష్టాలు ఉండకూడదు. పురుషలైన భర్త, తండ్రి, అన్న, పుత్రుని చేతిలో ఉంటాయి. ఏది చేసినా వీళ్ళ సమ్మతి లేదా అంగీకారంతో చేయాలి. పురుషుల అధికారాన్ని ఎదిరించిన స్త్రీలను సంఘం వెలేస్తుంది. తప్పుడు అభిప్రాయాలను సంఘం ఆపాదిస్తుంది. లైంగికమైన విషయాలలో కూడా స్త్రీకి ఎటువంటి స్వేచ్ఛ ఉండదు. పురుషుని కామాన్ని తీర్చే సాధనం స్త్రీ. పురుషుడికి సంపూర్ణ స్వేచ్ఛ, అధికారాలు ఉన్నాయి. భార్య ఎప్పుడు భర్తకు విధేయురాలై ఉండాలి. ఎలాంటి అధికారాలు అయినా భర్త జారి చేస్తారు. భార్య అనుసరించాలి. స్త్రీ పుట్టినప్పటి నుంచి చనిపోయేవరకు స్వాతంత్ర్యం ఎందులోనూ ఉండదు. చదువు విషయంలో ఎలాంటివి చదవాలో నిర్ణయించి పెట్టారు. పెళ్లికి సంబంధించి వ్యక్తులని ఎంచుకోవడంలో తండ్రిదే నిర్ణయం. తల్లి అయిన సలహాలు, సూచనలు ఇవ్వనేరాదు. కోపం ఆడవాళ్ళకు రాకూడదు. ఎప్పుడు మోహం మీద నవ్వుతూ, శాంతమూర్తిగా ఉండాలి. వేషధారణ కూడా అందరికి నచ్చేలా ఉండాలి. పెళ్ళికి ముందు తండ్రి, పెళ్ళి తరువాత భర్త బట్టల ఎంపిక వీరు చేస్తారు. స్త్రీల స్థితిని స్థూలంగా పరిశీలించినట్లయితే దీనికి కారణం కుటుంబం, మతం, మూఢవిశ్వాసాలు, సమాజం విధించిన

కట్టుబాట్లు మహిళ పురోగతిని సాధించకుండా చేస్తున్నాయి. వీటన్నటిని రెండు వర్గాల క్రింద చూస్తే ఒకటి పురుషుల అధిక్యత, రెండవ వర్గంలో సామాజిక ఆర్థిక దోపిడి కనిపిస్తుంది.

1. "సింగ్ రక్ష్ జయమానం మా ప్రమాంసం స్త్రీయంక్రణ్ (అధర్వ వేదం 2-3-23)
   పుట్టబోయే పుత్రున్ని రక్షించు. అతడిని పురుషుడిగా మాత్రమే పుట్టించు, ఆడదానిగా చేయకు.
2. "ప్రజాపతిర్నుంమతిం సినివాల్య చీక్లప్త్
3. స్రైయూష్ మన్యత్ర ధదుప్త్ మాసం ధదృహిం మ్ (అధర్వవేదం 6-11-3)
   ఓ దేవుడా నువ్వు గర్భాన్ని సృష్టించావు. ఈ గర్భం నుండి కుమారుణ్ణి ప్రసాదించు. నాకు బాలుణ్ణి ఇవ్వు, ఆడవాళ్ళు మరి ఎక్కడైనా జన్మిస్తారు.
4. పుత్ర విహినయైన తల్లి అదృష్టవిహీన (శతపథ బ్రాహ్మణం)
   కుమారుని కోసం ఆమె జీవితం కుటుంబం చుట్టూ ముడిపడి ఉంటుంది. పెళ్ళి సంతానం కోసమేనని, ముఖ్యంగా కుమారుని కోసమేనని అధర్వణవేదంలో ఉంది.
5. నవై శ్త్రైని సఖ్యాని సంథి సాలవృకాణాం హృదయాణ్యేతా: (రుగ్వేదం 10/ 95/ 15)
   స్త్రీ తోడేలు లాంటిది. మాహక్రూరమైనది. కాబట్టి ఆమెకు దూరముగా ఉండుము. ఏ పరిస్థితిలోను ఆమెతో స్నేహం మంచిది కాదు అని అర్థం.
6. తస్మా స్త్రీ యోని రింద్రియా ఆదామాదీరపి పాపాత్పుంశ ఉపస్థతరం వదాంతి: (యజుర్వేదం 6- 5- 8-2)
7. ఇంద్రశ్చదా తదబ్రవీత్ స్త్రీ యా అశాస్యం న: ఉతో అహం క్రతుం రధుమ్ (రుగ్వేదం 8-33-77)
   శూద్రులు, కుక్కలు, కాకులు స్త్రీలు ఒకే జాతికి చెందినవారు. సహజంగానే స్త్రీలలో సహజంగా పాప లక్షణం, పంచనా విధానం, చీకటి మూర్తీభవించి ఉంటాయి. కనుక వారిని దూరంగా ఉంచాలి. విద్యకు స్త్రీ అనర్హురాలు అని, ఆమెకు ఆలోచించే జ్ఞానం శూన్యం అని ఇంద్రుడు చెప్పినట్లు మంత్రంలో వివరించబడింది. పెళ్ళికాని కన్యల ప్రవర్తనను శంకించేది వేదకాలం. కూమార్తె వల్ల చాలా కష్టాలు వస్తాయి అన్న అపోహలు ఎక్కువగా ఉన్నాయి.
8. అరోహసూర్యే అమృతస్థ్యలోకం స్యోనం సతిభ్యోవహుతం కృణుత్వా:

అధర్వ వేదంలో స్త్రీని కేవలం స్తిరాస్థిగా నిర్దేశించారు. ఓ పురుషులారా ఈ ఫలప్రదమైన స్త్రీలో విత్తనాలు నాటండి. ఈ విషయాన్ని నారదుడు చర్చించినట్లు రుగ్వేదాన్ని ప్రస్తావించిన ఆత్రేయ పురాణంలో ఉంది.

9. భర్త దుర్వి నీతుపరుడైనను, వ్యభిచారినైనను, ఏ సద్గుణములు లేని వాడైనను, భార్య వానిని భగవంతునివలే పూజింపవలయును (మను 5-154).

   భర్తకు ఎలాంటి అవలక్షణాలు ఉన్నా, జీవితాంతం అతనిని భరించాలని మనుస్మృతి చెబుతుంది.

10. స్త్రీలు వారి భర్తల మాట అనుసరింపవలయును. ఇది వారి పరమ ధర్మము. (యాజ్ఞ వల్క్య 1-8)

11. స్త్రీకి వేరుగా యాగము కాని, క్రతువు గాని, ఉపవాసము గాని లేదు, భర్త సేవల వలననే ఉత్తమగతిని భార్య పడయగలదు (మను 5-145).

12. భర్త జీవించియుండగా ఉపవాసములు, వ్రతములు చేయు వనిత భర్త జీవితమును హరించుచున్నది, ఆమె నరకమున పడును. తీర్థకముల కేగిన స్త్రీ భర్త దములను, లేక శరీరమంతటిని కడిగి ఆ జలమును త్రాగవలెను. అంత ఆమె వుత్తమ గతినందును. (అత్రి 136-137)

13. భర్త లోకమునకు మించిన ఉత్తమ లోకము భార్యకు లేదు. భర్తకు అహితము గావించిన స్త్రీ మరణించినప్పుడు భర్తృ లోకమునకు బోజలదు. కావున స్త్రీలు భర్తకెప్పుడును అసంతుష్టిని గలిగింపతగదు. (వశిష్ట 21-24)

14. తండ్రి కుటుంబమును గూర్చి గర్వించి, భర్తయెడ అవిధేయతజూపు స్త్రీని జన సమూహము ఎదుట రాజు కుక్కలకు ఆహరముగా నిడవలెను. (మను 8-871)

15. భర్త మాట వినని స్త్రీ చేతి ఆహారము నెవడును తిన తగదు. అట్టి స్త్రీని వ్యభిచారిణిగా తెలియవలెను (ఆంగిరస – 69)

16. భర్త దుష్టవర్తనుడైనప్పడు, త్రాగుబోతైనప్పడును, రోగ గ్రస్తుడైనప్పడును వానిని తిరస్కరించిన భార్యకు విలువగల వలువలను. నగలను, ఇయ్యక మూడు మాసములు బహిష్కరంపవలెను (మను 10-8)

17. ఇయాం నారీ వతిలోకం వృణానాని పద్రక్ ఉవత్యా మర్త్య ప్రేతమ్, ధర్మ పురాణ మమపాలయంతీ తస్తైప్రజాం ద్రనిణాంచేహ ధేహి (అధర్వ వేదం 18-3-1)

భర్త చితితోపాటు సహగమనం చేయటం ఉత్తమమని ఈ శ్లోకం అర్థం(భావ వాహిని (హేతు వాద వ్యాసాలు) 1983: 6-11) పై నిర్వచనాలన్నీ మల్లాది సుబ్బమ్మగారి పుస్తకంలోంచి ఉదాహృతం.

18. స్త్రీ తన అందాన్ని గురించి, వయసు గురించి శ్రద్ధ తీసుకోకూడదు "అది కేవలం పురుషుడికి మాత్రమే హక్కు" (మనుస్మృతి 9/4)

19. స్త్రీ తన ఇంటిలో సైతం స్వతంత్రంగా ఇష్టము వచ్చిన వారితో గడపటం, నిషిద్ధం (మనుస్మృతి 5/147)

20. "స్త్రీ" – తుచ్ఛమైన కోరికలు– ఉగ్రరూపం – మోసం – ద్వేషము – అసూయ – చెడు నడత మూర్తింభవించిన స్వరూపం (మనుస్మృతి 9/17)

21. స్త్రీలు నిజాయితి లేనివారు – చెడగొట్టువారు – అత్యాశగలవారు – క్రూరమైన స్వభావం కలవారు (కౌటిల్యుడు నీతి దర్పణం 2/1)

22. స్త్రీలు విశ్వాసం లేనివారు (కౌటిల్యుడు నీతి దర్పణం 16/2)

పై నిర్వచనాలన్ని స్త్రీకి విముక్తి ఎప్పుడు? (పేజి– 4 –5) అనే పుస్తకంలోంచి ఉదాహృతం.

23. "గాలీ వెలుతురూ సోకకుండా మీ ఆడవాళ్లను జనానా కొట్లలో ఎందుకలా బంధిస్తారు? కోళ్ళగంపల్లో కుక్కితే కోళ్ళు సైతం ఉక్కిరిబిక్కిరవుతాయే, మరి మనుష్యులు మాట చెప్పేదేమిటి. స్వేచ్ఛ లేకపోతే ఎలాగ? ముందు తరాల వాళ్లు గొప్పవాళ్లు కావాలంటే ఇప్పటి ఈ ఆధారాలు మారవద్దా?" – గురజాడ లేఖలు పు.7

24. "స్త్రీలను మనం నలుగురి ఏదుటకూ తీసుకురాము. వారికి సమాజంతో ప్రమేయం లేకుండా పోతున్నది. మనలో మనకు ఐకమత్యము లేదు" - గురజాడ లేఖలు పు.122

25. "స్త్రీ శరీర సౌఖ్యం పొందడం గొప్పకాదు. ఆమె మేధాశక్తిని గ్రహించి రసానుభూతి పొందడం గొప్ప" - గురజాడ లేఖలు పు.139

26. "స్త్రీలు మేలుకోవాలి, ఎదిరించాలి. తిరగబడాలి. మానవత్వం ఆమెలో అధికం. ఆడది అబల కాదు" – గురజాడ సౌదామిని పు. 219

27. “ఇంట్లో పుట్టి, ఇంటికోసమే బతికి ఇల్లే కనిపెట్టుకొని ఉండిన ఆడపడుచులు ఇలా మట్టికొట్టుకు పోవలసిందేనా?” – శ్రీపాద, ఇల్లుపట్టిన విధవాడపడుచు

28. “అగ్రజాతుల విశేషమేమిటి? అగ్రజాతుల్లో కూడా స్త్రీ అంటే ఆటబొమ్మే కదూ! బానిసే కదూ?” – శ్రీపాద, కలుపుమొక్కలు

29. “విద్యలు అక్కర్లేదు. కాని ఆ విద్యలు నేర్చిన స్త్రీలు కావాలి” – శ్రీపాద, కలుపుమొక్కలు

30. “పశువులతో సాహచర్యం మాకు పరిపాటే” – శ్రీపాద, కలుపుమొక్కలు

31. “మనోవర్తా, నాకెందుదు. చాకిరీ చెయ్యడం కోసం పుట్టాను. ఎవళ్లు చేయించుకున్నా చేస్తాను. చేయించుకున్న వాళ్లు గంజినీళ్లు పోయాకపోతారా?” – శ్రీపాద, అరికాళ్లకింద మంటలు

32. “మనమేమో తోచినట్టల్లా చేస్తూ ఉండాలి. ఎదుటి వాళ్లు మాత్రము చచ్చినట్టు సర్దుకుపోతూ ఉండాలి. ఇదీ ధర్మం” – శ్రీపాద, షట్కర్మయుక్తా

33. “మా నాయన వెయ్యినూట పదహార్లు పారబోసి నాకు పెళ్లి చేసాడు కదా, మీ చేతికి కాఫీ కప్పు నేనందించనుటండీ?” – శ్రీపాద, షట్కర్మయూక్తా

34. “స్నేహం వల్ల కాని, జాతి వల్ల కాని స్త్రీ పురుషుడికి కొంచం స్వతంత్రమెచ్చిందా ఇంకా అతను తీసుకునే అధికారానికి అంతం ఉండదు” – చలం, ప్రేమ పర్యవసానం

35. “ప్రేమ లేక, సంతోషం లేక జీవితంలో ఇంటరెస్ట్ లేక తను ఏ బాధపడ్డా కరుణించేవారు లేక, ఇంక విధిలేక ఈ బండచాకిరీలో తన శక్తినీ, ద్వేషంలో తమ ప్రేమనీ, తిట్లలో తన ఆనందాన్ని సార్థకం చేసుకోవాలని ప్రయత్నిస్తుంది” – చలం శేషమ్మ పు. 104

36. “మనసులో రక్షణధీరత్వభావం కలిగిన నిమిషాన పురుషుడు స్త్రీ ప్రేమను అనుభవించగలిగినట్టు ఇంకెప్పుడూ అనుభవించలేదు” – చలం హాంపీ కన్యలు పు. 129

37. “ఈ పెళ్లి అనేది క్రమంగా ఎంత రోత అయిన వ్యవహారమై పోతోందంటారు? వాళ్లకి వాళ్లు పెళ్లిళ్లు చేసుకుంటే ఏదో దాని ఫలితాలు వాళ్లనుభవిస్తారు” – చలం, కళారాధన పు. 102

38. “అందముంటే మొగవాడిని భరించేటందుకు, బలముంటే మొగవాడికి చాకిరీ చేసేటందుకు, చదువుకుంటే మొగవాడికి పద్దులు రాసేటందుకు, సంగీతమొస్తే మగవాణ్ని

సంతోష పెట్టేందుకు... ఇంత అన్యాయం లోకమెట్లా భరిస్తుందో. ఆచారమనే బురదలో కుళ్లిపోయి నశించాయి మనవాళ్ల హృదయాలు" – చలం, భార్య పు. 95

39. "ప్రపంచంలో కాళ్ళు లేకుండా, కళ్ళు లేకుండా బతికే వాళ్లున్నారు. పుట్టింది మొదలు చచ్చేదాకా మంచంలో పడి తీసుకునే వాళ్లున్నారు. విధవత్వం అంతకన్నా ఘోరమైనది ఏమి కాదు." – కుటుంబరావు, ఒంటిస్తంభం మేడ పు. 277

40. గుంజకు కట్టేసిన పశువుకున్నంత స్వేచ్ఛ తనకూ ఉన్నది" – కుటుంబరావు, మళ్లీ పెళ్లి

41. "పెళ్లామన్న మనిషి కాపరానికొచ్చిన ఏ నెల రోజుల పాటో మొగుడికేసి కళ్లల్లో ప్రాణాలు పెట్టుకు చూస్తే అది ఆపేక్ష అనుకోండి. అదే సంవత్సరాల పాటు జరిగితే శుద్ధ మోసం అనుకోండి" – కుటుంబరావు, శీల పరిశీలన పు. 342

42. "పెళ్లాం కుక్కిన పేనల్లే పడి ఉండి, తన వ్యక్తిత్వాన్ని చంపుకుంటే భర్త ఆవిడతో పొరుపూ, పొచ్చెం లేకుండా కాపురం చెయ్యటం చూశాను. భర్త భార్య కాళ్లకి మడుగులొత్తుతుంటే సంసారం ప్రశాంతంగా జరిగిపోవడం చూసాను. భర్త జీవితాన్ని భార్య, భార్య జీవితాన్ని భర్త పంచుకుంటూ, ఇద్దరూ కలిసి సంసారాన్ని నిర్మించటం నేను చూడలేదు" – కుటుంబరావు ప్రేమ పెళ్లి, పు. 180

43. "వివాహమడకుండా సంతానం కనరాదా?

నాకు శాశ్వతమైన భార్య ఇష్టం లేదు" – కుటుంబరావు, స్వార్థబుద్ధి, పు.293

(తొలితరం తెలుగు కథా రచయితలు స్త్రీ సమస్యల చిత్రణ 2007:104-106) రజని గారి పుస్తకంలోంచి ఉదాహృతం.

మొదటి నుంచి నిర్వచనాలు గమనించినట్లయితే పుత్రుడికి గల అమితమైన విలువ కనిపిస్తుంది. అలాగే స్త్రీని దూషిస్తు, ఆ స్త్రీ అబ్బాయికి జన్మనివ్వకపోతే, ఆమె పుట్టుకకు విలువ లేదు. ఆ పుత్రుడు ఎదిగి ఒకరికి భర్త అయినప్పుడు, భార్యగా ఆమెప్పుడు అతని సేవలోనే ఉండాలి. అతనికి ఎలాంటి చెడు అలవాట్లు ఉన్న పూజించాలి. తండ్రి కుటుంబం పట్లగాని, భర్తపట్లగాని అవిధేయత చూపితే స్త్రీలు శిక్షింపబడతారు అని మనుస్మృతిలో ఉంది. స్త్రీలందరికి గల స్వభావాన్ని గురించి కూడా మనుస్మృతిలో చెప్పబడింది. వేదాల నుంచి మనుస్మృతి వరకు స్త్రీల పట్ల ఉన్న నిబంధనలకు మతాలు కారణాలు అనడానికి నిదర్శనం నిర్వచనాలు. ఇక ఆధునిక యుగంలోని నిర్వచనాలలో విప్లవాత్మక మార్పులు

కన్పిస్తాయి. స్త్రీకి ఆపాదించిన ప్రతిదానిని నిర్మూలించారు. ఆమెను వ్యక్తిత్వంగల స్త్రీగా గుర్తించి, వారికి స్వేచ్ఛ కావాలని పురుషులే అండగా నిలబడి, వారి తరపున వాక్యాలలో వాదించారు. వివాహ వ్యవస్థ భార్యగా ఆమె పట్ల జరుగుతున్న హింసని నిరసించి, పితృస్వామ్య పురుషుడిని పశువుగా తిట్టి, పెళ్ళి లేకుండా పిల్లలని కనలేరా, శాశ్వత బంధాలకు విముక్తి పలకాలని సమాజాన్ని ప్రశ్నించారు.

## 3.1. కన్య

పెళ్ళి చూపులు అనే కార్యక్రమం ద్వారా అమ్మాయిని చూస్తారు. ఆ అమ్మాయి పాతివ్రత్యం గురించి అన్ని రకాలుగా పరీక్షించి పెళ్లికి నిశ్చయించుకుంటారు. ఈ ఆధునిక కాలం ప్రభావం వల్ల యువతలో చాలా మార్పు వచ్చింది. ఇంతకుముందు అబ్బాయిలతో మాట్లాడడానికి భయపడేవారు. కాని ఇప్పుడు పాశ్చాత్య సంస్కృతి మూలంగా ధనికులైన అమ్మాయిలు అబ్బాయిలతో పబ్బులకు, డేటింగ్‌ల పేరుతో పెళ్ళికిముందే శారీరక సంబంధాలు ఏర్పడుతున్నాయి. అయితే శారీరక సంబంధాలు తప్పని చెప్పడం లేదు. అది వారి వ్యక్తిగత స్వేచ్ఛ. పెళ్ళి చేసుకునే ప్రతి అబ్బాయి అమ్మాయి పవిత్రంగా ఉండాలి అని కోరుకుంటాడు. చేసుకోబోయే వరుడు మాత్రం పవిత్రంగా ఉండాలని అనుకోడు. గ్రామాలలో అయితే ఇంటి చూట్టుపక్కల వారిని, బంధువుల ద్వారా వాకబు చేస్తారు. అమ్మాయిని గురించిన వివరాలు తెలుసుకుంటారు. అమ్మాయిల కన్యత్వాన్ని కాపాడటం కోసం, అమ్మాయిల తల్లితండ్రులు రకరకాల పద్ధతులను అమలు చేస్తారు. ముందుగా రజస్వల అయినా అమ్మాయిలని ఇంట్లోనే కట్టడి చేస్తారు. రాను రాను ఇంటి పనులు చేయిస్తూ, పెళ్ళి చాకిరికి సిద్ధం చేస్తారు.

అమ్మాయి పరిస్థితుల రీత్యా రేపుకి గురి అయితే ఆమెను ఎవ్వరు వివాహం చేసుకోరు. తల్లిదండ్రులు ఆ విషయాన్ని దాచి పెళ్ళి చేస్తే తప్పు. పెండ్లి అయిన రాత్రి కన్యత్వానికి పరీక్షకు గురవుతుంది. హిందువులలో అయితే మంచంపై తెల్లని వస్త్రాన్ని పరుస్తారు. కన్నేపొర చెరిగినప్పుడు, రక్తపు మరకలు వాటిపై స్పష్టంగా కనిపిస్తాయని. ఆ రాత్రి ఆమెకు ఇష్టం ఉన్న లేకపోయిన శోభనం జరగాల్సిందే. బలవంతంగా కుటుంబం కోసం వాటన్నింటిని భరిస్తుంది. కన్య పొర చిరిగిపోయింది. ఆమె పరాయి పురుషులతో శృంగారంలో పాల్గొంటుందని, అనుమానిస్తారు. ఇంటికి పరిమితం చేస్తారు. బయటికి వెళ్ళాలి అంటే భర్త అనుమతితోనే

బయట అడుగు పెట్టాలి. పురుషుడు ఇందుకు మినహాయింపు. భర్త ఎంతమందితోనైన వివాహేతర సంబందాలు కొనసాగించిన తప్పు కాదు. కొంతమంది వీటిని తప్పు అని చెప్పకపోగా, గొప్ప విషయాలు అన్నట్టుగా ఇతరులకి, మా ఆయన ఇన్ని చేసిన నేనంటే ఎంతో ఇష్టం ఇంటికే వస్తాడు. ఇలాంటి భ్రమల్లో బ్రతుకుతుంటారు. ఇందుకు కారణం ఆర్థికంగా అతనిపై ఆధారపడటం వల్ల. ఆమెకు కావలసిన అన్ని కొనిపెడితే చాలు అనుకుంటారు. ఇతరులతో సంబంధాలు కొనసాగించడం అతని గొప్ప లక్షణం అనని భావించే భార్యలు చాలామంది ఉన్నారు.

కన్యత్వాన్ని కాపాడే దిశగా ముస్లింలలో ఉన్న భయంకరమైన పద్ధతి సున్తీ. "ఆడపిల్లల జాననంగాన్ని కోసి కుట్టడాన్ని సున్తీ అంటారు" (మత పంజరంలో కన్య: 2008: 111). సున్తీ అంటే తప్పక చేయవలసిన క్రతువు అన్నట్లు ఆ పదాన్ని వాడుతున్నారు." ఇదే పద్ధతి అబ్బాయిలకు కూడా ఉంది. కాని రెండు పద్ధతులకు చాలా తేడా వుంది, మహిళ జననేంద్రియంలోని క్లైటోరిస్ అనే భాగాన్ని కత్తిరించడం సున్తీ. దీన్నే "ఫీమెల్ జెనిటల్ మ్యూటిలేషన్ (ఎఫ్ జి యమ్)"(WHO) అని పిలుస్తారు. సున్తీని ఏమి తెలియని బాలిక వయసులో కాని యుక్త వయసులో చేస్తారు. దీనివల్ల బాలికల్లో, మహిళలో ఎటువంటి ప్రయోజనం ఉండదు. సున్తీ చేసేప్పుడు, నాటు పద్ధతిలో అయితే కత్తి లేదా బ్లేడ్ వాడతారు. పూర్వం గాజు సీస ముక్కలతో కోసేవారు. యోని వెలుపలి భాగాన్ని కత్తిరిస్తారు. ఇలా కత్తిరించేటప్పుడు ఎలాంటి మత్తు మందు ఇవ్వరు, పూర్తి స్పృహలో ఉన్నప్పుడే చేస్తారు. జననేంద్రియానికి గాయం కావడం వల్ల తీవ్రమైన రక్తస్రావం కలగవచ్చు. మూత్ర విసర్జనలో సమస్యలు వస్తాయి, లైంగికంగా కోరికలు కూడా తగ్గుతాయి. అలాగే భర్తతో లైంగికంగా పాల్గొన్నప్పుడు తీవ్రమైన నొప్పి కలగవచ్చు. ప్రసవ సమయంలో కూడా ఇబ్బంది ఏర్పడి మరణాలు సంభవించవచ్చు. సున్తీ అయిన మహిళలు జీవితాంతం శారీరకంగా, మానసికంగా బాధపడతారు. ప్రపంచంలోని కొన్ని దేశాలు దీనిపై నిషేధం ప్రకటించి, నేరంగా చూస్తున్న దేశాలు(యూకే, ఆస్ట్రేలియా, బెల్జియం, అమెరికా, స్వీడన్, స్పెయిన్, డెన్మార్క్) భారతదేశం దీనిపై ఎలాంటి నిషేధం విధించలేదు.

ఇంత వేదన అనుభవించినప్పటికి ముస్లిం కుటుంబంలోని స్త్రీకి ఆంక్షలు ఎక్కువగా ఉంటాయి. ఇంటి నుంచి బయటికి వెళ్ళాలి అంటే బురఖా ధరించాల్సిందే. ఆకర్షించే బట్టలు వేసుకోకూడదు. పాత బట్టలను ధరించాలి. వీటితో సమాజం ఆంక్షలతోపాటు, మత గ్రంథాలు కూడా భర్తకు అనుగుణంగా నడుచుకోవాలి అని చెబుతున్నాయి.

స్త్రీ కథ 1964 నాటిది. రాసినవారు రంగనాయకమ్మ. ఇందులోని ప్రధాన పాత్రలు రుక్మిణి, విజయ. విజయ వాళ్ల ఇంట్లో కంటే ఎప్పుడు అత్త అని పిలిచే రుక్మిణి ఇంట్లో ఎక్కువగా ఉంటుంది. విజయకి పెళ్ళి అవుతుంది. భర్త హడావిడిగా రెడీ అయి బయటికి వెళ్తుంటాడు. ఏంటి అండి అంతగా రెడి అయ్యి ఎక్కడికి వెళుతున్నారు అంటుంది విజయ. అమ్మాయిని కలవటానికి అని చెబుతాడు. ఏంటండి వేళాకోళంగా ఉందా? అంటుంది. ఇందులో వేళాకోళం ఏముంది. చెప్పి వెళితే తప్పు కాదుగా అని ఆటపట్టిస్తాడు. ఆ సమయంలో తన చిన్ననాటి రుక్మిణి అత్త గుర్తుకు వస్తుంది. రుక్మిణి భర్త రోజుకొ ఆడదాన్ని, కంటికి నచ్చిన వారిని ఇంటికి తీసుకురావడం అలవాటు. విజయ చాలసార్లు అత్తను ప్రశ్నిస్తూనే వుంది. ఎందుకు అత్తయ్య నీకు బాధ అనిపించదా ఇలా రోజుకి ఒకరిని మామ తీసుకురావడం. తప్పేముంది ఆయన నన్ను బాగనే చూసుకుంటున్నాడు. ఇక్కడ బాగా చూసుకోవడం అంటే తిండి, బట్టకు లోటు లేకుండా అని. మగాళ్లు చేస్తే తప్పేంటి అంటుంది రుక్మిణి. మగడు కాబట్టి ఏమి చేసిన తప్పు కాదు. ఆడవాళ్ళకి మాత్రమే శీలం. రుక్మిణికి భర్త ఎలాంటి వాడైనా సంపాదించే వ్యక్తి. అతన్ని ఎదిరి ంచి తాను బ్రతకడం కష్టం. నాకేంటి నన్ను కూడా బాగా చూసుకుంటున్నాడు. నగలు చీరలు తెస్తున్నారు. భర్త వదిలేసిన స్త్రీ అంటే సమాజం విలువ ఇవ్వదు. ఆమెకంటూ ఎటువంటి ఆధారం ఉండదు, భర్తపై ఆధారపడి బ్రతుకుతున్న వ్యక్తి. నిరాయుధురాలిగా మిగిలిపోతుంది. వాటన్నింటిని భరించటం కంటే భర్తను భరించటం ఉచితమైనపని అనుకుని అతను నచ్చకపోయినా అతనితో జీవిస్తుంది. రుక్మిణి అతని పనులను చూసి చూడనట్టుగ బ్రతికేస్తుంది.

'మనీ' షి కథ 1991 నాటిది. రాసినవారు కృష్ణప్రియ. ఇందులోని ప్రధాన పాత్రలు సూరమ్మ, పెంటమ్మ, కామేశ్వరమ్మ, శ్వేత. పెంటమ్మ హాస్పిటల్‌లో నర్స్. ఈమె ఉన్న హాస్పిటల్‌లోనే కామేశ్వరమ్మ కూతురు శ్వేత నిండు మనిషి అవ్వడం వల్ల అడ్మిట్ చేసింది. తల్లి శ్వేతను బెదిరిస్తున్న మాటలు పెంటమ్మ వింటుంది. తన డ్యూటీ అయిపోవడంతో ఇంటికి వెళ్ళిపోయింది.

శ్వేతకి పెళ్లి అవ్వలేదు. పెళ్ళి కాకముందే ఇలా అయ్యినందుకు కామేశ్వరమ్మ అబార్షన్ చేయించడానికి చాలా ప్రయత్నించింది. కాని అప్పటికి 5 నెలలు అవ్వడం వల్ల పెద్ద ప్రాణానికి ప్రమాదం వల్ల ఇంత దాకా వచ్చింది. కామేశ్వరమ్మ కూడా ఇలాగే పెళ్ళికి ముందు బిడ్డను కన్నది. ఆ బిడ్డను పెంట కుప్పపై పడేసింది, ఆ బిడ్డనే పెంటమ్మ. ఇలా చేయడానికి కారణం పెళ్లికి ముందే బిడ్డను కనటం సమాజం తప్పుపడుతుంది. వివాహం అవ్వదు అన్న కారణం కూడా. ఆ బిడ్డను ఎక్కడైనా పడేస్తే ఆమె వివాహం చేసుకోవచ్చు. సమాజంలో గౌరవంగా వుంటుంది. ఇలానే శ్వేతను చెయ్యమంటే, నా బిడ్డ నాకు ముఖ్యం, ఎవ్వరు ఏమనుకున్న బిడ్డను పెంచుతాను అని తల్లితో చెబుతుంది. గర్భం రావడానికి స్త్రీ పురుషులు ఇద్దరు కారకులు. స్త్రీది తప్పయితే పురుషునిది తప్పవుతుంది. కాని సమాజం స్త్రీనే నిందిస్తుంది. కామేశ్వరమ్మ ధనవంతురాలు. స్త్రీ పట్ల ఆర్థిక పరిస్థితులు బలంగా పనిచేస్తాయి. కామేశ్వరమ్మకు ఉన్న అభద్రత భావం శ్వేతలో లేదు. చైతన్యవంతంగా సమస్యను ఎదుర్కొని, పురుషుడు లేకపోయినా, బిడ్డను చూసుకుంటానని తల్లితో ప్రకటించిది. తల్లిని ఎదిరించి, సమాజాన్ని ఎదిరించి బిడ్డను కనాలనుకుంది. కామేశ్వరమ్మలో పితృస్వామ్య భావజాలం ఉన్నప్పటికి, చేసిన తప్పులను కప్పిపుచ్చి గౌరవంగా ఉండాలనుకుంది. వ్యవస్థను వ్యతిరేకించిన వ్యక్తి శ్వేత. బిడ్డకు కారణమైన వ్యక్తి గురించి ఆలోచించలేదు. తన బిడ్డ పట్ల బాధ్యతను, తన నిర్ణయాన్ని తల్లికి చెప్పింది.

ప్రయాణం కథ 1965 నాటిది. రాసిన వారు అబ్బూరి ఛాయదేవి. ఇందులోని ప్రధాన పాత్ర రమ. రాజారావు సుధాది పెద్దలు కుదుర్చిన వివాహం మొదటి చూపులోనే సుధాని మాత్రమే పెళ్ళి చేసుకుంటానని, పట్టుబట్టి ఇష్టంతో పెళ్ళి చేసుకున్నాడు. తనకు ఏ లోటు రాకుండా చూసుకుంటున్నాడు అని భర్త చేసే పనులన్నింటిని అంగీకరించకనే అంగీకరిస్తుంది. భర్త చేసే తప్పులని చూసి చూడనట్టు వదిలేస్తుంది. చాలసార్లు ఏవండి నేను అంటే మీకు ఇష్టం లేదా అని అడుగుతుంది. దానికి సమాధానంగా అన్నం వేరు, తినుబండారాలు వేరు. నేను వంద మందితో పోయినా నీ దగ్గరికే వస్తాను. నువ్వంటే అంత ప్రేమ అంటాడు. మీరు చేసినట్టుగా నేను చేస్తే మీరు ఒప్పుకుంటారా? అంటే కావలంటే నీకు నచ్చితే ఎంతమందితోనై వెళ్ళు అంటాడు. అందుకు సుధ చీదరించుకుంటుంది.

రైల్వే స్టేషన్‌లో కనిపించిన స్నేహితురాలైన రమని ఇంటికి తీసుకొస్తుంది సుధ. రామ, సుధ రాజరావు ఊరంతా తిరిగి సినిమా కబుర్లు చెప్పుకుంటూ నిద్రపోతారు. మొదటగా రాజరావు ఆ తరువాత సుధా కూడా లోపలికి వెళుతుంది. రమ మాత్రం కలలో విహరిస్తూ హఠాత్తుగా తన శరీరాన్ని ఎవరో అవహిస్తున్నట్టుగా ఉంది. ఎంత విదలించుకుందామనుకున్న ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. ఎంత అరిచినా ప్రయోజనం లేక మౌనంగా తన శరీరాన్ని అప్పజెప్పింది. చివరికి రమ సుధకి ఎలా చెప్పాలో అర్థం కాలేదు. సుధా మాత్రం నన్ను క్షమించు, నిన్ను కూడా ఇలా చేస్తాడు అనుకోలేదు. ఆ మాటలు విన్న రమకి సుధపై కోపం చిరాకు వేశాయి.

సుధ భర్త రాజరావు వ్యక్తిత్వం తెలిసినా అతని నుంచి దూరంగా ఉండే ప్రయత్నం చేయదు. అలాంటి మరో తప్పు రమ విషయంలో చేసింది. సమాజంలో రమలాంటి వాళ్లకి వివాహం అవ్వటం కష్టం. రాజరావు చేసిన తప్పు వల్ల జీవితాంతం శిక్షను అనుభవించేది రమనే. చాలామంది జీవితాలను ఆదుకున్న సుధ భర్తకు బుద్ధి చెప్పాల్సింది పోయి రమను క్షమించమని కోరుతుంది. అంటే సుధ కూడ పరోక్షంగా భర్తను ప్రోత్సహించినట్టు ఉంది. సుధా జీవితం పట్ల ఉన్న స్వార్థం తప్ప, రమలాంటి ఎంతోమంది ఆడవాళ్ల జీవితాలను నాశనం చేస్తున్నాడన్న స్పృహ లేదు. రమ కూడా తన తప్పుగా భావించి అక్కడి నుంచి పారిపోవాలని అనుకుంటుంది. కాని పోలిస్ కంప్లయింట్ ఇవ్వాలని అనుకోదు. రమ చెయ్యకపోవడానికి కారణం చట్టాల పట్ల అవగహన లోపం. వ్యవస్థ పట్ల అపనమ్మకం. ఆమె రేప్‌కి గురియైన విషయం బయటికి తెలియడం వల్ల, ఆ కుటుంబాన్ని ఆమెను వెధిస్తారు. అందుకే రమ అక్కడినుంచి మౌనంగా వెళ్లిపోయింది.

## 3.2. అందం

అందం అనేది సహజంగా తల్లితండ్రులు మరియు వారి పూర్వీకుల జీన్స్ ప్రభావం వల్ల కొంతమంది చామన ఛాయ రంగులో గాని, మరి కొంత మంది ఎరుపు రంగులో జన్మిస్తారు. నిజంగా మనుషులు రంగుల్లో ఉండరు. మనకు మనము నలుపు తెలుపుగా నిర్ణయించుకున్నం. ఇది మనుషులందిరికి వర్తిస్తుంది. స్త్రీలు పురుషులకు. శారీరక దౌద్యన్ని బట్టి, బయటికి కనిపించే

రూపాన్ని బట్టి స్త్రీ పురుషులు వివక్ష ఎదుర్కుంటున్నప్పటికి, మహిళ శాతం ఎక్కువ. స్త్రీలు పెళ్ళి కోసం తయారుచేయబడిన వస్తువులు. ఆ వస్తువు యొక్క రూపాన్ని బట్టి ధరలు నిర్ణయించబడతాయి. ఈ వస్తువులను చిన్నతనం నుంచే చెక్కె ప్రయత్నం చెస్తారు. ఆమె యొక్క తల్లి తండ్రులు. వస్తువు తయారు చేయబడిన తరువాత, ఆ వస్తువును చూడటానికి పెళ్ళి చూపులు అనే కార్యక్రమం ఉంటుంది. అందులో అమ్మాయి పొట్టిగా ఉందని, అమ్మాయి నల్లగా ఉందని, పొడవుగా ఉందని, ఇవన్ని వారు స్త్రీలకు పెట్టిన బలహీనతలు. కనీసం ఆ బలహీనతలపై అమ్మాయిలకు అవగాహన లోపం వల్ల, తప్పు వారిదే అయినట్టు వారిని వారు నిందించుకుంటారు. ఈ నలుపు రంగులో పుట్టిన మహిళలు ఎక్కువగా వివక్షకి గురి అయి, తమను తాము తక్కువ వర్గం వారిగా భావతోనే పెరుగుతున్నారు. అప్పుడే పుట్టిన శిశువు శరీర ఛాయని బట్టి రంగు తక్కువ అంటుంటారు. పిల్ల నల్లగా పుట్టిందని చులకనగా మాట్లాడడం. ఆ అమ్మాయి తల్లి తండ్రులను, మీ పిల్లను అమ్ముకోవడం కష్టం. చిన్నతనం నుంచే ఆమె బరువు, బాధ్యతలను సమాజం గుర్తుచేస్తూనే ఉంటుంది. ముఖ్యంగా మహిళ అందచందాలను గురించి, అన్ని వయసుల వారు, అన్ని వర్గాలవారు వ్యాఖ్యానిస్తుంటారు. చిన్నతనం నుంచే ఆడపిల్లలను నల్లగా ఉన్నారని తక్కువ చేసి మాట్లాడడం వల్ల వారి, న్యూనత భావం ఏర్పడుతుంది.

**ఇదంతా నీకోసమే** కథ 1987 నాటిది. రాసినవారు రాధిక. స్త్రీలు వివాహం అయ్యాక, పిల్లల వల్ల మరియు హార్మోనల్ సమస్యల వల్ల లావు అవుతారు. పురుషాధిక్యత సమాజంలోని పురుషులు ఎప్పుడు స్త్రీలను అదుపులో ఉంచుకోవాలి అనుకుంటారు. అందులో ఒకటి భార్యల శరీరాన్ని ఎప్పటికప్పుడు కొందరు పురుషులు కంట్రోల్ చేస్తుంటారు. కారణం అతనిని ఎగతాళి చేస్తారోనని భయం. లైంగికంగా కూడా ఆమె ఎప్పుడు అతనికి ఆకర్షణీయంగా ఉండాలని. లతా భర్త ఎప్పుడు ఉద్యోగం వల్ల క్యాంపులకు వెళ్లేవాడు. ఒకరోజు తన సూట్ కేస్ లో జాకెట్ కనిపించింది. అది తెలిసినా లత మోహన్ ని నిందించింది. అతని నుంచి ఎలాంటి సమాధానం లేదు. ఆమెను కూడ సరిగా పట్టించుకునే వాడు కాదు. లతకి ఏమి చేయాలో పాలుపోలేదు. బయటికి వెళ్ళి బతికే దైర్యం లేదు. విడాకులు తీసుకోలేదు. ఈ బాధనంత స్నేహితురాలికి సలహా ఇవ్వమని ఉత్తరం రాసింది. ఒకనాడు భర్త నుంచి ఉత్తరం వచ్చింది. నువ్వు నీ శరీరాన్ని పూర్తిగా మర్చిపోయావు. అందం కూడా తగ్గుతుంది. నీ పక్కన నడుస్తుంటే అందరూ నవ్వుతున్నారు.

నువ్వు నాకు అక్కలాగా ఉన్నావు. నువ్వేప్పుడు లతా లగా, తీగలాగా ఉండాలి. ఇలా ఉంటే నచ్చదు. నీ అందంకోసం ఇలా నాటకమాడాను. నాకు ఎవ్వరూ లేరు ఇదంతా నీ కోసమే లేఖ సారాంశం. భార్య ఎప్పుడు భర్తలకు కోరికలు కలిగేలా ఉంటూ, వేరే వ్యాపకాలు ఉండకూడదని ఈ కథలోని భర్త ఉద్దేశం.

**అందాలరాశి మనసు కథ** 1966 నాటిది. రాసినవారు రంగనాయకమ్మ. ఇందులోని ప్రధాన పాత్రలు గోపాలం కోమలి. గోపాల్ నల్లగా ఉన్న కారణంగా తెల్లగా వున్న అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలి అనుకుంటాడు. ఇంట్లో వాళ్ళు ఎన్ని సంబంధాలు చూసిన అతనికి నచ్చదు. ఎందుకంటే వారంతా అతను ఊహించిన తెలుపులో లేరు. చివరికి తెలిసిన వాళ్ళ ఇంటికి వచ్చిన కోమలిని చూసి ఇష్టపడి పెళ్ళి చేసుకుంటాడు. కోమలి కూడా అందం తక్కువ ఉన్నవాడు అయితే ఎప్పటికి వదిలివెళ్లడు, పరాయి ఆడదాన్ని కోరుకోడు అని వివాహం చేసుకుటుంది. సమాజంలో అందం విషయంలో స్త్రీకి ఒక విధంగా పురుషునికి ఒక విధమైన భేదాలు ఉన్నాయి. తెలుపు రంగులో ఉన్నవాళ్లు అందమైన వారు నల్లగా ఉన్నవాళ్లు అందహీనులుగా నిర్ణయించింది. అందుకే గోపాల్ తెల్లగావున్న కోమలిని వివాహం చేసుకున్నాడు. కోమలి అందంగా లేని గోపాల్ తనని ఎప్పటికి వదిలి వెళ్లడు, తనని ఎన్నటికి నిర్లక్ష్యం చెయ్యడు అని చేసుకుంది. స్త్రీలకు ఎటువంటి ఆదాయం లేకపోవడం వల్ల, జీవితాంతం భర్తలకు నచ్చేలా బ్రతుకుతుంటారు.

**పెళ్లాన్ని ప్రేమిస్తా కథ** 1996 నాటిది. రాసినవారు ఆదిమద్యం రమణమ్మ. ఇందులోని ప్రధాన పాత్ర శారద. రవికి శారదకి వివాహం అవుతుంది. ఆమె చాల అందంగా ఉండటం వల్ల స్నేహితులకి, రవికి తెలిసిన ఎవ్వరికీ పరిచయం చెయ్యడు. ఇంట్లోనే ఉంచే ప్రయత్నం చేస్తాడు. ఇతరులతో ఏ విధంగాను మాట్లాడడానికి లేకుండా దారులన్ని మూసివేసాడు. ఇరుగుపొరుగు వారు మంచివారు కాదని, స్నేహితులు కూడ అదోలా చూస్తారని ఏవో కారణాలతో గదిలోనే ఉంచేవారు. శారదకి ఇంట్లో ఏదైన పని చేద్దాం అంటే పని వాళ్లు ఉండటం వల్ల అది అవ్వడం లేదు. శారద ఎన్ని రోజులని పుస్తకాలని చదువుతుంది. ఎన్ని రోజులని రేడియో వింటుది. రవిని బయటికి తీసుకెళ్లమని అడిగితే ఎప్పుడు పనుల్లో ఉంటాడు. ఒకరోజు శారద కోరిక మేరకు బీచ్‌కి తీసుకెళ్లాడు. రవి స్నేహితులు అనుకోకుండా అక్కడ కలిసారు. రవి చెప్పిన విధంగా

అయితే చెడ్డవాళ్లుగా కనిపించలేదు. స్వచ్ఛంగా మాట్లాడుతున్నారు. అక్కడే ఎక్కువ సమయం గడపాలని అనుకుంది. కాని రవి బలవంతంగా చిరునవ్వుతో శారదను అక్కడినుంచి తీసుకెళ్లిపోయాడు. శారద ఎవ్వరితోను ఎక్కువ మాట్లాడకూడదు. ముక్తసరిగా మాట్లాడాలి. రవికి పెళ్ళికి ముందు వేరే అమ్మాయిలతో సంబంధాలు ఉండేవి. అతడిలానే ఆమె ప్రవర్తిస్తుందన్న అతడు అపార్థం చేసుకొని ఇంట్లో బంధిస్తున్నాడు.

16 ఏళ్ళు కథ 1998 నాటిది. రాసిన వారు ఇంద్రగంటి జానకీ బాల. విమల అందంగా పుట్టడమే శాపమయ్యింది. ఏడో క్లాస్‌లోనే చదువు మానిపించారు. ఇంట్లోనే పెట్టేవారు. ఏటు పంపించేవారు కాదు. బయట ఉన్న పెళ్ళి ప్రపంచానికి ఆ ఇంట్లో ప పద్ధతిగా ఇంట్లో పెరుగుతున్న అమ్మాయి ఉందని తెలిసేలా చేసారు. అందంగా ఉండటం వలన ధనవంతులు ఆమెను కట్నం లేకుండా చేసుకుంటారని ఆశ. ఆమె ఇంట్లోనే ఉండటం, చదువు మాన్పించటం. ఏది అసహజమనిపించదు. తన చుట్టూ ఉన్న ఆడవాళ్ళు అలానే బతుకుతున్నారు కాబట్టి సహజంగానే తోచింది. స్నేహితురాళ్ల ఇళ్లకి వెళ్ళాలి అన్న ఆరేళ్ల తమ్ముడిని తోడు పంపేవారు కాని ఒంటరిగా ఎటూ పంపెవాళ్ళు కాదు. రఘురాంతో వివాహం అయ్యింది. ఉద్యోగస్థుడు. ధనవంతుడు. అందమైన భార్య ఉండటం అంటే స్టేటసులా భావించే వారి ఇంటికి వెళుతుంది. ఆమె దృష్టి ఎటు మళ్లకుండా భర్త, అత్త పరిరక్షణలో అక్కడ కూడ ఇంట్లోనే ఉండేది. “భర్త వెంట బొమ్మలా తయారై అటు ఇటు వెళ్తున్నప్పుడు ఎంత ఆనందంగా ఉండాలనుకున్నా అప్పుడప్పుడు మనసు తిరగబడేది. ఏదో బంధిఖానలో వున్నట్టనిపించేది.” (జానకీ బాల కథలు 2013: 589) పెళ్ళి అయిన నాలుగెళ్లకు తల్లి మరణిస్తుంది. అందుబాటులో భర్త ఉండడు. ఆమె ఒంటరిగా వెళతాను రైలు ఎక్కించండి అనాలన్నా భయంతో నోరు నొక్కెసుకుంటుంది. అందుకు అత్తగారు కూడా “వంటరిగా వెళ్ళడం ఆడవాళ్ళకి మంచిది కాదు”( జానకీబాల కథలు 2013: 589). ఇలాంటి మాటలతో ఆడవాళ్ళని భయస్తులుగా మారుస్తారు, ఒంటరిగా వెళితే ఏ అఘాయిత్యం జరుగతుందోనని భయం వాళ్ళలో ఉండిపోతుంది. వారి వయసుతోపాటు భయం పెరుగుతుంది. స్నేహితురాలు రమణి విమల చూడడానికి వస్తుంది. ఆమెకు ధైర్యం చెబుతుంది. ఆత్మస్థైర్యం ఇస్తుంది. “మనం బయటికి వెళ్ళినంత మాత్రాన ఏమి అయిపోము” (జానకీబాల కథలు. 2013:590). విమల ఫ్లవర్ ఎగ్జిమిషన్ వెళ్లాలి అనుకుంది. ఆమె వయసు పెరిగిన

తరగని అందం వల్ల కొడుకైన పద్నాలుగేళ్ల కొడుకును తోడు తీసుకెళ్ళమంటాడు. ఆమె "నేనొక్కర్తెను ఫ్లవర్ ఎగ్జిమిషన్‌కి వెళ్ళగలను, నేను వెళ్తాను" (జానకీబాల కథలు 2013:591) ఆమె చేసిన ప్రకటనకి, ధైర్యానికి అందరూ ఆశ్చర్యపోతారు.

**అందిన అందాలు** కత 2000 నాటిది. రాసినవారు విజయలక్ష్మి రామకృష్ణన్. పేదింటి అమ్మాయి కమల. ఒక పెద్ద బిజినెస్ మాన్ పత్రికల ద్వారా అందమైన అమ్మాయి కావాలని ప్రకటన. అందులో ఆమె సెలెక్ట్ అయి అతనిని పెళ్ళి చేసుకుంది. కాని అతను ఎప్పుడు ముభావంగా ఉంటాడు. కమల ఆర్థిక పరిస్థితి మారి ధనవంతురాలు అయ్యింది కాని ప్రేమ దొరకని పేదరాలు.

**ఎత్తు** కథ 2004 నాటిది. రాసినవారు పాటిబండ్ల రజని. ఇందులో స్త్రీ పాత్ర వాసంతి. ఈమె తండ్రి పోలిక ఎత్తుగా జన్మించింది. తాను నాన్న పోలికని మురిసిపోయేది. "ఎత్తు కేవలం మగవాళ్ల అర్హత అని తెలియని వాసంతి" (పాటిబండ్ల రజని 2004:57) కాని ఎత్తుగా పుట్టడం వలన అమ్మ ప్రతి విషయంలో గుర్తు చేసేది. వేసుకునే బట్టల దగ్గర నుంచి, తల్లి గొణుగుతుండేది. వాసంతికి స్కూల్లో, స్నేహితుల దగ్గర అవమానాలు ఎదుర్కొన్న ఆమె వంగి నడవటం మొదలుపెట్టింది. అది చూసిన డ్రిల్ టీచర్ నీ ఎత్తు ఉద్యోగాలకి మంచి అవకాశం ఎవ్వరూ ఏమన్న పట్టించుకోవద్దు అంటూ తనలో విశ్వాసం కలిగించింది. రోజు రోజు వయసు వల్ల ఎత్తు పెరిగిపోతుంది. పెళ్ళి చెయ్యమని సలహా ఇస్తుంది నాయనమ్మ. పదహారేళ్లకు వాసంతికి జితేంద్రతో వివాహం అయ్యింది. జితేంద్రకు తాను చెవుల దగ్గరికి రావడం సంతోషపడింది. మూడేళ్లలో ఇద్దరు పిల్లల తల్లి అయ్యింది. ఇప్పుడు తన వయసు 19. వాసంతి పెరుగుదల మళ్ళీ మొదలయ్యింది. భర్తకు తెలియనియ్యకూడదని జాగ్రత్తలు తీసుకుంది. ప్రతిరోజు తాను ఎత్తున్నాన్న బలహీనత వెంటాడుతూనే ఉన్నది. పరిష్కారం మాత్రం దొరకలేదు. జితేంద్ర విషయం తెలిసినా వాసంతిని ఏమి అనలేదు. కాని సమాజం తనని చులకన చూస్తుందన్న భయంతో పొడవుగా పెరగడానికి ఆపరేషన్ చేయించుకోవటానికి సిద్దపడ్డాడు. జితేంద్ర జేబులో ఆపరేషన్ సంబంధించిన స్లిప్‌ను చూసి షాక్ అయ్యింది. పిచ్చిదానిలా తల బాదుకుంది. తానే కాళ్లు విరగొట్టుకొవాలని బలంగా, అప్రయత్నంగా బండపై పడింది. హాస్పిటల్‌లో చేరినా వాసంతి కాళ్ళు విరగొట్టమని బ్రతిమాలుతుంది. డాక్టర్ ఇద్దరికి కౌన్సిలింగ్

ఇచ్చింది. దాంపత్యంలో ఇద్దరి మధ్య అపార్థాలు లేని, అర్థం చేసుకునే మనసుల ఉండాలని చెప్పి పంపింది. వాసంతి అలా బలహీనపడడానికి కారణం చిన్నతనం నుంచి తాను పడ్డ అవమానాల వల్ల కృంగిపోయింది. డాక్టర్ చెప్పిన మాటల వల్ల వాసంతి, జితేంద్ర ఆ సమస్య నుంచి బయటపడ్డారు. ఈ సమాజంలో ఎత్తుగా పుట్టడం వలన పెళ్ళి కాని యువతలు ఎంతోమంది ఉన్నారు.

**లోకంతీరు** కథ 2006 నాటిది. రాసినవారు ఇంద్రగంటి జానకి బాల. రాంబాబుకి 30 యేళ్ళు నిండాయి. పదేళ్ళుగా కనిపించిన అమ్మాయినల్ల ప్రేమిస్తూ వచ్చాడు. చిన్నతనం నుంచి సినిమా తారాలందరిని ప్రేమిస్తూ వారిలానే తనకు వచ్చే భార్య ఉండాలని అనుకున్నాడు. తల్లి శారదకి ఉండే నియమాలు వేరు. "ముందు జాతకం కలవాలి, ఆ తర్వతే పిల్లను చూడాలి అని నియమం పెట్టుకుందావిడ. ఇదీకాక పిల్ల అందంగా ఉండాలనేది ప్రథమ కోరిక. అయితే అందం విషయం కొడుకు చూసుకుంటాడు. కనుక తను ఐశ్వర్యం, జాతకం, కట్న కానుకలు గట్రా విషయాలు చూద్దామని తల్లి ఆరాటం" (జానకీబాల కథలు 788:2013). తండ్రి పరశురాంకి వీరిద్దరి తీరు నచ్చేది కాదు. రాంబాబు పెళ్ళి విషయంలో ఎలాంటి జోక్యం చేసుకునేవాడు కాదు. చూపించిన ప్రతి అమ్మాయికి ఏవో వంకలు పెడుతుండేవాడు. అలా ఐదేళ్లు గడిచిపోయాయి. బంధువులు, స్నేహితులు చులకనగా మాట్లాడటం వల్ల సంబంధాలు కూడా తగ్గిపోయాయి. అతని మీద అతనికే నిరాశ భావం నెలకుంది. శారద కూడ పది రోజుల్లో ఎలాగైనా పెళ్ళి చేయాలని నిశ్చయించుకుంది. ఇప్పుడు ఇక ఇద్దరికి ఎలాంటి షరతులు లేవు. అమ్మాయి అయితే చాలు అన్న రీతిలో పెళ్ళికి సిద్ధమయ్యారు. ఒక సంబంధాన్ని ఖాయం చేశారు.

### 3.3. శిక్షణ

కుటుంబంలోని స్త్రీలను చిన్నతనంనుంచే పురుషుల కంటే తక్కువగానే చూస్తారు. "తరతరాలకి పితృస్వామిక విలువలలో శిక్షణ ఇచ్చేది కుటుంబమే. స్త్రీ తక్కువదానిగా – ఇతరులకు సేవ చేసేదిగా వినయ విధేయతలతో లొంగివుండడం ఇక్కడే నేర్చుకుంటుంది. పురుషులు అజమాయిషి చెయ్యడం, స్త్రీలు ఆ అజమాయిషీకి లొంగివుండటం నేర్పేది కుటుంబమే"(స్త్రీవాద కథలు స్త్రీల జీవిత చిత్రణ 2007:9). ఆడపిల్లలకు యుక్త వయసు రాగానే

వంట వార్పు, పురుషులతో ఎలా మెలగాలో నేర్పిస్తుంటారు. పురుషులకి ఉన్న గౌరవం స్త్రీలకి ఉండకపోవడం వల్ల వారిని వారు కూడా తక్కువ శ్రేణికి చెందిన వారుగా చూసుకుంటారు. వారు అబ్బాయిగా పుట్టకపోవడం వారి తప్పుగా భావించేవారు. "ఆడపిల్ల అణకువగా ఉండాలి. ఇంటిపనిలో తగిన శిక్షణ పొందాలి. సహనంగా శాంతంగా వుండాలి. పెద్దగా మాట్లాడకూడదు, నవ్వకూడదు. ఏడవను కూడా ఏడవకూడదు. ఉత్సహంతో ఉరుకులు, పరుగులు తీయకూడదు. ఇలా విధి నిషేధాల రూపంలో ఆడపిల్లలకు స్వతంత్రమైన ఆలోచనలే పెరగకుండా చేస్తుంది కుటుంబం." (స్వాతంత్ర్యనంతర భారతదేశం స్త్రీల స్థితీ గతీ 2005:3)

"స్త్రీల శక్తి యుక్తుల్ని సమర్థవంతంగా ఉపయోగించనంత కాలం, ఏ సమాజం స్వేచ్ఛ పొందినట్లు కాదు, ఏ దేశం అభివృద్ధి చెందినట్లు కాదు. ఆర్థిక విషయాల్లోనూ, ఉపాధి రంగంలోనూ కూడా ప్రపంచం మొత్తమ్మీద స్త్రీల పట్ల వివక్ష కొనసాగుతోంది. దీన్ని తుదముట్టించందే ప్రగతి అసాధ్యం"– జస్టిస్ కృష్ణ అయ్యర్ (వనిత– వర్తమానం 1997:211) ఉదాహృతం.

స్త్రీ శరీరంలో నియంత్రణ బాల్యం నుంచి ఉంటుంది. కళ్ల దగ్గర నుంచి కాళ్ల నడక వరకు అన్ని ట్రైనింగ్ ఇస్తారు. కళ్ళు వేటిని చూడాలి వేటిని చూడకూడదు. కళ్ళు కూడ భర్త, లేదా అన్న పురుషుడి నియంత్రణలో ఉంటాయి. ఓల్గా "కళ్ళు"(1998) ఒక పాప ప్రతి చోట తన అస్తిత్వాన్ని నిలబెట్టుకునే ప్రయత్నాలన్ని కుటుంబం విఫలం చేస్తుంది. గొడవ అయినప్పుడు అమ్మ, వదినే ఏడుస్తారు. ఆడపిల్లలకి వెంటనే కన్నీళ్ళు రావలిట అమ్మ చెప్పింది. కళ్లముందు ఏమి జరిగినా పట్టించుకోకూడదు. అలా పట్టించుకున్న కల్యాణిని కొట్టాడు వాళ్ల నాన్న. ఇంట్లోనే ఉంటూ చిన్న చిన్న విషయాలకు భయపడుతూ పిరికి వాళ్లలా ఉండాలి. మొహంపై బొట్టు, గట్టిగా నవ్వని, హావభావాల్ని బహిరంగంగా పలికించని మొహమై ఉండాలి. ఇంట్లో తల్లి కూడ వీటికి వత్తాసు పలికి మరో బానిస స్త్రీని, పురుషుడికి కావలసిన స్త్రీని తయారు చేస్తుంది. తల వంచుకొని నడవాలి. రోడ్డుపై తల ఎత్తి చూడకూడదు. అలాగే స్త్రీ అవయవాలపై పెళ్ళి వల్ల పితృస్వామ్య పెత్తనం కనిపిస్తుంది. ఆడవారికి ముక్కుపడక తప్పనిసరి. ఓల్గా రాసిన "ముక్కుపుడక" రమకు ముక్కు కుట్టించడంలో చిన్నతనంలో మచ్చ ఏర్పడ్డది. దానికోసం తండ్రి ప్లాస్టిక్ సర్జరీ చేయిస్తాడు. తరువాత భర్త ఇష్టం మేరకు మళ్ళీ కుట్టించాలని చూస్తారు. అందుకు

రమ ఒప్పుకోదు. పెళ్ళి ఆగిపోయినా పరవలేదు అంటుంది. ఆమె ముక్కే అయినా భర్త ఇష్టానికి తగ్గట్టుగా ఉండాలి. ఆమె ఆనందం కంటే సమాజం, భర్త ఆనందమే ముఖ్యం. ఆడపిల్లల దృష్టి ఎప్పుడు అందం మీదే శ్రద్ధ వహించేలా చేసారు. వేరే ధ్యాస లేకుండా శిక్షణ ఇస్తారు. ఓల్గా రాసిన మరొ కథ నోర్ముయ్(1990) "నోర్ముయ్ – ఆడదానికంత నోరు పనికిరాదు" "ఆడదానివి నోరుమూసుకొని పడుండు"(ఈతరం కోసం కథా స్రవంతి ఓల్గా కథలు 1990:54) జానకి తరచూ వినిపించేవి ఈ మాటలు. చిన్నతనంలో అందరి మాటలు పడలేక మెప్పుకోసం మాట్లాడటం మానేసింది. తన ఊహాశక్తిని కోల్పోయింది. భర్త ఆ మౌనాన్ని భరించలేక తిట్టేవాడు. మాట్లాడటం మళ్ళీ ప్రయత్నించింది. బాగా మాట్లాడేది. భర్తకి నచ్చక నోర్ముయ్ ఇన్ని మాటలు నీకు అక్కర్లేదు అన్నాడు. దీన్ని బట్టి ఆమె కొంత వరకే మాట్లాడాలి. వాటికి పరిమితులు ఉంటాయి. పురుష అధికారం స్పష్టంగా కనిపిస్తుంది.

జడ ఎంత ఉండాలి ఏ వయసులో దాన్ని ఎలా ఉంచుకోవాలో చుట్టుపక్కల పెత్తనం. అలానే వారికి వారు అందంపై శ్రద్ధ పెట్టేలా చేస్తారు. జడ చుట్టూ వున్న ఆంతర్యాన్ని ఓల్గా సీతజడ అనే కథ రాశారు. పెట్టుబడిదారి వ్యవస్థలో స్త్రీలు ఎలా భాగం అయ్యారో వీటన్నింటిని తెలియకుండా పెంచి ప్రోత్సహించేది స్త్రీలే.

**మృణాళిని నవ్వింది!** ఈ కథ 1997 నాటిది. దోనేపూడి ప్రేమ్ దులారి. ఇందులోని ప్రధాన పాత్ర మృణాళిని. ఒక అమ్మాయి పుట్టగానే, ఆ ఇంట్లో వరుస అయ్యేవాళ్ళు ఉంటే బావ నీ కాబోయే భర్త అని, మామ నీ కాబోయే భర్త అని పిలుస్తుంటారు. పుట్టినప్పటి నుంచి ఇలా పేర్లు పెట్టడం వల్ల ఆ అమ్మాయికి భర్త అనగానే బావ, మామ గుర్తుకు వస్తారు. వేరే వాళ్లని భర్తలుగా ఊహించుకోలేరు. ఆ అమ్మాయి వయసుకు రాగా  అమ్మాయి అందంగా ఉండి కట్నం ఇస్తే చేసుకుంటారు, లేదా ఎక్కువ కట్నం ఇచ్చే అమ్మాయిని చూసి పెళ్ళి చేసుకుంటారు. అయినా మేనరికపు వివాహాలు లేదా రక్తసంబధికులని చేసుకోవడం వల్ల పిల్లలు మానసిక లోపంతో పుడతారు. ఇక కథలోకి వెళ్తే మృణాళిని తన స్నేహితులలో ఒకరు ఇష్టపడుతూ ఉంటారు. ఆ విషయాన్ని ఆమెతో చెప్పడానికి చాలా ఇబ్బంది పడుతుంటాడు. చివరికి నేను నిన్ను ప్రేమిస్తున్నా, అంటే నవ్వి నాకు పెళ్ళి ఎప్పుడో నిశ్చయమైపోయింది. "నేను పుట్టగానే మా బావతో నిశ్చయమైపోయింది" నవ్వు    అనగానే అతడు ఆ నవ్వుని జీర్ణించుకోలేకపోయాడు.

**అదొక చతుర్మాల భవంతి –** రోదన కూడ వ్యక్తికరించలేని స్త్రీ కథ 2001 నాటిది. రాసినవారు వై విజయలక్ష్మి. అత్తగారి హయంలోనే బ్రతుకుతున్న యువతి శశిరేఖ. ఆమె దృష్టిలో కోడలు అంటే "కోడలు అంటే దానికొక భాష్యం(వివరణ) ఉంది. అందరికంటే ముందు లేచి కళ్లాపి చల్లి అందరూ నిద్ర లేచేసరికి తలస్నానం, పూజ పునస్కారాలు ముగించుకొని ఇతర పనులకు సిద్ధం కావాలి. ఎవరేమన్నా పట్టించుకోరాదు. అభిమానం చంపుకోవాలి. అందరూ తిన్నాకే తినాలి. అత్తగారికి అన్ని పనులు కూర్చి వంట చేయాలి. మగవారు, ఇంటి పెద్దలు అందరి భోజనం ముగిసాకే ఇంటి కోడలు చివరికి తినాలి" శశిరేఖ భర్త శంకరం కూడ తల్లితండ్రులను వ్యతిరేకించే వ్యక్తి కాదు. బ్రాహ్మణ కుటుంబం కావడం వల్ల ఎక్కువ పద్ధతులు ఉండేవి. మడి కట్టుకొని వంట చేయాలి. పచ్చడి నూరేటప్పుడు కూడ ఒంటిమీద నూలుపోగు లేకుండ నూరాలి. అది పడకూడని చోట పడితే నొప్పిని భరించాలి. పనులన్ని ముగిసాక భర్త గదిలోకి ఏవ్వరు చూడకుండా వెళ్లాలి. పగలు భర్తతో మాట్లడకూడదు. శశిరేఖకు ఇద్దరు పిల్లలు నీరజ శైలజ. వారికి ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చిన "వర్జ్యం" చూసి మందులు వేసేది. కొన్నిసార్లు మందు వెయ్యడం ఆలస్యం అయినప్పుడు తల్లి శశిరేఖ మనసు తల్లడిల్లేది కాని ఆమె ఎప్పుడూ వ్యక్తపరిచేది కాదు. శశిరేఖను చూడటానికి వచ్చిన అన్నయ్యతో కూర్చుని కూడ మాట్లడటం తప్పు పట్టారు. అత్తగారు మగవారితో సమానంగా కూర్చుని మాట్లడటం ఏమిటని మందలించింది. అ తరువాత శసిరేఖ ఎవ్వరూ ఇంటికి వచ్చిన వారికి ఎదురుగా నిలబడి మాట్లడేది కాదు. లోపలి నుంచే సమాధానం ఇచ్చేది. కుటుంబం పెళ్ళికి ముందు తల్లితండ్రులు చేసే వివాహం తరువాత కూడ స్త్రీకి నింబధనలు ఎప్పటికప్పుడు మారుతునే ఉంటాయి.

**మంత్రనగరి** కథ 2002 నాటిది. రాసినవారు పి సత్యవతి. కథలో మరో కథ ద్వారా స్త్రీల తర తరాల అణచివేతని తెలియజేశారు. మొదటగా అనసూయ మరుగుజ్జు గల రెండడుగుల మనిషి. ఆ ఇంటి ఆచారం, పద్దతి ప్రకారం ఆడవాళ్ళు ఇంట్లో నుంచి బయటికి వచ్చేవాళ్ళు కాదు. చిన్నపిల్లలు వెళ్లడానికి కూడ ఇంట్లో గోడకు పడ్డ కనత నుంచి వచ్చే వేడిని, వెలుతురుని, అనసూయ ఆనందించేది. అలాంటి ఇంటికే ఇచ్చి పెళ్ళిచేశారు. భర్తని తల ఎత్తి కూడ చూసేది కాదు, ఆమెకి తల వంగిపోవడం కూడా కారణం. భర్త మాట దాటకుండా చెప్పుచేతల్లో ఉంటూ వణికిపోయేది. ఆమె పుట్టే కూతురు తనలాగ పుట్టకూడదని దేవుళ్ళకి మొక్కుకుంది. పొడవుగా

ఆరోగ్యంగానే పుట్టింది. తండ్రితో భయపడకుండా కళ్ళలో సూటిగా చూసి మాట్లాడేది. పట్టుబట్టి చదువులో చేరింది. ఇలాగే చదివితే తండ్రిని ఎదిరిస్తుందని, మాట వినకుండా తయారవుతుందని కూతురు చదువు మాన్పించాడు. ఎందుకు అని అడిగిన కూతురుని తలపై బలంగా కొట్టడంతో అనసూయ తల బాగా వంగిపోయింది. సూర్యరశ్మి లేక పెరిగిన అనసూయ చర్మం తెల్లగా పాలిపోవడం. ఎర్ర రక్తకణాలు లేక అవి చెమట రూపంలో బయటికి వచ్చేవి. మంచాన పడిన, కూతురు చదువు ఆగిపోయిన పలకను ఎప్పుడు పొట్టపై ఉంచుకునేది. తనకు పలక బలపం అంటే ఇష్టం. ఆ పలకతోనే మరణించింది. కృష్ణవేణి భర్త తలని సరిచేయాలని తలకి రెండు మేకులు కొట్టించాడు. ఆమెకి తల నొప్పి ఎక్కువవడంతో మర్చిపోవడానికి ముగ్గులు, డిజైన్స్ తెచ్చి నొప్పిని మరిపించేలా ఏవోకటి కొనిచ్చేవాడు. ఆమెలో ఉన్న అభ్యుదయ భావజాలం కూడా భర్తకు నచ్చదని అణచివేసేది. కృష్ణవేణి కూతురు ఝాన్సీని అలా పెంచకూడదు అని అనుకున్న విధంగానే కూతురుని పెంచింది. తండ్రితో ఎప్పుడు ఝాన్సీకి యుద్ధమే అయ్యేది. అతనెప్పుడు ఆడపిల్లలాగా ఉండమంటాడు. "ఆడపిల్లలాగ వుండడం అంటే ఏమిటి? అసలు ఆడపిల్ల అలా ఉండాలని ఎవరు చెప్పారు? ఆడ లక్షణాలంటూ ఏం వుండవు. అవన్నీ నువ్వు నా మీద రుద్దుతున్నావంతే. నేను అమ్మమ్మను, అమ్మనీ కాను"(ఈతరం కోసం కథా స్రవంతి 2015:48). తల్లికి ఉన్న మేకులని కూడ తొలగించింది. ఝాన్సీ కూతురు గీత సమయంలో ప్రవేశించిన పెట్టుబడిదారి వ్యవస్థను మిగతా అందరి ఆడవాళ్లను అందంవైపు మళ్ళించి మరల ఇంటికి పరిమితం చేయాలని వ్యవస్థ మార్చుకుంటుంది. గీత చెప్పే విషయాలు పట్టించుకోక అసలు మనకు జ్ఞానం ఎందుకు అనే స్థితికి చేరుకుంటారు. ఆ ఆడవాళ్లంతా అనసూయ, కృష్ణవేణి, ఝాన్సీ శవాలపై తొక్కుకుంటు పితృస్వామ్య వ్యవస్థకి లొంగిపోయినట్టు రచయిత్రి కథతో చెప్పారు.

స్లీపింగ్ పిల్ కథ 2008 నాటిది. రాసినవారు కల్పనా రెంటాల. ఇందులో ప్రధాన పాత్ర తులశమ్మ స్త్రీకి భర్తతో ఏ విధంగా ఉండాలో చిన్నతనం నుంచే ట్రైనింగ్ ఇస్తూ ఉంటారు. 14 ఏళ్లకే తులశమ్మకి వివాహం అయ్యింది. ఇంట్లో ఉన్న తల్లి మరియు అత్త భర్తతో ఎలా మెలగాలో చెబుతూనే ఉన్నారు. తులశమ్మ తన భర్త గదిలోకి వెళ్ళను. నాకు నొప్పిగా ఉందని చెబుతుంది.

తప్పు అలా అనకూడదమ్మ మీ ఆయనకు కోపమొసుంది. గదిలో ఉన్నప్పుడు ఏడ్వకూడదు. ఆయన చెప్పినట్టు వినాలి అని చెబుతుంది.

మీ అత్తగారితో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండు. మీ ఆయన మాటలకు ఎదురు చెప్పకు. మీ అత్తింటి విషయాలు ఎవ్వరి దగ్గర పంచుకోవద్దు. మాతో కూడా మీ అక్కను చూశావుగా, భర్తను ఒదిలి ఒక్కక్షణం పక్కకి వెళ్లదు. ఏ విషయం మాకు చెప్పదు. అది ఆడపిల్లల మంచి లక్షణం. అందుకే మీ నాన్నకి అదంటే అంత ఇష్టం. ఈ లాంటి తల్లిదండ్రులకు ఎన్ని చెప్పినా ఎలాంటి ప్రయోజనం ఉండదు. మీ ఆయనకు ఎదురు చెప్పొద్దు. ఆయనకు ఇష్టంలేని బట్టలు కట్టుకోవద్దు. ఎప్పటికి నీ మీద ప్రేమ తగ్గకుండా చూసుకో. ఇలా నువ్వు అన్ని చేయకపోతే మీ అమ్మ సరిగా పెంచలేదా అని అంటారు. భర్తను ప్రేమ తగ్గకుండా చూసుకోవడం అంటే వేరే స్త్రీ వైపుకు వెళ్లకుండా చూడడం.

### 3.4. చదువు (విద్య)

విద్య అనేది మానవునికి అవసరం. జ్ఞానాన్ని సంపాదించుకోవడానికి లేదా పెంపొందించుకోవాడనికి కావాలి. మానవులు అంటే స్త్రీ మరియు పురుషులు. ఇక్కడ ఇద్దరికి సమానమైన విద్య అందట్లేదు. స్త్రీలకు బాల్య వివాహాలు చేయటం వలన చదువుకు దూరం అవుతున్నారు. చదివినా స్త్రీలలో వారికి ఇష్టంలేని చదువులు. చదువులో కూడా వివక్షను ఎదుర్కొంటున్నారు. స్త్రీ చదవటం వలన అభివృద్ధికరమైన సమాజాన్ని చూడవచ్చు. స్త్రీలలో తల్లులకు పిల్లలతో అనుబంధం ఎక్కువ. తండ్రులతో పోలిస్తే తల్లి అక్షరాస్యులు అయితే చిన్నతనం నుంచే, పిల్లలు జ్ఞానవంతులుగా అవుతారు. పాఠశాలకు ముందే చదువుపై అవగాహన వల్ల విచక్షణులుగా ఉంటారు. కాని ఇప్పటికి గ్రామీణ ప్రాంతాలలో తల్లులకు అవగాహన లేక బాలికలకు వివాహం చేస్తున్నారు. 'ఆడపిల్ల పుట్టింది కేవలం వివాహం కోసమే' అన్న రీతిగా వారి పట్ల తల్లితండ్రులు వ్యవహరిస్తున్నారు. అక్షరాస్యతను అభివృద్ధి పరచటంకోసం ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టింది. 1901లో మహిళ అక్షరాస్యత, 1951–1956లో సామాజిక విద్య, 1976లో సంపూర్ణ అక్షరాస్యత, 1978–83లో జాతీయ అక్షరాస్యత, 1986 నూతన జాతీయ విద్యా విధానం, 1990లో సంపూర్ణ అక్షరాస్యత. స్త్రీ విద్యకు

కృషి చేసిన ఎంతోమంది మహిళలు ఉన్నారు. విద్యను ప్రోత్సహిస్తూ పాఠశాలలను నిర్మించినవారు కొందరైతే ఇంటినే పాఠశాలగా మార్చినవారు ఉన్నారు. కందుకూరి రాజ్యలక్ష్మి(1851-1910) స్త్రీ విద్య అనేమాట వింతగా అనిపించిన కాలంలో మేనమామ ప్రోత్సాహం వలన బడికి వెళ్ళి చదువుకున్నారు. ఆ జ్ఞానంతో స్త్రీలను ఆదరించారు. 1905వ సంవత్సరంలో శ్రీ విక్టోరియా బాలికా పాఠశాలను స్వగృహంలో స్థాపించారు. సుగ్రా హూమాయిన్ మిర్జా (1882–1958) ముస్లిం స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని వెచ్చించారు. 1919లో ఈమె రెండు పాఠశాలలను నెలకొల్పారు. ఆమె తన ఆస్తిలో ఎక్కువ భాగం తాను నెలకొల్పిన 'మదర్సా—ఎ-సఫాదారియా' అనే పాఠశాలకు ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వ సహాయంతో ఉర్దూ పాఠశాలగా మారింది. ఇందులో 1400 మంది బీద బాలికలు చదువుకునే అవకాశం ఉంది. కాన్ స్టన్ గిబ్స్(1900- 1984) హైదరాబాద్‌లో స్త్రీ విద్యను ప్రోత్సహించటానికి నిజాం దక్షిణాది నుంచి డిగ్రీ చేసిన మహిళలను ఆహ్వానించేవాడు. అలా గిబ్స్ కూడా వచ్చారు. అక్కడ పనిచేస్తూ పరదాల చాటున ఉన్న స్త్రీలను ఇంటింటికి వెళ్లి చదవడానికి కళాశాలకు ఆహ్వానించేవారు. హైదరాబాద్ ప్రాంతంలో చదివించటం కోసం తన జీవితాన్ని త్యాగం చేసారు. ఆమె ఇంటి పరిసరాలలో కూడా పిల్లలకు, పెద్దలకు విద్యకు సంబంధించిన పనుల్లో భాగం చేస్తూనే చదువు పట్ల ఆసక్తి కల్పించేవారు. ఇంటి ఆవరణలో మొదలైన పాఠశాల కొత్త భవనలతో కరుణ గార్డెన్ స్కూల్‌గా రూపొందింది. ఇక్కడికి వెళ్ళినా ఇంగ్లీషు నేర్పించేవారు. ఉస్మానియా విశ్వవిద్యాలయపు స్త్రీల కళాశాల వ్యవస్థాపక సభ్యులలో, నిర్మాతలలో ఈవిడ ఒకరు. మాసుమా బేగం( 1901-1990) నిజాం రాజ్యంలో గ్రాడ్యుయేట్ అయిన మొదటి మహిళ. గోల్నాకలో తన తల్లి స్థాపించిన అంజుమాన్ బాలికా ప్రైమరీ పాఠశాలను నడిపారు. ఉర్దూ భాషలో విద్యా బోధన జరిగేది. పిల్లలకు ఉచితంగా విద్య అందేది. వీరు చేసిన సాంఘిక సేవకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదును ఇచ్చింది. దుర్గాభాయ్ దేశ్ ముఖ్ (1909- 1981) 12 యేళ్ల వయసులోనే ఇంట్లో బడి తెరచి తెలుగు, హిందీ పాఠాలు నేర్పారు. పిల్లలకు వాటితోపాటు ఆట పాటలు ఉండేలా చూసుకునేవారు. జనంపల్లీ కుముదిని దేవి(1911) 1958లో స్థాపించబడిన "సేవ సమాజ బాలికా నిలయం" వ్యవస్థాపక సభ్యులలో కౌముదిని ఒకరు. ముగ్గురు బాలికలతో మొదలైన నిలయం అరవైమంది బాలికలతో

నడుస్తుంది. సూర్య దేవర రాజ్యలక్ష్మి(1914) 1936లో చేబ్రోలులో హిందీ పాఠశాలను ప్రారంభించి, అన్ని కులాల స్త్రీలకు హిందీ బోధించారు. స్త్రీల కోసం గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేసారు.

**పాము కప్ప** కథ 1988 నాటిది. రాసినవారు శశికళ. ఇందులో ప్రధాన పాత్ర రజని. సైన్స్ టీచర్ గోవిందం మాస్టారుకి టెన్త్ చదివే అమ్మాయి, ఇంటర్ చదివే అబ్బాయి ఉన్నారు. మాస్టర్ భార్యకి ఆరోగ్యం బాగలేకపోవడం వల్ల, ఇంట్లో పనులు అన్ని కూతురు రజనినే చూసుకుంటుంది. గోవిందయ్య ఎప్పుడు తల్లికి నీళ్ళు కాని, కాఫీ కాని ఇవ్వడం చూడలేదు రజని. అదే గోవిందయ్యకి ఏమాత్రం కొంచం ఒంట్లో నలతగ ఉన్నా, భార్య కాలు క్రింద పెట్టకుండా చూసుకుంటుంది. రజనికి పరీక్షలు దగ్గర పడడంతో పనుల ఒత్తిడి వల్ల సరిగా చదవలేకపోతుంది. ఎంత బాగా చదివినా ఆనందించని గోవిందయ్య, రజనికి మాత్రం డాక్టర్ అవ్వాలని కోరిక. ఆ రోజు ఆదివారం అవ్వడం వల్ల శేఖర్ ఇంట్లోనే ఉన్నాడు. క్రికెట్ ఆడటానికి కూడా వెళ్లలేదు. ఆ రోజు పనులు శేఖర్ చేసుకొమ్మని గోవిందయ్య దగ్గరికి వచ్చి చెబుతుంది. వినకూడనిది వినినట్టు, చూసావే నీ కూతురు చదువుకుటుందిటా, నేను నీ కొడుకు వండిపెట్టలాట, అని అవమానించాడు తండ్రి. వంట గదిలోకి వెళ్ళి ఏడ్చింది రజని. ఇంట్లో భార్య పనిచేయలేని స్థితిలో ఉంటే, కూతురు చదువుతోపాటు, వంట బాధ్యత తీసుకోవాలి. ఆడపిల్ల చదువును కేవలం పెళ్ళి కోసం అర్హత కావాలి అన్నట్టుగా చదివిస్తారు తప్ప, ఆమె ఇష్టాన్ని గౌరవించి, ప్రోత్సహించరు.

**సంకెళ్ళు కథ** 1993 నాటిది. రాసిన వారు ఆలూరు విజయలక్ష్మి. ఇందులోని ప్రధాన పాత్ర అన్నపూర్ణ. వివాహం ముందైనా, వివాహం తరువాత అయినా స్త్రీ తన ఉనికిని కాపాడుకోవడానికి ఇంట్లో అంతర్ యుద్ధం చేస్తూనే ఉండాలి. స్త్రీకి చదువుతోపాటు, ఇంటి బాధ్యతలు అనే సంకెళ్లతో బంధిస్తూనే ఉంటారు. ఆ బంధనాలను అధిగమించి ఉద్యోగం సాధించినా, ఆ ఉద్యోగానికి పురుషుల అనుమతి కావాలి. స్త్రీ చేసే ఉద్యోగం భర్త హోదా కంటే తక్కువదై ఉండాలి లేదా జీతం అయినా తక్కువై ఉండాలి. ఇవన్ని అనుకున్న విధంగా జరిగినా, ఉద్యోగం చేసే స్త్రీకి అదనంగా ఇంటి బాధ్యతలను తీసుకుంటేనే ఉద్యోగానికి అనుమతిస్తారు. స్త్రీలు ఉద్యోగం చేసే సమయంలో పురుషులతో స్నేహ సంబంధాలు పెట్టుకోరాదు. ఇన్ని భరించి

ఉద్యోగం చేసినా, భర్త నుంచి వచ్చే అనుమానాలకు బలి అవ్వాలి. ఇంచుమించు అలాంటి పాత్రనే అన్నపూర్ణ. భర్త సురేష్ చదువు విషయంలో అన్నపూర్ణ భార్యగా, స్నేహితురాలిగా ఎంతో సహకారం అందించింది. సురేష్ ఉద్యోగం వచ్చింది. ఇంటి బాధ్యతలు పూర్తిగా అన్నపూర్ణనే చూసుకునేది. బాధ్యతలతో పాటు చదువును పూర్తి చేసింది. భర్త సహకారం లేకుండానే మంచి ఉద్యోగం సంపాదించింది. నా సంపాదన మీ అందరిని పోషించడానికి సరిపోతుంది. ప్రత్యేకంగా నువ్వు ఉద్యోగం చేయక్కర్లేదు. నువ్వు ఇంటిని పిల్లల్ని చూసుకుంటే చాలు. "మీరు సంపాదించేది సరిపోవచ్చు. కాని నేను జాబ్ చేసేది కేవలం సంపాదన కోసం కాదు. నా ఆత్మశక్తిని పెంపొందించుకోవడానికి. నా శక్తి సామర్థ్యాలను రుజువు చేసుకోవడానికి. నా తెలివి తేటల్ని, ప్రతిభని ఈ సమాజానికి ఉపయోగించటానికి, నాకై గుర్తింపును పొందడానికి. నేను చెప్పిన ఇవన్నీ కేవలం మీ భార్యగా మిగిలిపోతే పొందలేనివి" (స్త్రీవాద కథలు 1993:111).

**ఓ పెళ్ళి కథ** 2000 నాటిది. రాసినవారు ఓల్గా. ఇందులోని ప్రధాన పాత్రలు ప్రసాద్, నిర్మల, దీప్తి, ప్రశాంత్. స్త్రీకి చదువు అనేది వివాహానికి సంబంధించిన అర్హతలా చూస్తున్నారు. కాని ఆమెకు ఆ చదువు వల్ల ఆర్థిక స్వాతంత్రం వస్తుంది. స్త్రీని చదివించటం వల్ల ఎన్నో రంగాల్లో అద్భుతాలు సృష్టించగలరు. అవగాహన ఉన్న తల్లిదండ్రులు కూడా పిల్లలను చదువు మధ్యలోనే మాన్పించి వివాహాలు చేస్తున్నారు. అమెరికా సంబంధం వచ్చిందని దీప్తికి పెళ్ళిచూపులు ఏర్పాటు చేశారు. పెళ్ళి కొడుకు లేకుండానే విజయవంతంగా పూర్తయ్యింది. రెండు మూడు రోజుల్లో పెళ్ళి అన్ని ముగించేసి అమ్మాయిని పంపామన్నారు. ప్రసాద్ నిర్మల సంతోషానికి అవధులు లేవు. ఆ సంబంధం గురించే మాట్లాడుకుంటున్నారు. "అదృష్టమేనండి – కాదా మరి – చదువా– ఇంకేం చదువండి. నెలలోపలే అమెరికా తీసుకెళ్ళిపోతారు. అక్కడేదన్నా కోర్స్ చేస్తే చేస్తుంది. అసలు ఆ అవసరం కూడా ఉండదనుకుంటా. అబ్బాయిది సొంత కంపెనీ బోలెడు సంపాదిస్తున్నాడు" (నూరేళ్ళ పంట 2000:345) ఇంట్లో పరిస్థితులను గమనిస్తున్న ప్రశాంత్ కాలేజి మానేస్తున్న తల్లితో చెబుతాడు. మొదట సరిగా పట్టించుకోని తల్లి నాలుగు రోజుల తరువాత అదే విషయాన్ని ప్రసాద్‌కి చెబుతుంది. ఇద్దరు ప్రశాంత్‌ని నిలదీస్తారు. చదువు ఎందుకు మానేస్తావని అడిగారు. అందుకు సమాధానంగా పెళ్ళి చేసుకుంటాను. అందుకు ఇద్దరూ చదువు పూర్తి అవ్వకుండా ఎలా చేసుకుంటావు? ఉద్యోగాలు గల అమ్మాయిలవి నా

దగ్గర ఉన్న  నెంబర్లు ఇస్తాను. తాను ఉద్యోగం చేస్తుంది. నేను అమ్మలాగా ఇంట్లో పనులు చూసుకుంటాను. మొదట కోప్పడిన ప్రసాద్‌కు ప్రశాంత్ ఎందుకలా ప్రవర్తిస్తున్నాడో అర్థం అయ్యింది. తన చెల్లి అయిన దీప్తి పెళ్లికి ఉన్న అభ్యంతరం ఏంటి అని అడుగుతాడు. అన్ని అభ్యంతరాలే, అతని వ్యక్తిత్వం తెలియకుండా చెయ్యడం ఇష్టం లేదు. ఆమె చదువు మధ్యలోనే ఆపెయ్యడం. "అమ్మా పెళ్లి ఆడపిల్లకే కాదు, మగ పిల్లలకి అవసరమే"(నూరెళ్ల పంట. 2000:348) దీప్తి అభిప్రాయం లేకుండా, అనే కారణాలు చెబుతాడు. మీరు అభ్యుదయ వాది అయి ఉండి ఇలా చెయ్యడం నచ్చలేదు నాన్న అని ప్రశాంత్ చెబుతాడు. ఇవన్ని విన్న ప్రసాద్, పెళ్లి విషయాన్ని దీప్తికే వదిలేద్దాం, తన అభిప్రాయాన్ని గౌరవిద్దాం. ఉదయాన్నే అన్నయ్యని నిద్రలేపుతుంది. అన్నయ్య నేను కాలేజికి వెళుతున్నా అని అంతటితో కథ ముగుస్తుంది. ఇలాంటి దృక్పథం ఉన్న కథలు చాలా అరుదుగా ఉన్నాయి. ఇందులో రచయిత్రి సమస్య పరిష్కారం స్త్రీ ద్వారా అయితే ఒప్పుకోరు. అందుకని పురుషుడు ద్వారా అభివృద్ధికరమైన మాటలను పలికించింది. పురుషుడు చెబితే స్త్రీలతోపాటు పురుషులు ఆలోచిస్తారు. అంగీకరించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**పడ్ నా యా మర్ నా** కథ 2005 నాటిది. రాసినవారు గీతంజాలి. నిషాత్ బేగం పదవ తరగతి డిస్టింక్షన్‌లో పాస్ అయ్యింది. ఆ చదువు కోసం తండ్రితో నిరాహార దీక్ష చేసి మరి చదువుకుంది. 10 తరువాత నిఖా చెయ్యాలని నిశ్చయించారు. తండ్రి నిద్ర మాత్రాలు మింగి చనిపోతానని బెదిరించాడు. పెళ్లి తరువాత కూడా చదువుపై ఆసక్తి తగ్గలేదు. అత్త మామల దగ్గర కూడా నిరాహారదీక్ష ప్రయత్నం చేసింది. భర్తని చదువుకుంటానని అడుగుతుంది. అతను అమ్మ నాన్నలతో మాట్లాడి చెబుతానంటాడు. అందుకు తల్లితండ్రులు అంగీకరించలేదు. ఆ విషయంపైన తినకుండా రెండుసార్లు నిషా ఆసుపత్రి పాలయ్యింది. నిషా తల్లితండ్రులకు రఫీ తలాక్ ఇస్తాడన్న భయం ఎక్కువైంది. రఫీ తల్లితండ్రులు కూడా నిషా తల్లితండ్రులను బెదిరించారు. కాని రఫీ కొద్ది రోజుల్లో దుబాయ్ వెళుతుండగా, మీ ఇంట్లోనే నిషాని పెట్టుకొని చదివించండి. దానికి సరిపడ డబ్బు ఇచ్చి, భార్య ఆసక్తిని గౌరవించి చదువుకు అనుమతిస్తాడు. రఫీలాంటి భర్తలు సమాజంలో అరుదుగా కనిపిస్తారు. చదువుకున్న భార్యలను ఉద్యోగం చేయనికుండా ఇంట్లో బంధించిన భర్తలు ఉన్న వ్యవస్థలో భార్య ఇష్టాన్ని గౌరవించటం విశేషం.

## 3.5. ఉద్యోగం

ఆధునిక మహిళ చదువుకొని ఉద్యోగం దాకా ఎదగగలిగింది అంటే ఆనందించదగ్గ విషయం. కాని ఎలాంటి ఉద్యోగం చేయాలో, ఎక్కడ చేయాలో అన్ని పురుషుడే నిర్ణయిస్తాడు. "శ్రామిక స్త్రీలు కూలిపని ద్వారా, చేతివృత్తుల ద్వారా సంపాదిస్తుంటే, మధ్యతరగతి స్త్రీలు కార్యాలయాలలో, కర్మాగారాల్లో ఉద్యోగాలు చేసి గడిపేస్తున్నారు. ఉన్నత కుటుంబీకులు స్వంత వ్యాపారాల ద్వారా ఆర్జన పరులవుతున్నారు. స్త్రీల సంపాదనపై, ఆదాయంపై, ఆస్తిపై ఆమెదే పెత్తనమని శాసనాలు రాజ్యాంగం చాటిచెప్తున్నాయి. శాసనాలు ఆ హక్కును, అధికారాని స్థీరికరించాయి కాని వాస్తవానికి అది విరుద్దంగా వుంది."(స్వాతంత్ర్యానంతర స్త్రీల చైతన్యం 1992:20). ఆర్థిక స్వాతంత్రపు హక్కు, తన హక్కుగా గుర్తించే స్థితిలో ఆడవాళ్లు లేరు. కుటుంబంలో భర్తకు చేదోడు వాదోడుగా ఉండటం కోసం ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగం చేసి వచ్చే డబ్బును స్వంత ఖర్చులంటూ ఏమి ఉపయోగించుకోరు. భర్త నుండిగాని, తండ్రి నుండి గాని, వారి ఉద్యోగం చేసిన డబ్బులు రవాణా ఖర్చులకు అడిగి తీసుకునేవారు. పితృస్వామ్య వ్యవస్థలో ఇంటిచాకిరి, భర్త పనులు, పిల్లల బాధ్యతలతో సతమతమవుతున్న స్త్రీకి ఉద్యోగం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇవ్వకపోగా భర్తల ఉద్యోగ పెత్తనం, ఉద్యోగ భారాన్ని మోయాల్సి వస్తుంది. చదువు భారాన్ని తగ్గించాల్సింది పోయి, మరిన్ని సంకెళ్ల ఉచ్చు స్త్రీల చూట్టూ చేరాయి. ఇందులో భార్య భర్తల మధ్య ఎక్కువ శాతం యజమాని బానిసలా సంబంధం. అందువల్ల పురుషులు స్త్రీ బానిసకి సంబంధించిన ప్రతి హక్కును కాలరాస్తాడు. ఉద్యోగం మాన్పించగలడు, లేదా ఉద్యోగం ద్వారా వచ్చే జీతాన్ని, ఆమె జీవితాన్ని అనుభవించగలడు.

**వర్కింగ్ వైఫ్** కథ 1993 నాటిది. రాసినవారు కె రామలక్ష్మి. ఇందులోని ప్రధాన పాత్రలు శాంత కృష్ణమూర్తి. ఉద్యోగం చేస్తున్న శాంతకు ప్రమోషన్ వస్తుంది. ప్రమోషన్ వచ్చిన ఆనందం కంటే భర్త కంటే హోదా పెరిగిందని, భర్త నుంచే వచ్చే సమస్యల గురించి భయపడుతుంది. ప్రమోషన్ గురించి భర్తకు చెప్పగానే, ప్రతి పనిలో ఆమెను అవమానించటం మొదలుపెట్టాడు. అతని దృష్టిలో ఆమె తక్కువ పొజిషన్‌లో ఉండాలి. ఆ విచిత్ర పరిస్థితి సంఘర్షణకు గురై అతని నుంచి అవమానాలు ఎదుర్కొంటూనే ఉండేది. కుటుంబంలో పురుషులను ఆడవారి కంటే ఎక్కువని, అన్నింట్లో బలవంతులనే భావజాలాన్ని పెంచి పోషిస్తారు. అందుకనే భార్యలను కూడా

అతనికంటే తక్కువగా ఉండాలని కోరుకుంటాడు. అవి జరగనప్పుడు ఆ ఈగోని తృప్తి పరచుకోవడానికి ఆమెను దూషిస్తారు, అవమానిస్తూ మానసిక హింసకి గురి చేస్తారు.

**నాకు ఓ మనసుంది** కథ 1999 నాటిది. రాసినవారు వాసా ప్రభావతి. ఏ సమాజంలోనైనా ఆడవారిని కనీసం మనుషులుగా కూడా గుర్తించటం లేదు. స్త్రీలను ఇంట్లో పనిచేసే మిషన్లుగాను, కుటుంబ సభ్యులకు సేవకురాలిగాను చూస్తారు. విశాలి బి.ఎ పాసయ్యింది. ఉద్యోగం చెయ్యాలని కోరిక. తన అభిప్రాయాన్ని తల్లిదండ్రులకు తెలియజేసింది. అందుకు వాళ్ళు అంగీకరించలేదు. పెళ్ళి చెసేసారు. భర్తైనా అర్థం చేసుకుంటాడని ఉద్యోగం చేస్తానండి అని అడుగుతుంది. నీకు ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదు. అన్ని కొనిపెట్టడానికి నేనున్నాను అంటాడు. ఇద్దరు పిల్లలు అయినా ఆమె కుటుంబంలో మార్పు రాలేదు. సాయంకాలం విశాలి పిల్లలకు ట్యూషన్ బాగా చెప్పటం చూసి, చుటుపక్కల నివసించే వారంతా బలవంతంగా డబ్బులిచ్చి, మా పిల్లలకి కూడా చెప్పండి అన్నారు. ఆమె ట్యూషన్ చెప్పే స్థాయి నుండి, బేబి కేర్ సెంటరు నడిపే స్థాయికి చేరుకుంది. ఇవన్ని గమనించిన చుట్టుపక్కల ఉన్న హైస్కూలు వాళ్ళు గెస్ట్‌గా విశాలిని పిలుస్తారు. ఆమెకి దక్కిన గౌరవాన్ని చూసి తల్లితండ్రులు, అత్త మామ, భర్త సంతోషిస్తారు. ఆ మీటింగ్‌లో మాట్లాడుతూ, తాను ఉద్యోగం చేయడానికి ఎదుర్కొన్న సమస్యలను వివరించి చెబుతుంది. ప్రతి ఆడవారికి మనసుంటుందని, వారికి నచ్చిన పనులు చేసుకునే స్వేచ్ఛ ఇవ్వండి అని చెబుతుంది. అది విన్న విశాలి కుటుంబ సభ్యులు సిగ్గుతో తలదించుకున్నారు.

**జేబు** కథ 2000 నాటిది. రాసిన వారు పాటిబండ్ల రజని. ఇందులోని ప్రధాన పాత్ర పంతులమ్మ. ఈ కథలో ఆర్థిక స్వాతంత్రం లేని ఎంతోమంది స్త్రీలు కనిపిస్తారు. ఆ స్త్రీలు శ్రామిక దోపిడికి గురైనవారు. చిరకాలం భర్త అధీనంలో బ్రతుకుతున్న పనివారు నిజమైన కార్మికులు. ఈ కథలో కొన్ని పేర్లు వినబడతాయి. రైతులు పౌరులు. ఇవన్నీ మగవారిని ఉద్దేశించినవే కాని, ఆడవారికి కాదు అన్న భావన కథలో కనిపిస్తుంది. దసరా సెలవులకి ఇంటికి వెళ్ళి వచ్చిన పంతులమ్మ ఊరిలో దిగగానే ఎదురైన ప్రత్యక్ష సంఘటనలు కూలిలందరూ, ఉదయం నుంచి పనిచేస్తే, సాయంత్రం డబ్బులు తీసుకునేది మా మగాళ్లు. అలాగే పంతులమ్మ ఇంటి పక్కన ఉన్న జేబి రమణమ్మ కథ ఇందులో ఉపకథ. కోడల్ని తన పేరుమీద ఉన్న పొలాన్ని అమ్మి డబ్బు తెమ్మన్న

మామ, భర్త వేధించేవారు. ఆ పోరు పడలేక అమ్మడానికి నిర్ణయించుకుని అత్త సలహా అడుగుతుంది. “ఓసి పిచ్చిమొహమా చేతిలోది వదులుకుంటే కాళ్లు పట్టుకున్నా కలిసి రాదే. ఆపైన బికారివే”(నూరేళ్ల పంట 2000:433) అది విన్న భర్త ఆమెను గడప దగ్గర నుంచి తొయ్యడం వలన పడిపోయింది. ఇవన్నీ సంఘటనలు చూస్తున్న పంతులమ్మకి తన జీవితం గుర్తుకి వస్తుంది. తన జీతంపై హక్కు కోల్పోయిన సంఘటనలు గుర్తుకు వచ్చాయి. తమ్ముడి బలవంతాన చిట్‌ఫండ్ కంపెనిలో చిట్ కట్టింది. ఆ చిట్ గురించి భర్తకి వివరించింది. “నువ్వు కట్టిన చిట్‌కు సరిపడా ట్యూషన్‌లు చెప్పి కట్టుకో. జీతంలో ఏమాత్రం తగ్గినా నేను సహించను గుర్తుంచుకో”(నూరేళ్ల పంట. 2000:433) ఆజ్ఞ జారి చేశాడు. జేబి రమణమ్మ మరణించింది. పంతులమ్మ కూడా ట్యూషన్ చెబుదామని నిర్ణయించుకుంది. పిల్లలతో పాటు స్త్రీలకు కూడా.

**గురితప్పని అస్త్రం** కథ 2002 నాటిది. రాసినవారు అశ్విని. రశ్మి తల్లితండ్రులు ఉద్యోగస్తులు. రశ్మి తల్లి శారద. పెళ్ళిలో చైతన్య ఉద్యోగం, అతని ప్రవర్తన నచ్చి, రశ్మి అభిప్రాయంతో ఇద్దరికి పెళ్ళి చేశారు. చైతన్యకు మంచి ఉద్యోగం పుణేలో రావడంతో, రశ్మి చేస్తున్న ఉద్యోగానికి రాజినామా చేసి అతనితోపాటు వెళ్ళింది. ఆమె ఇంట్లో ఖాళీగా కూర్చోలేక ఉన్న అన్నిటికి జాబ్ అప్లై చేయటం, కొన్ని ఇంటర్వ్యూ దాకా వెళ్ళి ఆగిపోవడం. చైతన్య పనిచేసే ఆఫీస్ సెంకండ్ ఫ్లోర్లో ఉద్యోగం వచ్చిందని భర్తకు చెబితే ఎలాంటి స్పందన లేదు. అక్కడ హెడ్ కూడా మానేయ్యటంతో ఆ ప్లేస్ రశ్మికి వచ్చింది. తల్లిదండ్రులు, అత్త మామలు సంతోషించారు. అతనికి ఇష్టం లేనట్టు ప్రవర్తనలో మార్పు కనిపిస్తుంది. నాలుగు రోజులు ఇంటికి వెళ్దాం అన్నాగాని నువ్వు వెళ్ళు అన్నాడు. తల్లికి వచ్చి విషయాన్ని క్లుప్తంగా వివరించింది. “చైతన్యకి నేనెందుకమ్మా? ప్రొఫెషనల్ యాంబిషన్ లేనివాళ్ళనే చేసుకోవచ్చు కదా. నాలాంటి వాళ్ళని, స్పష్టంగా చెప్పాక కూడా పెళ్ళి చేసుకోవడం ఎందుకు? నన్ను ఇబ్బంది పెట్టడం ఎందుకు? తనను ఒప్పుకోలేక అవస్థపడడమెందుకు?”. రశ్మి తల్లిని ప్రశ్నిస్తే “నీకు తెలిదేమో. ఇదో క్యాటగిరీ. వీళ్ళకి, చాలామంచి కుటుంబాల్లోంచి, బాగా చదువుకొని, మానసికంగా తనని “స్టిమ్యులేట్” చేసే అమ్మాయి కావాలి. ఆ అమ్మాయి వాళ్ళకే పరిమితం కావాలి. ఒకవేళ ముందు “ఉద్యోగం చేసినా ఫర్వాలేదు.” అనుకున్నా. వాళ్ళనుకున్న పరిధి దాటి, మీదకి వెళ్ళితే మాత్రం

బుట్టలోంచి పాము బయటికి వస్తుంది” (నవతరం కథలు 2002:24). రెండు కుటుంబాలకి చెప్పి వెళ్ళేసరికి చైతన్య రైల్వే స్టేషన్‌లో బుకేతో ఉంటాడు.

**మమకారంలో మచ్చలు** కథ 2000 నాటిది. రాసినవారు వాసా ప్రభావతి. ఇందులోని ప్రధాన స్త్రీ పాత్ర అర్చన. తల్లిదండ్రులు అప్పుచేసి కొడుకును చదివిస్తారు. ఆ కొడుకు పెళ్ళి చేసుకొని ఇంట్లోంచి వెళ్ళిపోయాడు. అతని స్వార్థం తప్ప తల్లిదండ్రుల గురించి ఆలోచించేవాడు కాదు. అర్చన మాత్రం అలా కాదు. కష్టపడి చదివి ఉద్యోగం తెచ్చుకుంది. తల్లిదండ్రులు పెళ్ళి చేసి పంపాలి అనుకుంటారు, నేను పెళ్ళి చేసుకుంటే ఏమయిపోతారు. కొద్దిరోజులు ఉద్యోగం చేసాక పెళ్ళి చేసుకుంటాను అంటుంది. అప్పులన్ని తీర్చి తల్లితండ్రులని సంతోషంగా చూసుకుంటుంది. సంతోష్ అనే బ్యాంకు ఉద్యోగిని పెళ్లి చేసుకుంటుంది. తల్లిదండ్రుల నుంచి ఇల్లు లాక్కుని, కొడుకు అమ్మేయాలని తన పేర రాయించుకుంటాడు. కొడుకు ఇంట్లో వాళ్ళు పనివాళ్ళలాగా మారిపోతారు. పనిచేయటం చేతగాదు ఇబ్బందిగా ఉంది అని చెప్పటంతో వృద్ధాశ్రమంలో వదిలేస్తాడు. ఈ విషయం తెలుసుకున్న అర్చన తనతోనే ఉంచుకోవాలని నిర్ణయించుకొంటుంది. అదే విషయాన్ని భర్తతోను చెబుతుంది. అర్చన అత్తగారు అందుకు అంగీకరించరు. అమ్మ మాటే నా మాట అంటాడు సంతోష్. అర్చన తల్లిదండ్రుల ఇంటికే వెళ్ళిపోయి ఉంటుంది. భర్త, అర్చనకి వచ్చే ఆస్తికి ఆశపడి అప్పుడప్పుడు ఇంటికి వస్తూ, వెళుతూ ఉండేవాడు. ఇక్కడ ఈమె ఇంత స్వతంత్రంగా ఆలోచించడానికి, నిర్ణయాలు తీసుకొవడానికి ప్రధాన కారణం ఆర్థికంగా నిలదొక్కుకోవడం. ప్రతి స్త్రీ ఉద్యోగాన్ని చేసినప్పుడు, ఎవరిమీద ఆధారపడకుండా ఇండిపెండెంట్‌గా బ్రతకగలదు.

**అన్నయ్ గారు** కథ 2004 నాటిది. రాసినవారు పాటిబండ్ల రజని. స్త్రీలు ఇంటి బాధ్యతలు భరించటానికి అన్నట్టుగా సమాజం నిర్మించింది. ఆ బాధ్యతలు స్త్రీలను జీవితాంతం పట్టిపీడిస్తూనే ఉంటాయి. వారికి వారు బయటపడితే తప్ప అభివృద్ధి రంగంలో ఆడవాళ్ళు చదువుల వల్ల ఉద్యోగాలు చేస్తున్నారు. కాని ఉద్యోగంతోపాటు, ఇంటి బాధ్యతలు అదనపు భారం. ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ఉద్యోగాలు చేస్తున్నప్పటికి వారి ఉద్యోగం నుంచి లభించిన అధికారాలు భర్త తీసుకుంటాడు. ఉద్యోగం చేస్తున్న సుధాకి, భర్త అనుమానాలు, పైగా ఉద్యోగం చేస్తుందని మాటలు అనడం. తోటి ఉద్యోగులందరిని అన్నయ్ గారు అని పిలవాలని భర్త పెట్టిన

నియమం. సుధా ఎక్కడున్నా అతను నిర్బంధించిన, నిర్ణయాల చుట్టునే ఉండాలి. వాటన్నింటికి కట్టుబడి ఉండాలి. ఉద్యోగానికి బస్సులో వెళితే సమస్య. ఆటో ఎక్కితే సమస్య. బండి కొనుక్కుంటాను అని సురేంద్రతో చెప్పింది. భార్యలు సౌకర్యవంతమైన జీవితం అనుభవిస్తే భర్తలు ఎలా ఊరుకుంటారు. అందుకే అంగీకరించలేదు. చాలా రోజులు అతను చెప్పిన నియమాల్ని బలవంతంగా భరించింది. కాని ఒకరోజు తన మెడలో బంగారు గొలుసు అమ్మి బండిని కొన్నది. తర్వాత సురేంద్రతో వచ్చే పరిణామాలని ఎదిరించటానికి కూడా సిద్ధపడింది. ఈ కథను చూస్తే విపరీతమైన నియంత్రణ వల్ల చైతన్యవంతమవుతున్నారు.

## 3.6. ఒకే పెళ్ళి

హిందూ సంప్రదాయంలో ఒక స్త్రీకి ఒక భర్త మాత్రమే, బహు భార్యత్వం, బహు భర్తృత్వం లేదు. కాని ఇది ఎంతవరకు అనుసరిస్తున్నారు అనేది ప్రశ్నార్థకమే. ముఖ్యంగా పురుషులు రెండు, మూడు పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. వివాహం పేరిట కట్నాల కోసం పురుషులు మోసం చేస్తున్నారు. 1955లో హిందు వివాహ చట్టం మాత్రం ఏక భర్తృత్వం, ఏక భార్యత్వం తప్పనిసరి చేశాయి. భర్త, భార్యకు తెలియకుండా రెండవ వివాహం చేసుకుంటే, ఆ రెండవ స్త్రీ చట్ట ప్రకారం భార్య అవ్వదు. ఆమెకి పెళ్ళి అవ్వ లేదన్న విషయం తెలిసినా, మోసపోయినా ఆమెకి చట్టరీత్య భార్య స్థానం రాదు. అందుకే ఇలాంటి వ్యవహారాలన్ని ఎక్కువగా గ్రామీణ పంచాయితులలో తేల్చుకుని, ఆస్తి లేదా డబ్బు తీసుకొని వెళ్ళిపోతుంటారు. ఒక్కోసారి ఇద్దరు అంగీకరించి ఒకే ఇంట్లో ఉండేవాళ్లు కూడా కొంతమంది ఉన్నారు. ఒక వ్యక్తి ఎక్కువ మందితో సంబంధాలు లేదా వివాహాలు పురుషులే ఎక్కువగా చేస్తారు.

**మాకి భర్త వద్దు కథ** 1976 నాటిది. రాసినవారు ఆలూరి విజయలక్ష్మి. ఎగ్జిబిషన్లో పరిచయమైన ప్రదీప్, సౌజన్య ఒకరి అభిప్రాయాలు ఒకరికి నచ్చి వివాహం చేసుకున్నారు. ప్రదీప్ డాక్టర్ వృత్తిరీత్యా డిల్లీలో ఉంటున్నాడు. పిల్లల చదువుల కోసం సౌజన్య హైదరాబాదులోనే ఉంటుంది. ఒకరంటే ఒకరికి నమ్మకం ప్రేమ. సౌజన్య ఎప్పుడు ప్రదీప్ని తిట్టింది లేదు. ప్రదీప్ అంటే గౌరవం, ఇష్టం. ఒకనాడు ప్రదీప్కి ఎలాంటి ఇంటిమేషన్ ఇవ్వకుండా సర్ప్రైజ్ ఇవ్వాలని ఢీల్లికి బయలుదేరుతుంది. ఆమె ఆ ప్రయాణంలో ఎన్నో కలలు కంటూ వెళుతుంది. అడ్రస్

సహాయంతో అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఇంటిని తలుపు తడుతుంది. అమిత తలుపు తీస్తుంది. అడ్రస్ మారిందేమోనని చెక్ చేసుకుంటుంది. అదే ఇల్లు డాక్టర్ ప్రదీప్ గారి ఇల్లు ఇదేనా అని అడుగుతుంది. ఇదే అని ఆమె చిరునవ్వుతో ఇంట్లోకి ఆహ్వానిస్తుంది. మీరు మా వారికి బంధువులనుకుంటాను అనగానే సౌజన్య విస్మయానికి గురి అయ్యింది. ఫోటోలో ఉన్న వ్యక్తైనా మీ ఆయన, అవునన్నట్లు హిందిలో సమాధానం ఇచ్చింది అమిత. ఫ్రెష్ అవ్వడానికి అమిత గది చూపించింది. బయట నుంచి మాటలు వినగానే ప్రదీప్ అని నిర్ణయించుకుంది సౌజన్య. బయటికి వచ్చిన సౌజన్యను చూడగానే ప్రదీప్ షాక్ అయ్యాడు. అమిత నా కొలిగ్ అని నచ్చ చెప్పడానికి ప్రయత్నించాడు. కాని సౌజన్య మాత్రం నిలదీసింది. ప్రదీప్ నుంచి ఎలాంటి సమాధానం లేదు. వారిద్దరి మధ్య వాదనలో సౌజన్య నువ్వు ఎక్కువగా చేస్తున్నావు. దీన్ని సర్దుకపోవచ్చు అని తప్పుపడుతాడు ప్రదీప్. అది విన్న సౌజన్య నేను మీతో కలిసి ఉండాలని అనుకోవడం లేదు అని నిశ్చిత అభిప్రాయంతో చెప్పేసి వెళ్ళిపోయింది. అమిత కూడా ప్రదీప్‌ను అపార్ట్ మెంట్ నుంచి వెళ్లగొట్టింది. 1976 లో భర్తను వదిలేసి ఉండటానికి నిర్ణయించుకున్నారు అంటే గొప్ప విషయం. ఇందుకు గల కారణం వీరు విద్యావంతులు మరియు ఆర్థిక స్వాతంత్రం కల్గి ఉన్నారు. 19 వ శతాబ్దంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే వారు చాలా అరుదు. ఎక్కువ మంది పరిస్థితులతో, వ్యక్తులతో రాజీపడడం చూస్తుంటాం, కాని వీళ్ళు మాత్రం అలా కాదు.

**'ఏ' సర్టిఫికేట్** కథ 1978 నాటిది. రాసినవారు కె. రామలక్ష్మి. ఇందులో ప్రధాన పాత్రలు కృష్ణమూర్తి, పార్వతి. కృష్ణమూర్తిల పార్వతి కూతురు బేబి. అమ్మ మన మాట వినదు, అమ్మను కొట్టు అంటుంది బేబి. లేకపోతే ఇంకో అమ్మను తీసుకోని రా అంటుంది. నా స్నేహితురాలు రజియాకి ఒక అమ్మ ఇవ్వనంటే, మరో అమ్మ దగ్గరికి వెళ్ళి తీసుకుంటుంది. వాళ్ల నాన్నకు ఇద్దరు భార్యలు, అప్పుడప్పుడు కొత్త కొత్త ఆంటీలను కూడా తీసుకొస్తారు. వాళ్ల అమ్మ ఏమి అనదట, ఒకవేళ ఏమన్నా అన్న వాళ్ల నాన్న కొడతడాట అంటుంది బేబి. ఈ కథలో రజియా అమ్మ అతనికి విడాకులు ఇచ్చి మళ్లి పెళ్ళి చేసుకోవచ్చు, కాని బయటికి వస్తే ఏ అండ ఉండదని. మగడి తోడు లేకుండా బ్రతకడం కష్టం రజియా ఊహ. అందుకే భర్త ఎలాంటి పనులు చేసిన అంగీకరిస్తారు.

బిగించి కట్టిన మాటలు కథ 2000 నాటిది. రాసినవారు నల్లూరి రుక్మిణి. ఇందులో ప్రధాన పాత్రలు వసుధ, మధు. వసుధ మధు ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. వసుధకి ఇద్దరు ఆడపిల్లలు. ఆమె పట్ల మధు ప్రవర్తనలో తేడా గమనిస్తూనే ఉంది. ఇంటికి సరిగా వచ్చేవాడు కాదు. లైంగిక పరమైన జీవితంలో మధు ప్రవర్తన చాలా మారిపోయింది. పరిమళ తనకి స్నేహితురాలు. తన ఇంటికి సంబంధించిన వాళ్ళు ఎవ్వరు పట్టించుకోవడం లేదు. అందుకే నేను చూసుకుంటున్నాను అని భర్త చెప్పుకుంటూ వచ్చాడు. ఒక రోజు హైదరాబాద్ క్యాంప్ ఉంది వెళుతున్నాను అని చెప్పి వెళ్ళాడు. తనమీద అప్పటికి ఉన్న అనుమానం ఉండటం వల్ల, మధు సీనియర్, ఆఫీసులో పనిచేసే మూర్తి దగ్గరికి వెళ్తుంది. అన్నయ్యగారు మీరు క్యాంప్‌కి వెళ్ళలేదా? అని అడుగుతుంది. మాకు ఎలాంటి క్యాంప్ లేదని చెబుతాడు. ఇంటికి వచ్చిన మధుని నిలదీసి అడుగుతుంది. తన నుంచి ఎటువంటి సమాధానం లేదు. పైగా నేను మగడిని అనే అహంకారం వెల్లబుచ్చుతాడు. ఈ విషయాన్ని మధు తల్లిదండ్రులకి తెలియజేసినా, ఎటువంటి ప్రయోజనం లేదు. అతడు మగడు ఇలాంటివన్నీ సహజం, చూసి చూడనట్టు ఊరుకోవాలి అని చెబుతారు. వసుధ తల్లితండ్రులుకి చెప్పినా, అదే ధోరణి. వసుధ విడాకులు ఇవ్వాలని అనుకుంటుంది. పెళ్లయ్యాక ఉద్యోగం చెయ్యనివ్వలేదు వసుధను. ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడ్తుంది. వసుధకి టైఫాయిడ్ రావడం వలన, వెళ్ళిపోయిన మధు, వసుధకి ఆరోగ్యం బాగోలేదని, పిల్లలను చూడాలనే సాకుతో మధు రావడం మొదలు పెట్టాడు. వసుధ అన్ని విధాల ఆలోచించి, సమాజాన్ని ఎదిరించలేక రాజీపడుతుంది. వేరొకరిని పెళ్ళి చేసుకుంటే ఆ ప్రభావం పిల్లల మీద పడ్తుంది. భర్తని వదిలేసి స్వతంత్రంగా బ్రతికినా, ఎటువంటి రక్షణ లేదు ఇలా అన్ని విధాలుగా ఆలోచించి మధుని మౌనంగా ఆహ్వానించింది.

## 3.7. గృహ హింస/కట్నం వేధింపులు

"అణచివేత అసమానత ఉన్నచోట వాటిని అంటిపెట్టుకుని ఉండేది హింస. అణచివేత క్రమమంతా హింసతో కూడుకున్నదేనని చరిత్ర సాక్ష్యం చెప్తూనే ఉంది. పితృస్వామ్య సమాజం స్త్రీలను అదుపు చేయడానికి, లొంగదీయడానికి రకరకాల రూపాల్లో హింసను ప్రయోగిస్తుంది. ఈ సమాజంలో స్త్రీ పురుషుల సాంఘిక సంబంధాల స్వభావాన్ని నిరూపించడానికి అభివృద్ధి చేయబడిన జెండర్ అనే భావనలో, ఆ సాంఘిక సంబంధాలలో భాగంగా అమలయ్యే హింస

కూడా ఇమిడే ఉంటుంది. వివక్షా సంబంధాల కొనసాగింపుకు హింస సాధనమవుతూ, హింస ద్వారా వివక్షా సంబంధాలు స్థిరీకరింపడుతూ ఉంటాయి. అందువల్లనే సామాజిక సాంస్కృతిక లింగ వివక్షా క్రమం, హింస పరస్పర ఆధారితాలు అని చెప్పబడుతున్నది. హింస స్త్రీలను లోపలి నుంచి తొలుస్తూ భయభ్రాంతులకు లోనుచేస్తూ తమలోకి తాము ముడుచుపోయేటట్లు, లొంగి జీవించేటట్లు చేస్తుంది. ఆ రకంగా హింస ద్వారా స్త్రీల మీద విజయం జెండర్ విధానంలో అంతర్భాగమే."( స్వాతంత్ర్యానంతర భారతదేశంలో స్త్రీల స్థితీ గతీ 2005:82)

**నిచ్చన పైకి మెట్లు కిందకి** కథ 2006 నాటిది. రాసినవారు ఇంద్రగంటి జానకిబాల. అమ్మాయికి ఒకసారి కట్నం ఇచ్చి పెళ్ళి చేసినా, అల్లుడికి ఎలాంటి అవసరం వచ్చిన జీవితాంతం ఎదో విధంగా సహాయం చేస్తూనే ఉండాలి. నారాయణ వరాలుకి కమల ఒక్కతే కూతురు. నారయణ పేదవాడు అయినప్పటికి, తన కూతురు ఉన్నతంగా బ్రతకాలని అప్పుచేసి వైభవంగా పెళ్ళి చేశాడు. కాని అల్లుడికి రెండు తూలాలు ఇచ్చేది ఉంది. కమల భర్త రమేష్‌ది గూడుంబ వ్యాపారం రోజు రెండు నుంచి మూడు వేలు సంపాదిస్తాడు. కాని పదిరోజులకి ఒకసారి పోలిసులు వచ్చి ఎంతో కొంత తీసుకపోతూనే ఉంటారు. ఇప్పుడు రహస్యంగా గోడలో దాచిన గూడుంబ ప్యాకెట్లు పట్టుకొని రమేష్‌ని అరెస్ట్ చేశారు. అతన్ని విడిపించటానికి రెండు వేలు తెమ్మని కమలని పుట్టింటికి పంపింది అత్తగారు.

కట్నం అనేది అన్ని స్థాయిల వారిని వేధిస్తుంది అనడానికి ఈ కథలోని మరో సంఘటన ఉదాహరణ. వరాలు సుశీలమ్మ ఇంట్లో పని చేస్తుంది. సుశీల కుటుంబరావుల కూతురు లావణ్యకు "రెండు లక్షల స్థోమత ఉన్న కుటుంబరావు నాలుగు లక్షల కట్నం ఇచ్చి పెళ్ళి చేశాడు. దానికి తగినట్టుగా పెళ్ళి ఖర్చులు పెట్టుబడులు పెరిగాయి. అప్పులూ పెరిగాయి. అప్పుల మీద వడ్డీలు పెరిగాయి." (జానకీబాల కథలు 2013:784). ఇప్పుడు అల్లుడు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. 50వేలు తెమ్మని కూతురుని ఇంటికి పంపారు. కమల అత్తగారు డబ్బు తేలేదని అలాగే మామని పట్టుకెళ్ళారు. నువ్వు పోలిస్ దగ్గరికి వెళ్ళి గడిపితే ఇద్దరిని వదిలిపెడతారు. అందుకు కమల ఒప్పుకోదు. నారయణ అప్పు చేసి డబ్బులు తెస్తాడు. కుటుంబరావు కూడ అప్పుచేసి డబ్బులు తెస్తాడు. కమల ఆ బాధని భరించలేక, అక్కడికి వెళ్ళలేక కిరోసిన్ పోసుకొని

నిప్పటించుకని హాస్పిటల్ చేరుతుంది. ఏ అంశం ఐనా స్త్రీకి సంబంధంగా ఉండి, ఆమెను హింసించేవో బాధించేవో అయి ఉంటాయి.

## 3.8 లైంగిక స్వేచ్ఛ

ఆధునిక యుగంలో లైంగికత అనేది రహస్యంగా చూస్తున్న విషయం. లైంగితకు సంబంధించి స్త్రీ పురుషులకు అవగాహన అవసరం. స్త్రీల లైంగికత కేవలం సంతానం కోసమే అన్నట్లుగా వ్యవస్థ నిర్ణయించింది. ఒకవేళ పెళ్ళికి ముందు స్త్రీ సెక్స్ కోరితే అది వ్యభిచారంతో సమానం. అందుకని స్త్రీ ఇలాంటి విషయాలను గోప్యంగా ఉంచేవారు. స్త్రీ చూట్టూ పవిత్రత శీలం పేరుతో అణచివేతకు గురి చేసారు. లైంగికమైన కోరికలు స్త్రీ పురుషులకు సమానంగా ఉంటాయి. అయితే స్త్రీలు వాళ్ల కోరికలను వ్యక్తపరచలేరు. పురుషులు బహిర్గతంగా అయినా, ఆమెకు అర్థం అయ్యేలా వ్యక్తపరచగలడు. మల్లాది సుబ్బమ్మ గారి "స్త్రీ విముక్తి నూతన సిద్ధాంతం" (1988:19) అనే పుస్తకంలో కొన్ని సెక్స్ సూత్రాలు చెప్పబడ్డాయి.

1. సెక్స్ విషయంగా స్త్రీని నిర్బంధించటానికి, దౌర్జన్యానికి గురి చేయటానికి ఎవరికీ–భర్తకు కూడా–ఏ విధమైన హక్కూ లేదు, ఆమె స్వేచ్ఛాయుత సమ్మతి లేనిదే ఆమెను ఏ పురుషుడూ పొందరాదు.
2. ఎప్పుడు, ఎవరితో, ఏ శరీర భాగాలతో, ఎక్కడ ఆమె లైంగికానుభూతిని పొందాలో నిర్ణయించే అధికారం ఆమెకు ఉండాలి.
3. స్త్రీల వ్యక్తిత్వ వికాసానికి భంగం అయ్యే రీతిలో–అంటే వ్యభిచారం మరొకరిని హింసించటం, మరొకరిచేత హింసింపచేసుకోవటం–తప్ప ఇతరత్రా లైంగికానుభూతి రూపాలను నిర్దేశించుకునే హక్కు ఆమెదే.
4. మతమూ, సమాజమూ, రాజ్యమూ ఆమె లైంగిక జీవితాన్ని శాసించపూనరాదు.
5. సంతానాన్ని కనాలా అక్కరలేదా, కంటే ఎంతమందిని ఎప్పుడు కనాలి అనే నిర్ణయాధికారం ఆమెది కావాలి.
6. గర్భస్రావపు హక్కు పూర్తిగా ఆమెదే.

7. అయితే ఆమె లైంగిక జీవితం విషయంలో బాధ్యతాయుతంగా, హేతుబద్ధంగా సంచరించాలి. భౌతికానందం, శారీరక సుఖం నైతిక విలువలుగా గుర్తించినంత మాత్రాన వాటి విషయంగా ఆమె స్వైర విహారం చేయపూనటం ఆమె మానవత్వ లక్షణానికి విరుద్ధం.
8. వివాహేత్పూర్వ లైంగిక జీవిత విషయంలో స్త్రీల ప్రవర్తనపై ఆంక్షలు ఉండరాదు.
9. వృద్ధులకు, వికలాంగులకు ఇత్యాదులకు కూడా లైంగిక జీవితం పట్ల ఆసక్తి ఉంటుందని గ్రహించాలి.

10. సంతనోత్పాదనను గురించిన, జన్మనిగ్రహ సాధనాల గురించిన సాంకేతిక పరిజ్ఞానం స్త్రీలకు అందుబాటులోకి రావాలి.

11. అన్నింటికన్న మిన్న, స్త్రీ పశు దశలోకి జారిపోకుండా, సుసంపన్నమైన అర్థవంతమైన లైంగిక జీవితాన్ని పొందడానికి తద్వారా మానవిగా ఉన్నతోన్నత సాంస్కృతిక శిఖరాలను అధిరోహించటానికి సమాయత్తం కావాలి.

పెళ్ళి అనే తంతు ద్వారా వారికి ఇష్టం ఉన్నా లేకపోయినా ఒకటి చేస్తారు. వయసు వచ్చిన యువతి యువకుల కామాన్ని తృప్తి తీర్చడానికి ఈ వివాహ తంతు. ఈ సెక్స్ విషయాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నది కుటుంబం మాత్రమే. ఇంట్లో వయసు వచ్చిన వారు ఉంటే వారికి పెళ్ళి చెయ్యాలి. వాళ్ళు పిల్లలు కనాలి అని కుటుంబం ప్రోత్సహిస్తుంది. ఇక్కడ పురుషుడికి ఎలాంటి నష్టం లేదు. తన కోరికలు తీర్చడానికి మనిషి దొరుకుతుంది. వివాహ వ్యవస్థలో స్త్రీల అనుమతి లేకుండానే భర్తలు భార్యలను అనుభవిస్తున్నారు. “లైంగిక అత్యాచారం స్త్రీలపై అమలయ్యే హింసా రూపాలలో ఒకటి. స్త్రీల ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా ఇంట్లోనే భర్తలు హక్కుగానో, అధికారంగానో వాళ్ల శరీరం మీద చేసే అత్యాచారం సంసారపు గుట్టుకింద బయటకు రాకుండా పోతున్నది. స్త్రీ అంటే మగవాడి అనుభవానికేనన్న పితృస్వామిక దురహంకారం వల్ల ఆధిక్యతా నిరూపణకు అత్యాచారం ఒక సాధనం అవుతున్నది.” (స్వాతంత్ర్యానంతర భారతదేశంలో స్త్రీల స్థితీ గతీ. 2005:84). స్త్రీ అంగీకారం లేకుండానే భర్త బలవంతం చేస్తే అది రేప్ కిందకి వస్తుంది, కేస్ పెట్టవచ్చు అని తెలిసినా, చాలామంది విద్యావంతులు బయటికి చెప్పరు. కారణం కుటుంబం. సమాజం ఆ స్త్రీ యొక్క తల్లిదండ్రులు,

పరువు అనే ముసుగులో స్త్రీని బలి చేస్తున్నారు. అలాగే శీలం కేవలం స్త్రీలకే ఆపాదించబడినది. శీలవతిగా తనను తాను నిరూపించడానికి బలవంతంగా జీవితకాలం కోరికలను అణచుకోవడం. ఆమెను ఎవ్వరైన శీలవతి కాదు అంటారేమో అన్న భయంతో కుచించుకపోతుంది. స్త్రీ కూడ అందుకు అంగీకరించి లైంగికంగా జరిగే హింసను బయటపెట్టదు.

**శోభనం నాటి రాత్రి కథ** 1967 నాటిది. రాసినవారు రంగనాయకమ్మ. ఇందులోని ప్రధాన పాత్రలు సుజాత వాసు. సుజాతకి వాసుకి వివాహం అవుతుంది. వివాహం సుజాతకు ఇష్టంలేక పోయినా బలవంతంగా ఒప్పించి చేశారు. ఈ విషయం వాసుకి తెలియదు. వీరిద్దరికి పెళ్ళి అయిన రోజున శోభనం నిర్ణయించారు. చాలా ఆత్రుతతో, తాను ఎన్నో రోజులుగా కలలుకన్న రోజు రాబోతుంది. వాసు కలలు కంటున్నాడు. మంచం మీద నిద్రపోతే, నేను ఇబ్బంది పడతానని నన్ను నిద్రలెపదేమో, ఇలా క్షణానికి ఒక తీరుగా ఆలోచిస్తూంటాడు. సమయం అవుతుండగా వదిన జానకి లోపలికి వస్తుంది. మరిదిగారు వీళ్లకి అస్సలు బుద్ధి లేదండి. సమయం సందర్భం లేకుండా ముహూర్తం పెడ్తారా? మీ ఆవిడ చాపెక్కారు, ఈ రోజు శోభనం అవ్వదు అని చెప్పేసి వెళ్ళిపోయారు. ఇలా చాలా సంవత్సరాలుగా ఎదో ఒక సాకుతో ఆగుతూనే వుంది. సుజాత చివరికి చెబుతుంది ఈ వైవాహిక జీవితం ఇష్టం లేదండి, అమ్మ నాన్న బలవంతంగా చేసారు. ఇక్కడ సుజాతకి, అందరికి వివాహం అవుతుంది, తన కూతురిని ఇంట్లో ఉంచుకోకూడదు అని వారి ఉద్దేశం. ఆడపిల్ల పుట్టింది పెళ్ళి చేసి పంపడానికే ఎప్పటికి.

**మాఘ సూర్యకాంతి** కథ 1978 నాటిది. రాసినవారు పి సత్యవతి. ఇందులో ప్రధాన పాత్ర కమల. మధ్య తరగతి కుటుంబం. పెళ్ళికి ఖర్చు అవుద్దని, కూతురుని పెళ్ళి అర్హతకు తగ్గట్టుగా చదివిస్తాడు. తల్లి పాత్ర. భర్త ఎలా చెబితే అలా వినటమే. ఆమెకు ఎలాంటి స్వాతంత్ర్యం లేదు. భర్త ఉద్యోగస్తుడు. అతను చెప్పినట్టే వినాలని చిన్నతనం నుంచి నూరిపోశారు. ఆస్తి డబ్బు ఉందని, కట్నం కూడా ఎక్కువ వద్దన్నారని రవికుమారుకి ఇచ్చి పెళ్ళి చేసారు. కమల అప్పుడప్పుడు దెబ్బలతో కనిపించేది. తల్లి గమనించి అడిగినప్పుడు ఏవో కారణాలు చెప్పి తప్పించుకునేది. దీపావళి ఇంటికి వచ్చిన అల్లుడి మర్యాదలు చేసారు. రెండవ రోజు రాత్రి కేక వినపడగానే పరుగెత్తుకు వచ్చి కూతురు దగ్గరికి వెళ్లింది. కూతురు స్పృహ తప్పి గొంతు మీద

గాట్లతో ఉంది. చనిపోయే ప్రమాదం. ఆమెపై రేప్ జరిగిందని డాక్టరు చెప్పారు. అప్పటికి అల్లుడు పారిపోయాడు. తిరిగి వచ్చి ఈ అఘాయిత్యం ఎలా జరిగిందని బుకాయించాడు. చాలా రోజులు పట్టింది కమల మరల మామూలు మనిషి కావడానికి. మామూలు స్థితికి వచ్చాక ఆమెను తండ్రి అత్తారింటికి పంపాలి అనుకుంటాడు. రెండో కూతురికి పెళ్ళి అవ్వదన్న భయం కూడా. కాని తల్లి అండగా నిలబడి, అతనికి నచ్చచెబుతుంది.

**విస్రాయి కథ** 1998 నాటిది. రాసినవారు ముదిగంటి సుజాత రెడ్డి. ఇందులోని స్త్రీ పాత్ర సక్కుబాయి. సక్కుబాయి తెల్లవారుజామున 4 గంటలనుంచి రాత్రి నిద్రపోయే వరకు ఎదోక పని ఉంటూనే ఉంటుంది. భర్త సుబ్బరావు మంచి జీతం వచ్చే ఉద్యోగస్తుడు అయినప్పటికి సక్కుకి, నెలకి 2000 మాత్రమే ఇచ్చేవాడు. మిగతా డబ్బంతా అతను వాడే సబ్బులకు, నూనేలకి, విలాసవంతమైన ఖరీదైన బట్టలకి, పేకటాకు సరిపోతాయి. సక్కు ఆ రెండు వేలలోనే ఇంటి ఖర్చులు, పిల్లల ఫిజులు, అన్ని చూసుకోవాలి. పెరిగిన ధరల వల్ల ఇంట్లో ఖర్చులకి ఏ విధంగాను సరిపోయేది కాదు. పిల్లలు అడిగిన చిన్న చిన్న కోర్కెలు తీర్చలేక భాదపడేది. సుబ్బరావుకి బ్రస్ పై టూత్ పేస్ట్ వేయటం నుంచి బాత్ రూమ్ లో నీళ్ళు నింపి, ఆ నీటిని ఆయన చేతి అందుబాటులో ఉంచాలి. సక్కు జీవితం నరక ప్రాయం. మంచానికే పరిమితం అయిన అత్తగారిని చూసుకోవాలి. సక్కుకి ఎంత అనారోగ్యం అయినా భర్తకి సేవలు చేయాల్సిందే. భర్త ఎప్పుడు అర్ధరాత్రి ఇంటికి వచ్చి, అప్పుడు సక్కుని అరలోకి రమ్మంటాడు. ఆమె ఉదయం నుంచి ఒళ్లు హూనమై అలసి నిద్రపోతే అర్రలోకి తీసుకేళ్ళి శారీరక వాంఛ తీర్చమంటాడు. తీర్చకపోతే పెద్దగా అరుస్తాడు. కొడ్తాడు. పిల్లలు లేస్తారు. వాళ్లని కొడ్తాడు, అలా చాలాసార్లు జరిగింది. ఆ గొడవంత లేకుండా ఉండాలంటే భర్త దగ్గరికి వెళ్ళి రాక్షస రతిలో పాల్గోనాలి.

కనీసం వ్యభిచారినికి స్వేచ్ఛ ఉంటుంది. తనకి ఇష్టం అయితే అంగీకరిస్తుంది తప్ప ఇలా చెయ్యదు. ఇక్కడ ఈమెకు ఆర్థిక లాభాన్ని ఆశించి చేస్తుంది. కాని భార్య చేసే వ్యభిచారం వల్ల బానిసత్వం, బ్రతుకుండగానే శవంలా బ్రతకడం. ఏ భర్తైనా స్త్రీకి స్వేచ్ఛ ఇవ్వడు, స్రీకి హృదయం ఉందని గుర్తించరు. కామానికి, ఇంటికి పనికి వచ్చే వస్తువులా చూస్తారు. ఎంతోమంది స్త్రీలు ఇలా వేధింపులకు, వివక్షకి గురై భరించలేక తనువు చాలిస్తున్నారు.

**అయినా, నువ్వంటే నాకిష్టం** 2000 నాటిది. రాసినవారు ముచ్చర్ల రజనీ శకుంతల. ఇందులో ప్రధాన పాత్రలు విదుర, శరత్ చంద్ర హరిప్రసాద్. విదుర శరత్ చంద్ర ప్రేమించి పెళ్ళి చేసుకున్న మూడవ రోజే కారు ప్రమాదం వల్ల శరత్ చంద్ర కాళ్లు పోయి సంసారానికి పనికి రాకుండా అయ్యాడు. విదుర మాత్రం తన కోరికలు చంపుకోని అతనికి సేవలు చేస్తూ సంవత్సరం గడిపింది. ఆమె ప్రతిరోజు రాత్రి చల్లటి నీటితో స్నానం చేసి నిద్రపోతుంది. శరత్ చంద్రకి ట్రీట్‌మెంట్ చెయ్యడానికి ఇంటికి వచ్చేవాడు. విదుర స్నానం చేసి వస్తున్న సమయానికి కావాలని హరిప్రసాద్‌ని పిలిపించాడు. అతన్ని చూసిన విదుర హరిప్రసాద్‌పై కోపంతో వెళ్ళిపోయింది. ట్రీట్‌మెంట్ చేయడానికి ఎవ్వరు దొరకని కారణంగా అతనితోనే చేయించేది. ఒకరోజు గదిలో విదుర నిద్రపోతున్న సమయం చూసి శరత్ చంద్ర హరిప్రసాద్‌ను పిలిపించి గదిలోకి పంపి గడియ బెట్టి అందరిని పిలిచి అరిచాడు. దొంగ దొంగా అని అరుస్తున్నాడు. నౌకర్లు పరిగెత్తుకొని వచ్చి తలుపులు తీసారు. అందరూ హరిప్రసాద్ విదురను అసహ్యించుకుంటున్నారు. ముఖ్యంగా శరత్ చంద్ర అనుమానిస్తూ నోటికొచ్చిన మాటలు అంటాడు. భర్త తన వస్తువుగా, తన సొత్తుగా భావించి జీవితాంతం చాకిరి చేయించుకోవడానికి ఇష్టపడతారు తప్ప, ఆమె కోరికలు ఎవ్వరికీ అక్కర్లేదు. సంప్రదాయాలు ఆచారాల పేరుతో వారిని బంధిస్తారు. కాని ఇక్కడ శరత్ చంద్ర అలా చేయలేదు. విదురని, హరిప్రసాద్‌ని కావాలని అనుమానించి వారిద్దరికీ వివాహం అయ్యేలా చేశాడు. నిజ జీవితంలో ఇలాంటి వారు చాలా అరుదుగా కనిపిస్తారు. శరత్ చంద్ర స్థానంలో మరొకరు ఉంటే నిత్యం అనుమానిస్తూ కనిపించిన వాళ్లందరికీ, చనువుగా, నవ్వుతూ మాట్లాడిన వారందరికీ అక్రమ సంబంధాలు అంటగట్టి మానసికంగా శారీరకంగా వేధించేవారు.

**అనుభవం కథ** 2007 నాటిది. రాసినవారు స్వర్ణ ప్రభాత లక్ష్మి. ఇందులోని ప్రధాన పాత్రలు విశ్వం మోహన ప్రియ, విశ్వం బామ్మగారు. విశ్వానికి తల్లి లేనందు వల్ల బామ్మగారి దగ్గర పెరుగుతున్నాడు. చిన్నతనం నుంచి బామ్మ మాట వేదంగా వింటున్నాడు. తనకి ఎంతో ఇష్టం అయిన ఇంజనీరింగ్ చదువు కూడా బామ్మ కోసం మానేసి, బి కామ్ చదివి బ్యాంక్‌లో ఉద్యోగం సంపాదిస్తాడు. బామ్మగారు ఎలా చెబితే అలా వినేవారు. విశ్వంకి లోకజ్ఞానంగాని, అమ్మాయిలతో ఎక్కువ పరిచయంగాని ఉండేది కాదు. బామ్మ తప్ప వేరేలోకం తెలియదు.

బామ్మగారికి ఆరోగ్యం బాగలేకపోవడంతో విశ్వంకి పెళ్లి చేయాలని నిశ్చయించుకుంది. అందుకు పెళ్ళి చూపులకు వెళ్ళిన విశ్వానికి మోహన ప్రియ తన స్నేహితులు, అంతమంది అమ్మాయిలని ఒకేసారి చూసేసరికి, తాను చేసుకోబోయే అమ్మాయి ఎవ్వరో అర్థం కాలేదు. పెళ్ళి అయితే నిశ్చయం అయ్యింది. విశ్వం ఈ విషయాన్ని స్నేహితులకి చెప్పగానే, అరే నువ్వు ఇలా ఉంటే సరిపోదు. నువ్వు పెళ్ళికి ముందు అనుభవం కావాలి అని ప్రోత్సహిస్తారు. రెండు, మూడు సార్లు కాల్ గర్ల్స్ ఉన్న హోటల్‌కి వెళ్ళి వెనుతిరిగాడు మనసొప్పక. ఆ తరువాత వాళ్ళ వీధిలో పక్క డాబా మీద అమ్మాయిని విశ్వంలోకి మరో మనిషి బయటికి వచ్చినట్టుగా గమనించాడు. బామ్మ వాళ్ల సొంతూళ్లో శిస్తు వసూలు చేయడానికి అని వెళ్ళింది. వారం రోజులు అయినా రాదు. ఎలా అయినా వారం రోజులలో అ అమ్మాయితో పరిచయం ఏర్పరచుకొని అనుభవం పొందాలి అనుకుంటాడు. ఒకరోజు అ అమ్మాయిని ఇంటికి ఆహ్వానించాడు. ఆ రోజు తన గది చాలా శుభ్రంగా, మల్లెపూలు సీట్స్ అన్ని సిద్ధం చేశాడు. ఎంతసేపటికి ఆమె రాకపోయేసరికి, రాదు అని నిశ్చయించుకుని బయటికి వెళ్తుండగా ఏదో అలికిడి అయ్యినట్టు చూస్తే ఆ అమ్మాయి. అతనికి ఏం మాట్లడాలో అర్ధం కాదు. ఆ అమ్మాయితో చనువుగా ప్రవర్తించడం ఆమె నిరాకరించకపోవడం వలన, హత్తుకునే ప్రయత్నం చేస్తాడు. ఒక ఆడపిల్ల ఇంటికి వస్తే ఇలానేనా ప్రవర్తించేది అని తీవ్రంగా ఖండిస్తుంది. ఎప్పుడు ఎవ్వరితో మాటపడలేదు ఇలా అంటుంది ఏంటి అనుకున్నాడు. పెళ్ళికి ముందు అనుభవం ముఖ్యం అని స్నేహితులు అన్నారు. వినే వాళ్ళు ఉంటే ఏన్నైనా చెబుతారు. మీ బుద్ధి ఏమైంది అంటుంది. క్షమించమని కోరతాడు. ఇదే విధంగా అమ్మాయి పెళ్ళికి ముందు అబ్బాయితో చనువుగా వుంటే సహించరు. కాని అబ్బాయిలకి ఇలాంటివి సంబంధాలు సహజం.

**స్లీపింగ్ పిల్ కథ** 2008 నాటిది రాసినవారు కల్పనా రెంటాల. ఇందులో ప్రధాన పాత్ర తులశమ్మ. తులశమ్మకు 14 యెళ్ళకే వివాహం అయ్యింది. పదనాల్గవ యేట నుంచి ముసలితనంలో మనవళ్లు మనవరాళ్లు ఉండే 70 యేళ్ళు వచ్చిన భార్య ఇష్టం లేకుండానే అనుభవించటం, పగలంతా భార్యలు వెట్టిచాకిరి చేస్తే, రాత్రైన ప్రశాంతమైన నిద్ర ఉండదు. భర్తల లైంగిక దాడులతో శరీరం పులిసిపోతుంది. ఒంటిమీద ఎదో పాకినట్టు అనిపించి మెలకువ వచ్చింది తులశమ్మకి. మనవళ్ల, మనవరాళ్ల మధ్యలో పడుకున్న ఆమెకు పరంధామయ్య పక్కకు

రమ్మని పిలిచాడు. అ సమయంలో తను సిద్దంగా లేను అని గొడవ చేస్తే కొడుకు కోడళ్ళు, అందరి ముందు పరువు పోతుంది, మౌనంగా వెళ్ళి ఆయన పెట్టె లైంగిక హింసను భరిస్తుంది.

14 యేళ్ళ వయసులో పెళ్లైన తులశికి, పెళ్ళైన కొత్తలో అమ్మగారింట్లో ఉన్నప్పుడు ఆడుకుంటూ ఉండేది. అమ్మ నేను రాత్రిపూట ఆయన దగ్గరికి వెళ్లనే కడుపంతా నొప్పిగా ఉంటుంది అని ఏడుస్తుంది. తల్లి కూడా అలాంటి బాధితురాలే కాబట్టి అలా అనకూడదమ్మ వెళ్లాలి అని కూతురికి సర్ది చెప్తుంది. తులసి వాళ్ల అమ్మ మధ్య రాత్రులు ఇలాంటివి అనుభవిస్తున్న కూతురికి బాధ అర్ధం అయినా ఊరుకుంటుంది తప్ప. తులసి చాలా సార్లు భర్తకు చెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. పైగా రాత్రి అయితే ముసలితనంలో టి.వి. లో చెత్త ప్రోగ్రామ్‌లు చూసి, ఆయుర్వేద లేపనాలు వాడి తన మగతనాన్ని తులశిపై ప్రయోగిస్తూ ఉంటాడు.

### 3.9. బానిస

స్త్రీ పుట్టినప్పటి నుంచి బానిసగా పుట్టి బానిసగా పెరుగుతుంది. చిన్నతనం నుంచే ఆడపిల్ల అన్న నెపంతో ఇంట్లో పనులన్నీ చేయిస్తారు. ఎంత చదువు చదివినా, ఉద్యోగం చేసినా ఇంటి పని తప్పనిసరి. అమ్మాయికి పెళ్ళి అయితే ఈ పనులన్ని రెట్టింపు అవుతాయి. అదనంగా ఇంకా చేరతాయి. ఇష్టం ఉన్నా లేకపోయినా భర్త లైంగికపరమైన కోరికలు తీర్చవలసిందే పెళ్ళి అయ్యాక పిల్లలు కనకపోతే లోపం అబ్బాయిలో ఉన్నా, అమ్మాయినే తప్పుపడతారు. స్త్రీ పిల్లలని ఎప్పుడు కనాలి, భర్త మరియు అత్త మామలు నిర్ణయిస్తారు. ఒకవేళ ఆమెకు పిల్లలు అవ్వకపోతే తన శరీరంపై మందుల ప్రభావం, పిల్లల కోసం ఎలాంటి హింసనైనా భరిస్తుంది. పిల్లల బాధ్యత కూడా తల్లిదే. ఈ బానిసత్వంలో భార్యకు ఆరోగ్యం బాగోలేకపోతే ఆమె తరుపున తల్లిగాని, చెల్లిగాని పనులు చేయాలి. “పురుషుల మనుషులలో, వారి ఆచారాలలో, శాసనాలలో, ఆచరణలో ఆధిక్యత, న్యూనత అనే భావాలు యజమాని, బానిస భావాలు ఎంతకాలం వుంటాయో అంతవరకు మానవ పరిణామం పూర్తికాదు; మానవుల ఆనందం పరిపూర్ణత చెందదు.” (వనితా లోకం:1988:95).

**నన్ను అర్థం చేసుకోరు కథ** 1964 నాటిది. రాసినవారు రంగనాయకమ్మ. భర్త ఎలా ఆడిస్తే అలా ఆడే బొమ్మ భార్య అని ఈ కథ చదివితే అర్థం అవుతుంది. ముఖ్యంగా ఇందులో నాలుగు సంఘటనలు గమనించాలి. మొదటి సంఘటన, రాజేశ్వరి హాస్పిటల్‌లో ఉండగా శతకోటి దేవుళ్లకి మొక్కుతుంది తనకు పాప పుట్టకూడదు అని. నర్సులు పాప పుట్టింది అని చెప్పగానే, నీకు ఇక్కడ ఎం జరుగుతుందో తెలీదు నీకు, నేను ఒక ఆడదానిగా ఉన్నందుకు చాలా బాధపడుతున్నాను. నువ్వు నాలాగే భాధ పడ్తావు. ఈ సమాజం నువ్వు ఏమి చేసినా నిందిస్తూనే ఉంటుంది. తనలో తాను బాధపడుతూ, ఆలోచిస్తూ వుంది. మొదటిసారి పాపని ఒడిలోకి తీసుకొని ఇలా అంటుంది. “నువ్వు పుట్టావని సంతోషించలేని అమ్మని క్షమించు. తల్లీ! ఆడదాని ఆత్మాభిమానాన్ని అడుగడుగునా అపహసించే ఈ నికృష్టపు లోకంలో నువ్వేలా బ్రతుకతవమ్మా! నీ దుఃఖానికి కారణం తెలిసి కూడా దాన్ని నివారించలేని నేను నిన్ను కనకుండా వుంటే ఎంత బావుండును” అంటుంది. రాజేశ్వరి ఆడపిల్లని కనడానికి కూడా భయపడుతుంది. రెండవ సంఘటన స్నేహితుని రాక. మధుమూర్తి స్నేహితుడు ఇంటికి వస్తాడు. రాజేశ్వరి కాఫీ ఇచ్చి వెళ్లిపోతుంది. అతను వెళ్ళిన కొన్ని నిమిషాలకి భర్త రాజిపై కోప్పడతాడు. అయినా నిన్ను రమ్మన్నారు. కాఫీ ఎవరు ఇమ్మన్నారు. అని కోప్పడతాడు. నేను అతని ఇంటికి వెళితే వాళ్ళావిడను కూడా పరిచయం చేయించలేదు. మీరు చాలా సార్లు మీ స్నేహితులు వచ్చినప్పుడు ఇలాగే కాఫీ ఇచ్చాను  కాదా అని రాజి భర్తతో చెప్తుంది. అది వేరు. ఇప్పుడు ఇక్కడ నేను చెబితేనె రావాలి. భార్య కంటూ ఒక మనస్సు లేదు. ఆలోచించే జ్ఞానం లేదు అన్నట్టు ప్రవర్తిస్తున్నాడు. స్త్రీని ముఖ్యంగా భార్య స్థానంలో భర్తకు చులకన భావం ఉంటుంది. ఎప్పుడు ఏదో విషయం మీద నిందిస్తూనే ఉంటాడు. మూడో సంఘటన భార్యను చూసుకోవటం. రాజి భర్త అధికారాన్ని భరించలేక, తనకు ఎప్పుడు విముక్తి కలుగుతోందా, వీటన్నింటి నుంచి బయటపడటానికి డైరీ రాద్దాం అని నిర్ణయించుకుంటుంది. మధుమూర్తిని డైరీ తీసుకురమ్మని అడుగుతుంది. ఏంటోయి డైరీలో ఏమి రాసుకుంటావు కవిత్వాలు రాస్తావా, భర్త ఎగతాళి చేస్తాడు. ఆ రోజు సాయంత్రం ఆఫీస్ నుంచి వచ్చేటప్పుడు డైరీ మాత్రము తీసుకురాడు. కాని పన్నెండు రూపాయలు పెట్టి చీర తీసుకోని వస్తాడు. ఇది నువ్వు కట్టుకుంటే బొమ్మలా ఉంటావు అంటాడు భర్త. అందుకు రాజి నేను బొమ్మను కాదు అని విసురుగా సమాధానం చెబుతుంది. భార్యను చూసుకోవటం అంటే

ఆమె మనసుకి నచ్చిన పనులు చెయ్యటం, ఆమె ఇష్టాలను గౌరవించటం. చాలామంది భార్యలు ఏమి కొల్పోతునా  తెలియకుండానే జీవితాల్లో బ్రతుకుతుంటారు. ఆడవాల్లకి చీరలు నగలు కొంటే అతను మంచి భర్త అనే భ్రమలో బతుకుతుంటారు. నాలుగో సంఘటన పశ్చాతాపం కథ. ఈసారి వీక్లీలో పశ్చాత్తాపము కథ బాగుంది చదివావా అని రాజిని అడుగుతాడు. ఆ కథ నాకు నచ్చలేదు అని అంటుంది. చూసావా అందులో చివరికి భార్య భర్త కాళ్ల బేరానికి వస్తుంది అంటాడు. అవును భార్య భర్తని వదిలి వెళితే చుటుపక్కల వాళ్ళు అనే మాటలు, తల్లిదండ్రులు కూడా అర్థం చేసుకోకపోవటం, వీటన్నింటి వచ్చి వుండోచ్చు అంటుంది. అయినా ఏమాంటవ్ రాజి అలా చేయకూడదా అంటాడు భర్త. ఆత్మాభిమానం లేకుండా అతని కాళ్ల దగ్గర బ్రతకటం కంటే చావడం మేలు అంటుంది. నీలా ప్రతి ఒక్కరు ఇలానే ఆలోచిస్తే ఎవ్వరి సంసారాలు నిలబడవు. భర్త ఎన్ని తప్పులు చేసినా భార్య భరిస్తూ భర్త దగ్గరే వుండాలి. భర్తని వదిలి రావటం నేరం. అలా వదిలి వచ్చిన వాళ్లని సమాజం బ్రతకనివ్వదు. ఐదో సంఘటన రాంబావ రాక. మధుమూర్తి స్నేహితుడి ఊళ్లో డ్రామా చూడటానికి వెళతాడు. ఆ రోజు రాత్రి సినిమా చూసి బస్సు అందక రాజి అత్త కొడుకు రాంబావ ఇంటికి వస్తాడు. తెల్లవారుజామున వచ్చిన మధుమూర్తి రాంబావని చూసి కోపంగా లోపలికి వెళ్ళిపోతాడు. ఉదయాన్నే లేచిన రాజిని తప్పు చేసినదానిలా చూసి అనుమానిస్తాడు. అయినా నేను లేనప్పుడు ఇంటికి రావడం ఏంటి, బయట ఎక్కడైనా పడుకోవచ్చు కదా, ఇంట్లోకి తీసుకుని రావలా అని భార్యని అనుమానించి అవమానిస్తాడు. భర్తలేని సమయంలో ఇంటికి వచ్చినవారు, భార్యకు ఆత్మీయులు అయినా భర్త అనుమతితోనే ఆదరించాలి.

**కథా జీవితం కథ** 1966 నాటిది. రాసినవారు రంగనాయకమ్మ. ఇందులో ప్రధాన పాత్రలు ప్రకాశం, ఇందిర. వీరిద్దరు భార్య భర్తలు. ఇందిరకి ఆరోగ్యం బాగోలేక ఇబ్బంది పడుతుంది. భార్యను పుట్టింటికి పంపడు, భర్త ఎటువంటి సహాయం చేయ్యడు. మీ అమ్మను పిలిపించు ఇక్కడ నీకు బాగా అయ్యేంత వరకు చేయ్యడానికి, అమ్మ ఎక్కువ రోజులు ఇక్కడ ఉండలేదు, చెల్లి లలితను రమ్మంటాను. ప్రకాశం భార్యకి ఆరోగ్యం బాగోలేక పని చేయ్యకపోతె, ఆమెకి సంబంధించిన వాళ్లు పని చెయ్యాలి. భర్త యజమానికి బానిస అయినా భార్య పనిచేయకపోతే వాళ్ల తోబుట్టువులు పని చెయ్యాలి. ఒక బానిసని ఇంటికి తెచ్చుకున్నప్పుడు ఆమెకు ఆరోగ్యం

బాగోలేకపోతే ఆ ఇంటికి సంబంధించిన వాళ్ళు ఆ ఇంట్లో పనిచేయాలి. అందుకు ఈ కథ ఆధారం.

**మార్పు** కథ 1972 నాటిది. రాసినవారు స్వర్ణ ప్రభాత లక్ష్మి. ఇందులో ప్రధాన పాత్రలు మాలతి, శివ. స్త్రీ వివాహాని ముందు తండ్రి చెప్పినట్టుగా నడచుకోవాలి. వివాహం తరువాత భర్త ఏ విధంగా చెబితే అలా నడచుకోవాలి. తనకంటూ ఇష్టాలు, అభిప్రాయాలు అంటూ ఏమి ఉండకూడదు. మాలతి కేశవ ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. కేశవ హౌస్ సర్జన్ ఒక డాక్టర్ భార్య సమాజంలో ఎలా ఉండాలో అలా ఉండమని బలవంతపెట్టేవాడు. మాలతికి చదువు ఇష్టం లేకపోయినా భర్త కోసం బి. ఎ పూర్తి చేసింది. ఎప్పుడూ భర్తకోసం పరితపించే మనిషి మాలతి. కేశవను ఎంతో ప్రేమగా చూసుకునేది, బట్టల విషయంలో కూడా తనకు ఇష్టం లేకపొయినా పొట్టిగా కుట్టిన జాకెట్లను తొడిగించేవాడు. మాలతిని బలవంతంగా క్లబ్బులో జాయిన్ చేయించాడు. సంవత్సరం తిరిగేసారికి మాలతిలో చాలా మార్పు వచ్చింది. భర్తను సరిగా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వుండడం, మాటలు దురుసుగా మాట్లాడేది. కేశవ రోజు భాధ పడుతుండేవాడు. భార్యలో మార్పు తెచ్చింది ఆయనే, కాని ఆ మార్పు ఇప్పుడు ఆయనకి నచ్చడం లేదు. ఒక ఆవును తాడుతో కట్టినప్పుడు, ఆ తాడుమేర మాత్రమే వెళ్లాలి. అలానే స్త్రీ కూడ పురుషుడు ఇచ్చిన స్వేచ్ఛలోనే ఉండాలి.

**ఏరుదాటిన అమ్మ** కథ 1986 నాటిది. రాసినవారు రామలక్ష్మి. పిల్లల బాధ్యత ఎప్పటికి తల్లిదే. తల్లి చనిపోయిన పిల్లలను జాలిగా, చిన్నచూపుగా, ఆ చావుకి వీళ్ళే కారణం అయినట్టు చూస్తారు. ఈ కథలో కూడా చిన్నపిల్ల వాడి అమ్మ చనిపోతే, ఆ అబ్బాయి నాన్న 13 రోజులకే మరో పెళ్లి చేసుకుంటాడు. ఆ చిన్న పిల్లవాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. ఎప్పటికైనా వాళ్ల అమ్మ తిరిగి వస్తుందని ఎదురుచూస్తుంటాడు. వాళ్ల నాన్నకి పెళ్ళి జరిగే రోజున అ అబ్బాయి అమ్మమ్మ వస్తుంది. ఎంతో ఏడుస్తుంది. ఆ చిన్నపిల్లవాన్ని హత్తుకొని ఏడుస్తుంది. శుభమా అని పెళ్ళి జరుగుతుంటే నీ ఏడుపులు ఏంటి, అని వాళ్ల నానమ్మ విసుక్కుంటుంది. ఆ పిల్లవాని పరిస్థితి చూడలేక వాళ్ళ అమ్మమ్మ తీసుకెళుతుంది. అమ్మ చనిపోతే వాళ్ల అమ్మకు బాధ్యత అంటే ఆ స్త్రీ యొక్క తల్లిదండ్రులు బాధ్యత వహిస్తారు.

**ధర్మపత్ని** కథ 1998 నాటిది. రాసినవారు ముదిగంటి సుజాతరెడ్డి. ఇందులో ప్రధాన పాత్రలు రాజరావు, పిచ్చమ్మ. రాజరావు ఊరికి ప్రెసిడెంట్. పిచ్చమ్మ అమాయకురాలు. ఇంటిపని పిల్లల్ని కనడం, భర్తను చూసుకోవటం. ఎన్నడు బయటికి వెళ్ళి పనులు చేసింది కాదు. రాజరావు భార్య పిచ్చమ్మ. ఊర్లో రాజరావు తప్ప మరెవ్వరూ పోటికి నిలబడరు. చాలా సంవత్సరాలుగా అతనే ఎన్నికల్లో నిలబడుతున్నాడు. ఏకగ్రీవంగా గెలుస్తున్నాడు. ఒకసారి ఆడవాళ్లు మాత్రమే నిలబడాలని వచ్చింది. చాలా ఆలోచించాడు. పదవీ లేకుండా ఉండలేనని పిచ్చమ్మని ఎన్నికల్లో నిలబెడతాడు. ఎటువంటి పోటి లేకుండా గెలుస్తుంది. పత్రికల్లో, రేడియోల్లో పిచ్చమ్మ పేరు మారుమ్రోగుతుంది. తనకు ఎక్కడలేని ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మరుసటిరోజు సమావేశం ఉందని ముందుగానే పనులన్నీ చక్కబెట్టి బయలుదేరుతుండగా, భర్త ఆమెను ఆపేస్తాడు. ఎక్కడికి వెళ్ళేది ఏ సమావేశం లేదు. నువ్వు ఇంట్లో పని చూస్కో అని చెబుతాడు. ఆడవాళ్లకి పరిపాలించే తెలివితేటలు ఉన్నా, ఆమెను ఇంటికి పరిమితం చేస్తారు. హోదాల్లో అయినా ఎందులో అయినా, భర్త కంటే తక్కువగా ఉండాలి. భార్య ఉన్నతమైన హోదాల్లో ఉంటే భర్త అహంకారం దెబ్బతింటుంది. సమాజం అతన్ని చిన్నచూపు చూస్తుంది. ఇప్పటికి కొన్నిచోట్ల రాజకీయంగా, ఆడవాళ్ళను రానియ్యడం లేదు. భార్యలు కేవలం హోదాలో ఉన్న వాటిని భర్తలు నడిపిస్తూ ఉంటారు. కేవలం సంతకాలకి పనికివచ్చే యంత్రాలు స్త్రీలు.

**నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి?** కథ 1998 నాటిది. ఇందులో ప్రధాన పాత్ర సుగుణ. అమ్మాయి పుట్టడం అనేది నేరం. ఒకవేళ పుట్టినా ఆమె ఎటువంటి ఎమోషన్ లేకుండా, తండ్రి చేతుల్లోనో ఉండాలి. ఆమె జీవిత కర్తవ్యం వీళ్ళు ఏదైతే గౌరవం అనుకుంటున్నారో వంశ గౌరవం నిలబెట్టడం. రాఘవరావుకు మొదటి సంతానం సుగుణ. పుత్రుడు  పుడతాడేమోనానీ ఆశలుగన్న అతనికి ఆమె పుట్టడం ఏమాత్రం నచ్చలేదు. ఎప్పుడూ ఆమెతో మాట్లడేవాడు కాదు. సుగుణ పుట్టిందని తల్లిదే తప్పు అని నిందించాడు. సుగుణ ఎక్కువ చదివించలేదు. పది పాసవ్వగానే పదహారవ యేటనే పెళ్ళి చేశాడు. అల్లుడికి కట్న కానుకలు ఇచ్చి చేశాడు. పట్నంలో పెద్ద ఉద్యోగం. సుగుణ భర్త మోహనరావు. ఆమె ఎక్కడికి బయటికి వెళ్లనిచ్చేవాడు కాదు. భర్త ఉద్యోగానికి వెళ్తే ఇంటికి తాళం వేసుకొని వెళ్ళేవాడు. ఏది నోరు తెరచి అడగనిచ్చేవాడు కాదు. సుగుణ ఇంట్లో, వంట చేయడానికి, లైంగికపరమైన సుఖం ఇవ్వడానికి అంతే తప్ప, ఎందుకు

పనికిరాని మనిషి, ఆ భర్త దృష్టిలో వాళ్లు ఉంటున్న ఇల్లు ఆమెదే అయినా ఎలాంటి హక్కు ఉండదు. మోహనరావు ఏ చిన్నది, పెద్ద కారణాలు అక్కరలేదు కోప్పడ్డానికి, ఏదో వంకతో ఎప్పుడు తిట్టేవాడు. వారికి నలుగురు పిల్లలు. ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు. మోహనరావు ఇష్టంమేరకు వాళ్ల చదువులు పూర్తి అయ్యాయి. ఇద్దరి అమ్మాయిలకి సరైన చదువు చదివించకుండానే పెళ్లి చేసారు. ఏ నిర్ణయం అయినా మోహనరావుదే. ఇద్దరి అబ్బాయిలను డాక్టర్లని చేసి మంచి కట్నాలు తీసుకొని పెళ్ళి చేసాడు. కొన్ని సంవత్సరాలకు మోహనరావు మరణించటంతో సుగుణ ఆర్నేల్లు పెద్దబ్బాయి భూపతిరావు దగ్గర, చిన్న కొడుకు హరినాథ్ దగ్గర ఆర్నెల్లు ఉంటుంది. అలా ఒకరి పెత్తనం కింద ఉండటం సుగుణకి ఏ మాత్రం ఇష్టంలేదు. కొడుకులకు ఒకరోజు భయపడకుండా ధైర్యం చేసి చెబుతుంది వేరుగా ఉంటానని, వారిద్దరూ వినకూడనిది విననట్టు, నోరు మూసుకో నీకేం తెలీదు. మన వంశ గౌరవం ఏమావ్వలి. అందరూ మా గురించి ఏమానుకుంటారు. అంటే నాకు లోకం గురించి పట్టింపు లేదు అని వెళ్ళిపోతుంది. దాదాపు ఆమె ధైర్యంగా బయటికి రావడానికి యాభైయేళ్లు పట్టింది. చిన్నతనంలో రాఘవరావు, తరువాత భర్త మోహనరావు, ఆ తరువాత కొడుకులు భూపతి రావు, హరినాథరావు బానిస అయినా సుగుణ తరతరాల మార్పిడి కనిపిస్తుంది.

**పొరింగింటి పుల్లకూర** కథ 2000 నాటిది. రాసినవారు రాధికనోరి. ఇందులో ఇద్దరి స్త్రీల కథలు ఉన్నాయి. సత్య, నిత్యల కథలు. వీరు వివాహ వ్యవస్థలో బానిసలుగా ఉన్నారు. అందం వల్ల అమెరికా చేరిన సత్య. పేదరికం వల్ల కట్నం ఇవ్వలేక అరకొర చదివిన వ్యక్తిని పెళ్ళి చేసుకుంది. సత్య చదువుకున్నదే అయినా భర్తకు ఉద్యోగం చెయ్యటం ఇష్టం ఉండదని అందులో అమెరికాలో పని మనుషులు దొరకని కారణంగా ఆమెని జాబ్ చెయ్యనివ్వలేదు. ఆమె భర్తను కూతురిని చూసుకునే పనిమనిషి. ఆమె భావాలకు, అభిప్రాయాలకు తావు లేదు.

నిత్య స్కూల్‌తోనే చదువు ఆపేస్తుంది. భర్త వ్యవసాయం చేస్తాడు. ఉమ్మడి కుటుంబం వలన ఎంత సంపాదించినా సరిపోని డబ్బులు. బంధువులకు, భర్తకు చాకిరి చేస్తున్న నిత్య. సత్య అమెరికాలో బట్టలు ఉతకడానికి, అంట్లకు(సామానులకు)అన్నిటికి మిషన్లు ఉంటాయాని సంతోషపడుతుంది. బానిసత్వంలో కూడా వెసులుబాటు వెతుక్కుంటున్న నిత్య. సత్య ఆధునికతకి చిహ్నంగా ఉన్న, నిత్య పల్లెటూరి జీవితం సంతోషంగా ఉందని భ్రమపడుతుంది. సత్య బ్రతుకుని

చూసి నిత్య భ్రమపడుతుంది కాని వాస్తవం ఏంటంటే స్త్రీలు అమెరికాలో ఉన్నా, భారతదేశంలో ఉన్న ఇద్దరు బానిసలే.

**సహనానికి సరిహద్దు కథ** 2005 నాటిది. రాసినవారు కోపూరి పుష్పాదేవి. ఇందులో ప్రధాన పాత్రలు రాజ్యలక్ష్మి, రంగారావు. భార్య ఎంత పనిచేసినా, ఎంత తెలివైనది అయినా ఎలాంటి గుర్తింపు ఉండదు. ఆమె ఒక మనిషి, ఆమెకి మనసు ఉంటుంది అనే విషయాన్ని పూర్తిగా మర్చిపోయి ప్రవర్తిస్తుంటారు. రాజ్యలక్ష్మి, రంగారావు భార్యాభర్తలు. చిన్న షాప్‌తో జీవనం సాగిస్తుంటారు. రాజ్యలక్ష్మి ప్రోత్సాహంతో, తెలివితేటలతో ఆ షాప్‌ను పెద్ద షాప్‌గా మార్చింది. అయినా భర్త ఎప్పుడు ఎదో ఒకటి అంటూనే ఉంటాడు. ఆమె ఇంటా, బయట అన్ని పనులు చూసుకునేది. వీరికి ముగ్గురు పిల్లలు. అందరికి పెళ్ళిళ్ళు అయ్యి, రంగారావులో ఎటువంటి మార్పు లేదు. షాప్‌లో పనిచేసే గుమాస్తాల ముందు కూడా విలువ ఇచ్చేవాడు కాదు. బంధువుల ముందు కూడా నోటికి వచ్చినట్టు మాట్లాడేవాడు. రాజ్యలక్ష్మి ఎన్నో సంవత్సరాలుగా భరిస్తూనే ఉంది. ఇంకా భరించలేక వృద్ధాశ్రమంలో చేరతానని పిల్లలందరినీ పిలిపించి చెబుతుంది. అందరికి తెలుసు రంగారావు వల్ల చాలా సంవత్సరాల నుంచి విసిగిపోతుంది అని. కాని వారు అందుకు ఒప్పుకోలేదు. కొడుకు కిరణ్ ఇంటికి వెళ్ళింది. ఇంటినుంచి కొడుకు దగ్గరికి వెళ్ళినా, రాజ్యలక్ష్మిని వదిలి ఉండలేక, రంగారావు తప్పును తెలుసుకున్నానని చెప్పి మీ అమ్మను రమ్మని కిరణ్‌తో చెబుతారు. అందరూ ప్రయాణమై వస్తుండగా మార్గమధ్యంలో గుండెపోటుతో మరణిస్తుంది రాజ్యలక్ష్మి. అత్తిల్లు కథ 2005 నాటిది. రాసినవారు ఓల్గా. చాలామంది ఆడవాళ్ళు పరిస్థితులకు భయపడి ఇంట్లో బానిసలుగా ఉంటున్నారు. వాళ్లు ఉంటున్న ఇళ్లలో వారు పనిచేయడానికి మాత్రమే పనికి వస్తారు. ఆ ఇంటిపైగాని, ఆ ఇంటి వస్తువులపై ఎలాంటి అధికారం ఉండదు. చిన్నతనం నుంచి తల్లి తండ్రి దగ్గర గారాబంగా పెరిగిన బిడ్డ. తండ్రి టీచర్ తనకు ఉన్న స్థాయికి తగ్గట్టుగా, ప్రభుత్వ చిరుద్యోగికి ఇచ్చి పెళ్ళి చేస్తాడు. ఎటువంటి కష్టం ఎరుగని అమ్మాయి, చేయని అమ్మాయి. ఆ ఇంటి వాతావరణం ఆ అమ్మాయికి రెక్కలు విరిచినట్టుగా వుంది. ఎన్నో సంవత్సరాలుగా ఇంటికే పరిమితం అయ్యింది. పిల్లలను కనడం, వారిని చూసుకోవటం, ఇంట్లో వంట చెయ్యడం. పిల్లలు పెద్దవాళ్లు అయినా ఎటువంటి మార్పు లేదు. పిల్లలనుంచి కూడా ఆమెకు ఏ విధమైన విలువ ఇచ్చేవారు కాదు. మగళ్లు కష్టపడితే

ఆడవాళ్ళు ఇంటి దగ్గర తిని కూర్చొనే పశువులు అని వారి ఉద్దేశం. పెద్ద కుమారుడికి ఉమతో వివాహం అయ్యింది. ఉమని చూడగానే ఆమెకు సంతోషం వేసినా, ఆ ఊబిలోకి మరో ఆడపిల్ల బలి అవ్వటం బాధాకరంగా ఉంది. ఇలాగే సంవత్సరం గడిచింది. ఉమని తన కొడుకు నిర్దాక్షినంగా దుర్భాష లాడటం గమనించింది. కారణం కనుక్కోగా ఉమ 2 లక్షలు కట్నం బాకి ఉన్నారు. వాళ్ల నాన్న ఇచ్చే పరిస్థితుల్లో కూడా లేదు. ఉమా మిగిలిన కట్నం ఇవ్వకపోవడం వల్ల పుట్టింటిలో వదిలేశాడు. అందులో కూడా వాళ్ల అమ్మని తప్పు పడతాడు. వేరే అత్తలు అయితే వసూలు చేసేవారు. నీకేం చేతగాదు. అని కొడుకు తిట్టేవాడు. కొంతమంది బంధువుల రాయబారాల ద్వారా తిరిగి వస్తుంది. రాగానే ఉమని చూసి ఏడుస్తుంది అత్త. ఆమె ఉమని కాపాడలేని పరిస్థితి, ఎదిరించనూ లేదు. పాతికేళ్ళుగా అలవాటుపడిన జీవితం ఒకరోజు భయంకరమైన అరుపులు చూస్తే ఉమ నిప్పటుంచుకున్నది. ఇందుకు కారణం అత్త వేధింపులు అని అభం శుభం తెలియని అత్తగారిని జైల్లో వేశారు. ఇందుకు కారణం అయినా వాళ్లు ఎన్నో కట్టల డబ్బు ఇచ్చి అత్తగారిని జైల్లో పెట్టించారు. పెద్ద కొడుకు బ్లాక్ మెయిల్ నువ్వు నిజం చెబితే మా ఉద్యోగాల పోతాయి. నేను నాన్న మందు తాగి చనిపోతాం అని, బయటికి వచ్చి ఏమి సాధించలేనని తెలిసి 7 సంవత్సరాల జైలు శిక్ష తరువాత ఇకమీదనైన నేను స్వతంత్రంగా బ్రతకాలి. ఇన్నాళ్లు ఆలస్యం చేశాను. నేను ఉమా బయటికి వచ్చి బ్రతికినా, ఉమా బ్రతికేది అనుకుంటుంది. స్వతంత్రంగా బ్రతకడానికి సిద్ధపడుతుంది.

### 3.10. విధవరాలు

భర్త చనిపోయిన వారిని విధవరాలు అంటారు. భార్య చనిపోయిన వారిని ఏమాంటరో అంత వాడుకలో లేదు. ఎక్కువగా విధవరాళ్లకి ఉండే పేర్లు ముండ, ముండమోపి నిందర్థాన్ని ఇచ్చే విధంగా ఉంటాయి. ఈ పేర్లు ప్రాంతాన్ని బట్టి మారవచ్చు. విధవరాలైన వారిని తల్లితండ్రులు కూడా భారంగా భావిస్తారు. ఆమె ఎన్ని సంవత్సరాలు అయినా అత్తింట్లోనో, పుట్టింటిలోనూ చాకిరి చేస్తూ , పిల్లల కోసం బ్రతకాలి. మన సమాజంలో సంస్కృతిలో ఎన్నో మార్పులు వస్తున్నప్పటికి, ఇలాంటి స్త్రీల విషయంలో మార్పు లేదు. ధైర్యం చేసి ఒంటరిగా బ్రతికితే, ఉండటానికి ఇల్లు కూడా ఇవ్వరు. పునర్వివాహానికి తల్లితండ్రులు అంగీకరించరు. ఆమె ఎక్కడ ఏ పనిచేసినా, ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. శుభకార్యాలకు ఆహ్వానించరు. సొంత కూతురు

లేదా కొడుకు వివాహం అయినా ఎక్కడో దూరం నుండి చూడాలి. లేదా పెళ్ళి అంత అయిపోయిన తరువాత వచ్చి ఆశీర్వదించాలి. విధవరాలు పునర్వివాహం చేసుకుంటే పిల్లలకు వివాహం అవ్వదన్న అపోహ ఉంది. తల్లితండ్రులు చేసిన పాపం వలన కూతురు విధవరాలు అయ్యిందన్న మూఢనమ్మకాలు కూడా ఉన్నాయి. ఆమె అందమైన, ఆకర్షనీయమైన దుస్తులు ధరించటానికి వీలు లేదు. ఆమె ఇష్టాలకు ఏలాంటి గౌరవం లభించదు. చిన్న వయసులో భర్త చనిపోతే ఇలాంటి శిక్షలన్ని భరించాలి. ఆమెకు ఎలాంటి విద్యార్హతలు లేని, ఆస్తిలేని వారైతే అత్తింట్లోనో పుట్టింట్లోనో మాటలు పడుతూ బానిసలుగా బ్రతకాలి. భార్య చనిపోయినప్పుడు, భర్త చనిపోయినప్పుడు చేసే కార్యాలలో చాలా వ్యత్యాసం ఉంది. స్త్రీకి అయితే శవం దగ్గర గాజులు పగులకొట్టించడం, తాళి తెంచడం, తరువాత తెల్ల బట్టలు ధరింపచేసేలా చేస్తారు. పురుషుడు వీటన్నంటికి అతీతం. వితంతు స్త్రీల అక్రమ సంబంధాలు ప్రోత్సహిస్తారు. కాని మరో పెళ్ళి మాత్రం చేయడానికి ఒప్పుకోరు. చాలామంది ఆర్థిక అవసరాల కోసం వ్యభిచారాన్ని వృత్తిగా ఎంచుకుంటున్నారు. అదే పురుషుడు పెళ్లైన ఐదు నెలలకి భార్య చనిపోయిన, యాభై యేళ్ల ముసలివాడైన పునర్వివాహం చేసుకుంటాడు. భారతదేశంలో విడో రీ మ్యారేజ్ చట్టం 1856లో వచ్చింది. కాని కార్యాచరణలో ఏ విధంగాను ఏ చట్టం వినియోగించబడలేదు. కొన్ని ప్రభుత్వాలు వితంతువులకి పింఛన్ కూడ ఇస్తున్నారు. కాని వితంతువులకి స్వయం ఉపాధి ప్రభుత్వం కల్పించాలి. వృత్తి విద్య కోర్స్‌లు నేర్పించాలి. వారు బ్రతకడానికి మార్గాలు, వారిపై ఉన్న మూఢనమ్మకాలని తొలగించాలి. వారికోసం ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ కేటాయిస్తే వారు స్వతంత్రంగా బ్రతకగలరు. వితంతు వివాహాలను ప్రభుత్వం ప్రోత్సహించాలి. వితంతువును పెళ్లాడితే మధ్యప్రదేశ్ ప్రభుత్వం 20 లక్షలు ఇస్తానంటుంది. అయితే ఇక్కడ ఒక నిబంధన ఉంది. వరుడికి మొదటి వివాహం కావడంతోపాటు 45 యేళ్లు దాటకూడదు. దేశంలో ఇదే తొలిసారి ప్రవేశపెట్టింది. ఇలాంటి నూతన చట్టలు దేశమంతటా అమలు అవుతే కొంతలో కొంత మార్పు సాధ్యం అయి వితంతు వివాహాలు జరగొచ్చు.

**దీర్ఘ సుమంగళి భవ** కథ1928 నాటిది. రాసినవారు కనుపర్తి వరలక్ష్మమ్మ. ఇందులో ప్రధాన పాత్ర పార్వతి. శివయ్య ఊర్లో పెద్ద మనిషి. ఊర్లో ఉన్న అనవసరపు కట్టుబాట్లు పాటించేలా చేయడం వీరి పని. శివయ్యకు ఒక్కగానొక్క కూతురు పార్వతి. కూతురుని ఊర్లో ఉన్న

కట్టుబాట్లకు విరుద్ధంగానే చదివించాడు. ఎవ్వరు ఆమె గురించి ప్రస్తావించిన నాకు మగ పిల్లలు లేని కారణంగా పార్వతిని చదివిస్తున్న అని చెప్పుకొచ్చాడు. బి ఎ చదివిన అబ్బాయిని చూసి పెళ్ళి చేశాడు. ఆరు నెలలకే భర్త చనిపోయాడు. పార్వతి విధవరాలు అయ్యిందని చాలా భాధపడ్డారు. పార్వతి రజస్వల అయ్యింది. ఆమె విధవరాలు అవ్వడం చేత అలంకరణ చేయలేదు. చిన్ననాటి స్నేహితులు శివయ్య ఇద్దరికి యేడు, ఎనిమిది సంవత్సరాలు వయో భేదం ఉంటుంది. శివయ్యకు పార్వతిపై మంచి అభిప్రాయం ఉంది. శివయ్య ఇంటినుంచి పారిపోయి మూడు సంవత్సరాల తర్వాత బారిష్టర్ అయ్యి వచ్చాడు. పార్వతి విషయం తెలుసుకున్న శివయ్య చాలా బాధపడ్డాడు. పార్వతి ఇంటికి వెళ్ళి ఎలా ఓదార్చాలో అర్థంకాదు. పార్వతికి శివయ్యను చూడగానే దుఃఖం పొంగుకోచ్చింది. ఇద్దరికి అర్థం అయ్యింది. పార్వతి కనిపించడం లేదు అన్న వార్త ఊరంత వ్యాపించింది. గ్రామస్థులు అందరూ పలు అనుమానాలు వ్యక్తం చేశారు. శివయ్య, భార్య తిండి నిద్రహారాలు మాని పార్వతి కోసం ఏడుస్తున్నారు. రెండు రోజుల తర్వాత ఉత్తరం అందుకుంటాడు శివయ్య. పెళ్ళిచేసుకుంటున్నాను గుంటూరులో అని ఆ ఉత్తరంలో ఉంటుంది. శివయ్యను పార్వతి పెళ్ళి చేసుంకుంటుంది అన్న భాధ కంటే ఊర్లో పరువు పోతుంది అని భాధపడతాడు. పెళ్లి ఆపే ప్రయత్నం చెయ్యడానికి వెళ్ళినా శివయ్యకు అప్పటికే వివాహం చేసుకున్న పార్వతి కాళ్ల మీద పడగానే దీర్ఘ సుమంగళి భవ అని ఆశీర్వదించాడు.

**స్త్రీతత్వము** కథ 1934 నాటిది. రాసినవారు నండూరి సుబ్బలక్ష్మి. ఈ కథలో ఒక బాలవివాహిత మరో వితంతువుకు పెళ్ళి జరిగేలా చేస్తుంది. మనోరమకు పదేళ్ల వయసుకే వివాహం అవుతుంది. కొద్ది రోజులకే భర్త మరణిస్తాడు. ఆమె తల్లి కూడా మరణించింది. మనోరమ నాన్న రామబ్రహ్మం కూతురు వయసున్న పూర్ణిమను వివాహం చేసుకుంటాడు. రామబ్రహ్మంకి పూర్ణిమకి మొదటి రాత్రి సిద్ధం చేసినప్పుడు అతన్ని ఒక ప్రశ్న అడుగుతుంది. మీరు నా శరిరాన్ని ప్రేమించి పెళ్ళి చేసుకున్నారా లేక మీకు తోడు కోసం చేసుకున్నార అని అడిగితే, అతడు ఏమి చెప్పాలో తెలియక ఇప్పుడు నన్ను ఏమి చేయమంటావు అన్నాడు. మీరు చేసిందే రెండవ పెళ్ళి. మనోరమకు –మళ్ళి పెళ్ళి చేయండి. ఆమె నా సమవయస్కురాలు. మన బిడ్డ ఇంట్లో ఉండగ ఈ విధంగా చేయటం సబబు కాదు అని చెబుతుంది. ఆమె కోరినట్లుగానే మనోరమకు పెళ్ళి అయ్యింది. పిల్లలు లేని

వితంతువైన మనోరమకు పెళ్ళి అయ్యింది కాని పిల్లలు ఉన్న స్త్రీని ఆ పిల్లల జీవితాలకే అంకితం చేస్తారు.

**విధవ పట్ల కనీస ధర్మం** కథ 1958 నాటిది. రాసినవారు రంగనాయకమ్మ. ఇందులో పాత్రలు పెద్దగా కనిపించవు.  కాని కుసుమ అనే పాత్రకు వాళ్ల స్నేహితురాలు ఒక విధవరాలి గురించి ఉత్తరం రాస్తుంది. తాను స్నేహితురాలిగా భావిస్తున్న విధవరాలిని, సంక్రాంతి పండుగ రోజు పేరంటానికి పిలుస్తుంది. ఆ విధవరాలు నిర్మోహమాటంగా రాను అని చెబుతుంది. నేను అక్కడికి వచ్చి అవమానపడలేను. అందరూ నన్ను చూసి గుసగుసలు, మిగతవారు రావడానికి ఇష్టపడరు. మీ అమ్మ, నాయనమ్మ కూడా ఇష్టపడరు అంటుంది. చూసావుగా మా ఇంట్లో పెళ్ళి జరిగినప్పుడు, బంతిలో తినడానికి కూర్చోంటే, మిగతవాళ్ళు పక్కన కూర్చోని తినడానికి కూడా ఇష్టపడలేదు. ఇవన్నీ విన్న ఆమె మౌనంగా వెనుతిరిగింది. మనం ఇప్పటికి ఇలాంటివి చూస్తూనే వుంటాం. గ్రామాలలో ఎటైనా ఊర్లకు వెళ్ళేప్పుడు ఎదురుపడితే అపశకునంగా భావిస్తారు. ఆమె ఎవరితో చనువుగా మాట్లాడినా అపార్థం చేసుకుంటారు. ఇలాంటివి భార్యలు చనిపోయిన మగవారికి మినహాయింపు. వీళ్లని పేరంటానికి పిలవరు. ఒకవేళ పిలిచినా ఏదో వంకతో అవమానిస్తారు.

### 3.11. ఒంటరితనం

మనిషి ఒంటరిగా బ్రతకడం అనేది చాలా కష్టం. కాని ఒంటరితనంలో ఆనందాన్ని వెతుక్కునేవాళ్ళు ఉంటారు. అలాగే స్వయంగా నిర్ణయించుకోవడానికి కారణాలు లేకపోలేదు. ఇందులో స్త్రీ భర్త అధికారాన్ని భరించలేక ఒంటరిగా ఉండాటానికి ఇష్టపడుతున్నారు. పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీలయితే వారి ఒంటరితనాన్ని అవకాశంగా తీసుకుంటారు.

**ముక్త కథ** 1997 నాటిది రాసినవారు కుప్పిలి పద్మ. ముక్త చిన్నతనం నుంచి అమ్మ నాన్న తయారు చేసిన పంజరంలో బ్రతుకుతున్న వ్యక్తి. తండ్రి ఆజ్ఞలలో, కఠినమైన శిక్షణలో పెరుగుతున్నది. బలంవతపు చదువు. ఆటలంటే ఇష్టం అయిన ముక్త. అవి జిల్లాస్థాయి పోటిలైనా సాయంత్రం ఇంటికి చేరాల్సిందే. లేకపోతే, నాన్న మందలింపులు, అమ్మ మాటలు ఆమెను భయపెట్టాయి. ఉద్యోగం సాధించిన ముక్త అన్న వలె మొదటి జీతం తల్లి చేతిలో పెట్టింది, ఆ

ఉద్యోగపు ఆనందం కూడా ఎక్కువకాలం నిలవలేదు. నెల, నెల వచ్చే జీతం తప్పనిసరిగా అమ్మ చేతిలో పెట్టాలి. ఇలాంటి వాటికి అన్న మినహాయింపు. తనకంటూ పాకెట్ మనీ కింద డబ్బునంత ఖర్చు పెట్టేవాడు. ట్రాన్స్ ఫర్ వల్ల కొద్దిరోజులు అన్న వదినలతో, అక్క బావలతో వున్నది. ఎక్కడ ఉన్న తన సంపాదనపై తనకు అధికారం ఉండేది కాదు. ఆ కుటుంబాల కోసము జీతం చాలక లోన్ ద్వారా అప్పులు కూడా చేసింది. ముక్త స్నేహితురాలు బృంద. స్వంతంగా ఫ్లాట్ రెంటుకు తీసుకుని ఒంటరిగా, పెళ్ళికి దూరంగా బ్రతుకుతుంది. బృంద ఇంటికి వెళ్లిన ముక్త తనకు స్నేహితురాలిలా బ్రతకాలనిపించింది. కుటుంబంతో స్త్రీ ఒంటరిగా బ్రతికినా ఆ కుటుంబలోని పిల్లల కోసం, పెద్దల కోసం జీవితాన్ని త్యాగం చేయాలి. స్వేచ్ఛగా కూడా బ్రతకనివ్వరు. ఎవ్వరి అధికారంలో ముఖ్యంగా భర్త అధికారంలో ఉండకూడదని ఒంటరిగా ఉండాలని నిర్ణయించుకుంది. బంధనాల నుంచి, ముక్త విముక్తురాలు అయ్యింది.

*****

# అధ్యాయం-4

# చట్టాలు-వివాహ పరిణామం

# అధ్యాయం-4

# చట్టాలు-వివాహ పరిణామం

**పరిచయం:**

చట్టం సమాజంలోని శాంతి భద్రతలను నెలకొల్పుకోవడానికి ప్రజాస్వామ్యయుతంగా ఏర్పరచుకున్న వ్యవస్థ నిర్మాణం. మనల్ని ఇతరుల నుంచి రక్షించుకోవడానికి చట్టం అవసరం. ఒక వ్యక్తి ఉదయం లేచినప్పటి నుంచి ఇతరులకి ఇబ్బంది కలిగించకుండా బాధ్యతతో వ్యవహరించడానికి పని చేస్తుంది. ప్రజల ఆస్తులను కాపాడటానికి, రాష్ట్రాలు నియంతృత్వ పాలన కొనసాగించడానికి చట్టం ఉపయోగపడుతుంది. సమాజంలోని నివసించే ప్రతి ఒక్కరు చట్టానికి కట్టుబడి పని చేయాలి. చట్ట విరోధులుగా మారితే శిక్షింపబడతారు. పూర్వం గ్రామాలలో ఎవ్వరికీ వారికి ఒక నాయకుడు ఉండేవాడు. ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు తప్పు ఒప్పులను నిర్ణయించేవాడు. ప్రాంతాలను బట్టి వారికి పాలకులు ఉండేవారు. క్రమేణ మార్పులు సంభవించాయి. రాష్ట్రాలలో శాసన సభ ద్వారా నిర్మితమవుతాయి. మానవులంతా క్రమ శిక్షణతో, విలువలతో జీవించాలంటే చట్టాల అవసరం ఎంతైనా ఉంది. స్త్రీ పురుషుల పట్ల చట్టాలు కూడా సమాన ధర్మాన్ని పాటించడం లేదు. "అన్ని చట్టాలు సుమారుగా పురుషునికి, ధనిక వర్గానికి అనుకూలంగా ఉంటాయి. చాలా చట్టాలు మతాలు ధర్మ స్మృతులు ఆధారంగా చేసుకొని నిర్మించినవే కాబట్టి చట్టాలు కూడా జెండర్ వివక్షతో ఉన్నవే అని చెప్పొచ్చు" (స్త్రీవాద కథలు స్త్రీల జీవిత చిత్రణ. 2007:15).

"స్వతంత్ర్యానంతరం స్త్రీ పురుషులకు సమాన హక్కులు కల్పించినా–అవి అమలులోకి రాలేదు. దీనికి కారణం ఇతర దేశాల లోపలేగాక మన దేశంలో చట్టం కన్నా సంస్కృతే బలియమైనదవడమే. మహిళల సంక్షేమం కోసం 1947 నుండి అనేక చట్టాలు ఆమోదించారు. స్త్రీల వివాహ సంబంధ ప్రత్యేక చట్టం (1955), హిందూ వారసత్వ చట్టం (1956), వరకట్న నిషేధ చట్టం (1961), స్త్రీ– పురుషులు సమాన వేతన చట్టం (1976), కుటుంబ న్యాయస్థానాల చట్టం (1984) మొదలైనవి ఎన్నో వచ్చాయి. కానీ వీటిని అమలు జరిపే తీరు, ఫలితాలు పరిశీలిస్తే పితృస్వామ్యం స్వరూపం బయటపడుతుంది. న్యాయాధిపతులు కూడా పితృస్వామిక

దృక్పథంతోనే ఆలోచించి న్యాయం చెప్పడం కన్పిస్తుంది. పురుషుడు తప్పు చేసినా, స్త్రీ అజాగ్రత్తగా ఉండడమేనని–ఆమె వేషధారణో, ఆమె మాటతీరుతోనో ఆకర్షించడం వలనే పురుషుడు తప్పు చేసాడనే ధోరణిలోనే ఆలోచిస్తారు. ఇదంతా పితృస్వామ్య భావజాల ప్రభావమే" (స్త్రీవాద కథలు స్త్రీల జీవిత చిత్రణ. 2007:15). ఇక ఒక్కో చట్టం విడి విడిగా, అది సమాజంలో పని చేసిన తీరు, అలాగే అవగాహన రీత్యా జరిగిన పరిణామాలు తెలుసుకుందాం.

## 4.1. శారద వివాహ చట్టం-1930

'శారీరక, మానసిక పెరుగుదల జరగక ముందే వివాహం చేయడాన్ని బాల్యం వివాహం అంటారు'. 2006 చట్టం ప్రకారం బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండాలి. నిర్ణీత వయసు కంటే ముందు జరిగే వివాహాలన్నీ బాల్య వివాహాలు. ప్రపంచంలో 18 సంవత్సరాలు కంటే ముందే బాల్య వివాహాల శాతం 19%. భారతదేశంలో బాల్య వివాహాల శాతం 27% (NFHS 2016). వివాహ వయసు కూడా 1929 నుండి 2022 వరకు బాల్య వివాహ నిషేధ చట్టంలో చాల సవరణలు అయ్యాయి. 1929 బాలికల వివాహ వయసు 14, బాలురకు 18 యేళ్లు ఉండాలని నిర్ణయించింది. 1949 లో మళ్ళీ సవరణ చేసి బాలికల వయసు 15 యేళ్లకి పెంచారు. 1978 లో ఇదే శారద వివాహ చట్టాన్ని సవరించి యువతుల పెళ్లి వయసు 18 యేళ్లు, యువకుల వయసు 21 యేళ్లుగా నిర్ధారించారు. బాల్య వివాహ నిషేధ చట్టం, ప్రత్యేక వివాహ చట్టం ప్రకారం హిందు వివాహ చట్టంలో సవరణలు తెచ్చారు. 2021 డిసెంబర్ 16 న బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ సవరణ ద్వారా అమ్మాయిల పెళ్లి వయసు 18 నుంచి 21 సంవత్సరాలకు పెంచారు. దీనికోసం జయా జైట్లీ సారథ్యంలో నీతి అయోగ్ టాస్క్ ఫోర్స్‌ను కమిటిని నియమించింది. 2021లో కేంద్ర మంత్రి వర్గం బాలికల వయసు 18 నుంచి 21 చెయ్యడానికి ఆమోదం తెలిపింది.

భారత దేశంలో పూర్వం బాల్య వివాహాలు ఎక్కువగా జరిగేవి. వాటిని అరికట్టేందుకు 1927 లో హర్ బిలాస్ శారద అనే సభ్యుడు కేంద్ర శాసన సభలో ప్రవేశ పెట్టిన బిల్లు, చట్టంగా రూపొందింది. ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం బాల్య వివాహాలను నిరోధించడం. అప్పటి సంఘసంస్కర్తలెందరో కందుకూరి వీరేశలింగం పంతులు వంటివారు బాల్య వివాహాల నిషేధానికై కృషి చేస్తూనే వున్నారు. గాంధి సూచన మేరకు 1927 ఫిబ్రవరి 1న కేంద్ర శాసన సభలో బిల్లు

ప్రవేశపెట్టారు. 1929 సెప్టెంబర్ 29 న ఈ బిల్లు సభ ఆమోదం పొందింది. 1930 ఏప్రిల్ 1 అమలులోకి వచ్చింది. ఈ చట్టానికి మూల కారకుడైన హర్ బిలాస్ శారద వలన శారద చట్టం అనే పేరు పెట్టారు. ఇదే శారద చట్టం. పూర్వం విదేశీయుల పాలనలో బాలికలకు భద్రత ఉండేది కాదు. అత్యాచా జరగడం వలన చిన్న పిల్లలకు వివాహం చేసేవారు. అందుకే ఈ చట్టం కూడా బ్రిటిష్ వారి పాలనలో వచ్చింది. నేడు బాల్యవివాహాలకి కారణం నిరక్షరాస్యత. తల్లి తండ్రుల అవగాహన లోపం.

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జీవితాలను అతలాకుతలం చేసింది కొవిడ్. బాలికల పాలిట శాపంగా మారింది. కొవిడ్ సమయంలో పాఠశాలలు లేకపోవడం. బాల్య వివాహాలకు దారి తీసింది. ఈ మధ్య కాలంలో బాలికలపై అత్యాచా ఎక్కువగా జరుగుతున్నాయి. తల్లిదండ్రులకి ఆడపిల్లల్ని పెంచడం సవాలుగా మారింది. చిన్న వయసులో వివాహాలు అవ్వడం వల్ల బాల బాలికలకు ఇద్దరికి నష్టమే కాని, బాలురతో పోలిస్తే బాలికలకు ఎక్కువ నష్టం. బాలికలకు ఏ విషయం అయినా కుటుంబం నిర్ణయిస్తుంది. ఎంచుకునే స్వేచ్ఛ ఉండదు. సమాజంపై, పిల్లల్ని పెంచడంపై అవగాహన లేకుండా గర్భాన్ని దాల్చుతున్నారు. పిల్లల్ని కనే సమయంలో శరీరం సహకరించక మరణం సంభవించవచ్చు, లేదా బిడ్డ అయినా మరణించవచ్చు.

చిన్న వయసులోనే వివాహం చెయ్యడం వలన లైంగిక వేధింపులకు గురి అవుతున్నారు. అలాగే వారి అమూల్యమైన బాల్యాన్ని, విద్యని కోల్పోతున్నారు. శారీరక దౌర్డ్యం లేని కారణంగా ప్రసూతి మరణాలు, శిశు మరణాలు సంభవిస్తున్నాయి. బాల్య వివాహానికి పాల్పడినా, చేసిన వారు అయినా శిక్షార్హులు. వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా విధిస్తారు. ప్రభుత్వం వీటిని నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నా విఫలం అవుతున్నారు. ఎన్ని నూతన పథకాలు ఆవిష్కరించినప్పటికి నిష్ప్రయోజనంగా ఉన్నాయి. కాలం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, బాలికల విషయంలో చదువు అందనంత దూరంలో ఉంది, విద్య లేకపోవడం, చట్టాలపై అవగాహన లోపించడం, తల్లి తండ్రులను ఎదిరించి నిలబడే ధైర్యం లేక వివాహాలు చేసుకుంటున్నారు.

బాల్య వివాహాల గురించి చర్చించినప్పుడు ఒక స్త్రీ గురించి తప్పనిసరిగా చెప్పుకోవాలి. ఆమె రుక్మ భాయి. బ్రిటిష్ ఇండియా మహిళా వైద్యులలో ఒకరు. మహారాష్ట్రకి చెందిన జనార్దన్ పాండురంగ, జయంతి బాయి దంపతులకు జన్మించింది. ఈ 11 యేళ్ల వయసులోనే 19 యేళ్ల దాదాజి బిఖాజితో వివాహం జరిగింది. చూట్టూ ఉన్న పరిస్థితుల కారణంగా సోమరిగా, దుర్మార్గుడిగా తయారయ్యాడు. పన్నెండేళ్ళ వయసులో రుక్మబాయి అతని దగ్గరికి వెళ్లడానికి నిరాకరించింది. తన భార్య కావాలని కోరుతూ 1885 లో కోర్టులో కేస్ వేశాడు. మొదటగా ఈ కేస్‌ను కొట్టివేశారు. 1886 లో కేస్ పునర్వి   రణకు రాగ, రుక్మబాయిని సమర్థిస్తూ, వ్యతిరేకమైన చర్చలు జరిగాయి. అప్పట్లో ఈ వార్త దుమారం లేపింది. ఈ సమయంలోనే ఒక భారతీయ మహిళ అనే కలం పేరుతో 'The times of India' వరుసగా వ్యాసాలు పంపారు. అందులో కొంత భాగం కింద ఇవ్వబడింది.

"I am one of those unfortunate Hindu women whose hard lot is to suffer the unnamable miseries entailed by the custom of early marriage. This wicked practice of child marriage has destroyed the happiness of my life. It comes between me and the thing which I prize above all others -study mental cultivation. Without the least fault of mine I am doomed to seclusion; every aspiration of mine to rise above my ignorant sisters is looked down upon with suspicion and is interpreted in the most uncharitable manner" Rukhmabai (child marriage in India, socio – legal Human Rights dimensions: introduction)

ఈ వ్యాసాల వల్ల ప్రజలలో వచ్చిన చైతన్యం, రుక్మబాయికి మద్దతును ఇచ్చేలా చేసింది. 1887లో మార్చి 4 న భర్తతో కలిసి ఉండాలి లేదా 6 నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. ఆమె శిక్ష అనుభవించడానికి సిద్దంగా వున్నానని ధైర్యంగా చెప్పారు. చివరికి 1888లో 2000 రూపాయలు చెల్లించి దాదాజితో తెగతెంపులు చేసుకున్నారు. ఆనాటికి బాల్య వివాహ నిషేధ చట్టం లేదు. హిందు వివాహానికి సంబంధించి ఇలాంటి కేస్‌లు చాలా అరుదు. నాలుగేళ్ల సుధీర్ఘ ప్రయాణంలో, దాదాజితో రాజికి రాలేదు. రుక్మబాయి ధైర్యంగా నిలబడి గెలిచింది. ఇన్ని శతాబ్దాలు మారినా, సమాజం అక్కడే ఆగిపోయింది. రుక్మబాయి ధైర్యంగా ముందడుగు వేసింది. ప్రతి అమ్మాయి ఆమెలా వెయ్యగల్గితే, కొంతలో కొంత బాల్య వివాహాలను తగ్గించవచ్చు.

## 4.2. బాల్య వివాహ నిరోధక చట్టం-1954

బాల్య వివాహాలు అవ్వడానికి ప్రధాన కారణం పేదరికం. గ్రామీణ ప్రాంతాలలో బాలికలకు కనీస అవసరాలు లేకపోవడం. తిండి బట్ట గూడు కోసం వయసులో పెద్దవారితోగాని, ఏ సంబంధం దొరికితే వారితో వివాహం చేస్తారు. చదువు లేకపోవడం కూడా మరొక కారణం. గ్రామాలలో బాలికలు పాఠశాల స్థాయిలోనే డ్రాప్ అవుతూ ఉంటారు. ఉన్నత స్థాయి విద్యలన్నీ డబ్బుతో కూడుకున్నవి కాబట్టి, చదివించే స్థోమత లేక, ప్రభుత్వ పథకాల గురించి తల్లిదండ్రులకి కూడా అవగాహన లేకపోవడం ఇందుకు కారణం. కుటుంబ సంప్రదాయాల వల్ల కూడా బాల్య వివాహాలు చేస్తుంటారు. ఒక అమ్మాయికి 13యేళ్లకి వివాహం చేసినప్పుడు ఆ తరువాతి అమ్మాయికకి కూడా ఇంచుమించుగా అదే వయసుకు చేస్తారు. ఇలా బాల్య వివాహాలు అయినా బాలికలు గర్భం దాల్చితే ఆరోగ్య సమస్యలు ఎదుర్కొని, ప్రసవ సమయంలో మరణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. బాలికలకు పెళ్ళిపై అవగాహన లేకపోవడం వల్ల గృహ హింసను అనుభవిస్తున్నారు. అత్యాచారం లైంగిక వేధింపులు, శారీరక మానసిక హింసలకు ఎక్కువగా గురి అవుతారు. బలవంతపు బాల్య వివాహాల సెక్స్ ట్రాఫికెంగ్ కూడా జరుగుతుంది. పెళ్ళి చేసుకొని విదేశాల్లో అమ్మేయటం. అమ్మాయిలను అమ్మేయటం అనే సంస్కృతి ముస్లింలలో ఎక్కువగా జరుగుతాయి. ముస్లింలు నమ్మి వారి వేరే దేశాల వాళ్ళకు ఇచ్చి చేసి, అక్కడ సెక్స్ ట్రాఫికింగ్‌లో ఇరుక్కుని చిత్రహింసలు అనుభవిస్తుంటారు.

“ఏ సమాజంలోనైనా ఉనికిలో ఉన్న ఆర్థిక, సాంస్కృతిక నిర్మాణాలే మానవ సంబంధాల్ని అందులో భాగంగా స్త్రీ పురుష సంబంధాలను నిర్ధారిస్తాయి. స్త్రీని ఒక వ్యక్తిగా గుర్తించటం, గౌరవించటం మొదలైన అంశాలు సంస్కృతి విలువలపైనే ఆధారపడి ఉంటాయి. అయితే సంస్కృతి దానంతట అదే స్వతంత్రంగా, విడిగా ఉండదు. అస్థిత్వంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ నిర్మాణాలతో ముడిపడి ఉంటుంది. ఇది సృష్టించే విలువలు సంస్కృతి తీరుతెన్నులను నిర్ణయిస్తాయి. ప్రపంచీకరణ సాంద్రత, విస్తృతి రోజురోజుకు బలోపేతమవుతున్న ప్రస్తుత నేపథ్యంలో బలపడేది, స్థిరపడేది ఖచ్చితంగా సామ్రాజ్యవాద సంస్కృతే. కాబట్టి సమాజంలో నెలకొని ఉన్న పితృస్వామ్య భావజాలం, సామ్రాజ్యవాద విష సంస్కృతి ఫలితంగానే పల్లెటూళ్ల నుండి మహానగరాల దాకా, మూడేళ్ల పసిపాప నుండి అరవైఏళ్ల మహిళల వరకు స్త్రీలపై

నిరంతరాయంగా అత్యాచారాలు, హత్యాకాండ కొనసాగుతూ ఉంది." (సమ్మిళిత వృద్ధి– మహిళలు రాజకీయార్థిక నేపథ్యం 2014:179).

### 4.3 బాల్య వివాహ నిషేధ(సవరణ) బిల్లు 2021

డిసెంబర్ 2021లో మహిళల చట్టబద్ధమైన వివాహ వయసుకు 18 సంవత్సరాల నుండి 21 సంవత్సరాలకు పెంచాలని కోరుతూ పార్లమెంట్ శీతకాల సమావేశాలలో కేంద్ర మంత్రి వర్గం ప్రవేశపెట్టింది. ఈ బిల్లును మంత్రి స్మృతి ఇరాని ప్రవేశపెట్టారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS), జయజైట్లీ సిఫార్సులకి పరిగణలలోకి తీసుకోవడం ద్వారా మార్పులను ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావించింది.

2015-16 యొక్క NFHS – 4 డేటా 18 సంవత్సరాల తక్కువ వయసున్న మహిళల్లో 27% వివాహం చేసుకున్నట్లు వెల్లడి అయ్యింది. NFHS- 4 15 మరియు 18 సంవత్సరాల మధ్య వయసు బాలికల 8% గర్భవతిగా ఉన్నట్లు వెల్లడైంది. 2019-20 చెందిన NFHS – 5 23% తక్కువ గల వయసు గల వివాహం తగ్గిందని నివేదించింది.

MWCD 2020లో జయజైట్లి నేతృత్వంలో వివాహ వయసు పెంచడం మరియు స్త్రీలు, పిల్లల ఆరోగ్యంపై ఈ కమిటి యొక్క సిఫార్సులు బాలికలను వివాహ వయస్సును 21 సంవత్సరాలకు పెంచండి, బాలికలకు విద్యా సౌకర్యాలను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యా సంస్థల్లో నైపుణ్యం, వ్యాపార శిక్షణతో పాటు సెక్స్ విద్యను చేర్చాలని సిఫార్సు చేసింది. ఈ చట్ట సామాజిక ఆమోదం పొందాలంటే పెరుగుతున్న బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు జరిపించాలి.

ఈ సవరణ మార్పుకు ప్రధాన కారణాలు లాక్ డౌన్‌లో బాల్య వివాహాల సంఖ్య పెరిగింది. వాటిని అరికట్టే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకురావడానికి పిలుపునిచ్చింది. పురుషులతో సమానంగా స్త్రీ పెళ్ళి వయసులో ఏకరూపత తీసుకురావాలని, ప్రసూతి మరణాల రేటు, శిశు మరణాల రేటుపై బాల్య వివాహం భారి ప్రభావాన్ని చూపుతుంది.

**శాంత కథ** 1927 నాటిది. రాసినవారు లీల. శాంతకి పన్నెండు ఏళ్ళు నిండాయని తల్లి కామేశ్వరమ్మ పెళ్ళి చేయాలని భర్త సుబ్బరావుతో చెబుతుంది. అప్పుడే తొందరేముంది చదివి

ఉద్యోగం చేసిన తరువాత చూద్దాం అంటాడు. పెద్ద మనిషి కాకముందే వివాహం చెయ్యాలి లేకపోతే మీ అమ్మగారు ఊరుకోరు. ఇలాంటి పెళ్ళిళ్లన్నీ ధనవంతుల ఇళ్ళల్లో జరుగుతాయి. మనలాంటి సామాన్యుల ఇంట్లో కాదు అని బ్రతిమాలుతుంది కామేశ్వరమ్మ.

రైలులో పరిచయమైన వెంకట్రామయ్య కుమారుడు కృష్ణమూర్తితో వివాహం నిశ్చయించారు. కట్నం ఇచ్చుకోలేనని శాంత చదువు మాత్రం కొనసాగించాలని ముందే మాట్లాడుకున్నారు. పెళ్ళైనా ఆర్నేల్లకు శాంత రజస్వల అయ్యింది. ఆనాడు పేదరికం వల్ల, అసమానత వల్ల స్త్రీలను చదివించేవారు కాదు. అందుకే కామేశ్వరమ్మ భర్తతో మనం ధనంవంతులం కాదు, ఉన్న డబ్బుతోనే పెళ్ళి చెసేయ్యాలి. 19వ శతాబ్దంలో స్త్రీలను పిన్న వయసులోనే వివాహం చెయ్యటం సహజమైనది. అందుకే శాంతకు కూడా వివాహం అయ్యింది. అలాగే రజస్వల కాకముందే చేస్తే అరిష్టం జరగదు అన్న మూఢనమ్మకాల వల్ల కూడా బాల్య వివాహాలు జరిగాయి.

**హృదయ సౌందర్యం** కథ 1941 నాటిది. రాసినవారు చుండూరి రమాదేవి. స్త్రీకి రజస్వల కాకముందు పెళ్ళి చేయడం. ఇంట్లో పెద్దవారికి జబ్బు చేస్తే, చావుకు దగ్గరలో ఉన్న ముసలివాళ్లకోసం స్త్రీ పురుషులకి వివాహం చేస్తారు. ఇలాంటివి ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాలలో జరుగుతుంటాయి. శివరామయ్యకు, అన్నపూర్ణమ్మకు ఒక్కగానొక్క కొడుకు మోహన్. తండ్రికి జబ్బు చేసి మరణానికి దగ్గరవుతుండడం వల్ల మోహన్ కు 14 సంవత్సరాలు ఉన్నప్పుడు ప్రభావతితో వివాహం అయ్యింది. ప్రభావతి వయసు 8 సంవత్సరాలు. మోహన్ తండ్రి కోసం మాత్రమే ఈ వివాహం జరిగింది.

**పడగ విప్పిన పదవ రోజు**(1983) ఆడపిల్ల పుట్టగానే వారి అంతిమ లక్ష్యం పెళ్ళి. మరే విధమైన ఆలోచనలు ఆమెకు రానివ్వకుండా పెంచుతారు తల్లిదండ్రులు. ముఖ్యంగా చదువురాని, అవగాహన లేని తల్లి తండ్రులు బాల్య వివాహాలు చేస్తుంటారు. బాలికలకు జీవితం విలువ తెలియక ముందే వారి జీవితము చేయి జారిపోతుంది. సోమయాజుల, సౌభాగ్యమ్మ ఒక్కగానొక్క కూతురు అరుంధతి. సోమయాజులు చెల్లెలు కొడుకైనా పాణికిచ్చి పెళ్ళి చేసారు. కలరా వచ్చి అల్లుడు మరణించాడు. "పదకొండో ఏటనే పుష్పవతి అయ్యింది అరుంధతి. రజస్వల అయినా

11వ రోజునే అరుంధతికి పూల జడ వేసి, నగా నట్రతో ఆ చిన్నారిని అలంకరించి, పసుపు కుంకుమలతో ఆమెను ఏటి ఒడ్డుకి కెత్తుకెళ్ళి తలగొరిగించి, గాజులు పగులకొట్టి, బొట్టు చెరిపి, ధవళ వస్త్రాలతో ఇంటికి తెచ్చారు. ఈ పదెళ్ళు  ఇంటి చాకిరి, అన్న పిల్లల పోషణ చేస్తూ వైధవ్య విధులన్ని నెరవేరుస్తున్నవి ఆ బాల వితంతువు." (మాతృత్వానికి మరో ముడి– మల్లాది సుబ్బమ్మ 1983: 52) కనీసం అరుంధతి పెళ్లికి ముందు రజస్వల కూడా అవ్వలేదు. ఆమె శారీరక మానసిక కోరికలను అణచివేసి, చివరికి ఆమె ఇంటికి బానిస అయ్యింది. అన్న పిల్లలకు చాకిరి, గొడ్ల చాకిరి మరొవైపు ఇంటికి చాకిరి చేస్తుంది.

**తలుపుగొళ్లెం కథ** 1997 నాటిది. రాసినవారు డి కామేశ్వరి. ఈ కథలో పన్నెండ యేళ్ల నాటికి ముప్పై యేళ్ల వ్యక్తితో కామమ్మకి వివాహం అయ్యింది. రజస్వల అయిన మూడవ నాడే కామం కోసం అర్రులుచాచి కూర్చొన్న పశువుకి బలి ఇచ్చినట్టుగా ఆమెను బలి ఇచ్చారు. మొదటి రోజున అతని రాక్షసత్వంగా రాత్రంతా ఇష్టం వచ్చినంతసేపు అనుభవించాడు. ఆ బాధను భరించలేని పసిపిల్లను ఏడిస్తే చంపేస్తానని, నోరు నొక్కి అనుభవించాడు. తనకు బయటపడే దారి కనిపించలేదు. గదిలో బంధించారు. ఆ పసిపిల్లకి అందని తలుపుగొళ్లెం. కత్తి పీటతో ఆ ఇనుప గొళ్లెంను తీసుకొని బయటపడింది. బయట ఉన్న తల్లిని చూడగానే ఏడ్చింది. తల్లి మాత్రం ఇలా బయటికి రావొద్దు అల్లుడు గారు కొప్పడతారు. బలవంతంగా గదిలోకి పంపించి బయటవైపు కూడా గొళ్లెం వేసింది. ఆ మగత ఏడ్చి, ఏడ్చి సొమ్మసిల్లిన, మరల దాడి చేశాడు. పూర్తిగా ఆమె స్పృహా కోల్పోయిన సంగతి మరిచి చెరిచాడు. రెండవరోజు జ్వరంతో వణికిపోతుంది. కామమ్మ తల్లితండ్రులు నూట రెండు జ్వరంతో ఉంది పంపించడం కుదరదు. అల్లుడు అలిగి వెళ్ళిపోతా అని మొండికేశాడు. అతని కాళ్ల వెళ్ల పడి బ్రతిమాలుకొని. జ్వరంతో వున్న కామమ్మను అతని కామానికి బలి చేసారు. ఆనాటి నుంచి ఎప్పుడు అలాంటి అనుభవాలే ఎదుర్కొంది. భర్త అంటే ఆమె దృష్టిలో రాక్షసుడు. ఎప్పుడు తలుపు గొళ్లెం వేసినా అదిరిపడేది. భర్త తనని అనుభవిస్తున్నప్పుడు ఏ మాత్రం అరిచినా ఏడ్చినా కొట్టేవాడు. ఆ తన్నులు భరించలేక అతను అనుభవిస్తున్నప్పుడు బాధను గొంతులో బిగబెట్టి ఒక్కో నిమిషం, ఆమెకు నరకంగా తోచేది. భర్త అంటే క్రూరంగా అనుభవించేవాడు. అంతే ఆమెకు తెలిసింది 15 వ యేట అతను మరణించటం వల్ల విధవరాలు

అయ్యింది. కనీసం కామమ్మ జీవితం ప్రారంభించక ముందే హింసను భరించి, భర్త మరణం ఆమె హింస నుండి బయటపడేసింది.

"సామాజిక వ్యవస్థ బాల్యవివాహాలను నిర్దేశించింది. వివాహంలో స్త్రీ పురుషుడికి దానం చేయబడుతుంది. లేకపోతే శుల్కానికి అమ్మబడుతుంది. స్త్రీ జీవితానికి పెళ్ళితప్పితే మరోజీవిత పరమార్థం లేకపోవటం చేత పుట్టినప్పటినుండి పెళ్ళి ఆలోచనలు చేయబడడం, బాల్య వివాహలను చేయటం సాధరణమైంది. విదేశివాదులను ఇందుకు సాకుగాకూడా చెప్పడం జరిగింది. రజస్వల కాకముందే బాలికకు వివాహం జరగకపోతే అరిష్టము కలుగుతుందనే ప్రచారం సాగుతూ స్త్రీలకురజస్వల పూర్వ వివాహలు జరిగేవి." (మహిళాభ్యుదయోద్యమ వాఙ్మయ పరిచయం 1989:5). బాల్య వివాహల వల్ల స్త్రీలు అనారోగ్య పాలు అవ్వడం, పిల్లలకు జన్మనివ్వలేక మరణాలు, వైధవ్య సంఖ్య పెరిగిపోయింది.

### 4.4. హిందు వివాహ చట్టం-1955

1941లో హిందు న్యాయ కమిటి ఏర్పాటైంది. ఈ కమిటి నివేదికలో హిందూ చట్టాన్ని క్రోడీకరించాలని సిఫార్సు చేసింది. ఇది వారసత్వం మరియు వివాహ చట్టంతో ప్రారంభమవుతుంది. ఈ కమిటి మళ్లి సర్ బెనెగల్ నర్సింగరావు అధ్యక్షతన పునరిద్ధరించబడినది. రావు కమిటి 1946లో ముసాయిదా హిందూ కోడ్ తో తన నివేదికను సమర్పించింది. హిందు కోడ్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టబడిన ఎటువంటి పురోగతిని సాధించలేకపోయింది. దీనిని పార్లమెంటు కూడా రద్దు చేసింది. ప్రభుత్వం చివరికి కోడ్ ను విభజించి వాయిదాల వారిగా ఆమోదించాలని నిర్ణయించింది. ఆ విధంగా నాలుగు ప్రధాన చట్టాలుగా విభజించబడ్డాయి. అవి హిందు వివాహ చట్టం 1955, హిందు వారసత్వ చట్టం 1956, ది హిందు ఆడప్షన్ అండ్ మెయింటెన్స్ యాక్ట్ 1956, ది హిందు మైనారిటీ మరియు గార్డియన్ షిప్ చట్టం.

బ్రిటిష్ కాలంలో మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా హిందు చట్టాన్ని స్వీకరించారు. దేశంలోని వివిధ చట్ట సభలు ఒకదాని తరువాత మరొకటి అమలు చేస్తున్నాయి. కొంతమంది సంస్కర్తలు హిందు వ్యక్తిగత అంశాల చట్టాన్ని గురించి ఆలోచించారు. ఉదాహరణకు దివంగత సర్ బెనగల్ నరసింగరావు నేతృత్వంలోని నిపుణుల కమిటి. భారతీయ

సమాజంలోని హిందు విభాగాన్ని పరిపాలించడానికి సమగ్ర కోడ్ ను రూపొందించడానికి ఏర్పాటు చేయడమైనది. ఈ కమిటిలో ప్రముఖ న్యాయవాదులు మరియు న్యాయ నిపుణుల సహాయం అవసరం అయ్యింది. అలాగే దేశం మొత్తంగా పర్యటించారు. ప్రాతినిధ్య సంస్థలు, సంఘాల నాయకులను సంప్రదించారు. శాసన సభ పరిశీలన కోసం ముసాయిదా రూపంలో పొందుపరిచినది. తాత్కాలికంగా ముగింపునకు చేరుకుంది.

హిందు కోడ్ ఏప్రియల్ 1947 శాసన సభలో ప్రవేశపెట్టబడినది. ఏప్రియల్ 9 1948 న భారత రాజ్యంగా సభ యొక్క సెలెక్ట్ కమిటికి సూచించబడినది. ఈ కమిటి 29 ఆగస్టు 1948న తన రిపోర్ట్ ను సమర్పించినది. వారు సవరించిన ముసాయిదాను చర్చించారు. తాత్కాలికంగా పార్లమెంట్ లో నిడివి ఉన్నప్పటికి, పార్లమెంట్ లో రద్దుకు ముందు బిల్లు ఆమోదించడంలో అది ముగిసిపోయింది.

చివరికి ఇది నాలుగు భాగాలుగా విడిపోయినది. ఒకటి హిందు మ్యారేజ్ మరియు విడాకుల బిల్లు. 1952 వివాహం మరియు దాని రద్దుకు వివిధ అంశాలకు సంబంధించినది. 1952 బిల్లులో భాగంగా ఏర్పడిన పౌర వివాహానికి సంబంధించిన నిబంధనలు తర్వాత దాని నుండి తీసి వేయబడ్డాయి. అవి ప్రత్యేక బిల్లుకు సంబంధించినవిగా చేయబడ్డాయి. హిందు వివాహాలు మరియు విడాకుల బిల్లు గురించి పార్లమెంట్ లో మూడు సంవత్సరాల సుదీర్ఘ కాలం కొనసాగింది. ఇది దేశ వ్యాప్తంగా ఆసక్తికరమైన చర్చను సృష్టించింది. మే 18 1955 న ఆమోదం పొందింది. ఆనాటి నుండి చట్టంగా మారింది. ఈ చట్టం వలన హిందు వైవాహిక జీవితాలలో చైతన్యవంతమైన మార్పును తీసుకువచ్చింది. ఈ చట్టంను నిర్దేశించబడిన అనేక నియమ నిబంధనలను చేస్తుంది.

### 4.4.1 హిందు వివాహంలోని విడాకుల చట్టం

'వివాహం' అనేది భార్య భర్తలకు విడదీయరాని బంధం. హిందూ ధర్మశాస్త్రం ప్రకారం విడాకులు అనేవి లేవు. హిందూ చట్టంలో విడాకుల గురించి ఆలోచించినప్పటికి, విడాకులు అనేది ఆచారంగా అట్టడుగు కులాల మధ్య, వర్గాలలో కూడా చేరింది. బ్రిటిష్ వారు భారతదేశంలో రాజకీయ అధికారం చెలాయించే వరకు కూడా హిందూ వివాహ చట్టాలు ఎక్కువగా

ధర్మశాస్త్రాలు, స్మృతులచే నియంత్రించబడ్డాయి. భారతదేశంలో అధికారాన్ని స్థాపించిన తరువాత చాలా కాలంపాటు బ్రిటిష్ వారు హిందువుల మతపరమైన ఆచారాలకు ఆటంకం కలిగించకూడదనే విధానాన్ని అవలంబించింది. ఈ వైఖరి తర్వాత ప్రభుత్వంలో మార్పు వచ్చింది. సంఘ సంస్కర్తలలో కార్యక్రమాలను ప్రోత్సహించడం జరిగింది. ఈ చట్టం కుటుంబంలో, శాసనాలలో సంస్కరణలకు దారి తీసింది. 1866లో "The cinverts marriage dissolution act". ఈ చట్టాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించింది. హిందూ వివాహిత జంటలలో ఒకరు క్రైస్తవ మతాన్ని స్వీకరించి, మరొకరి భాగస్వామి కేవలం మతం మారిన కారణంగా అతనితో లేదా ఆమెతో కలిసి జీవించడానికి నిరాకరించినట్లయితే అలాంటి వ్యక్తులు ఆరు నెలలు వేచి ఉన్న తరువాత, వివాహాన్ని చేసుకోవడానికి కోర్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరియు ఒక సంవత్సరం తర్వాత కోర్టు అలాంటి వివాహాన్ని రద్దు చేయవచ్చు.

మహాత్మాగాంధి రాజకీయ రంగంలో ప్రవేశించారు. ఆ తర్వాత రాజకీయ స్వేచ్ఛకోసం పోరాటంలో మహిళలు పాల్గొనడం వలన, వారి సమానత్వానికి ప్రాధాన్యత ఇవ్వబడింది. ఆ సమయంలోనే మహిళ ఉద్యమం కూడా పుట్టింది. భారతదేశంలో విడాకుల హక్కులు, హిందూ మహిళలకు కూడా అందుబాటులో ఉండాలని చేయడం జరిగింది.

### 4.5. 1956 హిందూ వారసత్వ చట్టం

భారతదేశంలో వారసత్వం వంశం ద్వారా వస్తుంది. వారసత్వం వలన కలిగే ప్రయోజనం ఆస్తికి వాటాదారులుగా మారుతారు. వారసత్వం అనేది కుటుంబ వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది.

**కుటుంబం**

1. ఉమ్మడి కుటుంబం
2. వ్యష్టి కుటుంబం

భార్య భర్త పిల్లలు, రక్త సంబంధీకుల సమూహాన్ని కుటుంబం అంటారు. "కుటుంబం అనేది నిత్యం మారుతూ ఉంటుంది. అదెప్పుడూ స్థిరంగా వుండదు. సమాజం దిగువ దశ నుండి పై దశకు మారుతున్న కొద్దీ అదికూడా పైపైకి పాకుతూ వుంటుంది. కాని రక్త సంబంధాల వ్యవస్థ

అలా కాదు, అది కదలదు. చాలా కాలానికోమారు, కుటుంబంలో వచ్చిన ప్రధాన మార్పుల్ని అది నమోదు చేస్తూంటుంది. కుటుంబ వ్యవస్థ పెద్దగా మారినప్పుడు అదీ మారుతుంది. అంతవరకు అది కదలదు."– మోర్గన్ (ఏంగెల్స్ కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగాల పుట్టుక:1975:48 (అ) మహీధరా రామమోహనరావు పుస్తకంలోని ఉదాహృతం,)

"ప్రాణిని వ్యక్తిగా రూపొందించే ఏకైక సామాజిక వ్యవస్థ కుటుంబం– సి. ఆనందలక్ష్మి"(1979 పుట:04)

"కుటుంబ జీవితం కేవలం వంశాన్ని నిలిపే సాధనం మాత్రమే కాదు. తన నాటి సంస్కృతి సంప్రదాయాలను తరతరాలకు వ్యాపింపజేసే వాహిక కూడా."– సి. ఆనందలక్ష్మి"(1979 పుట:05)

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు మరియు నాగరికత తెలియడానికి ముఖ్య కారణం ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ఇందులో రెండు లేదా మూడు తరాలవాళ్ళు కలిసి జీవించడాన్ని ఉమ్మడి కుటుంబం అంటారు. ఇందులో మనకు రెండు రకాల వ్యవస్థలు కనిపిస్తాయి. ఒకటి పితృసామ్య ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, ఇందులో తండ్రి అధికారం ఉంటుంది. రెండోది మాతృస్వామ్య ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ఇందులో తల్లి అధికారం ఉంటుంది. నేడు పూర్తిగా అంతరించిపోయిందని అని చెప్పవచ్చు. అందుకు కారణం ఆర్థిక సంబంధమైన కారణాలు. అలాగే వస్తు విలువ తక్కువగా ఉండేది. ఇప్పుడు సామాన్యుడిపై ఉన్న ఆర్థిక భారం వల్ల భార్య పిల్లల పోషణనే కష్టతరంగా మారింది. అలాగే ఈ వ్యవస్థలో వ్యక్తులకు వ్యక్తిగత స్వేచ్ఛ ఉండేది కాదు. నేడు వివాహాలు అవ్వగానే వారు వేరుగా ఉంటున్నారు. క్రమంగా వ్యష్టి కుటుంబాలుగా మారుతున్నాయి. వీటన్నింటి వల్ల ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగైపోయింది. కుటుంబంలో వ్యక్తి స్వయంగా సంపాదించిన ఆస్తులను తాను అమ్ముకోవచ్చు. లేదా తాను ఇష్టం వచ్చినట్టు చేసుకోవచ్చు. అకస్మాత్తుగా అతను మరణించినట్లయితే భార్యకు, పిల్లలకు వస్తాయి. మరణానికి ముందు అతను ఏదైనా వీలునామా రాస్తే, ఆ వీలునామా ఉన్నవారికి మాత్రమే దక్కుతుంది. ఈ ఆస్తులలో స్థిరాస్తులు కాని, చరాస్థులు కాని వర్తిస్తాయి. వితంతువు అయిన స్త్రీ మరొక వివాహం చేసుకుంటే, ఆస్తి వాట వదులుకోవాల్సి వస్తుంది. ఉమ్మడి కుటుంబంలో ఆస్తి ఇంట్లో ఉన్న అందరికీ హక్కులు

ఉంటాయి. కాని ఆడపిల్లలకు ఇచ్చే కట్నాన్ని ఆస్తి వాట కిందనే జమ కడతారు. "హిందూ స్త్రీల ఆస్తి హక్కుల చట్టం 1937లో వచ్చింది. 1936లో వచ్చిన వారసత్వపు చట్టంలో స్త్రీల హక్కులు పురుషులతో సమానంగా చేయబడ్డాయి." (వ్యవహార దర్శిని: ఎ. ఎస్. మూర్తి: 1986:31) 1946కి ముందు వ్యవసాయ భూములపై అధికారం ఉండేది కాదు. 1956 వారసత్వ చట్టంలో ముందున్న నిబంధనలు రద్దయి అన్నిటిపై పురుషులతోపాటు స్త్రీలకు సమాన హక్కులు లభించాయి.

## 4.6 ముస్లిం వివాహ చట్టం-1939

భారతీయ సమాజంలో హిందువుల తరువాత అధిక సంఖ్యలో ఉన్నది ముస్లింలు మరియు క్రైస్తవులు. ఇద్దరు వ్యక్తులు కలిసి జీవించడానికి ఏర్పరచుకున్నది వివాహం. వివాహం అనేది హిందువులలో ధర్మంగా చెప్పబడితే, ముస్లింలలో బాధ్యతగా ఉంది. హిందువుల మధ్య వివాహం పవిత్ర కార్యం. అదే ముస్లింలలో వివాహం ఒక ఒప్పందం. ముస్లింలలో వివాహాన్ని "నిఖ్ హ" అంటారు. ఇదొక అరబిక్ పదం. "ఇద్దరు వ్యక్తుల కలయిక" అని అర్థం. మైనర్ అమ్మాయిని, అబ్బాయిని వివాహం నచ్చకపోతే తర్వాత రద్దు చేసుకోవచ్చు. అది ముస్లింలలో ఉండే ఇస్లాం రక్షణ చట్టాలలో ఖ్యార్-ఉల్-బుల్స్ ఒకటి. ఇది ఇద్దరికి వర్తిస్తుంది. నిఖనామాలోని నిబంధనను కూడా వధూవరుల ఇష్టానుసారంగా మార్చవచ్చు. అయితే ఆ నిబంధనలు చట్ట పరిధిలో ఉండాలి. నిఖానామలలో ఇద్దరు ఆడవారు గాని, మగవారి సాక్షి సంతకాలు కావాలి.

### 4.6.1 ముస్లిం చట్టం ప్రకారం విడాకులు

ముందు చెప్పినట్టుగా ఇస్లాంలో వివాహాన్ని ఒప్పందంగా పరిగణిస్తారు. ఈ ఒప్పందాన్ని ఎప్పుడైనా రద్దు చేసుకోవచ్చు. ఇది ఇద్దరి ఇష్టానుసారంగా జరుగుతుంది, కాని భర్తకు కోర్టుతో జోక్యం లేకుండా తలాక్ ఉచ్చరించటం ద్వారా విడాకులు పొందవచ్చు.

#### 4.6.1.1 తలాక్- ఉల్ – బిద్దత్

ట్రిపుల్ తలాక్ అని కూడా అంటారు. భర్త వివాహాన్ని రద్దు చేయాలంటే మూడుసార్లు తలాక్‌ను ఉచ్చరిస్తాడు. తలాఖ్‌ను అనేక రకాలుగా ఇవ్వవచ్చును.

“1. ఒకసారి తలాఖ్ ఇచ్చి ‘ఇద్దత్ గడువు కాలంలో ఆమెకు లైంగికంగా దూరంగా ఉండటం. ఆమె బహిష్టు అయ్యే స్త్రీ అయితే తలాఖ్ ఇచ్చిన ఆమె ‘తుహుర్’ ఆమెతో అతడు సంపర్కం లేనివాడై ఉండాలి. దీనిని ‘తలాఖ్ అహసన్’ అంటారు. (తుహూర్ అంటే బహిష్టుకు బహిష్టుకు మధ్య ఉండే గడువు)

2. a) భార్య భర్తలు అసలు దాంపత్య జీవితం ప్రారంభించకపోతే ఆమె తుహుర్‌లో ఒక్కసారి తలాఖ్ అనుటవల్ల.

b) భార్య భర్తలు దాంపత్య జీవితం ప్రారంభించిన వారైవుంటే,

i. బహిష్టు అయ్యే భార్య అయితే, వరుసగా మూడు తుహుర్‌లలో తలాఖ్‌ను ఒక్కొక్కసారిగా మొత్తం మూడుసార్లు ప్రకటించితే,

ii. ముట్లుడిగిన స్త్రీ అయితే, ముప్పై రోజుల వ్యవధిలో మూడు సార్లు తలాఖ్ ప్రకటించి ఆమెతో లైంగిక సంపర్కం లేకుండట. గర్భిణి స్త్రీ అయితే ప్రసవించు వరకు ఆమెకు దూరంగా ఉండుట. ఈ తలాఖ్ ను ‘తలాఖ్ హసన్’ అంటారు.

3) a) ఒక్కసారిగా తలాఖ్ ఈ దిగువ విధంగా ప్రకటించి

i. వివాహాన్ని తిరుగులేని విధంగా రద్దు చేసే సంకల్పం తెలియపరిచి

ii. లైంగిక సంపర్కం ఉన్న తుహర్ కాలంలో

iii. దాంపత్య జీవితం గడిపిన భార్య ఋతుకాలంలో

b) ఒక్క వాక్యంలో కాని ఇతరత్ర కాని తలాఖ్‌ను మూడుసార్లు ప్రకటించి

ఈ రకపు తలాఖ్‌ను ‘తలాఖ్ ఉల్ బిద్దత్’ అంటారు.” (ఇస్లాం: స్త్రీలు 1984, పేజి.37–38)

యూనియన్ ఆఫ్ ఇండియా 2017లో సుప్రీంకోర్టు ఈ తలాక్‌ను రాజ్యాంగ విరుద్దంగా ఉందని ప్రకటించింది.

### 4.6.1.2 తలాఖ్- ఎ – తఫ్వీజ్

వివాహానికి ముందుగాని, తర్వాతగాని ఆమెకు అప్పగించబడుతుంది. భార్య ద్వార భర్త పొందే విడాకులు. తలాఖ్ అధికారాన్ని భర్త భార్యకు ఇవ్వవచ్చును. ఈ హక్కును ఆమె వినియోగించినప్పుడు దానిని తలాఖ్–ఎ–తఫ్వీజ్ అంటారు. ఒకవేళ భర్త ఆ తలాఖ్‌ను నిరాకరిస్తే ఆమెకు ఎప్పటికి విడాకులు పొందలేదు.

### 4.6.2 ముస్లిం వివాహాల రద్దు చట్టం 1939

ముస్లింలు ఎవ్వరైనా ఈ చట్టం ద్వారా విడాకులు పొందవచ్చు. ముఖ్యంగా భర్త నపుంసకుడు అయినపుడు, అక్రమ వివాహాలు చేసుకున్నప్పుడు, వివిధ కారణాల ద్వారా విడాకులు తీసుకొవచ్చు. ముస్లిం మహిళల కోసం ది డిసల్యూషన్ ఆఫ్ ముస్లిం మ్యారేజ్ యాక్ట్ 1939 ఈ చట్టాన్ని షియా, సున్నిలు అందరూ వినియోగించుకోవచ్చు. సెక్షన్ 2లో ఉన్న ఈ కారణాల ద్వారా విడాకులు తీసుకొవచ్చు.

i. భర్త లేకపోవడం
ii. భార్యను కాపాడుకోవడంలో విఫలం అవ్వడం
iii. భర్తకు జైలు శిక్ష
iv. వైవాహిక బాధ్యతలను నిర్వర్తించడంలో వైఫల్యం
v. భర్త యొక్క నపుంసకత్వం
vi. పిచ్చితనం
vii. వివాహ నిరాకరణ
viii. క్రూరత్వం
ix. అమానుష కారణాలు

**భర్త లేకపోవడం**

భర్త ఆచూకి నాలుగు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు అతని జాడ తెలియకపోతే విడాకులు పొందే హక్కు ఉంది. ఆ విధంగా అప్లై చేసిన 6 నెలల్లోపల భర్త తిరిగి

వస్తే వర్తించదు. అలాగే అతను దాంపత్య బాధ్యతలను కోర్టు నమ్మితినే పక్కన పెడతారు. చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం భర్త తప్పిపోయినా లేదా అతని ఆచూకి తెలియకపోయినా వారసులు నోటీసులు అందించే బాధ్యత ఉంటుంది.

**భార్యను కాపాడుకోవడంలో విఫలం**

ముస్లిం మహిళ భర్త ఆమెపట్ల నిర్లక్ష్యం వహిస్తూ 2 సంవత్సరాలు అలాగే కొనసాగించినప్పుడు విడాకులు కోరవచ్చు.

**భర్తకు జైలు శిక్ష**

భర్త ఏదైనా నేరం చేసి 7 సంవత్సరాలు లేదా ఆపైగ శిక్ష అనుభవించినట్లయితే భార్య అతని నుండి విడాకులు దరఖాస్తు చేసుకోవచ్చు.

**వైవాహిక బాధ్యతలను నిర్వర్తించడంలో వైఫల్యం**

3 సంవత్సరాలపాటు ఎటువంటి వైవాహిక బాధ్యతలను నేరవేర్చలేకపోతే ఆ స్త్రీ విడాకులు పొందవచ్చు.

**భర్త యొక్క నపుంసకత్వం**

భర్త నపుంసకుడయి సంవత్సరంలోపు అతని నపుంసకత్వం కోల్పోయాడని నిరూపించగలిగితే, దీని వల్ల విడాకులు పొందవచ్చు.

**పిచ్చితనం**

భర్త మతిస్థిమితం కోల్పోయి, పెళ్లికి రెండు సంవత్సరాల ముందు, ఇదే స్థితిలో ఉంటే విడాకులు కోరవచ్చు.

**వివాహ నిరాకరణ**

వధువు మైనర్‌గా ఉన్నప్పుడు సంరక్షకుల ముందు పెళ్లి జరిగివుంటే, యుక్త వయస్సు రాగానే, ఆ వివాహం నచ్చనట్లయితే నిరాకరించవచ్చు. యుక్త వయసులో చేసే ఎంపికను ఖ్యార్– ఉల్ – బుల్గ్ అంటారు. దీన్ని 18 యేళ్ల వయసులోపు వినియోగించుకోవాలి.

క్రూరత్వం

శారీరక హింస మాత్రమే కాదు. మానసికంగా కూడా హింసించరాదు. అ నైతికంగా జీవించమని, అక్రమ సంబంధాలు, ఆమె ఆస్తిని ఆమె అనుభవించకుండా చెయ్యడం. భర్త తన నిర్ణయాలను బలవంతంగా భార్యతో ఒప్పించడం, భర్త ఇలాంటి క్రూరత్వానికి పాల్పడినప్పుడు విడాకులు ఈ కారణాల చేత అడుగవచ్చు.

అమానుష కారణాలు

చట్టంలో లేని ఇతర కారణాలతో విడాకులు కోరితే ముస్లిం చట్టం ద్వారా ఆ కారణాలు చట్టం సహేతుకమని నమ్మితే విడాకులు ఆమోదించబడతాయి.

కారణాలు: "ఈలా 'నీతో సంగమించను'

జిహార్  భర్త భార్యను 'నీవు నా తల్లివి లేక చెల్లెలివి'

లియాన్ భర్త భార్యను వ్యభిచారిణిగా నిందించటం

ఫక్స్ కోర్టు ద్వారా విడాకులు"  (ఇస్లాం: స్త్రీలు 1984, పేజి 37)

సెక్షన్ 4 ప్రకారం ఒక ముస్లిం మహిళ ఇతర మతాలలోకి మారవచ్చు. మతం మారిన కారణంగా భర్త విడిచిపెట్టకూడదు. విడాకులు కోరరాదు. సెక్షన్ 5 ప్రకారం వివాహం రద్దయిన తర్వాత, ఆమెకు చెందిన మొహర్, కట్నాలకు ఎటువంటి ఆటంకం కలగదు.

### 4.6.3. ముస్లిం మహిళల( విడాకుల హక్కుల రక్షణ) చట్టం 1986

షాబా  వర్సెస్ మొహమ్మద్ కేసులో తీర్పువల్ల చాలా వివాదాలు తలెత్తాయి. ఆ సమయంలోనే అహ్మద్ ఖాన్ 1985లో ముస్లిం మహిళల (విడాకుల హక్కుల పరిరక్షణ) చట్టం 1986 అమలు చేయాలని పార్లమెంట్ నిర్ణయించింది. ఈ చట్టం ముస్లిం మహిళలందరికి వర్తిస్తుంది. చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం విడాకుల తర్వాత మహిళ హక్కులను తెలియజేస్తుంది.

i. మాజి భర్త ఇద్దత్ కాలంలో చెల్లించాల్సిన న్యాయమైన మొత్తాన్ని ఇవ్వాలి.
ii. పిల్లలు పుట్టిన తేది నుండి రెండు సంవత్సరాల వరకు వారికి అయ్యే సొమ్మును చెల్లించాలి

iii. వివాహ సమయంలో అంగీకరించిన మొహార్ ను ఆమెకు ఇవ్వాలి.

iv. వివాహానికి ముందుగాని, వివాహం తర్వాత ఇచ్చిన ఆస్తులు ఆమెకి చెందుతాయి.

భర్త చేయడంలో విఫలం అయితే, సెక్షన్ ప్రకారం బాధ్యతలను నిర్వర్తించాలని ఉత్తర్వులు కోర్టు ద్వారా జారి చేస్తుంది.

### 4.6.4 ముస్లిం మహిళల( వివాహంపై హక్కుల పరిరక్షణ) చట్టం 2019

ట్రిపు తలాఖ్ ద్వారా భర్త విడాకులు ఇచ్చిన, తలాఖ్ ఉచ్చరించి విడాకులు పొందిన ఈ చట్టం ద్వారా అది చెల్లదు. అతను ఆమెను మరల వివాహం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ రకమైన విడాకులు నిరోధించడానికి ముస్లిం మహిళల (వివాహంపై హక్కుల పరిరక్షణ) చట్టాన్ని 2019న పార్లమెంట్ ఆమోదించి అమలు చేసింది.

### 4.6.4.1 ట్రిపుల్ తలాక్

ఈ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం ఏదైన ఎలక్ట్రానిక్ రూపంలో మాట్లాడినా, రాసినా, ఇచ్చినా తలాఖ్ – ఉల్ – బిద్దతు చెల్లదు. ఈ విధంగా తలాఖ్ ఉచ్చరించినా చెల్లదు. తలాఖ్ చట్ట విరుద్ధం. ఈ చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం ట్రిపుల్ తలాఖ్ను ఉచ్చరించినా శిక్ష విధిస్తుంది. శిక్షలో భాగంగా జరిమానా మరియు 3 యేళ్లు జైలు శిక్ష పడుతుంది. సెక్షన్ 7 కూడా తలాఖ్ ఉచ్చరణ నేరం అని చెబుతుంది.

### ట్రిపుల్ తలాఖ్ ప్రకారం విడాకులు తీసుకున్న మహిళల హక్కులు

i. సెక్షన్ 5 ప్రకారం ఆమెకు, ఆమె పిల్లలకు జీవనాధార భత్యాన్ని భర్త ద్వారా పొందవచ్చు.

ii. సెక్షన్ 6 ప్రకారం తలాఖ్ ద్వారా విడాకులు పొందిన మహిళ పిల్లల సంరక్షణకు అర్హురాలు

iii. సెక్షన్ 7 ప్రకారం చట్టం కింద, భర్తను నేరస్తుడిగా జైలులో వేస్తారు. అతను విడాకులు చెప్పిన కారణాలు సంతృప్తి చెందినట్లు అయితే బెయిల్ కూడా ఇస్తారు.

## 4.7. భారతీయ క్రైస్తవ వివాహ చట్టం-1872

భారతదేశంలో అనేక శతాబ్దాల క్రితం క్రైస్తవులు వచ్చి స్థిరపడ్డారు. ఈస్ట్ ఇండియా కంపెని నుండి భారతదేశం పాలక అధికారాన్ని స్వీకరించి, దాని స్వంత న్యాయస్థానాలను స్థాపించింది. సుప్రీంకోర్ట్‌ల స్థాపనతో సమానత్వం, న్యాయం అనే సూత్రంపై ఆధారపడిన కారణంగా క్రైస్తవ సమాజంలో వివాహం మరియు విడాకులపై అనేక విషయాలపై, ఇంగ్లాండ్ ఉమ్మడి చట్టం భారతదేశానికి వర్తింపజేయబడినది.

క్రైస్తవ మతాన్ని భారతదేశంలో ప్రకటించుకునే వ్యక్తుల వివాహాలకు సంబంధించిన చట్టం. ఈ చట్టం ఆంగ్ల పార్లమెంటు యొక్క రెండు చట్టాలు. భారత శాసన సభ యొక్క మూడు చట్టలా ద్వారా ఏర్పర్చబడింది. భారతీయ క్రైస్తవ చట్టం 1872లో ఆమోదించబడింది. క్రైస్తవ వివాహాలు మరియు వైవాహిక కారణాలకు సంబంధించిన చట్టాలు భారతదేశంలో అనేకం ఉన్నాయి. అవి భారతీయ క్రైస్తవ వివాహ చట్టం(1872), వివాహాల ధృవీకరణ చట్టం(1892), కొచ్చిన్ క్రైస్తవ పౌర వివాహా చట్టం(1905), ఇండియన్ మ్యాట్రిమోనియల్ కారణాల(యుద్ధ వివాహాల) చట్టం(1948), కన్వర్ట్ మ్యారేజ్ రద్దు చట్టం(1866), భారతీయ విడాకుల చట్టం(1869).

### 4.7.1 భారతీయ క్రైస్తవ వివాహ చట్టం-1869

ఈ బిల్లు యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటంటే వివిధ చట్టాలను ఏకంచేసి ఈ విషయంపై ఉన్న చట్టాన్ని ఒక దిక్సూచిగా చేయటం. ఈ చట్టంలోని లోపాలను సవరించి చూపబడిన అంశాలు. భారతదేశంలోని క్రైస్తవ వివాహాలకు సంబంధించిన చట్టాలను ఏకీకృత చేసి సవరించడం వల్ల ఈ చట్టం ఆమోదించబడింది. చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్, చర్చ్ ఆఫ్ స్కోట్లండ్ చర్చ్ ఆఫ్ రోమ్ చర్చి మరియు ఇతర క్రైస్తవుల వ్యక్తీకరణాలను నిర్వచించే ప్రిలిమినరీ విభాగంలో చట్టం ఎనిమిది భాగాలుగా విభజించబడింది.

i. సెక్షన్ 3 ప్రకారం క్రిష్టియన్ అనే పదానికి అర్థం, క్రైస్తవ మతాన్ని ప్రకటించే వ్యక్తులు. భారతీయ క్రిష్టియన్ క్రైస్తవ మతాలలోకి మారిన భారతదేశ స్థానికులు, క్రైస్తవ వారసులు. కొందరు మతాన్ని స్వీకరించిన వారు ఉన్నారు. వీరి మధ్య వివాహాలు జరగాలి అంటే ఒకరు తప్పనిసరిగా క్రిష్టియన్ అయి ఉండాలి. దీనికి క్రిష్టియన్

వివాహ చట్టం 1872 ద్వారా నిర్వహించబడుతుంది. ఇది ఒక కోడ్‌ను కూడా అందిస్తుంది. ట్రవెన్ కోర్, కొచ్చిన్ మరియు మణిపూర్ రాష్ట్రాలు మినహా భారతదేశం అంతటా విస్తరించింది.

ii. సెక్షన్ (4–9) ప్రకారం వివాహం చెల్లుబాటు అవ్వడానికి కొన్ని షరతులు ఉన్నాయి. సెక్షన్ 3 ప్రకారం వివాహానికి సంబంధించిన ఇరుపక్షాలు క్రైస్తవులు అయి ఉండాలి. లేదా ఒకరైన క్రైస్తవుడు అయి ఉండాలి. చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం నిబంధనలకు తగిన అధికారం ఉన్న వ్యక్తి ద్వారా వివాహం జరిపించాలి. చట్టం ప్రకారం వివాహాల నిశ్చితార్థం కోసం, చేసే వ్యక్తులకు లైసెన్స్ మంజూరు చేయబడును. ఆ లైసెన్స్‌లను మంజూరు చేయడానికైనా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉంది. చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం వివాహం చేయాలి. ఇలా జరిగిన వివాహాలను విధిగా రిజిష్టర్లో నమోదు చేయాలి. రిజిష్టర్‌లో ఎంట్రి చేయడం వలన ఏ సమయంలో జరిగిందో అన్ని వివరాలు తెలుస్తాయి. వీటికి ఆధారాలుగా వివాహానికి ప్రత్యక్ష సాక్షులు హాజరైన సభ్యులు. అలాగే భార్య భర్తలుగా జీవించే వారి తదుపరి యొక్క ప్రవర్తనకు ఋజువు చేయడానికి సాక్షులుగా కూడా పనికి వస్తాయని చేయబడింది.

క్రైస్తవ వివాహం వధువు ఇంట్లో జరిగితే, అలాంటి సమయంలో మ్యారేజ్ రిజిష్టర్ పై సంతకం అవసరం లేదు. క్రైస్తవ వివాహంలో ఒకరు హిందూ అయినట్లయితే, హిందూ వివాహం సెక్షన్ 13 ప్రకారం విడాకులు ఏ విధంగాను రద్దు చేయబడదు.

iii. సెక్షన్ (10–11) చట్టంలోని పార్ట్ 2 (రోమన్ సంఖ్య) ప్రకారం ప్రతి వివాహాన్ని ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల మధ్య జరుపుకోవాలి. వివాహ స్థలం ఎక్కువగా చర్చిలలో, వారికి నిర్దేశించిన సమయాలలో జరుగుతాయి. మతాధికారికి లైసెన్స్ మంజూరూ చేసినప్పటికి పైన సూచించిన సమయాలలోనే చేయాలి. లైసెన్స్ లేని వ్యక్తులు చర్చి బయటగాని, సమయాన్ని దాటి చేస్తే అతను సెక్షన్ 69 ప్రకారం శిక్షార్హమైనది. మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించబడును.

iv. సెక్షన్ (12–26) చట్టంలోని పార్ట్ 3 వివాహం యొక్క నోటిస్‌ను వివాహ వేడుకకు ముందే ప్రచురించాలి. చట్టంలోని మొదటి షెడ్యూలు ఫారమ్ ప్రకారం వివాహం

చేసుకోబోయే వారిలో ఒకరు మత పెద్దకు రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని ఉంది. వివాహం చర్చిలో జరగాలని భావించినట్లయితే, ఆ చర్చిలోని వారి యొక్క మత పెద్ద దానిని ఒక భాగంలో అతికించాలి. వివాహం ఒకవేళ ప్రైవేట్ నివాసంలో జరగాలని భావించినట్లయితే వారి యొక్క మత పెద్ద వివాహ రిజిష్టరుకు నోటీస్‌ను పంపాలి. అతను కార్యాలయంలో స్పష్టమైన ప్రదేశంలో అతికిస్తారు. వివాహానికి ముందు మత పెద్దచే సర్టిఫికెట్ అవసరం.

సర్టిఫికెట్ జారి చేసిన తేది నుండి రెండు నెలలోపు వివాహం జరగకపోతే అది చెల్లదు. అలాగే తాజా నోటీస్ అందించబడుతుంది. వివాహానికి ఒకరు మైనరు అయితే తల్లిదండ్రుల సమ్మతి కావాలి. వారు మరణించినట్లయితే, ఆ మైనర్ యొక్క సంరక్షకుల సమ్మతి అవసరం. అలాంటి సమ్మతి లేకపోతే వివాహం చెల్లదు.

v. సెక్షన్(27–37) ఇండియన్ క్రిస్టియన్ మ్యారేజ్ యాక్ట్ 1872లో పార్ట్ 4లో చేర్చబడ్డాయి. భారతీయ క్రైస్తవ వివాహాలను నమోదు చేస్తాయి. ఆ వివాహాలు నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. వివాహం యొక్క ప్రతి ఎంట్రి ఇరుపక్షాల వారి సంతకాలు మరియు వధూవరుల సంతకాలు ఇద్దరు నమ్మదగిన సాక్షి సంతకాలు కూడా ఉండాలి.

vi. సెక్షన్ (38–39) పార్ట్ 5 రిజిష్టర్ ద్వారా, వారి సమక్షంలో జరిగే వివాహాలకు సంబంధించినది. రిజిష్టర్ సమక్షంలో వివాహం జరిపించాలనుకున్నప్పుడు, మొదటి షెడ్యూల్‌లో ఉన్న ఫార్మాట్ ప్రకారం, ఇరువురికీ సంబంధించిన ఒకరి నివాసంలో, వారి జిల్లాలకు చెందిన వారికి వివాహ రిజిష్టర్ నోటీస్ ఇవ్వాలి. వివాహానికి ముందు సర్టిఫికేట్ జారి చేయడం చాలా అవసరం. వివాహ రిజిష్టర్ ద్వారా సర్టిఫికెట్ జారి చేయబడుతుంది. వివాహం బహిరంగంగా రెండు నెలలోపు జరగకపోతే చెల్లదు. ఆ తర్వాత కొత్త నోటీస్ జారి చేయాల్సి ఉంటుంది. వివాహం నిశ్చయమైన తరువాత అది రిజిష్టర్ చేయాలి. ఇరు పక్షాల వారు మరియు వివాహ రిజిష్ట్రార్ సంతకం చేసిన సర్టిఫికెట్ మరియు వివాహ రిజిష్టర్ పుస్తకంలో నమోదు చేయాలి. ఇద్దరి విశ్వసనీయ సాక్షిల సంతకాలతో ధృవీకరించబడాలి.

vii. సెక్షన్ (60-65) చట్టంలోని పార్ట్ 6 భారతీయ క్రైస్తవ వివాహానికి సంబంధించినది. ఈ భాగం ప్రాథమికంగా నోటీస్ ఇవ్వాల్సిన అవసరం లేదని చెబుతోంది. అయితే వధువు వరుడు 21 సంవత్సరాలు మరియు 18 సంవత్సరాలు తక్కువ కాదని నిరూపించాలి. ఇద్దరు సాక్షుల, వివాహ అధికారి సమక్షంలో ఇరువురు ప్రమాణం చేస్తారు. వారు వివాహ ధ్రువీకరణ పత్రాన్ని మంజూరూ చేస్తారు. వీటి కోసమే నిర్వహించబడే రిజిష్టర్‌లో నమోదు చేయబడతాయి.

viii. సెక్షన్(66-76) లో చట్టంలోని పార్ట్ 7 ప్రకారం తప్పుడు ప్రకటనలు చేసిన, తప్పుడు నోటీసులు, సర్టిఫికేట్ సంతకాలు చేసినందున జరిమానా విధిస్తుంది. భారతీయ శిక్ష స్మృతిలోని సెక్షన్ 193 ప్రకారం చర్యలు శిక్షర్హమైనవి. మూడు సంవత్సరాలు జైలు శిక్ష. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రకటనలతో వివాహం చేసుకుంటారు. అలాంటి వివాహం చేసుకోవడం శిక్షర్హమైనది. అలాంటి వారికి పదేళ్లు జైలు శిక్ష పడుతుంది. ఒక వ్యక్తి వారికి నిర్ణయించిన సమయాల్లో, సాక్షులు లేకుండా వివాహం చేసుకుంటే జరిమానాతోపాటు మూడేళ్లు జైలు శిక్ష ఉంటుంది. క్రైస్తవ మతాధికారికి క్రైస్తవేతరుల వివాహం అడ్డుకోవడానికి ఎలాంటి హక్కు లేదు.

ix. చట్టంలోని పార్ట్ 8 వివాహాలకు సంబంధించిన విషయాలను తెలియజేస్తుంది. ఎలాంటి అవకతవకలు ఉన్నా, చట్టం ప్రకారం నిశ్చయమైన వివాహం చెల్లదు. నోటీసుల ద్వారా వివాహాలను సరి దిద్దుకోవచ్చు. వివాహ నోటీసులను స్వీకరించి మరల ప్రచురించడం. వివాహ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవచ్చు. రిజిష్టర్ పుస్తకాలు, సర్టిఫికెట్లు, వాటికి సంబంధించిన ఫీజులను, అధికారాలను రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తుంది. వీటిలో ఉన్న సంస్కరణలు, డిమాండ్లు, సిఫార్సు వల్ల క్రైస్తవ చట్టాన్ని మార్చడానికి వీలు లేకుండా ఉంది.

### 4.7.2 భారతీయ విడాకుల చట్టం 1869

సమాజంలో ఇద్దరు కలిసి జీవించడానికిగాని విడిపోవడానికిగాని చట్టం ఉంటుంది. చట్టంలోని పరస్పర ఒప్పందం ద్వారా జరుగుతాయి. జీవిత భాగస్వామి పట్ల ఒకరికొకరు

బాధ్యతయుతంగా, నమ్మకంగా మెలగాలి. అది కాకుండా ఒకరిపట్ల మరొకరు దుర్మారంగా ప్రవర్తిస్తూ, హింసిస్తూ వస్తే అలాంటి విడాకులకు అప్లై చేసి చట్టబద్దంగా విడిపోవచ్చు.

**ఫేర్ వెల్ టు మై హజ్బెండ్** కథ 1978 నాటిది. రాసినవారు ఓగేటి ఇందిరాదేవి. ఆంజనేయులు కూరగాయల ఆమెతో, పనిమనిషితో పొద్దున్నే పరాచకాలాడుతూ ఉంటాడు. పెళ్ళి అయ్యి ఆర్నేల్లు అవుతుంది. భార్యని ఎప్పుడు ఎదో ఒక మాట అని అవమానిస్తుంటాడు. అతను తప్ప వేరే ఏ మగాడు చూడటానికి కూడా ఇష్టపడడు. అలా చూసిన వారందరితో అక్రమ సంబంధాలు అంటగట్టి, పచ్చి బూతులు మాట్లాడతాడు. అతనికి మాత్రము ఊరి నిండా ఆడవాళ్ళతో పెళ్ళికి ముందే సంబంధాలు కొనసాగించాడు. ఇతర స్త్రీలతో అసభ్య పదజాలంతో మాట్లడేవాడు. భార్య సహిస్తూనే ఉంది. సుబ్బలక్ష్మిని ఒకనాడు బయటికి తీసుకెళ్తే "హాయ్! అంజన్! ఇక్కడున్నావా? మొన్న ఆదివారం వస్తానని ప్రామిస్ చేసావు, రాలేదు, లిల్లితో, రోజితో, రమణితో కూడా ఈ మధ్య అబద్దాలు చెప్తున్నావట! ఏం పెళ్లాయ్యాక అంతగా మారిపోయావా? మారనని ప్రమాణం చేశావు. మన అనుబంధాలు అంతా తెలిగ్గా మరిచిపోనన్నావు. ఓ కొత్త పిట్టను పట్టినట్టున్నావే! ఏం బావుంది, పాత చింతకాయ పచ్చడిలా వుంది. అన్నట్టు గుర్తుకొచ్చింది. వైరటి కోసమా?" అని వాగుతూ పారిజాతం అతనిపై చేయి వేసింది. ఆమె నా భార్య అని చెప్పాడు. అతనికి లోలోపల కాస్త భయంగా ఉన్నా, బయటికి కనిపించకుండా ప్రవర్తించాడు. ఇంతలో ఒక స్మార్ట్‌గా వున్న వ్యక్తి సుబ్బలక్ష్మిని ప్రేమగా పలకరించాడు. ఆంజనేయులు ఆ రోజు బండ బూతులు తిట్టి చెయ్యి నొప్పెట్టే దాకా కొట్టాడు. వాతలు పెట్టాడు. ఉదయం అతను లేచేసరికి ఆమె కనిపించదు. ఒక లేఖ రాసి వెళ్ళిపోయింది. మీవాళ్ళ నేను ఇక పిల్లల్ని కనలేను. మీకున్న సుఖవ్యాధులన్నీ నాకు అంటుకున్నాయి. ఈ ఆర్నెళ్ళు అరవై వేలు కట్నం ఇచ్చి భరించాను. అందరి భార్యల్లానే మిమ్మల్ని మార్చుకుందామని భరించాను. మీతో ఉండాలని లేదు. మిమ్మల్ని చూడడానికి అసహ్యంగా ఉంది. మీరు మరో వివాహం చేసుకున్నా అభ్యంతరం లేదు. ఈ లేఖ విడాకుల పత్రం లాంటిది. ఇది సరిపోదు అంటే చట్టబద్దంగా విడిపోదాం.

**మానవ సంబంధాలు** కథ 1994 నాటిది. రాసినవారు మొక్కపాటి సుమతి. సుగుణ భర్త బాధ్యత రాహిత్యంగా ఉంటూ ఇంకో వివాహం చేసుకుంటాడు. మొదటి భార్యకి ఇతనికి కలిగిన బిడ్డ చింటూ. పిల్లల బాధ్యత ఇద్దరికి సంబంధించిన విషయం అయినందుకు, సుగుణ నువ్వు

చూసుకోవాలని చెబుతుంది. చింటూను తీసుకెళ్లిన భర్త కొత్త సంసారనికి అడ్డుగా ఉన్నాడని రోజు కొడుతుండేవాడు. అవి చూడలేక మనోవర్తి కోసం కేసు వేసింది. కాని ఎటువంటి ప్రయోజనం లేదు. మూడు సంవత్సరాలుగా కోర్ట్ చూట్టు తిరుగుతూనే ఉంది. ఆశాజనకంగా ఒక్క మార్పు కనిపించలేదు. కోర్ట్ డబ్బు మీదనో, వర్గం వల్లనో, కొందరి పక్షానో న్యాయం జరుగుతుంది. ఆ కోర్టు చూట్టూ నిందితుల కంటే బాధితులు ఎక్కువ తిరుగుతున్నారు. ఇందుకోసమే ముఖ్యంగా స్త్రీలు హింసను అనుభవించుకుంటూ రెండవ భార్యగా ఉంటారు. అవగాహన కలిగి కోర్టుదాక వచ్చే స్త్రీలు తక్కువ ఉంటారు.

**నా స్వప్నము కథ** 1938 నాటిది. రాసినవారు పాకల రాజమణి. రాత్రి 9 గంటలప్పుడు పాటలు పాడుతూ, ఊరేగింపుగా వెళ్తున్నారు. స్త్రీలు, విధవలు, వివాహితలు, విధవలు వందేమాతరం అను అక్షరముల పటమును, అట్టలపైన వారి యొక్క ఆర్తధ్వని రాసి తిరుగుతున్నారు. పోలీసులు అడ్డగించారు. అయినా రోడ్డుపైనే వారి నిరసన తెలియజేసి మీ సమస్యలు ఎంటో చెప్పండి. మేము తీర్చుతాం అన్న మాటలు సమాధానంగా శాసన సభలో కొత్త చట్టాలను నిర్మిస్తున్నారు. స్త్రీలకు సంబంధించిన చట్టాలను మేము సభాధ్యక్షులతో విన్నవించుకుంటాం అన్నారు. ఆఖరికి సభాధ్యక్షుని నుంచి అనుమతి లభించింది. ఆ అధ్యక్షుడి దగ్గర ఒక్కొకరు వారి భాధలన్ని వారిపై పని చేస్తున్న చట్టాలను విన్నవించుకుంటూ వచ్చారు.

ఒక స్త్రీ నా భర్త నా పట్ల విరక్తి చెంది, నన్ను కష్టపెడుతూ, వేరొక స్త్రీతో నా ముందు సుఖిస్తూ వచ్చాడు. ఏ భార్యయైన వేరే స్త్రీని ప్రేమించుట సహించలేదు. ఆమె కొన్ని రోజులు భరించాలని ప్రయత్నించింది. అవమానిస్తున్న అతనితో ఉండాలని అనుకోలేదు. బయటికి వచ్చి బ్రతకడానికి తనకంటూ తల్లితండ్రులు లేరు. జీవనాంశం అడిగితే ఇవ్వను అన్నాడు అందుకు అతను సమాధానంగా "అమ్మా హిందూ న్యాయ చట్టములు నీకు వ్యతిరేకముగనున్నవి. నీ భర్త పొమ్మననిదే నీకు మనోవర్తి రాజాలదు. నేనేమి చేయగలననే" (స్త్రీల కథలు – 5 2007:54). మరొక స్త్రీ నా భర్త, అత్తగారు పట్టరాని తిప్పలుబెట్టి నా బిడ్డల నివ్వకుండా ఇంటినుండి తరిమేశారు. నా పట్ల లేని తప్పులు ఆరోపించి మనోవర్తి ఇవ్వమన్నారు. చివరికి బిడ్డలను వదలలేక పనిమనిషిలా ఉన్నా, ఇంట్లో ఉండనివ్వలేదు. చట్టాలు కూడ బాధితురాలి వైపు కాకుండా బాధించే

వారిపై పనిచేస్తున్నాయి. ముఖ్యంగా పురుషుడి స్త్రీ విషయంలో ఎప్పుడు స్త్రీనే నిందితురాలిగా చూపిస్తుంది. ఆమెది ఎలాంటి తప్పు లేకపోయిన ఆమెనే నిందిస్తుంది.

**మూడో** పేజి కథ 1997 నాటిది. రాసినవారు ఇంద్రగంటి జానకి బాల. కస్తూరి చురుకైనది. తెలివైనది. అందుకు పూర్తిగా భిన్నమైన వ్యక్తి రాంప్రసాద్. అతనికి అలాంటి అమ్మాయి కావాలని కోరిక. కాని నిజ జీవితంలో ఆమెని భరించలేకపోతాడు. కస్తూరి ఉద్యోగం చేసి, డబ్బులన్ని అతని చేతిలో పోసేది. సొంత ఖర్చులకి అయినా రాంప్రసాద్ సరిగా డబ్బులిచ్చేవాడు కాదు. ప్రతిది లెక్కకట్టేవాడు. ఆఫీస్ నుంచి ఆరోగ్యం బాగలేకపోయినా నడిచి రమ్మనేవాడు. అతన్ని భరించలేకపోయింది. పుట్టింటికి వెళ్ళిపోయింది. "నాయనా విడాకులిచ్చేయ్ నీకు బోలేడు కట్నంతో పిల్లనిస్తారు. దేశమేం గొడ్డు పోలేదు." (జానకి బాల కథలు2013: 695). అని తల్లి రాంప్రసాద్‌కు జ్ఞానబోధ చేసింది. ఏడాది దాటేసరికి మ్యూచ్‌వల్ డైవర్స్ సులభంగానే లభించాయి. అవి వచ్చేనాటికి నాలుగు నెలలు. తల్లి, తండ్రి, అన్న అక్కున చేర్చుకున్నారు. సమాజంలో కొందరు సానుభూతి చూపితే మరికొందరు ధైర్యం చెప్పారు.

ఆఫీస్‌లో రవితో పరిచయం ఏర్పడింది. స్త్రీవాద భావాలున్న వ్యక్తి. స్త్రీలను గౌరవంగా చూసేవాడు. రవి స్నేహంతో ఆమె నిరాశలకు ఊరటనిచ్చాయి. ఈ విషయం కస్తూరి అన్నయ్యకు తెలియగానే పరువు పేరుతో ఆమెని బంధించాలని చూస్తాడు. "అల్లుడు నీమీద వేసిన నిందను నువ్వు రూపుమాపుకోవాలి వందమందిలో ఉన్నా నిప్పులా ఉన్నావనే పేరు తెచ్చుకోవాలి. ఇప్పటికే నేను అమ్మా సగం చచ్చి బతుకుతున్నాం" (జానకి బాల కథలు 2013:607) అరవై యేళ్ళు అయినా నాన్నకు కోరికలు ఉంటాయి. రాంప్రసాద్ మళ్ళీ డేబ్బై వేల కట్నంతో పెళ్ళి చేసుకున్నాడు. కస్తూరి మాత్రం జీవితాంతం తన వ్యక్తిత్వాన్ని నిరూపించకుంటూ బ్రతకాలి. "నాకీ వివాహ వ్యవస్థ మీద నమ్మకం లేదు. నాకు నువ్వంటే ఇష్టం కలిసి బ్రతుకుదాం"( జానకీ బాల కథలు 2013: 608). ఆమె అతనితో అంగీకరించి కలిసి బ్రతకాలని ఒకే ఫ్లాట్ తీసుకుంటారు. అతను జల్సా మనిషి జీతం రాగనే ఐదు రోజులకే పూర్తి చేస్తాడు. ఆపై అప్పులు కూడా. అప్పుల వల్ల కస్తూరి లోన్ కూడా తీసుకొవలసి వచ్చింది. ఆకాశవాణి రూపకానికి జాతియ అవార్డు వచ్చింది. ఆ అవార్డుపై ఏ మాత్రం పని చేయని రవి పేరు ఉంది. నవ్వి ఊరుకుంది. ఇంటికి నళిని ఆమెను తెచ్చాడు. వారిద్దరి ప్రవర్తన చూసిన ఆమెకి అక్కడా ఉండాలనిపించలేదు. ప్రమోషన్ రాగానే అక్కడి నుండి

వెళ్ళిపోతుంది. సమాజంలో విడాకుల దాకా వచ్చే ఆడవారు చాలా తక్కువ. ఉద్యోగాలు చేసే స్త్రీలు అయినా సమాజాన్ని ఎదుర్కొని నిలబడటం. పురుషుల భద్రత లేకపోవడం. ఇద్దరు వ్యక్తులు కలిసి బ్రతకలేం అనుకున్నప్పుడు వారి ఇష్టాన్ని గౌరవించాలి. విడాకులు తీసుకున్న పురుషుడిని, స్త్రీ ఒకే విధంగానే చూడాలి. తప్పు ఎవ్వరిదైనా స్త్రీని నిందిస్తారు. తప్పు పడతారు. కుటుంబం కూడా అండంగా నిలబడకపోవడం బాధాకరమైన విషయం. ఒక వేళ కుటుంబం ఆదరించినా స్త్రీ మరల పెళ్ళి చేసుకోకూడదు. పర పురుషుల్ని లైంగికంగా కోరరాదు. జీవితాంతం తన పవిత్రతను నిరూపించుకుంటూ బ్రతకాలి. పురుషుడు మాత్రం ఎన్ని వివాహాలై  చేసుకోవచ్చు. పైగా భార్యలేని వారిపై జాలి కూడా ఉంటుంది.

## 4.8. సతిసహగమనం నిరోధక చట్టం-1987

భారతదేశంలో ఉన్న మూఢనమ్మకం సతిసహగమనం. భర్త మరణించినప్పుడు భర్తతో పాటు మరణించడాన్ని సతిసహగమనం అంటారు. సతి అంటే భార్య, సహగమనం అంటే కలిసిపోవటం. పతితోపాటు మరణించటం అనేది కొన్నిసార్లు బలవంతంగా జరిగేవి. సతిసహగమనం నిర్మూలించడానికి సంఘ సంస్కర్త రాజ రామ్ మోహన్‌రాయ్ ఎంతో కృషి చేశారు. ఇందుకోసం బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదింపులు చేసారు. సతీసహగమన నిషేధ చట్టం తీసుకొచ్చే ప్రయత్నం చేసారు. ముఖ్యంగా అభం శుభం తెలియని బాలవితంతువులను ముసలి భర్తలతోపాటు చితిలో కాల్చేవారు. భారతదేశంలో ప్రాచీన కాలం నుండే సతిసహగమనం ఉన్నది అనడానికి కొన్ని ఆధారాలు ఉన్నాయి.

### విజయనగర కాలంలో సతిసహగమనం

"సతిసహగమనం మొట్టమొదటి ప్రస్తావన క్రీ. పూ. 4 వ శతాబ్దం నాటిది లభించింది. గ్రీకు వీరుడు యాంటిగోనస్‌తో పోరాడుతూ హిందూ సేనాధిపతి కేటియిస్ మరణించినప్పుడు అతని భార్యలిద్దరు సహగమనం చెయ్యటానికి సిద్ధపడ్డారు" (ముప్పాళ కమలాదేవి 2001: 20)

"క్రీ,శ. 510వ సంవత్సరంలో గుప్త సేనాధిపతి గోపరాజు చనిపో  అతని భార్య సహగమనం చేసినది" ( ముప్పాళ్ళ కమలాదేవి 2001: 20)

“1583 వ సంవత్సరం నాటి వ్యాస విజయం అనే గ్రంథంలో ఒక కథ చెప్పబడినది. ఒక బ్రాహ్మణుడు చనిపోయాడు. అతని భార్య సహగమనం చేయడానికి సిద్దపడగా ఆమె స్నేహితులు చేయవద్దని బలవంతం చేశారు. ఆమె ఆ కాలంలో ప్రసిద్ధి పొందిన పండితులైనా బ్రాహ్మణ్య తీర్థున్ని సలహా అడిగినది. అతడు ఆమె భర్తను బ్రతికించాడు. తరువాత ఆమెకు ఇద్దరు కుమారులు కలిగారు. (ముప్పాళ్ళ కమలాదేవి 2001: 20)

“ఇబన్ బటూట సతి స్వచ్చందమైనదే కాని, సహగమనం చేయకపోతే చాలా అగౌరవం. అందరూ హీనంగా చూస్తారు. గుండు చేయిస్తారు. అవమానాలు చేస్తారు. సతి చేయని కుటుంబాలకు సమాజంలో గౌరవం లేదు. అవమానాలు పడలేక సహగమనం చేస్తాడని వ్రాశాడు” (ముప్పాళ్ళ కమలాదేవి 2001: 20)

“1354లో చెన్నక్క అను స్త్రీ తన భర్త మాల గౌడ చనిపోగా సహగమనం చేసి స్వర్గానికి వెళ్ళినదని శాసనం లభించినది” (ముప్పాళ్ళ కమలాదేవి 2001: 20)

“క్రీ.శ. 1376లో బుక్కరాయల కాలంలో బేచి గౌడ చిన్న భార్య మద్ది గౌండి సహగమనం చేసినది.” (ముప్పాళ్ళ కమలాదేవి 2001: 20)

“క్రీ.శ 1583లో సుంక గౌడ మరణించగా అతని భార్య దేమయి సహగమనం చేసినది. మహా సతికల్లు ప్రతిష్టించారు.” (ము.క 2001: 21)

“క్రీ.శ 1402లలో వీరనరసనాయకుని భార్య కళాదేవి సహగమనం చేసారు.” (ము.క 2001: 21)

“భారతదేశాన్ని దర్శించిన విదేశి యాత్రీకులందరూ అనగా బార్బొసా 1514, న్యూవిజ్ 1535, సీజర్ ఫ్రెఢరిక్ 1567, లన్ షొటెన్ 1583, బర్ దాస్ 1614 పేతా డెల్లావాల్ 1623 సతీసహగమనాన్ని తమ రచనలలో పేర్కొన్నారు.” (ము.క 2001: 21)

“క్రీ.శ. 1509 సం నాటి ఒక శాసనం శవంతోపాటు అతని భార్యను బొందలో పూడ్చి పెట్టినట్లు తెలుస్తున్నది. అరూర చండ గౌడ కుమారుడైన బొమ్మగౌడ మరణించగా అతని భార్య

అతని సమాధిలో కూర్చొని స్వర్గానికి వెళ్ళినదని ఆ శాసనం వివరించుచున్నది" (ము.క 2001: 23)

"ఆధునిక కాలంలో పాశ్చాత్య విద్యనభ్యసించిన యువకులను, భారతదేశాన్ని పాలించే బ్రిటిషు ప్రభువులను దేశీయ మూఢచారాలు కొన్ని కలచి వేశాయి. వాటిలో ప్రధానమైనది 'సతిసహగమనం' మరణించిన భర్తతో స్త్రీ సజీవ దహనమయి ఆత్మార్పణం చేసుకునే అమానుష కర్మకాండయింది. మనదేశంలో ఇది ఎంతో పవిత్రమైన కార్యంగా ఎంచబడింది. సహగమనం చేసే స్త్రీ స్వర్గానికి చేరుతుందన్న నమ్మకాన్ని ఇతిహాస పురణాది ధర్మశాస్త్రాకన్నీ ప్రచారం చేశాయి. భార్య పురుషునిలో అర్థ భాగం కాబట్టి భర్తకన్న పూర్వమే మరణించినా పరలోకంలో అతడి రాకకై ఎదురుచూస్తుందనో, ఆవిధంగాకాక పురుషుడే మొదట మరణిస్తే తానుకూడ మరణించి అనుసరిస్తుందని మహాభారతం చెబుతున్నది. కనుకనే సతీసహగమనన్నీ దోషంగా ఎంచలేదు. పుణ్యప్రాప్తి కొరకు కఠినంగానయినా సరే అమలు జరిపారు. ఆధునిక భావజాలం కలిగించిన హేతువాద దృష్టి మూఢమైన ఆచారలను ప్రశ్నించేట్లు చేసింది. బ్రిటిషువారి విద్యావిధానం మన శాస్త్రాల ఆచార సంప్రదాయాల మాటున దాగిన మాలిన్యాన్ని తొలగించుకోవటానికి ప్రేరణ నిచ్చింది. సంస్కరణ ఆశయాలను పెంపొందించింది. అటువంటి సంస్కరణ హృదయాల్ని ఏర్పరచుకున్న వారిలో ప్రథమస్థానంలో చరిత్రలో నిరూపింపదగిన వ్యక్తి రాజరామమోహనరాయ్. భారతీయ మహిళల సహగమన ఆర్తనాదాలు రాయ్ హృదయాన్ని కలత పరిచాయి. ఈ అమానూష కర్మకాండను ఎదుర్కొనటానికి 1818లో ఆయన ఒక ఉద్యమాన్ని నిర్మించాడు. శాస్త్రాల్ని అధ్యయనం చేసి అవి సహగమనాన్ని శాసించలేదని నిరూపించి నిషేధ చట్టం కొరకు ఉద్యమించాడు. 'సంబంధకౌముది' పత్రిక స్థాపించి ప్రతిపక్ష వర్గీయులకు సముచిత సమాధానలిస్తూ, దేశ ప్రజలకు సందేశలందించాడు. లార్డ్ బెంటింక్ సహాయులతో 1829 డిసెంబర్ 4న సతిసహగన నిషేధచట్టం అమలుకు వచ్చేటట్లు ప్రయత్నించాడు." (మహిళాభ్యుదయోద్యమ వాఙ్మయ పరిచయం. 1989: 4-5).

**ప్రభావతి** కథ 1926 నాటిది. రాసినవారు భాస్కరమ్మ. లక్ష్మిదేవమ్మ కూమారుడు శివరావు ధనవంతులు. ఊరిలో చంద్రశేఖరావుది సామన్యమైన కుంటుంబం. వారికి ఒకగానొక్క కుమార్తె ప్రభావతి. ఆమెకు తొమ్మిది సంవత్సరాలు రాగానే హిందూ ఆచారం ప్రకారం వివాహ వయస్సు

వచ్చిందని, ఆమె చదువుతుండగానే సంబంధాలు మొదలుపెట్టారు. శివరావుకి పదహైదు సంవత్సరాలు. అతనికి వాళ్ల తాతగారు ఎక్కువ కట్నం ఉన్న సంబంధాలు వస్తున్నప్పటికి లక్ష్మిదేవమ్మకు మాత్రం పద్మావతి పట్ల ఇష్టం ఏర్పడ్డది. పెండ్లికి బేరాలు కుదిరినందున సంవత్సరం పాటు మాటలు అయ్యాక పెళ్ళి చేశారు. పెళ్ళి అయిన 8నెలలకే శివరావు మరణించాడు. అతను మరణానంతరం ప్రభావతి జీవితం పూర్తిగా మారిపోయింది. ఎక్కడికి వెళ్ళినా ఆమెను జాలిగా చూడటం, ఎన్ని ఆభరణాలు ఉన్నా వాటిని ధరించకుండా, తెల్లని వస్త్రంతో రవిక లేకుండా, గుండు గీయించి ప్రభావతిని అలంకార హీనంగా తయారు చేశారు. చెలికత్తెలతో నవ్వుతూ ఆడటం లాంటివి లేదు. బ్రతికి వున్న శవంలా వుంది ఆమె పరిస్థితి. ఆమె ఎక్కువకాలం గ్రంథాలు చదువుతూ జీవితం కొనసాగించింది. ఎంతోమంది బాలవితంతువుల స్థితి అలాగే ఉందని, సమాజాన్ని, తల్లితండ్రులని ప్రశ్నించింది. "రామమోహనరాయలు సహగమనమును మాన్పించెనుగాని నాకుజూడ చావకుండ బ్రతకకుండా జీవితకాలమంతయు నీయవమానములనెల్ల భరించుచు జీవించి యుండుటకంటే యొక్క క్షణములో ప్రాణముదీయు నాసహగమనమే బాగున్నది" (స్త్రీల కథలు 3 2006:43). ప్రభావతి విషము తాగి మరణించింది.

## 4.9. వితంతు పునర్ వివాహ చట్టం-1856

### వితంతు వివాహ చట్టం-1966

హిందూ సమాజంలో భర్త చనిపోయిన స్త్రీలను వితంతువు (widow) అంటారు. వీరిని సమాజంలో అవమానించే విధంగా వ్యవహారంలో విధవ అని, ముండమోపి అనే పేరు ఉన్నాయి. వితంతువుల కోసం ఎంతోమంది సంఘసంస్కర్తలు కృషి చేసినప్పటికి ఫలితం అంతంత మాత్రంగానే ఉంది. నేటికి పునర్ వివాహం లేక ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నారు. వీరికోసం కృషి చేసిన వారిలో ముఖ్యులు ఈశ్వర చంద్ర విద్యాసాగర్. వితంతు పునర్వివాహాన్ని గురించి ఈయన రాసిన గ్రంథం తత్వబోధిని పత్రికలో ప్రచురింపబడినది. విద్యాసాగర్ ఈ కార్యానికి పూనుకోవడానికి ముఖ్య కారణం బెంగాల్‌లో ఉన్న మూఢాచారాలు, మరియు కులీనత్వం అనే విచిత్రమైన ఆచారం. "12వ శతాబ్దంలో బెంగాల్ రాజు బల్లాలసేనుడు ఈ విధానాన్ని ఒక బ్రాహ్మణ విశిష్టత చిహ్నంగా ప్రవేశపెట్టారు" (పుట:38 ఈశ్వర చంద్ర విద్య

సాగర్). తమ బిడ్డలను కూలిన వంశస్థులకే పెళ్ళి చేసేవారు. కూలినులతో వివాహం చేయని వధువు తల్లితండ్రులను సంఘం నిందించేది. వారు ఎలాంటి వారైనా, ఎన్ని వివాహాలు అయినా, వాటితో సంబంధం లేదు. కూలినులైన వివాహ వరులకి అధిక ప్రాముఖ్యత ఉండేది. ఆచారం వల్ల యవ్వనదశ రాకముందే పెళ్లిళ్ళు చేసేవారు. పసి పిల్లలను డేబ్బై ఎనభై ముసలి వాళ్లకు ఇచ్చేవారు. ఆ వృద్ధ భర్తలు మరణించటం వల్ల బాల వితంతువులు జీవితాంతం వితంతువులుగా ఉండేవారు. కూలినులు తరచుగా వివాహాలు చేసుకునేవారు. వారి భార్యలను కూడా గురించే స్థితి ఉండేది కాదు. వీటి తత్ఫలితంగా బహు భార్యత్వం పెరిగింది. విద్యాసాగర్ శాస్త్రపరంగా చెప్పబడిన విషయాన్ని శాస్త్రం ద్వారానే సమ్మతించడానికి ఎన్నో అధ్యయనాలు, పరిశోధనలు చేశాడు. చివరకు పరాశర సంహితలో ఒక శ్లోకం దొరికింది. ఆ శ్లోకం ఆధారంగా వితంతు పునర్వివాహం శాస్త్ర సమ్మతమే అనే వాదం చేశారు. “పరశర మతానుసారంగా, సహాదహానమూ, యావజ్జీవ బ్రహ్మచర్యమూ అత్యంత ప్రశంసార్హములే. కాని భర్త దగ్గర నుంచి ఏ వార్త రానప్పుడూ, అతడు నంపుంసకుడైనప్పుడు, లేక పతితుడైనప్పుడూ, విధవ పునర్వివాహం సమ్మతమే అని కూడా పరాశరుడు ప్రవచించాడు” (పుట:40 ఈశ్వర చంద్ర విద్యాసాగర్). ఈ వాదం మొదటగా తత్వబోధిని (1855 జనవరి) పత్రికలో ప్రచురితమైంది. వీటివల్ల వచ్చే ఫలితం, ప్రయోజనం ముందే ఊహించిన విద్యాసాగర్ వితంతు పునర్వివాహం గురించి రెండు గ్రంథాలను రచించాడు. అలాగే 1856లో హైందవ వితంతు వివాహం పేరిట విద్యాసాగర్ రెండు గ్రంథాలను, ఆంగ్ల భాషలోకి అనువదించడం జరిగింది. ఈయన శాశ్వత పరిష్కార దిశగా భారత శాసన మండలిలో ఒక విజ్ఞప్తిని సమర్పించారు. 987మంది సమాజంలోని అభ్యుదయ వర్గానికి ప్రతినిధులు సంతకాలు పెట్టారు. దీని పర్యవసానంగా 1855 వ సంవత్సరంలో నవంబరు 17 వ తేదిన భారత శాసన మండలిలో జె.పి గ్రాంట్ ఒక చట్టాన్ని ప్రతిపాదించారు. 1856 వ సంవత్సరంలో జులై 6వ తేదిన గవర్నల్ జనరల్ అంగీకారం లభించింది. ఈ చట్టం ఆమోదించినప్పటికి ఎన్నో విమర్శలు వెల్లువెత్తాయి. వాటన్నిటిని ఏ మాత్రం లెక్క చేయకుండా ఆచరణలో పెట్టే ప్రయత్నాలు మొదలు పెట్టారు విద్యాసాగర్. పునర్వివాహం కోసం సాహసించి ఎవ్వరూ ముందుకు రాలేదు. 1856వ సంవత్సరం డిసెంబర్‌లో కలకత్తాలో అతని సమక్షంలో మిత్రుడు రాజకృష్ణ బందోపాధ్యాయుని గృహంలో జరిగింది. వరుడు శ్రీచంద్ర విద్యారత్న, వధువు 12 యేండ్ల

కాళిమతి. విద్యాసాగర్ ఆ తరువాత స్వయంగా చాలా వివాహాలను స్వంత డబ్బుతో చేయించారు. సుమారుగా ఒక్కో వివాహానికి 10000 ల రూపాయలు ఖర్చు అయ్యేవి. ఇందులో కొందరు డబ్బుని ఆశించి వివాహానికి ముందుకు వచ్చేవారు. కాని ఉద్యమంలో కొన్నిసార్లు నిరుత్సాహపడి ఎంత మాత్రము విరమించుకోలేదు. ఈయన ఏకైక కుమారుడు నారాయణ చంద్రుడు వితంతువును వివాహం చేసుకున్నాడు.

ఆంధ్ర దేశంలో సంఘ సంస్కరణోద్యమం కోసం కృషి చేసిన వారిలో ముఖ్యులు కందుకూరి రాజ్యలక్ష్మి(1851– 1910). ఈమె ఎనిమిదవ యేటనే కందుకూరి వీరేశలింగం గారితో వివాహం అయ్యింది. చదువులో ఎన్నో అవమానాలు గురి అయినప్పటికి కొనసాగించారు. వీరింటిలోనే మొదటి వితంతు వివాహం జరిగింది, వితంతువుల కోసం శరణాలయాన్ని ఏర్పాటు చేశారు. సమస్యలతో స్త్రీలను ఆదరించి ఆశ్రయం కల్పించేవారు. వితంతు వివాహాలు కూడా చేసారు.

**మళ్ళీ పెళ్ళి కథ** 1997 నాటిది రాసినవారు డి. కామేశ్వరి. ఇందులో ప్రధాన పాత్రలు సుగుణ, భాస్కర్, రవి. భర్త ఆక్సిడెంట్లో చనిపోవడం వల్ల జీవనోపాధికోసం ఉద్యోగంలో చేరుతుంది సుగుణ. అక్కడే పరిచయం అయిన భాస్కర్ పెళ్ళి చేసుకొమని, ఎప్పుడు సుగుణ అడిగేవాడు. తనకు రెండేళ్ల పిల్లాడు వున్నాడు. నాకు మళ్ళీ పెళ్లి అవసరమా అని పరిపరి విధాలుగా ఆలోచిస్తుంది. ఒక స్నేహితునిగా అతనిపట్ల మంచి అభిప్రాయం ఉన్నప్పటికి, పెళ్ళి విషయంలో అయోమయ పరిస్థితిలో పడిపోతుంది. ఏటూ తేల్చుకోలేకపోతుంది. కొన్ని నెలలుగా అదే ఆలోచన. సుగుణ ఎవ్వరూ లేని కారణంగా ఉన్న ఒక్కగానొక్క అన్నతో అభిప్రాయాన్ని తెలియజేస్తుంది. అందుకు అంగీకరిస్తూనే, నీ ఇష్టం, నువ్వే తేల్చుకోవా  అని చెబుతాడు. చివరికి తాను కూడా ఒంటరిగా జీవితాంతం బ్రతకడం కంటే, ఒకరు తోడు ఉంటే బాగుంటుందని తన అంగీకారాన్ని భాస్కర్‌తో తెలియజేస్తుంది. రిజిష్టర్ ఆఫీస్ పెళ్లి చేసుకొని, గుళ్లో అతని చేత తాళి కట్టించుకుంది. భాస్కర్‌కి కూడా ఇది రెండవ వివాహమే. అతని స్నేహితు  విధవను పెళ్ళి చేసుకోవడాన్ని గొప్ప విషయంగా, అతన్ని ఆదర్శమూర్తిగా పొగిడారు. పెళ్ళైనా మొదటి రోజు నుంచే సమస్యలు మొదలయ్యాయి. వారిద్దరి  మొదటి రాత్రి కాకపోయినా ఆ రోజు వారిద్దరూ ఒకటయ్యే రోజు. రవి ఎంత నిద్రపుచ్చిన నిద్రపోవడం లేదు. ఒకవైపు భాస్కర్ ఏమాంటాడా అన్న

భయం. అర్ధరాత్రి అవుతుండగా, భాస్కర్ దగ్గరికి వచ్చింది. అతను శారీరక అవసరం తీర్చడంలో ఆలస్యం అవ్వడం వలన, సుగుణని ఏమి అనలేక బలవంతపు నవ్వుతో ఆమెకి దగ్గరయ్యే ప్రయత్నం చేశాడు. మళ్ళీ రవి ఏడ్పు. బిడ్డని అలా వదిలి అతనితో ఉండలేకపోయింది. ఆనాటి నుంచి రవి అస్సలు నచ్చడు భాస్కర్‌కి, వారి ఆనందాలకి అడ్డుగా ఉన్నాడని రోజు గొడవలే.

### 4.10. వరకట్న నిషేధ చట్టం-1961

వరకట్న నిషేధ చట్టంలోని ముఖ్యమైన అంశాలు

- ఈ చట్టములో "కట్నము" అనగా, వివాహ సమయమున, తత్పూర్వము కట్నము యొక్క తదనంతరము ఎప్పుడైనను వివాహ సందర్భమున ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని

  (ఎ) వివాహ పక్ష కారు లిరువురిలో ఒకరు మరొకరితో

  (బి) వివాహ పక్ష కారు లిరువురిలో ఒకరి తల్లితండ్రులు లేక ఇతర వ్యక్తి ఎవ్వరికైనను ఇచ్చిన లేక ఇచ్చుటకు కరారు చేసికొనిన ఏదేని ఆస్తి లేక విలువగల ప్రతిభూతి అని అర్థం. కాని ఈ పద పరిధిలో ముస్లిం వైయిక్తిక శాసనము (షరియాత్) వర్తించు వ్యక్తులను సంబంధించిన 'డవర్' లేక మహర్ చేరదు.

- ఏ వ్యక్తి అయినను ఈ చట్టము ప్రారంభమైన తరువాత కట్నము ఇచ్చినచో, తీసుకొన్నచో లేక ఇచ్చుటకుగాని, తీసుకొనుటగాని అందుకు, లేక దుష్ప్రేరణ చేసినచో, ఆ వ్యక్తి అయిదు సంవత్సరములకు తక్కువగాని కాలావధికి తీసుకొనినందులకు కారావసంతోను, పదిహేను రూపాయలకు తక్కువగాని, లేదా అట్టి మొత్తము కట్న విలువకు వీటిలో ఏది ఎక్కువో ఆ జుర్మానాతోనూ శిక్షింపదగియుండును. అయితే న్యాయస్థానము తీర్పులో పేర్కొనవల్సిన చాలినన్ని మరియు కారణములను బట్టి అయిదు సంవత్సరముల కంటే తక్కువ కాలావధికి కారావాస దండన విధించవచ్చును. అలాగే ఈ చట్టం కింద వర్తించని విషయాలు ఉన్నాయి.

  (ఎ) వివాహ సమయమున వధువుకు( ఈ విషయమును ఏమియు అడగకుండా) ఇచ్చిన కానుకలు

(బి) వివాహ సమయమున వరునకు ( ఈ విషయమును ఏమియు అడగకుండా) ఇచ్చిన కానుకలు

(సి) అయితే అట్టి కానుకలను ఈ చట్టము కింద చేయబడిన నిబంధనములను అనుసరించి నిర్వహింపబడు జాబితాలో నమోదు చేయవలెను. అంతేగాక అట్టి కానుకలు వధువు లేక వధువు తరపు బంధువులలో ఎవరైనను గాని ఇచ్చియుండి, అట్లు ఇచ్చిన కానుకలు లాంఛనప్రాయమైననే వాటి విలువ, అవి ఎవరిచే లేక ఎవరి తరపున ఈయబడినచో ఆ వ్యక్తి ఆర్థిక స్థోమతకు మించకుండా ఉండవలెను.

- ఏ వ్యక్తి అయినను సందర్భానుసారముగ వధువు లేదా వరుని తల్లితండ్రులైనను లేక ఇతర బంధువులైనను లేక సంరక్షుకు నను, ప్రత్యక్షముగాగాని పరోక్షముగాగాని ఏదేని కట్నమడిగినచో, అట్టి వ్యక్తి ఆరు మాసములకు తక్కువ కాని రెండు సంవత్సరముల దాకా ఉండగల కాలావధికి కారావాసముతోను, పదివేల రూపాయిలదాకా ఉండగల జుర్మానాతోను శిక్షింపదగి యుండును. అయితే న్యాయస్థానము తీర్పులో పేర్కొనవల్సిన వాటినన్ని మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి ఆరు మాసముల కంటే తక్కువ కాలావధికి కారావస్ దండన విధించవచ్చును.

  (ఎ) తన కుమారుని లేదా కుమార్తె లేదా ఎవరేని ఇతర బంధువు వివాహమునకు ప్రతిఫలముగా, తన ఆస్తికి లేదా ఏదేని డబ్బును లేదా రెంటిని, ఏదేని వ్యాపారములోగాని లేదా ఇతర హితములో వాటాను, ఏదేని వార్త పత్రికలో నియతకాలిక పత్రికలో జర్నలులో ప్రకటన ద్వారా, ఏదేని ఇతర ప్రచార మాధ్యమము ద్వారా ఈయజూపినచో.

  (బి) పైన పెర్కొన్న ప్రకటనను ముద్రించినచో లేదా ప్రచురించినచో లేదా ప్రచారములో పెట్టినచో అతడు ఆరు మాసములకు తక్కువకాని, అయిదు సంవత్సరముల దాక ఉండగల జూర్మానతో శిక్షింపదగియుండును. అయితే న్యాయస్థానము తీర్పులో పేర్కొనవల్సిన చాలినన్ని మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి ఆరు మాసముల కంటే తక్కువ కాలావధికి కారావాస దండన విధించవచ్చును.

- కట్నము ఇచ్చుటకైనను లేక తీసుకొనుటకైనను చేసికొనిన కరారు కట్నము ఇచ్చు లేక తీసుకొను కరారు చెల్లకుండుట.

- ఒక స్త్రీ యొక్క వివాహ సందర్భమున ఆమె కాని ఎవరేని ఇతర భార్య లేక ఆమె వారసుల కొరకు కట్నము.

  (ఎ) కట్నము వివాహము పూర్వము తీసుకొన్నచో వివాహము జరిగిన తేది తరువాత (మూడు మాసముల) లోపల లేక

  (బి) కట్నము వివాహ సమయమున గాని వివహనంతరము గాని తీసికొనినచో అట్లు తీసుకొనిన తేది నుండి మూడు మాసముల లోపల లేక

  (సి) కట్నము ఆ స్త్రీ మైనర్‌గా ఉన్నప్పుడు తీసికొనినచో, ఆమెకు పద్దెనిమిది సంవత్సరాలు నిండిన తరువాత మూడు మాసముల లోపల ఆ స్త్రీకి ఆ కట్నము అంతరణ చేయవలెను మరియు అట్టి అంతరణ జరుగువరకు ఆ కట్నమును, ఆ స్త్రీ మేలు కొరకు ట్రస్ట్‌గా కలిగియుండవలెను.

  **నలుగురు కలిసి నవ్వే వేళ** కథ 1986 నాటిది. రాసినవారు రాధిక. వరకట్నం వలన జరిగిన హత్య. కట్నం తీసుకోకుండా స్మీతను పెళ్ళి చేసుకున్నారు. ఆ డబ్బును ఆస్తి హక్కు ద్వారా రాబట్టొచ్చు అనుకున్నారు. ఎప్పుడు డబ్బు కోసమే వెంటాడే మామ, ఆమెని లైంగికంగా ఏదొకటి చెయ్యాలని వెనుకపడే మరిది, భర్త ప్రియురాలితో ఉండేవాడు. అత్త కూడ ఆమెను హింసించేది. ఆస్తి అడిగిన కారణంగా పుట్టింటిని కోల్పోతుంది. స్మిత తన స్నేహితులతో కలిసి చారుమతి పెళ్ళి కోసం వెళ్లారు. ట్రైన్లో అందరూ కలుస్తారు. వాళ్ళ వ్యక్తిగత ప్రపంచాలను మర్చిపోయి హాయిగా నవ్వుకున్నారు. స్మితకు నవ్వించడం కథలు చెప్పడం అలవాటు. నవ్వుతూనే కథలానే తన కథంతా చెప్పింది. చివరికి ట్రైయిన్ లోంచి దూకి ప్రాణాలు తీసుకుంది.

## ముస్లిం వివాహాలు – కట్నాలు

వివాహంలో మనం ఎంతో కాలం నుంచి కట్నం గురించి, ఎంత వద్దనుకున్నా న్యూస్ పేపర్లలో, టీవీలలో చూట్టూ ఉన్న సమాజంలో గమనిస్తూనే ఉంటాం. కట్నం వేధింపుల ద్వారా మరణించే వాళ్ళు కొందరు అయితే, అది భరించి బానిసలుగా బ్రతుకుతున్న వాళ్ళు మరికొందరు.

**ఖతీజా గఫూరి** (దాదిమా చెప్పిన ఖిస్సా) 2000 నాటిది. రాసినవారు షాజహానా. ముస్లిం కుటుంబాలలో అయిన, ఏ కుటుంబంలో అయినా ఒక స్త్రీని వివాహం చేసుకోవాలంటే, వారు ఇచ్చే కట్నాన్ని బట్టి వరుడు వస్తాడు. వివాహంతో ఖచ్చితంగా ఆర్థిక పరిస్థితులు ముడిపడి ఉన్నాయి. అలాగే ఈ కథలో ఉస్సేన్ కి ఇద్దరు కూతుళ్లు కతీజ, గఫూరి. వీరు అరెకరం పోలంపై ఆధారపడి పనిచేసుకు బతుకుతున్నారు. వచ్చిన వారంతా ఆ అరెకర పోలం అడగటం వెను తిరగడం. వాళ్ల ఊళ్లో ఉండే పురుషులు కూడా వారిని అసభ్యంగా మాటలు అనడం వలన బయట తిరగాడినికే ఇబ్బందిగా మారింది. వివాహం అవ్వకపోవడం వల్ల కూడా వారు ఒకరోజు రాత్రి మరణించే ప్రయత్నం చూసి తండ్రి భరించలేకపోతాడు. ఊర్లోని కరణం ఆ అరెకర పొలాన్ని కూడా వేరే వాళ్లకి ఇప్పియాలని, మోసం చేస్తే అతని దగ్గరికి పెద్దమ్మాయి వెళుతుంది. అదె అరెకర పొలం కోసం కంసాలి దగ్గరికి చిన్నమ్మాయి వెళ్ళి, ఇద్దరు పెళ్లి అవ్వకుండా తల్లులు అవుతారు. అదే ఊర్లోనే కోమటాయనకి మతిస్థిమితం లేని కొడుకు ఉన్నాడు. కొడుకు కోసం ఎన్ని సంబంధాలు చూసినా, ఎవ్వరు చేసుకోరు. ఊరూర తిని బతికే నిరుపేద కుటుంబం పూసబెర్లొల్లు ఆ ఊరికి వచ్చారు. వారికి పదేళ్ల పిల్ల. ఆమెను కొనుక్కొని కొడుకిచ్చి పెళ్లి చేసాడు. ఉస్సేన్ తన కూతుళ్లను కూడా ఎవ్వరైనా కొనుక్కుంటే బాగుండు అని ఎడిచాడు. వాళ్ళ జీవితాలు నాశనమయ్యాయి.

**సండాస్** కథ 2004 నాటిది, రాసినవారు షాజహానా. షమీమ్‌కి కొత్తగా పెళ్ళి అయ్యింది. ఉదయాన్నే బయటికి వెళ్ళడం అలవాటు. ఇంటి వెనక ఉన్న కర్రలతో పాతినా సండాస్‌ని చూడగానే కడుపులో దేవినట్టుగా అయ్యింది. షమిమ్ జీవితమే కాదు. ముస్లిం స్త్రీల జీవితాలన్ని ఇలాగానే. మల విసర్జనకి కూడా ఊరి బయటికి వెళ్లటానికి ఉండదు. ఆ ఇంట్లో స్త్రీలందరూ ఎన్నో సంవత్సరాలుగా ఆ సండాస్‌లోకే ఎలా వెలుతున్నారని ఆశ్చర్యం వేసింది. షమీమ్‌కి దాని వల్ల కడుపు నొప్పి వచ్చి, వలిమా అయిన రోజే పుట్టింటికి వచ్చింది. ఆమె ఎందుకు వచ్చిందన్న అన్న అనుమానం కూడా కల్గింది. వెళ్లగానే లెట్రిన్‌కి వెళ్ళిపోయింది. సండాస్ కారణం చేత భర్తను కూడా ఇక్కడికి తీసుకువద్దాం అనుకుంటుంది. సామాన్లు సర్దుతున్న అమ్మను చూసింది. ఎందుకని సామాన్లు సర్దుతున్నారని అడుగగా నీ షాది చెయ్యటానికి ఈ ఇల్లు అమ్మేశాం అని చెప్తారు. యాభై వేలు కట్నం ఇచ్చారు. పెళ్లి వలన తల్లిదండ్రులు పేదలుగా ఎలా మారుతారు, అదే విధంగా పెళ్ళైన ముస్లిం స్త్రీ కట్టుబాట్ల వల్ల పడే ఇబ్బందులు ఈ కథలో కనిపిస్తాయి.

## 4.11. గృహ హింస చట్టం-2005

గృహ హింస నుండి మహిళలను రక్షించడానికి ఏర్పడిన చట్టం. 2005లో ఈ చట్టాన్ని ఆమోదించినప్పటికి 2006లో అమలులోకి వచ్చింది. "దేశ స్వాతంత్ర్యం నాటికి మన స్త్రీల పరిస్థితి ఘోరంగా వుండేది. ఒక వంక బాల్య వివాహలు, మరోవంక బహుభార్యత్వం, కఠోర వైధవ్యం, కన్యాశుల్కం దేవదాసి వృత్తి, వ్యభిచారం, కులతత్వం, అంటారానితనం, గోడ్రాలయితే వదిలివేయటం, కొట్టడం, తిట్టడం, వాతలు పెట్టడం, గేంటేయటం, చంపటం, పర్దాలో బిగించడం, ఆడపిల్లల హత్యల లాంటి ఘోర కిరాతకాలు మిక్కుటంగా వుండేవి." (స్వాతంత్ర్యానంతర స్త్రీల చైతన్యం 1992:15). స్వాతంత్ర్యం తరువాత స్త్రీ శారిరక హింసకు మానసిక హింస తోడైంది. శారీరక, మానసిక, లైంగిక హింసలకు భాగస్వామి పాల్పడినట్లయితే శిక్షింపబడతారు.

గృహ హింస చట్టంలోని కొన్ని ముఖ్యమైన అంశాలు

- "వ్యధిత వ్యక్తి" అనగా ప్రతివాది గృహ సంబంధ బంధుత్వము కలిగినదై లేదా కలిగి ఉండినదై, అట్టి ప్రతివాది తనను గృహహింసకు గురిచేసినాడని ఆరోపించునట్టి ఎవరేని మహిళ అని అర్థము.
- వ్యధిత వ్యక్తి ఆరోగ్యానికి, భద్రతకు, జీవితానికి, అవయములకు లేక క్షేమములకు శారీరకంగా లేక మానసికంగా హాని లేక గాయములు లేక అపాయమును కలిగించు లేక అట్లు చేయుటకు ప్రయత్నించుట. ఇందులో శారీరక, లైంగిక దురుపయోగము, మౌఖిక మరియు ఉద్రేకపూర్వకమైన దురుపయోగము, మరియు ఆర్థికపరమైన దురుపయోగములు కూడా చేరియుండును.
- "శారిరక దురుపయోగము" అనగా వ్యధిత వ్యక్తిని శారీరక బాధకి, జీవితమునకు లేక అవయములకు, అపాయమునకు, ఆరోగ్యమునకు ప్రమాదమును తలపెట్టుట లేక ఆరోగ్యమును చెడగొట్టుట, శారీరక అభివృద్ధిని నిరోధించుట మరియు అట్టి స్వభావంగల ఏదేని చర్య మరియు ప్రవర్తన కలిగియుండుట అని అర్థం. దీనిలో దౌర్జన్యం, నేరపూర్వక జడిపింపు మరియు బలప్రయోగములు కూడి చేరియుండును.

- “లైంగిక దురుపయోగము”లో స్త్రీ యొక్క గౌరవమునకు భంగము కలిగించు రీతిలో దురుపయోగపర్చు, అవమానించు, చిన్నబొచ్చు, కించపరచు లేక తగ్గించుట వంటి ఏదేని లైంగిక స్వభావముతో కూడిన చర్య చేరియుండును.
- “మౌఖిక మరియు ఉద్రేకపూర్వక దురుపయోగము”లో

  (ఎ) అవమానపరచుట, ఎగతాళి చేయుట, చిన్నబుచ్చుట, పేరుతో పిలుచుట మరియు అవమానించుట లేక ప్రత్యేకముగా పిల్లలు లేరని లేక మగపిల్లలు లేరని ఎగతాళి చేయుట

  (బి) వ్యధితవ్యక్తి అభిమానించే ఎవరేని వ్యక్తిని మరల మరల భయపెట్టుచు శారీరక బాధకు గురి చేయుట చేరియుండును.
- “ఆర్థికపరమైన దురుపయోగము” లో ఈ క్రిందివి చేరియుండును.

  (ఎ) ఏదేని శాసనము లేదా ఆచారము క్రింద వ్యధిత వ్యక్తికి హక్కు కలిగిన ఏదేని ఆర్థిక లేక ఆర్థిక వనరులను అన్నింటిని లేక కొన్నింటిని గాని ఆమెకు అందకుండా చేయుట, న్యాయస్థానపు ఉత్తరువుల ద్వారా లేక వేరేవిధంగా గాని ఆమెకు చెల్లించవల్సిన వాటిని నిలిపివేయుట. వ్యధిత వ్యక్తికి సంబంధించిన ఏదేని స్త్రీ ధనం లేక ఆమె కలిగియున్న ఉమ్మడి లేదా విడి ఆస్తి, ఉమ్మడి ఇల్లు నుండి రావాల్సిన అద్దె, మరియు మనోవర్తి ద్వారా ఆమెకు సంక్రమించవలసిన వాటిని సంక్రమించకుండా నిరోధించుట, వ్యధిత వ్యక్తి మరియు ఆమె పిల్లలకు నిత్యావసరములేగాక ఇతర అవసరాల నిమిత్తం ఆమెకు అవసరమైన వాటిని అందకుండా చేయుట.

  (బి) వ్యధిక వ్యక్తికి తనకు గల గృహ సంబంధమైన బంధుత్వము వలన ఉపయోగించుకొను హక్కు కలిగిన చర లేక స్థిరాస్తులు, విలువగల వస్తువులు, షేర్లు, సెక్యూరిటీలు, బాండ్లు మొదలైన వాటిని లేక వ్యధిత వ్యక్తికి లేక ఆమె పిల్లలకు లేక ఆమెకు గల స్త్రీధనపూర్వక ఆస్తితో సమిష్టిగాగాని లేక విడిగాగాని హక్కు కలిగియున్న ఇతర ఆస్తులతో సహ విక్రయించుట లేక అన్యాక్రాంతము చేయుట.

  (సి) వ్యధిత వ్యక్తి గృహ సంబంధమైన బంధుత్వము వలన ఉమ్మడి ఇల్లులోనికి ప్రవేశించు హక్కుతో సహా ఉపయోగించుటకు లేక అనుభవించవలసిన వనరులు లేక సౌకర్యములను ఆమెకు లేకుండా చేయుట లేక నిరోధించుట.

**కనువిప్పు** కథ 1983 నాటిది. రాసినవారు మల్లాది సుబ్బమ్మ. గ్రామాలలో చాలా తరుచుగా భర్తలు, భార్యలను చావగొట్టడం. ఎలాంటి పనిచేయకుండా, మద్యం సేవించి మత్తులో నోటికి వచ్చిన మాటలు మాట్లాడటం, కొట్టడం. "కనువిప్పు" కథలో వెంకన్న రోజు తాగి వచ్చి భార్యను కొట్టేవాడు. కూలి పనులకు కూడా వెళ్ళేవాడు కాదు, చూట్టు పక్కల వాళ్ళు ఇవన్ని ఏమి పట్టించుకునే వారు కాదు. వినోదాన్ని తిలకిస్తున్నట్టుగా చూసేవారు. "పదండర్రా! ఎవడి పెళ్ళాన్ని వాడు తన్నుకుంటాడు, చంపుకుంటాడు, ఆడదానిపై సర్వాధికారాలు మొగుడికున్నాయి కదా! మధ్యలో మనకెందుకు".(మాతృత్వనికి మరోముడి. 1983:15). ఎవ్వరు ముందుకు వచ్చి ఆపాలన్న ప్రయత్నం చెయ్యరు. పైగ భార్య భర్తల సొత్తు. చంపుకోవడానికి కూడా అర్హత ఉన్నట్లు సమాజంలోని మనుషులు నిర్ధారించారు. స్త్రీలు కూడా దాన్ని తెలియకుండా అంగీకరించారు. అదే గ్రామంలో ఉన్న సోషల్ వర్కర్ ఆపే ప్రయత్నం చేస్తే వీరమ్మ "లక్ష్మీగారు! అతడు మొగాడు అందులో నా మొగుడు నన్ను కొట్టడంలో తప్పేముందండీ! మా ఇద్దరి మధ్య తగాదా పెంచటానికి వచ్చారా మీరు! ఇది మరి బాగుంది". ( మాతృత్వానకి మరో ముడి 1983:18). మగాడు, మొగుడు అయితే భార్యని ఏమైనా చెయోచ్చు అనేది ఆడవాళ్ళు చిన్నతనం నుంచి అమ్మల నుండి, సమాజం నుండి నేర్చుకుంటుంది. అదే వాస్తవమని నమ్ముతుంది. అంతే కాని తను మనిషినని, తనకు వ్యక్తిత్వం ఉందని మరిచిపోతుంది. ఇలాంటి విషయాలన్ని సోషల్ వర్కర్ లక్ష్మి వారిలో అవగాహన కల్పిస్తుంది. మరల కొట్టడానికి ప్రయత్నంచిన వెంకన్నకు ఎదురు దెబ్బ ఎదురైయ్యింది. చుట్టూ ఉన్న ఆడవాళ్లంత కొడవళ్ళతో అక్కడికి వచ్చిన పురుష దురహంకరంలో "నా పెళ్ళాన్ని నేను కొట్టుకుంటా, చంపుకుంటా నా ఇష్టం అది నా ఆస్తి" అన్నాడు. వీరమ్మ దెబ్బపడితే చంపుతాం అని బెదిరించింది. ఈసారి వీరమ్మ కూడా భర్తను సమర్ధించలేదు. ఆ తరువాత ఎప్పుడు వీరమ్మపై చేయి చేసుకొలేదు.

**పనికిమాలిన ముత్యం** కథ 1983 నాటిది. రాసినవారు మాల్లది సుబ్బమ్మ. పితృస్వామ్య వ్యవస్థలో పురుషుడు అధికారి. అతడికి కట్టుబానిస స్త్రీ. ఈ వ్యవస్థలో పురుషుడికి చాలా విలువ. ముఖ్యంగా వివాహం విషయంలో పురుషుడు హంతకుడు అయినా, పిల్లని ఇవ్వటానికి తల్లిదండ్రులు సిద్ధంగా ఉంటారు. మగాడు ఎన్ని వివాహాలైనా చేసుకోవచ్చు. స్త్రీకి ఏదైన చిన్న లోపం ఉన్నా వివాహం మీద ప్రభావం చూపుతుంది. రాణి మొదటి రాత్రి ఎన్నో ఆశలతో, కోరికలతో భాస్కర్‌తో

ఊహించుకుంది. ఉదయం కాగానే భాస్కర్ తన నిజ స్వరూపం బయటపెట్టాడు. "నీకిది మొదటి రాత్రేమో కాని నాకు మాత్రం మూడో వంద పూర్తయిన రాత్రి. నీకా సంగతి తెలుసా? తెలిసే నన్ను చేసుకున్నావా? పెళ్ళి మాత్రం మూడోది. ఇద్దరు చచ్చారు. కాదు నేనే చంపానని మా "ఎక్స్" అత్తమామలకు అనుమానం. ఏదయినా వాళ్ళు చేసేదేముందిలే. ఆ మాటకొస్తే మీ వాళ్ళు పెద్ద కట్నం ఇవ్వలేక ఖర్చుపెట్టలేక గదా నిన్ను నాకు అంటగట్టారు. నీ అందచందాలకు మోహించి కాదు, నిన్ను ప్రేమించి కాదు. ఇంట్లో ఓ ఆడది ఇంత ఉడకేసి పెట్టడానికి, ఇల్లు కనిపెట్టి వుండటానికి ఉండాలి కనుక చేసుకున్నాను. నిన్ను సంఘంలో హోదాకు మాత్రమే నీవు పెళ్ళానివి తెలిసిందా? నా కనుసన్నల్లో అణకువగా మసలుకోవాలి గాని" ఇది విన్న రాణి గొంతు మూగపోయింది. రాణి కాలేజిలో రాజేంద్ర అనే వ్యక్తిని ప్రేమించింది. పెళ్ళి చేసుకుంటాడని తన శరీరాన్ని అప్పజెప్పింది. ఊరెళ్ళి పెళ్ళికి ఒప్పిస్తానని చెప్పిన అతను మూడేండ్లు అయిన తిరిగిరాడు. ఆ సమయంలోనే ఆనంద్ అనే వ్యక్తికి రాణి మీద ఆకర్షణ ఉండేది. లోంగదీసుకోవాలని చూస్తే ఆమె అందుకు నిరాకరించింది. పెళ్ళి అయ్యింది అని తెలియగానే భర్తకు రాజేంద్ర రాణిల ప్రేమ వ్యవహారం ఆధారాలతో సహా భాస్కరుకు వివరించాడు.

ఆనాటి నుంచి రాణిని చిత్రవధ చేసేవాడు. రోజంతా తాగొచ్చి విపరీతంగా సంభోగించటం. కొరకటం, గిచ్చటం లాంటివి చేసేవాడు. రాణి రాజేంద్ర విషయం ఆమె తల్లిదండ్రుల దగ్గర చెప్పి డబ్బు లాగేవాడు. తాగుడికి బానిస అయ్యాడు. చివరికి రాణి అన్న సి ఐ డి ఆఫిసర్ భర్తని జైలుకి పంపి అతని బారి నుంచి కాపాడతాడు. భాస్కర్ ఇవన్ని చేయడానికి కారణం మగడు అనే అహంకారం. అతడు చేసే పనులన్ని సంఘం ఆమోదించటం. రాణి భర్త ఎంత హింసిస్తున్నా బయటికి వెళ్ళదు. తల్లిదండ్రుల అండ కూడా ఉండదు. ఎక్కడికి వెళుతుంది. ఎలా బ్రతుకుతుంది.

బిచ్చగత్తె కథ 1985 నాటిది. రాసిన వారు వాసా ప్రభావతి. రాధకు తల్లిదండ్రులు, ఆప్తులు ఎవ్వరు ఆస్తి కోసం పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళి అయిన కొద్దిరోజులు బాగుంది. ఆమెకు కడుపు రావడంతో నీరశించిపోయేది. అప్పడినుంచి అత్తగారి వేధింపులు మొదలయ్యాయి. భర్త నుంచి కూడా ఎలాంటి ఆదరణ పొందేది కాదు. క్యాంపుల పేరుతో ఇంట్లో కంటే బయటే ఎక్కువగా ఉండేవాడు. పాప పుడుతుంది. భర్తలో, అత్తలో మార్పు లేదు. భర్తను అన్ని రకాలుగా మిస్ అవ్వడంతో నేను

మీతో వస్తాను కాంపుకు అంటుంది. అతను అస్సలు ఒప్పుకోకపోగా పైగా తిడతాడు. ఇంట్లో కాలక్షేపం కోసం పై ఇంట్లో ఉండే రాజ దగ్గర నవలలు తీసుకుంటుంది. వారి మధ్యన ఏమి లేకపోయినా అత్తగారు రాధ నవ్వినా ఓర్చుకునేది కాదు. రాగానే కొడుకు రాజ విషయం చెప్పింది "రాస్కెల్! ఇడియట్! ఇంట్లో నాటకాలు సాగిస్తున్నావా? అంటూ శక్తికొద్ది కొట్టడం మొదలుపెట్టాడు. దవడలు పగిలిపోయాయి. పళ్ళు రాలిపోయాయి. నోరంతా రక్తం కాలువలు, ఒళ్ళంతా రక్త సిక్తం. గొడ్డును బాదినట్టు బాదుతూనే ఉన్నాడు. జాకెట్టు చీర చిరి ముక్కలు ముక్కలైపోయాయి." (న్యాయం గుడ్డిది 1985: 19). అత్తగారుగాని, చుట్టుపక్కల ఎవ్వరూ ఆమెను పట్టించుకోరు. బిచ్చగాళ్ళు చేరదిస్తే వారితో ఊరూరు తిరిగి బిచ్చగత్తెగా మారి రోగాలబారిన పడి, చివరిసారిగా కూతురిని చూసి మరణిస్తుంది. చట్టాలు ముందునుంచే ఉంటే రాధలాంటి వారు బ్రతికేవారేమో.

**వేణీ సంహారం కథ** 1992 నాటిది రాసినవారు – ఇంద్రగంటి జానకీబాల. మణమ్మ నాలుగిళ్లలో పాచిపని చేస్తూ బతుకుతుంటుంది. భర్త ఆమె డబ్బులు అడుగుతూ, ఇవ్వకపోతే ఆమె పొడుగాటి జుట్టు పట్టుకొని కొడుతుంటాడు. ఉదయం లేచేసరికి టి, మందుబిల్లలు పెడతాడు. అతని నుండి దూరంగా ఒంటరిగా బతకాలని అనుకుంటుంది కాని, అందుకు ధైర్యం చాలక చెయ్యదు. తండ్రికి చెప్పి భర్తని తిట్టిస్తుంది. అందుకు అతను మళ్ళి కొట్టడం, దానికి ఎంతో కొంత పరిష్కారంగా, అతనికి సులువుగా అందుతున్న జుట్టును కత్తిరించుకుంటుంది.

**పునర్జన్మ!** కథ 2000 నాటిది. రాసినవారు జె. భాగ్యలక్ష్మి. ఇందులోని ప్రధాన పాత్రలు రాధ, రాఘవ, వాసుదేవ్, సునీత. తండ్రి చనిపోవటం వల్ల రాధ బాధ్యత అన్నయ్యలపై పడింది. చేతులు దులిపేసుకుందాం అని ఏదోవిధంగా వివాహం చేశారు. అతని ప్రవర్తన వల్ల విసిగిపోయి పుట్టింటికి వచ్చేది. ఆమెరాక చిన్న అన్నయ్య రాఘవకి నచ్చేది కాదు. పెళ్ళి చేశాం ఏది ఏమైనా అక్కడే ఉండాలి అనేది అతని ఖచ్చితమైన అభిప్రాయం. వాసుదేవ్ మాత్రం అలా కాదు. అక్కడికి వెళ్ళి రాధ భర్తకి నచ్చచెప్పి అతని చేతిలో బలికి ఇచ్చేవారు. బావగారింటికి మాట్లాడడానికి వెళ్ళిన వాసుదేవ్, మళ్లి రాధను వెంట తీసుకువచ్చాడేమోనని, "ఓసే రాధ ఇలా చావు. నీ అన్న అంటే నాకేం భయం లేదు. నిన్న వెదురు కర్ర ఇరిగింది. ఈ రోజు ఎముకలే విరుగుతాయి. ఇలారా ఎవడు అడ్డు వస్తాడో చూస్తాను"(నూరెళ్ల పంట: 2000:455). బావ తాగుతూ, రాధని హింసిస్తున్నదాని

తెలిసి అతని దగ్గరికి పంపే ప్రయత్నం చెయ్యలేదు. చివరికి రాధ తనను ప్రేమించేవాడిని వివాహం చేసుకుంటుంది.

**వెలసిపోయిన పెళ్లి ఫోటో** కథ 2006 నాటిది. రాసినవారు పురాణం సీత. ఇందులో పాత్రల పేర్లు ఉండవు. ఫోటో ఫ్రేమ్‌ని చూసి తన పెళ్ళినాటి సంగతులను గుర్తు చేసుకొంటుంది. ఇందులో పాత్ర అసలు విషయం చెబుతూనే, వ్యంగ్యార్థంలో వివరిస్తుంది. తన పెళ్ళిలో భర్త తరపువారు చేసిన ఆర్భాటాలు, మర్యాద తగ్గిందని చేసిన గొడవలను గుర్తుచేసుకుంటుంది. ఈ విషయాలు చెబుతూనే భర్త రోజు ఆలస్యంగా రావడం, క్లబ్బులు, సినిమాల పేరిట, ఇంట్లో భార్యను ఒంటరిగా ఒదిలి వెళ్లడం, అర్ధరాత్రి అపరాత్రి రావడం ఎందుకు అని అడిగితే బహుమానంగా రెండు లెంపకాయలు వేయడం. దీనికి వ్యంగ్యంగా రచయిత్రి "పెళ్ళినాడు మీరు నా మెళ్ళో కర్పూర దండ వేసినప్పుడు, ఆ చేత్తోనే ఈ లెంపా ఆ లెంపా రెండు వాయిస్తారని పిచ్చి మొద్దుని నాకెం తెలుసు? మా నాన్న, మా అమ్మని చెడ్డ దెబ్బలు కొట్టెసేవాడు. అంత ఎక్కువగా దెబ్బలు కొట్టకుండా అప్పుడప్పుడు లెంపకాయలు మాత్రమే కొట్టినందుకు మనసులో ధన్యవాదాలు చెప్పుకునేదాన్ని. హింసలో కూడా ఆమె తన తల్లికంటే తక్కువ పడుతున్నందుకు ఆనందపడుతుంది. "కాపురమంటే మొగుడి చేత మొట్టికాయాలు, చెంపదెబ్బలు తినకుండా వెళ్తుందా? రెండు దెబ్బలు తింటేనే అనుబంధాలు గట్టిపడతాయని అనేది మా అమ్మమ్మ" ఇలాంటి మాటలన్ని బాల్యం నుంచే స్త్రీల మెదళ్ళను పురుషుడికి తగ్గట్టుగా తయారు చేస్తారు. అందుకే భర్త ఎంత హింసించినా భరిస్తుంది. ఇంకా ఇందులో వాళ్ళ ఊరిలో జరిగిన సంఘటన. ఊళ్లో ఒకాయన భార్యను గొడ్డు బాదినట్టు బాది ఒంటిమీద చీరకూడా లాక్కుని చీకట్లో తలుపు తీసి దోడ్లోకి గెంటేసే వాడట. ఆమె రాత్రంతా చలిలో ఏడుస్తూ ఓ రోజు భరించలేక నూతిలో పడి చనిపోయింది. మళ్ళీ నెల రోజులకే అతడు పెళ్ళి చేసుకున్నాడు. ఇలాంటి వాళ్ళకి ఆలస్యం లేకుండా పిల్లని ఇస్తారు. ఈ సంఘటనతో కథ ముగుస్తుంది.

## 4.12. తల్లి తండ్రుల, వృద్ధుల సంరక్షణ చట్టం-2007

భారతదేశం కుటుంబ వ్యవస్థకు పెట్టింది పేరు. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక లక్షణం ఉన్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ భారతదేశంలో మాత్రమే కనిపిస్తుంది. అయితే ఇప్పుడు ఈ వ్యవస్థ

అంతరించి పోతుందనే చెప్పాలి. కాలక్రమేణా మనిషిపై పెరిగిన ఆర్థిక భారం వల్ల, కుటుంబ పోషణ కష్టం అవుతుంది. ఆపై తన భార్య, పిల్లలు అనే స్వార్ధంతో ఆలోచన వల్ల తల్లిదండ్రులకు దూరంగా ఉండటం. వృద్ధులైన వారు నిరాశ్రయులుగా మారిపోతున్నారు. ఇక్కడ ఆస్తి వున్న తల్లిదండ్రులకు మినహాయింపు. ఆస్తి ఉంటే వారి బాధ్యతను కుమారులు, కుమార్తెలు పంచుకుంటారు. అది వారి వారి వ్యకిత్వాలపై ఆధారపడి ఉంటుంది.

మానవుని దశలో ప్రతి ఒక్కరు ఎదుర్కోవా న దశ వృద్ధాప్య దశ. వయసుమీద పడుతున్నకొద్దీ భయం మొదలవుతుంది. శరీరం సహకరించక ఎవ్వరిమీద ఆధారపడవలసి వస్తుందో అన్న భీతి ప్రతి ముసలివారిలో సహజంగా ఉంటుంది. పిల్లలకు పెళ్ళిళ్ళు అవ్వగానే వారిని నిర్లక్ష్యం చేస్తారో అనే దిగులు మొదలవుతుంది. అనారోగ్య సమస్యలు ఆ దిగులును ఎక్కువ చేస్తాయి. వయసు ఆహారపు అలవాట్లను బట్టి వృద్దాప్య ఛాయలు కనిపిస్తాయి. కొందరు అరవై యేళ్ల వయసులో కూడా యవ్వనంగా కనిపిస్తారు. శారీరక వ్యాయామాలు, జన్యుపరమైన వంశపారంపర్య లక్షణాలు కారణమవుతాయి. వీరి యొక్క వయసు ఆంధ్రప్రదేశ్‌లో విశ్రాంత వయోపరిమితిని బట్టి 62 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వరకు పరిగణిస్తారు. తెలంగాణ ప్రభుత్వం 61 సంవత్సరాల పైబడిన వారిని, సెంట్రల్ గవర్నమెంట్ 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వారిని, పాశ్చాత్య దేశాలలో 65 సంవత్సరాలు వృద్ధులుగా భావిస్తున్నారు. సాధారణంగా 60 యేళ్ల తరువాత ప్రతి వ్యక్తిలోను శారీరక, మానసిక పటుత్వాన్ని కోల్పోతారు.

ప్రపంచ జనాభలో మొదటిస్థానంలో చైనా రెండవ స్థానంలో భారతదేశం ఉంది. కాని 2020 లెక్కల ప్రకారం చైనాను భారతదేశం మించిపోయే అవకాశం ఉంది. “భారతదేశ జనాభా మొత్తం ప్రపంచ జనాభాలో 17.7%” (worldmeter). దేశ జనాభా వృద్ధుల సంఖ్యను అంచనా వేయవచ్చు.

పూర్వకాలంలో రెండు మూడు తరాలు ఉమ్మడిగా జీవించేవి. వృద్ధులు కుటుంబంలో ఆదరణ పొందేవారు. ఏదైన సమస్య వస్తే, వృద్ధులతో చెప్పి వారి సలహాలతో చక్కద్దిద్దుకొనేవారు. వారికున్న విషయ పరిజ్ఞానం వల్ల కూడా పిల్లలకు మార్గదర్శకంగా ఉండేవారు. ఇంట్లోను, సంఘంలోను హోదాను బట్టి గౌరవంగా ఉండేవారు. వయసు ఎక్కువ అయ్యే కొద్ది అవసరాల

కోసం ఆధారపడవలసి వచ్చేది. కుటుంబంలోని వ్యక్తుల ద్వారా ఛీదరింపులు ఎదుర్కోవడం బాధాకరం. కుటుంబంలోని చదువులు ఆర్థిక అవసరాల వల్ల సంపాదన వెనక పరుగులు పెట్టడం వల్ల వృద్ధులు వారికి భారంగా తోచేవారు. సమాజంలో ఈ రకం మనుషులే కాకుండా ఇందుకు భిన్నంగా ప్రవర్తించే వారు ఉన్నారు. శక్తిహీనులు కాబట్టి ఏవిధమైన పనులు చేయడానికి చేతనవ్వదు. చులకనగా చూస్తారు. అలాగే ఆస్తుల కోసం వేధించడం, మోసం చేయడం, చంపటం లాంటివి చేస్తున్నారు. వృద్ధ తల్లిదండ్రులు వారి పిల్లలు ఎంత వేధించినా, వారి ప్రేమనే కోరుతారు. వర్గాల పరంగా చూసినపుడు వీరి స్థితి వేరు వేరుగా ఉంది. సంపన్న వర్గంలో పిల్లలు ఎక్కువగా విదేశాలలో స్థిరపడిపోతున్నారు. అలాంటి వారికి తల్లిదండ్రులను పట్టించుకునే తీరిక లేదు. చనిపోయినా కూడా వచ్చే పరిస్థితులలో ఉండరు. డాలర్స్ పంపి కార్యాన్ని ముగించేవాళ్ళు కూడా ఉన్నారు. ఇప్పుడు విదేశాల్లో స్థిరపడిపోవడం అనేది, సంఘంలో గౌరవ సూచకంగా ఉంది. భారతదేశపు తల్లిదండ్రులు కూడా అక్కడ ఇమడలేకపోవచ్చు. మధ్యతరగతి వర్గంలో కుటుంబ భారం అధికంగా ఉంటుంది. వృద్ధుల భారం అదనంగా వచ్చి చేరుతుంది. ఆదాయ పరంగా కష్టమతుంది. పేదరిక వర్గంలో ఏ పూటకి ఆ పూట తిండి దొరకటమే కష్టం. దొరికిన లేదా సంపాదించిన ఆహారాన్ని పిల్లలకు పెట్టాలో, తల్లిదండ్రులకు పెట్టాలో తెలీదు. ఆ పేదరికంలో కొడుకు కోడలు మరణిస్తే వారి పిల్లల భారం కూడా వృద్ధులపై పడుతుంది.

**హక్కు** కథ 2000 నాటిది రాసినవారు మాదిరెడ్డి సులోచన. ఇందులోని ప్రధాన పాత్రలు దేవయాని, శ్రీపతిరావు. శ్రీపతి రావుకు ముగ్గురు కుమారులు, దేవయాని కుమార్తె. విదేశాల్లో ముగ్గురు సెటిల్ అయ్యారు. దేవయాని వివాహం అయిన కొన్ని రోజులకే శ్రీపతిరావు భార్య మరణించింది. ఆడపిల్ల అయిన దేవయాని అంటే చిన్నచూపు. తండ్రికి ఏమాత్రం ఆపద కలిగినా క్షణాల్లో వాలిపోయేది. కొన్నిసార్లు ఇంటికి సంబంధించిన పనికోసం నాలుగు వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంది. కాని దేవయాని పట్ల ఎలాంటి గౌరవం ఉండేది కాదు. ఎప్పుడు కొడుకుల గురించే ఆలోచించేవాడు. కూతురు ఎంత పని చేసినా మాట మాత్రము అయినా అనుకునేవాడు కాదు. దేవయాని తన హక్కు, బాధ్యత అని భావించి తండ్రికి అండంగా నిలబడింది. కాని చివరికి కొడుకులకు ఆస్తి పంచాడు. కూతురు విషయాన్ని పూర్తిగా మర్చిపోయాడు. వృద్ధులైన

తల్లిదండ్రులకు కొడుకుల ద్వారానే సేవ పోందాలి అనుకుంటారు. కొంతమంది తల్లిదండ్రులు కొడుకు చేతిలోనే చస్తారు, కాని కూతురు దగ్గర ఉండటానికి ఇష్టపడరు.

**కవులమ్మ ఆడిదేనా** కథ 2004 నాటిది. రాసినవారు కరుణ. ఇందులోని ప్రధాన పాత్ర కవులమ్మ. కొడుకులు, కోడళ్ళు వృద్ధులైన తల్లితండ్రులకు వారు సంపాదించి కట్టిన ఇంట్లోనే చోటివ్వరు. వృద్దాప్యంలో స్త్రీలు అయితే ఒక విధంగా, పురుషులు అయితే ఒక విధమైన గౌరవం ఉంటుంది. అయితే ఇంట్లో పనిచేయటానికి బానిసలా చూస్తారు. పురుషుడికి మగడు అన్న హోదా వల్ల చిన్నతనం నుంచి చనిపోయేదాక అది కాపాడుతూనే ఉంటుంది. కవులమ్మ భర్త వల్ల విసిగి పోయింది. ఎప్పుడు అనుమానంతో కొట్టేవాడు, ఎక్కడికి బయటికి వెళ్ళినా ఇంటికి తాళం వేసేవాడు. “రంకులంజె, మొగుడు అటు పోంగనే మిండని కొరకు చూస్తున్నవే తలుపు సందుల నుంచి అని కవులమ్మకు అవకాశం ఇవ్వకుండానే ఎక్కడపడితే అక్కడ అందిన చోటల్లా గుద్దుతాడు. కవులమ్మకు దొడ్డికి ఆగుతలేదు, తన్నులూ ఆగుతలేవు. తన్నులు తింటూనే ఏడుస్తూ ‘దొడ్డికి పొదామని వచ్చిన’ అని చెప్పింది” ఈ లాంటి హింస వల్లనే కవులమ్మ పూర్తిగా మాటలు మానేసింది. ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు అందరికి పెళ్ళిళ్ళు అయ్యాయి. ఇద్దరి కొడుకులు, కోడళ్లకి, వారి పిల్లలకు బండెడు సాకిరి చేస్తూ ఉండేది. కవులమ్మకి ఇంత పని చేసినా సరియైన ఆహారం ఉండేది కాదు. భర్త రెండవ పెళ్లి, చేసుకుని హింసించిన కారణంగా, ఇంట్లో ఎంత చాకిరి చేసినా మంచాన పడిన భర్తను మాత్రం చూసేది కాదు. కొడుకు కోడళ్ళకి ఆ మంచాన పడిన కవులమ్మకు భర్తకు సేవ చెయ్యడం కష్టమైంది. ఊరి పెద్దమనుషలను పిలిచి ఇంట్లో పంచాయతి పెట్టారు. పెద్దమనుషలు, ఎవ్వరు ఎంత మాట్లాడినా కవులమ్మ నుంచి సమాధానం లేదు. భర్తను చూసుకుంటేనే నువ్వు ఇంట్లో ఉంటావు. ఇందుకు ఒప్పుకోకపోతే ఇంట్లో నుంచి వెళ్ళిపోవాలని షరతు పెట్టారు. వారు అన్న మాటలకు భరించలేకపోయింది. “ అంత కంటే భాగ్యం ఏముందిరా? ఆని కడుపున పుట్టిన మీకు ఇంక వేరే బుద్దులెట్లా ఒస్తాయిరా? నా పాణం పోయినా ఆని మొఖం చూసేది లేదు. మీ ఇంట్ల జేసే కష్టం యాడ జేసుకొన్నా బతుకుత. రెక్కలాడినంత కాలం జేసుక బతుకుత. కాల్జెయ్యి ఆడన్నాదు ఏమన్న ఇంత మందు యేసక సస్త’ అంటూ వసారలోనే ఓ మూలకున్న తన బట్టల మూటగట్టుకొని గేటు తీసుకొని బయటకు నడిచింది కవులమ్మ”

**వడదెబ్బ కథ** 1988 నాటిది. రాసినవారు చాగంటి తులసి. ఇంట్లో ముసలాయన రిటైర్ అయి కొడుకు దగ్గర ఉంటారు. ఆయనని ఏ మాత్రం లెక్క చేసేవారు. కొడుకుకి పెద్ద ఉద్యోగమే అయినా తండ్రికి ఫ్యాన్ కూడా పెట్టించడు. విసనకర్రలతో కాలం గడుపుతుంటాడు. కోడలుకు ఆయన అక్కడ వుండటం అసలు నచ్చదు. ఏదో ఒకటి ఎప్పుడు నసుగుతూ ఉండేది. భర్త లంచంతో ఇంట్లో సోఫా సెట్ తెస్తాడు. అడ్డుగా ఉన్న మామగారి మడత కూర్చిని ఎక్కడో పడేస్తుంది. అతనికి ఎంతో ఇష్టమైన కుర్చీ. తన మొదటి సంపాదనతో తెచ్చుకున్నది. ఎండబడి వచ్చిన అతనికి కుర్చి కనబడకపోవడంతో కోపంతో ఊగిపోయి అరిచాడు. వెతికి ఆ కూర్చిలో కూచుని చనిపోయాడు. అందరూ అతను వడదెబ్బతో చనిపోయాడు అనుకుంటారు.

**2019 – ముస్లిం వివాహ హక్కుల సంరక్షణ బిల్లు (ట్రిపుల్ తలాక్)**

ట్రిపుల్ తలాక్ అనగా తలాక్ అనే చెప్పే విధానం. తలాక్ అని మూడుసార్లు మాటల ద్వారా చెబితే విడాకులు పొందవచ్చు.

ఈ కథ ఉన్న పుస్తక ప్రచురణ 2002–2004లో జరిగింది. **స్వయంకృతం** కథ రాసినవారు షెహనాజ్. ఇందులోని ప్రధాన పాత్రలు అస్లం, అష్మా. అస్లం తల్లి యొక్క ప్రవర్తన వల్ల, మిగిలిన ఆడవాళ్లు కూడా ఆమెలాగే ఉంటారు అన్న నిశ్చిత అభిప్రాయానికి వచ్చాడు. తల్లి చేతిలో తండ్రి కీలుబొమ్మ. అతని జీవితం కూడా ఆవిధంగా మారకూడదు అని భార్య పట్ల ప్రేమ ఉన్నట్టు వ్యక్తపరిచేవాడు కాదు. ఆడవాళ్ల మీద ముందునుంచి ఉన్న చులకన భావం వల్ల అష్మా పట్ల నిర్లక్ష్యంగా ఉండేవాడు. రోజు రోజుకి అతని ప్రవర్తన ఆమెపట్ల మితిమీరిపోయింది. ఇతర స్త్రీలతో అక్రమ సంబంధాలు మొదలుపెట్టాడు. వీటన్నింటిని ప్రశ్నించిన నాడు అష్మాను మరింత బాధ పెట్టేవాడు. అంతేగాక చాలాసార్లు తలాఖ్ ఇమ్మని అడిగేవాడు. భర్త మూడుసార్లు ఉచ్చరిస్తే తలాఖ్ పడిపోయినట్లే అని భావించే, చదువుకున్న సంస్కార హీనుడు అతడు. భార్య, కూతురిని అడ్డుగా భావించిన అతను తలాఖ్ ఇచ్చేశాడు. అతనికి తన తప్పులు తెలుసుకోవడానికి ఎక్కువ కాలం పట్టలేదు. కాని తలాఖ్ ఇచ్చిన భార్యను వెనక్కి తెచ్చుకోవడం ఎలా అని ఆలోచిస్తున్నాడు. తనకు తెలిసిన ఖాజిలు మౌల్విలను అడుగగా వారు చెప్పిన విషయం ఇది "తలాఖ్ ఇచ్చిన భార్యను మళ్ళీ స్వీకరించాలంటే–ఆమె మరొకరిని నిఖా చేసుకోవాలి. అతనితో ఒక్కరోజైనా సంసారం

చెయ్యాలి. తరువాత అతను తలాఖ్ ఇస్తే అప్పుడు ఆమెను తిరిగి నిఖా చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు" (వతన్ ముస్లిం కథలు. 2018:276).

## ముగింపు

కథా సాహిత్యంలోని కథలలో చట్టాలు వచ్చాక పాత్రలలో చైతన్యం కనిపిస్తుంది. బాల్య వివాహాల వల్ల బాల వితంతువులు పెరిగిపోయారు. ఈ కథలన్ని స్త్రీల కథలు కాబట్టి స్త్రీ పక్షంగానే ఉన్నాయి. స్త్రీల పట్ల ఉన్న ఏక వివాహం అనే నిబంధన వల్ల స్త్రీలు గృహ హింసకు గురవుతున్నారు. ఎక్కువ శాతం మంది స్త్రీలు వివాహం చేసుకున్న వ్యక్తి దగ్గరే హింసను భరించుకుంటూ ఉంటున్నారు. చట్టాలు అవగాహన కలిగిన కొంతమంది స్త్రీలు హింసను ఎదిరించి బయటకు వస్తున్నారు. భర్త ఎలాంటి మూర్ఖుడు అయినప్పటికి, విడాకులు తీసుకొవడం అనేది స్త్రీ పట్ల తప్పుగా చూడబడుతుంది. వ్యవస్థలో హక్కులను తెలుసుకున్న పితృస్వామ్య వ్యవస్థలోని పురుషులు కట్నాన్ని స్త్రీల ఆస్తి హక్కు కింద రాబట్టడానికి తెలివి మీరారు.

*****

# అధ్యాయం-5

# వివాహాలు రకాలు- పరిణామం

# అధ్యాయం-5

# వివాహాలు రకాలు – పరిణామం

"పెళ్ళి అతి ప్రాథమికమైన వ్యవస్థ. ప్రతిదీ అందులోంచే ఎదుగుతోంది. ఇది సమాజంలో అత్యంత కీలకమైనది మాత్రమే కాదు. ఇదే సమాజానికి మూల కేంద్రం. ఇంతవరకు ఆర్థిక, సామాజిక, మతపరమైన ఇంకా అనేక ఇతర కారణాలతో పెళ్ళి చేసుకుంటున్నారే తప్ప ప్రేమ కారణంగా పెళ్ళి జరగట్లేదు. అందుకే ఇది చాలా అసహ్యకరమైన వ్యవస్థ . ఇది సమూలంగా మార్పు చెందాలి"( ప్రేమ పెళ్ళి ఏది కావాలి 2012:55). ఓషో చెప్పినట్లు ఎటువంటి ప్రేమలు లేకుండా సమాజంలో నిర్మించిన వ్యవస్థలో భాగంగా అవుతున్నాయి. ఇందులో ప్రాచీన కాలంలో కొన్ని రకాల వివాహాలు ఉన్నాయి. ఆధునిక వివాహాలలో పాత పద్ధతులను పాటిస్తూ కొత్త రకమైన కొత్త పద్ధతులతో పాటు కొన్ని రకాలను వివరించడం జరిగింది. ముఖ్యంగా ప్రాచీన వివాహా నేటికి కొనసాగడం ఆశ్చర్యకరమైన మరియు ఆసక్తికరమైన విషయం. అన్నిటికి ఆధారమైన కథల్లో అన్ని చెప్పబడలేదు. కొన్ని మాత్రమే దొరికాయి. వాటిని కథలతో వివరించాను.

### 5.1. ప్రాచీన వివాహాలు

### 1. బ్రాహ్మ వివాహం

"వేద శాస్త్ర సదాచారములుకల వరుని స్వయముగా ఆహ్వానము చేసి, వస్త్రాదులచే అలంకరించి, మధు పర్కాదులచేత పూజించి కన్యాదానము చేసినచో అది బ్రాహ్మణ వివాహ మనబడును" (భారతీయ సంస్కృతిలో స్త్రీ 2018:161). ఇది పెద్దలు కుదుర్చిన వివాహం లాంటిది. మంచి గుణములు కలిగిన వరునికని కన్యాదానం చెయ్యడం.

### 2. దైవ వివాహము

"అగ్ని ష్టోమాది యజ్ఞమును జేయుచుండగా తనకు ఋత్విక్కుగా నున్న వరునకు అలంకరించి తన కుమార్తె నిచ్చినచో దానిని దైవ వివా మని చెప్పుదురు" (భారతీయ సంస్కృతిలో స్త్రీ 2018:161). కన్య దాత ఇంటిలో దైవ యజ్ఞం చేసిన వ్యక్తికి, యజ్ఞం ముగింపులో కన్యను దానం చేస్తారు.

### 3. ఆర్ష వివాహం

"ఒక ఆవు, ఒక వృషణము ఒక గోమిధునమగును. ఇట్టి మిధునమును ఒకటిగాని, రెండింటినిగాని, తిరిగి కన్యకు ఇచ్చు నిమిత్తముగాని వరుని వద్ద నుంచి తీసుకొని కన్యాదానము చేయుట ఆర్షమనే వివాహము" (భారతీయ సంస్కృతిలో స్త్రీ 2018:161).

వరుడి దగ్గర నుంచి పూర్వం జంతువులను తీసుకొని వివాహం చెయ్యటం. ఆ విధంగానే ఇక్కడ వరుడు వధువుకు బంగారం చెల్లించి వివాహాం చేసుకుంటాడు. రంగస్వామి కథ 2000 నాటిది. రాసినవారు అద్దేపల్లి వివేకానందాదే . ఇందులోని ప్రధాన పాత్రలు రంగస్వామి మరియు మొల్ల. మొల్లని మొదటిసారి చూసిన రంగస్వామి ఇష్టపడ్డాడు. ఆమె వాళ్ల ఇంటి చుట్టూ తిరిగాడు. కాని ప్రయోజనం లేకపోయింది. మొల్ల ఇంటికి పెళ్ళి పెద్దతో మాట్లాడడానికి వచ్చాడు. అప్పుడు మొల్ల తండ్రి "అయితే పిల్లకు ఏమి ఇస్తారు?" "ఆట్టే డబ్బు లేదుగాని, గౌరవానికి లోటులేకుండా నాగరం కంటె జిగినా పెడతాం! మా వాడి తల్లిపోతె, మిగిలిన నగలవి". (నూరేళ్ల పంట:2000;59) రంగస్వామికి, మొల్లకి వివాహం చేశారు. ఆధునిక కాలంలో జంతువులకు బదులుగా ఇప్పుడు విలువైనది బట్టి బంగారం కాబట్టి బంగారం ఇచ్చారు.

### 4. ప్రాజాపత్య వివాహం

"ఓ వధూవరులారా! మీరిద్దరు కలిసి ధర్మము నాచరింపుడు అని ముందు పలికి పూజించి, కన్యాదానము చేయుటను ప్రాజాపత్య వివాహ మందురు" (భారతీయ సంస్కృతిలో స్త్రీ 2018:162). వధూవరులు ధర్మచారణలను ఆచరిస్తూ, సుఖంగా జీవించమని వరునికి కన్యను దానం ఇస్తారు. ఇందులో కట్నానికి, కన్యాశుల్కానికి అవకాశం ఉండదు.

### 5. అసుర వివాహం

"కన్య యొక్క పిత్రాదాలకును కన్యకును శక్తి ననుసరించి ద్రవ్యము నిచ్చి కన్యను తీసికొనుటను అసుర వివాహమందురు" (భారతీయ సంస్కృతిలో స్త్రీ. 2018:162). వధువు తరపు వారికి ధనమిచ్చి కొనుక్కోవడం.

**6. గాంధర్వ వివాహం**

“కన్య తల్లిదండ్రుల సంబంధము, లేకుండగనే స్త్రీ పురుషుల అనగా వధూవరుల ఆలింగనాది సంయోగము కాని, మైధున రూప సంయోగం కాని యుండుటను గాంధర్వ వివాహమందురు” (భారతీయ సంస్కృతిలో స్త్రీ. 2018:162). వధూవరులు ఇష్టంతో పెళ్ళి చేసుకోవడం, పెద్దల అంగీకారంతో సంబంధం లేకుండా జరిగే వివాహం.

**7. రాక్షస వివాహము**

“కన్యకిష్టము లేకున్నను బలాత్కారముగా కన్యను హరించుచు కన్య బంధువులడ్డము వచ్చినచో వారిని హింసించి, చేధించి, భేధించియు కన్య యేడ్చుచున్నను తనతో తీసికొని పోవుటను రాక్షస వివాహమందురు.” (భారతీయ సంస్కృతిలో స్త్రీ. 2018:163). కన్యను బలవంతంగా రాక్షసంగా ఎత్తుకొచ్చి, అడ్డు వచ్చిన తల్లితండ్రులను, బంధువులను ఎదిరించి, బెదిరించి పెళ్ళి చేసుకోవడం.

వెలుగు రేఖ కథ 1999 నాటిది. రాసినవారు ఇంద్రగంటి జానకీ బాల. రామచంద్ర శర్మ తండ్రికి ఇద్దరు భార్యలు “అక్కగారికి పురిటి సమయంలో సహాయంగా ఉండటానికి వచ్చిన మరదల్ని నోరునొక్కి అనుభవించి తెల్లారి ఆ మరదల్ని తను ద్వితియంగా స్వీకరించనున్నట్లు మామగారికి కబురు పంపిన ఘనుడు తండ్రి” (జానకీబాల కథలు. 2013:698). ఆ తండ్రి పేదరిక అసహాయత వల్ల ఒప్పుకున్నాడు,

**8. పైశాచ వివాహము**

“నిద్రించుచున్న దానినిగాని, మద్యపానము చేసి పరుండిన దానినిగాని, మద్యపానము అధికముగా చేసి వస్త్రమును కూడా సరిగా ధరించని స్త్రీని పరులులేని సమయములో మైధునము చేయుటను పైశాచ వివాహమందురు” (భారతీయ సంస్కృతిలో స్త్రీ. 2018:162). నిద్రలో ఉన్నప్పుడుగాని, ఏమారపాటుగా, మత్తులో ఉన్న కన్యను ఎత్తుకొని వచ్చి పెళ్ళి చేసుకొవడం.

ప్రాచీన వివాహాన్ని ఆధునిక కథలతో సంబంధాలని క్లుప్తంగా వివరిస్తూ జరిగిన పరిణామాలను వివరించాను.

**నరసమ్మ టీచర్** కథ 2010 నాటిది. రాసినవారు తోట హైమావతి. నాలుగు పదులు దాటని నర్సమ్మ. "ఆమె చిన్నతనంలోనే సూమారు 9 యేండ్ల వయసులో పెళ్ళి అయ్యింది. ఆమె చూడటానికి తెల్లగా, అందంగా ముఖంలో కొట్టొచ్చిన కళతో కుందనపు బొమ్మలా ఉండేది. అందుకే ఆమెను మేనబావ లక్ష్మినరసయ్య ఎత్తుకెళ్ళి పెళ్లి చేసుకున్నాడు." (తెలంగాణ రచయిత్రుల కథలు. 2017:668).

"వివాహాల విషయమై కూడా ప్రాచీనులు సమాజాభ్యుదయ దృష్ట్యా కొన్ని సుత్రాలను చేశారు. ధర్మశాస్త్రానుసారము అగ్ని సాక్షిగా వివాహామాడిన దంపతులు ఆజన్మాంతము బద్ధులనే చెప్పబడినది. కాని క్రీస్తుకు పూర్వము నాలుగవ శతాబ్దము నాటి వాడైన కౌటిల్యుడు(అర్థ శాస్త్రవేత్త) కొన్ని సందర్భాలలో వివాహం రద్దు చేసుకోవటానికి అనుమతించాడు. ఈ అనుమతి గాంధర్వ, అసుర, రాక్షస, పైశాచిక వివాహాలకు మాత్రమే లభించింది." (భారతనారి నాడూ-నేడూ 1975:18). బ్రాహ్మ వివాహాలే నేటికి ఎక్కువశాతం జరుగుతున్నాయి. ఆపై గాంధర్వ వివాహాలు తర్వతి స్థానంలో ఉన్నాయి. అసుర వివాహం బాలికల విషయంలో, బాల్య వివాహాలలో కనిపిస్తుంది. ఒక అమ్మాయి నచ్చి ఆ అమ్మాయిని దక్కించుకోవడానికి ఆమెను బలాత్కారం చేసి, పెళ్ళి చేసుకొవాడాన్ని ఒకలాంటి రాక్షస వివాహంగా చూడవచ్చు. దైవ వివాహలు, ప్రాజాపత్య వివాహాలు నేటి ఆధునిక వివాహాలలో పూర్తిగా కనిపించవు. మొత్తంగా వివాహ రూపాలను మూడు విధాలుగా చూడవచ్చు. వాటి వివరాలు దిగువన ఇవ్వబడ్డాయి.

### 5.2. వివాహ రూపాలు

భారతదేశ వివాహాలు ఏ రాష్ట్రంలోనైనా, ఏ పద్ధతి వివాహాలై ఈ విధమైన రూపాలలో ఉంటాయి.

#### 1. సొలోగమి

సొలోగమి అనగా స్వీయ వివాహం. తనని తాను పెళ్ళిచేసుకోవటం. ఇలాంటి వివాహం గుజరాత్ లోని చండిదర్‌కి చెందిన క్షమా బిందు 2022లో తనని తాను వివాహం చేసుకొని హనిమూన్‌కి వెళ్తాను అనే ప్రకటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దీనికంటూ చట్టబద్ధమైన

అంగీకారం లేదు. హిందూ వివాహ చట్ట ప్రకారము ఇద్దరు వ్యకులు కలిసి వివాహాం చేసుకోవడం ఉంది. కాని ఏక వ్యక్తి లేదా స్వీయ వివాహానికి అనుమతి లేదు.

**2. మోనోగమీ (ఏక వివాహం)**

"The definition of social palogamy is that female and male each have single partner of the opposite sex at a time(black,1996a) The temporal component is important for understanding socially monogamous lifetime partnership in which partnership duration equals the partners remaining lifespan (i.e. Southgate et ol.,1998)" (monogamy 2014:3)

ఒకే జీవిత భాగస్వామిని కలిగి ఉంటే అది ఏక వివాహాం అవుతుంది. ఒకవేళ భర్త, భార్య విడాకుల ద్వా , మరణం ద్వారా దూరమైతే మరల వివాహాం చేసుకోవచ్చు.

**3. పాలోగమి (బహు వివాహం)**

ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ వివాహాలు చేసుకోవటాన్ని బహువివాహాం అంటారు. ఒక స్త్రీ ఎక్కువ వివాహా చేసుకుంటే అది బహు భర్తృత్వం. ఒక పురుషుడు ఎక్కువ వివాహాలు చేసుకుంటే అది బహుభార్యత్వం. ఈ కథలన్ని స్త్రీల కథలు కాబట్టి స్త్రీ పక్షంగా ఉన్నాయి. అందుకనే ఎక్కువ కథలు బహు భార్యత్వ కథలే ఉన్నాయి. బహు భర్తృత్వ కథలు తక్కువగా ఉంటాయి. ఒంటరిగా జీవించలేని మహిళలు రెండవ వివాహం చేసుకొవడం. అలాగే వితంతువులు కూడా రెండవ వివాహం చేసుకోవడం ద్వారా బహు భర్తృత్వం కనిపిస్తుంది.

**4. బహు భార్యత్వం**

సమాజంలో బహు భార్యత్వం సామాజిక పరిస్థితులను బట్టి మారుతూ వచ్చింది. హిందూ సమాజంలో కంటే కూడా ముస్లింలలో సంప్రదాయంగా ఉంది. అందుకు త్రిపుల్ తలక్ కూడా ముఖ్య కారణం. దీనిని నిషేధించినప్పటికి మారుమూల ప్రాంతాలలో జరుగుతూనే ఉన్నాయి. స్త్రీకి మగ సంతానం కలగకపోయినా రెండవ వివాహం చేసుకుంటారు.

**కల్యాణ వేదిక కథ** 1993 నాటిది. రాసిన వారు ఇంద్రగంటి జానకీ బాల. సులోచన భర్త పెళ్లైన పదేళ్లకు మరణించాడు. కొడుకు సుధాకర్‌ను అష్టకష్టాలు పడి ప్రయోజకున్ని చేసింది. అతను చదువుకునే వయసులోనే డబ్బున్న లాయర్ బ్రహ్మనందం తన కూతురునిచ్చి పెళ్లిచేసి చదువులు

చదివిస్తాను అంటాడు. ఆమె ఆనందంతో ఒప్పుకొని, వివాహం జరిపించారు. నీరజకు పేదరాలైన అత్తగారిపై ఎలాంటి గౌరవం లేదు. వాళ్ల చాకిరికి పనికి వచ్చే మనిషి మాత్రమే. ఆమెకు ఆనారోగ్యంగా ఉన్న ఇద్దరు పట్టించుకునేవారు కాదు. పదహారేళ్ళ వయసులో సులోచనకు వివాహం అయ్యింది. ఇప్పుడు ఆమెకు నలభై ఆరు. చదువు అంతగా చదవకపోయినా పేపర్ చదవటం మాత్రం తెలుసు. అందులో ఒక ప్రకటన చూసి అందంగా ముస్తాబ్ అవుతుంది. తనలో వచ్చిన మార్పుకు తానే ఆశ్చర్యపోతుంది. తనకు కావలిసిన విషయంలో ఖచ్చితమైన నిర్ణయం తీసుకుంది. “రిటైరయి, రెండువేలు పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తికి జీవితంలో కష్ట సుఖాలు అర్థంచేసుకొని స్నేహాన్ని పంచి ఇవ్వగల సహధర్మచారిణి కావాలి. సంప్రదించండి”(జానకీ బాలకథలు 2013:447) ఆ ప్రకటనకు పెద్దలుగా వ్యవహరించిన బలరాం ఆదిలక్ష్మి ఆమెకు వివరించారు. “నా బతుకు నాకోసమే జీవించటం కోసం, నేను చేసే సేవలకు గుర్తింపు సార్థకతకోసం నా సాంగత్యం కోరుకునే వ్యక్తి కోసం నేనే ఈ వయసులో ఇలాంటి అనూహ్యమైన నిర్ణయం తీసుకున్నాను” (జానకీబాల కథలు 2013:446) వారి సమక్షంలో శ్రీపతి సులోచన ఒక్కటి అవుతారు. కొడుకు నుంచి ఆనారోగ్యంగా ఉందని ఉత్తరం రాగానే గతాన్ని గుర్తుచేసుకుని బాధపడి, భర్తతో కలిసి అతని దగ్గరికి వెళుతుంది. సుధాకర్ నిండుగా ఉన్న ఆమెను చూసి ఆనంద ఆశ్చర్యాలతో దుఃఖ పడతాడు.

**అక్క ఈగ** కథ 1999 నాటిది. రాసిన వారు. వి ప్రతిమ. స్త్రీలు భర్తను ప్రేమించిన అభద్రత భావం వల్ల, అలాగే సంపాదన లేకపోవడం వల్ల ఆధారపడి ఉన్నారు అని భావించే భర్తలు ఒక వివాహంతో సరిపెట్టుకోకుండా రెండవ వివాహం చేసుకుంటారు. వారు ఏ విధంగాను అడ్డు చెప్పరు అన్న కారణం కూడా కావచ్చు. శారీరక అవసరాల కోసం కూడా వివాహాలు చేసుకునే వారు ఉన్నారు. ఈ కథలో కూడా ఇంట్లో పనిచేయడానికి ఒక స్త్రీ, సామాజిక హోదాలో తెలివైన భార్యకోసం ఒకరు కావాలని వివాహం చేసుకుంటాడు. ఇలాంటి భర్త, బాధలు భరించలేక ఎక్కువమంది స్త్రీలు వారి జీవితాలను త్యాగం చేస్తుంటారు. అక్క భర్తను సుభాషిణి వివాహం చేసుకుంటుంది. చదువుకున్న సుభాషిణి ఆర్థికంగా సంపాదించగలదు. అతని ప్రమోషన్ కోసం ఆఫిసరుతో ఏదైనా చేయ్యగలదు. పార్టీలకు ఫంక్షన్లకు అందరితో చక్కగా ఇంగ్లీష్ ముక్కలు మాట్లాడగలదు. జయ ఇంట్లో పనులు చేసుకుంటుంది. చెల్లికి అర్థం అయ్యేలా ప్రయత్నం చేస్తే

వినిపించలేదు. ఆమె పక్కన సుభాషిణి చేరిన అప్పటినుంచి అతనిపై పూర్తిగా కోల్పోయింది. అతన్ని సుభాషిణి విషయమై ఒక్కమాట కూడా అనలేదు. జయా చిన్నన్నా కూతురు వసుమతి పెళ్లి అయిన వాన్ని తెలికుండా ప్రేమించింది. అతన్నే భర్తగా ఊహించిన ఆమె రెండవ వివాహం చేసుకోవడం ఇష్టం లేక కిరసనాయిలు పోసుకొని నిప్పంటించుకుని చనిపోయింది. జయా కూడా ఇక్కడ చనిపోయింది. బ్రతికి ఉన్నప్పుడు పట్టించుకొని మనుషులంతా చనిపోయాక ప్రేమతో మాట్లాడుతున్న ఒక్కొక్కరి గురించి చెబుతుంది. అత్తగారికి పిల్లలు పుట్టలేదని సొంత చెల్లిని ఇచ్చి వివాహం చేశారు. కొంతకాలానికి ఆవిడ నీల్లోసుకున్నారు. ఆరు నెలలు ఈమెతో, ఆరు నెలలు చెల్లితో సంసారం చేశారు. ఒక వ్యక్తిని ఇద్దరు వంతుల వారిగా పంచుకోవడం జయకు అసహ్యం వేసింది. చివరిగా భర్త ఆమెను ఇన్ని రోజులు చేసినా నిర్లక్ష్యపు చూపులు విచిత్రంగా తోచాయి. చివరి కోరిక భర్తతో విన్నవించుకుంటుంది. ఇన్ని రోజులు నేను మీకు చేసిన సేవకుగాను మీరు కనీసం వచ్చే జన్మలో అయినా, రెండవ పెళ్ళి చేసుకోవద్దు అని వెర్రిగా అడుగుతుంది.

**ఏం లేదు** కథ 2002 నాటిది. రాసినవారు చంద్ర కన్నెగంటి. అభిరామి, ఆనందు ఒకరిని ఒకరు ఇష్టపడ్డారు. పెద్దల సమక్షంలో కట్నాలు జాతకాలు అన్ని రకాలుగా వాళ్ళు అంగీకరించకే వివాహం అయ్యింది.

**ఔలద్** కథ 2003 నాటిది. రాసినవారు గీతాంజలి. అర్ఫాజ్ నఫీజ్‌కు వివాహం అయ్యింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు. ఆ ఇద్దరి భార్యభర్తల సంపాదనతోనే ఇల్లు గడుస్తుంది. అత్త నూరున్నిసా మామ సులోమానుకు మాత్రం ఇక మగబిడ్డ వారసుడు కావాలని కోరిక. అందుకే ప్రతిరోజు రాత్రి అర్ఫాజ్ ఇంటికి రాగానే నఫీజ్‌ను హాస్పిటల్ చూపించమని చెబుతుంది. కొన్ని సంవత్సరాలుగా ఇదే తంతు. అర్ఫాజ్ చివరికి నోరు తెరసి నిజం చెప్పాడు. మూడు సంవత్సరాల క్రితమే రక్తం తక్కువ వుందని ఆపరేషన్ చేయించామని. అది విన్న అత్త కోడల్ని జుట్టు పట్టుకొని కొట్టింది. భర్త ఆమెను విడిపించి లోపలికి తీసుకెళ్లాడు. ఆ రోజు నుంచి కోడల్ని తిడుతూనే ఉంది. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న గొడ్రాలుగా బ్రతుకుతుందని నఫీజ్. కొడుకుకు రెండవ పెళ్ళి చేయటానికి సిద్దపడింది. అందుకు అర్ఫాజ్ ఒప్పుకోలేదు. అర్ఫాజ్ వాళ్ల అమ్మ మాటలు రోజు పడలేక నఫీజ్‌కు పిల్లలు పుట్టడానికి ఆపరేషన్ చేయించారు. కాని ప్రయోజనం లేకపోయింది. సంతానం కలగలేదు. బలవంతంగా

అర్బాజ్‌కు రెండవ పెళ్ళికి సిద్ధపరిచారు. అతని వివాహం రోజునే నఫీజ్ తన ఇద్దరి పిల్లలతో మరణించింది.

**అమాస కన్నుల పున్నమి** కథ 2009 నాటిది. రాసినవారు జూపాక సుభద్ర. పుట్టుకతో అంధురాలైన సంతోషిని కుటుంబ సభ్యులు ఇష్టపడేవారు కాదు. ఇంటి పనులు ఆమెతోనే చేయించేవారు. సంతోషి పెద్ద మనిషైన దగ్గర నుంచి పెళ్ళి ఎప్పుడు చేసుకుంటావు అని అడిగేవాళ్ళు. వికలాంగుల ఎన్ జి వో ఆఫీస్‌లకు అప్పుడు వెళ్ళి పాటలు పాడేది. అక్కడే ఆఫీస్‌లో ఊడ్చే బూమయ్య "నాకు పెండ్లముంది ఐనా గీ గుడ్డి పిల్లను పెండ్లి జేస్కోని సేవ జేసుకుంటా తోడుగుంట" (జూపాక సుభద్ర: 110) బూమయ్య పెళ్లి చేసుకోవటానికి పదివేలు కట్నం అడిగాడు. అందుకు సంతోషి "ఒక్క పైసిచ్చేది లేదు, మా వికలాంగుల సంగంల వరకట్నాలియ్యొద్దని పాటలు బాడ్త నీకెట్ల కట్నమిద్దు." (జూపాక సుభద్ర: 110) స్వతహాగా ధైర్యవంతురాలైన సంతోషి తనకు తోడు అవసరం అని తెలిసినా, తనకు ఎన్ జి వో ద్వారా తెలిసిన జ్ఞానం వల్ల అతని మాటలను తిరస్కరించింది. స్త్రీలు బలవంతుల అయినప్పటికీ కుటుంబం వారని బలహీనులుగా మారుస్తుంది. అలాగే సంతోషి అమ్మ కూడా ఐదువేలు కట్నం ఇస్తానని ఒప్పుకుంది. ఆ కట్నంతో పూలు పండ్లు పెట్టి పెళ్ళి కాయం చేసుకున్నారు. పెళ్ళికి ముందే బూమయ్య సంతోషి దగ్గర అవ్వడానికి ప్రయత్నించాడు. సంతోషి అందుకు ఒప్పుకోలేదు. పెళ్ళి చేసుకోబోయే వాడని, తప్పేమి లేదు అని సంతోషి అమ్మ ఒప్పించింది. నెలరోజుల తరువాత సంతోషి నెల తిప్పింది. బూమయ్య మాట మార్చాడు. ఇల్లు రాసిస్తేనే పెళ్ళి చేసుకుంటానని చెప్పాడు. చేసేదేమి లేక అప్పులు చేసి అడిగినవన్ని ఇచ్చారు. పెళ్ళి తరువాత మూడు కాన్పులు పోయాయి. రోజుల గడుస్తున్న కొదీ సంతోషి పుట్టిల్లు, అత్తిల్లు భారంగా భావించి. ఎప్పుడు వేధించేవారు. బూమయ్య ఎప్పుడు పెద్ద పెండ్లంతోనే ఉండేవాడు. తనకు శారీరక సుఖం అలవాటు చేయించి, చివరికి ఒంటరిగా వదిలేశాడు. సంఘం వాళ్ళతో చెప్పించిన అతని ప్రవర్తన మారలేదు. ఎన్ని పంచాయితీలు అయినా ప్రయోజనం లేకపోయింది. అతని పూర్తిగా బయటికి వచ్చిన సంతోషి సంఘంలో పని చేసేది. సమాజం చేసే అవమానాలు హింసలు భరించలేక ఆత్మహత్య ప్రయత్నాలు చేసింది. సంఘంలో కౌన్సిలింగ్ వల్ల బ్రతికి బయటపడింది. రెండవ వివాహం చేసుకునే వారంతా శారీరక లోపం ఉన్నవారు, మరియు పేదవారు అయి ఉంటారు. వారి

లోపాలను అదునుగా చేసుకున్న బూమయ్య లాంటివాళ్ళు, డబ్బుకోసం సంతోషి లాంటి వారి జీవితాలను నాశనం చేస్తుంటారు.

## 5.3. దేవుడితో చేసే పెళ్ళిళ్లు

ప్రాచీన కాలం నుండి సంప్రదాయం పేరుతో అమ్మాయిలను దేవుళ్లతో పెళ్ళిళ్లు చేస్తున్నారు. అభం శుభం తెలియని బాలికలను మూఢ నమ్మకంతో, పేదరికంతో బలి ఇస్తున్నారు. ఊరికి మంచి జరుగుతుందని, వర్షాలు పడ్తాయని మతం పేరుతో జరుగుతున్న దురవస్థ వ్యవస్థ జోగిని. జోగిని అనే పదానికి యోగిని, సొదె కత్తె (ఆంధ్ర భారతి నిఘంటువు) అనే నైఘంటిక అర్థాలు ఉన్నాయి. దీన్ని నిర్మూలించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నప్పటికి, మూఢ నమ్మకాన్ని పోగొట్టడంలో విఫలం చెందాయి. ఒక ప్రాతంలో వెలసిన ఈ వ్యవస్థ మిగతా ప్రాంతాలకు కూడా వేరువేరు పేర్లతో వ్యాప్తి చెందింది. జోగిని వ్యవస్థ సంప్రదాయాన్ని శతాబ్దాల నుంచి నిర్వహిస్తున్నారు. దీన్నే దేవదాసి వ్యవస్థ అని కూడా అంటారు. వీటి యొక్క పద్ధతులు ఇంచుమించుగా ఒకేవిధంగా ఉంటాయి.

ఈ దేవదాసి వ్యవస్థను మనదేశంలో రకరకాలుగా పేర్లతో వ్యవహరిస్తారు. "కేరళలో 'మహారి' అస్సాంలో, మహరాష్ట్రలో 'మురళి' తమిళనాడులో 'తెవర్ డి యార్' కర్నాటక, ఆంధ్రప్రదేశ్' 'బసవి' నెల్లూరు చిత్తూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో 'తాయమ్మ' లేదా 'ముత్తమ్మ' తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలో 'పార్వతి' నల్లగొండ ప్రాంతంలో 'ఏకశాంత' అని వ్యవహరిస్తారు. వేశ్యకాంత రూపం మార్చుకొని 'ఏశకాంత' అయి ఉంటుంది. తెలంగాణలోని నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబు నగర్ జిల్లాలో "జోగిని" అని పిలుస్తారు" (జోగిని వ్యవస్థకు గుడి ముసుగు ఎందుకు? దేవరాజు గారి వ్యాసం). బసవి, మాతంగి, దేవదాసి వ్యవస్థలను అధికారికంగా 1988లో రద్దు చేశారు.

జోగినులు మాతంగులు గ్రామాలలో చేయాల్సిన పనులు కూడా ఉండేవి. గ్రామంలో ఎవరైనా మరణిస్తే ఆ ఇంటికి వెళ్ళి ఆహారమేది తీసుకోకుండా కేవలం కల్లు తాగుతూ నాట్యం చేయాలి. జనం విసిరే చిల్లర డబ్బులను ఏరుకోవాలి. ఒక్కోసారి డబ్బులు నుదురుతోనూ, కంటి రెప్పతోనూ పైకి తీయాలి. కల్లు సీసాను నోటితో లేపాలి. "గ్రామంలో ఏ జాతర జరిగినా, పండుగ

జరిగినా ఈ "దేవాంగ"నే వీధుల్లో నాట్యం చెయ్యాలి. ఏ కారణం వల్లనైనా కుదరదు అని చెపితే కుల పంచాయితీలలో శిక్షలు విధిస్తారు." (దేవరాజు గారి వ్యాసం) ఈ మధ్య కాలంలో వచ్చిన కథా సంకలనం "స్వయంసిద్ధ" అందులోని "దేవుని పెండ్లం దేనిపోత" అనే కథను జూపాక సుభద్ర రాశారు. అందులోని కథాంశం జోగినుల గురించే. జోగినిలుగా మారిన దగ్గర నుంచి వారిని సమాజం ఏవిధంగా చూస్తుంది. మతం పేదరికం బాలికలను జోగినులుగా మారుస్తున్నారు. జోగినిగా మారిన పాత్ర ప్రశ్నిస్తుంది. మన ఇంట్ల ఆడోల్లనే ఎల్లమ్మ కోరుకుంటాదా? పటేలు ఇంట్లా ఆడోళ్ళని ఎందుకు కోరుకోదు అని. జోగినిగా మారిన అమ్మాయి స్కూలుకు వెళితే అందరూ అక్కడ ఎగతాళి చేస్తారు. బడి మానేస్తుంది. ఆమెను ఎక్కడికి వెళ్ళినా వెకిలి చూపులు చూస్తుంటారు. ఎందుకు అలా చూస్తారు అంటే నువ్వు జోగినివి పతిత వేషాలు వెయ్యకు అంటారు. వారి బ్రతుకు అడుగడుగున ప్రశ్నార్థకమే. ఆమెకు పటేలుకు కలిస్తే బిడ్డ పుడితే కుల పెద్దలకు చెబు ంది. బయట ఈ విషయాన్ని ఎవ్వరికి చెప్పకు. సంపేస్తారు. నువ్వు ఎంతోమంది దగ్గర పోయావు అతనే తండ్రి అంటే నమ్మరు అంటారు. తండ్రి తెలిసిన బయట చెప్పకూడదు. తన బిడ్డను స్కూల్లో చేర్చుకోవాలంటే తండ్రి పేరు రాయాలి అన్నారు. చనిపొయాడు అంటే చచ్చినట్టు సర్టిఫికేట్ తెమ్మన్నారు. ఆ తరువాత పింఛన్‌లకు భర్త సర్టిఫికెట్ లేనిది ఇవ్వరు. తెలంగాణ ప్రాంతపు కథ కాబట్టి తెలంగాణ వచ్చిన తరువాత జోగినులు జీవితాలకు దారి చూపుతారు అంటే జోగమ్మలా వాళ్ళెక్కడున్నారు. బోనాలకు, జాతర్లకు ఆడి పాడేది ఎవరు అని ఇంకా ఎక్కువయ్యారు అని రచయిత్రి కథ ద్వారా చెప్పారు.

**జోగినీని చేసే విధానం**

"శివుని పేరిట బిచ్చమెత్తుకొని లేదా జోగు అడుక్కొని జీవిస్తూ మతపరమైన కార్యక్రమాలలో చావు, పెళ్ళి సంస్కారాలలో వీరు నృత్యం చేస్తారు. వీరు శైవమత ప్రచారంలో భాగంగా స్త్రీలను శివుని జన్నెకిడిచి వారిచే వ్యభిచారం చేయించే విధానమే జోగిని విధానం" (మాదిగల సంక్షిప్త చరిత్ర 2016: 47). ఆడపిల్లలకు పెళ్ళి చేయలేని పేద తల్లిదండ్రులు, ముఖ్యంగా విద్య లేనివారు. జోగినులుగా మారుతున్నారు గ్రామాల్లోనే ఇలాంటివి ఎక్కువగా జరుగుతాయి. సంతాన విషయంలో పిల్లలు మరణిస్తున్న వాళ్లింట్లో ఒకరిని జోగినిగా మారుస్తాం అని మొక్కుతారు. వీటివల్ల ఆడపిల్లల జీవితాలు చిన్నతనంలోనే వ్యభిచార దాహానికి బలి

అవుతున్నాయి. భూస్వామ్య వ్యవస్థలోని భూస్వాములు, ఊరి పెద్దలు ఆ గ్రామ పూజారి వీరంతా ఆమెతో పాల్గొంటారు.

అమ్మాయిని జోగినిగా మార్చాలంటే రెండు రకాలైనా ఘట్టాలున్నాయి. 1) జోగు పట్టం 2) మైల పట్టం

1) జోగు పట్టం

"మొదటి ఘట్టంలో అమ్మాయిని ఎల్లమ్మ లేదా పోచమ్మ వద్దకు తీసుకెళ్తారు. బ్రాహ్మణేతర పూజారియైన పోతరాజు మంగళసూత్రధారణయే గాక 'గావు పట్టు' అనే కార్యక్రమం కూడా చేస్తాడు. మేకనుగానీ, గొర్రెనుగానీ కోడిపెట్టనుగాని పంటితో ఒకే ఒక్కసారి చటుక్కున కొరికి మొండెం నుంచి తలను వేరు చేస్తాడు" ( జోగిని వ్యవస్థ 2012: 67)

2) మైల పట్టం

అమ్మాయిని పసుపు కుంకుమ పోసిన పట్టంలో కూర్చోబెట్టడం. జోగినిగా స్త్రీకి కన్నెరికం విడిపించే వ్యక్తితో తాళి కట్టిస్తారు. దీనితో మైలపట్టం పూర్తవుతుంది. ఆ తాళి కట్టిన వ్యక్తి దగ్గర తాత్కాలికంగాగానీ, శాశ్వతంగా కూడా ఉంచుకోవచ్చు. కాని ఎక్కువకాలం ఆమెను వారి దగ్గర ఉంచుకోరు. ఒక రాత్రి లేదా కొద్ది రోజులు ఉంటారు. ఆ తరువాత ఆ ఊర్లో వాళ్ళందరికి బలి అవుతుంది.

**జోగినీని పోలిన వ్యవస్థలు**

**మాతంగి**

"హైందవ సమాజంలో దళితుల నుంచి వచ్చిన ఒక దారుణమైన చట్ట విరుద్దమైన ఆచారమే మాతంగి ఆచారం. (జోగినీ వ్యవస్థ 2012: 109) ఆంధ్ర దేశంలో వీరిని పంబలవారని, ఆసాదులని, బవనీలని పిలుస్తారు. "మాతంగులు చేసే నృత్యాన్ని కొలుపులు అంటారు" (జోగిని వ్యవస్థ 2012:111). మాదిగల దేవత మాతంగి. "మాతంగి ఎల్లమ్మగా మార్చే స్త్రీ పుట్టకముందు ఇద్దరు, ముగ్గురు ఆడపిల్లలు పుట్టి చనిపోవడం వల్ల ఈసారి జన్మించిన ఆడపిల్లను మాతంగిగా వదులుతామని ఎల్లమ్మ దేవతకు మొక్కుకున్న పిదప పుట్టిన ఆడపిల్లను లేదా పుట్టుకతోనే కోరలు

(దంతాలు), జడలు (వెంట్రుకలు)తో పుట్టిన వారిని ఎల్లమ్మ కోరుకుందని భావించి, యుక్త వయసు రాగానే మాతంగిగా మార్చుతారు" (మాదిగల సంక్షిప్త చరిత్ర. 2016:45)

**బసవి**

వీరశైవ మతం ప్రభావం వలన బసవీ విధానం వచ్చింది. బసవనే 'నంది'ని శివుని వాహనంగా చెబుతారు. ఈ విధానం కర్ణాటక, రాయలసీమ ప్రాంతంలో ఎక్కువగా ఉంది. "కర్ణాటక రాష్ట్రంలో దేవదాసీలను 'బసవి' అని 'ముత్తుకట్టి కొండవాళ్ళు' అని గజ్జెపూజ 'మడిసి కొండోండవాళ్ళు' అని నాగసానీ'లని అనేక పేర్లతో పిలిచేవారు. (జోగిని వ్యవస్థ 2012:117).

బసవినిలలో ఆరు రకాలుగా ఉన్నారని "జోగిని వ్యవస్థ" అనే పుస్తకంలో ఇవ్వబడింది. 1) గూడు బసవి 2) జాతి బసవి 3) బలగడ బసవి 4) ఊరబసవి 5) గరుడగంభడ బసవి 6) నందికోల బసవి. గూడు బసవిని ఊర నసవి అని కూడా అంటారు. దేవుళ్ళకు దేవతకు అంకితమయ్యారు. మొట్టమొదట వీరు పవిత్రతకు చిహ్నంగా ఉండేవారు. ఆమె పదవీవిరమణ పొందేటప్పుడు తన మేనకోడలును తన స్థానంలో నియమించి ఆమె ద్వారా దేవతలకు మత సంబంధమైన కార్యక్రామాలను నిర్వర్తించేవారు. మేనకోడలు పుట్టినప్పుడే ఆమె 'బసవి' అని నిర్ణయం జరిగేది. జాతి బసవి అంటే జాతికంతటికి బసవి. తమ కులాల్లో ఉన్న పురుషులకు లైంగిక సంతృప్తిని చేకూర్చాల్సిన బాధ్యత ఆమెది. కులేతరులు కూడా ఆమెను ఉపయోగించుకోవచ్చు. ఆమెకు ఇష్టమైన వారితోనే సఖ్యంగా ఉండడానికి స్వేచ్ఛ ఉంది. 'బలగడ బసవి' ఎవరికైతే మగపిల్లలు పుట్టరో వంశాంకురం కోసం ఒక కూతురిని బసవిగా వదులుతారు. బసవి బిడ్డలు ఆ కుటుంబంలోని సభ్యులే. అట్లే లింగ బసవీలని, గరుడగంభడ బసవీలని దివతిగ బసవీలని, యేడ బసవీలని, బాల బసవీలని అనేక పేర్లు ఉన్నాయి. దివగత బసవీ ఊరేగంపులో దివిటీలను దేవతకు పడుతుంది. యేడ బసవి దేవతకు నైవేద్యం తెస్తుంది. అందులో ఆమెకు కూడా భాగం ఉంటుంది. ఈ విధంగా ఒక్కొక్క పేరున్న బసవీకి దేవత దగ్గర ఎన్నో బాధ్యతలు ఉన్నాయి. మహర్ కులం నుంచి వచ్చినామె వాల బసవి. ఉత్తర కర్నాటకలో ఇంకా బాల బసవీలున్నారు. ఈమె ఒక కంచు పాత్రను పట్టుకొని తుంబుర వాయించుకుంటూ తిరుగుతుంది." (జోగినీ వ్యవస్థ. 2012:118)

## దేవదాసి

మత విశ్వాసాల పుట్టుకొచ్చింది ఈ ఆచారం. దేశమంతటా వ్యాపించింది. అమ్మాయిలను దేవత/దేవుళ్లకి సమర్పించటం. "అమ్మాయిలను "అమ్మన్", "ఎల్లమ్మ", "కంచెమ్మ", "దారువమ్మ", "మరిగమ్మ" అనే దేవతలకు సమర్పిస్తారు. వీళ్లనే బసవీలని, జొగతీలని కర్ణాటక రాష్ట్రంలో అంటారు." (జోగినీ వ్యవస్థ. 2012:135) నరబలులకు బదులుగా అమ్మాయిలను గుడులకు అర్పించటం. ఈ దురాచారాన్ని రద్దు చేయటానికి సుప్రీంకోర్టు ప్రయత్నించి చట్టాలు తీసుకొంది. ఊహించినంత పరిణామంలో మార్పు తీసుకరాలేకపోయింది. ఒకప్పుడు ఉన్నత గౌరవంగా చూపబడి, గుడిలో ఉంటూ నాట్యం చేసేవారు. ఇప్పటికి ఉన్నత వర్గ స్త్రీల దేవదాసులకి దక్కిన గౌరవం, నిమ్న కులాల వారికి దక్కటం లేదు. 1988లో భారతదేశమంతటా నిషేధించబడింది.

## మురళి

"మహారాష్ట్రలో ఒక అమ్మాయిని కత్తికిచ్చి వివాహం జరిపిస్తారు. ఆ అమ్మాయినే 'మురళీ'లంటారు. ఆ కత్తి ఖండోబాది. షెడ్యూల్డ్ కులానికి సంబంధించిన వధువు రజస్వల కాకపూర్వం ఆ అమ్మాయిని ఖండోబాకు వదిలివేస్తారు. తల్లితండ్రులు ఆ అమ్మాయికి వచ్చే ఆదాయంతో జీవనాన్ని వెళ్లదీస్తారు" (జోగినీ వ్యవస్థ. 2012: 141)

## భావిని

"దేవుని దీపం నుంచి నూనెను అమ్మాయిల తలపై పోస్తే ఆ అమ్మాయిల భావినులౌతారు. రజస్వలానంతరం వీరికి దేవునితో జరిగే వివాహాన్ని 'శేష్' అంటారు. గణపతి దేవుడ్ని పూజించేటప్పుడు పుణ్యవచనం చేసి 'గురౌ' దేవాలయంలోనూ, ఇంటిలోనూ పూజిస్తారు. గురౌ మిగిలిన దేవాలయ సేవకులు అమ్మాయి ఇంటికి వెళ్తారు. కత్తి దేవుడికి చిహ్నం. అక్కడ హాజరైనవారి విందుతో ఆ ఉత్సవం పూర్తవుతుంది. ఆ అమ్మాయి తనకున్న వాటిలో మంచి వస్త్రాన్ని ధరించి డప్పుల మోతతో, భావినులతో కలిసి దేవాలయం చేరుతుంది. చేతిలో ఒక టెంకాయ, చక్కెర పొట్లం ఉంటుంది. గురౌ మిగిలిన దేవాలయ సేవకులు ఆమెకు దేవుని ఆశీర్వచనాలను అందజేస్తారు. అంతటితో వివాహతంతు ముగుస్తుంది." (జోగినీ వ్యవస్థ. 2012;145)

## 5.4. ఆధునిక వివాహాలు

### ప్రేమ వివాహం

ప్రేమ వివాహాలు ముఖ్యంగా రెండు రకాలు

1. కులాంతర వివాహాలు
2. మతాంతర వివాహాలు

ప్రేమ వివాహాలు కుల మత విబేధాలు లేకుండా జరుగుతున్నాయి. కొన్ని పెద్దల అంగీకారంతో జరిగి మరికొన్ని యువతి యువకులు స్వతంత్రంగా చేసుకోగల్గుతున్నారు. పెద్దలు అంగీకరించకపోవడానికి ప్రధాన కారణం సమాజంలో పాతుకపోయిన కుల వ్యవస్థ. "కులాంతర, మతాంతర వివాహాలు చేసుకోవాలి అనుకున్న యువతీ యువకుల వివాహ సమయములోగాని, వివాహానికి ముందుగాని తరువాతగాని ఏవిధమైన భయానక పరిస్థితిని సృష్టించడం, వాళ్ళని అంతం చేయాలనుకోవడం చట్ట విరుద్ధం" (కులాంతర వివాహాలు-సామాజిక సంఘర్షణలు. 2019:40). అయినప్పటికి కులాంతర/మతాంతర వివాహా చేసుకున్న వాళ్లని చంపేయటం. వారి శవాలను కూడా దొరకకుండా చేయగలరు. ప్రాచీన సమాజంలో ఇలాంటి వివాహాల పట్ల నిబంధనలు లేవు. అందుకు ఉదాహరణ శకుంతల దుష్యంతులు వివాహం.

"ప్రాచీన వివాహ వ్యవస్థ భగ్నమైంది. నూతన వివాహ వ్యవస్థ కూడా భగ్నమవుతోంది. ఎందుకంటే నూతన వివాహ వ్యవస్థ కేవలం ప్రాచీన వివాహ వ్యవస్థకు ప్రతిక్రియ. ప్రేమ వివాహం కేవలం ప్రతిక్రియ నుంచి, తిరుగుబాటు నుంచి పుట్టినదే కాని, అవగాహన నుంచి పుట్టింది కాదు" (ప్రేమ పెళ్ళి ఏది కావాలి. 2012:44)

ప్రేమ వివాహాలలో మతాంతర వివాహాల గురించి కథలు ఎక్కువగా కనిపించలేదు. కులాంతర వివాహాలే కాకుండా ఒకే కులంలో జరిగే ప్రేమ వివాహా ఉంటాయి. అందుకు ఈ రెండు కథలు ఉదాహరణలు.

**ఓ మగాడు కథ** రాసినవారు కావలిపాటి విజయలక్ష్మి. ఈ కథ యొక్క కాలం తెలియదు. రచయిత్రి 1931లో జన్మించారు. 1950లో రాసి ఉండవచ్చు అని ఊహ ఆధారంగా 1950గా కాలాన్ని నిర్ణయించాను. ఇందులో ప్రధాన పాత్రలు నరస, రావుడు. వీరువురు ప్రేమించి వివాహం

చేసుకున్నారు. రోజు గడ్డికి వెళ్ళేది నరస. రావుడు అక్కడ ఆమెని చూసి ఇష్టపడ్డాడు. ఆ ఇష్టంతోనే ఆమెతో మాట్లాడే ప్రయత్నం చేసేవాడు. మొదట్లో నరస కాస్త బెట్టు చేసినప్పటికీ రావుడిపై ఇష్టం పెరిగింది. ఇద్దరు ఒకే సమయానికి గడ్డికి వచ్చేవారు. అదే అలవాటుగా మార్చుకున్నారు. ఒక్కరోజు ఒకరినొకరు చూసుకోకపోయినా ఇద్దరికి మనసు స్థిమితంగా ఉండేది కాదు. వారిద్దరూ ఒకే కులానికి చెందినవారు అవ్వడం పెళ్ళికి పెద్ద అడ్డంకులు ఏమి లేవు. కాని నరస పేదింటి అమ్మాయి. రావుడు ఇంట్లో ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. కొన్ని సంవత్సరాలు బాగా చూసుకునప్పటికి రావుడు తాగుడుకు బానిస అయి, బయటి వ్యసనాలకి అలవాటు పడ్డాడు. నరసకి నరకం చూపించేవాడు. నరసకి రావుడి ప్రేమ, సంతోషం ఎక్కువ కాలం నిలవలేదు. ఇక్కడ వీరిద్దరు ఒకే కులానికి చెందడం వల్ల వివాహం అయ్యింది. ఒకవేళ నరస వేరే కులానికి చెందిన అమ్మాయి అయితే ఆ వివాహం ప్రశ్నార్థకమే.

**సుందరి కథ** 1927 నాటిది. రాసినవారు మామిడి రుక్మిణి. వివాహం విషయంలో తల్లితండ్రుల నిర్ణయమే తుది నిర్ణయం. కూతురుగాని కొడుకుగాని తమ స్వంత నిర్ణయాలు చెబితే ఏ విధంగాను సమర్ధించరు. ముఖ్యంగా అమ్మాయి ఎంచుకోవడనికి అవకాశం ఉండదు. రాజేశ్వరరావు చెల్లెలి మరణంతో మేనల్లుడైన సుబ్రహ్మణ్యాన్ని కూతురైన సుందరితో సమానంగా పెంచుకుంటారు. యుక్త వయసుకి వచ్చిన సుబ్రహ్మణ్యం సుందరి వయసుతోపాటు వారి మధ్య ప్రేమ కూడా పెరిగింది. వారిద్దరి ప్రేమ విషయం తండ్రికి తెలిసినా పెదవాడైన సుబ్రహ్మణ్యంకి ఇచ్చి పెళ్ళి చేయటం ఇష్టం లేదు. రాజేశ్వరి చెప్పినా వినకుండ బయట సంబంధాలు వెతకడం మొదలుపెడ్తారు. చిన్నతనం నుంచి ఆ ఇంట్లో పెరిగిన కారణంగా ధైర్యం చేసి చెప్పలేకపోతాడు. సుందరే తండ్రికి అర్ధమయ్యేలా వారి ప్రేమను తెలియజేస్తుంది. ధైర్యంగా మాట్లడుతుంది. చివరికి తల్లితండ్రుల అంగికారం మేరకు వివాహం అవుతుంది.

**కులాంతర వివాహం**

ఒక కులానికి చెంది వెరే కులానికి చెందినవారిని వివాహం చేసుకుంటే అది కులాంతర వివాహం అవుతుంది. రెండు విభిన్న కులాల మధ్య వివాహం జరిగితే అది కులాంతర వివాహం అవుతుంది.

**సుగుణా! ఈ పొరపాటు నాదే** కథ 1934 నాటిది. రాసిన వారు జె వనాంబ. ఇందులోని ప్రధాన పాత్రలు సుగుణా, వినయ కుమారు. ఇద్దరి యొక్క తండ్రులు స్నేహితులు, ఆర్థికంగా కూడా కలిగినవారు. ఆ స్నేహం పిల్లల మధ్య కూడా ఏర్పడి స్నేహంగా మారింది. ఆ స్నేహం ప్రేమ దాక దారి తీసింది. సుగుణ తండ్రి రామచంద్రరావు హైకోర్టులో వకీల్. ఇతనికి బాల్య వివాహాలంటే ఇష్టం లేదు. అందుకని కూతురిని 20 యేళ్లు వచ్చి  చదివిస్తారు. వారి ప్రేమను కూడా అంగీకరించి వివాహం చేశారు.

**అనసూయ లేచిపోయింది** కథ 1960 నుంచి 1970 మధ్య కాలనికి చెంది వుండవచ్చు. రాసినవారు వాసా ప్రభావతి. ఇందులోని ప్రధాన పాత్రలు. అనసూయ, మోహన్. అనసూయ అన్న పేరు రచయిత్రి సతి అనసూయ అన్న వాటికి విభిన్నంగా ఉండాలని పెట్టినట్టుగా ఉంది. సీత, సావిత్రి అన్న పేర్లు సమాజంలో వాళ్ళు ఎప్పుడు పవిత్రంగా, సంఘం కట్టుబాట్లకు లోబడి ఉండాలని కోరుకుంటారు. ఈ కథ ఇలాంటి అపోహలను తొలగించేదిగా ఉంటుంది. అనసూయ పద్నాలుగు ఏళ్ల నుంచి అందమైనది. తండ్రి చాలిచాలని జీతం వల్ల ఇంటి బాధ్యతలను అనసూయ తీసుకుంది. ఆరుగురు సంతానం వల్ల తండ్రికి అండంగా ఉంది. చదువుకునే వయసు నుంచే ప్రేమ జోలికి వెళ్లలేదు. తన వయసుతోపాటు కోరికలను చంపుకుంది. నలభై యేళ్ల అనసూయను పెళ్ళికి తీసుకేళ్ళే వారు కాదు. పెళ్లి ఎందుకు చేయ్యలేదు అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తన పెద్ద తమ్ముడి స్నేహితుడు మోహన్ ఇంటికి ట్యుషన్‌కి వచ్చేవాడు. వారు ముగ్గురు స్నేహంగా ఉండేవారు. ఆ స్నేహం వల్ల మోహన్ పట్ల అమితమైన ప్రేమ భావం ఏర్పడింది. కాని ఎప్పుడు అతనికి  చెప్పే సాహసం చెయ్యలేదు. అందులో తనకంటే నాలుగేళ్లు చిన్నవాడు. బొంబాయిలో జాబ్ రావడంతో మోహన్ వెళ్ళిపోయాడు. ఆర్నెళ్ల తరువాత తిరిగి వచ్చిన మోహన్‌ని చూడగానే నోటమాట రాలేదు అనసూయకి. ఆమె భావాలను పూర్తిగా అర్థం చేసుకున్న మోహాన్. మనమిద్దరం పెళ్ళి చేసుకుందాం, ఉదయాన్నే మన ప్రయాణం, బొంబాయికి వెళ్లిపొదాం, మన ప్రేమను మీ వాళ్ళు కాని మా వాళ్ళు కాని అంగీకరించరు." నిజమైన ప్రేమకివేమి అడ్డురావు. ప్రేమకు వయస్సు భేదం తెలియదు. ప్రేమకు నలుపు తెలుపు తేడాలు లేవు. ప్రేమకు కులం మతం ప్రసక్తి లేదు. ఉవ్వెత్తున ఎగసిపడే సముద్ర తరంగాల వలే ప్రేమ ఎప్పటికప్పుడు పొంగి పారుతూనే ఉంటుంది" (నూరేళ్ళ పంట. 2000:318) వారిద్దరూ లేచిపోతారు. అనసూయ లేచిపోయిందన్న

వార్త ఊరంతా వ్యాపిస్తుంది. కులం తక్కువ వాడితో లేచిపోయింది అని నిందించారు. ఈ వయసులో ఆ స్త్రీకి కోరికలు ఏంటి అని వాపోయారు. సమాజం నిర్మించిన వ్యవస్థలో స్వేచ్ఛగా బ్రతకడం నేరంగా పరిగణిస్తారు. అది జీర్ణించుకోలేని తరుణంలో, వారిని చంపడానికి అయినా వెనుకాడరు.

**ప్రేమ పెళ్ళి** కథ 1969 నాటిది రాసినవారు అచంట శారదదేవి. ఈ కథలో ప్రేమ వివాహం కనిపిస్తుంది. ఈ వివాహాలను గమనించినట్లయితే ఎక్కువగా ఆడంబరంగా జరగవు. పెద్దలు ఒప్పుకున్న సాదాసీదాగా జరుగుతాయి. అలాంటి పెళ్లే నందన్, రాధల పెళ్ళి. ఇద్దరు ఒకే కులానికి చెందినవాళ్ళు కాబట్టి ఒప్పుకొన్నారు. గుళ్ళో నలుగురు బంధువులు, స్నేహితుల మధ్య జరిగింది.

**ప్రేమ చచ్చిపోయింది** కథ 1970 నాటిది రాసినవారు కె పద్మావతి. ఎన్నో కలలతో ఊహలతో ప్రేమ భాస్కర్‌ని వివాహం చేసుకుంది. ఒకే ఊరిలో ఉన్న అత్తమామ వారిని అంగీకరించలేదు. ప్రేమ భాస్కర్ ఇద్దరు ఉద్యోగస్తులు, ఆర్థికంగా ఎలాంటి సమస్య లేదు. ప్రేమ తల్లిదండ్రులు కూడా అంగీకరించకపోయినా అతని కోసం అన్ని బంధాలను వదులుకుంది. రోజురోజుకు ప్రవర్తనలో చాలా మార్పు రాసాగింది. ముభావంగా ఉంటున్నాడు. ఎక్కువగా మాట్లడట్లేదు. ఆమెతోపాటు పనిచేసే వ్యక్తి వచ్చి లీవ్ లెటర్ ప్రేమకి ఇచ్చాడు. అది చూసిన భాస్కర్ ఆమెను అవమానించటం మొదలు పెట్టాడు. నువ్వు తక్కువ కులం అయినా, గుణం పెద్దది అని వివాహం చేసుకున్నాను. కాని నువ్వు ఇలాంటి దానివి అనుకోలేదు అని ఇంటినుంచి వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళిపోయాక చిత్రవధ అనుభవించింది. తల్లిదండ్రుల దగ్గరికి వెళ్ళడానికి మనసు ఒప్పలేదు. భాస్కర్ మరో పెళ్ళి చేసుకున్నాడని తెలిసి ఉత్తరం రాసి మరణించింది. కనీసం ఆమెను అయినా నాలా వేధించకు అని రాసి చనిపోయింది.

**కొవ్వొత్తి** కథ 1994 నాటిది. రాసినవారు ఇంద్రగంటి జానకి బాల. మధు లతతో తన ప్రేమను అన్ని విధాల వ్యక్తపరుస్తూనే ఉన్నాడు. ఆమె ఇష్టమే అయినప్పటికి పెద్దల అంగీకారంతో చేసుకుందమని అందుకు అతన్ని తల్లితండ్రులని ఒప్పించమంది. మధు ఆ ప్రయత్నం చేయడానికి భయపడుతూ తల్లి మరణిస్తుందని, తండ్రి తల బాదుకుంటాడు అని కారణాలు చెబుతూనే ఉన్నాడు. అతని గట్టి నమ్మకం వాళ్ళు ఒప్పుకోరు అని , చెప్పి ఎలాంటి ప్రయోజనం లేదు

అంటాడు. వాళ్ళు చచ్చినా నిన్ను మాత్రము వదులుకోను అంటాడు. లత అందుకు క్షణికావేశంలో తల్లి తండ్రుల బంధాలను వదులుకునే నీవు రేపు నన్ను అంతే తొందరగా వదిలేస్తావు అంటుంది. నాకు నీతో పాటు నీ కుటుంబంతో స్నేహం ప్రేమ కావలి అంటుంది. మధు తల్లి తండ్రులకి లత విషయం చెబుతాడు. తల్లి కంగారు పడి గాబరా పడుతుంది. తండ్రి మౌనంగా ఆలోచిస్తుంటాడు. కొడుకు మన మాటకు విలువ ఇచ్చి గౌరవించాడు. అతడు మంచి పిల్లనే ఎంచుకునే ఉంటాడు. మనం పెళ్ళి చేద్దాం అని భార్యకు చెబుతాడు. పెళ్ళి జరిగిపోతుంది.

**చిత్రం కథ** 1996 నాటిది. రాసినవారు ఇంద్రగంటి జానకీబాల. శివాని తండ్రి మరణించటం వల్ల మేనమామ దగ్గరే తల్లి మంగతయారుతో పాటు ఉంది. అతని కొడుకు వీరభద్రాన్ని ఇచ్చి శివానికి చేయాలి అనుకుంటారు. అతనంటే శివానికి చిరాకు. అతని బోదకాలు ఆమెకు అసహ్యం. అతనిలో కూడా ప్రేమించే గుణాలు లేవు. ఎప్పుడు ఆమెను తినిసేలా చూస్తాడు. శివాని ఎనిమిదవ క్లాసు నుంచే షాపులో పనిచేస్తూ డబ్బు సంపాదిస్తుంది. తల్లికి ఆమెపట్ల ఎలాంటి బెంగలేదు. వీరభద్రుడు ఎలాంటి వాడై  శివానికి రక్షణగా మొగుడుగా ఉంటే చాలు. మేనమామకు కూడా బీడీలకు భయం లేకుండా సంపాదించే శివాని కావలి అంతే. “శివానీ! నువ్వంటే నాకు ఇష్టం. నిన్ను పెళ్ళి చేసుకుంటా– నీకు ఇష్టమేనా?” (జానకీ బాల కథలు. 2013:554). తన అభిప్రాయం వ్యక్తం చేశాడు రవి కుమారు. అతనికి తల్లి లేదు, తండ్రి మరో పెళ్ళి చేసుకొని వేరే వూరిలో ఉన్నాడు. ఉన్న ఒక అన్న ఆదిలాబాదులో ఉద్యోగం చేస్తూ పెళ్ళి చేసుకున్నాడు. శివాని ఆలోచించుకోటానికి రెండు రోజులు సమయం ఇచ్చాడు. రవి కుమారు బ్రాహ్మణ కులానికి చెందినవాడు. అక్కడున్న బట్టల కొట్టులో పని చేస్తాడు. ఆమె కూడా అతని గురించి ఆలోచనలో ఉంటూ అతని చిత్రాన్ని ఊహించుకుంటూ మనసులోని మాటలు చెబుతూనే ఉండేది. ఇద్దరి ఇష్టంతో ఆర్య సమాజంలో పెళ్ళి చేసుకోవటానికి సిద్ధపడ్డారు. శివాని వీరభద్రం నుంచి తన జీవితాన్ని కాపాడుకోవటానికి రహస్యంగా పెళ్ళి చేసుకోవటానికి బయలుదేరుతుంది.

**వంచన కథ** 1981 నాటిది. రాసినవారు రాధిక. కులం పేరిట మతం పేరిట వివాహాలు అంగీకరించబడడం లేదు. తల్లితండ్రులు ససేమిరా అంటున్నారు. శంకర్ వైదేహి కులాంతర వివాహం చేసుకున్నారు. వైదేహి తల్లి తండ్రి ఆమెను ఇంట్లోకి అనుమతించలేదు. పెళ్ళి అయ్యి ఇద్దరు పిల్లలు అయిన వైదేహి తల్లితండ్రుల నుంచి ఎలాంటి పిలుపు రాలేదు. చివరికి తల్లి దగ్గర

నుంచి టెలిగ్రామ్ "ఫాదర్ సీరియస్ స్టార్ట్ ఇమ్మిడియట్లీ" (నలుగురు కలిసి నవ్వే వేళ. 2001:179) వచ్చింది. చివరిగా నాన్న రాసిన లేఖను అందించింది. మిమ్మల్ని అనుమతించకపోవడానికి కారణం కులం కాదని, మీకు ఏది చేయాలన్నా డబ్బు అవసరం. చెల్లి పెళ్ళికి పూర్తిగా అప్పుల పాలు అయ్యాను. మీకు బట్టలు కూడా కొనించలేని పరిస్థితి. నన్ను క్షమించమ్మా అని లేఖ సారాంశం.

**తప్పటడుగు కథ** 1988 నాటిది. రాసినవారు రాధిక. సినిమాల ప్రభావం వలన, ఇంటర్ నెట్ వలన యువత తప్పుదోవ పడుతున్నారు. కథలో సుమతి తన కాలేజిలో క్యాంటిన్‌లో పనిచేసే నాగును ప్రేమించింది. నాగుకు వివాహం అయ్యి 7 నెలలు అయ్యింది. సినిమాలలో ఎంతోమంది విడాకులు తీసుకొని రెండవ పెళ్ళి చేసుకోలేదు అన్నది. సుమతికి ఇంట్లో పెళ్ళి నిశ్చయించారు. రాత్రికి వచ్చి తనను తీసుకెళ్ళమని ఉత్తరం ద్వారా తెలియజేసింది. సుమతిపై ప్రేమ కంటే ఆమె డబ్బుపై వ్యామోహం ఎక్కువ నాగుకు. డబ్బు నగలతో పారిపోయిన సుమతికి జీవితం తారుమారైంది. ఒక గుడిసెలో ఆమెను బంధించాడు. బయట అంతా తాగుబోతులే. మొదటి రాత్రి ముస్తాబై వస్తాడు అనుకున్న సుమతికి తాగుతూ, చుట్ట కాలుస్తూ వచ్చాడు. బలవంతంగా ఆమెను అనుభవించాడు. రోజుకు ఒకరు ఆమెను అనుభవిస్తూనే ఉన్నారు. చివరికి సుమతిని వ్యభిచార గృహానికి అమ్మేయాలని చూశాడు. అతనినుంచి బయటపడాలని ఎంతో ప్రయత్నించింది. నాగు కాళ్ళావేళ్ళ పడింది. అయినా ఒప్పుకోలేదు. చివరికి రచయిత్రి ఇదంతా కలలా ముగించింది.

**అమ్మాయిలు తొందరపడకండి!** కథ 1997 నాటిది. రాసినవారు డి. కామేశ్వరి. శారీరక ఆకర్షణనే ప్రేమగా భావించి, మోసపోయేవారు చాలామంది. యువతలో సినిమా ప్రభావం వల్ల, హీరో, హీరోయిన్లని అనుకరించి ప్రేమ పేరుతో నటించేవారు. అలాగే ప్రేమను సాధనంగా మార్చుకొని డబ్బు సంపాదించే వాళ్ళు కొందరు. ఈ కథలో మోహం మరియు వయసుతోపాటు వచ్చే లైంగిక కోరికలను తీర్చుకోవడానికి ప్రేమ ద్వారా నెరవేర్చుకోవడం కోసం భారతి చంద్రంని ప్రేమించింది. ఆమెది గుడ్డి ప్రేమ. అతనిది నమ్మించి మోసం చేసే ప్రేమ. భారతి ప్రేమ విషయం ఇంట్లో తెలిసిన పెద్దలు పెళ్ళికి ససేమిరా అన్నారు. ఇద్దరూ డిగ్రీ చదువుతున్నారు. ఉద్యోగాలు కూడా లేవు. పెద్దలు ఎంత చెప్పినా వినిపించుకోలేదు. భారతికి బలవంతంగా ఇంట్లో బధించి పెళ్ళి చేస్తాం అని బెదిరించారు. ఆ బెదిరింపులకు తల్లిదండ్రులు చెప్పినట్టు వింటాను. మీరు చెప్పిన అతన్ని

చేసుకుంటాను అని నటించింది, నమ్మించింది. వారి ప్రేమని నిరూపించుకునే సమయం వచ్చిందని, ఇద్దరూ పెళ్ళి వారం ఉండగా భారతి పెళ్ళి నగలతో సహా లేచిపోయారు. ఆ డబ్బు అయిపోయేదాకా సుఖంగా వున్నారు. ఆ తరువాత చంద్రం మరో అమ్మాయితో లేచిపోవటం, అతను వెళ్లేటప్పటికి భారతి కడుపుతో ఉంది. ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఏ అమ్మాయికి తనలా జరకూడదని తన కథంతా చెప్పడం. మగ వాళ్లను నమ్మకూడదు అని తనను తాను ఎప్పుడు తిట్టుకునేది. తల్లిదండ్రులకు భారం అవ్వకూడదని ఒంటరిగా బ్రతుకును ఈడుస్తుంది.

**అందిన అందాలు కథ** 2000 నాటిది. రాసినవారు విజయలక్ష్మి రామకృష్ణన్. శర్మిష్ఠ అదే యూనివర్సిటిలో ఇంజనీరింగ్ చేసిన వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. శర్మిష్ఠ ధనవంతురాలు. అతని దగ్గర డబ్బు లేకపోయినా అతని భావాలు నచ్చి వివాహం చేసుకుంది. అందుకు ఆమె తల్లిదండ్రులు అంగీకరించలేదు. డబ్బులేనివాడిని చేసుకుంటే నువ్వు సుఖపడవు, నువ్వు అతన్ని చేసుకుంటే ఆస్తిలో చిల్లిగవ్వ ఇవ్వము అంటారు. పైగా ఇంట్లో నుంచి వెళ్ళిపోవాలి అంటారు. శర్మిష్ఠ తల్లిదండ్రులకు దూరంగా వచ్చి బ్రతుకుతుంది. ప్రేమపై అవగాహన, బాధ్యత ఉన్నవారు ఆర్థికపరంగనైనా, మానసికంగనైనా నిలదొక్కుకోగలరు.

**ఏ కులము నీదంతే?** కథ 2001 నాటిది. రాసినవారు రాధిక. ఉత్తరం ద్వారా తల్లికి కొడుకు సునీల్, అనూజ ప్రేమ వ్యవహారం తెలుస్తుంది. వారి ప్రేమ గురించి తెలుసుకున్న ఆమె సంతోషిస్తుంది. కులాలు వేరని పెళ్ళి చేసుకోవడానికి వెనకాడతాడు. ప్రేమించేటప్పుడు నీకు ఆమె కులం గుర్తుకు రాలేదని ప్రశ్నిస్తుంది. సునీల్ తాతల అభివృద్ధికరమైన ఆలోచనలో మెలిగిన తీరు చెప్పి, కొడుక్కి ధైర్యం చెబుతుంది.

**అదొక చతుర్దాల భవంతి-రోదన కూడా వ్యక్తికరించలేని స్త్రీ** కథ 2001 నాటిది. రాసినవారు వై విజయలక్ష్మి. శశిరేఖ కూతురు నీరజ చదువు అరకొర అవ్వడం వల్ల క్లర్క్ ప్రభాకర్‌కి ఇచ్చి వివాహం చేసారు. ఇంకో కూతురు శైలజ చదువు ఆగకూడదని ప్రయత్నిస్తే, అత్తగారు మామగారు శశిరేఖ పిన్నిగారింట్లో పెట్టి చదివించటానికి ఒప్పుకున్నారు. శైలజ చదువుతున్న దగ్గరే ఒక అబ్బాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నది. అందుకు శశిరేఖ అత్తమామలు ఆమెను మైలపడుతుందని ఇంటికి అనుమతించలేదు. శశిరేఖను కూడా కలవనివ్వలేదు. శైలజకి ఇద్దరు పిల్లలు పుట్టారు. శశిరేఖ పుట్టింటికి వెళ్ళినప్పుడు ఆ పిల్లలను దూరం నుంచి చూపించింది శైలజ. శైలజ దూరం

అయ్యిందన్న దిగులుతో మంచం పట్టేసింది శశిరేఖ. అమ్మను చూడటానికి వచ్చిన శైలజను ఒక మూల నుంచి చూపించారు. ఎక్కువసేపు తల్లి దగ్గర శైలజని ఉండనివ్వలేదు. రెండు రోజుల తరువాత తల్లి మరణించింది.

**దృక్కోణాలు కథ** 2002 నాటిది. రాసినవారు నిడదవోలు మాలతి. ఫారిన్ ట్రైనింగ్ కోసం వచ్చిన వ్యక్తి శామి. తెలుగు వాళ్ళు కనిపించగానే ఆమెతో చెబుతున్న విషయాలు. ఆదివారం మీ ఇంటికి వస్తానని చెబుతాడు. అనుకున్న విధంగానే తన పెళ్ళి అల్బాంతో వెళ్లాడు. విషయాన్ని అంతా వివరంగా చెబుతామన్నాడు. ఫారిన్‌కి రాకముందు, రెండు రోజుల ముందు వివాహం అయ్యిందని మొదట అమ్మాయి తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. వారు తరతరాల నుంచి ఆచారాలను కఠినంగా పాటిస్తున్నారు. అబ్బాయి తరపున అతను ఒక్కడు మాత్రమే వెళ్లాడు. వివాహం అమ్మాయి తరపువారే అన్ని సంప్రదాయలతో ఘనంగా జరిపించారు. వర్ణాంతర వివాహానికి పూనుకున్న అతడు ఎందువలన తల్లిదండ్రులను ఒప్పించలేకపోయాడు. అమ్మాయి అందరిని ఒప్పించినపుడు అతను ఎందుకు చేయలేకపోయాడు.

**బొందజూడనైతి కథ** 2002 నాటిది. రాసినవారు మిడ్కొ. మాధవి ప్రకాస్ ఒకే దగ్గర చదువుకొని ప్రేమించుకొన్నారు. వేరు కులాలు అవ్వడం వల్ల ఇంట్లో వాళ్ళు పెళ్ళికి ఒప్పుకోరు. చివరికి వారి కుటుంబాల అంగీకారంతో చేసుకున్నారు.

**అపూర్వ ప్రేమ కథ** 2003 నాటిది. రాసినవారు ఇంద్రగంటి జానకిబాల. సరళ బస్టాండులో ఉండగా ఒక అతను పువ్వుతోపాటు ఒక చీటిని ఇస్తాడు. రేపు ఇదే సమయానికి ఇక్కడే ఉంటాను అని అందులో రాసి ఉంటుంది. అతని గురించి తెలియకుండానే ఎదురుచూస్తుంది. అతని ఆలస్యానికి మండిపడ్డ అతని రాకను ఆనందిస్తుంది. ఆ విధంగా మొదలైన పరిచయం ప్రేమగా మారటానికి ఎక్కువ సమయం పట్టలేదు. శశాంక్ సరళ మధ్య అనుబంధం ఏర్పడ్డది. “పెళ్ళీ–గిళ్ళీ పెట్టుకోకు. మా నాన్న నా చెర్మం వలిచేస్తాడు. మా వాళ్ళందర్నీ ఎదిరించి నేను చేయగలిగిందేమి లేదు. నేను మగాడ్ని. నేను ఉద్రేకపడినా నువ్వు కాస్త జాగ్రత్తగా వుండచ్చు కదా! నాకంటే నువ్వే ఎక్కువ ఉబలాటపడ్డావనిపిస్తుంది.” (జానకీబాల కథలు. 2013:797). పురుష అధికారం చూపించాడు. పురుషులు తప్పు తనదే అయినా వివాహ వ్యవస్థలో స్త్రీలపై నెట్టడం కనిపిస్తుంది. సమాజం కూడా స్త్రీనే నిందిస్తుంది. విషయం తెలిసినా తల్లిదండ్రులు చితక్కొట్టారు. అతనెవరో

చెప్పు కాళ్ళమీద పడి అయినా పెళ్ళి చేస్తాం అంటారు. అతనిమీద అప్పటికే అసహ్యంతో చెప్పలేదు. సరళ వాళ్ళ పిన్ని దగ్గరికి పంపుతారు. అక్కడే ఆమె ప్రోత్సహంతో రైటర్ అవుతుంది. కూతురు అపూర్వని తండ్రి లేకుండానే ప్రేమగా పెంచుతుంది. తన కూతురు ప్రేమలోనే తన ప్రేమను వెతుక్కుంటుంది.

**సంసార కాలక్షేపం కథ** 2009 నాటిది. రాసిన వారు ఇంద్రగంటి జానకీబాల. కూతురు రోహిణి విషయమై రఘురాం ఒక ప్రపోజల్ విశాల ముందు ఉంచుతాడు. మా ఆఫీసులో ఇంజనీరు అరుణ్ కుమారు ఉన్నాడు. మన కులమే, ఆ అబ్బాయిని మన ఇంటికి రమ్మందాం. ఇద్దరి అభిప్రాయాలు కలిస్తే పెళ్ళి చేద్దాం అని చెబుతాడు. వచ్చిన రోజే ఇద్దరి మధ్య సినిమాల గురించి చర్చించుకుంటూ చిన్న వివాదం జరుగుతుంది. ప్రతి విషయంలో ఇద్దరి మధ్య ఏ మాత్రం పొసగడం లేదు. విశాల కూడా పాత పద్ధతి ప్రకారం పెళ్ళిచూపులు చూసుంటే రెండు వందలతో పోయేది. ఇప్పుడు అమ్మాయిని ఆ అబ్బాయితో చూసిన వాళ్ళు, ఎవ్వరు చేసుకుంటారు. మన అమ్మాయికి పెళ్ళి అవుతుందా అని భయపడుతుంది. రఘురాం కూడా అదే స్థితిలో ఉంటాడు.

ఒకరోజు వాలిద్దరు సినిమాకి వెళతారు. వెళ్ళి తిరిగివచచ్చిన తరువాత అతను నాకు నచ్చాదు. సంబంధం ఖాయం చేయమని చెబుతుంది. మీ ఇద్దరికి ఏ విషయంలోనూ పడలేదు. అతన్ని ఏ మోహం పెట్టుకుని అడగాలి అంటే ఇదే మొహంతోనే అని కూతురు సమాధానమిస్తుంది. రఘురాం ఆఫీసుకి వెళ్ళి అరుణ్ కుమారును అడుగుతాడు. అతను కూడా అనుకూలంగానే స్పందిస్తాడు. నాకు రోహిణి నచ్చింది. మీరు ఒప్పుకుంటే మా అమ్మను ఆదివారం మాట్లాడడానికి తీసుకవస్తాను అంటాడు.

**కాకమ్మ ! కథ** 2010 నాటిది. రాసినవారు పద్దం అనసూయ. కాకమ్మకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక అబ్బాయి. కూతురెప్పుడు కళ్ళముందు ఉండాలని మేనల్లుడికిచ్చి వివాహం చేసి ఇల్లరికం తెచ్చుకుంది. మిగతా ఇద్దరిని పట్నంలో చదివించింది. చిన్న కూతురు చిన్నమ్మ సూదరోడిని ఇష్టపడి పెళ్ళి చేసుకోవాలని అనుకుంటుంది. తన కూతురు విషయం కొత్తగా అనిపించింది. కోయ గుంపులో ఇప్పటివరకు సూదరోళ్ళని పెళ్ళి చేసుకున్న దాఖాలలు లేవు. కూతురితో "కులం సెడ్డా సుకం దక్కాల' నీ పెళ్ళి నీ ఇష్టం. నేను అడ్డు చెప్పను. నేను ఒద్దన్నా ఆగవు. ఆ సూదరోడ్ని పిలిపిచ్చు. మన ఆచారం ప్రకారం పెళ్ళి జరిపిద్దాం." (తెలంగాణ రచయిత్రుల కథలు

2017:598). ఆచారంతో పని లేకుండా గుళ్ళో పెళ్ళి చేసుకుంటాను అన్నది చిన్నమ్మ. కూతురు అన్ని నిర్ణయించుకొనే వచ్చిందని అర్నం కింద ఎకర పొలం ఇస్తున్నట్టు కాగితం రాయించింది. "తెగ ఆచారం ప్రకారం పెద్దని పిలిపించి కుల కట్టెడ ఇచ్చింది" (తెలంగాణ రచయిత్రుల కథలు 2017:598).

ప్రేమ వివాహాల వంటివే ఆదర్శ వివాహం, సంస్కరణ వివాహం, విప్లవ వివాహం, బౌద్ధ వివాహం కథల్లో వీటి ప్రస్తావన లేదు. కావున వాటి వివరణ మాత్రమే ఇస్తున్నాను.

ఆదర్శ వివాహం

కులాంతర, మతాంతర వివాహాలకు వెసులుబాటైన వివాహం ఆదర్శ వివాహం. ఇందులో సహజమైన పెళ్ళిలో ఉండే పద్ధతులు ఉండవు. వధువు, వరుడు పెద్దల ముందు, దండలు మార్చుకోవడం మరియు ఉంగరాలు మార్చుకొని వారి అభిప్రాయాన్ని ప్రకటిస్తారు. అలాగే వివాహనికి విచ్చేసిన పెద్దలు కూడా వారిద్దరిని ఉద్దేశించి సూచనలు, అభిప్రాయాలను పంచుకుంటారు. దీనికంటూ ఇలాగే చేసుకో లంటూ ఖచ్చితమైన పద్ధతులు లేవు. వారికి ఇష్టపూర్వకమైన వాటిని చేర్చుతూ, మార్పులు చేస్తూ చేసుకుంటారు.

**సంస్కరణ వివాహం:**

సంస్కరణ వివాహం అంటే పెళ్ళి పద్ధతిలోగాని, పెళ్ళి షరతులోగాని, ప్రమాణాలతోగాని మార్పు ఉంటుంది. అంటే సంస్కృతానికి బదులు తెలుగులో మంత్రలు చదివినా సంస్కరణ కింద లెక్క. ఇలా ఏదో ఒక మార్పు వుంటుంది.

**విప్లవ వివాహం:**

పెండ్లి తంతు వుండదు. వేదిక వుండదు. ప్రమాణాలు వుండవు. విప్లవాత్మకమైన వివాహం అంటే మూడొవ్యక్తి ప్రమేయం లేకుండా కలిసి కాపురం చేయడం.

**బౌద్ధ వివాహం**

భారతదేశంలో బౌద్ధమతం ఉద్భవించింది. బౌద్ధమతం వచ్చేనాటికే హిందూ, ఇస్లాం మతాలు స్థిరపడి ఉన్నాయి. బలహీన వర్గాలు బౌద్ధమతంలో చేరుతూ వచ్చారు. అట్టడుగు ప్రజలు ఇతర మతాల చేరిక వల్ల బౌద్ధమతం గణనీయంగా వ్యాప్తి చెందుతూ వచ్చింది. పేరుగాంచిన దేశాల దాక వ్యాప్తిచెందిింది. బౌద్ధ సన్యాసులు వివాహాని  దూరంగా ఉంటారు. బౌద్ధమత వివాహాలు బౌద్ధమత సన్యాసుల అధ్యక్షతనే జరుగుతాయి. బౌద్ధ వివాహంలో ఇతర మతాలలో కనిపించే విస్తృతమైన మతపరమైన ఆచారాలు ఇందులో ఉండవు. బౌద్ధమత ఆచారా   సరళంగా ఉంటాయి. వేదిక మీద గౌతమ బుద్దుడు మరియు అంబేద్కర్ చిత్రపటాల ముందు జరుగుతాయి.

**సహజీవనం**

'సహజీవనం ఒక మానసిక వివాహం'. దీనిని ఆంగ్లంలో 'లివ్ ఇన్ రిలేషన్ షిప్' అంటారు. జెండర్ వివక్షను గుర్తించిన స్త్రీ పురుషులు అత్యాధునికంగా సాంస్కృతిక పద్ధతులను వ్యతిరేకిస్తూ కలిసి జీవించటం. స్త్రీ తన పట్ల జరుగుతున్న హింస, దోపిడి, అస్తిత్వ రాహిత్యం అవలోకనం చేసుకుని గుర్తించి వివాహానికి దూరంగా ఈ పద్ధతిని ఇష్టపడుతున్నారు. ఇది మొదటగా పాశ్చాత్య దేశాలనుండి మొదలు అయినట్టుగా కనిపించినప్పటి , ఆదిమానవుల నుంచి, పెళ్ళి లేని కాలాలలో నచ్చిన వారితో ఉండేవారు. కాని భారతదేశంలో కంటే పాశ్చాత్య దేశాలలో ఎక్కువగా ఉంది. జంటలుగా జీవిస్తున్న వారికి పిల్లలు కూడా ఉన్నారు. భారతదేశం సహజీవనం చేసి, మళ్ళీ వారితోనే వివాహ బంధంతో ముడిపడే వారు కూడా ఉన్నారు. ప్రభుత్వం కూడా దీనిని నేరం కాదని సుప్రీంకోర్టు 2013లో తీర్పు ఇచ్చింది.

**ప్రయాణం కథ** 1965 నాటిది. రాసినవారు అబ్బూరి ఛాయాదేవి. రమ రైలు ప్రయాణం చేస్తుండగా మధ్యలో స్నేహితురాలి ఇంటికి వెలుతుంది. అక్కడ ఆమె భర్త రమను బలవంతంగా అనుభవిస్తాడు. ప్రేమించిన మూర్తికి జరిగిదంతా చెబుతుంది. అతను ఆమెది ఏ విధంగా తప్పు లేకపోయినా, ఎందుకు ఇలా చేసావు అంటాడు. ఆమె కూడా తన శరీరం మలినపడిందని సన్యాసిగా మారడానికి వెళుతున్న తరుణంలో రమ నాన్నగారి స్నేహితుడి కొడుకు శేఖర్ కనిపిస్తాడు. ఎక్కడికి వెళుతున్నరు అడగ్గానే స్నేహతురాలి భర్త, మూర్తి విషయం చేబుతుంది.

అతడు చాలా తేలికగా తీసుకుంటాడు. శరీరం మలినమైపోయిందని మీరు అనుకుంటున్నారా, మానసికంగా ఎంతమంది తప్పులు చెయ్యరు. ధైర్యం చెబుతాడు. మీకు అభ్యంతరం లేకపోతే అమెరికా వెళ్ళి సహజీవనం చేద్దాం. ఈ సహజీవనంలో ఒకరిని ఒకరం తెలుసుకుందాం. నీను మీకు అక్కడ చదువుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేస్తాను. 19 వ శతబ్దంలో ఇద్దరు పెళ్ళి కాకుండా భారతదేశంలో నివసించే అవకాశం లేదు. అందుకనే శేఖర్ ద్వారా రచయిత్రి అమెరికాలో వెళ్ళి సహజీవనం చేద్దాం అని చెప్పించింది. పాశ్చాత్య దేశాలలో వివాహం లేకుండా కలిసి జీవించటం అనేది సహజమైనది. మనం ఇప్పుడు 20వ శతాబ్దంలో వివాహంలో అంత అభివృద్ధికరమైన మార్పులు జరగలేదు. స్త్రీ పురుషుడు వివాహం లేకుండా జీవించటం ఇప్పటికి విచిత్రంగా, వింతగా చుస్తారు.

**గీతల కావల** కథ 1997 నాటిది. రాసిన వారు నల్లూరి రుక్మిణి. పార్వతికి ఇరవై నిండేటప్పటికే వివాహం అయ్యింది. పని చూసుకు వస్తానని వెళ్ళిన భర్త ఆక్సిడెంట్‌లో మరణించాడు. భర్తతో పోవడం వల్ల కుటుంబ సహయంతో పొలాన్ని అమ్మి ఇద్దరి ఆడపిల్లల పెళ్ళి చేసింది. కొడుకును తీసుకొని గుంటూరు పనికి వెళ్ళింది. కొద్ది రోజులు అయ్యాక అతనికి పెళ్ళి అయ్యింది. నలభై కూడ దాటని ఆమె అన్ని బాధ్యతలు తీర్చి ఒంటరిదైపోయింది. అక్కడ నుంచి వేరే ఊర్లో పనుల్లోకి, వంట చెయ్యడానికి వెళ్ళేది. అక్కడే ఆమెకి కోటిరెడ్డితో పరిచయం ఏర్పడింది. అతనికి ఎవ్వరు లేకపోవడం వల్ల పార్వతి పట్ల ప్రేమ ఆప్యాయత ఏర్పడ్డాయి. కొద్దిరోజులు రహస్యంగా దాంపత్యాన్ని కొనసాగించారు. అది తెలిసిన కొందరు ఆమెను నిందించారు. పిల్లలు కూడ అర్థం చేసుకోలేదు. ఒక ప్రాంతంలో అద్దెకు తీసుకొని జీవించటం మొదలుపెట్టారు. పార్వతిని కోటిరెడ్డి బాగా చూసుకునేవాడు.

**రెక్కలున్న పిల్ల** కథ 2000 నాటిది. రాసినవారు ఎస్, జయ. ఇందులోని ప్రధాన పాత్రలు మురళి, ఆశ. వీరిద్దరు ఒకరినొకరు ఇష్టపడి, కలిసి జీవించాలి అనుకుంటారు. అదే విషయాన్ని స్నేహితుడైన రవిశంకర్‌తో మురళి పంచుకుంటాడు. రవి శంకర్ ఆశకు ఉన్న స్వేచ్ఛ భావాలను గౌరవించ లేకపోతాడు. దానికి సమాధానంగా మురళి చెప్పిన మాటలు" పెళ్లంటే ఏమిటి? ఒక ఇంట్లో బంధించి కాపురం చేయండి అని అందరూ ఆమోదించడమా? మా మధ్య ప్రేమ ఉన్నన్ని రోజులు కలిసి వుంటాం. లేనప్పుడు ఇంత సింపుల్‌గానూ విడిపోతాం కలిసి వుండడానికి పెళ్ళి

పీటలు, మంగళ వాయిద్యాలు అక్కర్లేదు. విడిపోతున్నప్పుడు లాయర్లు, కోర్టులు, తీర్పులు అక్కర్లేదు." (నూరేళ్ళ పంట 2000:475). ఇక్కడ రచయిత్రి ఆశలో వున్న స్వేచ్ఛ భావాలకు ప్రతీకగా, ఆమెకు రెక్కలు వచ్చాయని చెప్పారు. ఇక్కడ రెక్కలు రావడం అంటే నిజంగా రెక్కలు కాదు. మురళి ఆశను తల్లిదండ్రులకు పరిచయం చేశాడు. ఆమె స్పష్టంగా మాట్లడడం వల్ల మురళి అమ్మ మొదటగా సంతోషించినప్పటికి బిడ్డను ఎక్కడ వేరు కాపురం పెట్టిస్తుందెమోనని భయపడుతుంది. అప్పుడు మురళి చెప్పిన సమాధానం ఆశకు ఆమె తల్లిదండ్రులు ఎంతో, నాకు మీరు అంతే. అమ్మాయిలకు పుట్టిల్లు తాత్కాలికమనే కదా చెబుతుంది మీ సంప్రదాయం. ఒక తల్లి కడుపున పుట్టిన అమ్మాయికి ఒక సంప్రదాయం, అబ్బాయికి మరో సంప్రదాయం ఈ తేడ ఒద్దంటున్నాం. అందుకనే వేరే ఇల్లు చూసుకున్నాం. మీకిష్టమైనప్పుడు మీరు మా ఇంటికి రావచ్చు. మాకిష్టమైనప్పుడు మేము మీ ఇంటికి వస్తాం". ఇక్కడ మురళి స్త్రీ పట్ల అసమానత భావాల్ని తుడిచిపెట్టినట్టుగా వుంది. ఆడ మగ ఇద్దరూ సమానమైన వ్యక్తులు గుర్తించగలిగారు. ఆశ మురళి మధ్య జరిగిన ఒప్పందం పూర్తిగా వారి వ్యక్తిగతంగాని, సామాజిక ఒప్పందం కాదు. ఈ ఒప్పందం విడాకులకు ఏమాత్రం తావివ్వలేదు. వేరుగా ఇల్లు తీసుకున్న వీరు కలిసి జీవించడం ప్రారంభించారు.

### రిజిష్టర్ మ్యారెజ్

ప్రేమికులు లేదా వివాహ వేడుకలకు దూరంగా ఉండే వారు రిజిష్టర్ మ్యారెజ్ చేసుకుంటారు. ఇందుకు వారిరువురికి తగిన వయసుతో పాటు వారు సూచించిన డ్యాకుమెంట్లు ఇవ్వవలసిన ఉంటుంది. వీరిద్దరికి సంబంధించిన సాక్షులు మరియు వారి సంతకాలు కూడా కావలసి ఉంటుంది. అన్నిటిని పరిశిలించిన తరువత రిజిష్టర్ ఆఫిస్ వారు ఒక తేదిని నిర్ణయిస్తారు. ఆ రోజున వివాహం జరుగుతుంది.

**నిజాయితీ మధ్యలో నిప్పులాంటి మోసం** కథ 1985 నాటిది రాసినవారు వాసా ప్రభావతి. నీరజ స్వరూప్ లకు ట్రైన్‌లో పరిచయం అయ్యింది. ఇద్దరు ఒకే జాబ్ కోసం డిల్లికి వెళుతునా . అక్కడే వారి మధ్య స్నేహం లాంటి ప్రేమ కలిగింది. నీరజ తండ్రి స్నేహితుని కొడుకు స్వరూప్‌తో పెళ్ళి చూపులు లేకుండా సంబంధాన్ని కుదుర్చుకున్నారు. తనకు ట్రైన్‌లో పరిచయమైన స్వరుప్, ఈ

స్వరూప్ ఒకటే అవ్వడం వల్ల నీరజ కూడా ఒప్పుకుంటుంది. "ఆ రోజు ఉదయమే ఇద్దరికి వివాహమైంది రిజిస్ట్రారాఫీసులో. సాయంకాలం కావలసినవాళ్ళకి చిన్న పార్టీ ఇచ్చారు. స్నేహితులు ఇద్దరిచేత పూలదండలు మార్పించారు, పెళ్ళిళ్ళు అసలు అంత నిరాడంబరంగా జరిగే కాలం రావాలన్నారు" (న్యాయం గుడ్డిది. 1985:134)

## మ్యారేజ్ బ్యురో, ఆన్ లైన్ పెళ్ళిళ్ళు

పెళ్ళిళ్ళు జరిపించటానికి ఏర్పాటు చేసిన ఒక వేదిక. ఇందులో అన్ని రకాల వివా  లను జరుపుతారు. కొన్ని ఆఫ్ లైన్ ద్వారా జరిగితే, ఇప్పుడు ఇవి ఆఫ్ లైన్ యాప్ ల ద్వారా నిర్వహించబడుతున్నాయి. ఒక అబ్బాయికి కాని, అమ్మాయికి గాని సంబంధాన్ని నిశ్చయించేప్పుడు వారి యొక్క వివారాలు నమోదు చేసుకుని, ఒకరి యొక్క సమాచారాన్ని మరొకరికి చేరవేస్తారు. ఇందులో కొన్నిసార్లు నకిలి సమాచారం కూడా వారు ఇవ్వవచ్చు. ఇలాంటి మాట్రిమోనిల ద్వారా మోసపోయిన వాళ్ళు కూడా ఉన్నారు. వీరు కొంత డబ్బును తీసుకొని సంబంధాలను కుదురుస్తారు. ఇద్దరి సమాచారం లేదా అర్హతలు ఒకరికి ఒకరు నచ్చినప్పుడు వివాహం చేసుకుంటారు. లేదా మరో సంబంధాన్ని వెతుక్కుంటారు.

**మార్పు–ది ఛేంజ్** కథ 2010 నాటిది. రాసిన వారు లత కందికొండ. అమలకి చిన్నతనం నుంచి అమెరి   వెళ్ళాలని కోరిక అక్కడ అబ్బాయిని పెళ్ళి చేసుకోవాలని చిరకాల కోరిక. తల్లిదండ్రులు లేని కారణంగా అమలను గారబంగా చూసుకొన్న అన్న వదినలు అంగీకరించలేదు. ఈ సంఘర్షణ వారి మధ్య జరుగుతుండగానే పోస్ట్ మాన్ వచ్చి పోస్ట్ ఇచ్చి వెళ్ళాడు. మ్యారేజ్ బ్యురోలో అమల వివరాలు నచ్చి అమెరికా సంబంధాని  సంబంధించిన ఉత్తరం. మీ అమల ఫోటో ఇతర వివరాలు నచ్చాయి. ఇద్దరి జాతకాలు కూడా కలిసాయి. మా అబ్బాయికి మీ అమల ఫోటో పంపాము. మా అబ్బాయి జాతకంతో పాటు ఫోటో, జాతకం జతపరిచాను. మీకు నచ్చి మాకు ఫోన్ చేస్తే వచ్చేవారం మా అబ్బాయి అమెరికా నుండి వస్తున్నాడు. మీ వీలును బట్టి కలవండి అని లేఖ సారంశం. ఇరు కుంటుంబాలకి నచ్చి వివాహం జరిపించారు.

**ఇదో పెళ్ళి చూపు** కథ 2002 నాటిది. రాసిన వారు అశ్విని (కల్లూరి కామేశ్వరి దేవి). అమెరికా సంబంధం అని అమ్మాయికి పెళ్లి చూపులు ఏర్పాటు చేశారు. అబ్బాయికి హెలికాప్టర్ రైడ్

కావాలని, బోలేడు బంగారం కావాలని గొంతెమ్మ కోరికలు. ఇద్దరు వాళ్లకు తోడు నటించే సెక్రటరిలతో ఎప్పటికప్పుడు ప్రతిది లిస్ట్ రాయిస్తున్నారు. బంధువుకు రెండు వేల మందికి విందు భోజనాలు, ఈ ఊర్లోనే అతి పెద్ద ఫంక్షన్ హాల్‌లో పెళ్ళి జరగాలని ముందే కండిషన్స్. వచ్చినప్పటి నుంచి అన్ని ఏకరువు పెడుతూనే పెళ్ళి కూతురుకోసం ఎదురు చూస్తున్నారు. పెళ్ళి కూతురు భైరవి పోలిస్ యూనిఫాంలో బయటికి వచ్చింది. పెళ్ళి కొడుకు మల్లిక్ ఖంగ్ తిన్నాడు. బ్యాంక్ డబ్బంతా గల్లంత్ చేసి బిచాణా ఎత్తేసిన బ్యాంక్ ఎమ్. డి. లలో మాలిక్ ఒకడు.

"మ్యారేజ్ బ్యూరోలో ఫోటో, అడ్రస్, ఫోన్ నెంబర్ చూసి నేనే పెళ్ళి చూపులకు రమ్మని పిలిచాను. పెళ్లికొడుకు అమెరికా ఎంబెసిలో పనిచేస్తున్నడంటే, నువ్వు పెళ్ళి చెసుకొని సుఖపడతావని ఆశపడ్డాను. అంతా ఇదే నిజం. నువ్వు పోలిస్ అని చెబితే ఎవరూ రావడం లేదు. అందుకని సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వని అబద్ధం చెప్పాను. దీనంతటికి మీ అమ్మ రొద కారణం ఎలాగో పెళ్ళి చేసేయాలని "సారీ" అమ్మ! ఇంకెప్పుడు ఇలా చెయ్యను." (నవతరం కథలు. 2002:135). వాళ్ళు పారిపోక ముందే పోలిసులను పిలిచి అరెస్ట్ చెయించింది. నన్ను నా జాబ్‌ని ఇష్టపడేవారినే నేను చేసుకుంటాను. మీరు ఇలాంటి ప్రయత్నాలు చేయవద్దు అని చెప్పింది.

### 5.5. స్వలింగ వివాహాలు (Same sex marriages)

LGBTQAI

భారతదేశంలో స్త్రీ పురుషులతోపాటు థర్డ్ జెండర్ అనే మాట మనం చాలా కాలంగా వింటున్నాం. వీటి మూలాలను మనం పరిశీలించినట్లయితే, ఏ మతాలు దీనిని అంగీకరించినట్లు లేదు. కాని హిందూ సంస్కృతిలో మాత్రం కొన్ని కథలు ఉన్నాయి. ఖజురహో దేవాలయాల మీద బూతుబొమ్మలు హోమోసెక్స్‌వాలిటిని ఆలోచనకు దారితీస్తాయి. అదేవిధంగా మహాభారతంలో అర్జునుడు బృహన్నల మారిన కథ కూడా ఉంది. ముస్లిం, క్రైస్తవులు పూర్తిగా వ్యతిరేకించారు. ప్రభుత్వం కూడా తీవ్రంగా ఖండించింది. వారు అందుకోసం పోరాడగా కేంద్ర ప్రభుత్వం 377 సెక్షన్‌ను తీసుకొచ్చింది. ఈ సెక్షన్ ప్రకారం స్వలింగ సంపర్కం నేరం కాదని ప్రకటించింది. పాశ్చాత్య దేశాలలో దీనికి ఎప్పటినుంచో అంగీకారం వుంది. ఇది పాశ్చాత్య భావం అని అంటారు, కాని కాదు.

లజీబీటిల జెండాను 1978లో శానిఫ్రాన్సిస్కోకు చెందిన గిల్బర్ట్ అనే వ్యక్తి ఎనిమిది రంగులతో తయారు చేశాడు. ఒక్కో రంగు ఒక్కో అర్థాన్ని సూచిస్తుంది. ఆనాటినుంచి లజీబీటిక్యు క్యమూనిటి వారు వారికి సింబాలిగా వాడటం మొదలుపెట్టారు. ప్రజాస్వామ్య దేశాలలో స్వలింగ సంపర్కం నేరంగా పరిగణింపబడలేదు. 1990ల నుండి స్వలింగ వివాహాలు విదేశాలలో జరిగాయి. ఆ తరువాత మిగతా దేశాలు కూడా గుర్తించటం మొదలుపెట్టాయి.

## లెస్బియన్

ఒక స్త్రీకి, ఇతర స్త్రీల పట్ల లైంగిక ఆకర్షణ కలిగి ఉండే వాళ్లని లెస్బియన్స్ అంటారు. వీరు బై సెక్సువల్ వారిని ఇష్టపడరు. ఎందుకంటే వీరు కొద్దిరోజులు ప్రయాణం చేసినా పెళ్ళి అనేసరికి వెనుకంజ వేసే వాళ్ళు ఉంటారు. సమాజానికి కూడా భయపడి పురుషున్నే చేసుకుంటారు. బై సెక్సువల్ అబ్బాయిలు కూడా అమ్మాయిని వివాహం చేసుకోవచ్చు.

**వేయిన్నొకటి** కథ 2009 నాటిది. రాసిన వారు ఇంద్రగంటి జానకి బాల. ఆదిలక్ష్మి కూతురు ఉష బెంగుళూరులో ఇంజనీరింగ్ ఉద్యోగం చేస్తుంది. ఆడపడచు కొడుకు వివాహం చేయాలని చిన్నతనం నుంచి అనుకుంటున్నారు. ఇంటికి వచ్చిన ఉషతో మాట్లాడడానికి తల్లి ప్రయత్నిస్తుంది. కాని ఉష మాత్రం ఫోన్‌లోనూ, ఏదో పనిలో ఉంటుంది. తల్లి మాటలకు విసుక్కుంటుంది. ఒంటరిగా టెర్రాస్ మీదకి తీసుకెళ్ళి మాట్లాడాలని ప్రయత్నిస్తుంది. అంతలోనే ఆమె స్నేహితురాలు సమీర వచ్చింది. ఉష సమీరలు కలిసారు అంటే ఇంకా ఎవర్ని పట్టించుకోరు. అందుకే తల్లి మాట్లడాలి అన్న ప్రయత్నాన్ని విరమించుకుంది.

డాబ మీద ఉన్న బట్టలను తీసుకురావడానికి వెళ్ళిన ఆదిలక్ష్మికి, ఎనిమిది అయినా నిద్ర లేవని కూతురుని లేపడానికి బెడ్ రూమ్‌లోకి వెళుతుంది. వారిద్దరు సగం సగం బట్టలతో ఒకరిలో ఒకరు మెలికలు తిరిగి పడుకోవడం వల్ల ఆమెకు విషయం పూర్తిగా అర్థమైంది. భర్త వాసుదేవుకి చెప్పదు. ఆమె దానిని ఆచారానికి, సంస్కృతికి విరుద్ధమని జీర్ణించుకోలేక నిద్రమాత్రలు మింగుతుంది. తరువాత వాసుదే కూడా తెలుస్తుంది. "వైద్యపరంగా నీ జీవన విధానం మంచిదికాదు. స్వలింగ సంపర్కం వల్ల ఎయిడ్స్ వచ్చే అవకాశం వుందని వైద్యనిపుణులు చెప్తున్నారు" (జానకి బాల కథలు. 2013: 675) తండ్రి ఉషకి నచ్చ చెప్పే ప్రయత్నం చేస్తారు.

కాని ఆమె సమీరతో కలిసి ఫ్లాట్ తీసుకుంటుంది. తల్లి చేసిన పనిని ఉన్మాద స్థితని లెక్క చేయకుండా వెళ్ళిపోయింది. ఆదిలక్ష్మికి కౌన్సిలింగ్ ఇప్పిస్తారు. మన జీవితమే మనం బ్రతకగలం పిల్లల జీవితాలు కూడా మనమే బ్రతకాలి అనుకోకుడదు. "మన సంస్కృతిలో ఇవేమి లేవని, ఇవన్నీ పాశ్చత్య దేశాల ప్రభావం అనీ మనం అనుకుంటాం. కానీ అది నిజం కాదు. మన సంస్కృతిలోనూ అన్నీ వున్నాయి. మరుగునపడి ఎన్నో వుంటాయి. ప్రతి జాతి జీవన విధానం మనుగడలోనూ హోమూ సెక్స్ వుంది. దాన్ని ఏనాడూ సమాజం అంగీకరించలేదు. ఇప్పుడిప్పుడే దాన్ని ఆమోదిస్తున్నారు. అది చాటుమాటుగానే సాగుతుంటుంది. ఆ స్థితినుంచి వాళ్ళని బయటికిలాగ కలిగితే మంచిది" (జానకి బాల కథలు. 2013: 676). ఉష బయట అడుగు పెట్టనంత వరకు ఆదిలక్ష్మి ఎలా చెబితే అలా వినేది. బెంగుళురు వెళ్ళడం వలన తనను గురించి తనకు అవగాహన కలిగింది. తల్లిదండ్రులని ఎదిరించ కలిగింది.

**గే**

అబ్బాయికి అబ్బాయిల పట్ల లైంగిక ఆకర్షణ కలిగి ఉండే వ్యక్తులను 'గే' అంటారు. వీరు కూడా సమాజం వేళెత్తి చూస్తుంది అని భావించినప్పుడు స్నేహితులుగా మాత్రమే మనకు కనిపిస్తారు. కొంతమంది బహిరంగంగా వివాహాలు చేసుకుంటారు, లేదా సహాజీవనం చేస్తారు. థర్డ్ జెండర్ సంఖ్య తక్కువ కాబట్టి ఇంటినుంచి సమాజం నుంచి హింస ఎదుర్కోవచ్చు. ఇందులో ఆర్థిక పరిస్థితులు కూడా ప్రధాన పాత్ర పోషిస్తాయి. "భారతదేశం అంతటా "కోతీ" అని పిలుస్తారు. వారి స్త్రీల గుర్తింపు వారు దుస్తులు ధరించే విధానంలో, జీవించే పద్ధతిలో ప్రతిబింబించవచ్చు. ఇలాంటి వారిని "సట్ల కోతీ" అని పిలిస్తారు. ప్యాంట్ – షర్టు ధరించి స్త్రీలుగా గుర్తించబడే వారితో సహా భిన్న అస్తిత్వాలతో వారు ఉండవచ్చు. ఈ తరహా వ్యక్తులను "పంతి సట్ల కోతీ" అని పిలుస్తారు. పురుషులతో వారి సంబంధాలను అంగీకరించడం ద్వారా కూడా వారు స్త్రీత్వాన్ని అనుభూతి చెందుతారు. కొన్నిసార్లు "గే" అనే ఆంగ్ల గుర్తించే వ్యక్తులను కోతీలు "ఇంగ్లీష్ కోతీ" అని పిలుస్తారు." (రెయిన్ బో లైంగిక వైవిధ్యాలు. 2023:13)

**పగిలిన అద్దం కథ** 1964 నాటిది. రాసినవారు రంగనాయకమ్మ. రఘునాథ్ నపుంసకత్వం కల్గిన వ్యక్తి. ఆ విషయాన్ని దాచిపెట్టి రాజ్యలక్ష్మితో పెళ్ళి చేశారు. కేవలం సమాజంలో వారి కుటుంబ

పరువు కాపాడటం కోసం ఆమె జీవితాన్ని నాశనం చేశారు. మరిది సుధాకర్ ద్వారా బిడ్డను కంటుంది. అతడు కూడా వెరే అమ్మాయిని పెళ్ళి చేసుకుంటాడు.

**ఒక దీపం వెలిగింది కథ** 1986 నాటిది. రాసినవారు రాధిక. పురుషుడు నపుంసకుడు అయినా పరువుకోసం పెళ్ళి చేస్తారు. ఒక స్త్రీ జీవితాన్ని నాశనం చేస్తారు. ఈ కథలో కూడా శ్యామలరావు నపుంసకుడు ఆ విషయాన్ని దాచి వినూత్నతో వివాహం చేసారు. భర్త ఎప్పుడు ఆమె గదిలోకి వెళ్ళేవా కాదు. వాళ్లమ్మ దగ్గరే పడుకునేవాడు. వినూత్నకు అత్తగారి వేధింపులు మామ ఏ సంఘటన జరిగిన వినూత్ననే తప్పు పట్టేవాడు.

శ్యామలరావు చనిపోయాడని టెలిగ్రామ్ అందడంతో పరంధామయ్య పార్వతి వినూత్న దగ్గరికి బయలుదేరారు. ఇంట్లో అతని విషయం తెలిసి కూడా, అతడు చనిపోయాక కూడా వినూత్న అన్న భానుమూర్తి చెల్లిని ఒక పూర్వపు పతివ్రతలా ఉండాలని కోరుకుంటాడు. చెల్లి యొక్క భావాలు, బాధ ఎప్పటికి అర్థం అవ్వదు.

## బై సెక్సువల్

స్త్రీలపట్ల, పురుషుల పట్ల లైంగిక ఆకర్షణ కల్గిన వారిని ద్విలింగ సంపర్కులు (బై సెక్సువల్) అంటారు. సమాజంలో సహజంగానే సెక్సువాళిటి గురించే అవకాశాలు తక్కువ. అలాంటిది ఒక అమ్మాయికి అబ్బాయి మరియు అమ్మాయి పట్ల ఆకర్షణ అని తెలిసినప్పుడు ఆమెను అసహజంగా పుట్టిందని చూస్తారు. ఒకవేళ ఇలాంటివారు బయటికి వచ్చి చెప్పిన వారిని సెక్సిస్ట్‌లా చూసే అవకాశం ఉంది.

## ట్రాన్స్ జెండర్

ట్రాన్స్ జెండర్ రెండు రకాలు ఉంటారు. ట్రాన్స్ మహిళలు, ట్రాన్స్ పురుషులు. పురుషుల నుంచి స్త్రీలుగా మారేవాళ్ళు ట్రాన్స్ మహిళలు. మహిళల నుంచి పురుషులుగా మారేవాళ్ళు ట్రాన్స్ పురుషులు. ట్రాన్స్ జెండర్ మహిళను "కర్ణాటకలో మంగలముఖి, తమిళంలో తిరునంగై లేదా అరవాణి, హిందీలో కిన్నార్" (రెయిన్ బో లైంగిక వైవిధ్యాలు. 2023:12). "ట్రాన్స్ జెండర్ పురుషుడిని సూచించే పదాలు స్థానిక భాషలలో తక్కువగా ఉన్నాయి. కన్నడ తెలుగులో

ఉపయోగించే "గండబాసక" అనే పదం "శిఖండి" వలె అవమానకరమైన పదం. ట్రాన్స్ విమెన్ కోసం గౌరవప్రదమైన పదం "తిరుణంబి", ఇది తమిళనాడులో పెరియార్లైట్ ఆత్మగౌరవ ఉద్యమం ద్వారా సృష్టించబడింది. (రెయిన్ బో లైంగిక వైవిధ్యాలు. 2023:13)

## క్వీర్

క్వీర్ అంటే ఒక స్త్రీ పురుషుడికి, పురుషుడికి స్త్రీ ఆకర్షింపబడటం అనేది సహజంగా అందరికి తెలిసిన విషయం. కాని ఇక్కడ ఆకర్షింపబడరు. బయలాజికల్ వారు అమ్మాయి లేదా అబ్బాయి అయినప్పటికి వారు అపోజిట్ జెండర్‌కి ఆకర్షింపబడరు. అలానే అపొజిట్ జెండర్‌లా ప్రవర్తిస్తారు. ఉదాహరణకు ఒక అమ్మాయి అబ్బాయిలా ప్రవర్తించటం. అలానే అమ్మాయి అయిన్నప్పటికి అమ్మాయిలపట్ల ఆసక్తిని చూపించటం క్వీర్.

## ఇంటర్ సెక్సువల్

"ఇంటర్ సెక్స్ పిల్లలుకు సాధారణంగా వైద్యులు మగ లేదా ఆడ లింగాన్ని పుట్టుకతోనే ఆపాదిస్తారు. నిజానికి ఇంటర్ సెక్స్ పిల్లలు వారి లింగ వైవిధ్యానికి మూలం ఏదైతే ఉందో, ఎదిగే క్రమంలో ఆ లింగ గుర్తింపును కలిగి ఉండకపోవచ్చని వైద్యశాస్త్రం చెప్తుంది. ఆ ఇంటర్ సెక్స్ పిల్లలు తమకు కేటాయించిన లింగంతో సౌకర్యంగా పెరిగితే, వారు ట్రాన్స్ జెండర్ గుర్తింపులో ఉండరు. బదులుగా వారు సిస్ జెండర్ అవుతారు–వారి జెండర్ వారికి కేటాయించిన జెండర్‌తో సరిపోలుతుంది. ఒకవేళ ఇంటర్ సెక్స్ పిల్లలు తమకు కేటాయించిన జెండర్‌తో సౌకర్యంగా ఉండకుండా పెరిగితే, వారు ట్రాన్స్ జెండర్ గుర్తింపుతో ఉంటారు. కాబట్టి ఇంటర్ సెక్స్, ట్రాన్స్ జెండర్ అనేవి రెండు వేర్వేరు వర్గాలు. వాటికి వాటి ప్రత్యేక అర్థాలు, సామాజిక ప్రమాణాలు ఉంటాయి." (రెయిన్ బో లైంగిక వైవిధ్యాలు. 2023:25)

## ఎ సెక్సువల్

ఎవ్వరి మీద కూడా సెక్స్ పరమైన ఆలోచనలు రాకపోవడం. ఒక స్త్రీకిగాని, పురుషుడికి గాని ఎవ్వరిపట్ల శారిరకమైన స్పందన రాకపోవడం. అది ట్రాన్స్ వుమెన్, ట్రాన్స్ మెన్ కాని, లెస్బియన్, గే ఇలా ఎవ్వరి పట్ల ఎలాంటి అనుభూతులు ఉండవు.

2010కి ముందు ఇందుకు సంభంధించిన కథలు లేకపోవడం వలన కొన్ని ఉదాహరణకు ఉన్న కథలను ఇక్కడ చెప్పడం జరిగింది. పూర్తిగా ఈ విషయం సహజమైన అంశం అనటానికి ఈ కథలే చెప్తాయి. **సంచయనం కథ** 2017 నాటిది. రాసినవారు కల్పనా రెంటాల. ఇది పూర్తిగా 'గే' వివాహానికి సంబంధించిన కథ. ఇందులో ప్రధాన పాత్రలు కృష్ణ, నికోలష్, రామానుజం, జేషన్. వీరి వివాహం పూర్తిగా ఇష్టంలేని వ్యక్తి కృష్ణ తండ్రి అయిన రామానుజం. కృష్ణ, మరియు నికొలష్ గే దంపతులు. వీరు దత్తత తీసుకున్న బిడ్డ జేషన్. రామానుజానికి వీరిద్దరి వ్యవహారం వింతగా తోచేది. 'గే' వివాహాన్ని సమాజం దృష్టిలో ఉన్న అవహేళను, తన మనసుకి తాను నచ్చ చెప్పుకోలేక పోతున్నాడు. అతనికి కొడుకుపై ప్రేమ ఉన్నప్పటికి నికోలాస్‌ని అంగీకరించలేకపోతున్నాడు. మనిషి, మనసుకు మధ్య ఘర్షణ జరుగుతుంది. భారతదేశంలో 'గే' వివాహానికి చట్టబద్ధమైన అంగీకారం లేదు. ఈ వివాహం అమెరికాలో జరిగింది. తండ్రి ఈ ఆలోచన వల్ల ఆరోగ్యం క్షీణించడం వల్ల కృష్ణ అమెరికా తీసుకెల్తాడు, నల్ల జాతీయుడైన జేషన్‌ని దగ్గరకు రానివ్వడు. అతనికి అక్కడ ఉండాలని లేదు. కృష్ణ తండ్రి అర్థం అయ్యేలా చెప్పటానికి అన్ని విధాల ప్రయత్నిస్తాడు. కాని ఫలితం లేకపోలేదు. చివరికి తను ఉత్తరం రాస్తాడు. మీరు కులాంతర వివాహం చేసుకున్నారు. ప్రేమకు కులం అడ్డుగాదని మీరే చెప్పారు. నేను జేసన్ కోసం చేసే పనులు ఆడంగి పనులు అని వాసుతో (కృష్ణ పెద్దమ్మ కొడుకు) అన్నారట. ఆడవాళ్ళు చేసే పనులు తక్కువ, మగవాళ్లు చేసే పనులు ఎక్కువ అనే స్థాయి ఎప్పుడో దాటేశాను. మీరు ఎంత కాదన్నా వీరే నా కుటుంబం. మీరు ఒప్పుకుంటే మన కుటుంబం అవుతుంది. మీకు నచ్చకపోతే మీ ఇంటికి వెళ్ళిపోండి. చివరికి రామానుజం మరణిస్తాడు. అతని అంత్య క్రియలకు వచ్చిన కృష్ణ తండ్రితో ఉన్న జ్ఞాపకాలు గుర్తుకొస్తాయి.

**ది కప్లెట్ కథ** 2014 నాటిది. రాసినవారు కల్పనా రెంటాల. ఇందులోని ప్రధాన పాత్రలు మాయ, వైష్ణవి. ఒక మీటింగ్‌లో ఇద్దరూ కలుసుకున్నారు. మాయకు మిడిల్ క్లాస్‌లోనే తన సెక్స్‌వాలిటి మీద అవగాహన ఉంది. తనకు ఆడపిల్లలంటే ఇష్టం, మగపిల్లల అంటే ఇష్టం అన్న విషయాన్ని ఎవరికి చెప్పలేదు. "షార్ట్ హెయిర్ కట్, టీ షర్ట్, షార్ట్ తో 'టాంబాయి లుక్' తో ఉన్న మాయ మొదటి పరిచయంలోనే వైష్ణవికి ఆసక్తికరంగా కనిపించింది. వైషు, మాయ వారి యొక్క చదువుల కోసం తల్లిదండ్రుల నుండి విడిగా ఇద్దరూ కలిసి ఇల్లు రెంట్‌కు తీసుకున్నారు. ఇద్దరూ ఆడపిల్లలు అవ్వటం వలన ఇరుకుటుంబాల వాళ్ళకి అభ్యంతరం లేదు. ఇద్దరి మధ్య ప్రేమతో పాటు, శారిరక

ఆకర్షణ కూడా ఉంది. సహజసిద్దమైన ప్రేమనే వారి మధ్య ఉంది. కాని మాయ వైషుతో ఇంట్లో ఏలా ఉండాలో, బయటి కూడా అలానే ఉండాలనుకుంటుంది. వైషు మాత్రం బయటికి చెప్పలనుకోవట్లేదు. ఇద్దరి మద్య ఒప్పదం కూడా ఎక్కడ ఎలా ఉండాలో వైషుకు తన సెక్స్‌వాలిటి మీద తనపై తనకు అనుమా      ఉన్నాయి. కచ్చితమైన అభిప్రాయం రావటానికి మాయ ఒక కారణం. మాయ, వైషు పెళ్ళి చేసుకోవాలని, హాయిగా జీవితం గడపాలని ఇద్దరికి కోరికగా ఉండేది. ఒకరోజు గొడవ అయ్యి, ఇద్దరూ బ్రేక్ అప్ చేసుకున్నారు. అందులో వైషు తన తప్పు తెలుసుకొని మాయ దగ్గరికి వెళ్ళే ప్రయత్నంలోనె కథ ముగుస్తుంది.

**ముగింపు**

వివాహ వ్యవస్థలో వచ్చిన అతి పెద్ద పరిణామం స్వలింగ వివాహాలు. ఈ వివాహల గురించి ఫీల్ వర్క్ చేస్తున్నప్పుడు యూనివర్శిటి ఆఫ్ హైదరబాద్‌లోనే ఒక గుంపు(ఆర్గనైజేషన్)ను చూశాను. సుమారుగా 30 మంది దాకా ఉన్నారు. వారిలో నేను ఒకదానిగా మీటింగుకు వెళ్ళడం జరిగినది. వీటికి సంబంధించిన కథలు కూడా తెలుగు సాహిత్యంలో తక్కువే అని చెప్పాలి. 2010 కి ముందు అంత చైతన్యవంతంగా సమాజానికి అద్దంపట్టే కథలు తక్కువే వచ్చాయి. ముఖ్యంగా స్త్రీల కథల్లో మూస ధోరణి పద్ధతిలో కొన్ని అంశాలకు పరిమితం అయ్యి వాటికి సంబంధించి ఒకే అంశం కథలు ఎక్కువగా ఉన్నాయి. స్వలింగ వివాహాలు 2010 తర్వత వచ్చిన డయస్పోర సాహిత్యంలో ఎక్కువ కనిపించవచ్చు. భారతదేశంలో, ఇతర దేశాలు స్వలింగ వివాహాలు సమ్మతించడం వల్ల అక్కడి తెలుగు వారికి అది సహజమైన విషయంగా తోచి కథలలో చెప్పి ఉండవచ్చు. భారతదేశంలో తెలుగు వారికి ఇది ఎక్కువ అసహజమైన విషయం. అందుకని స్వలింగ వివాహ భావాలు కలిగిన వారు రహస్యంగా ఉంటున్నారు. బయటికి వచ్చిన వారిని హింసించి, దాడులు కూడా చేశారు. అందుకు వార్తపత్రికలు సోషల్ మీడియానే సాక్ష్యాలు. ఆ విధమైన భావాలు కలిగిన వారిపై వింత ట్రీట్మెంట్‌లు చేయడం. డాక్టర్లే వారిపట్ల అర్ధం చేసు కపోవడం విచారకరం. అలాంటిది తెలుగు సాహిత్యంలో అంత చోటు , స్వలింగ వివాహాలు సంపాదించుకోలేకపోయాయి.

*****

# ముగింపు

# ముగింపు

మానవుని దశలు పరిణామం చెంది పెళ్ళి వరకు చేరుకున్నాయి. పెళ్ళిళ్లను చేసే పద్దతులలో ఎన్నో మార్పులు చేర్పులు జరుగుతూనే ఉన్నాయి. సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఆ పరిణామాలు వేగవంతం అయ్యాయి. వివాహం అనేది ఎందుకోసం అని అడిగితే ఎక్కువ శాతం పిల్లల కోసమే అనే సమాధానం వినిపిస్తుంది. ఇందు కోసం వేలకు వేలు హాస్పిటల్‌లో, జీవితాలను వెచ్చించిన కథలను, పిల్లల కోసం మూఢ నమ్మకాలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్న వారిని రెండవ అధ్యాయంలో వివరించాను. పిల్లలను కనడానికి ప్రధాన కారణం వంశాభివృద్ధి. వృద్ధాప్యంలో తల్లితండ్రులను చూసుకోవడానికి, వారు సంపాదించిన ఆస్తిని అనుభవించటానికి, వారి మీద వారికున్న అపనమ్మకం మరియు సమాజం నిర్మించిన చట్రంలో ఇమిడి బతకటం. వివాహ వ్యవస్థలో పిల్లల బాధ్యత తల్లిపై ఉన్నంతగా, తండ్రిపై ఉండదు. భార్యాభర్తలు కలిసి ఉన్నా, విడిపోయినా వారి బాధ్యత తల్లిదే ఉంటుంది. ఆమె ఉద్యోగం చేస్తున్నట్లయితే, కొన్ని పరిస్థితులలో మానేసి సమయాన్ని పిల్లలపై వెచ్చించాల్సి ఉంటుంది. ఇలాంటి కారణాల వల్ల యువ జంటలు పిల్లలు వద్దనుకునే నిర్ణయానికి వచ్చేశారు. అమెరికా మరియు అభివృద్ధి చెందిన దేశాలలో DINK (Duel income no kids) లైఫ్ ని అలవాటు పడిపోయారు. ఈ పద్ధతే ఇప్పుడు భారతదేశం అంతటా వ్యాప్తి చెందడానికి సిద్ధం చేసుకుంటుంది. డింక్ లైఫ్ భారతదేశంలో, ఇతర దేశాలలో రావడానికి కారణాలు. భారతదేశంలో పెరుగుతున్న జనాభా, పర్యావరణం పాడవుతున్న తరుణంలో పిల్లల్ని వద్దు అనుకుంటున్నారు. పర్యావరణం కోసం పిల్లల్ని వద్దనుకునేవారిని GINK (Green inclination No kids) అంటారు. మిగతా కారణాలు ఆర్థిక పరమైనవి మరియు వారికి తగిన సమయాన్ని కేటయించలేకపోవడం. స్త్రీపైన అధిక భారం అవ్వటం. జీవించినంత కాలం తల్లితండ్రుల పూర్తి కాలన్ని పిల్లలకే, పిల్లల కోసమే త్యాగం చేయాల్సి ఉంటుంది. జీవించే విధానాలు ఇప్పుడు అధిక ఖర్చుతో కూడుకున్నవి. పిల్లలు కోరుకునే జీవితాన్ని ఇవ్వలేకపోవచ్చనే భయం, ఒత్తిడి. 2020 కరోన వల్ల ఉపాధి కోల్పోయిన వారు పోషించలేక పిల్లల్ని వద్దనుకున్నారు. చూట్టూ ఉన్న జంటలు పిల్లల్ని పెంచలేక, జీవితాల్ని ధారపోస్తున్న బాగుపడని పిల్లల్ని చూస్తూ. వారికి వారి సంతోషం ముఖ్యంగా భావించిన జంటలు పిల్లల్ని వద్దనుకునే దశకు చేరుకున్నాయి. పిల్లల కోసం వివాహ వ్యవస్థలో బహు భార్యత్వం పెరుగుతుంటే నేటి ఆధునిక తరంలోని యువ జంటలు వ్యక్తిగత స్వేచ్ఛను కోరుకుంటున్నారు. ఇక అధ్యాయాల వివరణ చూస్తే...

1 మొదటి అధ్యాయం **వివాహం – వివాహ నిర్వచనాలు – వివాహ రకాలు** వివాహం ఎప్పుడు మొదలయ్యింది? వివాహం గురించి పెద్దలు చెప్పిన అభిప్రాయాలను చెప్పాను. వివాహాలలో రకాలు చెపూ్త మతాల మధ్య ఉన్న వివాహ భేదాలను వివరించాను. అలాగే పెళ్లి చేసే పద్ధతులలో జరిగే మార్పును కూడా చెప్పడం జరిగింది. వివాహం నాటి నేటి స్థితిని క్లుప్తంగా చెప్పాను.

2 రెండవ అధ్యాయం **తెలుగు కథా సాహిత్యం – వివాహ వ్యవస్థ** కథా సాహిత్యంలోని వివాహ వ్యవస్థ గురించి వివరించాను. కన్యాశుల్కం వరకట్నం మారిన విధానం కథల ద్వా పరిశీలించాను. వివాహ వ్యవస్థలో ఏర్పడిన మూఢ నమ్మకాలను ఇందులో కథల ద్వారా చెప్పాను. వివాహం సంతానం కోసం స్త్రీ పురుషుల మధ్య జరిగే కథలోని సంఘర్షణలను చెప్పాను. పెట్టుబడిదారి వ్యవస్థలో స్త్రీలు అద్దె గర్భాల పేరుతో యంత్రలుగా పనిముట్టుగా మారిన తీరు. కట్నం పూర్తిగా వ్యాపారంగా మార్చుకున్న సమాజాన్ని వివరించాను.

3 మూడవ అధ్యాయం **వివాహం స్త్రీ పాత్ర** అనేది. వివాహంలో స్త్రీ పురుష సంబంధాలు చాలా ముఖ్యమైనవి. వివాహ వ్యవస్థలో స్త్రీ పురుషులు సమానులు అయినప్పటికి, స్త్రీలు ఎదుర్కొన్న అసమానతలు కథల ద్వారా ఉదాహరించాను. అందులో స్త్రీల కథలకు సంబంధించిన పరిశోధన కాబట్టి స్త్రీల పాత్ర గురించి ప్రత్యేకంగా విశ్లేషించాను. మాతృస్వామ్య వ్యవస్థ నుంచి పితృస్వామ్య వ్యవస్థ కథల ద్వారా చర్చించాను. వ్యవస్థలో ఇమడలేని స్త్రీలు ఒంటరిగా మిగిలిపోవడాన్ని కథల ద్వారా చెప్పాను.

4 నాలుగవ అధ్యాయం **చట్టాలు – పరిణామం**. వివాహంలోని చట్టాలను, అవి ఏర్పడిన దగ్గర నుంచి కథల్లోను, కథల్లోని పాత్రల్లోని చైతన్యాన్ని చెప్పాను. హిందు, ముస్లిం, క్రైస్తవ మతాలలోని చట్టాలను, అవి కథలపై పడిన ప్రభావాన్ని చెప్పడం జరిగింది.

5 ఐదవ అధ్యాయం **వివాహాలు రకాలు– పరిణామం.** మొదటి అధ్యాయంలో వివాహ రకాలను పరిచయం చేశాను. వాటిని గురించి పూర్తి వివరణ మరియు పరిణామం చెప్పాను. వివాహ వ్యవస్థలో జరిగిన అతి పెద్ద పరిణామం స్వలింగ వివాహాల గురించి ఉన్న కొన్ని కథల ద్వారా చెప్పాను.

## పరిశోధన ఫలితాలు

- వివాహ వ్యవస్థ దశలను మార్చుకుంటూ ప్రస్తుత దశ రావటానికి ముందు మొదటి దశలో సామాజిక నిబంధనలు లేవు. అలాగే కుటుంబ వ్యవస్థ, బంధుత్వ వ్యవస్థ ఉండేవి కాదు. లైంగిక సంబంధాలు స్వైర విహరంగా ఉండేవి. రెండవ దశలో లైంగిక సంబంధాలకు కట్టుబాట్లు వచ్చాయి. ఉమ్మడి భర్తలు, ఉమ్మడి భార్యలు సమూహాల మధ్య సంబంధాలు కొనసాగేవి. ఉమ్మడి సంతానం కల్గింది. మూడవ దశలో బహు భార్యాత్వం, బహు భార్తృత్వం ఒకరికి ఎక్కువమంది జీవిత భాగస్వాములు ఉండేవారు. ప్రస్తుత దశ ఏక వివాహం. ఒకే భర్త/భార్యను కలిగి ఉండటం. కాని ఇప్పుడు ఆధునికత 'లివింగ్ రిలేషన్' పేరుతో కొంత మొదటి దశకు చేరుకుంటున్నారు. విచ్చలవిడి లైంగిక సంబంధాలు, వావి వరుసలు లేని లైంగిక అక్రమ సంబంధాలు ఎక్కువ అయ్యాయి.
- వివాహం చేసే పద్ధతులలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. మిశ్రమ సంస్కృతి పద్ధతులను అనుసరిస్తూ చేసుకుంటున్నారు. ఉదాహరణకు గిరిజన వివాహాలలో వారి సంప్రదాయ పద్దతులు పోయి హిందు వివాహ పద్దతులల్లో చేస్తున్నారు. 19 వ శతాబ్దంలో బాల్య వివాహాలు సహజమైన విషయం.
- ప్రాచిన వివాహ వ్యవస్థలో స్త్రీకి విద్య అందడం కష్టమైంది. ఆధునిక వివాహ వ్యవస్థ స్త్రీ తనను తాను స్వతంత్ర వ్యక్తిగా నిలబెట్టుకోగలిగింది. తనను తాను గౌరవించుకోవటం. ఆర్థిక స్వాతంత్ర్యం వారి హక్కు అని తెలియకపోయినా ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగాలు చేసే ఆడవాళ్లకి ఇంటిపని అధికభారం అవుతుంది. పనిని పంచుకుందామనే ఆలోచన పురుషులలో అంతంగా వికాసం చెందలేదు.
- వివాహ వ్యవస్థలో కట్నం దూరాచారమైన పాత్ర పోషించింది. మాతృస్వామిక వ్యవస్థలో ఉన్న కన్యాశుల్కం పితృస్వామిక వ్యవస్థలో వరకట్నంగా మారింది. వరకట్న సమస్య ఆడవారినే కాకుండా, కొంత మగవారికి కూడా సమస్యగా మారింది. ఎన్నో సంవత్సరాలకి ముందే ఏర్పడిన వ్యవస్థకు, వారు తలొగ్గారు. పురుషుడు కట్నం తీసుకోకపోవడం లోపంగాను, తల్లిదండ్రులు పెట్టిన ఖర్చును, కట్నం రూపంలో పురుషుడికి నిబంధనలు విధించారు. కన్యాశుల్కం వల్ల బాల్య వివాహాలు ఎక్కువగా జరిగాయి. వరకట్నం వల్ల డబ్బులు లేని స్త్రీలు అవివా  తలుగా మిగిలిపొయారు.

- వ్యవస్థలో హక్కులను తెలుసుకున్న పితృస్వామ్య వ్యవస్థలోని పురుషులు కట్నాన్ని స్త్రీల ఆస్తి హక్కు కింద రాబట్టడానికి తెలివి మీరారు.
- వివాహ వ్యవస్థలో సంతానం విషయంలో స్త్రీ పాత్ర. పిల్లలను కనియిచ్చే యంత్రం.
- వివాహ వ్యవస్థలో స్త్రీ చదువు పెళ్ళికోసం అయితే, పురుషుడి చదువు పెళ్ళిలోని కట్నం ధర ఎక్కువ పలకడం కోసం. పెళ్ళి వ్యవస్థ క్రమంగా వ్యాపార వ్యవస్థగా మారింది అనడానికి కట్నం నిదర్శనం.
- స్వాతంత్ర్యానికి పూర్వం బాల్యవివాహాలు ఎక్కువగా జరిగాయి. ఆ వివాహాలు రజస్వలకు ముందే జరిగేవి. బాల్య వివాహాల వల్ల బాల వితంతువులు పెరిగారు. స్వాతంత్ర్యానంతరం చట్టాల నిర్మాణం ప్రజలలో కలిగిన అవగాహన పెరుగుతూ 20 శతాబ్దం నాటికి క్రమంగా తగ్గాయి.
- స్త్రీల పట్ల కఠినంగా అమలు చేయబడిన ఏక వివాహ పద్ధతి వల్ల భర్తకే పరిమితం అయి, అతడు ఎలాంటి వాడైన అతని నుంచి చట్టపరంగా విడాకులు తీసుకోలేదు. సమాజంలో విడాకులు తీసుకోవటం తప్పుగా చూపబడింది.
- 19 వ శతాబ్దం నుంచి బహు వివాహాలు కనిపిస్తాయి. 20 వ శతాబ్దం తరువాత కూడా బహు వివాహాలు వున్నాయి.
- ఆధునిక తరంలోని యువత నూతన వివాహ పద్దతులైన ఆదర్శ వివాహం, సహజీవనం, ఆడంబరం లేని రిజిష్టార్ పెళ్ళి చేసుకోవటానికి మొగ్గు చూపుతున్నారు.
- వివాహ వ్యవస్థలో వచ్చిన అతిపెద్ద పరిణామం స్వలింగ వివాహాలు. సమాజం, ప్రభుత్వ వీటిని అంగీకరించపోయినా 1990 నుంచి ఉన్నాయి. తెలుగు కథా సాహిత్యంలో 2009 నుంచి కనిపిస్తున్నాయి.

భవిష్యతులో తెలుగు కథా సాహిత్యంలోని వివాహ వ్యవస్థపై పరిశోధన ఇంకా చేయాల్సిన అంశాలు

1. తెలుగు కథా సాహిత్యం – వివాహ వ్యవస్థలో పురుషుని పాత్ర
2. తెలుగు కథా సాహిత్యం– స్వలింగ వివాహాలు

*****

# ఉపయుక్త గ్రంథసూచి

# ఉపయుక్త గ్రంథ సూచిక

**ప్రాథమిక ఆకరాలు (primary source)**


1. అశ్విని(కల్లూరి కామేశ్వరి దేవి),2002. నవతరం కథలు.హైదరాబాద్: శ్రీ బాలాజీ ఆర్ట్ ప్రింటర్స్.
2. ఓల్గా, 2007. మృణ్మయనాదం కథలు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. హైదరాబాద్
3. కల్పన రెంటాల, 2021. “అయిదో గోడ” హైదరాబాద్: ఛాయా పబ్లికేషన్స్.
4. గీతంజాలి, 2022. “పహెచాన్ భారతీయ ముస్లిం సమాజం – ముస్లిం స్త్రీల అస్తిత్వ పోరాట కథలు” హైదరబాద్: వెన్నెల – గీత ప్రచురణల.
5. ఛాయదేవి అబ్బూరి,2002.తనమార్గం. హైదరబాద్: లిఖితప్రెస్.
6. జానకిబాల, ఇంద్రగంటి. 2013. జానకిబాల కథలు. అనల్ప ప్రచురణలు. సికింద్రాబాదు.
7. తులసి చాగంటి, 1988. “తులసి కథలు”. హైదరాబాద్: విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్.
8. పుష్పాదేవి కోపూరి, 2007. “మరో కోణం” హైదరాబాద్: విశాలాంధ్ర బుక్ హౌస్.
9. ప్రభావతి వాసా, 1985. “న్యాయం గుడ్డిది” హైదరాబాద్: హైదరబాద్ బుక్ ట్రస్ట్
10. బిట్టూ కె.ఆర్. వరలక్ష్మి పి (అ),2023.రెయిన్ బో లైంగిక వైవిధ్యాలు.హైదరాబాద్: విరసం ప్రచురణ.
11. భరత్(అను).2012.ప్రేమ పెళ్ళి ఏది కావాలి.సికింద్రబాద్:ధ్యాన జ్యోతి పబ్లికేషన్స్.
12. భార్గవి రావు(సంక), 2000.“నూరేళ్ల పంట రచయిత్రుల కథా సంకలనం” హైదరాబాద్: ప్రిసం బుక్స్ ప్రైవేట్ లిమిటెడ్.
13. మాలతి నిడదవోలు, నిజానికి ఫెమినిజానికి మధ్య, బి. ఎస్. ఆర్ ఫౌండేషన్. విజయవాడ.
14. రజిత అనిశెట్టి (సంపా). 2017.తెలంగాణ రచయిత్రుల కథలు. హైదరబాద్. నవచేతన పబ్లిషింగ్ హౌస్.
15. రజిత అనిసెట్టి (సం), 2017. శతాధిక రచనల సమాహారం తెలంగాణ రచయిత్రుల కథలు సంపా: నవచేతన పబ్లిషింగ్ హౌస్
16. రాధిక, 2001. నలుగురు కలిసి నవ్వే వేళ. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. హైదరాబాద్.
17. రాసాని వి.ఆర్(సం) నరెంద్ర మధురాంతకం, 2006. “కథావార్షిక 2005” తిరుపతి: మధురాంతకం రాజరాం సాహిత్య సంస్థ.
18. రుక్మిణి నల్లూరి, 2000. “గీతలకావల కథలు” గుంటూరు: విప్లవ రచయితల సంఘం.

19. లక్ష్మి స్వర్ణప్రభాత, 2012. "కొత్త కథ చెప్పవూ?" విజయవాడ: శ్రీ శ్రీ ప్రింటర్స్.
20. లక్ష్మిపతి విరియాల, తులసి చాగంటి, 2014. "తెలుగు కథకు తూర్పు దిక్కు ఉత్తరాంధ్ర కథలు". హైదరాబాద్: విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్.
21. లక్ష్మీ నారాయణ, పెనుగొండ. 2013. గుంటూరు కథలు. గుంటూరు: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం.
22. లక్ష్మీనారాయణ, కె. 2007. స్త్రీల కథలు – 5. రమా పబ్లికేషన్స్. అనంతపురం.
23. లలిత వకులభరణం,2012.జీగినీ వ్యవస్థ.హైదరాబాద్:విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
24. వసుంధర, 2003. చిరునవ్వు వెల ఎంత?... నూట పదహార్లు. హైదరబాద్: వాహిని బుక్ ట్రస్ట్.
25. విజయ బండారు,జ్యోతి పి.2023. స్వయంసిద్ధ. హైదరాబాదు:హస్మిత ప్రచురణలు.
26. విజయలక్ష్మి, ఆలూరి. 2005. జ్వలిత. కాకినాడ: విజయ సమీర పబ్లికేషన్స్.
27. వెంకటయ్యా తవ్వా(సంపా).2015.రాయలసీమ తొలితరం కథలు.కడప: అక్షర దీపిక పబ్లికేషన్స్.
28. వేణుగోపాలరావు పెమ్మరాజు, చిట్టెన్ రాజు వంగూరి(సంపా).2010. అమెరికా తెలుగు కథానిక (పదకొండవ సంకలనం).హైదరబాద్: వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా.
29. శంకరరావు ఎలికట్టే(సంక), 2011. "నల్లగొండ కథలు". నల్లగొండ: నోముల సాహిత్య సమితి.
30. శిలాలోలిత. 1999. పంజరాన్ని నేనే పక్షిని నేనే. హైదరబాద్: సువర్ణ పబ్లికేషన్స్
31. సరస్వతి దేవి ఇల్లిందుల.1975.భారతనారి నాడూ–నేడూ.సికింద్రబాద్: యువభారతి సాహితి సాంస్కృతిక సంస్థ.
32. సీత, పురాణం. 2006. ఇల్లాలి ముచ్చట్లు. హైదరాబాద్: నవోదయ పబ్లికేషన్స్.
33. సుజాతరెడ్డి ముదిగంటి, 1998. "విసుర్రాయి" హనుమకొండ: తెలంగాణ సాహితి సమితి.
34. సుబ్బమ్మ, మాల్లాది. 1983. మాతృత్వనికి మరో ముడి. ప్రజాస్వామ్య ప్రచురణలు (ప్రై)లిమిటెడ్. హైదరాబాద్.
35. స్కైబాబ, 2018. "వతన్ ముస్లిం కథలు". హైదరబాద్: అనుపమ ప్రింటర్స్.

**ద్వితీయ ఆకరాలు (secondary sourse)**


1. 2012. పవిత్ర బైబిల్ గ్రంథం.గుంటూరు: ఎ పి బి సి బైబిల్ కమిషన్.
2. ఆనందలక్ష్మి సి, 1979. “తెలుగు నవలల్లో కుటుంబ జీవన చిత్రణము” విజయవాడ: నవజ్యోతి పబ్లికేషన్స్.
3. ఇందిర.(అ). 2002. ‘స్త్రీ విముక్తి కోసం’. అనంతపురం. మంత్ర పబ్లికేషన్స్.
4. ఉమా చక్రవర్తి, 2010. మహిళ దృక్కోణంలో కులం లింగ వివక్ష. హైదరాబాద్: ప్రజాశక్తి బుక్ హౌస్.
5. ఐలయ్య, కంచ. 2000. ‘నేను హిందువు నెట్లయిత?. హైదరాబాద్: హైదరాబాద్ బుక్ ట్రస్ట్.
6. ఐలయ్య, కంచె. 2000. నేను హిందువునెట్లయిత?. హైదరబాద్: హైదరబాద్ బుక్ ట్రస్ట్.
7. ఓల్గా, 1994. ‘నూరెళ్ళ చలం’. హైదరబాద్: విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్.
8. ఓల్గా, కన్నబిరాన్ వసంత, కన్నాభిరాన్ కల్పనా(సం), 2001.“మహిళావరణం(womanscape)” సికింద్రబాద్, అస్మిత రీసోర్స్ సెంటర్ ఫర్ వుమెన్.
9. కనకముఖర్జి, 1993. భారతదేశంలో స్త్రీ విముక్తి. విజయవాడ: ప్రజాశక్తి బుక్ హౌస్.
10. కృష్ణరావు వాసిరెడ్డి, 1989. మహిళాభ్యుదయోద్యమ వాఙ్మయ పరిచయం. హన్మకొండ: చరణ్ పబ్లికేషన్స్.
11. కృష్ణరావు, వాసిరెడ్డి. 1989. మహిళాభ్యుదయోద్యమ వాఙ్మయ పరిచయం (పరిశోధన వ్యాసం). హన్మకొండ: చరణ పబ్లికేషన్స్.
12. కృష్ణారావు, వాసిరెడ్డి. 1989. ‘మహిళాభ్యుదయోద్యమ వాఙ్మయ పరిచయం’. హన్మకొండ. చరణ్ పబ్లికేషన్స్.
13. కోమల వెనిగళ్ళ(అ),2008. “అయాన్ హిర్సి అలి మత పంజరంలో కన్య” హైదరాబాద్: శాస్త్రీయ పరిశోధనా కేంద్రం.
14. గాంధీ, అనురాధ. 2011. స్త్రీవాద ఉద్యమంలో తాత్విక ధోరణులు. హైదరాబాద్: విప్లవ రచయితల సంఘం.
15. చంద్రశేఖర్. డి(అ) లక్ష్మినరసు పి. 2009. బుద్ధ ధర్మ సారం: హైదరబాద్: పీకాక్ క్లాసికల్స్.

16. చక్రవర్తి, ఉమా. 2010. 'మహిళ దృక్కోణంలో కులము– లింగ వివక్ష'. హైదరాబాద్: ప్రజాశక్తి బుక్ హౌస్.
17. చలం,1991. 'స్త్రీ'. విజయవాడ. స్వీట్ హోమ్ పబ్లికేషన్స్.
18. జ్యోతిరాణి తోట, 2014. సమ్మిళిత వృద్ధి – మహిళలు రాజకీయార్థిక నేపథ్యం. విజయవాడ: స్త్రీ విముక్తి ప్రచురణ.
19. జ్యోతిరాణి తోట, కాత్యాయనీ విద్మహే, రాములు బుర్ర, గిరిజారాణి హజారి, 2005. స్వాతంత్ర్యానంతర భారతదేశం స్త్రీల స్థితీ గతీ. వరంగల్లు: స్త్రీ జనాభ్యుదయ అధ్యయన సంస్థ.
20. తన్వీర్, తహీరా. 2006. ముస్లిం మహిళ. హైదరబాద్: ఇస్లామిక్ రిసోర్స్ సెంటర్.
21. ధర్మరావు తాపి, 1977. 'పెళ్ళి దాని పుట్టుపూర్వోత్తరాలు'. విజయవాడ: విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్.
22. నోరి శ్రీనాథ వెంకట సోమయాజులు. మన వివాహ వ్యవస్థ. చెన్నై: శ్రీరామ కృష్ణ తపోవనం.
23. పద్మరావు, కత్తి. 2018. భారతీయ సంస్కృతిలో స్త్రీ. గుంటూరు జిల్లా: లోకాయత ప్రచురణలు.
24. ప్రభావతి వాసా, 2003. "సిలకమ్మ". హైదరబాద్. వాసా ప్రచురణలు.
25. బలరామమూర్తి, ఏటుకూరు. 2000. 'చలం–స్త్రీ వాదం'. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
26. భారతి, ముక్తేవి. 1994. ముక్తేవి భారతి కథలు. హైదరాబాద్: ముక్తేవి ప్రచురణలు.
27. మనోహర్ తాళ్లపల్లి,2016.మాదిగల సంక్షిప్త చరిత్ర:హైదరాబాద్:ప్రాగ్మ పబ్లికేషన్స్
28. మూర్తి ఎస్.ఎ. 1986. " వ్యవహార దర్శిని" హైదరాబాద్: దేశ సేవ ప్రచురణలు.
29. మూర్తి, డి.బి.ఎస్.ఆర్.సి.హెచ్. 2010. 'సమాజ పరిణామంలో స్త్రీ'. హైదరాబాద్: ప్రజాశక్తి బుక్ హౌస్.
30. యన్.కె. బోస్(అ), 1969, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, నేషనల్ బుక్ ట్రస్ట్
31. రంగనాయకమ్మ, 1988. 'కట్నం హత్యల్ని ఆపలేమా'. విజయవాడ. స్వీట్ హోమ్ పబ్లికేషన్స్.

32. రంగానాయకమ్మ, 1990. 'అసమానత్వం'లోనుంచి అసమానత్వంలోకి!'. విజయవాడ. స్వీట్ హోమ్ పబ్లికేషన్స్.
33. రఘునాథచార్య, ఎస్.బి. 1985. 'సప్తపది'. తిరుపతి. హిందు ధర్మ రక్షణ సంస్థ.
34. రజని ఎన్, 2007. "తొలితరం తెలుగు కథా రచయితలు స్త్రీ సమస్యల చిత్రణ" హైదరబాద్: సహచర బుక్ మార్క్.
35. రాజమ్ కృష్ణన్, 1978. 'నవ జీవన వైతలికులు'. విజయవాడ. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
36. రాజేంద్రన్, దుర్గా. 2013. 'నవ్య దీపిక'. హైదరాబాద్. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
37. రాజేశ్వరరావు, చింతల. 1988. 'ఆంధ్రప్రదేశ్‌లోని పెరిక కులం వారి సాంఘిక-సాంస్కృతిక జీవన సమీక్ష'. గూంటురు. పద్మ జ్యోతి పబ్లికేషన్స్.
38. రాజేశ్వరి, 1992. తెలుగు నవలల్లో వరకట్న సమస్య చిత్రణ. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. హైదరాబాద్.
39. రామమోహనరావు మహిధరా. 1975. "ఏంగెల్స్ కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగాల పుట్టుక" విజయవాడ: విశాలాంధ్ర పబ్లికేషన్స్.
40. రాహుల్ సాంకృత్యాయన్, 2012. మానవ సమాజం. హైదరాబాద్: ప్రజాశక్తి బుక్ హౌస్.
41. రోహిణిప్రసాద్, కొడవటిగంటి. 2011. మనుషులు చేసిన దేవుళ్ళు. హైదరాబాద్: హైదరాబాద్ బుక్ ట్రస్ట్.
42. విక్రమ్, 1997. " వనిత- వర్తమానం" హైదరాబాద్: ముద్రికా గ్రాఫిక్స్.
43. విద్మహే, కాత్యాయని విద్మహే. 2012. 'స్త్రీ వాదం'. హైదరాబాద్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.
44. శ్రీదేవి కె,(సంపా), 2015 " ఈతరం కోసం కథా స్రవంతి ఓల్గా కథలు" గూంటురు జిల్ల: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం.
45. శ్రీదేవి, కిన్నెర. 2019. 'ఫెమినిస్ట్ అంబేద్కర్ సమాజం—మహిళలపై అంబేద్కర్'. హైదరాబాద్: హైదరాబాద్ బుక్ ట్రస్ట్.
46. శ్రీదేవి, కిన్నెర. 2017. 'కథ విమర్శ, విశ్లేషణ'. విజయవాడ: ప్రజాశక్తి బుక్ హౌస్.

47. శ్రీదేవి, కె. 2011. 'స్త్రీ వాద తాత్వికత – ఓల్గా సాహిత్యం'. ఆంధ్రప్రదేశ్: సంహిత పబ్లికేషన్స్.

48. సరస్వతిదేవి ఇల్లిందుల, 1975. "భారతనారి నాడు–నేడు." సికింద్రాబాద్: సాహిత్య సాంస్కృతిక సంస్థ.

49. సర్వోత్తమరావు, 1990. ప్రాచీనాంధ్ర కవయిత్రుల స్త్రీ స్వభావ చిత్రణ. కర్నూలు: విద్యార్థి మిత్ర ప్రచురణలు.

50. సీతారత్నం, ఎ. 2007. స్త్రీవాద కథలు స్త్రీల జీవిత చిత్రణ. విశాఖపట్నం: వెలుగు సాహితి సాంస్కృతిక సంస్థ.

51. సుబ్బమ్మ మల్లాది, 1983. "భావ వాహిని (హేతువాద వ్యాసాలు)". హైదరాబాద్: ప్రజాస్వామ్య ప్రచురణలు [ప్రై] లిమిటెడ్.

52. సుబ్బమ్మ మల్లాది, 1988. "స్త్రీ విముక్తి నూతన సిద్దంతం". హైదరాబాద్: మల్లాది పబ్లికేషన్స్.

53. సుబ్బమ్మ మల్లాది, 1992. స్వాతంత్ర్యానంతర స్త్రీల చైతన్యం. హైదరాబాద్. స్త్రీ విమోచన శిక్షణా కేంద్రం.

54. సుబ్బమ్మ, మాల్లది. 1983. 'మహిళ అభ్యుదయం'. హైదరాబాద్. ప్రజాస్వామ్య ప్రచురణలు.

55. సుబ్బమ్మ, మాల్లది. 1988. 'వనితాలోకం'. హైదరాబాద్. వనిత ట్రస్ట్.

**ఆంగ్ల గ్రంథాలు**

1. Anindita Majumdar, 2017. transnational commercial surrogacy. New delhi: Oxford university press.
2. France Winddance Twine, 2015. OUTSOURCING THE WOMB Race, Class, and Gestational Surrogacy in a Global Market. New York: Third Avenue.
3. Hugh stevens, 2010. The Cambridge companion to Gay and Lesbian writing, Cambridge university press: London
4. Jaya sagade.2005. child marriage in India, socio – legal Human Rights dimensions. Delhi: oxford university press.
5. Puspa Parmar,2002. a comparative study of couples from the point of view of adjustment problems of love marriage and arranged marriage. Gujarat university. Guide by jotwani, Jagadish.
6. Ulrich H. Reicherd.2014.Monogamy.germanay:Cambridge university press.

*****

# అనుబంధం: 1: ఇంటర్వ్యూలు

# అనుబంధం-1: ఇంటర్వ్యూలు

## 1. ట్రాన్స్ వుమెన్

1. మీ గురించి క్లుప్తంగా వివరించగలరు? అలాగే మీ కుటుంబ నేపథ్యాన్ని కూడా చెప్పండి.

నా పేరు శ్రీవల్లి. నేను ట్రాన్స్ జెండర్‌ని. మాది మధ్యతరగతికి చెందిన కుటుంబం. మేము ఉండేది తెలంగాణలోని ఖమ్మం. మా ఇంట్లో నేను అమ్మ నాన్న, నాకు ఒక అక్క మరియు అన్న ఉన్నారు. నాన్న వ్యవసాయం చేస్తారు. నేనేమి ఎక్కువగా చదువుకోలేదు. ఇంటర్‌లోనే మధ్యలో చదువు ఆపేశాను.

2. మీ యొక్క సెక్స్‌వాలిటి గురించి మీకు ఏ వయసులో అవగాహన కలిగింది?

నాకు 14 ఏళ్ళ వయసులో నాలో కలుగుతున్న మార్పులను గుర్తించగలిగాను. ఇంట్లో వాళ్ళు పది పూర్తి కాగానే, చదవమని ఇంటరు జాయిన్ చేసారు. నేను మధ్యలోనే ఆపేసి కుటుంబానికి దూరంగా వెళ్ళిపోయాను.

3. మీ సెక్స్‌వాలిటి గురించి మొదటిసారి మీ కుటుంబ సభ్యులతో పంచుకున్నప్పుడు, వారి యొక్క స్పందన ఎలా ఉంది?

నా గురించి నేను ఎక్కడా చెప్పుకోలేదు. మా కుటుంబంలో నేను నా సెక్స్‌వాలిటి గురించి చెబితే ఎలా స్పందిస్తారోనని చెప్పలేదు. మా కుటుంబానికి భయపడి 5 నుంచి 6 సంవత్సరాలు దూరంగా ఉన్నాను.

4. మీ గురించి స్నేహితులకిగాని, బంధువులకిగాని తెలిపినప్పుడు, వారు మిమ్మల్ని ఎలా చూశారు?

నేను నా స్నేహితులతో పంచుకుందాం అనుకున్నా. వాళ్ళు నెగిటివ్‌గా రియాక్ట్ అవుతారేమో, అలానే ఇవన్ని నీకు అవసరమా? అబ్బాయిలాగానే ఉండిపోవచ్చుగా. నీ నడక ఏంటి ఇలా ఉందని, నీ మాట ఆడవాళ్ళలా ఉంది. నువ్వు ఎందుకని ఎక్కువగా ఆడవాళ్ళతోనే

ఉంటున్నావు, ఆడవాళ్ళ లక్షణాలు ఉన్నాయని నన్ను హేళన చేశారు. అందుకే నేను నా స్నేహితులతో కూడా చెప్పలేదు.

**5. మీరు ఇంట్లో నుంచి బయటికి వచ్చాక జీవనం కొనసాగించడానికి ఏమి చేసారు? ఎక్కడ ఉన్నారు?**

మా ట్రాన్స్ జెండర్స్ అందరికి ఒక కమ్యూనిటి ఉంటది. అందులోని పెద్దవాళ్ళ దగ్గర నేను ట్రాన్స్ జెండర్‌ని అని చెప్పుకొని, వాళ్ళు నాలాంటి వాళ్ళే కాబట్టి నేను ఎందుకోసం వచ్చానో అర్థమయిపోంది. కమ్యూనిటీలో నన్ను జాయిన్ చేయించుకున్నారు.

**6. ఆపరేషన్ చేయించుకోవాలని ఎప్పుడు నిర్ణయించుకున్నారు? ఆపరేషన్ చేయించుకోవడానికి కమ్యూనిటీలోగాని, బయటి వ్యక్తులు ఎవ్వరైనా బలవంత పెట్టారా? స్వంత నిర్ణయమా?**

9, 10వ తరగతులలో నేను ట్రాన్స్ జెండరుగా మారాలని నిర్ణయించుకున్నాను. 17 సంవత్సరాల మధ్య నేను ట్రాన్స్ జెండరుగా మారిపోయాను. నాకు నేను స్వంతంగా నిర్ణయించుకున్నాను. ఒక అబ్బాయిలాగా ఉండి అమ్మాయిలా ప్రవర్తిస్తే బాగుండదు. అబ్బాయి, అమ్మాయిలా చీర కట్టుకొని, లిప్‌స్టిక్ వేసుకుని తిరిగితే సోసైటి ఒప్పుకోదు. ఇవన్ని దృష్టిలో పెట్టుకొని, అలానే స్వయంగా నాకు అమ్మాయిలా ఉండటం ఇష్టం కాబట్టి అమ్మాయిలా మారిపోయాను. ఎవ్వరు ఎవ్వరికి ఈ విధంగా మారు అని చెప్పరు. మన మనసులో ఉంటేనే మారుతాం.

**7. ఆపరేషన్ (హార్మోన్ల థెరపీ, లింగ మార్పిడి) ఖర్చుతో కూడుకున్న పని, ఆర్థిక ఇబ్బందులను ఎలా ఎదుర్కొన్నారు. ఆపరేషన్ విషయంలో మీ కుటుంబ సహకారం ఉందా?**

ఆపరేషన్ చేయించుకోవటానికి కష్టపడ్డాను. అందుకోసం భిక్షాటన, సెక్స్ వర్కు చేసి డబ్బు సంపాదించాను. ఆ వచ్చిన డబ్బుతో దాచుకొని చేయించుకున్నాను. డబ్బులు ఇలా చేయించుకోవడానికి ఇవ్వరు. ఎవ్వరికి వారు సంపాదించుకొని చేయించుకొవాల్సిందే.

8. మీరు ఆర్థిక పరిస్థితులను ఎలా ఎదుర్కొన్నారు?

మాలో చాలామంది చిన్న వయసులోనే బయటికి వచ్చినవాళ్లే. చదువుకున్న వాళ్ళు తక్కువ. మాకు ఎలాంటి ఉద్యోగాలు ఇచ్చేవారు కాదు. షాప్‌లలో కూడా పని అడిగినా ఇచ్చేవారు కాదు. ప్రభుత్వాలు కూడా ఇప్పుడిప్పుడు కొంత పట్టించుకుంటున్నాయి.

9. ఆపరేషన్‌కి ముందు మిమ్మల్ని అబ్బాయిగా చూసిన వాళ్ళు, అమ్మాయిగా చూచినప్పుడు, మీ కుటుంబంలో వారు ఎలా స్పందించారు?

మా ఇంట్లో వాళ్ళు నన్ను ఎవ్వరు అంగీకరించలేదు. అక్క పెళ్ళి ఉందని ఇంటికి పిలిచి నా జుట్టు మొత్తం కత్తిరించారు. నాన్న నన్ను మంచానికి కట్టి కొట్టారు. ఇలాంటివి నేను చాలా ఫేస్ చేశాను. సంవత్సరాలు గడుస్తున్న కొద్ది, వాళ్ళు కొంత అర్థం చేసుకున్నారు. హైదరాబాదులో ఉంటూ అప్పుడప్పుడు ఇంటికి వెళ్ళి వస్తుండేదాన్ని.

నా స్నేహితులు నన్ను హేళన చేసేవారు. నువ్వు ఏంట్రా ఇలా మారిపొయ్యావు. వాళ్ళు అర్థం చేసుకొవడానికి సమయం పట్టింది. వాళ్ళు ఇప్పుడు నువ్వు అమ్మాయిలానే చాలా బాగున్నావు. అబ్బాయిలా ఉండి అమ్మాయిలా ప్రవర్తించేటప్పుడు ఎవ్వరు కనీసం పట్టించుకోలేదు. మాట్లాడటానికి కూడ ఇష్టపడలేదు. ఇప్పుడు అందరూ నాతో మాట్లతున్నందుకు సంతోషంగా ఉంది.

10. మీకు పెళ్ళి అయ్యిందా?

నేను పెళ్ళి చేసుకోలేదు. కాని లివింగ్ రిలేషన్ లో ఉన్నాను.

11. మీ భాగస్వామి యొక్క కుటుంబ సభ్యులు, లింగ మార్పిడిపై ఎలా స్పందించారు?

వాళ్లింట్లో నా విషయం తెలిశాక మూడు నెలలు ఆ అబ్బాయిని ఇంటికి రానివ్వలేదు. నాతో మాట్లాడిన తరువాత, నన్ను చూసి ఒప్పుకున్నారు. నువ్వు చూడటానికి అమ్మాయిలానే ఉన్నావు. ఎవ్వరూ గుర్తుపట్టలేరు అని ఒప్పుకున్నారు.

12. మీ లింగ మార్పిడి వలన లైంగిక వేధింపులు ఎదుర్కుంటున్నారా?

నా భర్త ద్వారా అయితే ఎలాంటి ఇబ్బంది లేదు. బయటి వ్యక్తులను నేను ఏమి పట్టించుకోను. లివింగ్‌లో లేనప్పుడు చాలా జరిగాయి. నేను నా భర్త కలిసి ఉన్నప్పటినుంచి అలాంటివి ఏమి లేవు.

13. మీ ఇద్దరికి పిల్లల పట్ల ఉన్న ఆలోచన ఏంటి?

హా ఉంది. పాపను గాని బాబును గాని దత్తత తీసుకోవాలి అనుకుంటున్నాము. నాలుగు సంవత్సరాల తరువాత అలానే ఆర్థికంగా నిలదొక్కుకున్నాక తీసుకుంటాము.

రాజశేఖర్ నుంచి శ్రీవల్లి (ట్రాన్స్ విమెన్)గా మారిన వీరిని స్వలింగ వివా లలో భాగంగా ఇంటర్వ్యూ చేశాను. పరిశోధన గురించి తెలియజేసి ఆమెను సంప్రదించినప్పుడు, సంతోషంగా ఆమె ఇంటర్వ్యూకి ఒప్పుకుంది. పూర్తి విషయాలను నిర్మోహమటంగా పంచుకున్నది. కొన్ని పరిధులు దాటి పంచుకున్న ఆమె కథనంతటిని ఇక్కడ చేర్చలేదు. ప్రశ్నవళికి పరిమితమై ఆమె సమాధానాలు రాశాను.

ఈ ఇంటర్వ్యూ హైదబాదులోని కూకట్‌పల్లిలో తన అపార్ట్‌మెంట్‌లోనే జనవరి23, 2023న ప్రత్యక్షంగా ముఖాముఖి నిర్వహించాను.

*****

# 2. కల్పనా రెంటాల గారి ఇంటర్వ్యూ

తెలుగు రచయిత్రి కల్పనా రెంటాల గారు. ఈమె తొలి కవిత్వ సంపుటి  నేను కనిపించే పదం,  తన్హాయీ అనే నవల మరియు అయిదో గోడ కథల సంపుటి రాశారు. అయిదో గోడలోని LGBTQ సంబంధించిన రెండు కథలు ఉన్నాయి. తెలుగు సాహిత్యంలో సెమ్ సెక్స్ మ్యారేజ్ గురించి కొరుకుపడని విషయంగా ఉంది. ఇది సహజమైన విషయమే అని చెప్పడం నా ఉద్దేశం. అందుకే దీనిపై కథలు రాసిన ఈ రచయిత్రిని ఇంటర్వ్యూ చేశాను. వీరు అమెరికాలో ఉండటం వల్ల ప్రత్యక్షంగా ఇంటర్వ్యూ చేయలేదు. 12-05-2024 తేదిన జీ మెయిల్ ద్వారా ప్రశ్నావళి పంపాను. 13-05-2024 తేదిన నాకు సమాధానాలు పంపారు.

1. మీరు ది కప్లెట్, సంచయనం కథలు రాయడానికి ప్రేరణ ఏమిటి?

LGBTQ వర్గం ఆధునికంగా పుట్టుకొచ్చిన కాన్సెప్ట్ ఏమాత్రం కాదు, చాలామంది అనుకుంటున్నట్లుగా. అయితే ఈ వర్గం పట్ల అవగాహన ఈ మధ్య కాలంలో బాగా ఎక్కువైంది. ఈ వర్గం వారి పట్ల చిన్న చూపు చూడకుండా, వారి సంఘర్షణ ను అర్థం చేసుకునే ప్రయత్నంలో భాగంగా ఈ రెండు కథలు రాశాను.

2. LGBTQ పై మీకు ఎప్పుడు అవగాహన కలిగింది. ఎప్పటినుంచి ఈ అంశాలపై రాయటం మొదలుపెట్టారు?

అమెరికాలో నివసించటం మొదలు పెట్టాక, ఈ వర్గం వారి గురించిన అవగాహన బాగా పెరిగింది. LGBTQ అనేది కేవలం అమెరికా సమాజానికి చెందినది మాత్రమే కాదు. యే జాతి, యే మతం, యే ప్రాతం కూడా ఈ వర్గానికి అతీతం కాదు. అయితే మన భారతీయ సమాజంలో ఈ వర్గం గురించి అవగాహన ఉన్నప్పటికీ, దాన్ని గుర్తించటానికి, గౌరవించటానికి కావాల్సిన పరిస్థితులు పెద్దగా లేవు. డయాస్పోరా సాహిత్యంలో ఎవరూ ఈ LGBTQ వర్గం గురించి ఎలాంటి రచనలు చేయకపోవటం ఓ ప్రధాన లోపంగా అనిపించింది. ఎవరూ రాయటం లేదని విమర్శించే బదులు, నేనే ఎందుకు రాయకూడదు అని ఈ అంశాల మీద కథలు రాశాను.

3. మీ రచనల్లో లైంగిక సంబంధాలపై ఎక్కువ ఫోకస్ చేసినట్టు అనిపించింది. దీనికి ప్రత్యేక కారణాలు ఏమైన ఉన్నాయా?

లైంగిక సంబంధాలు అనటం కన్నా స్త్రీ పురుష అనుబంధాలు అనటం సమంజసమేమో. తెలుగు సాహిత్యంలో మొదటి నుంచీ కూడా ఈ స్త్రీ పురుష సంబంధాలకు పెద్ద పీట వేశారు. వివాహ వ్యవస్థలోని కాంప్లెక్సిటీ కాలానుగతంగా చాలా మార్పులకు గురవుతూ వచ్చింది. కాలంతో పాటు మారుతూ వస్తున్న స్త్రీ పురుష సంబంధ బాంధవ్యాల గురించి లోతైన చర్చలు చేయటం స్త్రీ వాదంతో పాటు మరింత ఎక్కువైంది. నా సాహిత్యం ఎక్కువగా దాని చుట్టూ తిరగటానికి అదే కారణం.

4. తెలుగు కథా సాహిత్యంలో ఇతర సాహిత్యంలో స్వలింగ వివాహాలపై వచ్చినంతగా ఎందుకని రావట్లేదు? కథా రచయిత్రిగా మీ అభిప్రాయం ఏమిటి?

ఈ అభిప్రాయాన్ని అంగీకరించాలంటే తెలుగు సాహిత్యాన్ని, ఇతర భాషా సాహిత్యాలతో బాగా పోల్చి చూడాలి. అలా చూసినప్పుడు కేవలం స్వలింగ సంబంధాలే కాదు, చాలా విషయాల్లో తెలుగు సాహిత్యం మిగతా భాషా సాహిత్యాలతో వెనుకబడి ఉంది. దానికి కారణలేమిటి? అనేది చాలా పెద్ద చర్చ.

5. కథలల్లో LGBTQ లాంటి నూతన అంశాలను అంగీకరించటంలో జెండర్ పాత్ర ఏమైనా పోషిస్తుందా ?

తప్పకుండా. జెండర్ అవగాహన పెరిగాక, LGBTQ ని అంగీకరించటం అనివార్యమైంది. స్త్రీని సెకండ్ సెక్స్‌గా ముద్రవేసి అణచి వేయటాన్ని గుర్తించి ప్రశ్నించటం మొదలయ్యాక, జెండర్ అనేది కేవలం రెండు కాదు, దానికి భిన్నమైన పార్శ్వాలు వున్నాయని గుర్తించి అంగీకరించటం మొదలైందని చెప్పవచ్చు.

6. LGBTQపై రచనలు చెయ్యడంలో మీపై ప్రాంతీయ ప్రభావం ఉందా?

అంటే కేవలం అమెరికాలో ఉండటం వల్ల వీటి గురించి రాయగలగటం అని మీ అభిప్రాయం అయి వుండవచ్చు. ఈ వర్గానికి ఇక్కడ వున్న సామాజిక ఆమోదం (మిగతా దేశాలతో పోలిస్తే) వల్ల నా అవగాహన పెరిగింది. మిగతా వారికన్నా కొంత ముందుగా నేను ఈ విషయాల మీద రచనలు చేయటం సాధ్యపడింది. కానీ తెలుగు సాహిత్యంలో ఇప్పుడు ఈ అంశం మీద మరిన్ని రచనలు వస్తూనే ఉన్నాయి. కాకపోతే ఈ అంశం మీద చేసిన రచనలకు ప్రచురణ అవకాశాల్లో ఇబ్బందులు ఎక్కువయ్యాయి. నేరుగా ఆన్‌లైన్‌లోనో, పుస్తకాలుగానో ప్రచురణకు ఉన్న అవకాశాలు, పత్రికల్లో ప్రచురణకు కొంత తక్కువే అని చెప్పవచ్చు.

7. LGBTQ పై రాయడం వల్ల మీరు ఏమైన సమస్యలు ఎదుర్కున్నారా?

'కప్లెట్'ని ప్రచురించటానికి ఎవరూ ముందుకు రాలేదు. మా సారంగ పత్రికలోనే ప్రచురించాము. అచ్చు అయ్యాక విమర్శలు చాలానే వచ్చాయి. రచయిత్రులు ఏం రాసినా, ముఖ్యంగా సెక్స్‌కి సంబంధించి, వెంటనే వాటిని రాసిన రచయిత్రులకు అంటకట్టడం తెలుగు సాహిత్యంలో అతి సామాన్య విషయం. అది తన్హాయీ విషయంలోనూ, కప్లెట్ విషయంలోనూ జరిగింది. నేను లెస్బియన్ కాబట్టి ఇది రాశాను అన్న దుష్ప్రచారం నా దాకా వచ్చింది. అయితే, నేను అమెరికాలో వుండటం వల్ల నేరుగా యే సమస్యలు ఎదుర్కోలేదు. నేను రాసిన కథల్లో ఇవి రెండు మాత్రమే. అయితే మిగతా కథల గురించి మాట్లాడకుండా, కేవలం నన్ను ఈ రెండు కథలతో గుర్తించటం, LGBTQ రచయిత్రిగా ముద్ర వేయటం తప్పే కాదు అన్యాయం కూడా.

మగవాళ్లు LGBTQ రచనలు చేస్తే గొప్పగా నెత్తిన పెట్టుకొని బహుమతులు ఇచ్చే సాహిత్య సమాజం, ఈ కథలు రాసిన రచయిత్రిని సమాజాన్ని ఇలాంటి రచనల ద్వారా నాశనం చేస్తున్నానని విమర్శించటం ద్వంద నాలుకల ధోరణికి నిదర్శనం.

8. తెలుగు సాహిత్యంలో LGBTQపై ఏ ఏ కోణాలలో ఇంకా రచనలు రావాల్సిన అవసరం ఉందనుకుంటున్నారు?

LGBTQ కి సంబంధించి అతి సాధారణమైన ఓ చిన్న అంశం గురించి మాత్రమే నేను రాశాను. వీరి జీవితాలకు సంబంధించి వున్న అనేక సమస్యలు ఆరోగ్య పరంగా, వృత్తి పరంగా, సమాజ పరంగా, చట్ట పరంగా ఎన్నో అంశాలు వున్నాయి రాయటానికి. అవి రాసే ప్రయత్నంలో వున్నాను. నిజానికి కప్లెట్ నవలగా రాయాలనే ఆలోచనలో నుంచి కథ రాశాను. సమయం వస్తే నవల రాస్తానేమో.

9. మీరు రచనాకాలం ప్రారంభం నుంచి ఇప్పటివరకు వివాహ వ్యవస్థలోని స్త్రీ పాత్రలో గమనించిన మార్పులు?

సాహిత్యంలో స్త్రీ పాత్ర పరిణామంలో చెప్పుకోదగ్గ మార్పులు వచ్చాయి. సమాజంలో కూడా చాలా మార్పులు వచ్చాయి. స్త్రీ వాదం వచ్చాక ఈ మార్పుల గురించి బాగా చర్చ జరిగింది. ఇటీవల ఈ మార్పులు సినిమాల్లో కూడా బాగా కనిపిస్తున్నాయి. స్త్రీల అంశాల మీద సినిమాలు వస్తున్నాయి. వాటికి ఆదరణ కూడా పెరిగింది. పింక్, ది గ్రేట్ ఇండియన్ కిచెన్, తప్పడ్, త్రిభంగ, లా పత్తా

లేడీస్ మచ్చుకు కొన్ని సినిమాలు. ఈ సినిమాల్లో ప్రస్తావించిన అంశాలు సాహిత్యంలో ఎప్పుడో మాట్లాడేసినవి. కానీ అవి సినిమాలుగా వచ్చి ఆదరణకు గురవటం అనేది ఆ అంశాల మీద పెరిగిన అవగాహనకు నిదర్శనంగా చూడవచ్చు.

ఇక నాణేనికి రెండోవైపు చూస్తే, ఒకవైపు స్త్రీల జీవితాల్లో చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. మరోవైపు ఇంకా స్త్రీల వస్త్రధారణ గురించి చర్చలు, స్త్రీలపై పెరుగుతున్న లైంగిక దాడులు గమనించినప్పుడు మార్పు ఎంతమేరకు వచ్చింది అనే విషయం మీద కొంత నిరాశ కలుగుతుంది. మనిషి/ మానవి ఆశాజీవి. స్త్రీ పురుష సమాన సమాజం ఏదో ఒకరోజు వస్తుందన్న ఆశతోనే ఈ ప్రయాణం.

*****

# అనుబంధం: 2- పరిశోధనకు తీసుకున్న కథలు

# అనుబంధం-2

## పరిశోధనకు తీసుకున్న కథలు

❖ ఏ సర్టిఫికేట్–కె రామలక్ష్మి, 1978, జ్యోతి పత్రిక.

❖ ఏరుదాటిన అమ్మ–కె. రామలక్ష్మి, 1986, ఆంధ్ర భూమి

❖ మనీ'షి'– కృష్ణప్రియ, 1991–ఆంధ్రభూమి.

❖ **స్వయం వరం**—పి లీల (పుట:87–107)

**నాకీ జీవితం వద్దు!**– ఉమబాల ( పుట:110–121)

**ప్రేమ చచ్చిపోయింది** — పద్మావతి( పుట:147–154)

–లక్ష్మీ నారాయణ, కె. 2007. స్త్రీల కథలు–5. (1901– 1980). అనంతపురం: రమా పబ్లికేషన్స్.

❖ **అన్నయ్ గారు**—పాటిబండ్ల రజని, (పుట: 47–55)

–రజని, పాటిబండ్ల. 2004. జేబు కథలు. హైదరబాద్: నవోదయ బుక్ హౌస్.

❖ **దృక్కోణాలు**–నిడదవోలు మాలతి, (పుట:15–19)

**నిజానికి ఫెమినిజానికీ మధ్య**– నిడదవోలు మాలతి(పుట:321–331)

–మాలతి, నిడదవోలు. 2005. నిజానికి ఫెమినిజానికి మధ్య. విజయవాడ: బి.ఎస్.ఆర్. ఫౌండేషన్.

❖ **గీతల కావల**—నల్లూరి రుక్మిణి (పుట:68–81)

– ___1997. మన కాలం కథలు. హైదరబాదు: విరసం ప్రచురణ.

❖ **వేణి సంహారం**–ఇంద్రగంటి జానకిబాల (పుట:432:438)

**కల్యాణ వేదిక**– ఇంద్రగంటి జానకీబాల (పుట:441–447)

**కొవ్వొత్తి**– ఇంద్రగంటి జానకీబాల (పుట:540–545)

**జీవన రాజకీయం** – ఇంద్రగంటి జానకిబాల (పుట:557–567)

**మూడో పేజి** — ఇంద్రగంటి జానకీబాల (పుట 592– 598)

**వేయిన్నొకటి**– ఇంద్రగంటి జానకీబాల (పుట 669–676)

**సంసార కాలక్షేపం** – ఇంద్రగంటి జానకీబాల (పుట:731–738)

**తెరమీద బొమ్మ** – ఇంద్రగంటి జానకీబాల (పుట:739–748)

**నిచ్చెన పైకి మెట్లు కిందకి** – ఇంద్రగంటి జానకీబాల (పుట:780–786)
**అపూర్వ ప్రేమ** – ఇంద్రగంటి జానకీబాల (పుట:792– 799)

–జానకీ బాల ఇంద్రగంటి,2013. జానకీ బాల కథలు. సికింద్రబాద్: అనల్ప ప్రచురణలు.

❖ **గురితప్పని అస్త్రం**–అశ్విని (పుట:19–26)
**ఇదో పెళ్ళి చూపు**– అశ్విని (పుట:131–135)

–అశ్విని, 2002. నవతరం కథలు. హైదరబాద్: శ్రీమతి సుశీలా నారాయరెడ్డి ట్రస్ట్.

❖ **అత్తిల్లు**– ఓల్గా (పుట:51—58)

–రాసాని, వి.ఆర్. నరేంద్ర మధురాంతకం(సం). 2005. కథా వార్షిక. తిరుపతి: మధురాంతకం రాజారాం సాహిత్య సంస్థ.

❖ **మాక్కొంచం నమ్మకమివ్వండి** — వి. ప్రతిమ (పుట:15–26)
**అక్క ఈగ** — వి. ప్రతిమ (పుట:71–79)

–ప్రతిమ, వి. 2004. పక్షి వి. ప్రతిమ కథలు. హైదరబాద్: విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్.

❖ **విద్యావతి**– గుడిపూడి యిందుమతి (పుట: 39–44)
**ఈ రాధేనా?** — ఎల్లప్రగడ సీతా కుమారి(పుట: 161–166)

–పాపారావు, జయంతి(సం). 2010. నూరేళ్లు నూరుగు  కథకులు నూరు కథానికలు శతజయంతి సంకలనం. విశాఖపట్నం: జయంతి పాపారావు.

❖ **వేరొక బిడ్డకు కాదా తరుణం?** –పవని నిర్మల ప్రభావతి (పుట: 67–760)

–నిర్మల ప్రభావతి, పవని. 1978. పాలఘాటు పిల్ల. తెనాలి: బృందావన్ పబ్లిషింగ్ హౌస్.

❖ **వడదెబ్బ** — చాగంటి తులసి (పుట:46–55)

–తులసి చాగంటి,1986. తులసి కథలు. హైదరబాద్: విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్.

❖ **గీతలకావల**– నల్లూరి రుక్మిణి (పుట:9–20)
**బిగించి కట్టిన మాటలు** — నల్లూరి రుక్మిణి (43–52)

–రుక్మిణి, నల్లూరి. 2000. గీతలకావల. గుంటూరు: విప్లవ రచయితల సంఘం.

❖ **కనువిప్పు** – మల్లాది సుబ్బమ్మ(పుట:14–18)
**పడగవిప్పిన పదోరోజు**– మల్లాది సుబ్బమ్మ (పుట:41–48)

**పనిక మాలిన ముత్యం** – మల్లాది సుబ్బమ్మ (పుట:109–120)

**మాతృత్వానికి మరొ ముడి** – మల్లాది సుబ్బమ్మ (పుట:154–1629)

–సుబ్బమ్మ మల్లాది,1983. మాతృత్వానికి మరోముడి. హైదరబాద్: ప్రజాస్వామ్య ప్రచురణలు(ప్రై)లిమిటెడ్.

❖ **స్లిపింగ్ పిల్** – కల్పనా రెంటాల ( పుట:61–68)

**ఈస్ట్రోజన్ పిల్** – కల్పనా రెంటాల( పుట:73–78)

**టింక్ ఇన్ టెక్సాస్** – కల్పనా రెంటాల(పుట:85–90)

**ది కప్లేట్** – కల్పనా రెంటాల (పుట:113–126)

**సంచయనం**– కల్పనా రెంటాల (పుట:127:136)

–కల్పాన రెంటాల,2021. అయిదో గోడ. హైదరబాదు: ఛాయా పబ్లికేషన్స్.

❖ **ఔలద్** – గీతాంజలి (పుట:52–58)

**పహెచాన్** – గీతాంజలి (పుట: 163–175)

**పడ్ నా యా మర్ నా** – గీతాంజలి (పుట: 176–186)

–గీతంజాలి(భారతి). 2022. పహెచన్ భారతీయ ముస్లిం సమాజం– ముస్లిం స్త్రీల అస్తిత్వ పోరాట కథలు. హైదరబాదు: వెన్నెల –గీత ప్రచురణలు.

❖ **సండాస్** – షాజహానా ( పుట:51–52)

**ఖతీజా గఫూరి** (దాదీమా చెప్పిన ఖిస్సా) – షాజహానా (పుట:53–64)

షాజహానా. 2016. లద్దాఫ్ని ముస్లిం స్త్రీ కథలు. హైదరబాదు: అనుపమ ప్రింటర్స్.

❖ **ఖులా** – రుబీనా పర్వీన్ (పుట75–82)

షాజహానా. 2021. మొహర్. హైదరబాద: నవొదయ బుకు హౌస్.

❖ **గర్భస్రావం** – కొండేపూడి నిర్మల ( పుట:72–79)

– నిర్మల, కొండేపూడి. 2018. ఏచటికి పోతావీ రాత్రి?. విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్.

❖ **పెళ్లాన్ని ప్రేమిస్తా**–ఆదిమధ్యం రమణమ్మ (పుట:187–196)

**ఆన్ లైన్ పెళ్ళి** – కీర్తిప్రియ (పుట:319:327)

–తులసి చాగంటి, లక్ష్మిపతి విరియాల,2014. తెలుగు కథలు తూర్పు దిక్కు ఉత్తరాంధ్ర కథలు. హైదరబాద్: విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్.

❖ **అనుభవం**– స్వర్ణ ప్రభాత లక్ష్మి (పుట:14–23)

**మార్పు** – స్వర్ణ ప్రభాత లక్ష్మి (పుట:133–140)

– స్వర్ణ ప్రభాతలక్ష్మి,2012. కొత్త కథ చెప్పవూ?. విజయవాడ: శ్రీశ్రీ ప్రింటర్స్.

❖ **నలుగురు కలిసి నవ్వే వేళ**– నోరి రాధిక (పుట:1–17)

**అమ్మాయిలు జాగ్రత్త**– నోరి రాధిక (పుట:40–47)

**తప్పటడుగు** – నోరి రాధిక (పుట:136–139)

**వంచన**– నోరి రాధిక (పుట:179–182)

**ఏ కులము నీదంటే** (పుట:197–198)

–రాధిక. 2001. నలుగురు కలిసి నవ్వే వేళ!. హైదరబాదు: విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్.

❖ **ముక్త –** కుప్పిలి పద్మ (పుట: 17–31)

–పద్మ, కుప్పిలి. 2011. ముక్త. విజయవాడ: మాత పబ్లికేషన్స్.

❖ **ప్రయాణం –** అబ్బూరి ఛాయాదేవి (పుట:7–49)

**తనమార్గం**– అబ్బూరి ఛాయాదేవి (పుట:209–219)

–ఛాయదేవి, అబ్బూరి. 2002. తన మార్గం. హైదరబాద్: లిఖిత ప్రెస్.

❖ **మాకీ భర్త వద్దు –** ఆలూరి విజయలక్ష్మి (పుట:49–64)

–విజయలక్ష్మి, ఆలూరి. 2005. జ్వలిత. కాకినాడ: విజయ సమీర పబ్లికేషన్స్.

❖ **విసుర్రాయి**– ముదిగంటి సుజాత రెడ్డి(పుట:1–10)

**ధర్మపత్ని**– ముదిగంటి సుజాత రెడ్డి(పుట:94–98)

–సుజాతరెడ్డి ముదిగంటి,1998. విసుర్రాయి. కరింనగర్ జిల్లా: విశాల సాహిత్య అకాడమి

❖ **నాకు ఓ మనసుంది**– వాసా ప్రభావతి ( పుట:96–101)

–ప్రభావతి వాసా,2003. సిలకమ్మ. హైదరబాద్. జయంతి పబ్లికేషన్స్.

❖ **దంపతుల ప్రథమ కలహం –** బండారు అచ్చమాంబ (పుట:17–23)

–శంకర్ రావు ఎలికట్టె(సం),2011.నల్లగొండ కథలు. నల్లగొండ. నోముల సాహిత్య సమితి.

❖ **పగిలిన అద్దం**– రంగనాయకమ్మ (పుట:40–53)

**అందాలరాసి మనసు**– రంగనాయకమ్మ(పుట:75–85)

**విధవలపట్ల కనీస ధర్మం**– రంగనాయకమ్మ(పుట:116–119)

–రంగనాయకమ్మ,1975. అమ్మ. హైదరబాద్: స్వీట్ హోమ్ పబ్లికేషన్స్.

❖ **కథ–జీవితం** – రంగనాయకమ్మ – యువ దీపావళి ప్రత్యేక సంచిక.

*****

# పుస్తకాల్లో ముద్రితమైన పరిశోధన పత్రాల నకలు

RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 21 Issue No. 5 Monthly May 2024 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## కాశీనాథుని నాగేశ్వరరావు



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***
Kolla Sri Krishnarao (Late)

***E-mail :***
bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 21 - Issue : 5 - May 2024 - ISSN No.: 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs.: 15/-**

**EDITORIAL BOARD**

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,***

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
***M.A.(Tel), M.A.(Pol-Sci.)., M.Ed., Ph.D.,***
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**ADVISORY COMMITTEE**

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P
2. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) Ph.D
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu &
Chairman, BOS Philothrophy& Religion Studies,
Andhra University, Visakhapatnam.
7. **Prof. T. Ramaprasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swaruparani,** M.Sc., M.Ed., M.Phil., Ph.D.
Principal,
St Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Prof. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.

# Contents (విషయ సూచిక)

| | | | |
|---|---|---|---|
| 1. | గిరిజన సాహిత్యం - కళలు | - డా॥. బి. చక్రవర్తి | 8 |
| 2. | మానవ సంబంధాల సంఘర్షణ 'ఆసు' | - డా॥. మహమ్మద్ హసేన | 12 |
| 3. | నర్మద నది పుష్కర మహాత్మ్యము | - డా॥. పడాల జగన్నాథరావు | 15 |
| 4. | పాటల బాటసారి 'గోరటి వెంకన్న' | - డా॥. బోయిన్‌పల్లి ప్రభాకర్ | 18 |
| 5. | హోళీ పండుగ చారిత్రక నేపథ్యం | - డా॥. లక్ష్మణ్ నాయక్ బానోత్ | 21 |
| 6. | బి.ఎస్ రాములు చూపు నవల - సామాజిక అంశాలు | - రాజు మోరె | 26 |
| 7. | నీలా జంగయ్య రచనల్లో- దృక్పథానుశీలనం | - బామండ్ల రాజు | 32 |
| 8. | ముకుంద రామారావు అనువాద రచనలు - ఒక పరిశీలన | - నారగోని సైదులు | 38 |
| 9. | రాయలసీమ కథానికల్లో సాంస్కృతికాంశాలు - స్త్రీల భాగస్వామ్యం | - వేలూరు భారతి | 46 |
| 10. | తెలంగాణ సాహిత్యంలో చేనేత వృత్తి కథలు - సామాజికత | - వై. శివకుమార్ | 50 |
| 11. | చింతపల్లి యమున కథల్లో విద్యావిషయక చైతన్యం | - పాలురు త్రినాథ | 56 |
| 12. | ప్రజాకవి కాళోజీపై వల్లంపట్ల రచనలు - ఒక పరిశీలన | - బుర్క ప్రియాంక | 62 |
| 13. | శ్రీశ్రీ సినీ గీతాలు - అభ్యుదయ దృక్పథం | - అంబటి సరిత | 65 |
| 14. | స్త్రీ వాద కవిత్వంలో వివాహ వ్యవస్థ | - కుమ్మరి ఆదిలక్ష్మి | 70 |
| 15. | తెలుగు కవిత్వంలో పోటెత్తిన ప్రవాహం విప్లవ స్త్రీవాదం | - కత్తెరపాక నవీన్ | 73 |
| 16. | జానపద వ్రత గేయాలు - కౌటుంబిక సంస్కృతి | - చేరాల సుధాకర్ | 77 |
| 17. | బంజార సంస్కృతిలో మాయమవుతున్న స్త్రీ రూపం | - భానోతు కవిత | 82 |

# స్త్రీ వాద కవిత్వంలో వివాహ వ్యవస్థ

- కుమ్మరి ఆదిలక్ష్మి, పరిశోధక విద్యార్థి, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

ప్రాచీన సాహిత్యాన్ని పద్యం నడిపిస్తే ఆధునిక సాహిత్యాన్ని కవిత్వం నడిపిస్తుంది. కవిత్వం సృజనాత్మక ప్రక్రియ. ఆ సృజనాత్మకకు జీవిత అనుభవాలు గాయాలు, నొప్పులు అణచివేత, ధిక్కారం వంటివి కలగలిసి కవిత్వం పాయలు పాయలుగా ప్రవహిస్తుంది. ఆ క్రమంలోనే భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, స్త్రీవాద కవిత్వం, దళిత కవిత్వం, బిసి కవిత్వం ఇలా పలు రకాలుగా వివిధ భావజాలలలోకి కాలానుగుణంగా కవిత్వం నిలబడింది. అనేక అస్థిత్వాల మూలాలలోకి కవిత్వం వచ్చి చేరింది. దేని ప్రత్యేకత దానిది. దేని వ్యక్తీకరణ దానిది. దేని నడక దానిదే. ఆప్రత్యేక సృజ నాత్మక వ్యక్తికరణలో స్త్రీవాదం పుట్టింది.పురిటి నొప్పులను కవిత్వంలోకి తీసుకొచ్చింది. స్త్రీ వ్యవస్థ, వివాహ జీవితం, స్త్రీ లోపలి మనోవేదన, బాధ, కట్టుబాట్లు, కన్నీళ్ళు పలు విధాలుగా కవిత్వ అంశాలుగా రూపుదిద్దుకున్నాయి.

స్త్రీ వాద దృక్పథం మూలాలనుపరిశీలన, పరిశోధనతో అధ్యయనం చేసినప్పుడు తెలుగు సాహిత్యంలో స్త్రీ వాదంలో త్రిపురనేని శ్రీనివాస్ సంపాదకత్వంలో వచ్చిన "గురి చూసి పాడే పాట" పుస్తకం మొదటిదిగా చెప్పవచ్చు. ఈ పుస్తకంలో స్త్రీ బాధలను స్త్రీ కవిత్వాన్ని పురుషులు మాత్రమే కాదు స్త్రీలు రాయాలనే ఆలోచనను కదిలిం చారు. స్త్రీలు కవిత్వంవైపు కదలడానికి కారణమైనవాటిలో ఇది ఒకటి కావడం చెప్పుకోదగిన విషయం. దీని కేంద్రంగానే స్వయంగా స్త్రీలు రాసిన కవితలను ఓల్గా, వసంత కన్నభిరామన్ సంపాదకత్వంలో బృహత్ స్త్రీల కవితా సంకలనం " నీలిమేఘాలు 1993 లో భూమిక ట్రస్ట్ ప్రచురించింది.

తెలుగు సాహిత్యంలో స్త్రీల బాధలను, సమస్యలను స్త్రీలు స్వయంగా రాసిన కవితా సంకలనం ఇది. "కవిత్వం చేయవలసినపని మనసు ఖచ్చితంగా ఆలోచింప చేయడం కాదు సత్యంగా అనుభూతి చెందించడం" అని ఆంగ్లకవి ఎఫ్.ఎం. రాబర్ట్ సన్ అంటాడు.(ఆధునిక తెలుగు కవిత్వం తీరుతెన్నులు 2007:11). దీనిని ఆధారంగా కవులైన కవయిత్రులైన వారి జీవితాలలో జరిగిన అను భూతులకు అక్షరాలను జోడించి రాస్తారు.అది నిజ జీవితాన్ని వాస్తవ దృశ్యాలను చదివే పాఠకులను చలించేలా చేస్తాయి.

సమాజంలో స్త్రీ కేంద్రంగా అనేక విషయాలపై కవిత్వం వచ్చింది. చిన్నప్పటి నుండి స్త్రీలను మాట్లాడ నివ్వకపోవడం బాల్య వివాహాలు, మానసిక హింస వంటి అనేక విషయాలను మాట్లాడినప్పటికీ సామాజిక జీవితంలో వివాహం ముఖ్యమైన వ్యవస్థ. సమాజ ఆరోగ్యాన్ని నిలబెట్టేవి స్త్రీ పురుష సంబంధాలలో వివాహ వ్యవస్థ ప్రముఖ పాత్ర వహిస్తాయి. మొదట ఈ వివాహ పద్దతి లేదు. మానవుడు మొదటి దశలో గుంపులు గుంపులుగా ఉండేవారు, ఆ గుంపు కుటుంబంగా మారే కొద్ది జన సంఖ్య తగ్గుతూ వచ్చింది. ఇలా ఆడ మగ వివాహం చేసుకోవటం, పిల్లల్ని కనటం, వారికి వారు నియమాలు నియమించుకోవటం ఈ విధంగా ఏర్పడి ఉండవచ్చు. ఈ వ్యవస్థలో తరాలు మారుతున్న కొద్ది పద్దతుల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఎక్కువగా వివాహాలు కుల పెళ్ళిళ్లు, మత పెళ్ళిళ్ళుగా కనిపిస్తాయి. వివాహం గురించిన, వివాహ వ్యవస్థలో స్త్రీలు ఎదుర్కొన్న వివక్షను కవితలలో ఎవరికి నచ్చిన కోణంలో వారు సమాజాన్ని ప్రశ్నిస్తూ వచ్చారు.

సావిత్రి రాసిన బందిపోట్లు(1984) అనే కవిత పెళ్ళితోనే స్త్రీ తన స్వేచ్ఛను భర్త ఎలా హరిస్తాడో తేల్చి చెప్పిన కవిత. " పెళ్ళంటే పెద్ద శిక్షని! మొగుడంటే స్వేచ్ఛ భక్షకుడని!!(కవితా ఓ కవితా 1994:37).

భార్య యొక్క స్వేచ్ఛని పెళ్ళి అయినప్పటి నుంచి భర్త తినేస్తాడు అని వ్యంగ్యంగా వ్యక్తికరించారు.

ఘంటసాల నిర్మల ఎ కాల్ గర్ల్స్ మోనొలాగ్(1988) లో కాల్ గర్ల్స్ పడుతున్న ఇబ్బందులను కళ్ళకు కట్టినట్లుగా దృశ్యాలు దృశ్యాలుగా కవిత్వీకరించారు. వివాహ వ్యవస్థలో స్త్రీల పరిస్థితి అంతే దయనీయంగా ఉంది. వాళ్ళు ఎక్కువ మందితో శృంగారంలో పాల్గొంటే, భార్య తన జీవనం కోసం ఒక్కరితో/ భర్తతో వ్యభిచారం చేస్తూ రాజి పడుతుందనే విషయాలను చర్చలోకి తీసుకొచ్చారు.

"పావలానించీ పదివేలకైన వరకైనా
కరకు కాసుల్ని కామంతో తుంచగలదాన్ని
కాలాన్ని మౌనంగా తుంచగలదాన్ని"

(ఘంటసాల నిర్మల).

లైంగికంగానే కాదు. స్త్రీ శరీరం వారసత్వం పేరుతో మాంస ముద్దలుగా చూస్తున్నారు. ఆమె శరీరం పిల్లల కోసం ప్రయోగింపబడే ప్రయోగశాల. వీటిని నిరసిస్తూ కొండేపూడి నిర్మల లేబర్ రూమ్ (1989) ఒక గర్భం నుండి బిడ్డ బయటికి రావడానికి, చుట్టు ఉన్న పరిస్థితులను చెబుతూ, ఆ తల్లి పడే నరకయాతనను చెప్పారు. ప్రాణాలు పోయేంత నొప్పిని అనుభవిస్తారని పాటిబండ్ల రజని అబార్షన్ స్టేట్ మెంట్ (1990) చెప్తారు. బిడ్డలు ఒకరి తరువాత ఒకరు కలుగుతారు. ఒక బిడ్డ పెరగక ముందే మరొ బిడ్డని పెంచటానికి సంసిద్ధులై ఉండరు. అందుకే ఆ బిడ్డను చంపుకోలేక వ్యవస్థను తిడుతున్నారు అంటూ పిల్లల్ని చంపుకునే మార్గాలను కనిపెట్టిన వాళ్ళపై ఉమ్మ నీళ్ళతో ఉమ్మేయాలని తన ఆవేశాన్ని కవితలో తెలిపారు. పెట్టుబడి దారి వ్యవస్థలో స్త్రీ శరీరం వ్యాపారంగా ఎలా మారింది. ముఖ్యంగా అద్దె గర్భం వ్యవస్థ ఎవరికి లాభం. "నేటి మన వ్యాపార సంస్కృతిలో కొత్త వ్యాపారం, గర్భం ధరిస్తాం- మీ కోసం గర్భం ధరిస్తాం అంటూ శిలాలోలిత అద్దెకొక గర్భం అనే కవిత రాశారు. (పంజరాన్ని నేనే పక్షిని నేనే 1999:7).

స్త్రీ చుట్టు ఉన్న మత మౌఢ్యం వల్ల పురుషుడి చేత అసమానతలకు గురి అవుతూనే ఉంది. ప్రతీ మతంలోను స్త్రీ హింసకు గురవుతూనే ఉంది. ఆ కోణంలో కవిత్వం రాసిన రచయిత్రులు ఉన్నారు. ఈ క్రమంలో తొలి ముస్లిం స్త్రీవాద రచయిత్రి షాజహానా ముస్లిం మతంలో, కుటుంబంలో కట్టుబాట్లను తన కవితల ద్వారా వ్యక్త పరిచారు.

వాడు - ముసలాడయినా
ముగ్గురు పెళ్లాల్తో ముచ్చట తీర్చుకోవచ్చు
మనం నఖాబ్ ఎత్తితే - 'భూకంపం'!!

(అనార్కలి- షాజహానా).

షాజహానా 1998 లో రాసిన కవిత. ముస్లింలలో బహు భార్యత్వం కనిపిస్తుంది. పురుషుడు ఎన్ని వివాహాలు అయినా చేసుకోవచ్చు. అదే స్త్రీకి కనీస స్వేచ్ఛ లేకపోవడం బాధాకరం. బురఖాలో భాగంగా ముఖానికి కట్టుకునే దాన్ని నఖాబ్ అంటారు. నఖాబ్ ఎత్తి చూస్తే ఏదో భూకంపం వచ్చినట్టు అదిరి పడతారు అని రచయిత్రి తనలోపలి ఆవేదనను కవిత్వరికరించారు. ముస్లిం స్త్రీల చూట్టు ఉన్న బానిసత్వాన్ని, దుఃఖాన్ని ఎత్తి చూపారు.

నిజంగా నికాహ్ కుర్రే...
షాదీ ఐన్నాటి నుండీ
నేను అతని హవాలా అయిన్నాటినుండీ
ఆకాశమంత నవ్వుని కత్తిరించి
చిరునవ్వుగా మార్చాడు!

వివాహం పేరిట స్త్రీ పట్ల జరుగుతున్న కుట్ర ప్రశ్నించారు. ఆమె నవ్వును కూడ జీర్ణించుకోలేని పితృస్వామ్యం, పురుషుడు చేసిన హింసాత్మక నిషేధాలను కవిత్వంలో చెప్పారు. ఆకాశమంత నవ్వును ఎలా చిరునవ్వుగా మార్చరో చెబుతూ పెళ్ళి అయిన దగ్గర నుంచి స్త్రీకి కాంక్షలు విధిస్తారు. వారు పడుతున్న బాధలు తెలియక జీవితాంతం భరిస్తునే ఉంటారు. ముస్లింలలో తలాఖ్ అనే అనే పద్దతి వాళ్ళ స్త్రీలు కోర్టు చుట్టు తిరిగేవాళ్ళు. ఆ తరువాత ఆ పద్దతిని నిషేధించినప్పటికి ఇప్పటికి మారు మూల ప్రాంతాలలో జరుగుతుంది. వివాహా వ్యవస్థ స్త్రీ స్థితి ఏమి మారలేదు. అదే మానసిక హింస. పితృస్వామ్య

భావజాలం వల్ల భార్యలపై అన్ని రకాల హింస కొన సాగుతూనే ఉంది. కొందరు అలాంటి భర్తలను భరించలేక విడాకులు తీసుకొని ఒంటరిగా మిగిలిపోతున్నారు. అయితే నిజానికి ఆ కాలం నుండి ఇప్పటి దాకా హింస కోణం కొంత మారుతూ వస్తుంది కానీ స్త్రీలపై పురుష అహంకారం కొనసాగుతూనే వుంది. దీనినినేటి కవులు, కవయిత్రులు వివాహ వ్యవస్థ కేంద్రంగా,స్త్రీ కేంద్రంగా అనేక విషయాలను కవిత్వంలోకి తీసుకొచ్చారు. జీవితం తాలూకు అనుభవాలను, బాధలను, హింసలను రికార్డు చేస్తూనే ఉన్నారు.

**ఉపయుక్త గ్రంథ సూచి :**

1. శిలాలోలిత,2006. నారి సారించి. హైదరాబాద్: మాధ్యమం ప్రచురణ.
2. బాపురెడ్డి జె,2007. ఆధునిక తెలుగు కవిత్వం తీరుతెన్నులు. హైదరాబాద్: జూబ్లీ పబ్లికేషన్స్.
3. షాజహానా,2005. నఖబ్ ముస్లిం స్త్రీ కవిత్వం. ఖమ్మం: ప్రజాశక్తి బుక్ హౌస్.
4. శివ శంకర్ పాపినేని ( సంపా).1994. కవితా ఓ కవితా. విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్.
5. శిలాలోలిత,1999. పంజరాన్ని నేనే పక్షిని నేనే. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లికేషన్స్.

❖❖❖

NAAC Re-Accredited 'A' Grade

# కె. వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల

స్వయంప్రతిపత్తి (స్థాపితం : 1958)

కర్నూలు, ఆంధ్రప్రదేశ్.

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC CARE - Journal
Arts & Humanities
Sl.No. : 35

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 17 - Issue. 02 - Spl. Edition - February 2020 - ISSN No. : 2456-4702



# తెలుగు సాహిత్యం, చరిత్ర, సంస్కృతి - సమాలోచన

## అంతర్జాతీయ సదస్సు

తేదిలు : 26, 27 ఫిబ్రవరి 2020, బుధ, గురు వారాలు

నిర్వహణ :

తెలుగు, చరిత్ర అధ్యయన విభాగాలు

కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల,

కర్నూలు, ఆంధ్రప్రదేశ్.




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

**Journal of Literary, Culture & Language Study**

(సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 17 - Issue No. 2 - Spl. Edition - February 2020 - ISSN No. : 2456-4702**



**EDITORIAL BOARD**

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies
Universityof Heidelberg, Germany.

**ASSOCIATE EDITORS**

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

| | | | |
|---|---|---|---|
| 197. | తెలంగాణా కథల్లో అస్తిత్వవాదం, చైతన్యం | - సోనబోయిన సతీష్ | 823 |
| 198. | స్త్రీవాద కవిత్వంలోని భాష - పద ప్రయోగ పరిణామం | - తమ్మిశెట్టి వెంకటనారాయణ | 828 |
| 199. | ఆధునిక సాహిత్యంలో స్త్రీవాద ప్రస్థానం | - వాడ్రేవు నాగమణి | 833 |
| 200. | శ్రీమద్రామాయణం - భారతీయ సంస్కృతి | - డా॥. పెండ్యాల అనసూయా ప్రసన్నలక్ష్మి | 836 |
| 201. | వరవిక్రయం, చింతామణి నాటకాలు-సాహిత్య సమాలోచన | - దారపురెడ్డి కనకమహాలక్ష్మి | 842 |
| 202. | తెలుగు కవనాబ్ధిలో దిగంబరోర్మికలు | - డా॥. చింతల రాకేష్ భవాని | 845 |
| 203. | తెలంగాణ తొలి నవలాకారుడు - తడకమళ్ళ కృష్ణారావు | - డా॥. ఇడికోజు శ్రీనివాసాచారి | 853 |
| 204. | జాతీయోద్యమంలో తెలుగు కవిత్వం - సమాలోచన | - డా. జె. వరుణకుమారి | 859 |
| 205. | నేటికీ వెలుగుజాడ మన గురజాడ | - డా॥. పి. రాజేశ్వరి | 863 |
| 206. | తెలుగు సాహిత్యం - రామాయణం (సుందరాకాండ) | - డా॥. వి. కృష్ణవేణి | 866 |
| 207. | అభ్యుదయ సాహిత్యంలో - శ్రీ శ్రీ పాత్ర | - శ్రీమతి గజ్జెల ప్రమీల | 870 |
| 208. | తెలుగు కథాసాహిత్యం - వివాహ వ్యవస్థలో స్త్రీ | - కె. ఆదిలక్ష్మి | 873 |
| 210. | బంగారి మామ పాటలు - చిత్రణ | - కనపాల జోసఫ్ | 877 |
| 211. | విశ్వనాథ సత్యానారాయణ రచనలు | - శ్రీమతి యల్. వి. శౌభ రాణి, - డా॥. రజనిదేవి & - శ్రీమతి తలత్ పర్వీన్ | 881 |
| 212. | మాచిరాజు గారి మణుల మూట (శతకం) | - యం. నాగరాజు | 885 |
| 213. | సామాజిక సంబంధాల్లో "హెూదా" | - నల్లమోతు సునీత | 888 |
| 214. | తెలుగు సాహిత్య ప్రక్రియలు, కథానిక, నవల | - శ్రీమతి పి. సుబ్బరాజ్యమ్మ | 892 |
| 215. | క్రైస్తవ సాహిత్యం - సమాలోచన | - ఆర్. సుజిత | 897 |
| 216. | బొబ్బిలి సంస్థానం - సాహిత్య, సంగీత సేవ పరిచయం | - సారిపల్లి నాగరాజు | 901 |
| 217. | చరిత్ర సృష్టిస్తున్న నేటి మహిళ - విస్మరించిన స్త్రీవాద సాహిత్యం | - వి. అనిత | 907 |
| 218. | శకుంతలోపాఖ్యానం సామజిక సందేశం | - డా॥. బాశెట్టి లత | 912 |
| 219. | 'సాహిల్ వస్తాడు' కథ (వ్యక్తిత్వం-మతం-సమాజం) | - డా॥. ఎ. రవీంద్రబాబు | 917 |
| 220. | విశ్వనాథ 'స్వర్గానికి నిచ్చెనలు' నవల - వసుంధర పాత్ర చిత్రణ | - డా॥. జె.వెంకటరమణ | 921 |
| 221. | బోయి భీమన్న వచన కవిత్వం - దళిత దృక్పథం | - డా॥. ఎన్. భీమన్న | 925 |
| 222. | తెలుగులో స్త్రీవాద కవిత్వం-అనుభవ వైవిధ్యం | - డా॥. ఆర్.ఎన్.రవికుమార్ | 928 |
| 223. | భారతోపాఖ్యానాల్లో మానవతాభ్యుదయం | - డా॥. బ్రహ్మానంద రెడ్డి | 932 |
| 224. | సినారె వచన కవిత్వం - విశ్వజనీనత | - ప్రవీణ్ యజ్జల | 935 |

భావవీణ ప్రత్యేక సంచిక - ఫిబ్రవరి 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
BHAVAVEENA SPECIAL EDITION
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# తెలుగు కథాసాహిత్యం – వివాహ వ్యవస్థలో స్త్రీ

- కె. ఆదిలక్ష్మి, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

మానవుని దశ పరిణామ క్రమంలో శ్రమ విభజన ఎప్పుడు ప్రారంభం అయ్యిందో అప్పటినుంచి స్త్రీ కి సమస్యలు మొదలుఅయ్యాయి. చిన్నతనం నుంచి కూడా సంఘం నిర్ణయించిన కట్టుబాట్లలో పెరుగుతుంది. నేటికి స్త్రీలు ఎంత చదువుకున్న, ఎన్ని రంగాలలో ముందున్న ప్పటికి, వారి హక్కులు వారికి తెలియకపోవడం, (తెలిసిన) ఎక్కువ శాతం మంది పురుషుడి అధికారం లో బానిస లుగా బతుకుతున్నారు. ఇందుకు కారణం ముఖ్యంగా వివాహ వ్యవస్థ లో భర్త కు వున్నా అధికారాలు, భార్య కు ఉండవు. సమానత ఉండదు.పురుషుడు రెండవ వివాహం చేసుకోవచ్చు. స్త్రీ చేసుకుంటే సమాజం నింది స్తుంది. సంతానం విషయంలో నిర్ణయం భర్తదే.భార్య ఉద్యోగం చేసిన ఆర్థిక స్వతంత్రత ఉండదు, పైగా ఇంటిపని అదనపు భారం. వివాహంలోస్త్రీ మొదటి నుంచి ఇప్పటివరకు చాలా సమస్యలు ఎదుర్కుంటుంది. సమస్యలు పరిష్కారంకాక వాటి రూపాన్ని మార్చు కుంటున్నాయి.కొన్ని కథల ద్వారా స్త్రీ పరిస్థితి చేప్పే ప్రయత్నం చెస్తాను. స్త్రీ సమస్యలను చూస్తున్నపుడు నన్ను నేను చూసుకుంటున్నట్టు ఉంది. ఇప్పటివరకు కూడా ఆ సమస్యలు తీరడం లేదు. మా చదువులు కేవలం వివాహం కోసమేనా? మేం ఎలా ఉండాలో, ఎలా ప్రవర్తించాలో, సమాజమే నిర్ణయిస్తుందా? మాకు ఆలో చన ఉంది. అందుకే నేను "తెలుగు కథా సాహిత్యం - వివాహ వ్యవస్థలో స్త్రీ" స్థితి ఏంటి? ఎలాంటి సమస్యలు ఎదుర్కుంటుంది అనే విషయాల్ని ప్రస్తావించాలను కుంటున్నాను.

'లలిత' కథ 1930 నాటిది. ఈ కథ రాసినవారు ద్రోణంరాజు సీతాదేవి. ఈ కథలో స్త్రీ ఇష్టాన్ని గౌరవించడం, స్త్రీ మాటకు విలువ ఇచ్చారు. స్త్రీ వివాహం అనేది పరువుకి సంబంధించిన విషయంగా చిత్రీకరించ బడింది. ఈ కథలో స్త్రీ పాత్ర లలిత. ఈమెకు 15 సంవత్సరాలు వచ్చినా వివాహం అవ్వలేదనీ తల్లి దండ్రులు పరువుపోతుందని బాధపడతారు. లలితకు పెళ్ళికొడుకును చూపించకుండానే పెళ్ళి నిర్ణయించారు. వివాహానికి వచ్చిన తన చిన్ననాటి స్నేహితురాలు కమల, పెళ్ళికి సిద్ధమవుతున్న లలితతో వరుడుకు సంబంధించిన విషయాలు తెలియచేస్తుంది. నేను పెళ్ళికొడుకును చూడాలని తల్లిదండ్రులకు చెబితే, వారు ఆమె మాటను గౌరవించి చూపితే, అతణ్ణి చూసిన లలిత నాకు ఈ వరుడు నచ్చలేదు అంటే, ఆమె ఇష్టాన్ని అంగీకరించి పెళ్లి ఆపేస్తారు. ఈ కథ రాసేనాటికి 'శారద వివాహ చట్టం' రాలేదు. 'స్త్రీతత్వం' కథ 1934 నాటిది. ఈ కథను నండూరి సుబ్బలక్ష్మిదేవి రాసారు.1930లో 'శారద వివాహ చట్టం' వచ్చింది. అయినా, బాల్యవివాహాలు జరిగాయి. నవయువతి వితంతు వివాహం చేసింది. ఈకథలో స్త్రీ పాత్రలు మనోరమ, పూర్ణిమ. పది సంవత్సరాల వయసు లోనే తల్లి మరణించటంతో మనోరమకు వివాహం అయింది. కొద్ది రోజులకే భర్త మరణించడంతో బాల వితంతువు అవుతుంది. ఈమె నాన్న రామబ్రహ్మం మళ్ళీ వివాహం చేసుకున్న యువతి పూర్ణిమ. ఒకనాటి రాత్రి వీరికి కలవటానికి సిద్ధ పరిచినపుడు ఆమె ఈ విధంగా అడుగుతుంది. మీరు నా శరీరాన్ని ప్రేమించి పెళ్లి చేసు కున్నారా? లేక మీకు తోడు కోసం చేసుకున్నారా? దానికి ఏ సమాధానం చెప్పలేక, నన్ను ఏమి చేయమంటావు అన్నాడు. మీరు చేసినదే రెండవ పెళ్లి. మనోరమకు మళ్ళీ పెళ్ళి చేయండి. ఆమె నా సమ వయస్కురాలు. మన బిడ్డ ఇంట్లో వుండగాఈ విధంగా చేయటం సబబు కాదు. ఆమె కోరినట్లుగా నేమ నోరమకు మళ్ళీ వివాహం

అవుతుంది. 'నాగరికమా? సతీత్వమా?' కథ 1933 నాటిది. ఈ కథను రాసినవారు సి.కమలబాయి.స్త్రీ భర్తకు బానిస, తల్లిదండ్రులను చూడటానికి కూడా భర్త అనుమతి కావాలి. చరిత్రను (సతిసావిత్రి) ఆధారం చేసుకుని తమను తాము మోసపుచ్చు కోవడం. పురుషుడు రెండవ పెళ్ళి చేసుకోవచ్చు. స్త్రీ రెండవ పెళ్ళి చేసుకోవడం తప్పు అనీ సమాజం స్త్రీకి మాత్రమే పెట్టిన నియమం. ఇందులో స్త్రీ పాత్ర సుశీల. అనుక్షణం భర్తకు సేవలు చేస్తూ,తీరిక లేకుండా ఉంది. వీరిద్దరికి పుట్టినవాడు రాము.ఆ పిల్లాడి బాధ్యత మొత్తం సుశీలదే. నీతో నా పెళ్ళి అవటం నా దురదృష్టకరం అని ఎప్పుడూ ప్రసాద్ సుశీలను తిట్టేవాడు. కాని, ఆమె మాత్రం పతియేప్రత్యక్షదైవం అన్న రీతిగా ఉండేది. ప్రసాద్‌కు ఇంగ్లీష్ మాట్లాడే అమ్మాయిని పెళ్ళా డాలని కోరిక. అందుకే మళ్ళీ వసంతను పెళ్ళి చేసు కున్నాడు. భర్త రెండవ పెళ్ళి చేసుకున్నా, సుశీల వారిద్దరికీ బానిసలా మారింది. ఈమె స్థితి తెలిసిన తల్లి మంచాన పడ్డది. తల్లిని చూడటానికి వెళ్ళిన సుశీలపై మరో పెళ్ళి చేసుకుంది. అనే పుకార్లు వచ్చాయి. ఆ వార్త విన్న భర్తకోపంతోఅనరానిమాటలుఅన్నాడు. విషయం తెలిసిన సుశీల మారువేషంలో భర్తకు దాసిగా వచ్చింది. జబ్బుచేసి రాము మరణించాడు. రాము చావును జీర్ణించుకోలేక సుశీల చనిపోయింది. నిజానిజాలు తెలుసుకున్న ప్రసాద్ విలపించాడు. 'స్వయంక ృతాపరాధము' కథ 1938 నాటిది. ఈ కథను రాసినవారు కె.యస్. సుధామని. స్త్రీ తల్లి కాకపోతే భార్య స్థానం కోల్పోతుందన్న భయం నాటి నుండి నేటి వరకు ఉంది. ఇందులో స్త్రీ పాత్ర సీత. రామారావు, సీతకు వివాహమయ్యి 7 సంవత్సరాలు అవు తున్న పిల్లలు కలగలేదు. రామారావు పిల్లలు లేరని బాధ పడేవాడు, కాని ఏనాడూ సీతకి ఆ విషయం చెప్పలేదు. కారణం సీత బాధ పడుతుందని. తనకు పిల్లలు కలగటం లేదని భర్తకు రెండవ వివాహం చేయాలని నిర్ణయించు కుంది. ఆ విషయాన్ని భర్తతో చెప్పి, ఒప్పించి, సొంత చెల్లెలు అయిన జానకినిచ్చి పెళ్ళి చేసింది. కొద్దిరోజులకే జానకి గర్భం దాల్చగా, రామారావు ఆమెను అమితమైన ప్రేమతో చూసుకునేవాడు. అది చూసిన సీత అసూయతో తట్టుకోలేకపోయింది. బిడ్డపుట్టక ముందే ఇంత ప్రేమతో చూస్తున్నాడు, పుడితే నేను ఈ ఇంటికి బానిసనవుతాను. ఆమె అభద్రత భావానికిగురయింది. అందుకే జానకి కడుపు పోవడానికి లడ్డులో మందు కలిపి తినిపించింది. ఆ మందు ప్రభావంవల్ల జానకి పడుతున్న బాధను చూసి, చలించి విరుగుడు మందు పాలలో కలిపిచ్చింది. వార సత్వం కోసం భార్య భర్తకు రెండవపెళ్ళి చేయడం ఈ కథలో కనిపిస్తుంది. స్త్రీకి సంతానం కలగకపోవడంవల్ల భర్త వదిలేస్తాడేమోనన్న అభద్రతా భావంవల్ల భర్తకు రెండవ పెళ్ళిచేయటం. 'మానవతి' కథ 1941 నాటిది. ఈ కథను రాసినవారు పులిపాక బాలత్రిపుర సుందరమ్మ. స్త్రీ భర్తకు బానిసలా పనిచేయాలి. నేటికీ ఇంటిచాకిరి స్త్రీదే. స్త్రీ అందంగా అలంకరించుకుంటే నేరం. భార్య, భర్త ఉద్యోగస్తులు అయినా, భార్యకు అదనపు భారం ఇంటి పని. భర్త అనుమతితోనే భార్య తల్లిదండ్రులను చూడటానికి వెళ్ళాలి. అమ్మాయి తరుపునవారు కట్నంతో పాటు పండుగలకి అల్లుడి కోరికలు తీర్చాలి. 'వ్యక్తావ్యక్తం' కథ 1950 నాటిది. ఈ కథను రాసినవారు సులోచన. ఈ కథలోని స్త్రీ వివేచన్ననం కల్గినది. కాని, తల్లిదండ్రులు సెంటిమెంట్‌గా మాట్లాడి స్త్రీని బ్లాక్ మెయిల్ చేయటం కథలో ఉంది, నేటి సమాజంలో ఉంది.ఇందులోని స్త్రీ పాత్ర అన్నపూర్ణ. ఈమె నాగేశ్వరరావును ప్రేమించింది. ఈ విషయం ఊర్లో వాళ్ళందరికి, తల్లిదండ్రులకు తెలుసు. అతనితోనే వివాహం చేస్తారని భావించింది. కాని, అన్నపూర్ణ ప్రమేయం లేకుండానే వేరొకరితో వివాహం నిశ్చయించారు. ఆ విషయం నాగేశ్వరరావుకు తెలిసిన ఎటువంటి స్పందన లేదు. అన్నపూర్ణ మరుసటిరోజు పెళ్ళి పెట్టుకుని, అతని దగ్గరికి వచ్చింది. నన్ను ఎటయినా తీసుకెళ్ళు ఈ నగలతో వచ్చేస్తా.దానికి అతను అంగీకరి స్తాడు. అన్నీ సర్దుకుని బయలుదేరుతున్న సమయాన తండ్రి ఎదుటపడగానే, మమ్మల్ని అందరిని వదిలేసి

వెళ్ళిపోతావా? చిన్నప్పటి నుంచి ఏ కష్టం రాకుండా పెంచాం. మా పరువు తీసి వెళ్ళిపోతావా? తండ్రి బాధను చూసి ఆగిపోతుంది. స్త్రీ జీవితంలో తల్లిదండ్రుల పరువు ముఖ్యం కాని, ఆమె జీవితం నాశనం అయినా పర్వాలేదు. 'ఎల్లమ్మ' కథ 1953 మహిళకు చేయూతనిచ్చింది.ఈ కథలోని స్త్రీ పాత్ర ఎల్లమ్మ.బ్యాంకులోని ఆఫీసర్లకు క్యారియర్లు మోస్తూ, అందులోని మిగిలిన అన్నాన్ని రైల్వేస్టేషన్ల దగ్గర అమ్మి, జీవనం కొనసాగించేది. తన గురించి ఎవ్వరు ఏమి అడిగిన ఏ విషయం చెప్పేది కాదు, ఎందుకంటే తాను ఒంటరి మహిళా కాబట్టి. సమాజంలో సమస్యలు ఎదుర్కోలేక తాను ఎక్కడనుంచి వచ్చిందికాని, భర్త విషయాలుకాని ఏమి చెప్పింది కాదు.ఒకరోజు ఎంగిలి ముద్దలు అమ్ముతుండగా ఒక పిచ్చిది ఎల్లమ్మ దగ్గరికి ఎత్తని కస్తూరి' కథ 1968 నాటిది. ఈ కథను రాసినవారు ఇల్లిందుల సరస్వతిదేవి. ఈ కథలో అత్యాచారానికి గురి కాబడ్డ ఇద్దరు స్త్రీలు కనిపిస్తారు.వారి సమస్య పరిష్కారం కోసం వివాహం చేసుకున్నారు.కుటుంబంలో స్త్రీని ఒక విధంగా, పురుషుణ్ణి ఒక విధంగా చూస్తారు.పెళ్ళి కాక ముందు పుట్టింట్లో పనిచేసి, పెళ్ళి అయిన తరువాత అత్తవారింట్లో పనిచేస్తుంది.ఇక్కడ స్త్రీ ఒక ఇంటి నుంచి, మరో ఇంటికి మార్చబడుతున్న వస్తువుగా చూస్తున్నారు. సమాజంలో నేటికీ స్త్రీ పరిస్థితి అలానే ఉంది. ఇందులో స్త్రీ పాత్రలు కస్తూరి, మణి. వీరు మంచి స్నేహితులు. సాయంత్రం 6 గంటల సమయంలో మార్కెట్‌కి పనిమీద వెళ్ళారు. 9 గంటల టైంలో తిరిగి వస్తుండగా, వారిని ఆరుగురు ఎత్తుకెళ్లారు. తెల్లవారక ముందే వారిని నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో వదిలి వెళ్ళారు. వారిద్దరూ బట్టలు సరిచేసుకొని ఇంటికి వెళ్ళి, వాళ్ళ అమ్మానాన్నలతో స్నేహితురాలి ఇంట్లో ఉన్నాం అని అబద్ధం చెప్పారు.ఇది జరిగిన కొద్ది రోజులకి మణి దగ్గర నుంచి కస్తూరికి ఉత్తరం వస్తుంది.నేను పెళ్ళి చేసుకున్నాను, నువ్వు త్వరగా ఎవరినో ఒకరిని చూసి పెళ్ళి చేసుకో. వీరిద్దరి విషయం వీళ్ళు చదివిన కాలేజ్ గోడలమీద రాశారు. నిజం తెలిసిన కస్తూరి తల్లిదండ్రులు ఎలాగైనా పెళ్ళిచేసి, భారం దించుకోవాలి అనుకున్నారు. ఎన్నో ప్రయత్నాల ఫలితంగా, చివరికి పెళ్ళి చేసారు. సమాజం నుంచికాని, తల్లిదండ్రుల నుంచి కాని స్త్రీకి ఎటువంటి అండ లేదు. పైగా ఎవరో చేసిన తప్పుకు స్త్రీ తప్పు చేసినట్టుగా చూడటం. 'స్వస్తి' కథ 1996 నాటిది. ఈ కథను రాసినవారు కె.వరలక్ష్మి.ఒక వ్యక్తి చెడ్డవాడు అయితే, అతణ్ణి మార్చడానికి స్త్రీకి వివాహం ఈ విధంగా నేటికి సమాజంలో ఉంది. పురుషాధిక్యతతో భార్యను వేశ్యగా మార్చాలనుకోవటం ఈ కథలో కనిపిస్తుంది. ఇందులో స్త్రీ పాత్ర సీత. ఊర్లో క్రిష్ణమాచారి అనే పూజారి ఉండేవాడు. ఇతను గుడికి వచ్చిన చిల్లరతో పేకాట ఆడేవాడు. వాడిని ఉద్ధరించడానికి ఊరిలో వాళ్ళంతా కలిసి పెళ్ళి చేసారు. సీతమ్మ కాపురానికి వచ్చిన కొద్ది రోజులకే భర్త ఎందుకు పనికి రానివాడని అర్థం చేసుకుంది. భర్తకు ఇతరులతో అక్రమసంబంధాలు ఉన్నా, ఏమి అనదు. సీత అందాన్ని ఉపయోగించుకొని డబ్బు సంపాదించాలని భర్త కోరితే, దాన్ని పూర్తిగా వ్యతిరేకించింది.అతను ఏ విధంగా ఉన్నా, అతని మరణంవరకు తోడుగా ఉంది.

పితృస్వామ్య వ్యవస్థలో పురుష భావజాలం పురుషుల్లోనే కాదు. వివాహ వ్యవస్థలో స్త్రీని మరో స్త్రీ, ఈ పురుష భావజాలంతో అమ్మ రూపంలోనో, అత్త రూపంలోనో, వదిన రూపంలోనో వేధిస్తూనే ఉన్నారు. ఎన్ని తరాలు మారిన స్త్రీకి సమాజం కట్టుబాట్లు నిర్ణయిస్తూనే ఉన్నది. తనకుతాను కూడా కొన్ని కట్టుబాట్లు నిర్ణయించుకుని మోసపోతున్న అనే స్పృహ కూడా లేదు ఇప్పటికీ. సమాజంలో భర్త నుంచి విడివడిన భార్యను ఈ సమాజం నిందిస్తూ వేధిస్తూనే వుంది. ఈ సమస్యలనుంచి స్త్రీ విముక్తి పొందాలి అంటే భర్త భార్య కూడా మనిషేనని, అతనికి ఆమెకు సమాన హక్కులు వున్నాయాని గుర్తించి గౌరవించగాల్గినప్పుడె.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

**ఉపయుక్తగ్రంథసూచి :**


1. ఛాయాదేవి,అబ్బూరి (సం). 2002. "20 వ శతాబ్దంలో తెలుగు రచయిత్రుల రచనలు". న్యూఢిల్లీ : సాహిత్యఅకాడమి.
2. మల్లయ్య, కాలువ. బీశారద చంద్ర, సదానంద(సం). 2005."తెలంగాణ కథలు". హైదరాబాదు : విశాలాంధ్ర పబ్లిషింగ్హౌస్.
3. లక్ష్మీనారాయణ, కె.(సం). 2006. "స్త్రీల కథలు-1". అనంతపురం:రమా పబ్లికేషన్స్.
4. లక్ష్మీనారాయణ,కె.(సం). 2006. "స్త్రీల కథలు-2". అనంతపురం: రమా పబ్లికేషన్స్.
5. లక్ష్మీనారాయణ, కె. (సం). 2006. "స్త్రీల కథలు-3". అనంతపురం: రమా పబ్లికేషన్స్.
6. 2015. "తెలుగు సాహిత్యంలో స్త్రీ పాత్రల పరిణామం". డెట్రాయిట్. 20వ తానా మహాసభల లిటరరీ కమిటి ప్రచురణ.


❖ ❖ ❖

# జాతీయ/అంతర్జాతీయ సదస్సుల్లో సమర్పించిన

# పరిశోధన పత్ర ధ్రువపత్ర నకలు

ISSN 2456-4702 Bhava Veena

# KVR GOVT. COLLEGE FOR WOMEN, (A)

KURNOOL, Andhra Pradesh, INDIA

Re-accreditated with NAAC 'A' Grade,

**INTERNATIONAL SEMINAR - అంతర్జాతీయ సదస్సు**

**TELUGU LITERATURE, HISTORY & CULTURE-A PERSPECTIVE**

**తెలుగు సాహిత్యం ; చరిత్ర & సంస్కృతి - సమాలోచన**

## Certificate

This is to certify that Sri/Mrs/Ms./Dr./Prof. [illegible] of వివాహ వ్యవస్థలో స్త్రీ has participated as Keynote Speaker / Chairperson / Resource Person / Paper Presenter and has Presented a paper entitled వివాహ వ్యవస్థలో స్త్రీ - హక్కులు in the Two Day International Seminar on "Telugu Literature, History & Culture - A Perspective" held at KVR Govt. College for Women (A) Kurnool on 26th & 27th February 2020.

(Dr. M. Famida Begam)
Convener

వి.వింధ్యవాసినీ దేవి
(V. Vindhya Vasini Devi)
Convener

26-2-2020
( Dr. C.V. Rajeswari)
Principal & Chairman

AS PER THE UNIVERSITY POLICY, ANTI-PLAGIARISM SCREENING IS NOT REQUIRED FOR THE REGIONAL LANGUAGES